C

తాళ్లపాకవారి పాటుకొబిళ్లు

సంపాదకురాలు

రామలక్ష్మి ఆదుద్ర

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

కళాభవన్ :: హైదరాబాద్-4

ا ح

YOROLD 139

తాళ్లపాకవారి పలుకుబిళ్లు

సంపాదకురాలు :
రా మ ల క్ష్మి ఆ రు ద్ర

ప్రధాన సహాయకుడు :
ఎం. వి. ఎల్. నరసింహారావు



ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
కళాభవన్ :: హైదరాబాద్-4

ప్రథమ ముద్రణ
జూలై 1971

వెల
రూ. 12/-

ముద్రణ:
ఫ్రీడమ్ ప్రెస్,
158-ఎ, టి. హెచ్. రోడ్,
మద్రాసు-21.

విషయసూచిక

		పేజీ
ప్రస్తావన—రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ	....	v
మనవి మాటలు—రామలక్ష్మీరుద్ర	....	viii
సంకేతాలు	....	xvi
సామెతలు - జాతీయాలు	....	1-70
పలుకుబళ్లు - పదప్రయోగాలు	....	71-502
అనుబంధాలు	....	503-553

ప్రస్తావన

అసాధారణమైన తాళ్ళపాకవారి వాఙ్మయమును గూర్చి చేయవలసిన విశాలపరిశీలనకు ఈకోశం విఘ్నేశపూజ. ఇప్పటికి తెలుగులో ద్విపదసాహిత్యానికి పాల్కురికి సోమన్న యెట్లో అట్లే పదసాహిత్యానికి తాళ్ళపాకవారు ప్రథమాచార్యులు. ఆ రాశిలో మూలపురుషుడైన అన్నమాచార్యులపాలే చాలా పెద్దది. కుమారుడు పెదతిరుమలయ్య, మనమలునూ దానికెంతో పోది చేసినారు. తాళ్ళపాకవారి పద్య-ద్విపద రచనలు కొన్ని దొరకినవి. దొరకునేమో అని పేరాసపడవలసినవి ఇంకా యెన్నో వినికి కందినవి. దొరకిన వాటిలో 'లఘుకృతులు' ముద్రణ కెక్కినవి. పదములలో ఇంకా ఇంచుమించు సగపాలు అచ్చు కావలసియున్నవి. అచ్చైనవాటిలో సంకీర్తన లక్షణము, అష్టమహిషీకల్యాణము, ఉషాపరిణయము – వంటి కృతులు కొన్ని ఎంతో పరిశోధించి మరల ప్రకటింపవలసియున్నవి. ఈ పని పూర్తిగా ఎప్పుడు ఎట్లు నెరవేర్చునో ఆ శ్రీనివాసునికే యెరుక. తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మాధికారులు ఎన్నో రకాల తాపత్రయాలకు లోగి ఆ పని నెమ్మదిగా సాగించవలసియున్నారు; సాగించుచున్నారు. అందుకై దేశమంతా వారికి ధన్యవాదా లర్పిస్తుంది.

గ్రంథమంతా ప్రామాణికంగా పూర్తిగా బైటబడేవరకూ సాహిత్యశోధకులు వేచివుండడం మంచిదే. కాని దానికి కొండంత ఓర్పూ ఆయుస్సూ కావలసి వున్నవి. ఆ సాహిత్యరాశిలోని అందచందాలు, ఓజస్తేజస్సులు, రసధార, భావవైవిధ్యాలూ మనలను అట్ల వేచివుండనీయవు. ఆ ఆత్రమే, అడపరాని ఉత్సాహమే, ఈ

కోశగచనకు శ్రీమతి రామలక్ష్మిని ముందుకు తోసినవి. అదృష్టం, ఆమె సహధర్మి, 'సమగ్ర ఆంధ్రసాహిత్యం' సమరాంగణ సూత్రధారి, శ్రీ ఆరుద్ర చేదోడువాదోడై నిలబడినారు. కనుకనే యీ తొలి గణపతి పూజ, సాంప్రదాయికమైన చిట్కా పనిగాక విస్తరంగా సాగింది.

ఈ విస్తరానికి నాసలహాగూడా ఒక చిన్న కారణం కావచ్చు. అన్నమాచార్యుల పలుకుబళ్ళు కొన్ని సంగ్రహించే సంకల్పమున్నదని, రెండు మూడేండ్లక్రింద యాదృచ్ఛికంగా శ్రీమతి రామలక్ష్మి నాతో అన్నప్పుడు నేను 'తాళ్ళపాక కవులందరి రచనల్లోను ఉన్న వాటిని సంకలనం చేసేది మేలు' అని సూచించినాను. ఆ సూచన విశ్వాసంతో ఆమె అంగీకరించినారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారున్ను దానికి తృప్తిపడి ప్రోత్సాహించినారు. అల్పంగా ఆరంభించినా ఇది తనంతటనే పెరిగే విషయం గనుక ఎట్లూ గ్రంథవిస్తరం తప్పనిదే. నా సూచన ఆకస్మికవ్యాజ మాత్రమే.

ఈ వ్యాసంగం, తాళ్ళపాకవారి రచనలలోని సామెతలు, జాతీయాలు, క్రొత్తపదప్రయోగాలు మొదలైన అనేక విషయాల లోనికి రచయిత్రిని లాగింది. ఇంకా పర్యాయపదాలు, జమిలిపదాలు, ఆభరణాలు, వంటకాలు మొదలైనవాటిని గూడా గుర్తించి వేర్పరిచి యిందామె సంకలనం చేసినారు. ఇంతచేసినా ఇంకా ఈ కోశం అసంపూర్ణంగానే సిద్ధమైంది; కాక తప్పదు మరి. ఇది శబ్ద సంగ్రహం మాత్రమే. అదీ దొరికిన వాఙ్మయంలో ఇంచుమించు సగానికే పర్యవసానమైంది. కాని ముప్పదేండ్లకు పైబడి యీ సారస్వతశాఖ

వెలుగులో వున్నా తెలుగువారిచూపు దీనిమీద తగినంత పారలేదు. దానికి కారణా లెన్నో! వాటి గొడవ యిక్కడ తడవ బనిలేదు. శబ్దం, అర్థం, తాత్పర్యం, వాక్యం, వ్యాకరణం, జాతీయం, దేశీయం, సంగీతం, శృంగారం, పదరచనపరిణామం, సంకీర్తన, భక్తి, తత్వం, సమకాలపు సంఘచరిత్ర సీడలు, ఇత్యాదిగా పలుమొగముల పర్యవేక్షణ యిందు సాగవలసి యున్నది. ఆ పనులకంతా శ్రీమతి రామలక్ష్మి సంతరించిన యీ కోశం పూర్వపీఠికగా ఆధారంగా వుండగలదనేందుకు సందేహం లేదు. ఈ సేవతో ఆమె తెలుగు సరస్వతి మంగళాశీస్సులను సంపాదించుకొన్నారు. తాళ్ళపాకవారి రచనలతో నాకుండిన అల్పసంబంధం పురస్కరించుకొని ఈ రెండు మాటలు ప్రస్తావనగా వ్రాసే అవకాశం ఆమె నాకు కల్పించినారు. ఇది నాకెంతో హృదయంగమమైన సంగతి.

తిరుపతి. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

మనవి మాటలు

సమగ్రమైన నిఘంటువూ, సంపూర్ణమైన వ్యాకరణమూ, సలక్షణమైన ఛందశ్శాస్త్రము నిర్మింపజేయడమే ఏ సాహిత్య ఎకాడమీలకైనా ప్రధానకర్తవ్యాలు. ఆ లక్ష్యాలు నెరవేరాలంటే మొట్టమొదట ప్రామాణిక గ్రంథాలన్నిటికి పదప్రయోగసూచికలు తయారుకావాలి. వ్యుత్తిపదకోశాలు, మాండలికపదకోశాలు, పారిభాషిక నిఘంటువులు, శాసనశబ్దకోశాలు మొదలైనవి సంకలనం చేయాలి. అముద్రితమైన లాక్షణికగ్రంథాలను చాలా శ్రద్ధతో ప్రకటించాలి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీవారు కార్యదీక్షతో ఈ పనులకు పూనుకున్నారు. కొన్ని కోశాలు ప్రకటించారు. ఈ బృహత్ప్రణాళికలో భాగమే ఈ "తాళ్లపాకవారి పలుకుబళ్లు" ప్రచురణ.

వాస్తవానికి తాళ్ళపాకవారి రచనలకు పదప్రయోగసూచికలనే తయారుచేయించాలి. అప్పుడే తెలుగు పదసంపదలో ముఖ్యాతికపాళ్ళు గ్రంథస్థమయ్యే అవకాశముంటుంది. అయితే దురదృష్టవశాత్తూ తాళ్ళపాకవారి రచనలన్నీ ప్రచురితం కాలేదు. ఇప్పటికి ఇరవై రెండు గ్రంథాలు మాత్రమే అచ్చుపడ్డాయి. వాటిలో ఒకటి లఘుకృతులసంపుటం. పదిహేడు సంపుటాలలో సంకీర్తనలున్నాయి. మిగిలినవి ద్విపదకావ్యాలు. ఇవన్నీ కలిసినా తాళ్ళపాకవారి సంపూర్ణరచనలలో నాల్గోవంతుకూడా వుండవు. లభ్యమయిన గ్రంథాలన్నీ అచ్చుపడనిదే ఏ రచయితకయినా పదప్రయోగ సూచికలను తయారుచేస్తే, అది సమంజసమూకాదూ సంప్రదాయంకూడా కాదు. అయినా తాళ్ళపాకవారి పలుకుబళ్ళను కొన్నింటినయినా సేకరించడం మంచిదని ఈ ప్రయత్నం జరిగింది.

తాళ్ళపాకవారిది సుప్రసిద్ధమైన సాహిత్యకుటుంబం. మధురకవితలతోనూ లాక్షణికజ్ఞానంతో చేసిన ఇతరరచనలతోనూ తాళ్ళపాకవారు తెలుగు సాహిత్యాన్ని సంపన్నం చేశారు. ఈ కుటుంబంలో ఇప్పటికి పదిమంది రచయితలు అసంఖ్యాకమైన సంకీర్తనలేకాక ద్విపదకావ్యాలూ, శతకాలూ, ఇతర పద్యగ్రంథాలు చెప్పినట్టు పరిశోధకులు గుర్తించారు. వీటిలో

తత్సమపదాలకన్న దేశ్యాలు. విశిష్ట 'గ్రామ్య'లూ చాలా వున్నాయని విజ్ఞులు భావిస్తారు. తాళ్ళపాకవారు ఎన్నో అపూర్వప్రయోగాలు చేశారు. తమకాలంలోని సజీవభాషను వాడారు. లాక్షణికులు గతికల్పించవలసిన వ్యావహారిక రూపాలను ప్రయోగించారు. తమ రచనలను తమకాలంలోనే రాగిరేకులపై చెక్కించారు.

కోశనిర్మాణానికి ప్రయోజనకారులైన పలుకుబళ్ళు ముఖ్యంగా తాళ్ళపాకవారి రచనలలోనించే లభ్యమవుతాయని విజ్ఞుల అభిప్రాయం. ఎందుచేతనంటే - ఇతర కావ్యకర్తలలాగ తాళ్ళపాకవారు కొన్ని భాషా విభాగాలను బహిష్కరించలేదు. "జగతిగల జెల్లుబల్కినగినగి భాషించునట్టి నానుడి పలుకుల్ తగదనరహిచెడు" నన్నసంగతి వాళ్ళకి బాగాతెలుసు. అందుకే "విధితార్ధగ్రామ్యోక్తులు పదిలముగా పొంకమెరిగి పలుకంజెల్లు" అని సంకీర్తన లక్షణంలో చెప్పారు. ఒక్క గ్రామ్యమేకాదు - వల్లవనారీ మ్లేచ్ఛోక్తులు, నీచవధూపరిభాష, ఇతరభాషలుకూడా సంకీర్తనలో వాడవచ్చు నన్నారు. వాళ్ళకు కావలసినదల్లా ఔచిత్యమే. ఆ విషయాన్నే సంకీర్తనలక్షణంలో స్పష్టం చేశారు. "ఉచితభాష పదముల జెల్లు" అని అన్నిశబ్దాలపట్ల సమభావాన్నే ప్రదర్శించారు.

ఈ కుటుంబంలో అన్నమాచార్యులవారి దగ్గరనుండీ యిప్పటికి తెలియవచ్చిన చెప్పుకోదగ్గ రచయితల లెక్క ఎనమండుగురు. వారి వివరాలు యివి :

1. అన్నమాచార్యులు :—తాళ్ళపాకవారి మూలపురుషుడు.

2. తిమ్మక్క :—అన్నమాచార్యులవారి భార్య. సుభద్రాకళ్యాణం ఈమె రచనగా యిటీవల ప్రచారమైంది.

3. పెదతిరుమలయ్య :—అన్నమయ్యగారి రెండవభార్యకొడుకు. తండ్రి తరువాత అంతటివాడు. చాలా రచనలు చేసాడు.

4. చినతిరుమలయ్య :—అన్నమయ్యగారి మనుమడు. పెదతిరుమలయ్య పెద్దకొడుకు. ఆధ్యాత్మిక శృంగారకీర్తనలు చెప్పాడు.

5. పెదతిరువెంగళాచార్యులు:—అన్నమయ్యగారి యింకోమనుమడు. పెద తిరుమలయ్యగారి మూడోకొడుకు. కొన్ని సంకీర్తనలు వ్రాశాడు.

6. చినతిరువెంగళనాథుడు:—అన్నమయ్యగారి సుప్రసిద్ధపౌత్రుడు. పెద తిరుమలయ్యగారి నాలుగోకొడుకు. చిన్నన్న అనే పేరుతో ప్రఖ్యాతుడయ్యాడు. ద్విపదకావ్యాలు వ్రాసాడు.

7. తిరువెంగళప్ప:—అన్నమయ్యగారి మునిమనుమడు. చినతిరుమలయ్యగారి కొడుకు. అమరుకాన్ని తెనిగించాడు.

8. శ్రీనివాసుడు:—అన్నమయ్యగారికి ఎన్నోతరం మనుమడో తెలియదు. వెంకటేశ్వర శతకం రచించాడు. ఇది అముద్రితము.

తాళ్ళపాకవారి రచనలలో యిప్పటికి అచ్చుపడి దొరుకుతున్న గ్రంథాల వివరాలు యివి:

1. ఆధ్యాత్మిక శృంగార సంకీర్తనలు:—లఘుకృతులు. 18 సంపుటాలు.
2. అన్నమాచార్య చరిత్ర:—ద్విపద, చిన్నన్న రచన.
3. అష్టమహిషీ కళ్యాణం:—ద్విపద, చిన్నన్న రచన.
4. పరమయోగివిలాసం:—ద్విపద, చిన్నన్న రచన.
5. సుభద్రాకళ్యాణం:—ద్విపద, తిమ్మక్క రచనగా ప్రతీతి.

పై గ్రంథాలలోని పద్ధెనిమిది సంకీర్తన సంపుటాలలోవున్న రచనల వివరాలు చెప్పేముందు ఒకటి విశదం చెయ్యాలి. తాళ్ళపాకవారి సంకీర్తనలు మొత్తం రెండువేలరెండు రాగిరేకులమీద వున్నాయి. వాటిలో అయిదు వందల రేకులనే యిప్పటికి ప్రచురించారు. తొలి సంపుటాలలో అసక్తగా ప్రచురించినవాటిని తదుపరి సంపుటాలలో సవరించారు.

1 వ సంపుటం - తాళ్ళపాక లఘుకృతులు:—

1. శృంగారమంజరి.
2. చక్రవాకమంజరి.

3. నీతిశతకం.
4. వెంకటేశోదాహరణం.
5. సుదర్శనరగడ.
6. రేఫఉకారములు.
7. శృంగారదండకం.
8. వైరాగ్యవచన మాలికాగీతములు.
9. శృంగారవృత్తపద్యాల శతకము.
10. సంకీర్తనలక్షణము.
11. అష్టభాషాదండకము.

2 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

ఇందులో 413 గీతాలున్నాయి వాటిలో కొన్నిటిని మళ్ళీ 5 వ సంపుటంలోనూ 11 వ సంపుటంలోనూ ప్రచురించారు.

3 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

ఇందులో 664 సంకీర్తనలున్నాయి. అయితే చాలామట్టుకు సుపరిష్కృతముకావు. అందుకే వీటిలో కొన్నిటిని మళ్ళీ పరిష్కరించి 12 వ సంపుటంలో ప్రచురించారు.

4 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

179 సంకీర్తనల సంపుటి.

5 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

331 సంకీర్తనలున్నాయి. ఒకటి నుండి నూరుదాకా కల రేకులలోంచి అచ్చువేశారు. మధ్యలో 51-60, 71-77 దాకా రేకులు లేవు.

6 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

234 సంకీర్తనలున్నాయి. 101 నుండి 150 వ రేకుదాకా.

7 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

288 సంకీర్తనలున్నాయి. 151 నుండి 200 రేకులదాకా.

9 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

289 సంకీర్తనలున్నాయి. 201 నుండి 250 రేకులదాకా.

9 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

288 సంకీర్తనలున్నాయి. 251 నుండి 299 వ రేకుదాకా.

10 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

296 సంకీర్తనలున్నాయి. 300 నుండి 350 రేకులదాకా.

11 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

రెండవ సంపుటంలో అసడ్డగా అచ్చువేసినవాటిని యిందులో సంస్కరించారు. 351 నుండి 391 దాకా గల రేకులనుండి సంకీర్తనలుకూడా అచ్చువేశారు. దీనిలో కొత్తసంకీర్తనలు 236, సంస్కరించినవి 173.

12 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

3 వ సంపుటంలో ప్రచురించిన సంకీర్తనలే సంస్కరించి పరిశోధిత పాఠాలతో ప్రచురించారు. సంకీర్తనల సంఖ్య 379. 1 వ రేకునుండి 94 వ రేకుదాకా వున్నవే. కొన్ని రేకులు లేవు.

13 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

ఇందులో 596 సంకీర్తనలున్నాయి. 101 నుండి 200 వ రేకు దాకా.

14 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

ఇందులో 300 సంకీర్తనలున్నాయి. 201 నుండి 250 వ రేకుదాకా.

15 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

ఇందులో 300 సంకీర్తనలున్నాయి. 251 వ రేకునుండి 299 వ రేకుదాకా.

16 వ సంపుటం - ఆధ్యాత్మికశృంగారసంకీర్తనలు :—

ఇందులో 60 ఆధ్యాత్మికసంకీర్తనలు 119 శృంగార సంకీర్తనలున్నాయి. ఇవి చినతిరుమలయ్యగారి రచన.

[చి. అ. రేకులు 1 నుండి 10 వరకు,
చి. శృ. రేకులు 1 నుండి 20 దాకా.]

17 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

600 సంకీర్తనలున్నాయి. అన్నమయ్య రచనలు. 301 నుండి 398 వ రేకుదాకా.

18 వ సంపుటం - శృంగారపంకీర్తనలు :—

మొత్తం 540 సంకీర్తనలున్నాయి. 401 నుండి 500 దాకా కల రేకులు. కొన్ని రేకులు మధ్యలో పోయాయి.

ఈ పద్దెనిమిది సంపుటాలలో కొన్ని సంకీర్తనలు పునరుక్తమయినా మొత్తం సంకీర్తనల వివరాలు యివి :

ఆధ్యాత్మికసంకీర్తనలు	—	2602
శృంగారసంకీర్తనలు	—	3677
మొత్తం	—	6279

ఈ ఆరువేల పైచిలుకు సంకీర్తనలలోనుంచేకాక అచ్చుపడిన ద్విపదకావ్యాలలోంచి, లఘుకృతులనుంచి సామెతలు, జాతీయాలు, పలుకుబళ్ళు, పదప్రయోగాలూ సేకరించడానికి ప్రయత్నం జరిగింది. వీటితోపాటు రేఫ అకారాలనుకూడా క్రోడీకరించాలన్న సంకల్పంకూడా వుంది.

మన లాక్షణికులలో తాళ్ళపాకవారే మొట్టమొదట రేఫ అకార విభేదాలపట్ల శ్రద్ధవహించినవారు. పెదతిరుమలయ్యగారు 'రేఫ అకారములు' అని 'క్షీరనీర విభేదము చేసినట్లు' వేర్వేర తేటపరుస్తూ 108 కందపద్యాలు అకారాదిగా లఘురేఫలు, శకటరేఫలు గల పదాలను పింగడించారు. ఈ పెదతిరుమలాచార్యులవారి అధ్యక్షతకిందనే సంకీర్తనలు రాగిరేకులమీదకు ఎక్కాయి గనుక వాటిలో ప్రయోగించిన రేఫ అకార యుక్తపదాలు వారి

లక్షణంమేరకు ఎలావున్నాయో పరిశీలించాలన్న కుతూహలం సహజమే కాని చెప్పిన లక్షణానికి చెక్కించిన రేకులలోని మాటలకు కొన్నిచోట్ల పొందిక లేదు. ఈ అవ్యస్థ వింతగా తోపక మానదు అని రాళ్ళపల్లివారు భావించారు. ఈ వింతను ఈ గ్రంథంలో విపులంగా చూపించడం భావ్యమే. రేఫ అకారపదాలను కార్డులకెక్కించి అకారాదిగా క్రోడీకరించడం జరిగింది. గాని వాటి ప్రచురణలో తొందరపాటు పనికిరాదు. పరిష్కర్తలు ప్రకటించిన సంపుటాలతోకాక రాగిరేకులతోకూడ సంప్రదించిన తరువాతనే ఈ రేఫ అకారాల ప్రకటన సముచితంగా వుంటుందని ఆపుచేయడమైనది. త్వరలోనే రేఫఅకార నిర్ణయాలను విడిగా ప్రచురించే ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇది భావిపరిశోధకులకు పూచిన తరుశాఖ.

రాళ్ళపల్లివారు చెప్పినట్లు వ్యాకృతము అవ్యాకృతమునైన భాషను 'ఇదంబ్రాహ్మ మిదంక్షేత్రం' అన్నట్లు నిర్లక్ష్యముగా లొంగదీసుకు ప్రయోగించు సిద్ధహస్తులు తాళ్ళపాకవారే. వారు గ్రహించిన శబ్దరూపాల యాధాతథ్యము నిర్ణయించుట అసాధ్యమేగాని ఆ కాలపు శబ్దాల వ్యవహార స్వరూపం కొంతవరకయినా సంకీర్తనలవల్ల తెలుస్తూంది. భాషాప్రయోగ విశేషాలను వ్యాకరణాంశాలను బళ్ళకొద్దీ ఎత్తవచ్చును. అయితే యిది ఒక్కచేతిమీదుగా చేయబూనడం సముద్రానికి ఏతామెత్తినట్టే. అయినప్పటికి యిప్పటివరకు లభ్యమయిన తాళ్ళపాక కవుల వ్యాకరణ విశేషములను విడిగా ప్రచురించే ప్రయత్నము చేయాలని వుంది.

తాళ్ళపాకవారి రచనలపై బహుముఖాల పరిశోధనలు జరగాలన్న ఆకాంక్షతో వాచవిగా ఈ సంపుట ప్రకటనం జరుగుతున్నది. ఇందులోని పదివేల పైచిలుకు ఆరోపాలు ఆసక్తి కలిగించితే సమర్థులు సర్వతోముఖ పరిశీలనకు పూనుకొంటారన్న విశ్వాసంతో ఈ కార్యక్రమాన్ని నేను తలపెట్టాను. నే నేం విదుషీమణిని కాను. సాహిత్యంపై అభిమానమే గాని అధికారంలేని నావంటి సామాన్యురాలు యిది చేపట్టడం సాహసమే గాని 'ధైర్యే సాహసే లక్ష్మీ' అన్నారు. నా సాహసంవల్ల మన కోశాలు మరింత సంపన్నమయ్యే సూచనలున్నాయి గనుక ముందుకు దూకాను.

నా సంకల్పాన్ని హర్షించి ఈ ప్రయత్నాన్ని ఆశీర్వదించిన శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారికి నా వినయాంజలి. నా ప్రణాళికను ఆమోదించి, నాచేత ఈమాత్రం భాషాసేవను చేయించిన అకాడమీ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి, నాకు సర్వదా బాసటగావుండి నన్ను ప్రోత్సహించిన అకాడమీ కార్యదర్శులు శ్రీ దేవులపల్లి రామానుజ రావుగారికి నా నమోవాకాలు.

ఈ ప్రణాళిక నిర్వహణలో ఎంతో ఉత్సాహంతో సహకరించి దీన్ని నిర్వహింపజేసిన ప్రధాన సహాయకులు చిరంజీవి ఎం. వి. ఎల్. నరసింహా రావుకు నా ఆశీస్సులు. ఆరోపాలను గుర్తించడం, గుర్తించినవాటిని కార్డుల కెక్కించడం, వివిధభాగాలుగా విభజించడం, అకారాది పట్టికలు తయారు చేయటం మొదలైన వివిధఘట్టాలలో తోడ్పడ్డ వివిధసహాయకులందరికీ నా కృతజ్ఞతలు. కోశముద్రణలోని చికాకులను తట్టుకొని దీనిని ముద్రించిన ఫ్రీడమ్ ప్రెస్ బాలసుందరంగారికి నా అభినందనలు.

చిట్టచివర చెప్తున్నా నాకు మొట్టమొదటి ప్రోద్బలం మా ఆయన శ్రీ ఆరుద్ర. ఇది నిజానికి ఆయన చేద్దామనుకున్న కార్యక్రమం. సమగ్రాంధ్రసాహిత్య రచనలో తలమునకలుగానున్న ఆయన "ఒక పదేళ్ళదాకా దీనిని చేపట్టలేను. ఓపికవుంటే నువ్వు చెయ్యి" అన్నారు. అదే అంకురం. దానిలోనుంచి వచ్చినదే ఈ చిన్ని మొలక.

దీనిలోని ఒప్పులు నా సహాయకులవి, దోషాలు నావి అని భావించి పాఠకులు నన్ను మన్నించ ప్రార్థన. అచ్చుతప్పులు, అకారాదిక్రమ భంగాలు, ఇతర అజ్ఞాతఘట్టాలు విజ్ఞుల క్షమ నోచుకొంటాయని ఆశిస్తున్నాను.

మదరాసు,
17-7-1971.

విధేయురాలు:
రామలక్ష్మీఆరుద్ర.

సంకేతాలు

గమనిక :—

ఈ సంపుటాలలోని ఆరోపాల చివర పొడి అక్షరాలు ఏమీ లేకపోతే అవి సంకీర్తనల సంపుటాలనుండి సేకరించినవని అంకెలు తెలియజేస్తాయి. ఉదాహరణకి:- 17_203 అంటే 17-వ సంపుటంలోని 203-వ సంకీర్తన అన్నమాట. 11-వ సంపుటంలో మూడు భాగాలు ఉన్నాయి. అందుచేత ఏ భాగంలోని ఆరోపమో తెలియడానికి వడిమివి అంకె వేయడం జరిగింది. ఉదాహరణకు: 11_3-77 అంటే 3-వ భాగంలోని 77 వసంకీర్తన అన్నమాట. 16_వ సంపుటంలో 2 భాగాలున్నాయి. మొదటి సంపుటంలో వన్నీ లఘుకృతులే. వాటిపేర్లను పొట్టిచేసి సంకేతాలుగా వాడడం అయింది. మిగతా నాలుగు ద్విపద కావ్యాలలో ద్విపదల సంఖ్యగావి పుట సంఖ్యగావి యివ్వడమైనది. కొన్ని ఆరోపాల తరువాత శృం. నం. అని వుంటే అవి శృంగార సంకీర్తనల సంపుటాలలోనివని చెపుతాయి.

అన్న అ. చ.	—	అన్నమాచార్య చరిత్ర
అ. మ. క.	—	అష్టమహిషి కళ్యాణం
చక్ర. మం.	—	చక్రవాళ మంజరి
నీ. శ. నీతి. శ.	—	నీతి శతకం
ప. యో. వి.	—	పరమయోగి విలాసం
రేఫ - ఱ.	—	రేఫ ఱకారములు
వేం. ఉదా.	—	వెంకటేశ్వర ఉదాహరణము
వైవై. వ. వై. వ. మ.	—	వైరాగ్య వచన మాలికా గీతాలు
శృం. మ.	—	శృంగార మంజరి
సం. ల.	—	సంకీర్తన లక్షణము
సు. సు. భ. క.	—	సుభద్రా కళ్యాణం
సూ. ని.	—	సూర్యారాయాంధ్ర నిఘంటువు
శృం. వృ. ప. శ. శృం. శ.	—	శృంగార వృత్త పద్యాల శతకము

సామెతలు - జాతీయాలు

~~xviii~~

2

అంగడి కెత్తినట్టి దివ్వెలు
అంగడి కెత్తినట్టి దివ్వెలంగన
ముఖాంబుజములు
ముంగిటి పసిడి కుంభములు
ముద్దుల కుచయుగములు
[5-1

అందని పంటికి ఆర్రుచాచు
ఆకడ నందని పంటికట్టు చాఁచఁగానేమి
జోకకురాని పతినిఁ జూడఁగానేమి
[15-66

అందని మానిపండు
ముందువెనక చూడక మొక్కలపు
పరువేల
అందని మానిపంటికి నాసపడవచ్చునా
[8-96

అందని మానిఫలంబులు
వైకుంఠుని నుతియించని వినుతులు
వననిధిఁ గురిసిన వానలు
ఆకమలోదరుఁ గోరని కోరిక లందని
మాని ఫలంబులు
[7-1

అందినవారికి మిన్ను అరచేతిదే
అందుకే వెరగయ్యానె
అప్పటినుండియు మాకు
అందినవారికి మిన్ను అరచేతిదే
[17-310

అంపలిచెట్టు పూచెనేమి కాచెనేమి
పొనిగియంపలిచెట్టు పూచెనేమి కాచెనేమి
ననుచని పతియెంత నవ్వినానేమి
[15-66

ఆక్కర కొదగని అర్థము
అక్కఱ కొదగని యట్టి యర్థము
లెక్క లెన్నియైనానేమి లేకున్నానేమిరే
[5-281

అగ్గిపొంతనుంటే కాకలే
ఉలుక కగ్గిపొంతనుంచేఁ కాఁకలేకాక
చలువలు గలుగునా సంసారులకును
[11-1-94

అగ్గిపొంతనున్న వెన్న
చింతల వేదనలఁ జిక్కువడచు నగ్ని
పొంతనున్న వెన్నయైపోయెఁగాలము
[5-48

అడవికాసిన వెన్నెలలు
హరిఁగొలువని కొలువులు మఱియడవి
గాసిన వెన్నెలలు
గరిమల నచ్యుతు విననికథలు భువి
గజస్నానములు [7-1

అడవికిగాయు వెన్నెలలు
పోయఁ గాలం బడవికిఁ గాయు
వెన్నెలకరణిని
శ్రీయుతుఁ దలఁచుఁడ నరులు
మాయఁబడి చెడక
[11-3-65

అడవిగాసిన రిత్త వెన్నెల
యీతలనిదిమూని మరెన్నిపుణ్యాలు
నేసినా
రీతి నడవిఁగాసిన రిత్తవెన్నెల సుండి
[8-169

అడవిగాసిన వెన్నెల
వొడలఁబెట్టిన సొమ్ములాగిఁ దనకుఁ
గాన రా
వడవిఁగాసిన వెన్నెలది కన్నులకును
[5-311

అడవి గాసే వెన్నెల
జాడలు మెచ్చాలేరు
చాలునన్న వారులేరు
వేడుక నడవిఁగాసే వెన్నెలాయ బ్రదుకు
[6-6

అడవిబడినవాడు కంపలకింద దూరినట్లు
అడవిబడినవాడు వెడలఁజోటులేక
తొడరి కంపలకింద దూరినట్లు [5-15

ఆడవిలోని వెన్నెల
ఆవల నెవ్వరులేని అడవిలోనివెన్నెల
కావిరిఁగానెనేమి కాయకున్న నేమిరే
[5-281

అడవుల వెన్నెలలు
అడవుల వెన్నెల లారడి బదుకులు
తడతాకుల పరితాపములు
[5-24

అడుసుచొరనేపట్టె కడుగుకొననేపట్టె
అడుసుచొరనేపట్టె నటునిటుఁగాళ్లు
గడుగుకొననేపట్టె గలకాలము
[5-14

అడుసు చొరనేల కాళ్లు గడుగగనేల
కడునడుసు చొరనేల కాళ్లు గడుగఁగనేల
కడలేని జన్మ సాగర మీఁదనేల
[5-154

అడుసుచొరు కాళ్లు కడుగు
అడుసుచొరనే పట్టె నటునిటు గాళ్లుఁ
గడుగుకొననే పట్టెఁ గలకాలము
[5-14

అడుసు లోపలి కంబము
గడకుఁగట్టిన పాఁతగతి దోఁచెమనసు
అడుసులోపలి కంబమై తోఁచెమనసు
[11-3-125

అద్దముల చంద్రోదయము
వూహఁబెకుయద్దముల
చంద్రోదయమువలెను
సాహసంబున భ్రమలఁబెట్టెడి చదల
నిది హరిమాయ
[10-115

అనలంబు కడగాలి
కలుగుననలంబు కడగాలి యనఁగానదియు
నెలమి నిచ్చట కలిగె నిదియెకదవె
[4-77

అనుము మినుమగు
కననీకననీ కనకడల చుట్టరికాలు
అనుమె మినుమైతే నదెవ్వరిమేలు
[15-105

[సూ. ని. లో 'అన్ము' అనే యాపానికే ప్రయోగం చూపించారు]

అభినితింపె వెర్రి వెర్రాటాడు
వెంగలియభినిదింపే వెటివెఱాటాడుఁగాని
ఆంగవించునా వివేకమప్పుడే లోకులకు
[11-1-94

ఆమరావతడ్డమా
అమరావతడ్డమా హరిదాసులకు మహా
తిమిరంబులడ్డమా దివ్యులకును [5-191

అమ్మేదొకటి అసిమలోదొకటి
అమ్మేదొకటి అసిమలోదొకటి
బిమ్మటిసిందేటి పెద్దలమయ్యా [5-308

అరచేతి నిమ్మపండు
అట్టె తొట్టటివారి అరచేతి నిమ్మపండు
గుట్టున నేఁదీసుకొంటి గుఱుతులడుగరె
[14-79

అరచేతి మణి
తెఱుగుల నీ పతికి తెల్లని నవ్వులు చల్లి
అఱచేతి మణివైతి వలమేలమంగా
[17-512

అరచేతి మోక్షము
గరిమ మా పుట్టుగు నీ గర్భవాసములోనే
అరయ మా మోక్షము నీయరచేతిదే
[8-11

అరతగట్టిన తాళి
హరిపురముపై సొమ్ము అరతఁగట్టినతాళి
సరిలేని దేవుని సంసారఫలము
సిరులకుం బుట్టినిల్లు సింగారములవిత్తు
మెరుగుఁబోడి యలమేలుమంగ
[14-84

అర్రువంచి తడుక అల్లు
వెఱ్ఱులాలమీకు వేడుకగ(గి?) తేను
అఱ్ఱువంచి తడుకల్లంగరాదా [7-260

అసలుగంభము
అసలఁగంభము యాశాదోషము
విసిగిననూరక విషవదిది [5-122

అసలుచొచ్చిచొచ్చి అలసినట్టు
పసలేని యీబ్రదుకు
అసలు చొచ్చిచొచ్చి అలసినట్టాయె
[11-3-74

అహమాదిశ్చమధ్యమ్
మెండగు యీజీవులను మీరుగాచన
వెఱతును
వుండెడి వీరలు నిత్యులు వొగి నహ
మాదిశ్చమధ్యముగాన
[6-121

ఆ

ఆకటి కడుగని శిశువు
ఆఁకటి కడుగని శిశువుకుఁ దల్లి
యడచిపాలు ద్రాగించిన రీతి
యీ కడఁగోరిక లాడిగిన యోగికి
నీశ్వరుఁడే రక్షకుఁడు
[5-216

ఆకటికి గుక్కిళ్లు ఆసయినట్లు
చీఁకటి నోటికిఁ గడిచే యేకొంట
వచ్చినట్టు
ఆఁకటికి గుక్కిళ్లు ఆసయినట్టు [6-96

ఆకటి కొలదే ఆహారము
చెందివి త్తిన కొలఁదే మొలచేటిపెరు
అంది ఆఁకటికొలఁదే ఆహారమెల్ల
[8-96

ఆకటివానికి అన్నమె బ్రహ్మము
ఆఁకటివానికి నన్నమె బ్రహ్మము
లోకమె బ్రహ్మము లోలునికి
[5-282

ఆకలి గుక్కిళ్లు దేరునా
ఆఁకలి గుక్కిళ్లుఁ దేరునా
గుత్తపుటాకలి గుక్కిళ్లుఁదేరునా
[15-113

ఆకలివేళ విసులింపవునా
మచ్చిక నాకలివేళ మంచివిరు
లింపవునా
హెచ్చిన రతులఁగాక యిందువల్ల నేమిరా
[15-42

ఆకలి హెచ్చితే అన్నము రుచిగోరు
ఆఁకలి గడు హెచ్చితే నన్నము
రుచిగోరును
జోకఁ బాపము హెచ్చితే
సుకృతము గోరును [10-37

ఆకసపు చంద్రునికి నాసపడు
ఆకసపుఁ జంద్రునికి నాసపడఁగానేమి?
వాకైరానిపతికి వలవఁగానేమి [15-66

ఆకసము మోవచల్లు
పూవుల తెప్పలమీఁద పొలఁతులు
వీవునెక్కి-
పూవులాకసము మోవఁజూఁచి చల్లుచు
[7-237

ఆకాశ మడ్డమా అవ్వలయు నడ్డమా
ఆకాశమడ్డమా అవ్వలయు నడ్డమా
శ్రీకాంతు భజియించు సేవకులకు
[5-191

ఆకాశముపొడవు ఆకాశమే యెరుఁగు
ఆకాశము పొడవు ఆకాశమే యెరుఁగు
ఆకడ జలధికోఁతు ఆ జలధే యెరుఁగు
[10-121

ఆటలో బ్రాహ్మణుడు
అన్నికర్మములుఁజేసి ఆటలో
బ్రాహ్మణుఁడనైతి
నన్ని వేదములనేటి యంగడివీధి
[6-6

ఆడబోయిన తీర్థమెదురైన జాడ
ఆడఁబోయిన తీర్థమది యెదురైన
జాడఁ గృష్ణుని గని సంతసించుచును
[అష్ట-1841

ఆడినదే ఆట
ఆడినదేయాటా ఆకేఁజక్కఁ జూడరాదా
వీడుదోడు వయసులు వేఱుకోవెట్టో
[13-328

ఆడుదనము అంగడివేయదగునా
అయ్యో ఆఁడుఁదనము
అంగడివేయఁదగిన
యయ్యెడనేఁ ద్రియమైతె యింక
పచ్చిగలదా
[17-283

ఆడేటిమాటలకు ఆదిఅంతములేదు
ఆడేటిమాటలకెల్ల నాదినంతములేదు
వీడని కర్మములకు విధిలేదు
[9-280

ఆబోతుకు బండెలేదు
భూమెల్లా మేసినా నాఁబోతుకు బండెలేదు
నేమపుఁ బ్రపన్నునికి నిందలేదు
[6-29

ఆరిచితే మూరడెక్కు
ఆరిచితే మూరఁడెక్కినదే నామకీర్తనము
కూరిమి శ్రీవెంకటేశ కొననాలికకును
[8-248

ఆవటించు సూర్యునికి అంధకారమెదురా
భావించి యన్నినేరాలు పరిహరించునతఁడే
ఆవటించు సూర్యునికి నంధకారమెదురా
[6-72

ఇంటగెలిచి రచ్చగెలుచు
ఇంటగెలిచికానీవు యిఁకరచ్చగెలిచేది
వెంటనే ఆనతీరాదా వినవలె నేను
[14-4

ఇంటిలోన కొక్కుదెచ్చిపెట్టుకొను
యింటిలోనఁ గొక్కుఁ దెచ్చి
యిరవుగఁజెట్టుకొంటే
దంటయై గోడలావడఁ దవ్వకేలమాను
[5-301

ఇంటిలో నిధానము
గక్కున శ్రీవెంకటేశ కలసితివి
యిక్కువలన్నియు నింక
నింటిలో నిధానము
[15-154

ఇంటిలోనిపోరు
వన్నిన పగల వెలుపటి వారికంటెను
ఎన్నరాని పగగదా యింటిలోనిపోరు
[12-198

ఇత్తడిదెచ్చి అపరంజిజేయు
ధరలోన సతిపాతకుని నన్నునిట్లు
అరయనిత్తడిఁదెచ్చి యపరంజిఁజేసెఁ
[5-185

ఇనుపగుగ్గిళ్లు
ఇందువల్లనేమిగద్దు యినుపగుగ్గిళ్లింతే
ఇందిరారమణు నేవే యిరవైనపదవి
[7-34

ఆవుగొంటె ఆవుపెంట దూడ
ఆకడ నావుఁగొంటె
నావుపెంటదూడయును
జోకలఁ గొన్నట్టివారి సొమ్మేకాదా ,
[7-207

ఆసగలిగినచోట ఆడినదే సరసము
ఆసగలిగినచోట నాడినది సరసము
వేసటలయ్యనచోట విచారములె
[17-126

ఇ

ఇనుము అడిచేవారిని తగరము
అడువమనుట
యెనలేక యెదిరికి యినుమడిచేవారికి
తన తగరమడువఁ దడవయ్యనా
[8-161

ఇనుము గుడిచిన నీరు
అనిశము దేహమున కన్నపానములిడిన
యినుముగుడిచిననీరు యెందుకెక్కినదో
[5-311

సడిఁబడి కుడిచిన కుడుపెల్లనినుము
గుడిచిన నీరై కొల్లఁబోయె [11-3-58

ఇనుము దాగిన నీరగు
వూహల నాభోగమెల్లా
వొళ్ళఁబడెనంటానుంటె
దాహముతోడ నినుముదాగిన నీరాయఁగా
[8-41

ఇరుగింటిపని ఎరగక పొరుగింటి పనికి పోవు
[అష్ట-3040

ఇలకుమింటికి సూత్రమెసగించు
ఇలకు మింటికి సూత్రమెసఁగించి మంచి
వెలఁది చల్లనియేటి వెలదినిగాంచి
[ప. యో. వి-3-1840

ఇల్లరికి పేరటముచెప్పు
ఇల్లరికి పేరటము వేఱచెప్పవచ్చేవే
వల్లదాన నీవు గొంతపైకొసరా
[13-97

ఇల్లులేనిముంగిలి
వెల్లిగొను మమతపై విసిగేవు యీ
యిల్లులేని ముంగిలి నీవేమి సేనేమే
[12-195

ఇసుకలెక్కపెట్టితే ఎంతైనా కలదు
యిసుకలెక్కవెట్టితే నెంతైనా కలదు
అసమదించని పుణ్యాలటువంటివే
[9-279

ఈ

ఈతకంటె లోతులేదు
యిందుకు నందుకునీడె
యీతకంటె లోతులేదు
[15-163

ఈతకు లోతుగలదా
బలిమిసేసీనతడు పట్టి పెనగనేల
యెలమినీతకు మిక్కిలిక లోతుగలదా
[13-68

ఈతలేని చల్లులాట
పూతమాటల సొలపు
బొంకులనెదూరేవు
యీతలేనిచల్లులాట యేమిసేసేవే
[12-195

ఈనగాచిన పిదప కుక్కల కిచ్చినట్లు
వేచందమునఁ గృపావివశుఁ యీన
గాచినపిదపఁ గుక్కల కిచ్చినట్లు
[ప. యో. వి-2-248

ఈపిగ వ్రణాలుకోరు
తెగని కర్మములు దేహములుగోరు
వగల యీపిఁగ వ్రణాలుగోరు
[10-107

ఈరుదియ్య పేనువచ్చు
హెచ్చి నేనేమనినాను
యీరుఁసయ పేనువచ్చు
కుచ్చితముగాదు లోనఁగూచుండేనేను
[17-336

ఈలకూరకు ఉప్పు అడుగుట
తలఁపులో నీవలెతాలిమి మాకున్నదా
దొలిసి యీలకూరకు నుప్పడిగేవారము
[14-131

ఈలకూరకు వుప్పుచాలదు
అయ్యరో నీవేకాదు ఆలినొల్లనివారు
వొయ్యనె యీలకూరకు
వుప్పుచాలదంకురు
[13-50

ఈలగద్దమూకలో కోడిపిల్లకు
తలారికమా
ఈలగద్దమూకలోన యించుక కోడిపిల్లకు
మూలమూలలఁ దలారికములు చెల్లునా
[16-33

ఈవెంత పొగడూ అంతే
పురిగొన్న యీవెంత పొగడూ నంతే
నరపతి చనవెంత నగవూ నంతే
[11-3-84

ఉ

ఉంకువపట్టిన మీద ఒడబాట్లున్నవా
[13-68

ఉట్టులతో తెగకోసికొను
ఒగియతీశ్వరు పోల్కినుట్టులతోడఁ
దెగఁగోసి కొన్నాఁడొ తెగువతోమున్నె
[ప. యో. వి-4-408

ఉప్పమ్మేవాడు చిట్లు కనడు
చేరివుప్పమ్మేవాఁడు చిట్లువేఁగనడట
వూరకే శ్రీవేంకటేశ కోపికతోడ[6-39

ఉప్పు ఒలికి ఇనుమడి
అప్పటికప్పటి మాటలంటి మింతే
వుప్పొలి కినుమడాయ
నూరకేవుండవయ్య [15-168

ఉప్పుచింది ఇనుమడించుట

చెప్పరాదిందాకనైతె చిలియున్నభావము
వుప్పుచిందినుమడించె నుండనుండగాను
[17–128

ఉప్పుచింది యెత్తితే వొకటి రెండవు

తప్పుగాదు రావయ్యా, దానికేమి దోసమా
వుప్పుచింది యెత్తితేను వొకటిరెండవుఁగా
[13–463

ఉప్పుదినుటా ? కాక ఉపతాపమా?

చెప్పనేల నీ గుణాలు చెలువుఁడ
చాలుఁ జాలు
వుప్పుదినుటాఁగాక వుపతాపమా
[13–303

ఉప్పుదిని ఉపతాపమందనేల

ఒక్కమాటే వుప్పుదిని వుపతాపమందనేల
చక్కజాడఁ దగినంతే చవిగొనరాదా
[11–131

ఉప్పువేసి పొత్తుకలియుట

పోనిపోని వుప్పువేసి
పొత్తుగలయ వచ్చీని
నేనోపఁగ యింతేసికి నిద్దురవచ్చీని
[15–138

ఉప్పువేసి పొత్తు గలయు

వినరె మాటల నుప్పువేసి పొత్తుగలసేని
వెనఁగి యెక్కఁడనైనా పెద్దచాపఁగాదు
[17–355

ఉప్పువేసి పొత్తుగలియుట

పోతరించి వుప్పువేసి పొత్తుగలయవచ్చేవు
చేతులఁ బట్టగరాదు చెలికూచితేను
[17–174

ఉరిసినయందుపై ఉడుకు చల్లినట్లు

పన్నివురిసినయందుపై నుడుకుచల్లినట్లు
యెన్నమాలో మేకు నేనేవిఁక నేలనయ్యా
[15–33

ఉలికి కాలగ కొఱివుల జూడినట్లు

మలినమై దేహమెల్లమఱచినఁ దలఁపించి
వులికి కాలఁగ గొఱివులఁ జూడినట్లు.
[4–167

ఉలిసిన మీద ఉడుకులు

నెరజాణ విన్నిటాను నీవేడ నేనేడ
వులిసిన మీఁదనింక వుడుకులునా ?
[13–303

ఉల్లిదిన్నకోమటి వూరక వున్నట్టు

వుల్లిదిన్నకోమటి వూరక వున్నట్టు
జల్లెడ నావాలు జారిపోయినట్టు
[7–260

ఊ

ఊకొంటే పైడికత

ఊరకుండితే మేలు వూఁకొంటేఁ
బైఁడికతౌను
బారపెట్టితే నలపు పచ్చి దేరెనందువు
[13–478

ఊదర ఐలిసినట్లు

పరదేశి పట్టణమున వదుగురుఁ
నేగురుఁగూడుక
తరఁగఁగ వరిచెడ నూదరఐలిసినట్లాయ
[11–3–6

ఊరుకున్నవారితో ఊరు ఓపదు

దూరినదాన నేనింతే తొల్లినీవు
శాంతుఁడివు
వూరుకున్నవారితోడ నూరోపదు
[13–85

ఊరుకున్నవారితోడ ఊరోపదు

ఊరుకున్నవారితోడ వూరోపదన్నమాట
నేరుచుకొంటినేను నీవేమిసేసేవే
[17–229

ఊరువాడెడు చెలమ

ఒడలిపై నీ చెమట వూరువాడెడు
జడియు నీతమకంబు చెలమ సంతతగరు
[12–75

ఎంగిలి బూరె కడుగుట
జడియక నీవేసేసిన చేతలు
సర్వమును నిలుపఁగవలదా
కడుగఁగ నేటికి నెంగిలి బూరెట
కడవేయనేల (?) నారాయణా
[8–257

ఎంగిలి బూరె కడుగనేల
చిబికివేసిన గింజచేతఁబట్టఁగనేల
గబుకకెంగిలిబూరె గడుగఁగ మరియేల
[7–260

ఎంచగ పంచగనెడమేది
చేచేతనే చేసినవెల్లా శ్రీపతి నీయాజ్ఞవిధులే
యే చాయలఁ బుణ్యపాపములకును
యెంచఁగఁబంచఁగ నెడమేదయ్యా
[10–76

ఎండకన్ను నీడ కన్నెరుగని
నెఱినెండకన్నును నీకన్నెపుడు
నెఱుఁగని వాఁడయ్యా నెలరాలనెండ
[ప. యో. వి–3–1860

ఎండకన్ను ను నీడకన్ను నెరుగని
కన్నియతుదినెండకన్నును నీడ
కన్ను నెఱుంగని కమ్మపూఁబోఁడి
[ప. యో. వి–4–142

ఎండకు నీడకుతీయు
పండిపొల్లవోయినా పట్టరానిమనసు
యెండకు నీడకుఁదీసి యింతకోపఁగలనా
[14–49

ఎండగాసే బయట యెక్కువ
వెన్నెలగాసె
యెండగాసే బయట ఎక్కువ
వెన్నెలగాసె
దిండు రేయిఁబగలొక్కదినమైనట్లు
[10–93

ఎండడాకక నీడ హితవెరుగరాదు
బండుసేయఁగ హరికిఁబంతమా
యటుగాదు
యెండడాఁకక నీడ హితవెఱుఁగరాదు
[5–11

ఎండనిచెట్టు పూస్తేనేం? కాస్తేనేం?
పొనిగియండనిచెట్టు పూచేనేమి కాచేనేమి
ననుచని పతి యంత నవ్వినానేమి
[15–66

ఎండపొడచూపు అక్కడనే వెన్నెలగాను
పూనివొకచోట నెండ
పొడచూపునొక్కడనే
నానిన వెన్నెలగాను నానారీతులౌను
[9–263

ఎండఱడ్డ నీడగోరు
యెందు యెండఱడ్డఁగాని
యింపునీడఁగోరఁడు
కందువ సంసారియైనఁగాని
మోక్షము గోరఁడు
[10–37

ఎండమావులచెరువులు
చెప్పేనామాట వినుచిత్తమా
చిప్పిలు నెండమావుల చెరువులు నున్నవా
[16–12

ఎండమావులుతాగ దగ్గరపోవు
దప్పికి నెండమావులుదాగ దగ్గరఁబోవుట
తప్పఁ జదువులలోఁ దత్త్వము నెంచుట
[6–49

ఎండమావువెల్లా నీళ్లంటాసమ్మినట్టు
నీచుయెండమావులెల్లా నీళ్లంటా నమ్మినట్టు
చూచిచూచి యింద్రియాలె సుఖమనఁలసె
[9–151

ఎండమావుల నీళ్లు ఏరులంట నుండినట్టు
నిండిన నికలపోక నేనెరఁగఁగా నావద్ద
సుండుగా నావాడవని వుంటిఁగాని
యెండమావుల నీళ్లు యేరులంటానుండినట్టు
కొండవంటి యాసచేత కూళదాననైతి
[17–51

ఎంతతొండమున్న దోమ ఏనుగవునా?
పంతములన్నియు నేరుపరచేటవే వోసి
యెంత తొండమున్నా దోమ
యేనుగవునటే
[13–191

ఎంతవడి కెంతవడి
ఇంతయేఁతురా సతుల నెందాఁకను
యెంతవడి కెంతవడి యిప్పుడా నీవలపు
[14–31

ఎంతవెలుగునకు అంతేచీకటి
యెంతవెలుగునకు నంతేచికటి
యెంతసంపదకు నంతాపద
[9–277

ఎంతసంపదకు అంత ఆపద
యెంతవెలుగునకు నంతేచీకటి
యెంతసంపదకు నంతాపద
[9–277

ఎందోకోకలువేసి కొక్కెరలవెంట
బారాడుట
యిలనరుల గొలుచు నెందోకోకలువేసి
బలుకొక్కెరలవెంటఁబారాడుట సుండి
[8–169

ఎక్కనెక్క పొడవు
ఘాతలఁ గర్మకర్మగతులు
యీ సంది వింతే
పోతరించి యెక్కనెక్కఁచూడవే
[10–9

ఎక్కితే ఏనుగు గుజ్జు
యేలీలాగెలువరాదు యెక్కితే
యేనుగుగుజు
లోలోన మమ్మునింక లోఁచి చూడనేఁటికి
[13–222

ఎద్దుతస్నినని గుర్రముచాటుకేగినయట్టు
బూటకములనెల్ల బొరలి సంసారంబు
పాటుదెచ్చిన యీ బ్రదుకు
పీటుగ నెద్దుదస్నినని గుట్టము
చాటుకేఁగిన యట్టి చందమాయె
[11–3–74

ఎద్దులెప్పటివే గోనెలే కొత్తలు
కొల్లయెద్దు లెప్పటివే గోనెలేకొత్తలైనట్లు
చల్లని నేనొకఁడనే జన్ముములే వేరు
[7–284

ఎద్దేమెఱుగు నడుకుల చవి
ఆఁపఁగ నెద్దే మెఱుఁగు
నడుకులచవి మూట
మోపరివి నీకు నా ముదము ముద్దా
[11–3–21

ఎనిపినతెడ్డు చపు లెరుగునా
పనిలేదేమియునాకు పంపుడు నీబంటనింతే
ఎనిపినతెడ్డు చౌ లెరుఁగునటవయ్య
[11–1–101

ఎనుపోతుతో నెద్దునేరుగట్టినట్లు
ఎనుపోతుతో నెద్దు నేరుగట్టినయట్లు
యెనసి ముందర సాగదేఁటి బ్రదుకు
[5–98

ఎరుకే జ్ఞానము మరపె సమాధి
పొరినెరుకే జ్ఞానము పొంచిమరపె సమాధి
సొరిది నేఁడింకకంపె సుఖమున్నదా
[10–246

ఎరుకలేని మరపు
తెరవ నీకితనికిఁ దియ్యపుఁగూటముల
యెరుకలేని మఱపునేమినేనేవే
[12–195

ఎర్రిమానిబంక వెర్రిమాననేలయంటు
నాఁతునేనెడిగే నొమ్ము
నాకుఁదెచ్చియిచ్చెనంటా
వాఁడిమి నీవేలయింత వాదించేవే
వేఁడ యెఱ్ఱిమానిబంక వెఱ్ఱి
మాననేలయంటు
పోఁడిమిఁజేసినవారి పుణ్యమింతేకాక
[17–30

ఎసరెత్తుకొని లేళ్లు ఏవనితోలు
ఎసరెత్తుక లేళ్లేవని తోలక
పసఁదన నిధిఁగల పాఁకే సుఖము
[9–256

ఏనుగుచేతి చెఱకు గైకొను
చెలఁగి యేనుఁగుచేతి చెఱకుఁగైకొనఁగ
నలవియే యెవ్వరికైనా నాకరణి
[అ. మ. క–518

ఏనుగుదిన్న వెలగపండు
లలినేనుగుదిన్న వెలఁగపంటిబేసము
వలెనే పోఁగల వెల్లవడిఁ దానేపోవురే
[6–140

ఏనుగునెక్కఁ దిడ్లుదూరుట
హరినీకు నిచ్చునట - అనుమానమేల
తెరలి యేనుగునెక్కఁ - దిడ్లుదూరెదరె
[సు–35

ఏనుగమీదవాని సున్నంబడుగు
వసుసనేనుగమీద వాని సున్నంబడుగ
వచ్చునా నీకిట్లుఁ గర్మమా
పరమ పురుషోత్తముని భ్రమతఁబడి
నీవిట్ల బట్టబయలై తిగా కర్మమా
[5–187

ఏనుగులతోడ యేలాటలు
ఏనుగులతోడ నేల యేలాటలు
కానుకలిచ్చె గుట్టు గనుకొనెను
[17–131

ఏనుగుతోడి ఏలాటలు
యేమయ్యా యేనుగులోడి
యేలాటలిఁక నీకేల
కామించి నీకు నీవే కరుణించేవుగాక
[18–122

ఏనోరుపెట్టుకు కావుమందును
ఏనోరుపెట్టుక నిన్నున్నేమని కావుమందును
నేనిన్నుఁ దలఁచినది నిమిషములేదు
[8–60

ఏరితే మలిగండ్లు ఎందులోలేవు
ఓరుపు గలవారికి వోరుచుకొంటేనేమేలా
యేరితేను మలిగండ్లు యెందులోనులేవు
[13–194

ఏరుగుడిచి కాలువ పొగడనేల
కాలము నేరు గుడిచి కాలువ పొగడనేల
పాలించ నీవుండఁగాను వరచింతలేల
[9–124

ఏరుగుడిచి కాలువబొగడబోతే
యెరవెరవే
గరిమ నేరుగుడిచి కాలువఁబొగడఁబోతే
యెరవెరవేకాక యితవయ్యానా
[8–67

ఏరుగుడిచి కాలువపొగడుట
ఈతని నెఱిఁగకుంటే
నిలస్వామిద్రోహము
ఘాతల నేఱుగుడిచి కాలువపొగడుట
[9–247

ఏరులైన ఎదురెక్కఁ
యేరులైన నెదురెక్కఁ
యిట్టివీనిఁబొడగంటే
యీరీతి మనము వచ్చేదేమి సోద్యమే
[17–161

ఏలితేనే బంటు
యేలుమ శ్రీవేంకటేశయేలితేనే బంటందురు
పాడేటివారము నిన్ను బత్తి చేకోవయ్యా:
[14–155

ఓ

ఒకటి సహస్రమగు
అలరుచు నొకటి సహస్రమై పెరిఁగి
చలిమీఱి శాఖోపశాఖలై నెగడి
[ప. యో. వి–4–99

ఒక్కకొలికికి దెచ్చు
అలవి మీఱిన ముత్తింబులనొక్క
కొలికికిఁ దెచ్చు నీకొమ్మ పల్వరుస
[అ. మ. క–2522

ఒక్కటంటె రెండగును
వొక్కటంటే రెండయ్యునూరక
వుండనియ్యరే
వెక్కసమైతే దనలో వెలయించేగాని
[13–235

ఒక్కదినమే మూడుగాలములు
ఎండఁగాఁపురము నేతు నేదినిజ మేదిగల్ల
మందర నొక్కదినమే మూఁడుగాలములా
[10–47

ఒట్టిన అపరాధము వొడ్డించుకో వశమా!
[సు. 2–15

ఒళ్లెబెట్టిన సొమ్ములు ఒద్దికెకూడుండు
యిల్లిదెశ్రీవేంకటేశ యిటు నన్నుగూడితివి
వొళ్లెబెట్టిన సొమ్ములు వొద్దికేఁగూడుండవా
[13–254

ఓకల పులుసు కలువులబుచ్చు
యేఁకట దీరసీకు నెంచరుగలరని
వోఁకలపులుసు కలువులఁ బుచ్చవలెనా
[12–1

ఓడగట్టిన దూలము
వొట్టుకశ్రీవెంకటేశ వోడఁగట్టినదూలము
అట్టునిట్టుఁ బొరలినా నందవాయు దెపుడు
[8–97

ఓడకు దూలమైనక్రియ
ఓడకు దూలమైనక్రియ నోడక
కూడము వెంకటేశ్వరా
[శృం. శ–31

ఓడలు బండ్లవచ్చు
ఈడనే శ్రీవెంకటేశ యింతి
గూడితివి నీవు
నోడలు బండ్లవచ్చు వుండవయ్య నీవు
[13–328

ఓడపిడిచి వదర ఊరకేల పట్టు
ఓడపిడిచి వదర వూరకేళ పట్టేల
గోడగడుగ నడుసే కురిసేనో మనసా
[8–196

ఒక్కరు నోచిన సొమ్ము
లొకరి కేలవచ్చు
[17–30

ఒగరుగారపు విడెముబ్బించినట్లు
నగయించు నొకవేళ నలఁగించునొకవేళ
వొగరుఁగారపువిడె ముబ్బించెనట్లు
[7–189

ఒద్దనేకాలమునుండు ఉండుండి
దవ్వయిపోవు
వొద్దనేకాలమునుండు వుఁడుండి
దవ్వయిపోవు
నిద్దపుఁగల్లయందమో నిజమందమో
[9–270

ఓ

ఓడవిడిచి వదరు
ఇంటివేలుపు వెంకటేశుఁ గొలువకపతుల
వెంటఁదిరుగుట వోడ విడిచి వదరిడుట
[11–3–38

ఓపితే చానే తగిలి ఓపకున్న దానే
మాను
ఓపితేఁదానే తగిలి వోపకున్నఁ దానేమాని
మాపురేపు నలయించే మాయ మాకేలా
[8–190

ఓపితేనే కైకొంట ఒల్లకుంటే మానుట
ఆపదలులేని సుఖమదియెపోపరతి
వోపితేనే కైకొంట వొల్లకుంటేమానుట
[10–223

ఓరుపే నేరుపు
ఓరుపే నేరుపు సుమ్మివువిదలకు
మారుకోకు మగచాని మనసు మెత్తనిది
[13–248

ఓవరిలోననే ఉండి ఒడబాట్లు

నీవు నాతఁడొక్కఁ జేసేమునీవావమె
ఓవరిలోననే వుండి వొడబాట్లేమిటికె
[17–40

ఔ

ఔషధ మపథ్యమును సరి
అంతటా నౌషధ మపథ్యమును సరి
ఏంతే మిగిలెను వేసఁజేకంది *[9–277*

క

కంచము కాలచన్నఁ
పెంచేటి తల్లిదండ్రులు ప్రియమై
వర్ధించఁగాను
కంచము కాలఁదన్న సంగతియాబిడ్డలకు
[8–20

కంచము లోపలికూడు
ముంచిన వేడుక తోడ మెక్కఁటగాక
కంచములోపలి కూడు కాలఁదన్ననేఁటికే
[5–322

కంట పత్తిపెట్టికాచు
గంటవెంటలో తగులు కాఁపురమా
కంట వత్తిపెట్టి కాచేకాఁపురమా
[6–34

కంటికి కంటిరెప్పకాచుకవుండు
కంటికిఁగంటిరెప్పకాచుకవుండినయట్టు
వొంటిదేహమెల్లా జేవొడ్డుకొన్నట్టు
[6–96

కంటికిచూపు పేరయ్యానా
కాంత నీవుగూడఁగానేఁ గంటినేలలోఁగేవు
వింతగాఁ గంటికిఁజూపు వేరయ్యానా
[15–153

కంటే సుంకము కానకుంటే బింకము
కంటే సుంకము మరి
కానకుంటే బింకము
యింటికాఁడ మాతో మాయకేల
నేనేమిఁకను
[17–88

కందిగింజను కాపువానిని వేచకచవిగాదు
కేనమేటికి గందిగింజను గాఁపు
వానిని వేచకెవ్వలఁ జవిగాద
[ప. యో. వి–7–763

కందుప బోయిన నీళ్లు కట్టగట్టు
ముంచే తొలఁగవలె మోఁపోకసంగమెల్ల
కందువఁబోయిన నీళ్లు కట్టగట్టవచ్చునా
[10–66

కందువెఱిగి చీకటి దవ్వుకొను
ఎందరివెంట నెట్లు దిరుగవచు
కందువెఱిఁగి చీఁకటి దవ్వుకొనుఁగాక
[11–3–72

కట్టినఓడ దూలము
కట్టినోడ దూలము కాయపు సంసారము
దట్టమైన ప్రాణులకుఁ దనివేడదయ్యా
[10–24

కట్టువదలిన క్రేపు
ఒడలిపై నీచెమట వూరువాడెడి చెలము
జడియు నీతమకంబు సంతతగరు
కడగంటి నీచూపు కట్టువదలినక్రేపు
పడినిన్నుఁ గరఁగింపవశమానాకు
[12–75

కడనున్న గొడ్డలి కాలిమీద వైచుకొను
కడనున్న గొడ్డలిఁ గాలిమీఁదటికిఁ
దొటిఁబడవైచుకోఁ దొడరినయట్టు
[ప. యో. వి–4–1501

కడలిలో ఉప్పు అడవిలో ఉసిరికాయ
కడుచిత్రమిదిగాదె కడలిలో నుప్పు
నడవిలో నుసిరికాయయుఁగూడినట్టు
[ప. యో. వి–2–285

కడలుడిపి నీరాడు
కడలుడిపి నీరాడఁగాఁ దలచు వారలకు
కడలేని మనసునకుఁ గడమ యెక్కఁడిది
[11–3–97

కడుపులో గాళ్లుండగా

కడపటఁ గడుపులోఁ గాళ్లుండఁగాను
పుడమిపైఁ బుట్టకపుట్టెఁ బొమ్మనుచు
[ప. యో. వి–3–1864

కడుపులోచెయివెట్టి కలచినట్లు

చెడుగుకోపంబింత నేనెఁగా యనుచు
గడుపులోఁజెయివెట్టి కలఁచినట్లగుచ
[ప. యో. వి–4–1020

కడుపులోనుండగానె

కలవి నుదుటవ్రాయు
కడుపులోనుండఁగానె కలవి నుదుటవ్రానె
తడవిదైవముచేత దాఁటవసమా
[5–214

కడుపులోపలి చల్ల కదలకయుండు

అడవులఁ దరుల మహాశైల పరులఁ
గడుపులోపలి చల్లఁగదలకయుండ
[అ. మ. క–1981

కడుపు నిండదు కన్నూతనియదు

కడుపునిండదు కన్నూఁదనియదు
కడఁగిలోని యాఁకిలియుఁబోదు
[11–3–58

కడుపెంత తాగుడుచు కుడుపెంత

కడుపెంత తాఁగుడుచు కుడుపెంత దీనికై
పడనిపాట్లు నెల్లఁబడి పొరలనేలా
[5–205

కడుపే చెరువగు

పుడమిఁ బుట్టితిమి బుద్ధినెరిఁగితిమి
కడుపే చెరువవుత గానమయ్యా
[10–136

కతకు కాళ్ళడుగు

కదిసిచెప్పే కతకుఁగాళ్ళడిగితిఁగాక
యెదురుమాటాడ నీతో నెంతదానను
[17–460

కనకము కనకమే ఇనుమినుమే

కనకము కనకమే కడునినుమినుమే
వెనకసరి దూఁగితే వెలువకురాదు
[8–119

కనకాద్రికి పైడివలెనా

విహితకర్మమునేసి వెదికేటి హరినిట్టె
సహజమై కొలచేటి సరసునికి
గహనపుఁ గర్మలు కడమవై ననేమి
మహిగనకాద్రికి మజిపైడివలెనా
[6–68

కనిగుడ్డు విని చెవుడు

కనిగుడ్డును నదె విని చెవుడును నదె
ననిచె జగత్తు నడచీనదివో
[8–185

కన్నదే కందికుడుము

పయ్యద దొలగగానే పట్టేవుకుచముల
నెయ్యపు వీటునికెల్ల నేర్పుగా యిది
గయ్యాళిరతిఁ గన్నదే
కందికుడుమన్నమాట
నియ్యందే శ్రీవెంకటేశ నిజమాయనేడు
[13–261

కన్నదేటిదో విన్నదేటిదో

కన్నదేఁటిదో విన్నదేఁటిదో
కాఁగల దిఁకనేదో
నన్నుంగానను నిన్నుంగానను
నడము బట్టబయలు
[9–29

కన్నప్పుడు మొక్కులు

కానకున్న దక్కులు
కన్నప్పుడే మొక్కులూను
కానకున్నఁ దక్కులును
పన్నియింత నేయ నీకుఁ బగదాననా
[17–452

కన్నవారిదే కందికుడుము

కన్నవారిదెకాదా కందికుడుమన్నమాట
యెన్నఁడునుఁ జెప్పఁగ విని యెరఁగవోన్
[17–30

కన్నుదెరచుటొకటి కనుమూయు
టొకటి
ఇన్నియుఁ జదువనేల యింతాపెదకనేల
కన్నుదెరచుటొకటి
కన్నుమూయుటొకటి
[10–64

కన్నుమూయ ద్రొడ్డులేదు
కాలుచాచ ఇమ్ములేదు
కన్నుమూయఁద్రొడ్డులేదు
కాలుచాఁచనిమ్ములేదు
ఉన్నద్రవ్వి క్రిందనైన మనికిలేదు
[5–67

కన్నులలోని కళంకు తెలియలేక
చందురు నలుపణకించు
కావించి కన్నులలోని కళంకు దెలియలేక
ఆవలఁజందుని నలుపణఁకించినట్లు
[8–192

కన్నులుమూసితేనే లోకము పురగు
సన్నలనేఁ దిట్టేదాన సాధించ
వెన్నడూసీవు
కన్నులు మూసితేనే లోకము మఱఁగు
[13–68

కన్నులుమూసి పాలుతాగుట
పైకొని కన్నులుమూసి
పాలుఁదాగఁబోతేను
జోకగా నింటివారు చూడకమానేరా
[16–45

కన్నులెంత పెద్దవైనా కలిమే
చన్నులెంత పెద్దవైనా జవ్వనమే
మన్నించే యతనికి మరిగొందరు రానీలే
కన్నులెంత పెద్దవైనా కలిమేకదా
మున్నింటి వారికతడు
మొక్కలెల్లా మొక్కనీవే
చన్నులెంత పెద్దలయినా జవ్వనమేకదా
[13–84

కన్నెరుగకున్న కడుపెరుగు
కన్నెఱుంగకున్నం గడుపెఱుంగు
నంద్రు లోకులు
[వై. వ! మా. గీ–4

కప్పురము కస్తూరిగా మూకొను
వొప్పుగా నందరి పూర్వుల్ క్రమ్మై
నందుకు గురి
కప్పురమదేకాక కస్తూరిగా మూఁకెనేరా
[7–233

కప్పురము తిన్ననోట కడు దప్పిగలదా
చెప్పినట్టు సేయవే చెలువుని
కప్పురము దిన్ననోటఁ కడు దప్పిగలదా
[13–68

కప్పురవిడెములోన కారమెంచచోఁదీ
కప్పురవిడెములోన కారమెంచచోఁదీ
గుప్పేటి నీకౌగిలిలోఁ గొసరేది
[13–270

కర్ణధారుడులేని జలధివడిమియోడ
నెట్టనఁ గర్ణధారుఁడులేని జలనిధి
నడిమియోడవంటిది
బట్టబయటనే పరమేశ్వర నీపై భక్తి
లేనివానిబదుకు
[7–86

కర్మమెంత చేతయు నంతే
తనకర్మమెంత చేఁతయునంతే
గొనకొన్నపనియెంత కూలినంతే
[11–3–84

కలగన్నచోటికి గంపయెత్తినట్లు
కలగన్నచోటికిని గంపయెత్తినయట్లు
అలవుమీఱినదెట్లనమ్మా
[12–64

కలగన్నవాడు మేలు కనినటువలె
కలగన్నవాఁడు మేలు కనినటువలెనే
తలఁగి ప్రపంచమెందో దాఁగితేదాఁగె
[5–256

కలచిచిందనేపట్టె కడవనించగపట్టె
కలఁచి చిందనేపట్టెఁ గడవ నించగఁబట్టె
కలుషపు దేహబాధఁగలకాలము
[5-14

కలలోన గంజి
కలలోనగంజియేకాని మాయత్త
పిలిచి యొకింతైనఁ బెట్ట దన్నంబు
[అ. మ. క-5990

కలలోని రతులు
తలఁచి చూచితేనే తప్పులుఁబాపులె
కలలోని రతుల యాఁట వంచిది
[16-12

కలిగిననాడే చుట్టరికంబుల తిరుగు
కలిగిననాఁడే చుట్టరికంబులఁ దిరుగునివి
నఁగడనివి సతమని
మతినమ్ముట పాపమయా
[9-68

కలలోపలి సంభోగము
కలలోపలి సంభోగము ఘనమగు
సంపదలిన్నియు
వలలోపలినిడి పరువులు
వన్నెలనిభవములు
[6-133

కలిమిలేని గర్వము
ఫలములేనియట్టి పనులేలాకడు
కలిమిలేనియట్టి గర్వమేలా
[7-180

కలి ముదిరి మేడిద
మీలోనే కలిముదిరి మేడిదాయను
జాలిదీర నెటువలె నరపమాడేనే
[14-231

కల్లందమో నిజమందమో
కలలోన నిట్లనే కాఁపురము నిట్లనే
నిలుపు గల్లందమో నిజమందమో
[9-270

కల్లతో నిజమోపదు
చెల్లఁబోనీ చెప్పినట్టు సేయనైతినావోరి
కల్లతో నిజమోపదు కలదింతేకాక
[17-253

కల్లలాడనేల అనలువెట్టుకోనేల
అట్టికల్లలాడనేల అనలు వెట్టుకోనేల
యెట్టివారికైన యివి యెడ్డతనమే
[17-253

కస్తూరీ నలుపే తెలుకపిండి నలుపే
ఆనికస్తూరీ నల్లనంఁజె డెలుకపిండీ
యీనెపాన నల్లనంఁ జె నేమందునే
[15-58

కస్తూరైనా మేదించక యెనయదు
మేకొని కస్తూరైనా మేదించక యెనయదు
ఆకడ నీవువోరి అటువంటివాఁడవు
[13-8

కా

కాగక మీగడ కట్టదు
రాఁగదె పాయము రచ్చలఁబెట్టక
కాఁగక మీఁగడ గట్టినటవె
[14-255

కాగిన యినుముమీది జలములు
పొదలి సంచితంబులు వడిఁబెరుగును
పొలియును జీవుని పుణ్యముఁ జాలక
యెదిగిన పుణ్యం బిగురును కాఁగిన
యినుముమీఁది జలముల వలెను
[5-199

కాడిన పోట్లలో కత్తిగోసినట్లు
వేడుకలన్నియు మాని
వేదనల నుండఁగాను
కాడిన పోట్లలోన కత్తిగోసినట్లు
[4-167

కాకతాళన్యాయము
చేకూరు నింద్రుఁ బూజించిన మీఁదఁ
గాకతాళ న్యాయగరిమ వర్తించు
[అ. మ. క-1971

కామధేనువుమాని యెద్దుపిదుకుట
గద్దరిజీవుఁడు కామధేనువుమాని
యెద్దుఁ బిదుకఁ జొచ్చె నేది దెరఁగు
[11-2-65

కాలినపుండ్లలోన ఉప్పులుచల్లు
కప్పినఁబోవు నేఁతలు కాలిన పుండ్లలోన
నుప్పులు చల్లక తలరో సతులు
[12-33

కి

కిందపడి మరికాని గెలుపెరుగరాదు
ఇంచుకొఅకె యిందఱును నిట్లయిరి
కిందుపడికాని మఱి గెలుపెఱుగరాదు
[5-11

కు

కుందమునకు పరిమళమందిన క్రియ
కుందమునకుం బరిమళ
మందినక్రియ వృత్తపదము
లలరుచు మండన్
[సం. ల-30

కుక్క-కాటు చెప్పుఁ బోటు
యెక్క-వైన తిరువేంకటేశునిఁదలఁచలేక
కుక్క-కాటుఁ జెప్పుటా(పే?)పైకూడె
నెన్నిరోఁతలు
[11-3-77

కుక్క-తోక బద్దలువెట్టి కట్టినా చక్క-నా
పాయఁదీసి కుక్క-తోఁక
బద్దలువెట్టి బిగిసి
చాయకెంత గట్టినాను చక్క-నుండేనా
[5-190

కుక్క-నోట కళాసము
అక్క-డ నా పాట్లువడి యిక్క-డ
నీ పాటుపడి
కుక్క-నోట కళాసమై
కొల్లఁబోయ బదుకు
[11-3-24

కుడిచేదన్నము కోకచుట్టిడిది
కుడిచేదన్నము కోకచుట్టిడిది
నడుమంత్రపుపని నాఁటకము
[9-287

కుమ్మరవాడు లేకే కుండ దా పుట్టునా
కుమ్మరవాఁడు లేకే కుండ దాఁబుట్టునా
నెమ్మినీవు పుట్టించక నేనే పుట్టితినా
[6-130

కుమ్మరావమున చెంబువెదకు
కుమ్మరావమునఁ జెంబుకోరి వెదకనేల
నమ్మిన శ్రీపతిఁ గొల్చి బదుకరో ప్రజలు
[10-135

కుమ్మరికి ఒకయేడు గుడియకొకనాడు
కుమ్మరికి నొకయేఁడు
గుడియకొకనాఁడేను
నమ్మి తలఁచిన విష్ణునామంబుచేత
[5-64

కూ

కూకులు వత్తులగుట
చేకొని యొకతెయుంపె నిగ్గువడివెళ్ళివచ్చి
కూకులు వత్తులుగాను కూళదాననా
[17-189

కూడుచీరగానిచోటు
కూడు చీరగానిచోఁ కొరగానిపాఁ
వాడివాడివేసారితి వడిలివేసారితి
[11-3-22

కూడులేక ఆకటికి కూరదిన్నట్లు
కూడులేక యాఁకటికిఁ గూరదిన్నట్లు
ఆడనీడ మోవి చిగురాకు దినేరయ్యా
[5-137

కూడువండుట గంజికొరకా
కూడువండుట గంజికొరకా-తనకు
వేడుకలో గల సుఖము వెదుకుటకుఁగాక
[11-3-49

కూడువేడైతే కూరాకు నంజినట్టు
కుంగక కూడవేఁడైతే కూరాకు నంజినట్టు
పొంగుచు నీనా సందిపొందు వెల్లనిదివో
[17–444

కూడువేడైతే పెదవులోరుచునా
బెడసికూడు వేఁడైతే పెదవులోరుచునా
జడిసీ దగుపాపైతేఁ జవివుట్టుఁగాక
[13–81

కూర ఎంతైనను కూడు గాదు
వరగనుల్కలు నూఱుబండి మోఁకిలఁగాదు
కూర యెంతైనను గూడుగాదు
[నీ. శ–70

కూరవండి కసవేరగోరు
యీరీతి శ్రీవెంకటేశ యిన్నిటాశరణని
కూరవండి కసవేరఁగోరీనాజీవుఁడు
[8–175

కూలిచ్చినవారు పనిగొనక విడువరురా
బాలకినై యెంత సిగ్గువడినాను నీకేమి
కూలిచ్చినవారు పనిగొనక విడుతురా
[14–184

కొ

కొంకితెంచి ముడిగొంటే కురుచే కాదా
ఇంకా నో దైవమా యేల వెట్టిదవ్వించేవు
కొంకితెంచి ముడిగొంటే కుఱుచేకాదా
[8–175

కొంగుపసిడి
తెమ్మలుగా మోవి తేనె లొసఁగుదువు
కొమ్మలపాలిటి కొంగుపసిడివి *[18–86*

కొంగుపైడి
చేరి కొల్చినవారికిఁ జేవట్టు గుంచమవు
కోరి నుతించినవారి కొంగుపైఁడివి
[6–173

కొంగు బంగరువు
కోరిన కోర్కెయు కొంగు బంగరువు
సారె విష్ణుదాస్యము లోకులకు *[5–264*

కొంగుభత్యము
ప్రేమపు నీ యధరమే పెట్టరాని జీతము
కోమలి నీ తమ్మలమే కొంగుభత్యము
[12–205

కొండంత కనకము వెచ్చపు పోకకు
వెలఱిడినట్టు
కొచ్చికొచ్చి యొక కొండంత కనకము
వెచ్చపుఁబోఁకకు వెలయిడినట్లు
[9–285

కొండ తలనెత్తుకొను
పొలసువైవఁగ నిదె పోపొమ్ముకొండ
దలనెత్తుకొన నీకుఁ దరమె యింతేల
తొలఁగరా యీమెరతోఁపు లేమిటికి
[వ. యో. వి–4–956

కొండతో దగరు డికొను చందము
కొండతో దగరు డీకొనిన చందము
నండజాధిపుతోడ నహి పోరునట్లు
[వ. యో. వి–7–1179

కొండదవ్వి ఎలుకబట్టు
ఎంతవెట్టిఁ గొండదవ్వి
యెలుకఁబట్టెదనేను
పంతపు శ్రీహరి నాభ్రమ నాటవే
[11–49

కొండదవ్వుట ఎలుక కొరకా
కొండదవ్వుట యెలుకకొరకా-తాఁ
గొండ యెక్కుట దిగుట కొరకా
[11–3–49

కొండదవ్వుట ఎలుకపట్టుట
కొండదవ్వుట యెలుక కోరి పట్టుట దీన
బండాయ సంసార బంధము
[11–3–109

కొండల నునుపులు

కొండల నునుపులు కొనకొన మమతలు
అండలకేగిన నదవదలు

[5-24

కొండల నున్ననిచూపు

యెండమావులనీరు యేకతపు పొలయలుక
వండఁగ వండఁగ నట్లు వలపులెల్ల
కొండల నున్నని చూపు
గానకొన్న వెడయాస
అండనుండే విభుని నలయించనేలే

[13-231

కొండలమీద పిడుగు పడ్డట్లు

సరిలేని దుష్కర్మ సంఘములు రాసులై
పెరుగఁజేయుచుఁ బ్రాణి పెంచుఁగాకేమి?
బెరసి కొండలమీఁగఁ బిడుగుపడ్డట్లైను
తిరువెంకటాచలాధిపునిఁ దలఁచినను

[5-64

కొక్కుదెచ్చి పెట్టుకుంటె గోడలు

తవ్వక మానునా
యింటిలోనఁ గొక్కుదెచ్చి
యిరవుగ బెట్టుకుంటే
దంటయై గోడలు దడఁవవ్వ కేలమాను

[5-301

కొట్టగొన తెక్కించు

కోరి మొదలికి దించు
కొట్టఁగొనతెక్కించుఁ గోరిమొదలికిదించు
మట్టులే దింతింతని మరియు నీ మాయ

[9-251

కొట్టిన పిండి

కూడినవారికి రతి కొట్టినపిండి వంటిది
కూడనివారికి కలగూరవంటిది

[13-204

కొత్తజవ్వనమునకు గురుతులేదు

[13-196

కొనుట వెగ్గళము దాతినుట అల్పము

కొనుట వెగ్గళము దాఁ దినుట
యల్పము మీఁదు
గనుట వినుటలే కదా కడచన్నభవము

[5-49

కొమ్మమాకు నీడలు

గుత్తమైన మేడలు కొమ్మమాకు నీడలు
కొత్తసున్నపుటిండ్ల కొరయాలమాకును

[17-344

కొలిమిగూటిలో నూదులమ్ముట

కొమ్మచూడవె కొలిమిగూటిలో
నమ్మెడి నూదులె యిదెపీడు
యెమ్మెలు నెరుపుచు నెక్కుడ దిరిగో
నమ్మిక బొంకుల ననుసొలసి

[3-72

కొలుచుండి పొల్లుకడబడు

చెంది వీచే గాలొకచే చేనిపంటా నొకచే
పొందిగట్టు కొలుచుండి పొల్లుకదఁబడును

[8-14

కొలుచు దంచుట పొట్టుకొరకా

కొలుచుదంచుట పొట్టుకొరకా-తాఁ
కులజుఁడై మూఢుఁడౌ కొరకా

[11-3-49

కో

కోక చాకి ఇంటవేసి కొక్కిరాల

వెంటబోవు
కోక చాకి యింటవేసి కొక్కిరాల
వెంటబోతే
ఆకడ పురుషార్థమునందీనా జీవుఁడు

[8-175

కోకపెట్టిన గంజి

చేతఁబట్టిన యట్టి జిడ్డు లెక్కకురాదు
కోకఁబట్టిన గంజి కూర్చరాదు

[ని. శ-71

కోటికి పడగెత్తు

గాటమైన సంపదల కడలేని పుణ్యాల
కోటికిఁ బడగెత్తక కొంచెవడనా

[5-202

కోటికి పడగయెత్తు

కోటికిఁ బడగయె త్తి కొంకనేల
యీటులేని పదమెక్కి యీకనేల చింత

[10-40

కోటికి పడిగె

పలచని వట్టి శిగ్గు పదారువేలకుఁబారె
బలిమినిఁ గోటికిఁ బడిగె త్తవయ్యా

[14-276

కోటికి పడెగె

మేటియైన గొంతిదేవి మేనల్లుఁడీతఁడా
కోటికిఁ బడెగె గానుకొండ యె త్తెను

[10-6

కోటికి పడిగెత్తు

యెమ్మెల శ్రీవెంకటేశ యిద్దరితో
మొగమోట
యమ్ముల కోటికిఁ బడిగె త్తెను నీ రతులు

[14-66

కోటియైనా ఆటది

కక్కురితికి జొచ్చునా
ఏటిజాణతనమే యేమే నీవు
కోటియైనా యాఁటది
కక్కురితికిఁజొచ్చునా

[7-51

కోటివిద్యలు కూటికొరకె

కోటివిద్యలనుఁ గూటికొఱకె పో
చాటున మెలఁగేటి శరీరికి

[11-44

కోడికి తవ్వబొయ్యేది తిప్పపెంటలే

మక్కువనింకా నమృతమయమైనఁగోడికి
తెక్కలఁదవ్వబొయ్యేది తిప్పపెంటలె

[6-33

కోతికి వెర్రెత్తినట్లు

యెడమియ్య కుండవలె
యెడమిచ్చితె గోపము
విడివడ్డ కోతికి వెట్టె త్తినట్లు

[2-369

కోపగించుకొననేల కోరి వేడుకొననేల

[7-253

కోమటిండ్ల పొరుగు

ముద్దుముద్దు నేసి నిన్ను
మోవఁబెంచె మీతల్లి
పొద్దుపొద్దుఁ గోమటిండ్ల
పొరుగాయ బదుకు

[15-73

కోమటి మేనరికము

కులికి నేఁ గొసరఁగఁ గోమటి
మేనరికమా
నెలవై సుఖాన నుండు నీవే వొక్కఁడవే

[17-305

కోవిల భూతాన్ని పలికించుట

నాలాయించి నేనైనా నావల్లఁగల్ల లేకుండా
బాలకోవిల భూతముఁ బలికించేగాని

[13-181

గ

గంటవెంటలో తగులు

గంటవెంటలో తగులు కాఁపురమా
కంటవత్తివెట్టి కాచేకాపురమా

[6-34

గంతివంటిగుణము గాలివంటిప్రాణము

గంతివంటి గుణమింతే గాలివంటి
ప్రాణమింతే
యింతరట్టునేయ నిందు నెడమున్నదా

[11-158

గంపెడు ఉముక తినగా నొక్కవరిగింజ
గలిసితే తెలియునా
గంపెఁడుముకదినఁగా నొకవరిగింజ
తెంపునఁ గలసితే తెలియ నెట్టువచ్చు
[7–260

గజదంత పరీక్ష
ఁర్మితము నీదింతే నెరసులెంచఁగనేల
ధర్మమందు నింక గజదంత పరీక్షేఁటికే
[5–322

గజస్నానము
హరిఁగొలువని కొలువులు
మటి యడవిగాసిన వెన్నెలలు
గరిమల నచ్యుతుని వివనికథలు
గజస్నానాలు
[7–1

గజ్జలపేరు దొంగిలితే వినబడుతుంది
దొంగిలి గజ్జలపేరు తొలఁగఁ బెట్టఁబోతే
వెంగలితనమేకాక వినక మానేరా
[16–45

గడకు కట్టినపాత
గడకుఁగట్టినపాఁత గతిఁదోఁచె మనసు
అడుసులోపలి కంబమై తోఁచె మనసు
[11–3–125

గడిరాజు బదుకు
గడిరాజు బదుకాయ కడలేని మనసు
నడివీది పెసరాయ నయమైన మనసు
[11–3–125

గడ్డపార మింగితే ఆకలి దీరేనా
గడ్డపారమింగితే నాఁకలి దీరినా యా
వొడ్డిన భవము దన్ను వొడకమ్మఁగాక
[5–119

గతజలముల కట్టుగట్టు
గతజలములకెల్లఁ గట్టగట్టునొకయోగి
తతిఁబూవుల మాటల దడిగట్టుయోగి
[6–125

గతజలంబుల అడ్డకట్టు
పోయినప్రాణంబు పొదపెట్టితే రాదు
గతజలంబుల నడ్డకట్టరాదు
[నీ. శ. 18

గతజల సేతుబంధం
అన్నియు నిన్ను వెనక ననఁగానేమి
చెన్నుమీరె గతజలసేతుబంధాలు
[15–154

గతిలేనికూటికి కన్నదేకూడు
పతిలేని భూమికి బలవంతుఁడేరాజు
గతిలేనికూటికిఁ గన్నదేకూడు
[6–63

గరివడ్డగింజ ఉడుకబొయ్యనా
మోనాన నూరకుండరే
మొన్నటివాఁడుగాఁడా
పూనిగరివడ్డగింజ వుడుకఁబొయ్యనా
[16–2–118

గరుడనికి ఎదురా పాములు
కాతరపు జన్మానకుఁ గార్సకారణమేది
యేతున గరుడనికి నెదురాపాములు
[6–72

గవ్వఒరయవచ్చునా
గవ్వహొరయవచ్చునా నక్కడించ
నిఁకనేల
కువ్వగాఁ బోసిన తన కొలువులోదానను
[13–226

గా

గాజుబూస మాణికమంటా కట్టుకొంట
పొరినితరోపాయానఁ బొరలుట
గాజుఁబూస
గరిమ మాణికమంటాఁ గట్టుకొంటసుండి
[8–169

గాజుగాజే మాణిక్యమువేరే
యీపెతోడిసాటికి సివేలపెనుగేవునేడు
మాపుదాకా గాజుగాజే మాణిక్యమువేరే
[3–571

గాడిదపిల్ల కోమలికము
గాటిదపిల్ల కోమలికమె కలిగినది
వేడుకపడు సంసారమె విసగించువెనక
[16-1-60

గాలి ఇరవు గాలికే తెలుసు
నదుల యిసుకలెల్ల నదులే యెరుఁగును
కదిసిగాలి యిరవు గాలికే తెలుసు
[10-121

గాలిగలనాడె తూర్పెత్తు
వలిపించి వెరఁజుకోవలయును గాలి
గలనాఁడె తూర్పెత్తఁగా దగుఁగాక
[ప. యో. వి. 4-783

గాలిదెచ్చి ముడియగాకట్టు
అలగాలిదెచ్చి ముడియగాఁగట్టుఁగరాదట
వెలయఁగాలము గంటువేయరాదట
[7-28

గాలిని అణగునా అనలము
అంతకంతకు గాలి నణఁగునా యనలంబు
కాంతనిట్టూర్పు లాఁకలి చెరిచెఁగాక
[12-110

గాలి ముడిగట్టినట్టు
గాలి ముడిగట్టినట్టు కాయము మోచితిమి
కాలము గొలిచితిమి కనురెప్పల
[9-267

గాలి ముడియగట్టు
యేల మాతో నీడువెట్టె వెవ్వరినైనా
గాలి ముడియగట్టితే గట్టిపడేనా
[18-388

గాలి ముడెగట్టు
అదె తిల పుష్పం బంత నాసికము
కదిసి గాలి ముడెగట్టెడిని [8-47

గాలిలేక తూరుపెత్తు
నీ రతికిఁ జేయిచాఁచి నిట్టూర్పుల
నిండెఁ జెలి
కోరియాస గాలిలేక తూరుపెత్తెను
[13-402

గాలికి పాపమంటునా
గోవుమీఁదవిసరీఁ గుక్కమీద విసరీని
పావనపు గాలికిని పాపమంఁటేనా
[6-129

గు

గుంటిమీదటి వాన
గుంటిమీఁదటి వాన కొనబుసరసపుటాన
వెంటవెంట తోడి నీడ వేడ్కతగులు
[13-231

గుగ్గిళ్లకు కొన్నగుర్రాలు
అగడ్తలు దాటునా
గుగ్గిళ్ల వెలవెట్టి కొనిన గుఱ్ఱములెల్ల
దగ్గరి యగడుతులు దాఁబోయినా
[16-6-33
[అద్ది గుఱ్ఱాలు అగడ్తలు దాటుతాయా అని నేటి సామెత]

గుడికొంచమయిన గుడిలో
దేవునిమహిమ ఘనము
యేయెడగుడిగొంచమయిన గుడిలోదేవుని
కాయడ మహిమ ఘనమందురుగదవయ్యా
[7-273

గుడికొన్నయేరు కొంకరవంకరలైనా
లోగొనకపోవునా
గుడికొన్న యేరెంత కొంకరవంకరలైనా
పుడమికి లోఁగొనక పొవునటవయ్యా
[7-273

గుడ్డికన్ను తెరచెనేమి మూసెనేమి
యెదిరిఁ దన్నుఁగానని యెడపుల
గుడ్డికన్ను
మొదలఁదెఱచెనేమి మూసెనేమిరే
[5-281

గుడ్డికుక్క సంతకుబోయి
తిరిగినా దుడ్డుపెట్లే
గుడ్డికుక్క సంతకఁబోయి తిరిగిన
దుడ్డుపెట్లేకాక దొరకీనా
[11-3-69

గుద్దలిబట్టినకేలి కాయలుచూపి గైకొను
పాయక గద్దలఁ బట్టినకేలి
కాయలుచూపియెఁ గైకొనుఁబెట్టు
[ప. యో. వి. 5–198

గుర్రాలవెంట పారాడు
యెవ్వరిసొమ్ము గుడిచి యెవ్వని గుఱ్ఱాలవెంట
కొవ్వుకీరఁ బారాడి కొలిచేది
[16–6–55

గుల్లగుల్లే రాయిరాయే
గుల్లగుల్లే రాయిరాయే గురియెంతవేసినాను
అల్లనాఁడే అడియాస లవియేల విడుతు
[10–83

గూ

గూటనున్నపక్షిచేతవేటాడలోగేరా
మాటలాడినవాఁడవు మన్నించకేల పోయేవు
వాటముగా నీయిచ్చకు వత్తువుగాక
నీటుతోడ వేఱుకకు నిద్రించితే నీకేమి
గూఁటపక్షిచేత వేటాడ లోఁగేరా
[14–184

గో

గొడ్డలి నానబెట్టు
రానివె యెందుకేమికతిఁ గరఁగించుఁదాను
నానఁబెట్టి గొడ్డలి సన్నలనింక యేఁటికే
[14–298

గొడ్డలి మెత్తనగునా
ముంచిముంచి నీటిలోన మూల నానఁబెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేఁడు మెత్తనయ్యీనా
[5–190

గొరియలలోన పులి చొచ్చినట్లు
కొదలేని దురితములు కొండలుఁ గోట్లును
చెదరకెపుడుఁ బ్రాణిచేయుఁగాకేమి?
పొదటి గొరియలలోన పులి చొచ్చినట్లును
హృదయంబు హరిమీఁదనుండినంతటను
[5–64

గొల్లచల్ల పుల్లన గున్నచింత చల్లన
[13–209

గో

గోడపై సున్నము గోకితే పనికిరాదు
గోడపైసున్నంబు గోఁకినఁ బనికిరా
దొడలిపై వాసన యూర్చరాదు
[నీ. శ. 1–75

గోడలేని చిత్తరవులు
జోడుగూడి నీవు నేను నాడుకున్నమాటలెల్లా
గోడలేని చిత్తరవులై వెంకటేశ
యీడా నా మతిఁ బాయవురా
[13–22–312

గోనెబట్టిన బంక
వాన చేతకములవలెనాయ, మనసు
గోనెఁబట్టినబంక గుణమాయ మనసు
[11–3–125

గోడ కడుగ బోతే రొంపే
గోడ గడుగఁగఁబోతేఁ గొనదాఁకా రొంపే
ఆడుకోలి తర్కవాదా లటువంటివే
[9–279

గోడ కడుగ వచ్చునా
గోడ గడుగ వచ్చునా కొసరఁగ నీకనేల
కూడిన తన సతుల గుంపులలోనిదానను
[13–226

గోడ కడుగ అడుసు కురియ
ఓడవిడిచి వదర పూరకేల పట్టేవు
గోడగడుగ నడుసే కురిసే నోమనసా
[8–196

గోనెలె కొత్తవి కోడెలెప్పటివి
గోనెలె కొత్తవి కోడెలెప్పటివి
నానిన లోహము నయమయ్యానా
[10–60

గోరగీర ఏరులగును
కేరడాననచ్చె గోరగీరితే నేరులవును
నేరనంతేసి యిచ్చటా నిద్దరించే నేను
[17–336

గోరగీరితే నీరగును
గోరగీరితే నీరయ్యగుట్టున నుండనియ్యరే
మేరమీరితే నతని మెప్పించేగాని
[13–235

గోరపొయ్యేదానికి గొడ్డలేల
ఆరీతి నాఱడిఁబెట్టి యంతలో నడుగుకొనీ
గోరఁబొయ్యేదానికింత గొడ్డలేలమ్మా
[15–140

గోరపొవుటకు గొడ్డలి దగునా
నారాయణ నీ నామ మహిమలకు
గోరఁబోవుటకు గొడ్డలిదగునా [9–285

గోరుచుట్టుపై రోకటిపోటు
కాఁకల నడుము చిక్కెఁగదె
గోరుచుట్టుపై
రోఁకటిపోటాయనమ్మరో తరుణీ
[శృం. నం. 12–237

ఘ

ఘటాక్షరన్యాయము
నా వుబ్బరితనంబున నీ సంకీర్తనంబులు
నేరుచుకొంటి
నీరీతిఁ బ్రయత్నంబులేక ఘనాక్షర
న్యాయంబున
నాచాతలు నీ దాస్యమునకునెక్కి
నీమీది భక్తి పుట్టించితివి;
[హై. వ. 43

చ

చంకబిడ్డ దించితే పైపైనేపడు
కోపగించి చంకబిడ్డగోరి తల్లి దించితేను
పైపైనే పడుఁగాక పాసిపొయ్యీనా
[7–166

చందమామ వెన్నఅడిగినట్లు
ఇలలోనఁ బసిబిడ్డ లెఱుఁగమిఁబిలిచి
యలచందమామ వెన్నఁడిగినట్లయ్యె
[వ. యో. వి–3–2110

చందురులోకందు వెన్నెలలో కలదా
నాసులఁ జందురులోనె
వడిఁగందుగద్దుకాక
కాసే వెన్నెలలోనఁ గందుగలదా
[15–75

చక్కమక్క నాలికపై చవి
వొక్కరిఁగొలిచి తిట్టుకొడిగట్టెదెల్లాను
చక్కమక్క నాలికపై చవికింతేలే
[6–69

చక్కెర ఏల తీపుమాను
వింతలేక నన్నును
శ్రీవెంకటనాథుడుగూడె
యెంతసేసినా చక్కెరయేల తీపుమాను
[16–2–118

చక్కెరకు మొదలేది
చక్కెరకు మొదలేది సంతసించుటగాక
మిక్కిలి నీ నవ్వులకు మేరయేది
[13–270

చక్కెరయేదుగానైతే చవిమొగబాటు
మిక్కిలి నీవు మెచ్చఁగా మేనికి
వెంగెమైతోఁచీ
దిక్కులవారు నవ్వేరంతే శాలయ్యా
చక్కెరయేదుగానైతే చవిమొగబాటుగాదా
వొక్కమారే యింతగద్దావూరకుండవయ్య
[13–108

చక్కెర రుచిగొన్న అతడు
వేప చేదడుగునా
రూపింపఁ జక్కెర రుచిగొన్న యతఁడు
వేఁప చేదడుగునే వివరించిచూడ
[ప. యో. వి. 2–1231

చదివించే అయ్యగారు జంకించి జూచు
చదివించే అయ్యగారు జంకించి చూచితేను
వొదిగి చదువుఁగాక వోపననీనా
[7–166

చదివేది వేదములు
ఆచారము మదిబట్టను
[2–19

చద్దికి వండిన వంటలు
అద్దములోపలి నీడలు అందరి
దేహపు రూపులు
చద్దికి వండిన వంటలు జంటఁగర్మములు
[6–133

చద్దికూటిమీద ఉమియు
మించు చద్దికూటిమీఁద నుమిసినట్టు
మంచిదొకటి చెప్పి మరి చెప్పనేరక
[7–260

చనవు ఎంత నగవూ అంతే
పురిగొన్న యీవెంత పొగడూనంతే
నరపతి చనవెంత నగవూనంతే
[11–3–84

చనువులేని సలిగె
తన కమరని దొరతనమేలా
చనువులేనియట్టి సలిగెయేలా [7–180

చమురుదీసిన దివ్వె
జమునోరిలో బ్రదుకుసంసారము చూడ
చమురుదీసిన దివ్వె సంసారము
[11–3–70

చలిబడనేల సీతుగాయనేల
మెట్టి చలిబడనేల మించి సీతుగాయనేల
పట్టి దలచినవారి భాగ్యమింతేగాక
[17–253

చలువకు వేడికి సరికి సరి
అలయ పథ్యమున కౌషధముగొనుట
చలువకు వేఁడికి సరికి సరి [9–268

చవి వేడితే జప్పనైనట్టు
ఆనిన సంసారమున నలయికలే పెక్కు-
చానిఁ జవివేఁడితేఁ జప్పనైనట్టు
[10–80

చి

చింతామణి చేతిలోనుండగా
గాజు పూసమెచ్చు
సిరులఁ జింతామణట చేతిలోనుండఁగా
సరిగాజుఁ బూసమెచ్చుఁగ నదేమిటికి
[8–187

చిగిరించుకోరిక చేతిలో దాగదు
నగుతా శ్రీవెంకటనాథుఁడే తానిన్నుగూడె
చిగిరింపుఁ గోరికల చేఁతదాఁగీనా
[16–2–45

చిగురు చేవయగు
చిగురుఁ జేవయగు శ్రీవేంకటేశుఁడు
అగు వరములొసఁగు నటుగాన
[11–1–38

చింతకాయ కజ్జము
వడతుల వేడుకలు పచ్చి వడఁగండ్లగుజ్జ
కడుమోవి తీపు చింతకాయ కజ్జము
[7–34

చింతకాయతొక్కు చూచితేనే నోరూరు
చింతకాయతొక్కు చూచితేనే నోరూరు
యెంతకెంత దవ్వు యేడకేడ సూత్రము
[6–234

చింతలేని అంబలి చేరెడే చాలు
కంతలేనిగుడి సొక్కగంపంతయినఁజాలు
చింతలేని యంబలొక్క చేరెఁడే చాలు
[11–3–48

చిచ్చుకొగలించుకొంటే చిమిడించు
చిచ్చుఁగొగలించుకొంటే
చిమిడించకుండునా
గచ్చుఁబర్తీల పొందు కాఁచకుండునా
[8-273

చిచ్చును గాలియు కూడుట
మచ్చిక మానము రేఁగెను
మచ్చరములె మతి మూఁగెను
చిచ్చును గాలియుఁ గూడెను
చీచీ యిఁకనేమే
[4-169

చిడిపిరాయి తెచ్చి చింతాపణి చేయు
కడునధముని వేంకటపతి నిను నిటు
చిడిపిరాయిదెచ్చి చింతామణిఁజేసె
[5-185

చిత్తమువచ్చినచోట సేసినదె విన్నపము
చిత్తమువచ్చినచోట సేసినదె విన్నపము
హత్తిపొగఁగనిచోట ననుమానమె
[17-126

చిబికివేసిన గింజ
చిబికివేసినగింజ చేతఁబట్టఁగనేల
గబుకకెంగిలి బూరె గడుగఁగ మరియేల
[7-260

చిలుకమానీనా గుణము
కక్కరించె నిన్నటి తగవరి తానెకాడా
మక్కువైనా చిలుక మానీనా గుణము
[16-2-118

చిల్లులకడవలోపలి దీపము
తెలియఁ జిల్లుల కడవ లోపలి
దీపమువలెనే
అలరి వెలిఁగిడి చూడఁజూడఁగ
హరి ప్రపంచపు మాయ
[10-115

చిల్లోయంటే పొల్లోయను
చిల్లోయంటే పొల్లోయని సిగ్గు
పడిచినవాఁడు
పెల్లురేగి పరువులు పెట్టెడివాఁడు
[17-235

చీ

చీకటొకవంక వెన్నెలొకవంక
ధరఁ జీఁకటొకవంక తగ వెన్నెలొకవంక
నెరపేవు నీ మాయ నీకే తెలుసును
[8-43

చీమలపుట్ట చిమ్మిరేగినట్లు
కలుగకుండగవలె కలఁగితేను మనసు
చెలగి చీమలపుట్ట చిమ్మిరేగినట్లుండు
[2-369

చు

చుక్కలకు లెక్కలేవి
చుక్కలకు లెక్కలేవి చూచుటింతేకాక నీ
అక్కజపుసుద్దులకు అవుఁగాములేవి
[13-270

చుక్కలలో చంద్రుడు
నిక్కిదేవుళ్లు ముత్యాల నీపై
వసంతమాడంగా
చుక్కలలో చంద్రుఁడవై చూపట్టితివి
[13-169

చుక్కలలో సోము చందమున
చుక్కలలో నొప్పు సోము చందమున
నొక్కటఁ బరమశిష్యులతోడఁగూడి
[ప. యో. వి. 8-1214

చుక్కలు రాసిపోసినట్లు
ఆరని రాజాన్నాలు అందుపై
వడ్డించఁగాను
బోరను చుక్కలు రాసిపోసినట్లుండెను
[9-10

చుక్కలు లెక్కించినట్టు
చుక్కలు లెక్కించినట్టు చూడఁగ
మా జన్మములు
వుక్కున గర్మములకు నొడిగట్టితి (మి ?)
[9–267

చుక్కలెంచుకొను .
దిమ్మరివిభునితోఁ డీకొనేవాదులేల
యిమ్ములఁ జుక్కలైనా నెంచుకొనేఁగాక
[13–247

చూ

చూపొక్కటే ఆకలియు ఒక్కటే
అనయముఁ జూపొక్కటే ఆకలియు
నొకటే
పెనఁగేటి గుణముల పెక్కు జాడ
లేలయ్యా
[9–133

చె

చెంతనున్నతీగెలే చిగిరిస్తవి
ఎంతయినా మీలోన యెర వున్నదా
చెంతనున్న తీగలెకా చిగిరించేది
[13–84

చెట్టుడిచితే చేటుడు చుట్టరికాలు
చేరి చెట్టడిచితేను చేటఁడు చుట్టరికాలు
యీరీతి నిన్నాళ్లదాఁకా నెందుండిరో
[8–248

చెట్టుడిచితే చేటుడేసివావులు
నీకేమయ్యా నీకునీవే దొడ్డవాఁడవు
చేకొని చెట్టడిచితే చేటఁడేసివావులు
[13–107

చెట్టుడిచిన చేటుడు
చెట్టడిచిననిదె చేటఁడుపండ్లు
గుట్టుతెలుసుకొన గురినేను
[6–99

చెట్టున చేటుడు
ముట్టితేనె ముయివో నీ మొక్కలు
చెట్టునఁ జేటఁడువో నీ చిక్కలు
[15–116

చెట్టుమీది విరులైనా
చేతుల గోయకరావు
[13–8

చెదలంటునే నిప్పు
ఎలమిఁ బతివ్రత నెవ్వఁడుగోరినఁ
జెదలంటునే నిప్పు సీమలోన
[నీ. శ. 58

చెప్పిన బాయును సేసిన పాపము
[2–8

చెరకు కొనయేమి మొదలేమి [15–66

చెరకు తీపని వేళ్లతో తెరలింప తగునె
భూపాలుఁడతి సులభుండైన చెఱకు
తీపని వేళ్లతోఁ దెరలింపదగునె
[ప. యో. వి. 3–914

చెరకున పండు
చనవిచ్చి శ్రీ వేంకటేశ్వర యీకెనేలితివి
చెనకు రతిమెండు చెరకునఁబండు
[13–370

చెరకునకు తీపు చల్లితిమా
యెంతసేసినా యిహమున జీవికి
నెంతనజుడు వ్రాసినకొలఁదే
వంతల ముంటికి వాఁడి వెట్టితిమా
కొంతతీపు చెఱకును జల్లితిమా
[5–275

చెరకున బండు వండినట్లు
చనవై శ్రీవెంకటేశ శరణను టొక్కటే
పనివడి చెఱకునఁ బండువండినట్లు
[10–80

చెరకు పండిన పండు
చిక్కెను నాకుఁ దొల్లి చెరకు
పండిన పండు
పెక్కుమారులు మీరు పెనగేరు గాని
[14–269

చెరకుపిప్పి చవిగొను
చెయ్యార నాతని కొప్పునేయని
భోగములెల్లా
చయ్యనఁ జెఱకుఁ బిప్పి చవిగొనుటా
[5-223

చెరకుపోలికి చెదురు నమలినట్టు
కట్టాజీవుడా కటకటా జీవుడా
తొట్టిన పంచ భూతాలతోడి దేహమా
వెట్టిఁ జెఱకు పోలికి చెదురు నమలినట్టు
పట్టిన యీ కనకమే బ్రహ్మమనవలనె
[9-151

చెరువుకు మూకుడు మూయు
అందాలనే మెరిగితే ఆయములా దాఁచేవు
గొందినే చెరువుకు మూకుడు మూసేవే
[13-206

చెరువుమయ్య మూకుడున్నదా
ఏమైనా నాదే వారి నేమందును
మోముచూచితే చెరువు మయ్య
మూకుడున్నదా
[14-67

చెరువుల నీళ్లుదెచ్చి చేరడుచల్లు
చెరువుల నీళ్లుదెచ్చి చేరఁ (రెఁ ?) డు
సీవైజల్లి
వరము వడసితిమి వలసినట్టు [8-49

చెల్లినంతా చేత
[ఇది 'పట్టినదే పంతము' 'ఆడినదే ఆట'
అనే కోవలోని మాట]
[13-328

చెవులలోన అమృతము చిలికినట్లు
చెవులలోన నమృతము చిలికినట్లైన
జివురుగైదువు జోదే చేబారిఁజిక్కా
[వ. యో. వి. 4-1058

చే

చేకొన్నవారి చేతి భాగ్యము
సేవించి చేకొన్నవారి చేతిభాగ్యము
వేవేగరారో రక్షించీ విష్ణుఁడీడను
[9-222

చేతకు చేత
చేఁతకుఁజేఁత నేసితేఁ
చిక్కులెన్నైనాఁ గలవు
నాఁతించితే నిలుచుండి నవ్వేదేమేలా
[14-91

చేతబట్టినట్టి జిడ్డు
చేతబట్టినయట్టి జిడ్డు లెక్కకురాదు
కోకఁబెట్టిన గంజి కూర్చరాదు
[వి. శ. 71

చేతికి లోనైతేచాలు
చేయగలట్టు ఎల్లాజేయు
ఛాతికి గిలిగింతలో ఱట్టడి వానిచేతులి
యీతలనన్ను నవ్వించేదేమి సోద్యమే
చేతికిలోనైతేఁ జాలా నేయఁగలఁబెల్లాజేసి
పోతరించి వున్నవాఁడు
పోదమే మాయింటికి
[17-161

చేతికివచ్చినసొమ్ము చేరి నాచుకొను
చేతికివచ్చినసొమ్ము చేరినాఁచుకొనుఁగాక
యేతులఁదానొల్లనంటా యీసడించునా
[10-186

చేదు తిననేల పంచదార నంజనేల
[17–253

చేదుతినేవాడు తీపి చవిగొను
వరుసఁజేదు దినేవాడు యెడనెడఁగొంత
సరవితోడుతఁదీపు చవిగొన్నట్టు
[10–201

చేదుతిన్ననోరు చేదే అయివుండు
చెందిచేఁదుదిన్ననోరు చేఁదే
యయివుండుఁగాక
దిందుపడి కొంతైనాఁ దియ్యనుండునా
[10–186

చేనిపంటలకు చేయిచాచు
దీనతలనాఁపెడి తిరువేంకటపతి
చేనిపంటలకుఁ జెయిచాఁచలేరు
[11–2–4

చేపట్టు కుంచము
చేరికొల్చినవారికిఁ జేపట్టుఁగుంచమవు
కోరి నుతించినవారి కొంగుపైఁడివి
[6–173

చేమకూర శైత్యము
చెలువపువినయాలు చేమకూర శైత్యాలు
కొలదిలేని ననుపు గోడమీదిసున్నము
[7–34

చేవలు చిగురువలె చేయు
దైవికమొక కొంత తగుమానుషముకొంత
చేవలు చిగురువలెఁ జేసేను
[5–321

చేసిన కూలికి జీతము సరి
చేసినకూలికి జీతముసరి
పూసిన కర్మభోగముసరి
[9–277

జ

జడధిలోపలియీత
సడిఁబెట్టె గటకటా సంసారము - చూడ
జడధిలోపలియీఁత సంసారము
[11–3–70

జమునోరిలో బ్రదుకు
జమునోరిలో బ్రదుకు సంసారము-చూడ
చమురుదీసిన దివ్వె సంసారము
[11–3–70

జలధి బ్రకాయ నిండునా
[2–16

జలపూత బంగారు
చలువలోపలి వేడిసంసారము - చూడ
జలపూత బంగారు సంసారము
[11–3–70

జలువు వెలువలకు సరికిసరి
నిలిచిన పుణ్యము నిండుఁబావముల
జలువు వెలువులకు (?) సరికిసరి
[9–268

జల్లెడను ఆవాలు జారిపోయినట్టు
వుల్లిదిన్నకోమటి వూరకవున్నట్టు
జల్లెడనావాలు జారిపోయినట్టు
[7–260

జా

జాజు జాజేకాక దిరిశపు పువ్వైనా
జాజు జాజేకాక దిరిశఁపు పువ్వైనా
సిజాడెంతయిన నీవు మానేవా
[12–367

జాగంటవేసి చాటు
వుప్పటించి యాడకుండా వూరివారికెల్లాను
చప్పుడు జాగంటవేసి
చాటుదము లేవయ్యా
[14–222

జాతంత నియమము
నెమ్మది జాతంత నియమము
సమ్మతించినంతే సంతోషము
[10–220

జాతి నీతెరుగుట
చలనమందిన మనసు జాతి నీతెఱిగునా
కలసిహేయమున కొడిగట్టించుగాక
[6–11

జి

జిగురుచుట్టినకండె
చిఱునవ్వు నీపలుకు జిగురుచుట్టినకండె
తెఱవలకు నీమోవి తెరువుపెసరు
[12–75

జీ

జీలుగు బెండుకు తరముపెట్టు
నాఁగువార శ్రీవేంకటనాథుఁడు
మన్నించఁగాను
దాఁగి జీలుగుబెండుకు తరముపెట్టనేల
[16–1–56

జీవులుపట్టిన కొల్ల చేతిలోనే వుండు
దైవమా నీవెలితేది తమవెలితేకాని
జీవుల (లా) పట్టినకొల్ల చేతిలోనే వున్నది
[8–284

జు

జుంటీగ కత
భూమెల్లమేసినా నాఁబోతుకు బండెలేదు
నేమపుఁ బ్రపన్నునికి నిందలేదు
యీమేర శ్రీవెంకటేశ్వరుని శరణని
సోమరి కర్మమంటితే జుంటీఁగ కతవును
[6–29

జుత్తుపాపవలెనగు
చిత్తమెల్లా దక్కఁగొనె నిగ్గులు
ముంగిటవేసె
వత్తివలె దేహమెల్లా వాడఁబారె
కత్తిఁగోసినట్లు వేంకటపతి ఘాతలకు
జుత్తుపాపవలెనాయఁ జూడరమ్మ చెలులు
[12–28

జె

జెంకాయకు నీరునించితిమా
ఘనముగ బుద్ధులు గఱపినదేహికి
మనునోఁచిననోము ఫలంబే

నినుపుఁ జెంకాయకు నీరునించితిమా
వొనరవేమునఁ జేదునించితిమా
[5–275

త

తంగేటిజున్ను
చెలువంపు నీ చెలిమి చెఱకువండినవండు
కెలపు నీ యలుక తంగేటిజున్ను
[12–75

తడిపాత మెడకోత
తడిపాఁత మెడగోఁత తలఁపువిషయాస క్తి
గుడిమీఁది తరువు అలకులము ప్రాణులకు
[11–3–38

తడిసూళ్ల ఒత్తులు
తెల్లని కప్పురకాపు కెఱవనవ్వులగూడి
పొల్లగానిపుప్పొళ్ళ పోగులాయను
మెల్లనె నీవు రూపుల మించుల రవలురేఁగి
వొల్లనె తడిసూళ్ళ వొత్తులాయెను
[13–137

తనకుకాని రాజ్యము

ఎండెనేమి పండెనేమి
దండితో తనకుగాని ధరణీశ రాజ్యంబు
యెండెనేమి యది పండెనేమిలే
[5–281

తన చిత్తము.... నా భాగ్యము

దయతలఁచేదిఁక దన చిత్తము
నయముగా మాటాడితే నా భాగ్యము
[13–133

తనుకట్టు త్రాడును తనుతానె తెచ్చికొనునట్లు

తనుఁగట్టు త్రాడును దనుదానెతెచ్చి
కొనునట్లు నా యవగుణమింతసేసె
[ప. యో. వి. 2–1331

తరువ తరువ వెన్న

తచ్చిన పక్వాననంటు తరువఁదరువ వెన్న
యిచ్చట శ్రీవెంకటేశు నిచ్చెరమ్మనకె
[15–22

తలపులు కడుగక వొడలటు తా గడిగిననేమి

తలఁపులు గడుగక వొడలటు తాఁ
గడిగిననేమి
వెలుపలి కాంక్షలు వుడుగక విధు
లుడిగిననేమి
[6–55

తలమొలా ఒక్కసరా

తలమొలా నొక్కసరా తను
వొక్కచేఁగాక
కొలఁది యెరిఁగతనిఁ గొలువరో మీఱ
[9–56

తలరాయి సేసుకొను

వలచినవేళ నెంతవడి నేఁ గోపించినాను
తలడాయి సేసుకొని తగులుదుగాక
[17–553

తలవరులు ముగ్గురు వాదులేబైయారు

తలవరులు ముగ్గురు తగు వాదు
లేఁబైయారు
సొలసి ఆనాజ్ఞకిందుఁజోపేదయ్య
[9–175

తలవాకిటికి తెచ్చు

తెలిఁగన్నుఁగవూపు దీనిచేఁతలనె పో
తలవాకిటికిఁదెచ్చేఁ దరుణి ప్రాణములు
[4–133

తలవెంట్రుకలంత (లెక్క)

తలఁచిమొక్కసురలు
తలవెంట్రుకలందరు
యిలఁ దన బతుకెంతో యెరఁగరాదు
[9–249

తల్లికిలేనిముద్దు దాదికిగలదా

తల్లికిలేని ముద్దు దాదికిఁగలదా మరి
చెల్లబడి నీవే దయసేయుటగాక
[8–167

తల్లికిలేనిముద్దు దాదికికలదె

లేదె యెంతైనఁ దల్లికిలేనిముద్దు
దాదికిఁ గలదె యో ధవళాక్షి యింక
[ప. యో. వి. 4–93

తల్లిబిడ్డలకు సైతము రాదె వాదు

చెల్లఁబో యెగ్గేల నేనె నొక్కఁడను
దల్లిబిడ్డలకు సైతము రాదే వాదు
[ప. యో. వి. 4–994

తవ్వి తలకెత్తుకొను

రవ్వలనే నిన్నునిచ్చి రతిసేసిన వలపు
తవ్విన తలకెత్తుకొంచే తరుణే భూమివి
[13–27

తా

తాటిమాని నీడ

సతులతో నవ్వులు చందమామ గుఱుకలు
మతిపోత లెండమావుల నీళ్లు
రతులలో మాటలు రావిమాని పువ్వులు
తతిఁ విరహపుకాఁక తాటిమాని నీడ

[7-34

తాడిమానెక్కేటివానిని ఎందాకా తోయుట

తాడిమానెక్కేటివాని తడయకపట్టువట్టి
తోడఁదోడ నెందాఁకాఁ దోయవచ్చును

[11-3-79

తాడుపై తపసు

నీడలోపలయెండ నెలకొన్నబంధంబు
గోడపైసున్నంబు కొదవేని యెఱుక
పాడూరిలో బ్రదుకు పాపకర్మపుబుద్ధి
తాడుపై తపసు తమధనము ప్రాణులకు

[11-3-38

తామరపాకులో నీరు

వీఁగని మృత్యువు వెసనన్నుఁజూచి
లోఁగఁ దామరపాకులో నీరువలె

[ప. యో. వి. 4-810

తామెరపాకులో నీరు

తామెరపాకులో నీరు తగనంచునంటునా
ఆమేర శ్రీవేంకటేశుని దాసుఁడుభూమిఁ

[7-211

తాళ్లకు తలబంటి ఎంపటి చెట్లకు ఎంతబంటి

లంపటఁ బడఁగఁ దాళ్లకుఁ దలబంటి
యెంపటి చెట్లకు నీఁక నెంతబంటి

[ప. యో. వి. 5-251

తి

తినక చేదును తీపు తెలియరాదు

మునుప వేల్పులకెల్ల మ్రొక్కించి మఱికదా
తనభక్తియెసఁగు నంతటదైవము
ఘన వేంకటేశునకుఁ గపటమా అటుగాదు
తినక చేఁదునుఁ దీపు తెలియనేరాదు

[5-11

తినగనదే వేమైన తీపవును

పిలిచిరాఁగదె తన బిరుదెట్టి చెల్లికో
పిలుచునామేనాకి వెట్టినాఁడు
వెలయఁదినఁగనదె వేమైనఁ దీపవును
కలఁగక యీఁకనైన దగ్గరి రమ్మననె

[15-22

తినదిన వేమైన తీపవును

మనసురానివైన మంచివి చేసుకొంచే
తినఁదిన వేమైనఁ దీపవును

[5-242

తియ్యనినోర చేదుమేయు

గరిమల నెరఁగరుగాక మానవులు
సిరులఁ దియ్యనినోరఁజేఁదు మేసేదా

[9-167

తిట్టు తిట్టేకాక దీవెనగా వినేరా

యెప్పుడు నిందరివిని కేకమైనందుకు గురి
తిప్పితిట్టు తిట్టేకాక దీవెనగా వినేరా

[7-233

తినక చేదును తీపు తెలియనేరాదు

ఘన వేంకటేశునకుఁ గపటమా అటుగాదు
తినక చేఁదునుఁ దీపు తెలియనేరాదు

[5-11

తినతిన వేములేకా తీపులు

పనివడివోరుచుక పలుమారు సాదించితే
తినఁదిన వేములేకా తీపులయ్యేవి

[13-84

తినదిన వేమెల్లా తీపి
వెనకఁ దలఁచుకొంచే విజ్ఞానములేపెక్కు-
తినఁదిన వేమెల్లాఁదీపైనట్టు
[10-80

త్రీ

తీగెకు కాయ వినోదమే
కోఁగిటఁ గూడినవారు కడమవెట్టుదురా
వీఁగక వెనఁగితేనే వేడుకగాక
ఆఁగెను నెన్నుఁరుముపైనప్పె
శ్రీవెంకటేశుఁడు
వేఁగా తీగెకుఁగాయ వినోదమేగాక
[13-81

తీపని మీసాలమీది తేనె నాకుట
శ్రీవతి యీతఁడుండగాఁ
జిక్కినవారి నమ్మట
తీవని మీసాలమీఁది తేనె నాకుట నుండీ
[8-169

తీపు చెఱుకుకు చల్లు
యెంతవేసినా యిహమున జీవికి
చెంతనజ్ఞుఁడు వ్రాసినకొలదే
వంతలముంటికి వాడివెట్టితిమా
కొంతతీపు చెఱుకుకుఁ జల్లితిమా
[5-275

తీపు తీపేకాక చేదుగా చేకొనరు
అందరి రుచులా వొక్కటైనందుకు గురి
చెంది తీపుతీపేకాక చేఁదుగాఁ జేకొనరా
[7-233

తీపు నంజేవేళ తేటఱులుసింపు
తీపునంజేవేళ నచ్చి తేఁటఱులసింపొను
పైపైఁ బుణ్యమయితేఁ బావమింపొను
[6-158

తీపునీరు వట్టుగొంటే
తేటనేయి మందవునా?
రేపు వవ్వుదువుగాని
రేయి నా కొంగంటకురా
దాపుల వరపములఁ దనివయ్యీనా
తీపునీరు వట్టుగొంటె నేయి మందవునా
పైపైఁగలయక యీ వచ్చిచేతలేలరా
[15-42

తీపు పిప్పిలోన గలదా
తన కలిమెంచుకోక తగవిమురిపెముఁ
బెనఁగఁజోకే తీపు పిప్పిలోనఁగలదా
[8-96

తు

తుమ్మిద చేపడ్డ కీటము
చేకొన్న తుమ్మిత చేపడ్డ కీటము
లాకడఁ దుమ్మిదలయ్యీనటు
[5-215

తూ

తూరినంతే వాకిలి
కోడుతాఁగా వలపులా తూరినంతే వాకిలి
[14-200

తె

తెగక పరమునకు తెరువులేదు
తెగక వరమునకుఁ దెరువులేదు
వగయెల్లా విడువక భవమూఁబోదు
[8-203

తెగదు పాపమును తీరదు పుణ్యము
తెగదు పాపమున తీరదు పుణ్యము
నగినగి కాలము నాఁటకమా
[9-287

తెగిన గాలిపడగ

కన్నచోట్లఁ దెగిన గాలిపడగవై నీవు
పన్నిమాటివేనవిచ్చి బ్రదుకవయ్యా
[5-563

తెరచి రాజను

తిరముగ ద్రుపదునికి దివ్యపదంబిచ్చి
తెరచి రాజన్నట్టి దేవుఁడు [12-243

తెరవే పోయే సుంకరి తెలిపినట్లు

అరసి తనకుఁదానే ఆసుమానించుకొనెనా
తెరవే పోయే సుంకరిఁ దెలిపినట్లవును
[6-29

తెరువు పెసరు

చిఱునవ్వున దీపలకు జిగురు చుట్టినకండె
తెఱవలకు నీమోవి తెరువుపెసరు
[12-75

తెలుకపిండి కస్తూరిచేయు

దిక్కులెఱఁగఁగఁ గష్టదేహినినన్నుఁదెచ్చి
గక్కునఁ దెఱకపిండి కస్తూరిసేవె
[5-185

తెల్లనివెల్ల పాలు

బంకిని తెల్లనివెల్ల బాలంటూ
చవిగొన్నట్టు
రంకుల బాసలా నమ్మి రాపుదానన్నైతి
[17-51

తెవులువడినవాడు తినబోయి

పులుసులు చవిగోరు
తెవులవడినవాడు తినబోయి మధురమూ
చవిగాక పులుసులా చవిగోరినట్లు
[5-15

తే

తేనియలో బడినట్టి యీగలు

లోఁగక తేనియలోఁ బడినట్టి
యీఁగల చందాన నెడఁబాయఁగలరె
[ప. యౌ. వి. 4-220

తేనెలోన దీపులేల

తానాకె మానితినవి తారుకాదించఁబిలిచీ
తేనెలోనఁ దీపులేల తెలిసెనమ్మా
[13-309

తేనెలోపలి యీగ

మానఁడిక్కిన కోల మతమాయ మనసు
తేనెలోపలియీఁగ తెఱఁగాయ మనసు
[11-3-125

తేపలేని సముద్రము

తేపలేని సముద్రము తెఱఁగునకర్మమెల్లా
మాపురేపు ముంచఁజొచ్చె
మతిలోని ధైర్యము
[8-32

తేరినసీళ్ల వండు తేరినట్లు

కూరుడైన వాఁడేఁడఁజొచ్చిన వడ్డములేదు
ఆరీతి జ్ఞానికి విధులడ్డములేవు
కారణాన నప్పటినీఁ గలిగెనౌ నదిమఱి
తేరిన సీళ్ళ వండు దేరినట్లవును [6-29

తేలుదెచ్చి కోకలో పెట్టుకొనుట

కూరిమితోఁ దేలుఁదెచ్చి కోకలోన
బెట్టుకొన్నా
సారెసారెఁగుట్టుగాక చక్కనుండేనా
[5-190

తో

తోచినదే హితవు

వేసరని వానికిఁగా విచ్చానవిడినవ్వులా
దోపమొల్లనివావికి తోఁచినదే హితవు
[14-129

తోటకూర దొంగలు

తోఁటకూర దొంగలాల కొయ్యలాలా
కాఁటకపు మీ మోహమువ నమ్మవెట్టి
వచ్చును
[11-6-53

తోడునీడలు

కమ్మని నీ కనులను కలువ పూవులను
నెమ్మదిని వొక్క తోడనీడలందురు
[13–266

తోపుతిత్తి దాపురాలు

తోలుతే మా కాపురాలు తోపుతిత్తి
దాపురాలు
తిలకించి మావొడి సోదించకువయ్య
[17–344

తోవగాని తోవదోవు

వేవేల మొక్కలేల వెస నానాటికిన్నె
తోవగాని తోవబోతే తుదకెక్కగలవా
[8–96

త్రొ

త్రొక్కినచోటెల్ల దున్నకపండు
త్రొక్కిన చోటెల్ల దున్నకపండు
దిక్కులఁ బసిఁడి విత్తినపైరుగాఁగ
[ప. యో. వి. 3–766

ద

దంచనున్న రోలిపిండి

పొంచిన యాసలవెంటఁ
బొరలఁబోయెదమింక
దంచనున్న రోలిపిండి తలఁపాయె బదుకు
[11–3–24

దక్కినది ధర్మము తప్పనిది భాగ్యము

ఒక్కినది ధర్మము తప్పనిది భాగ్యము
లెక్కించ నుదుటిత్రాలె లిఖితములా
[7–259

దప్పికి నెండమావులు తాగు

దప్పికి నెండమావులుదాగ దగ్గరఁబోవుట
తప్పుఁజదువులలో తత్త్వమునెంచుట
[6–49

దప్పికి నెయ్యి తాగుట

చిప్పిలు మోవి చేకొంచె బింకదిమెగదవే
దప్పికి నెయ్యిదాగేటి తగవరి తాను
[13–72

దప్పికి నేయి తాగినట్లు

నిప్పులమీఁదఁజల్లిన నూనెలా
నిగిడి తవివిలేని యాసలు
దప్పికి నేయి దాగినట్లు
తమకములోని లేలిమి
[5–1

దప్పిగొన్న యతడు

జలములు వెదకుచో
భాగీరథ జలంబబ్బినయట్లు
[వై. వ. 21

దవ్వులకొండలు నున్నన

కోరికవ్వులఁజూడఁ గొండలు నున్నన
చేరి దగ్గఱినను జెట్లురాళ్లు
[సీ. శ. 79

దక్షిణలు చాలని యజ్ఞము

నందడి నన్నియుఁ జేసి దక్షిణలు
చాలని యజ్ఞమువంటిది
యిందిరారమణ నీవెక్కుడనుచు
నిన్నిటఁ దెలియనివాని బదుకు
[7–86

ది

దిక్కులేనివారికి దేవుడే దిక్కు

దిక్కులేనివారికెల్లాదేవుఁడొక్కఁడేదిక్కు
చిక్కినవారినెల్లా శ్రీపతేగతి
[9–2

దీ

దీపము పట్టుక నూతబడిన మత్తునివతె
చెదరిన జనవము దుఃఖరూపమని
చెప్పఁగశ క్రమయుచు గన్నచోటునే
వెదకియుఁగానక అనుమానించేటి
వేఁడురనయ్యా నేను
[8-85

దీపము పట్టి నూతబడు
వున్నతి దీపమువట్టి వొగిమాతఁబడనేల
వున్ని పీ దాప్యముగల్గి బహుకర్మమేల
[9-124

దూ

దూలచుట్టాల పోరాటాలు
కొయ్యరాచవాఁడవు కోరి నీకు నచ్చెనయ్య
పుయ్యక దూలచుట్టాల పోరాటాలా
[15-9

దూలమూతకోల
[13-479

దూపకు నేయి తాగు
పోపోయి దొడసుద్ది పొద్దువోదా తనకు
దూపకు నేయిదాగేటి దూరుగాకా
[17-505

దూరపుతేర్లు జలధుల కూడవా
[15-49

దే

దేవుడిచ్చినా పూజారి వరమీడు
పొసఁగ దేవుఁడిచ్చినా పూజారి వరమీఁడు
వినిగి నేవిడిచినా విడువరు లోకులు
[8-220

దేహమునకు నీడ తిరిగిన యటువతె
దేహమునకు నీడ తిరిగిన యటువలెనే
శ్రీహరికిని కళావిధమై జీవుఁడటుదిరుగు
[10-99

దేవరలేనిపూజ
వట్టిజోలితో మూరక దేవరలేవి
పూజవంటిది
.....
.....
బట్టబయటనే వరమేశ్వర పీపై
భక్తిలేనివాని బదుకు
[7-86

దేవర వరమిచ్చితే వెనకాడు పూజారి
[17-30

దొ

దొంతిపెట్టే వుత్రియాలు
ఎంతలేదు సీబత్తి యెఱఁగరా యిందరును
దొంతిబెట్టే వుత్రియాలు దొరకుదాఁకాను
[7-57

దొంగల ధర్మాననం
ధీరతచెడి తాను జీవుడు తెలియఁగ
నేరకయుండిన
ధారుణిలోపల దొంగల ధర్మాననమాయె
[11-3-6

దొంతులపై గుదియపెట్టి
వన్నిన దొంతులపై బడనొక్క-
గుదియపెట్టు
వున్నతి మోదినయట్టు హరి
శరణుగతి యది యొక్క-టే నాకు
[10-77

దొడ్డిగంప లప్పెడు తొలిపాలు చిప్పెడు
[13-209

దొసపంటికి యినుపకట్టేలా
[16-1-56

దో

దోమటి సంసారికి ఊరదొర ద్రైవము
యేమి నెఱిగనివారి కింద్రియముల
ద్రైవము
దోమటిసంసారి కూరదొర ద్రైవము
[5-323

దోమ దంతితో సరిగా తలచు
తలఁచుకుఁడీ దోమదంతితోను సరిగా
జలజనాభుఁడె సుండి సకలలోకేశుఁడు
[10-183

దోమ యేనుగ అవదు
వంతములన్నియు వేను వేవేలోసి
యెంత తొండమున్నా దోమ యేనుగవునఁ బె
[13-191

న

నక్క-లకు బొక్క-లు
కొంచక సింహముండేటి గుహ
నుండవచ్చునా
పొంచి నక్క-లకెల్ల దొక్క-లేకాకా
[6-17

నగరిడాగు పసురానికి బండెలేదు
పాయుచు నగరిడాగు పసురమెవ్వనిచేని
పైరుమేసినా నందు బండె లేదు
[9-173

నడివీది పెసరు
గడిరాజు బిదుకాయ కడలేని మనసు
నడివీది పెసరాయ నయమైన మనసు
గడకు కట్టిన పాఁత గతిదోఁచె మనసు
అడుసులోపలి కంబమై తోఁచె మనసు
[11-3-125

నదుల యినుకలెల్ల నదులే యెరుగును
నదుల యినుకలెల్ల నదులే యెరుఁగును
కదిసి గాలియిరవు గాలికే తెలియు
[10-121

నరుడులేక యెద్దే దున్నునా
యేవల నరుఁడులేక యెద్దే తా దున్నునా
సీవు నేయించక వేరే నేఁ
బుణ్యము నేపేవా
[6-130

నల్లితిండి
వెల్లిగొను సురతపువేళ మరపులయింపు
కొల్లలాడుటొ కొనగోరి తాఁకులు
నల్లితిండొ మరి మీఁదమరిగితే రోతలొ (?)
వుల్లమిచ్చే వేంకటేశ వొద్దికిటువంటిది
[11-3-60

నా

నానాటి బదుకు నాటకము
నానాఁటిబదుకు నాటకము
కానక కన్నది కైవల్యము
[9-287

నానించి ఇనుపగుగ్గిళ్లు నములుట
వానించినుపగుగ్గిళ్లు నములాట బలిమిని
ధ్యానించి మనసుఁబట్టి దైవముసాధించుట
[6-49

నానుడిబాసలు
మానకురా యిటు మాటాడీని
వానుడిబాసలా నమ్మితిని
[18–57

నారపేర పిలచు
నారపేరఁ బిలిచితే నారాయణయనెనంటా
చేరికాచివటువంటి శ్రీపతివిగా
[9–162

వారబేరుకొన్నవానిగాచు
కోవిదుఁడ నారఁబేరుకొన్నవానిఁగాచినట్టు
వా వొడయ హరిహరి నమోనమో
[11–127

వారికడపు గాయకు నీరువచ్చినయట్టు
యిల నారికడపుఁ గాయకు
వీరు వచ్చినయట్టు
తలఁచి రాగలమేలు తన్నుఁదానే వచ్చురే
[6–140

నిండిన సంపద
విండిన పంవదవలె నెలఁత విన్నంటితేను
అండనోరెత్తలేవైతి వదేమయ్య
[15–23

నిండుచెరువుండ చెలమలేల
యింతలోని పనికిఁగా యిందు
నందు జొరనేల
చెంత నిండు చెరువుండ చెలమలేలా
[5–291

విజమాడితే నిష్ఠూరము
వీకు నే నిజమాడితే నిష్ఠూరమై తోఁచునా
[17–284

విజము నిష్ఠూరము
వుండిన దున్నచ్చేకావి పూరకే
కల్పించనోప
విండగరితెలాడితె విజము విష్ఠూరము
[14–185

నారికళపు కాయకు పైనె గట్టికాక
లోనూ అట్టేనాఁ
అంది నారికళపుఁ గాయకుఁ బైనె గట్టిగాక
కందువలోనూ నట్టి గట్టి యయ్యానా
[15–75

నారికళము పైన గట్టిగాని లోన గట్టా
అంది నారికళపు గాయకుఁ బైన గట్టికాక
కందువలోనూ నట్టి గట్టి యయ్యానా
[15–75

నాలితోవండినకూడు ననుబాయె
ఏలకొనఁబెక్కేవే యెందాఁకామాటలు
నాలితో వండినకూడు ననుఁబాయేకాదా
[13–241

నాలిమింటి విత్తుపెట్టుట
గాలిముడియగఁట్టి కలుగుడి గుట్టుయోగి
నాలిమింటివిత్తువెట్టి నగు నొకయోగి
మూలనిధానము గని ముందుగానఁ
డొకయోగి
నేల దలకిందువేసి నిక్కు నొకయోగి
[6–125

ని

నిద్దురించువానిచేతి నిమ్మపండు
విద్దురించువానిచేతి నిమ్మపంటివలెనే
బుద్దితోఁ గర్మములు గొబ్బునఁజారిపోవును
[11–119

నిప్పుదెచ్చి వొడిలోన పెట్టుకొను
నిప్పుదెచ్చి వొడిలోన నియమానఁ
బెట్టుకొంటే
యెప్పుడును రాఁజాఁగాక యిదియేలమాను
[5–301

నిప్పులమీద జల్లిన నూనెలు
[2–1

నిప్పులమీద చల్లిన నూనెలు
నిప్పులమీఁద జల్లిన నూనెలు
నిగిడి తనివిలేని యాసలా
దప్పికి నేయిదాగినట్లు
తమకములోని తాలిమి
[5–1

నిప్పులమీద నేయిచల్లు
ఒప్పదు మానుపరమ్మ
ఉప్పతిలఁ బలుమారు
నిప్పులమీఁదటఁదెచ్చి నేయిచల్లీఁదరుణి
[4–163

నిమ్మకు పులుపు నిలిపితిమా
కలదిగలట్టే కర్మఫలంబు
నిలిపితిమా నేను నిమ్మకుఁ బులుపు
[5–275

నిరుపేదయైనవాడు నిధానము పొడగను
నిరుఁబేదయైనవాఁడు నిధానము పొడగని
గరిమ భ్రమసియట్టి కాచుకున్నట్టు
[8–107

నిలువునూరు పండుట
వెలయనాఁడె విన్ను వెల్లవిరిగాఁగూడె
విలువు నూడూఁబండె నీకేలె వెరపూ
[17–335

నీ

నీ చిత్తము నా భాగ్యము
నేరుపేదో నేరమేదో నిజముదెలియదు
శ్రీరమణుఁడవు నీ చిత్తము నా భాగ్యము
[11–102

నీటుముంచు పాలముంచు నీ చిత్తమికను
[15–39

నీటి నడుమడిచితే రెండౌనా
నీటి నడుమడిచితే నేడు రెండౌనా
యేఁటికింక గొంకేవు యింతిఁజేకోవయ్యా
[15–75

నీటిపై వ్రాత
[7–34

నీటిలో నానబెట్టినా గొడ్డలి మెత్తనగునా
ముంచిముంచి నీటిలోన మూలనానఁ
బెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేఁడు మెత్తనయ్యీనా
[5–190

నీడలోపల యెండ
నీడలోపల యెండ నెలకొన్నబంధంబు
గోడపై సున్నంబు కొదలేని యెఱుక
[11–3–38

నీరడిచితే రెండు కాదు
రావే అక్కచెల్లెండ్లిమురవ్వయైతిమేవోసి
నీవు నీరడిచితేను నేఁడు రెండౌనటవే
[13–191

నీరుపేదయైనవాడు నిధానము పొడగను
నిరుఁబేదయైనవాఁడు నిధానము పొడగని
గరిమ భ్రమసియట్టి కాచుకున్నట్టు
[8–107

నీరుకొద్దీ తామర
నీరుకొద్దీ తామరవై నీతో బొందునేనేను
[14–200

నీరుకొంది తామర
నెలకొన్న దెఱఁగవా నీరుకొంది తామర
చెలియరో నేనేమని చెప్పేనే నీకు
[18–423

నీరుకొలది తామెర
ఈరీతి వారివారికిం దగినయట్లు
నీరుకొలంది
తామరపై నిందుకుందుదువు
[నై. వ–28

నీరుకొద్ది దామెర
మీటిన నీరుకొద్ది దామెర యింతే
యెంచిచూడ
జాణవిడిచి దేవుని శరణను వీఁడా
[6–157

నీరుకొలది తామెర
నీవలనఁ గరతేలేదు మరి నీరుకొలది
తామెరవు
ఆవల భాగీరథి దరిదావుల అలమే
వూరినయట్లు
[7–159

పీరుబుగ్గ రాతిబరణీపెట్టు
పొంచిపొంచి యిందుకుఁగా
పొదిఁబిడ వేటికి
వంచపీరుబుగ్గరాతిబరణీఁబెట్టనేలా
[16–1–56
[ఇది 'దొపవంటికి యిమపక చ్చిలా:'అవే కోవలో పామెత]

పీరు మునుకల పొలము
వదునాలుగవది బ్రహ్మలోకముమ
కదిసి పీరుమునుకల పొలము [9–23

పీరువంకతుంగ
చేరి పదారువేలకు వేపలు వెట్టఁగా
ఆరీతిఁ బడివకాపీ లన్ని చేఁతలు
కోరికలు మించినట్టి కొలవిసతులచేత
పీరువంక తుంగైనవి పీ గుణాలు
[14–151

పీరువట్టుకు నేయిమందా
తీపుపీత వట్టుగొంచె తేటనేయి
మందవున
[15–42

పీరువట్టు నేతదీరునా
పీరువట్టుగొన్నచోట నేతఁదీరునా
సారెనాతని పొందులే చలిమందులా పీకు
[18–242

పీరువట్టువేళ నెయ్యిపోయుట
పేరుకొని వన్నెతడు పిలావఁగన డివికి
యీరీతి పీవే పలికే విదిమేలే
పీరువట్టుగొన్నవేళ నేయివోసే వాలవికి
అరచు నిగ్గులేనియాఁటదె వసురము
[17–174

పీరువేడైతే తామర వోరుచునా
తచ్చి పీరువేఁడైతే తామరవోరుచునా
చెచ్చెరఁ బల్లనైవుంచే జింగలించుఁగాక
[13–81

పీరైపారి గాలిబోపు
యిల గరుడధ్వజుపై వెక్కునా విషములు
కలఁగి పీరైపారి గాలిఁ బోవుఁగాక
[8–1

పీరుగప్పిన నిప్పుక
తారియెవ్వారికిఁ గానరాకుండ
పీఱుగప్పిన యట్టి నిప్పుకమాడ్కి
[వ. యో. వి. 2–450

పీరుపయిగవిసివున్న నిప్పులు
నూఱువదులనఁగ నెఱపన
పీఱుపయింగవిసియున్న నిప్పులనంగ
[రేఫ. 87

పీల్లడిచితే రెండయ్యానా
నీకెరవుగాను నేను పీవు నాపెఁగూడితేను
రేకగా పీల్లడిచితే రెండయ్యానా యెపుడు
[13–254

పీల్లలో నిడ కనపడక మానదు
వెక్కురతులలో నేల పిరిపీకు వేయించేలే
గక్కున నీల్ల పీడ గానరాక మానునా
[13–194

పీల్లు గంపను తెచ్చుట
మెల్లనె నీవేకాదు మేలుమేలు అంటే పీల్లు
బల్లిదులైనవారు పాటిగంప దెత్తురు
[13–50

నుడుగులు దప్పినాను నోముఫలము దప్పదు
అడిగిరావె విభుడందుకేమవీనో
యెడయని బాప పీకిచ్చినాఁడు
నుడుగులుదప్పినాను నోముఫలముతప్పదు
తదవి యింతటనైన దగ్గరి రమ్మనవే
[15–22

నుడుగులు దప్పినా నోముఫలమిచ్చినట్లు
నుడుగులు దప్పినా నోముఫలమిచ్చినట్లు
కడఁగి వేఁడుకొన్నాఁ గానిమ్మనరులోకం
[8–220

నూ

నూటికి పెలవుగాగ నూలిపోగే అందురు
నూఁటికి పెలవుగాగ నూలిపోఁగేయందురు
యేఁటికిక మాఁటలెల్లా విందులోనే వున్నవి
[17–435

నూతులు దవ్వగపోతే జేతాళములుపుట్టు
నూతులా దవ్వీఁగఁబోతే బేతాళములవుపెట్టి
కాతాళపు లోకులాత కంటిరా యీ ముద్దులా
[6–8

నూనెకొలచే కుంచం నునుపు
నూనెగొలచే కుంచము నునుపెక్కి
మీఁదమీఁద
ఆనక మైదగువారి నాయనాయనయ్యా
[13–108

నే

నేతిబీరకాయ
నేతిబీరకాయ నేయి అందులేదు
రాతిపీరునకు బీరము యించుకాలేదు
[7–260

నేతిబీరకాయయంటే నేయి పెదకగనేల
[15–104

నేతి బీరనెడి చందము
అక్రూరుఁ డక్రూరుఁడని యదరంద
నక్రూరునేతి బీరనెడి చందమున
[ఆ. మ. క. 3341

నేయిచల్లిన అనలము
అన వేయి చల్లిన యనలంబు కరణిఁ
గనలి చోఱుండు కింకరులరావించి
[ప. యో. వి. 8–1456

నేయెల్ల ద్రావు దంతిమెసగు వెలగ
కాయలగతి
నేయెల్లఁ ద్రావు దంతిమెసంగు వెలఁగ
కాయలగతి రిత్తకడవలే చిక్కు–
[అ. మ. క. 836

నూనెగొలిచి కుంచము నునికిలినట్లు
పూని హరిఁ జేతులారాఁ బూజించు
టొకటే
నూనెగొలిచి కుంచము నునికిలినట్లు (?)
[10–80

నూరిటి రుణమొక నూలిపోగు
తీరుచు నటఁదే దినకర్మంబది
నురిటి రుణమొక నూలిపోఁగునా
[9–170

నై

నెలమూడు శోభనాలు
నెఁలమూఁడి శోభనాలు పీకుఁ నతవికిఁదగు
కలకాలము నిచ్చకల్యాణమమ్మా
[13–280

నెయ్యని పోసుకోరాదు నీళ్లని
చల్లగరాదు
[14–35

నేరమెల్లా జీవునిది నేరుపెల్లా దేవునిది
వేరమెల్లా జీవునిది నేరుపెల్లా దేవునిది
దారిదప్పి విఱ్ఱివీఁగఁ దనకేల [8–132

నేరేడు బండులమ్మి
ముచ్చట నేమడిగితే మెఱుఁగు
మాటలాడేవు
బచ్చించి యాలనేరేడుఁ బండులమ్మవే
యిచ్చకానకాతనితో యిన్ని నియ్యకొని
వచ్చి
కచ్చానాకు మూముందర తగవులాడేవు
[13–206

['చెరువుకు మూకుడు మూయడం' అనే పలుకుబడి కోవలో ఇదీ ఉన్నట్టుంది.]

నేలా తడియదు నీరూ తవియదు
నేలాఁడియదు నీరూఁ దవియదు
తోలాఁది త్తికే కొలఁది దరకొన్నమాయ
[9–14

నా

వొసల వ్రాసినవి నోమించు

వొసల వ్రాసినవి నోమించుఁగా కతఁ
డెసగిన శ్రీవెంకటేశ్వరుఁడు
[5–320

ప

వంచదార అద్దుకు తిన్నా ముష్టిగింజ చేదే

అరయఁబంచదార నద్దుకతినఁబోతే
చేరరాని ముష్టిగింజ చేఁదేలమాను
[5–301

పంచనీకు బుగ్గరా బరణి పెట్టనేలా
[16–1–56

పంటపండిన పొల్లు

గుంటమీద వానికొనబుసరసపుటాన
వెంటవెంట తోడినీడ వేర్కతగులా
పంటవండినపొల్లు పాసివుండినకాక
జంటలయిన వతినింత సదిఁపెట్టనేలే
[13–231

వంపెడు పాలలో నొక చల్లబొట్టు

చెంతఁబంపెఁడు పాలలో నొక చల్లబొట్టు
చేమిరిపెట్టినట్టు
అంతటికిని శ్రీహరి శరణుగతి యది
యొక్కటే నాకు
[10–77

వండిన పసిడి

అందనున్న హరినాత్మఁ దలచిన
పండిన పసిఁదే ప్రతికరొ ప్రజలు
[11–3–35

వండిన మామిడిపై చిలుకవలె

నిండుదొరకాదు నీ గుణముమేలు నిన్ను
నమ్మవలెఁబో
వండిన మామిడిపై చిలుకవలె వచ్చిదేర
నేలకిందేనయ్యా
[16–2–106

పండి పల్లపోవు

పండి పల్లవోయినా పట్టరాని మనసు
యెండకు నీడకుఁదీసి యింత కోపఁగలవా
[14–49

పగవారికైనా నిట్టి పాటు వద్దయ్యా
[14–25

పచ్చిపాలలో వెన్న

పచ్చిపాలలో వెన్న పరమాత్ముఁడు
ఇచ్చిన వ్రాసిన రూపు పరమాత్ముఁడు
[5–235

పచ్చివడగండ్ల గుళ్లు

వడతుల వేడుకలా పచ్చివడఁగండ్ల గుళ్లు
కడుమోవితీపు చింతకాయ కజ్జము
[7–34

పట్టుపట్ట పాములు

పట్టఁబట్టఁ బాములాయ పంతపుఁ
గోరికలెల్ల
వట్టినదే చలమైతే వలుకనేమున్నది
[14–50

పట్టుపగటి వెలుగు

పట్టినవారి చేబిడ్డ పరమాత్ముఁడు
బట్టబయటి ధనము పరమాత్ముఁడు
పట్టపగటి వెలుఁగు పరమాత్ముఁడు
యెట్టనెదుటనే వున్నాఁడిదే పరమాత్ముఁడు
[5-325

పట్టినదే చలము

పట్టఁబట్ట పాములాయ పంతపుఁ
గోరికలెల్ల
పట్టినదే చలమైతే పలుకనేమున్నది
[14–50

పట్టినదే పంతము

పట్టినదే పంతమా పడతిఁ బిలువరాదా
చుట్టమవో నీవు లేక సూడఁబంటవో
[13–328

పట్టినదే వ్రతము

పట్టినదే వ్రతము పడతులకుఁ బలము
అట్టి పతులకుఁ జేయకపోరాదు
[14–205

పట్టినవారి చేబిడ్డ
పట్టినవారి చేబిడ్డ పరమాత్ముఁడు
బిట్టబయటి ధనము పరమాత్ముఁడు
[5-325

పట్టినవారికి బలువగు కొమ్ము
యిట్టి శ్రీవెంకటేశ్వరు కృపయిది
పట్టినవారికి బలువగుకొమ్ము (మ్ము?)
[9-275

పట్టినవారి చేతిబంగారము
నెట్టనఁ దలఁచేవారి నిండునిధనమవు
పట్టినవారి చేతి బంగారమవు
[9-219

పట్టేనామములు ఫాలభాగమున
పెట్టిన పెద్దరికము వచ్చునా
పట్టేనామంబులు ఫాలభాగమునఁ
బెట్టిన వచ్చేనే పెద్దఱికంబు
[ప. యో. వి. 5-243

పట్టుము చెడగా మాలవాడఘనమైనట్లు
తరఁబడు విజ్ఞానముఁ గతిదప్పఁగ
బడిపగు పట్టుము
కడుఁజెడఁగా మాలవాడఘనమైనట్లాయ
[11-3-6

పడగపడగ పరచినట్లు
విడిచెటి వేఁటవి విఱువవి వేఁటివి
వడఁగఁ బడఁగ నవి పరచినయట్లు
[9-266

పతిలేనిభూమికి బలవంతుడే రాజు
పతిలేనిభూమికి బలవంతుఁడే రాజు
గతిలేనికూటికిఁ గన్నదేకూడు
[6-63

పత్తిముదుగు చేనిముదుగు
చేపలఁ బత్తిముదుగు చేనిముదుగూలేదు
వావిరిఁబోఁగెత్తేటివారి నేరుపు
[6-90

పదుగురాడినమాట
పదుగురాడినమాట పాటియై ధరఁజెల్లు
నొక్కఁడాడినమాట యెక్కఁడెందు
[నీ. శ. 53

పనిలేని పనులు
పనిలేని పనులకు వంతము లెక్కించుకొని
చనవున నవునంటా సాదించేవు
[13-263

పనిలేని పరాకు
పలుమారు వచ్చేఁదానే పనిలేనిపరాకు
వళచుకొన్నది తానే వట్టిభీతి
[8-225

పనివడినంత బడబాగ్నియారునా
[2-16

పన్నపన్న పందిలిబయలు
పన్నబన్న వందిలాయ బయలు శ్రీవెంకటేశ
నిన్ను నాపేఁ జూచుకొంటే నేరము
లేమున్నవి
[14-50

పన్నీరు చల్లితే పచ్చిచాదు పూసినట్టు
పన్నుల నాపెతో యొక పక్కేలకు
వేమోకాక
యెన్నెఁడైనా మాయింటికి నిచ్చేవత్తువా
పన్నీరుగడుఁజల్లితే పచ్చిచాఁదు
పూసినట్టు
యెన్నంగ నీ నాపొందు విన్నియు నిచ్చెపో
[17-444

పనియధికము కూలియల్పము
పనియధికంబు నల్పంబు కూలియగుచుఁ
జనుఁగాకయని మనశాపంబునిచ్చె
[ప. యో. వి. 539

పరమూ తడపము భక్తి తడివము
వరమూఁ దడవము భక్తిఁ దడిపము
అరిది ధనముమీఁది ఆసలేకాని
[8-58

పరుసమంటితే నదియే బంగారము
అట్టి పరుసమంటితే నది బంగారందురు
పెట్టనికోట్ల పెట్టి పెద్దవెయ్యవయ్యా
[14-155

పరుసమంటి లోహము పైడైనట్టు
చొక్కపు పరుసమంటి సొంపుగాని
లోహము
నిక్కఁబైడైనట్టు నెరుసెల్ల దొలగును
[11-119

పరుసము చేతఁబట్టుక తిరిసెటి
భ్రాంతునివలె
దరిచేర్పగ హరినామము గలిగెయు
ధైన్యమునొందితి సంసారములో
పరుసము చేతఁబట్టుక తిరిసెటి
భ్రాంతునివలెనయ్యా నేను
[8-85

పరుసము సోకక పసిడౌనా
పరుసము సోఁకక పసిఁడౌనా
పురుషోత్తముఁడే బుద్ధిచ్చుఁగాక
[8-75

పరుసవేది చేతిలోనే వుండగా
దొంతరవిద్యలతోడి దోవ
చెంతలపరుపవేది చేతిలోనే వుండఁగాను
దొంతరవిద్యలతోడి దోవ మాకేలా
[8-190

పల్లెములో కూడు
పూఁత సిగర్వముల చూపులే వారకమంత
లేఁత సినగవులే వల్లెములో కూడు
[12-205

పనిడిచూచి ధర్మము మరచు
తగఁ బసిఁడిచూచి నే ధర్మము
మరచేవాఁడ
జగతి విజ్ఞానము నరవెరిఁగేనా
[8-108

పసిడి విత్తిన వైరు
త్రొక్కినచోఁ బెల్ల దున్నకపంద
దిక్కులఁ బసిఁడి విత్తినపైరుగాఁగ
[వ. యో. ఎ. 3-767

పసిరికాయ నట్టనడిమి పురుగునడక
చుట్టుకొంటిఁ గర్మముల నొరిదిఁ
బసిరికాయ
నట్టనడిమి పురువ నడకవలె
[9-49

పా

పాతచీరమాని కొత్తచీర కట్టినట్టు
గుదిఁబాఁతచీరమాని కొత్తచీరగట్టినట్టు
ముదిమేనుమాని దేహి మొగిఁ
గొత్తమేను మోచు
[7-185

పాటిగంప నీళ్లు మోయు
మాఁటిమాఁటికి జూచి మరపులేవె
పీటునఁ బాటిగంప నీళ్లమోచేవా
[16-1-14

పాఁప్లెల్ల పట్టెడు గూటికొరకు
పదినిపాల్లి బెక్కుపనులఁ దిరుగుఁ బెల్ల
కుడిచే పట్టెడు గూటికొరకింతేకా
[11-49

పాముకు విషమెప్పుడు పండ్ల బెట్టుకుండు
పాముకు విషమెప్పుడు పండ్లఁ
బెట్టుకుండేది
భూమిలో సహజమే బొరినెంతైనా
[8-71

పాముపిల్లకు పాలువోసి పెంచు
పెల్లిఁబోమోఁదెఱుంగదు చెప్పరమ్మ
పెనుఁబాము
పిల్లలకుఁ బాలువోసి పెంచఁజూచీఁ
దరుణి
[4-165

పొరవేసిన పుల్లాకు ఐండి కల్లై మించి
నట్లు
పొరవేసిన పుల్లాకు ఐండికల్లై మించినట్లు
కోరి పీ ముద్రలు మోచి కొండ గొంటి
విదివో
[9–177

పొలంపె గుటుక
అఁక శ్రీవెంకపేశ పాలంపే
గుటుకన్నమాట
యేఁకట నీ జాడలాయె నిఁక నేఁటి
మాటలు
[15–273

పొలము పెరిగిన పసిడి పెంకాయ
[అ. వ. 3

పొలలో పులుసేల
మూల నాకె చేత నాకు మొక్కించఁ బిలిచిని
పాలలోనఁ బుణాసేల వదవమ్మా
[13–309

పొలుదాగినమీద బైకుడుపులా
ఈలాగుననె లోకమింతాఁ గాతువుగాక
పాలుదాగిన మీఁదఁ బైకుడుపులా
[5–183

పొలు నీరు కలసినట్టు
గరిమఁ బాయను నీరు గలిపిన యట్టాయ
[17–550

పొలు నీరువలె నైక్యమగు
యిత్తల శ్రీవెంకపేశ యాటుగూడిన
పీ పొందు
హత్తి పాలు నీరువలె నైక్యమాయఁ గాక
[15–95

పొరే ఐండికి కాలు చాచు
అబ్బురపు వేడుకల నలనేపు పలుమారు
గబ్బివై పొరే బండికిఁ గాలుచాఁచేవా
[16–1–14

పొరే ఐండికింద పాదము చాచు
పొరే బఁడికింద పాదమేల చాఁచవలె
జారుపడి మరియాల జిడియవలె
[16–1–49

పొలు పెంచినదాది పోయగా
గక్కున మింగు
చెక్కుమీటి పాలు పెంచినదాది
పోయఁగాను
గక్కున మింగుట గాక కాదనీనా
[7–166

పొలువోసితే ఓకిలింతలు
వొక్కపై పొలువోసితే వోకిలింత
అన్నమాట
మిక్కిలి నీవల్లనె మెరనేనే వేఁడు
[17–310

పి

పిండి అంతే ఇప్పటి
పేరబెట్టితే వలపు పిండఁతే నిప్పటి
[14–200

పిండి కూరలో నలుపులు యేరు
పిండికూరలో నలుపులు నేఁ చెనఁగి
యేరఁగనోప
చండి నేయఁగరాదు సరుగఁ గూచుండు
మనవేయమ్మ
[17–449

పిండికూరలో నలుపెంచు
భోగించకేలపోవుఁ బుట్టిన జన్మఫలము
లోఁగుచుఁ బిండికూరలోన వలపెంచనేల
[10–135

పిండెంత నిప్పటి నంతే
తులఁదూఁచ బైఁడెంత తూఁకము నంతే
నెలకొన్న పిండెంత నిప్పటి నంతే
[11–3–84

పిండెంతే నిప్పటి
పెనఁగ నేటికే సీవు పిండెంతే నిప్పటి
దినదినము నెంతని తెలిపేని నీకు
[18-423

పిచ్చుకపై బ్రహ్మాస్త్రము
పరగిన పిచ్చుకపై బ్రహ్మాస్త్రము
దొరకొని వూరకె తొడిగిన యట్లు
[9-285

పిప్పి చవి అడుగుట
పిప్పి చవి యడుగుట పెక్కు దైవాలఁ
గొలిచి
కప్పిన శ్రీ వేంకటేశు కరుణ సాధించుట
[6-49

పిలువక వచ్చిన పేరంటము
పిలువక వచ్చిన పేరంటమునకుఁ
బొలయక చెప్పక పోవుటే లెస్స
[అ. మ. క. 5384

పిలువని పేరటము
పిలువని పేరటము ప్రియునివద్దికి వచ్చి
చలముకొనేటి దాని చలమేఁటి చలమే
[17-297

పు

పుండ్లుప్పులు పెట్టించు
ఒప్పరమా వురిసిన పుం
డ్లుప్పులు వెట్టించె నుద్ధవుఁడా
[12-56

పుక్కిటి పురాణము
గ్రక్కున శ్రీ తిరువేంకటపతిఁగానక
పుక్కిటి పురాణమయి పోయెఁ గాలము
[5-48

పుచ్చినట్టి పండు బూజిలోననే వుండు
పుచ్చినట్టి పండు బూఁజిలోననే వుండు
బచ్చన కవితలు బాఁతిగావు యెందు
[7-260

పుచ్చిన పోక
తెచ్చుకోలు తాలిముల దిట్టతనకు చీచీ
పుచ్చినపోకరో చీచీ పోయేగాని కాలము
[11-3-66

పుట్టుటయు నిజము పోవుటయు నిజము
పుట్టుటయు నిజము పోవుటయు నిజము
నట్టనడిమి పని నాఁటకము [9-287

పుట్టులేక చావులేదు
సహజమై పుట్టులేక చావులే దెవ్వరికి
విహిత సుఖదుఃఖములు వేఁటినంతే సుండి
[10-93

పురుడు పెట్టుకోబోతే పోలికలు రావు
తెరమరఁగుల కర్మదేహాలెల్ల వీరితోడ
పురుఁడు వెట్టుకోబోతే పోలికలు రావు
[8-119

పురుగుకుండే నెలవు భువనేశ్వరమై
తోచు
పురువుకుండే నెలవు భువనేశ్వరమై తోఁచు
పెరచోటి గుంతయైన ప్రియమై యుండు
[10-264

పులుకడిగిన ముత్తెము
[18-525

పులును తీపును కలపి భుజియించినట్లు
ఫలము లివె యీ రెండుఁ బాపములు
పుణ్యములు
పులునుఁ దీపునుఁ గలపి భుజియించినట్లు
[7-189

పువ్వు ముదిరి పిండె యైనట్టు
కైకొని పువ్వు ముదిరి గక్కునఁ
బిండెయైనట్టు
వీకు శరణనఁగాను వే వీడేరితిని
[7-284

పువ్వమొన వాడిచేయు
నవ్వులా నేసుకొనక నాతులతో జగడించి
పువ్వమొన వాడిసేసే పురుషుడూ
గలడా
[13–54

పువ్వులకు వాసనలు కట్టుదురా
ఆవటించి నీకునేఁ బ్రియాలా చెప్పఁ
జెల్లునా
....
వావిరిఁ బువ్వులకును వాసనలు గట్టుదురా
[15–156

పువ్వులవలన నారపొదవి తలకెక్కినట్లు
పువ్వులవలన నాఁపొదవి తలకెక్కిన
ట్లెవ్వరును నినుఁగూడి యేపు
మిగులుదురు
[4–158

పువ్వుల వేయ-నిమ్మపంట వేయు
పువ్వులనే వేయఁగాను పూఁచి
నిమ్మపంట వేసీ
దవ్వులనుండి యాతని తగువులుచూడకా
[17–470

పువ్వుల వేసిన వారిని పూపల వేయుట
పువ్వులవేసినవారిఁ బూపల వేతురటవే
నివ్వటిల్ల మీలో మాట నీవే యెఱఁగవా
[14–96

పువ్వుల వేసినవారి బూచి కాయలవేయు
పువ్వులవేసినవారిఁ బూచి కాయల
వేతురా
నివ్వటిల్లఁగప్రమైనా నించుట గాక
[18–416

పువ్వుల వొగరే తేనెలవుతాయి
పొగరుమాలమీఁది పువ్వుల వొగరే కాదా
తెగడి పెరఁబెట్టితే తేనె లయ్యేవి
[13–84

పువ్వుల లోపలి పొల్ల
నవ్వు నవ్వి యాతఁడె ననుపులా
నేయఁగాను
రవ్వలఁ బెట్టఁగనేలే తామలకును
జివ్వనపు కిళలబ్బె సమ్మతులా మతికబ్బె
పువ్వులలోపలి పొల్లపూఁచి చెప్పఁగలవా
[74–290

పువ్వులు పిసికి కంపు చూచిన భంగి
తగదనరతి చెడుఁబువ్వుల
సొగసుడు గంబిసికి కంపుచూచినభంగిన్
[పం. ల. 59

పూ

పూచిన తంగేడు
పూచినతంగేడువలెఁ బొలతి నిలిచున్నది
కూచుండు మనరాదా కోరి నీవద్ద
[18–177

పూచిన వెన్నెలలంటే పుప్పొడి వెదకనేల
[15–104

పూటకూటిమీద తమ్మ ఉమియు
ముమ్మడించినట్టి పెద్దమొగపుల
మొలనూలా
యిమ్మైన పిరుఁదుమీఁద నింత
భారమేఁటికే
బొమ్మరపోయెడి నవ్వులఁ
బూఁటకూటిమీదఁ
దమ్మ వుమియఁగదా తరుణీ
[12–237

పూటయు సంకెలయు రెండునేల
కీనుకఁ బూటయు సంకెలయు రెండునేల
ననిచియందుకు నిన్ను నవ్వేరుసుమ్మీ
[10–205

పూపలే పిందలు
అయ్యకోలై వడచితే వెందరిఁ
గూడవు నీవు
వెయ్యానఁ చెండ్లాడేవారివేనుమోకాక
కొయ్యలై శ్రీవేంకటేశ కొడిలివి
నన్నునిట్లే
యెయ్యడఁ బూఁపలే పిందలేలవయ్య
మమ్మును
[13-256

పూరిపుల్ల మేరువు సేయు
చెల్లాఁగాకిటు నీకే చింతింపఁగా పూరి
పుల్ల మేరువు సేయ భూమిలో విపుడు
[5-124

పూవక పూచిన వెల్లా పూపలయ్యానా
పూవక పూచినవెల్లాఁ బూపలయ్యానా
చేవదేర దగ్గరనే చింతలెల్ల దీరునా
[15-42

పూవుగాక పిందెగాక పోది
బెట్టుకొన్నవారు
నీవు మోహించిన వతి నిన్నేమనినాఁజెల్లా
ఆవటించి నీవాపె నేమనినాఁ జెల్లా
పూవుఁగాక పిందెఁగాక పోదిఁబెట్టుకున్న
వారి
దివెన మాటలాడినాఁ దిట్టుదురు మమ్మి
[15-294

పూవును బరిమళమువలె
కైవసమై యీ దేవుఁడె యిటు వనుఁ
గరుణింపుచు రక్షింపుచునుండగ
పూవునుఁ బరిమళమునువలెనే పొదలుచు
నుండెదనయ్యా వేను
[8-85

పూవులపై గాసే ముండ్లపై గాసేని
పూవులపైఁ గాసేఁబోరి ముండ్లపైఁగాసేని
అవం వెన్నెలకేమి హాని వచ్చీనా
[6-129

పూవులమాటల దడిగట్టు
గతజలములకెల్లఁ గట్టగట్టు నొకయోగి
తతిఁ బూవులమాటల వడిగట్టుయోగి
[6-125

పూవులుముడిచిన సిరసున
కట్టెలు మోచుట
ముఁకొని పూవులు ముడిచిన సిరసున
కనలు కట్టెలుమోచి కాకయ్యేదా
[9-167

పూవులవల్ల తుంగ తల కెక్కినట్టు
దోపుచుఁ బూవులవల్ల
తుంగదలకెక్కినట్టు
దాపగు నాలిక నిన్నుదలఁచగవలనె
[9-151

పూవులవేసిన వారిని రాలవేయుట
శ్రీవెంకటేశ్వరుఁడు చేయి
నీపై వేయఁగాను
నోవదనక వాడిచన్నులనొత్తేను
పూవులవేసినవారిఁబొంచి రాలవేసినట్టు
భావము నీయందెకంటి భళిభళి గుణము
[17-310

పూవువంటి చిత్తము పొల్లువంటి కాయము
పూవువంటి చిత్తమింతే పొలా
వంటికాయమింతే
భావించనిందులఁ బసవున్నదా [11-158

పూసగుచ్చినట్టు
పూసగుచ్చినట్టు నీకు బిద్దుదా నే చెప్పితేను
ఆసతో నామోవి మోవినందుకొనేవు
[17-564

పూసగొండిమాటలు
వొగరుదీపుగా నీవు వోరగండ్లఁజూచినా
మగటిమిఁబూసగొండిమాటలెల్లానాడుడు
[18-54

పూసలలో దారము
ఘనమునకును మరి ఘనమైయందే
కడుసూక్ష్మమునకుఁ గడుసూక్ష్మంబై
యెనసిన పూసలలో దారమవని యెన్నఁ బె
వరమ రహస్యంబు
[11-155

పై

పెదవులచేటింతే పేదవానికోపము
చిదుమనా విన్నిపుడే నెలవీఁడుగాకతఁడు
పెదవులచేటింతే పేదవానికోపము
[10–110

పెనగితే దిట్టుట—బెరసితే మెచ్చుట
పెనగితే దిట్టేది బెరసితే మెచ్చేది
వనితలకీపాటి వలెనమ్మా
[17–10

పెనుగాలికి చింపిచాటులడ్డమా
[2–16

పెనురాతిపై కడవ పెడితే కుదురైనట్టు
పెనురాతిపైఁ గడవపెట్టగాఁ గుదురైనట్టు
తనుఁదానే చింతింపఁ దలఁపు నిలుచురే
[6–140

పెరుగుతో పెట్టు
పెరుగుతోడఁ బొదిగి పెట్టిరి దుష్టుఁదనము
పెరుగఁ బెరుగనాఁడి ప్రియురాండ్లెల్లా
[13–415

పెరుగు వడ్లును గలిపినరీతి
పెరుగు వడ్లును గలిపిన రీతినుండ
నరనాథుఁడెంత చింతాస్వాంతుఁడయ్యె
[ప. యో. వి. 5–185

పెంచినచెట్టు పెరికివేయరెవ్వరు
పెంచి తమపెట్టుఁజెట్టు పెరికివేయ
రెవ్వరు
మంచివాఁడఁగాకున్న మన్నించకుండేవా
[8–70

పెట్టనికోట
సొలసియాడెటిమాట సుమాళము
మీఁదిపాట
పెలుచుఁగామినులకుఁ బెట్టనికోట
[17–526

పెట్టువాని జీతము
ప్రేమపు నీ యధరమే పెట్టరానిజీతము
కోమలి నీ తమ్ములమే కొంగుభత్యము
[12–205

పెట్టిన దైవమెరుగు బీరకాయలోని
చిక్కు-
పెట్టిన దైవమెరుఁగుఁ బీరకాయలోని
చిక్కు-
దిట్టకూళప్రాణులమై తిరుగుతగాకా
[9–24

పే

పేదవాఁడు నిధానము గన్నట్టు
కడుఁ బేదైనవాఁడు కాలకర్మవశమున
ఆడుగులోనె నిధాన మటు గన్నట్టు
[10–201

పేరని పాల తోడంటుపెట్టితే పేరునా
సారెఁ బ్రియము చెప్పినా సవతుల
నమ్ముదురా
పేరనిపాలఁ దోడంటుపెట్టితేను పేరునా
[13–254

పేరితే పాలే పెరుగు
మొకమోడితిఁగా నేను ముంచి నీవు
గూడఁగాను
వొకవేళనైనాను వొద్దికైతిఁగా
వెకలినై నన్నును శ్రీవెంకటేశ యేలికిని
ప్రకటమై పేరితే పాలే పెరుగవుఁగా
[13–463

పై

పైడికత వంటివి
ఒక్కరికిఁ జెప్పరాదు వూఁకొనరాదు
పక్కన నేమనినాను పైఁడికతవంటిదే
[13–235

పైడికొండలో బచ్చుబేరాలు
నేరుపులా చలించ సీతోడఁ జెల్లునా
వూరెల్లాఁ జుట్టాలఁ జేసుకుండఁగాను
భారపు పైఁడికొండలో బచ్చుబేరా
లమరునా
వూరకే నీ మేలు గోరుకుండు టింతెకాక
[15–156

పైడెంతే తూనికె
అదిరి శ్రీవెంకటేశు దంతలోనే నన్నేలె
యా
యెడఁబైఁడెంతే తూనికేమనెనే నీకూ
[18–423

పైరు విత్తగా గాదము మొలచినట్లు
గక్కునఁ బైరు విత్తగా గాదము
మొలచినట్టు
చిక్కిన కర్మములెల్లాఁ జెలఁగేఁ గాక
[6–170

పొ

పొదచాటు మృగము
ఎదురు చూచి చూచి యెలయించి యెల
యించి
పొదచాటు మృగమైపోయేఁ గాలము
[5–48

పొద్దు పొడవక ఎండకాయు
వెదుకుతానే నిన్ను వెలఁది కాఁకలబొంది
యెదుటఁ బొద్దువొడవ కెండగాసెను
[13–402

పొద్దొక చాయఁ బొరలు
పొలసి పొద్దొకచాయఁ బొరలేటి మనసు
కొలఁదిలేని యాసఁ గుమురైన మనసు
[10–39

పొల్లకట్టు దంచ దంచ పొగులైనట్టు
వుల్లములో నెంచ నెంచ నుద్యోగములే
పెక్కు
పొల్లకట్టు దంచ దంచఁ బోగులైనట్టు
[10–80

పొల్లకట్టు దంచి పొగుచేసుకొను
బల్లిదుఁ డాతనిమాని పరుల వేఁడేదెల్లా
పొల్లకట్టు దంచిదంచి పోగు నేసుకొనుటా
[5–223

పో

పోకకు పుట్టెడు
చనవు లెవ్వరిపాలో చాలు రెంటాఁ
దోఁచి
పోనిఁగి పోఁకకు నీపై పుట్టెడమ్మి వలపు
[14–66

పోకకు వెలయిడినట్లు
కొచ్చి కొచ్చి యొక కొండంత కనకము
వెచ్చపుఁ బోఁకకు వెలయిడినట్లు
[9–285

పోగు పోగు పొందినట్టు

కోగిటి నీ రతుల గావించి వెదకఁబోతే
మాఁగిన చవులేకాక మానఁబోయీనా
సాఁగిన శ్రీ వెంకటాద్రిపతి నన్ను కూడితివి
పోఁగువోఁగుఁబొందినట్టు పురిగొంట కాక
[17-369

పోగు పోగు పొందు

కోఁగిటఁ గూడితివిదె కైకొనె నలమేల్
మంగ
ఆఁగి పురమెక్కఁ జుమ్మీ ఆపె నిన్నంటి
పీఁగము శ్రీవెంకటేశ విన్నవించేమిఁక
నీతో
పోఁగు వోఁగు బొంద మమ్ముఁ
బొందించుమీ నీవు
[14-241

పోది కూడగా పొదపు ఇంతే
యేది చూచినా నెరవేరవే
పోదిఁ గూడగా పొదపింతే [9-253

పోదిమాని కన్నగతి
వీదుల వీదులనెల్లా విష్ణుఁడు సంచరించీని
పోదిమానికన్న గతైపొండి మీరసురలా
[7-253

ప్రా

ప్రాప్తమైనది తగిలికానిపోదు
అనుభవమునకుఁ ప్రాప్తమైనది
తనకుతానె వచ్చి తగిలికాని పోదు
[2-8

ప్రే

ప్రేమము లేనిమాట పెదవిపైనె వుండు
ప్రేమము లేనిమాట పెదవిపైనె వుండు
కామించని చూపులెల్ల గదల నుండు
[17-14

ఫ

ఫలములేని పంటలు
వట్టిజోలితో నూరక దేవరలేని పూజ
వంటిది
వొట్టుక ఫలములేని పంటలకు వొడిగట్టే
యటువంటిది
నెట్టనఁ గర్ణధారుఁడు లేని జలనిధి నడిమి
యోడ వంటిది
బట్టబయటనే పరమేశ్వర నీపై భక్తి
లేని వాని బతుకు
[7-86

బ

బంగారము కరగక వన్నె లేదు
కచ్చుపెట్టి బంగారము కరఁగక వన్నెలేదు
అచ్చముగ నోరి నీవు అటువంటి వాడవు
[13-8

బంగారునకు మణి దొరకినట్లు
అంది బంగారునకు నపురూప మగు మణి
దొరకినట్లాయఁ గాదో తరుణి
[12-237

బంగారు పెంకును ఇనుమును సరియను
పెట్టిన బంగారు పెంకును నినుమును
అట్టే సరియను టదియు నీ పూజ
[9-31

బండి బాట
చెల్లేఁజెల్లె నీవు నేనెచేఁతలెల్లాను నీ
పల్లదాలిన్నియు బండి బాటాయఁ దగవు
[15-73

బండ్లకు కాళ్లు చాచు
యేరీతి దమిరేఁచిన సీరుదియ్యఁ బేనువచ్చు
భారపు బండ్లకుఁ గాళ్లు పైఁ జాఁచనేలే
[17–458

బంతి సాగి వుండు
వట్టపు దేవుళ్లఁ దాను బంతి సాగి
వున్నవాఁడు
అట్టినేయరో పులాగ మారగింపులు
[9–9

బందుకట్టు దుఃఖములు
ముందు సిరులిత్తువని మోక్షము నీ విత్తువని
బందుకట్టు దుఃఖములఁ బాపుదువని
[7–234

బండె ఎద్దు మోర
పంగించ నీ నోరు బండె యెద్దు మోరాయ
కంగులేక కదుపునఁ గలవఁగవలెనా
[13–185

బండె పసులకు మెడ పన్నించనేలా
[16–1–56

బండె లేని నోరు
మందలించి లోకులతో మంచి మాటాడి
తేను
బండెలేని తన నోరే భావించ మంచిది
[9–163

బచ్చన రూపులు
బచ్చన రూపులు పచ్చల కొలుపులు
నిచ్చల నిచ్చల నెయ్యములు
రచ్చల వేంకటరమణునిఁ గొలువక
చచ్చియు చావని జన్మములు
[5–24

బచ్చన వాసిన రూపు
వచ్చిపాలలోని వెన్న పరమాత్ముఁడు
బచ్చన వాసిన రూపు పరమాత్ముడు
[5–235

బచ్చుచేతి వొరగల్లు
పచ్చిపాలలోని వెన్న పరమాత్ముఁడు
బచ్చన వాసినరూపు పరమాత్ముఁడు
బచ్చుచేతి వొరగల్లు పరమాత్ముఁడు
యిచ్చకొలఁది నాఁడువో ఈ పరమా
త్ముఁడు
[5–235

బచ్చుర పణములోని బచ్చన
ముచ్చట మమత చీచీ ముచ్చు మురిపెము
చీచీ
బచ్చుర పణములోని బచ్చన చీచీ
తెచ్చుకోలు తాలిముల డిట్టతనము చీచీ
పుచ్చిన పోకరో చీచీ పోయేఁగా మీ
కాలము
[11–3–66

బట్టగుత్తలైనవారు ఫల మందకుందురా
ఇట్టి సేసవెట్టి నీవు యేమరేవా నీ పనులు
బట్టగుత్తలైనవారు ఫల మందకుందురా
[11–184

బట్టబయటి ధనము
పట్టినవారి చేతిబిడ్డ పరమాత్ముఁడు
బట్టబయటి ధనము పరమాత్ముఁడు
[5–235

బట్టబయటి పెనరుపంటు
గుట్టున నిన్ను గూడితి గోర నిన్ను
నూఁదితేను
దిట్టయై యెవ్వతె వచ్చి తేరి చూచుకో
పట్టి శ్రీ వెంకటేశ్వర భ్రమలఁబెట్టకు
వచ్చు
బట్టబయటికి పెనరుఁ బంటవంటి వాఁడవు
[15–5

బట్టబాయటి ఈత
పలుచు సీనునుఁజేఁత బట్టబాయటి యీఁత
తటి నిన్నుఁ బైకొనఁగఁ దరమా నాకు
[12–75

బలిమిలేని పంతము
బలిమిలేని యట్టి పంతమేలా కొరి
చలంచలేని యట్టి తనువది యేలా
[7-180

బలువు కొలది పంతము
బలువు కొలఁదియే పంతము
తొలఁగర (క ?) యితరుల దూరఁగనేల
[10-220

బి

బిడ్డ లేమిచేసినాను ముద్దుచేసుకొను
పేరడిఁ దల్లిదండ్రులు బిడ్డలేమి నేసినాను
వోరుచుక ముద్దుసేసుకొందురు లోక
మున
[8-97

బియ్యం దంచితే తవుడు వెళ్ళకుండదా
గోరు మేన నుండదంటూ గురుతు లేమి
చూపేరే

తరి బియ్యము దంచితే తవుడు వెళ్ళ
కుండునా
[13-194

బిరుగాలి ముడిగట్టుట
సరుస గురుకు మాయించకీ కెనురట్టు నేసి
బిరుగాలి ముడిగట్టే ప్రియుఁడ గలఁడా
[13-54

బీ

బీదగరచిన బూరె ప్రియమగు
గాదిలి వెంకటవతిఁ గానఁగ బోయెద
మింక
బీదగరచిన బూరె ప్రియమాయ బ్రదుకు
[11-3-24

బీరకాయ చికు
పెట్టినదైవ మెరుఁగు బీరకాయలోని
చికు
దిట్టకూళ ప్రాణులమై తిరుగతగాకా
[9-24

బూ

బూడిదిలో కచ్చక
చూడఁగల వన్నియును చూడనీ యోగీ
శ్వరుఁడు
బూడిదిలో కచ్చకమై పొరయఁడెందు
[2-374

బూడిదిలో హోమము
ఏడ సుజ్ఞాన మేడ తెలివి నాకు
బూడిదిలో హోమమై పోయెఁ గాలము
[5-48

బూరుగుపండు కడుపులోన దూది
ఘూత బూరుగుఁ బండు కడుపులోన దూది
యేతుల నుడుగులా యెక్కి-నా హరికి
[7-260

బూరుగు మాకున చెందిన కీరము
బూరుగు మాకున చెందిన కీరము
చందమున
ఆరయ నిష్ఫలమగు మరి యన్యుల
జేరినను
[11-3-65

బె

బెండ్లు ముంచి గుండ్లు తేలించు
తెంకి బెండ్లు ముంచి గుండ్లు దేలించేది
నీ విద్య
వంకలొత్తి యాటదాని వంచేది నీ విద్య
[3-213

మ

మంగలాన జాజులు వేచు
సంగతెఱగవు చీ జాణ నందువు
మంగలాన జాజులా నేమారు వేఁచేమ
[12-4

మంచముపై ముసుగులు
మనసులో విసుగులు
[13-53

మంచము కిందే నుయ్యి
మారుబాణము లెంచితే మంచము కిందే నుయ్యి
నేరుపుతోఁ బరాకున నెత్తమాడనియ్యరా
[17-3-56

మంచము నీడ
చంచలమతులకుఁ దెలియునె సాత్విక ధర్మములు
మంచము నీడవలె బహుమూర్ములై తోచున్
[16-1-15

మంచమెక్కి వావి
పొంచినట్టి రతివేళ బొమ్మల జంకించేవు
మంచమెక్కి వావు లింకా మానవేఁటికే
[14-100

మంచుకుపెట్టిన కుళ్లాయలు
మంచుకుఁబెట్టిన యట్టి మైనపుఁ గుళ్ళాయలు
అంచెల లవుడిపెట్టు లానఁబోయినా
[16-1-33

మంచు కుంచాన కొలుచు
మంచుగుంచానఁ గొలిచే మరఁది వీఁడే
పించెపు శిరసుపాంగ పిన్ననాఁటి మరఁది
[12-259

మంచునీరు కుంచాల పోయు
మాయలఁబెట్టుచు వీవు మంచునీరుకుంచాల
బోయుచు నన్నేఁపక పోయేవో పోవో
[12-284

మంచు విచ్చినట్టు
ఘనుఁడు వేంకటేశుఁ గని శరణన్న చాలు
వెనకపాపాలు మంచు విచ్చినట్టు విచ్చుఁ
[6-140

మంటచేసిన బొమ్మ
మంటఁజేసిన బొమ్మ మనికి సంసారంబు
రెంటికినిగాని వీరిడి కొలావు బ్రదుకు
[11-3-38

మంద మిరియాలు చల్లు
మంద మిరియాలు చల్లే మరఁది వీఁడే
మందు నూరి మాటలనే మరఁది
[12-259

మందావు కల్లలు-
మాకు నెల్లా మొల్లలు
[18-259

మగడులేని మనువు ఉందా
మక్కువ మగడులేని మనువు గలుగునా
లెక్కించి యంతర్యామిని లేని నేనున్నా దినా
[6-130

మగడు విడిచినా మామ విడువనియట్టు
మగఁడు విడిచినా మామ విడువని యట్టు
నెగడినవేమి నేయునేనేరోయఁగాని
[7-242

మడుగులోపల మైల
కడు వేంకటేశ్వరుని కొఁగిటను పరవశము
మడుగులోపలి మైల మానదీ చెలికి
[4-70

మట్టులేక వడ్డించు
నెట్టన శ్రీవెంకటాద్రి నిలయుఁ డార గించీని
మట్టులేక వడ్డించరో మంచియారగింపులా
[9-9

మదించిన యేనుగను మావటీడుదిద్దినట్టు
మదించిన యేనుగను మావటీఁడు దిద్దినట్టు
త్రిదశవంద్యుఁడ నీవే తిప్పఁగదే మనసు
[8–107

మనలోని మాట మనసులో తీట
మనలోని మాఁటా మనసులో తీఁట
వెనకఁజెప్పేగాని విడువుమీ పూఁటా
[15–91

మనసంతే మంగళము
మనసంతే మంగళము మరి యెంత
పొరలినా
తనువు కొలఁదియే సత్యము లెల్లాను
[8–96

మనసున పాలుదాగితే మట్టులేదు మేర
లేదు
మనసునఁ బాలుదాగితే మట్టులేదు మేర
లేదు
అనుగు సంసార భోగా లటువంటివే
[9–279

మనసు నమ్మనేర్చితే మనుజుడే
దేవుడేను
మనసు నమ్మనేర్చితే మనుజుఁడే దేవుఁ
డేను
తనలోనే వున్నవాఁడ తాళకొని దైవము
[7–118

మనసులోని నెప్పికి మందులేదు
[13–196

మనసెరిగినకల్ల మానుపరాదు
[14–45

మన్నున బుట్టిన కాయము మన్నున
అణగు
మన్నున బుట్టిన కాయము మన్నున
నణఁగు
మిన్నుల మీఁదికి బోవదు మెరయుచు
నెంతైనా
[9–115

మరువమునకు బరిమళము చేసితిమా
యిరవుగ శ్రీవెంకటేశుఁడే ప్రాణికి
తెరలి భాగ్యమొసఁగిన యంతే
మరువమునకుఁ బరిమళము నేసితిమా
పెరిగేటి యడావుల పెంచితిమా
[5–275

మా

మాకులకు మొదల బోసిన నీరు
ముఖరమై మాఁకులకు మొదలఁ బోసిన
నీరు
శిఖలకుఁ దనువెక్కి చిగిరించినయట్టు
[11–45

మాటొకటి చేతొకటి
ఓకొమ్మ ! నీదు మాటొకటి నేఁతొకటి
కాకుండ పంతంబుఁ గడతేర్చికొంటి
[ప. యో. వి. 4–707

మాడకు వేగురిదెచ్చు
చూడు నిట్టున్నాఁడవు సోదించి చూచితేను
మాడకు వేగురిఁదెచ్చే మతక మెరగను
[14–178

మాన జిక్కిన కోల
మానఁ జిక్కిన కోల మతమాయ మనసు
తేనెలోవలియఁగ తెఱఁగాయ మనసు
[11–3–125

మాలవాడ ఘనమైనట్లు
తడఁబడు విజ్ఞానము గతిదప్పఁగ బలు
పగు పట్నము
కడుఁజెడఁగా మాలవాడ ఘనమైనట్లాయ
[11-3-6

మి

మిడుగురు పురువుల చీకట్లు గడచునా
తీపుల అల్పపు చదువుల తెలివేలా కలుగు
కాపై మిఱుఁగురుఁ బురువులఁ గడుచునె
చీకట్లు
[16-1-15

మితిలేక పెట్టుకొంటే బంగారైనా వేగు
మేఁటిమై మేనినిండా మితిలేక పెట్టు
కొంటే
నీఁటున బంగారైనా నిండా వేఁగు గాదా
[13-241

మిణుగురు పురువు దీపము పెట్టు
హెచ్చి గిజగాండ్లు సయితమెంతో గూఁడు
వెట్టు
తెచ్చి మిణుఁగురుఁ బురువు దీపము వెట్టు
[9-179

మీ

మీనమదరితే గగ్గులకాడు
ఘాత మీనమఁదరితే గగ్గుల కాదవుదురు
యీతఁడు దలచూపితే నెదిరించరరులు
[8-186

మీలకు ఈతలు గరపు
నాతిరో చూడవె నవ్వుచు మీలకు
నీఁతలు గరపీనిదె వీఁడు
[12-124

మీల పిల్లలకు పాలుపోసి పెంచుతారా
ఏమి సేసేనే విభుఁడు యేటికి వేగిరించేవే
భామిని మీలపిల్లలకు పాలుపోసి పెంచురా
[13-182

ము

ముంగారు ముంపులు
ముసిముసినవ్వుల ముంగారు ముంపులు
వసివాడుఁ జెమట వానలు
[15-230

ముంగిలెల్లా మోక్షము
అంగపు శ్రీవెంకటేశుఁ దంతలో
మన్నించఁగాను
ముంగిలెల్లా మోక్షమాయ ముచ్చటై
యిట్టాయను
[11-165

ముంగిటి నిధానము
ముంగిటి నిధానమై ముదిత వూఁకొనఁగానె
అంగలించి మాటలాడ నదేమయ్య
[15-23

ముంగిటి బంగారు
ముద్దుల నవ్వులు ముంగిటి బంగారు
అద్దములోఁ జిగురంటినది
[12-353

ముంజేత పెట్టిన సొమ్ముల కద్దమేల
[481-2

ముంజేతి కంకణము

అందరిని గన్నతల్లి ఆదిమూలమైన లక్ష్మి
కందున నీ ముంజేతి కంకణమాయను
[13-3

ముంజేతి చిలుక

చెలరేఁగే ముంజేతి చిలుకవో వలపు
నిలువున నూరువండేటి మొలకవోవలను
[13-212

ముక్కున ఉసురులు చెక్కుల అసరులు
[15-91

ముక్కున కోపము

అయ్యో యేమే తనకు నేనంచే నెంత
సదరమే
కొయ్యగదే ముక్కుననే కోపమున్నది
[17-248

ముక్కున వయ్యంగ తిను

వెక్కసాన రేపల్లె వెన్నలెల్లా మాపుదాఁకా
ముక్కున వయ్యంగఁ దిన్న ముద్దులాఁడు
[4-144

ముక్కుమోము ఎరుగకపోవు

ముక్కు మోమెఱుగక మోమోటపడక
మొక్కువీడను చందము విడనాడు
[అ. మ. కీ. 2-2351

ముగ్గుపిండి అట్లకు మొదలా

దగ్గరికి మిద్దరము కరవాయి వచ్చీగాక
యెగ్గులు నెమ్మిలుఁ బట్టనేవే నాకు
బిగ్గన శ్రీవెంకటాద్రిపతి నన్నుఁగూడెనిఁక
ముగ్గుపిండి అట్లకు మొదలయ్యీనా
[17-160

ముచ్చుగన్నతల్లి చేరి మూలకు నొదిగి నట్టు

ముచ్చుఁగన్నతల్లిచేరి మూలకునొదిగినట్టు
తెచ్చిన సంబళమెల్లఁ దీరుఁబో లోలోనె
[5-143

ముచ్చు గన్నతల్లి మూలకొదిగినట్టు

ముచ్చుఁ గన్నతల్లి మూలకొదిగినట్టు
ముచ్చి మినుతులేల మొక్కరో హరికి
[7-260

ముట్టితేనే మూయై పట్టితేనే పంతమగు

ముట్టితేనే మూయెఁ బట్టితేనే పంతమయీ
యిట్టి మమ్ముఁగావవే యిందిరారమా
[11-87

ముడిచి వేసిన పువ్వు

ముచ్చటఁ బదారువేలు ముడిచివేసిన పువ్వు
తెచ్చి నే దాఁచుకొంటి దేవర యెరఁగదా
[14-79

ముదిసిన గొరమొనె ముంజ లంజెయును

బ్రదుకెల్ల ముదిమిచేఁ బడకుండ నాఁడె
ముదిసినఁ గొరమొనె ముంజ లంజెయును
[ప. యో. వి.-4-772

ముదుకగుల్లలోన ముత్తియంబున్న చదురున

ముదుక గుల్లలలోన ముత్తియంబున్న
చదురునం బెక్కు పాషండులలోన
[ప. యో. వి. 7-1200

ముప్పెరిగొంటే మోపెడు

చెప్పరాదు నీ సిగ్గరితనము
ముప్పెరిగొంచే మోపెడు గాదా
[3-92

ముమ్మారు నాటితే ములుకు వంగవును చిగురించిన వలపు చేవ లెక్కవి(?) యిపుడు

మొగి ముమ్మరు నాటితే ములుకు
వంగవుఁగా
[13-463

ముట్టి బాలలో బుట్టి

వెట్టి మానుప రెవ్వరు వేదురు నా యంత
యంత విడువదు (నుఁ)
ముట్టఁ బాలలోఁ బుట్టిన ముంచిన
వెట్టియ్యా
[8-72

ముయికి ముయి అనుట

ఇకనేలయ్య మాయెడ మాటలు
మొకమొక మొదుటనే ముయికి
ముయాయ
[15-24

ముల్లుదీసి కొట్టు మొత్తినట్టు

కల్లసుఖములచే కనలి కమ్మర
ముల్లుదీసి కొట్టు మొత్తినట్టాయ
[11-3-74

ముల్లు ముంటగాని పోదు

అంట మొట్టరాని తాప మగ్గలమైనది
ముల్లు
మంటగాని పోదు మేను మూయరమ్మా
[12-168

ముల్లు ముంత దీయు

బల్లిదుని హరినాత్మ భావించు లొకచే
ముల్ల (ల్లు?) ముంటదీసి సుఖమున
నుండినట్లు
[10-80

ముల్లు ముంటనే తీసి మోసపుచ్చినట్లు

చెల్లానంటా నన్నుగూడి శ్రీవెంకటేశుండు
ముల్లు ముంటనే తీసి మోసవుచ్చినట్లు
[4-167

ముష్టిహానున ముష్టిపండ్లయిన పండ
కుండునా
పుడమిలో ముష్టిమాన బొడమిన శాఖలు
బడి ముష్టిపండ్లై పండకుండేనా
[7-155

ముసుగువెట్టిన వాదు ముగియదు

వసుధ శ్రీవెంకటేశ్వర నీవు గావు మిక
ముసుగువెట్టిన వాదు ముగియదెంతైనా
[9-281

మూ

మూడా మంచులు

ముసిముసి నవ్వుల ముంగారు ముంపులు
వసివాడు జెమట వానలు
ముసుగుల సిగ్గుల మూడా మంచులు
కుసుమై పలపులై కురిసే జెలియా
[15-280

మూడు మాట లాఱు తప్పులు

మీతి ఎన్నగ వశమే? మూడు మాట
లాఱు తప్పులు మిమ్ము నభినుతింపగ
[వ. యో. వి. 2-868

మూతిమీది కత్తికోత

మోత నీటిలోని యీత మూపున
బుట్టినమేత
మూతిమీది కత్తికోత మొన గోరి వాత
[12-274

మూపున బుట్టిన మేత

మోత నీటిలోని యీత
మూపున బుట్టిన మేత
మూతిమీది కత్తి కోత
మొనగోరి వాత
[12-274

మూపులు మూడగు

యెవ్వరైనా నాపెసు నేడిటు పేరు
కొంచే జాలు
అవ్వల మూపులు మూకు అవుదువు నీవు
[17-417

మూలనుండి నొక వావి

ముంగిట నొక వావి
[17-452

మూలనున్నది ముంగిట వేయు
మూల నున్న యాపె నింక ముంగిటను
వేసితివి
ఆలినేల రట్టునేసే వాదరించవయ్యా
[13–170

మూసిన ముత్యము
మూసిన ముత్యమై ముంగిట నున్నదాన
నేను
యేసుద్దు లెఱఁగ దైవమెరిఁగితేఁ జాలును
[18–9

మే

మేదిని దిరుగాడ మెట్లు
ఆదైన చదువులు అబ్బచేతి వతనికి
మేదినిఁ దిరుగాడ మెట్లువలెనా [6–68

మో

మోత నీటిలోని యీత
మోత నీటిలోని యీఁత మూఁషనఁ
బుట్టిన మేఁత
మూఁతిమీఁది కత్తికోఁత మొనగోరి వాత
[12–274

మై

మైనము సూలమవదు
దానికేమే మాటవేల దగ్గరి రావే వోసి
మైనము సూలమౌనటే మాపుదాఁకను
[13–191

మైలగొంత మణుగూ గొంతా
మైలగొంత మనసూ మణుఁగ గొంతనాయ
తాలిమి నా విధి యేమి దలఁచీనో కాని
[9–243

మొ

మొగము అద్దము ఇదే
తెగువలేమి గల్లాను తెగమరఁగునఁగాక
మొగము నద్దము నిదే ముందఁ బెత్తు
వేఁటికే [14–109

మొగములో బిగువు
మోవిమీద తగవు [15–91

మొదలుండ గొనలకు మోచి నీళ్లువోయు
మొదలుండ గొనలకు మోచినీళ్లువోయనేల
యెదలో నీ వుండఁగా నితరము లేలా
[5–291

మొలచిన దేహము ముదియుటకును సరి
మొలచిన దేహము ముదియుటకును సరి
తలఁచిన దైవము తనలోను [9–277

యద్దృష్టం తన్నష్టమ్
యెదుటఁగను యీ జగము యిది నీవన
వెఱతును
అది విపరీతజ్ఞానము యద్దృష్టం తన్నష్టము
గాన [6–121

యద్భావం తద్భవతి
ఇదివో సుజ్ఞానము సూత్రేమణిగణా
యివగొన
మది నితరమే లేదు మాయల యద్భావం
తద్భవతి [6–121

యా

యాచకునకు ధర్మాధర్మము లేదు
ధరలో యాచకునకు ధర్మాధర్మము లేదు
సిరులఁ గామునికి సిగ్గులేదు [8–121

ర

రత్నాకరాన పచ్చిగుల్ల లుండవా
మోవనాది యతని మర్మములేల
తలఁపించేరే
భావించ రత్నాకరానఁ బచ్చిగుల్ల లుండవా
[13–194

ర

రాచవారి పనులకు బంది లేదు
పనివాడి రాచవారి పనులకు బందేది
నను శ్రీవెంకటగిరి నాథుఁడు రక్షించఁగా
[16–25

రాజువద్దనున్న బంటు
రాజువద్ద నున్న బంటు రాజే తానేనా
రాజసపు చనవరి రచనే కాక [6–139

రాజు వలసినది దేవులు
సరిగాఁడు వీఁడనవలదు జగమున రాజు
వలసినది దేవులా
యిరవుగ నందరు లోకము లోపల
యిది నానుడి మాఁట
[7–64

రాజు వలచినదే దేవి
సేసవెట్టి రాజు వలచినదే దేవులందురు
[14–155

రాజు సేసినయాజ్ఞ రాజుకంటె నెక్కుడా
రాజు సేసిన యా (యా?)జ్ఞ రాజుకంటే
నెక్కుడా
వోజతో వజ్రాయుధాన కోపునా పర్వతాలు
[6–72

రాజూ నెరగని వెట్టి
కమ్మరను జీవునికిని యిది కారణ
మేమియు లేదట
యిమ్ముల రాజూఁ నెరఁగని వెట్టిట్ట
యెవ్వరి కెక్కును నారాయణా
[8–257

రాట్నము నిలువక గుండ్రలు నిల్చునా
వమ్ముల రాట్నము నిలువక గుండ్రలు
నిల్చునా
పమ్మి నీయప్పణ లేక భవములమానునా
[6–130

రాతిపై నార
చనవరినై వుండితే పరసమాడుదురుగాక
యెనసి శ్రీవేంకటేశు నెగ్గుమోతురా
గునిసి మందలవారి గుణము రాతిపై నార
ననువెంత గలిగినా నాలి మానినా
[13–479

రాతిమీద కడవ వెట్టిన కుదురగు
అది యెట్లనిన రాతిమీదఁ గడవ వెట్టినఁ
గుదురుగాదె
[వై. వ–24

రానున్నా అది రాకుమన్న బోదు
మానుషముగాదు మఱి దైవికము గాని
రానున్నా అది రాకుమన్నఁ బోదు [5–6

రానున్నది రాక మానబోదు
[2–6

రాపుసేసి మోపుకట్టు
ఏఁపుచు నా కాళ్ళతఁడేల పట్టెనె
రాఁపుసేసి నాకుఁ బెద్ద మోఁపు గట్టినట్లు
[4–167

రాలుదింటా మలిగండ్లను
మలసి రాలుదింటా మలిగండ్లననేల-
నొలసితేఁ గైకొంట వొల్లకుంటే మానుట
[10–223

రాళ్ళకోపని గుద్దలి వాడిచేసే వాళ్లున్నారా
మిక్కిలి రాళ్ళకోపక మెత్తనైనందు
గుద్దలి
యెక్కువ వాఁడిచేసే యెడ్డలా గలరుగా
[17–181

రాళ్ళలో మలిగండ్లేరు
అట్టె సర్వాపరాధి నపరాధా లెంచనేల
గట్టి రాళ్ళలో మలిగం డ్లేరనేల [7–220

రాళ్లు చక్కఁజేసి మలిగండ్లు ఏరుట
కుప్పలుగాఁ దన్ను దూరి కోపగించె
యందులోఁ దా
కప్పువట్టి నిది లెస్స తగవాయఁగా
నెప్పనేల రాళ్లు చక్కఁజేసి మలిగండ్లేర
నిప్పుడిట్టి నే నించు కేమందునే
[15–58

రావలెనన్నవి రాక మానవు
రావలెనన్నవి రాకమానవు
పోవలె నన్నవి పోకుండవు [9-273

రావి జిగురగు
రావె రావె మగువా రతికెక్కె తెగువ
మోవులు సోకితేఁ గదా మొనచూపేది
రావి జిగురైన వాఁడు రచియించీ తరితీపు
యేవి వసమోకందము యింత కోపఁగలనా
[14-49

రావిమాని పువ్వులు
రతులలో మాటలా రావిమాని పువ్వులా
తతి విరహపుకాఁక తాటిమానినీడ
[7-34

రాసి దంచ దొరకొంటే రాయే పిండి
వేసరక నిలిచితే వేఁడైనఁ జలువే
రాసిదంచ దొరకొంటే రాయే పిండి
[14-193

రె

రెంటికిని గాని వీరిడి కొలువు
మంటిఁజేసిన బొమ్మ మనికి సంసారంబు
రెంటికినిగాని వీరిడి కొలావు బ్రదుకు
[11-3-38

రెండు చేతుల వెలంకాయలు
పలుకు లొక కొన్ని నాపై జల్లు తానవల
వలపు లొక కొన్ని నివ్వటిలింతువు
తొలగకిటు రెండు చేతుల వెలంకాయలై
తలుకొత్త జేతు వెందలి వాడవూ
[13-596

రే

రేపల్లెవాడలో పాలమ్ము
తమిరాఁచేమని నిన్ను దగ్గరగఁ జెల్లినా
గములైన సతులతోఁ గరఁగఁగాను
భ్రమసి రేపల్లెవాడఁ బాలమ్మితే సరకొనా
ప్రమదాన నీకు మొక్కి బ్రదుకుటగాకా
[15-156

రొ

రొంపిలోని కంభము
దక్కియందే సుఖమైతేఁ దానే విట్టపీఁగు
గక్కున రొంపిలోని కంభమాయఁదనువు
[11-122

రొట్టెకు రేవేది
రొట్టెకును రేవేది రుచిగొనుటే కాక
[13-270

రొమ్మున కుంపటి
మగవాఁడు చెనకఁగా మాటలాడకుండి
తేను
ముగుదా అది రొమ్మునఁ గుంపటే గాక
[18-398

రొయ్య కొవ్వు
వొల్లని సంసారములో నూరకె గర్వించేవు
చెల్లఁబో రొయ్య కొవ్వేలె జీవుఁడా
[16-1-14

రో

రోకట పాడు
పక్కన నీ విచ్చినట్టి బాసలు నమ్మి
రొక్కమైన నా పొందులు రోకటఁ
బాడిరిగా
[16-2-33

రోగికి పథ్యము చవిగానట్టు
హరిలాంఛనపు భక్తికందుకు నొడఁబడరు
సరిరోగికిఁ బథ్యము చవిగానట్టు
[8-53

ఱా

ఱాతికి గిలిగింతలు

ఱాతికిఁ బుట్టునే కొఱకొఱక గిలిగింతలు
నీవు నట్లనే
[శృం. శ. 57

ఱాలుదింటా మలిగండ్లేరు

ఱాలుదింటా మలిగండ్లేఱిడి రాసిగానేరము
తేలుచు శ్రీహరి నీవే దిక్కొటగాక
[10-61

ఱాలుదింటా మలిగండ్లేరు

ఱాలుదింటా మలిగం డ్లేఱఁగనేల హరి
మన
పాలఁబెట్టుక కొలిచి బ్రతుకరో ప్రజలు
[10-135

ల

లక్క-పూసక పురులు

లలన జవ్వనాలు లక్క-పూసక పురులు
నెలకొని సేసేఁత్తి నీటిపై వ్రాత
[7-34

లే

లేతనవ్వులు సేసపాలు

చెంగట లేతనవ్వులు సేసపాలవంటివి
కొంగులు వట్టుచు నీవు కొసరేటివేళ
[7-58

లో

లోపల గడుగక వెలికడుగు

వేగమె లోపల గడుగక వెలిగడిగిననేమి
యోగము దెలియక పలుచదువులు
దెలిసిన నేమి
[6-55

వ

వంటయింటి కుందేటి కరణి

ఎందుబోయెదు వంటయింటిలో మెలగు
కుందేటిగ కరణి గ్రక్కున జీరి తిపుడు
[ఉ. క.-1211

వండగా వండగా అట్లు

నిండుకొన్న విరహాన నిన్నటునుండిఁ జెవి
యెండనుండ నాడించే వెడమాటలు
వండవండ నట్లాయ వలచిన వలపెల్ల
గుండె రాయినేసుకొంటేఁ గొసర
నేమున్నది
[14-50

వండదరిగిన కూరవలె నగు

ఉండగిలి నరకాలనుడుకఁ బోయెవమింక
వండఁదరిగిన కూరవలెనాయ బదుకు
[11-3-24

వంతలముంటితె వాడి పెట్టు

యెంత నేసినా యిహమున జోలికి
చెంతనజ్ఞుడు వ్రాసిన కొలఁదే
వంతలముంటికి వాడి పెట్టితిమా
కొంత తీపు చెఱుకుకుఁ జల్లితిమా
[5-275

వచ్చినంతే లాభము

వలచిన వలపులు వచ్చినంతే లాభము
[14-200

వట్టిమాకులు ఇగిరించుట

వట్టిమాకు లిగిరించు వనిత నీమాటవించె
నెట్టిన ఆ గుణములు నీకు నీకే వలదా
[14-5

వట్టిమాకుల నిగురువెట్టు
గుట్టున నూఁదిన పిల్లఁగోవిసీరవమున
వట్టిఁ మాఁకులు నిగురు వెట్టీనట
[12–150

వట్టిమోపు మోయనేల వడిములుగగనేల
వట్టిమోపు మోయ నేల వడిములుఁగగ నేల
పట్టిన నేమముతోడ బ్రతుకఁగ వలదా
[8–54

వత్తిలోపలి దీపము
వత్తిలోపలి దీపము వంటిదీ జీవనము
విత్తుమీదటి పొల్లు విధము దేహంబు
[11–3–116

వననిధి గురిసిన వానలు
వైకుంఠుని నుతియించని వినుతులు
వననిధి గురిసిన వానలు
ఆ కమలోదరుఁ గోరని కోరిక లందని
మాని ఫలంబులు
[7–1

వనములో వసంతము
వనములో వసంతమువంటిది వో వలపు
మనసులో నెలకొన్న మర్మము వో వలపు
[13–212

వన్నె బంగారుపై వాసనలు పుట్టు
వన్నె బంగారుపై వాసనలు వుట్టినే
[శృం. ద.]

వరత గలిపిన చింతపండు
నారాయణుని భక్తి నసిచెనా ధనమెల్లఁ
బారఁ జల్లిన దాన ఫలమదియ పో
కోరి యివి లేకున్న కోటి దానములైన
పేరుకొని వరఁతఁ గలిపిన చింతపండు
[11–3–150

వరి గురుమతో జొన్నగింజ సరిదూఁగు
చుట్టి వరి గురుమతో జొన్నగింజ
సరిదూఁగు
తెట్టెలైయేలొకటికి తీలొకటి కాయ
[8–14

వసంతపునీట దైలు పోయు
మొగము నేము చూచితే మోసులు
వార నవ్వేవు
తగు వసంతపు నీట దైలువోసేదే
[13–206

వహ్నికడ నున్న వెన్న
జడియక యెట్లుండుఁ జర్చింప వహ్ని
కడనున్న యీ వెన్న కరుఁగకేలుండు
[ప. యో. వి. 2–291

వలలో పరుగులు
కలలోపలి సంభోగము ఘనమగు
సంపద లిన్నియు
వలలోపలి నిడి పరువులు వన్నెల
విభవములు
[6–133

వా

వాకిటి తంగెటి జున్ను
వన్నెల మాటల వాకిటి తంగెటి
జున్నుకు వడగాలి సోకినది
[12–353

వాకులేని వరము
రాకపోకలచేఁత రాగిన పెనుఁబుండు
వాకులేని వరము వలవని వలపు
[11–3–5

వాడుజేనవానగురిసి వరద చాలించునా
[14–184

వానచేతకములవలె
వానచేతకములవలె నాయ మనసు
గోనెఁబట్టిన బంక గుణమాయె మనసు
[11–3–125

వాన పలుమారులైతే వరదలు
[13–484

వానలేని వరద

చెలి నీకడకు రాగా చెమటలఁ దొప్ప
దోగె
వలపులు వానకాని వరదాయను
[13–402

వి

విత్తినకొలదే పైరు

చెంది విత్తినకొలఁదే చేరి మొలచేటి పైరు
అంది ఆఁకటికొలఁదే ఆహారమెల్ల
[8–96

విత్తొకటి చెట్టొకటి యౌనా

అది యేల తా మాను మాయందు
నిష్ఠూరమే కాక
చెదరి విత్తొకటి చెట్టొకటి యౌనా
[7–155

విత్తొకటి పెట్టగా వేరొకటి మొలచునా

విత్తొకటి వెట్టఁగా వేరొకటి మొలచునా
యెత్తి హరి నీవు నను పీడేర్తుగాక
[10–42

విత్తుమీదటి పొల్లు

వత్తిలోపలి దీపమువంటి దీ జీవనము
విత్తుమీదటి పొల్లు వంటి దీ దేహము
[11–3–116

వినవిన వీనుల విందు

వినవిన వీనుల విందు లయ్యెటిని
వినుపింపు నాకు సవిస్తరంబుగను
[ప. యో. వి. 5–1099

విరిపందెల దారి

వెగటైన విషయాల వేడుక పడకు మవి
జిగురుఁ గండెలు సుమ్మీ చిత్తమా
పొగరు మూఁపుఁదనాలఁ బొరలకు మవి
యెల్ల
తగలు విరిపందెల దారివంటివి.
[16–12

విషము మింగితే తలకెక్కకుండునా

తచ్చి విషము మింగితే తల కెక్క-
కుండునా
వచ్చి సతల వలపు భ్రమయించకుండునా
[8–273

విషములోన బొడమిన కీటము

పొరి విషములోనఁ బొడమిన కీటము
అరిది విషము తీపని తినును
[11–109

విసనకర్రల వన్నె

విసనకర్రల వన్నె విడిచిన నిల్వదు
బచ్చినగచ్చు చొప్పడదు తివియ
[నీ. శ. 71

వీ

వీడని గంట

యెగ్గుపట్టేటి దానవు యేల రమ్మంటివే
ముందు
వొగ్గి వీడని గంటవై యుండఁగరాదా
[13–239

వీడెములో కప్పురము

ఏడనుండా నా సొమ్ము యెందువొయ్యానే
వీడెములో కప్పురమే వీని వలపెల్లను
[14–79

వీపు కానరాగా దాగుట

వీఁపు కానరాఁగా దాఁగే విధమేఁటికే
తోఁపు నూకుడించునేది దొరసాని విపుడు
[14–101

వె

వెంటిక పట్టుకపోయి వెసగొండవాకుట
ముంటిపై సుఖమందుట ముక్కున
నూరుపు వట్టి
దంట వాయువు గెలువఁ దలఁచేదెల్లా
వెంటిక వట్టుకపోయి వెసఁగొండ
వాఁకుట
వెంట గర్మమార్గమున విష్ణుని సాధించుట
[6-49

వెట్టికి ఏంటె వేగుదాక చెప్పుట
వట్టిమాకు విగిరించు వాఁడు మాట
లాడితేను
యిట్టే నన్నుఁ గరగించుఁటమి సోద్యమే
వెట్టికి వించేఁ జాలు వేగుదాఁక జెప్పిఁ
దాను
బట్టబయలీఁదకోపఁబరవే మా యింటికి
[17-161

వెట్టికి వెలయేది
రొచ్చెకు నురెవేది - రుచిగొనుఁటే గాక
వొట్టిన నీ కోరికల కొడియేది
వెట్టికిని వెలయేది వివరించి చూడబోతే
గుట్టుకు నీ విద్యలకు గురియేది
[13-270

వెట్టిజెఱకు పోలికి వెదురు నమిలినట్టు
వెట్టిఁజెఱకు పోలికి వెదురు నమిలినట్టు
పట్టిన యీ కనకమే బ్రహ్మమనవలసె
[9-151

వెదకనేటికి నేయి వెన్న చేత బట్టుకొని
వెదకనేటికి నేయి వెన్న చేతఁ బట్టుకొని
మొదలుఁ గలిగితేనే ముందరాఁగలుగుట
[7-272

వెనకనుయ్యి తగరు ముందట
తలఁప వెనకనుయ్యి తగరు ముందట (?)
దీనఁ
దొలఁగ నాకుఁ దెరువు దోఁప దేమినేతు
[11-3-98

వెన్నకు పండ్లు వచ్చినట్లు (?)
వసగల తిరువేంకటగిరిపతి నా దేహపుఁ
బురి వీ
వసమై వెన్న(న్నుఁ)కుఁ బండ్లు వచ్చి
నట్లాయను
[11-3-6

వెన్నకొద్దే నెయ్యి
వేడుక శ్రీవెంకటేశ వెన్నకొద్దే నెయ్యీ
[14-200

వెన్న చేతఁబట్టి నేయి వెదకనేల
వెన్నచేతఁబట్టి నేయి వెదకఁగ నిఁకనేల
నిన్ను లోన నించుకొని నిజమేదో
యననేల
[9-124

వెన్నతో పెట్టు
వెన్నతోఁబెట్టిరి నీకు వేడుక కరితనము
చిన్ననాడె గొల్లెతలు చెప్పగనేల
[13-415

వెన్నదీసిన చల్ల వేడు
కన్నుల నొకతె నిన్ను కాఁతాళించి
తిట్టితేను
వెన్నెలరేకు నవ్వులు వెదచల్లేవు
నిన్నువంటి చేఁతలు నేఁడు మాకు నున్నవా
వెన్నదీసినట్టి చల్ల వేడ నెంతవారము
[14-131
['ఈలకూరకు ఉప్పడుగు' అనే
కోవలో మాట]

వెన్నవేసిన వారిని రాత వెయ్యరాదు
కన్ను సన్నలేఁటికి కడు సిగ్గునను నీ
మన్ననఁ గూడి యేమని మాటాడుదునో
వెన్న వేసినవారిని వెసరాత వెయ్యరాదు
అన్నిటా బాణఁజేసితినటు మీరవద్దురా
[13-58

వెన్న సన్నముగ నూరుట
మిన్ను నూయి చేఁతాటఁజేది
మెచ్చుమింగు నొక యోగి
వెన్న సన్నముగ నూరి పీఁగు నొక
యోగి
[6–125

వెన్నుకు పండ్లు వచ్చినట్లు (?)
పసగల తిరువేంకటగిరి పతి
నా దేహపుఁ బురి నీ
వసమై వెన్న(న్నుగ?)కుఁ బండ్లు
వచ్చిన యట్లాయ
[11–3–6

వెన్నుచూపిన పోల్కి వీపు వంగు
పంచేంద్రియములకుఁ బరఁగనోడితి నని
వెన్నుచూపిన పోల్కి వీఁపు వంగు
[నీ. శ. 90

వెట్టిదెలిసి రోకలి వెన జుట్టుకొన్నట్టు
వెట్టిదెలిసి రోఁకలి వెనజుట్టుకొన్నట్టు
యిట్టిదీము భోగముల నెనసేయు
[8–174

వెట్టిదెలిసి రోకలి వేఁపచుట్టు
వెట్టివాఁడ వెట్టివాడ వినియుఁ
గనియుఁ మరి
వెట్టిదెలిసి రోఁకలి వేరె చుట్టెఁగాక
[8–6

వెట్టిదెలిసి వేదురు దవ్వు
వెట్టిదెలిసి వేఁదురు దవ్వేమునేము
ముట్టుఁబాల మంకువాడ మూలమా శరణు
[8–177

వెలలేక తెచ్చుకొన్న వెట్టివాఁడు
చెలఁగి నీవు కర్మము నేయించఁగా జేసేటి
వెలలేక తెచ్చుకొన్న వెట్టివాడను
[7–108

వెల సులభము ఫల మధికము
వెక్కసమగు నీ నామము వెల
సులభము ఫల మధికము
దిక్కై నన్నేలితివిఁక నవి తీరని
నా ధనమయ్యా [7–104

వెఱపించబోయి వెఱచినట్టు
వెఱపించబోయి మరి వెఱచినట్టయా
జుమ్మీ
నెఱి నాకోడి యలుక నీతిగాదు సుమ్మీ
[15–26

వెట్టి చేరాయి
కావిరి వెట్టిచేరాయి కాఁపురమా
కావలసినట్లయ్యే కాఁపురమా [6–34

వెట్టిదెలిసి రోకలి చుట్టు
వెట్టిదెలిసి జగము వెస రోఁకలిచుట్టెను
వొట్టిదేవతల పరాలొగి నెందు కెక్కనీ
9–54

వెట్టివాని చేతి రాయి [6–157

వేదములు చదివేటి నోర
పరులమీది పదాలు పాడు
సరవితో వేదములు చదివేటి నోరను
పరులమీఁది పదాలు పాడేదా [9–167

వేదు విడువని కూడు
గాదేఁబోసిన కొలుచు కర్మి సంసారంబు
వేదు విడువని కూడు వెడమాయ బతుకు
[11–3–116

వేడుకకు వెలలేదు
వేడుకకు వెలలేదు వెన్నెలకుఁ కటువోదు
ఆడ నీవే తనమాట కడ్డములేదు
[13–226

వేడుకకు వెలలేదు
దాడితో నెడతెగదు తనమీఁది తలపోఁత
వేడుకకు వెలలేదు విన్నవించరె
[17–117

వేపమాను చేదుమానీనా
నీవె కాచుటగాక నేరుపు నాయందేది
చేవల వేఁపమాను చేఁదు మానీనా
[11–50

వేపమాను పాలువోసి పెంచినా చేదే
భారమైనవేఁపమాను పాలుపోసిపెంచినాను
తీరని చేఁదే కాక తియ్యనుండీనా
[5–190

వేపచేపు వండితేను వెసనేల బెల్లమవును
వేపచేఁదు వండితేను వెసనేల బెల్లమవును
పైపై బలిమినేసే భ్రమయింతేకాక
[8–123

వేపమానికి చేదు సహజమే
వేపమానికిని చేఁదు విడువక వుండేది
యేపొద్దు సహజమే యెంతైనాను [8–71

వేము దియ్యనగు
పోనీ పోనీ వీరి వారి బుద్ధులైన వినేఁగా
ఆని వేము దియ్యనైతేనా దెచ్చారి మేలు
[15–105

వేమును చేదనుచు
ఘనముగ బుద్ధులు గఱపిన దేహికి
మును నోఁచిననోము ఫలంబే
నినుపు పెంకాయకు నీరు నించితిమా
వొసరవేమునఁ జేదునిచితిమా [5–275

వేయిటిమీద జవ్వాదికొమ్ము
పాయమువేఁగని యిచ్చె బడనివుండెనాపై
నీయడమాట మాటలేల యెత్తేపు
చాయల వేయిటిమీఁద జవ్వాదికొమ్మురీ
ఆయముల సోకించే వవునయ్యా
[15–33

వేసరితే లేదు విచారించితే గద్దు
వేసరితేనే లేదు విచారించితేఁ గద్దు
మూసినదిదేకీలు ముంచి వివేకులకు
[9–239

వేసవి యెండలుండునా వేరె
వాన కాలానను
[1–4–59

వేసారెల్ల గ్రాసాల కొఱకె
ఎఱుగుదుము మీ విద్యలెల్లను మేము
గరిమ వేసాలల్ల గ్రాసాలకొఱకె
[సు. శ. 264

వేళ్ళపై నీళ్లుపోసినా కొనలకే
నేరుపుతో వేళ్ళపై నీళ్లాఁ బోసితేను
కూరిమి నాతనివెల్లాఁ గొనలకే కాదా
[17–533

వై

వైకుంఠము అరచేత నిలచు
వడిగా శ్రీ వెంకటేశ్వర మీ శరణనఁగా
అడరి వైకుంఠము మా యరచేత నిలిచె
[8–12

వ్ర

వ్రతముచెల్లిన వట్టకట్లు
ధృతిహీనులకు నెల్ల దిక్కయి కాతువుగాక
వ్రతముచెల్లిన వింక వట్టగట్లా
[5–183

వ్రా

వ్రాలకు ముదిమీ లేదు
వక్కాణ ముదిమీ లేదు
వ్రాలకుముదిమీ లేదు వక్కాణముదిమీ లేదు
పాలించేటి విద్వాంసుల బుద్ధిలోని నేరుపు
[6–90

శ

శతాపరాధములు సహస్రదండన
శతాపరాధములు సహస్రదండన లేదు
గతి వీవని వుండఁగ కావకుండరాదు
[5–326

శి

శిరసుండ మోకాలికి సేసలు చల్లినయట్లు
[14–171

శిరసుండగా మోకాల సేసవెట్టు
కమ్మి శిరసుండఁగా మోకాల సేస
వెట్టఁబోతే
నమ్మతి నిందరిలోన జాణౌనా జీవుఁడు
[8–175

శిరసు ముడవఁబెట్టె చిక్కఁ తియ్యఁగఁబట్టె
[5–14

శిరసు వంచితే చేతలు మానునా
ఎరవు సేసుకొనేవు యిఁకానేలా
శిరసు నీవు వంచితే చేఁతలెల్లా మానునా
[17–204

స

సంత కూటమి
యింతుల మిద్దరమును యిరువంకలా
నుండఁగా
సంతకూటమా యను చక్కఁని నీమేను
]13–404

సంత తగరు
ఒడలిపై నీ చెమట వురువాడెడు చెలము
జడియు నీతమకంబు సంత తగరు
[12–75

సంత ముద్రకోలు
చండమైన నీ పాదము సంత ముద్ర
కోలాయ
యిందుకు నేనూ లోనై యిరవుకోవలెనా
[13–185

సండైతే చావడి సంక పెట్టుకొనుట
చాయ సండైతే చంకఁబెట్టుకొన్న మాట
యీయెడ నీయండె వున్నదిఁక
నేఁటి మాటలు [15–272

సతి లేనివానికి జరిగినదే యాలు
సతిలేని వానికి జరిగినదే యాలు
కుత దీరుటకు రచ్చకుట్టమే యిల్లు
[6–63

సదసచ్ఛాహమ్
పొదలుచుండేటి యీ జగము పొసఁగ
నీవు గావన వెఱతు
యిది విపరీతజ్ఞానము సదసచ్ఛాహం
బంటివి గాన [6–121

సముద్రము గడిచి ఇనుము తెచ్చినట్టు
కదిసి సముద్రము గడచి వోడకో
జిదిసి యినుము దెచ్చిన యట్లు
[9–285

సముద్రము చొచ్చితే లోబడు
తెగి సముద్రము చొచ్చితే లోఁబడ
కుండునా
మొగి నింతుల మాటలు ముంచకుండునా
[8–273

సముద్రములో వానలు
నన్నుఁ జూచేవారు లేరు నవ్వేటివారు లేరు
వన్నెల సముద్రములో వానలాయ బ్రతుకు
[6–6

సరికిసరె బేసిగాదు
చనవునేసుక నీవు సఁగులు చల్లితేను
ననుపునేసుక నతఁడు నవ్వునవ్వేనవ్వేనా
పెనచి సరికి సరి బేసి గాదు
[15–110

సఱుపుగోరి సొమ్ములు
సిరుల నవ్వు గందాలు చెమటల పన్నీరు
దొరక నేఁడు నీకు తొయ్యలివల్ల
సరసముఁబొంకనాలు సఱుపుగోరి సొమ్ములా
నిరతి నాపెకుఁ గూడె నీవల్లను
[14–58

సా

సానఁబట్టిన వయసు సటలబెట్టు
పూవి పురాకృతములు పోనీక తిరిగీని
సానఁబట్టిన వయసు సటలఁ బెట్టేని
[9–194

సారెసారె చవిగొంఁకే
పంచదార మొగచాటు
వొక్కమాఁటె సారెసారె నొట్టుకొని
చవిగొంఁకే
మొక్కలానఁ బంచదార మొగచాటుగాదా
[13–241

సు

సుఖము కలిగినను
గర్భము నిలువక మానునా
కలదివో సుఖము కలిగినను గర్భము
నిలువక మానునా
మలసి కామ్యకర్మములకుఁ జొచ్చిన
మగుడఁ బుట్టవులు మానునా
[6–22

సుమాళముమీది పాట
సొలసి యా డెటిమాట
సుమాళము మీఁది పాట
పెంచుఁ గామినులకు పెట్టనికోటా
[17–526

సూ

సూత్రేమణిగణా యివ
ఇదివో సుజ్ఞానము సూత్రేమణిగణా
యివ గాన
మదినితరమేలేదు మాయల యద్భావం
తద్భవతి
[6–1121

సూదుల మూటల సుఖములు
యేది దలంచిన నేకాలంబును
సూదుల మూఁటల సుఖము లివి
[11–3–15

సూదిపిరిది తాడు
పెనఁగి నీవాడా నీడాఁ బిలువకుమయ్య
నన్ను
తనిసి సూదిపిరిఁది తాడువంటివాఁడవు
[15–5

సూర్యునికాంతి ప్రతి సూర్యుడౌనా
నిన్నూ ననూ నెంచుకోని నేరమిగాక
పన్నిన సూర్యుని కాంతిప్రతిసూర్యుడౌనా
[6–139

సూర్యునిఁ జూడ దీపాలు
నెలకొని యాతఁడన్నియునుఁ జేసినవాఁడె
తెలిసి సూర్యునిఁ జూడ దీపాలు వలెనా
[6–68

సూర్యునిదెస దుమ్ము చల్లిన తనపై పడు
దుష్టు సూర్యుని దెస దుమ్మెంత చల్లిన
దనపైన పడుఁగాక దానికేమి
[నీ. శ. 1–66

సూర్యోదయము రేతిరయ్యానా
యీరీతి నిందరి చిత్తమేకమైనందుకు గురి
మేరతో సూర్యోదయము మించి
రేతిరయ్యానా *[7–233*

సై

సైన్యాంటంకము చెల్లినట్లు
యెన్నఁగ సైన్యాంటంకమింతటానుజెల్లినట్లు
సన్నపుఁదోలు బిళ్లలకు సరిగాఁజెల్లునా
[6–170

సై

సైసవెట్టి పెండ్లాడు
సైసవెట్టి పెండ్లాడి చేతికి లోనైన వేళ
వేసరుకొంఁకే నాదెస విన్నవించ వచ్చునా
[14–33

సొ

సోదించ నేటికి సొట్టులెంచ నేటికి
ఏది సీవు నేసినాను యిన్నియును
నియ్యకోతే
సోదించనేఁటికి యందు సొట్టలెంచ నేఁటికే
[5-322

హా

హంస చేతి పాలు నీరు
యింసవిన్నియుఁదీరె నిందరుఁ
జుట్టములైరి
హంసచేతి పాలు నీరు నట్లాయ బ్రదుకు
[6-6

హవ్యము తుక్క-ల కిచ్చినట్లు
పుడమి దేవార్హమై పొలుచు హవ్యంబు
కడు మొక్క-లమునఁ గుక్క-ల కిచ్చినట్లు
[ప. యో. వి. 3-258

హస్తిమశకాంతరము
అతనికి మీకును నంతరాంతరము
మతి నెన్నుచో హస్తిమశకాంతరంబ
[ప. యో. వి. 7-1186

క్షీ

క్షీరోదక న్యాయము
గరిమమై క్షీరోదక న్యాయమెసఁగ
నిరువురునుండి రనేకకాలంబు
[ప. యో. వి. 2-851

పలుకుబళ్లు - పదప్రయోగాలు

అ

అంకిత బిరుదు

అంకిత బిరుద శ్రీవేంకటాద్రి నివాస
ఓంకారరూప రామ వురు సత్యకామ
[6–220

అంకు

అంకులచేతులా వట్టి యాసలేల పెట్టీని
సంకె లేని కొయ్యకాఁడు జాజరకాఁడు
[13–134

అంకు

చిత్తములో మంకులు చేతు వెల్లా అంకులు
బ్తితో మమ్ము బలిమిఁ బట్టకువయ్య
[17–344

అంకె కత్తె

అగ్గలమై నీతోడి అంకెకత్తైనా నేను
వగ్గరినంకాఁ గలిగె తగులా నాకు
[17–295

అంకెకాఁడు

ఇంకనేలా నాతోడ నింత నేయ
అంకెకాఁడ వౌర శేషాద్రినాథా
[16–2–100

అంకెకు వచ్చు

అంకెకు రాకున్నవేళ నాఁడువారు
మగవానిఁ
గంకినేసి కన్నచోటఁ గాకు నేతురు
[17–477

అంకెకు వచ్చు

చిత్తములో విజ్ఞానము శ్రీ వేంకటేశ నీవే
హ త్తించి చూపినఁగాని యంకెకు రాదా
[8–275

అంకెతో పాడు

మోదపు బ్రహ్మాండాలు మోచే
వుదరముఁ బాడి
ఆదరానఁగంబు కంత మంకెతోఁ బాడి
[17–125

అంకెలకు వచ్చు

అందుకు పి పెఱుంగక అంకెలకు
రాకుండితే
విందులు చెప్పి పిలిచీ వినవయ్య
[15–161

అంకెల చూచు

చెంతల శ్రీవేంకటేశ జీవుఁడనే మేడలోన
అంతర్యామివి నీవు అంకెలఁ జూచినను
[7–40

అంకెలు చెల్లు

లంకెల సుగ్రీవునికి లలిఁ బ్రధానివైతివి
అంకెలెల్లా నీకుఁ జెల్లె హనుమంతరాయ
[9–232

అంగడి కెక్కు

ముంగిట నొకఁడున్నాడు మూల
నున్నదాన నేను
అంగడికెక్కి వలపులవుఁగదవే
[17–350

అంగడి చుట్టరికాలు

ముంగిటనేనుండఁగాను మోహించిచెనకేవు
అంగడి చుట్టరికాలు అవియాల
[15–231

అంగడి పడు

ఆవల భయపడ్డవా రంగడిఁబడితే దొర
లోవ(వు)ల విచారించి వూరడింతు
రంతలోనె
[8–70

అంగడి వేయు

అయ్యో ఆఁడుఁదనము అంగడి
వేయఁ దగున
యయ్యెడనేల బ్రియమైతే యింత
పచ్చి గలదా
[17–283

అంగపు రతి

అంగపురతులఁగూడి అలసి వుండెడివేళ
అంగనమోవి తీపులే యారగింపులు
[13–129

అంగమచ్చము

కంటిమిన్నాళ్ళకు గళ్కాన దొంగను
అంటినోరనదే అంగమచ్చము
[17–450

అంగము

అంగడికెల్లా నెక్కెను ఆ సుద్దులు
అంగన లందరు విన్నారా సుద్దులు
అంగమానా కాడుకోను ఆ సుద్దులు నీకు
అంగద లన్నియుఁ బానేనా సుద్దులు
[14–94

అంగరంగ గతి

గమనచేష్టలేయంగ రంగ గతియట
తమిఁగల జీవుఁడే దాసుఁడటా
[6–82

అంగలావ

అరుదు గోహత్యలు నేయఁగ దూఁడ
లంగలావ
సరి ధర్మదేవతెట్టు సమ్మతించెనో
[11–1–133

అంగవించు

చెంగలించి నీవు రచ్చనేయఁగానీతో నలిగె
అంగవించి వుండరాదా ఆ కింటాఁ గొంత
[13–106

అంచ

యెంచఁగ శ్రీవెంకటేశ యింపు
లెట్లాయ నీకు
అంచల మోవి గంటికి నందుకో
నీఁ గోపము *[41–40*

అంచలఁ బరఁదుగొను (?)

అంచలఁబరఁదు (?) గొనే యట్టి
సంసార మిదియు
అంచుమోచి తానెందు అణఁగుండెనో
[8–268

అంచుముట్టు

అంచుముట్టంగ జాజియంతలో శిరము
వంచిన శంభుడవ్వల నుండి నవ్వ
[ఉ. క. 365

అంచుమోచు

అంచుమోవ నొరఁగఁగ ఆనుకోనైతిన
నేను
నించిన కొండలు మోపనీయంతవారమా
[13–17

అంచె పొందులు

మంచముపై వాఁడె మనమించరము
కొంచక వొక్కొక్క గురుతుసేయరే
యెంచఁగ శ్రీవెంకటేశునకు మనకు
నంచెఁ బొందులాయ నచ్చెకని
[17–450

అంజనగాఁడు

చనవున జలధిలో సంపదింద్రునికిఁ జూపె
అనుసరివాఁడివో అంజనగాఁడు
[16–1–22

అంటపారు

అంటఁబారి పట్టుకోరె అమ్మలాల యిదే
వెంటఁదార నీదు నన్ను వేడమాయ
తురుము
[11–3–56

అంటి ముట్టి

నంటిన శ్రీవెంకటేశ ననుఁ నీకొగిటఁగూడి
అంటిముట్టి నన్ను నెంత ఆదరించేవయ్యా
[13–161

అంటిముట్టి వెదకు

వంట వండుకొనే విటమీఁద
నంటి ముట్టి వెదకితేనాతుమలోనున్నది
[6–222

అంటి ముట్టు

యింటికి వచ్చెనంటాను యియ్యకొన
వచ్చునా
అంటిముట్టాలేని సుద్దు లడుగకా
[17–507

అంటుముట్టు

ఆతలను అంటుముట్టనెడి భావనలెల్ల
బాతిపడి యెఱగనోపని వెలితే తనది
[6–136

అంటు ముట్టు

దంటనై నేఁజలపట్టి దగ్గర కుందాననా
అంటుముట్టు గలదాన నాడనుంటి నేను
[15–125

అంటు ముట్టులు

సరిలేని తమకాన జలకేళి నేనేవు
అరిది శ్రీవెంకటేశుఁ డంచే నంటా
గరగర కల నిన్నుఁ గలనెనాకఁ నెట్టి
అరయఁగ నంటుముట్టులవి దీరెఁగదవే
[15–57

అంటువాయు

గెంటకయే పొద్దును కేలు గేలుఁ గీలించుక
అంటువాయ వదివో ప్రహ్లాదవరదా
[11–20

అంటుదాయఁ జెమట నీరాడవా నీవు చి
ట్టంటు నీచేఁతలు నా మైనంట వలదా
[15–48

అండ కాచు

మెండుగాఁ బరకాంతల మీఁది తమి
వుట్టితేను
అండకాచందుకు భ్రమయకుండుఁ బుద్ధి
[6–195

అండు కాచు

పొదిగి పాదాలు గుద్దే బొమ్మఁ
జూచి గోలయై
అదెవ్వతో వున్నదని అండు కాచీ
[16–2–93

అండుకొను

అండనుండుమని నన్ను నంత
వాలాయించకువే
అండుకొని మరుఁడేడ నాయమేసునో

అంత [=వరకు]

వెదకితి మాపునంత వేగించితి వేగునంత
యిదిగో విచ్చేసితివి యేదనుందో యీడకు
[15–226

అంతకంత

చింతలేల మాకును నీచేఁతలే చూచుకొంటా
అంతకంతే చాలుననే దది మేలుగాక
[17–369

అంతను ఇంకను ఉండు

చెంతల చేరిన వారిని చెక్కఁలా నొక్కేవు
అంత నింతానుండ వారి నాదరించేవు
[14–121

అంతరాత్మకుఁడు

ఆతుమనున్నాఁడు అంతరాత్మకుఁడు
ఆతుమ మరచిన నాతఁడు మరచును
[9–89

అంతరుమాలు

అంతరుమాలిన యట్టి అధములాల
పొంత సంతకూటమి పోరి చూపుగాదా
[16–17

అంతేసి వారలు

అంతేసి వారల కటువలె నుండఁగ
వింతజీవులకు వివేకమెట్లొకో
[9–46

అందగారి మాటలు

అందగారి మాటలెల్ల నాడి నన్ను నమ్మించి
కందువకు తీసితివి గదవయ్యా
[17–114

అందదుకు మాను

కొందరు చుట్టాలు కొందరు పగనే
అందదుకు మానుటదియే నీపూజ
[9–31

అందరిపెట్టు చెట్టు

దక్కితి సారెసారెకుఁ దడవకువయ్య
మమ్ము
చిక్కితి నీవందరిపెట్టుఁ జెట్టువంటివాఁడవు
[15–5

అందా చెందా
అక్కరదీరచ నందాఁ జెందా
యెక్కడ నైనా నితఁడే
[11–2–12

అందిన పొందినవి
అందపు శ్రీవేంకటాద్రీశ అన్నిటా
నందిన పొందిన నెల్లా హరి నీ యనుమతే
[9–255

అందు
విందువంటి వినయాలు చేఁదివంటి
జంకెనలు
అందుక రెండు నడపేవొనే నీవు
[13–40

అందు
మిక్కిలిరాళ్ళ కోపక మెత్తనైనందుగుద్దలి
యెక్కువ వాఁడిచేసే యెడ్డలు గలరుగా
[17–181

అందుమీఁదట
హరియందు మీఁదటను ఆయితమై
యున్నాఁ డదె
అరులనెల్లా గెలిచి అమరులఁ గావను
[8–274

అంబారాసులు
లంపటాలసంపదలు లలినంబారాసులాయ
యింపుల ముంచి తలల కెత్తుకోరో
[8–170

అక్కిలి వొయ్యని మాటలు
అక్కిలి వొయ్యని మాటలాడి
పేరుకొని తిద్ది
మక్కువ దలంచి మేనుమఱచు
దెన్నండురా
[4–147

అక్కున పోయు
ఎంతవాఁడవయ్య నీవుయేమనిపొగడుదును
పొంతనే నీ మే లక్కునఁ బోసి
చూపవచ్చును
[13–140

అక్కున బోయు
పట్టిదీమసము లేలే వనిత నీకు
గుట్టుతోడి నీ గుణ మక్కునఁ బోసి
చూపేవా
[13–176

అగడుఁ గోరికలు
తగు నీ తత్వము తవఫల మొసఁగ
అగడుఁ గోరికల ఆప లిఁకేలా
[9–152

అగడు సేయు
పగటున సీతో పలుకక వుండితేను
ఆగడుసేసి యిట్టి అలిగితి వనవా
[15–162

అగపడు
జిగితో నేనేకతానఁ జేసేటి చేఁతల వేళ
అగపడితా నప్పు డడ్డాలు వచ్చీనా
[14–46

అగవు
తగుఁదగు నీకు నాకుఁ దలవయ్యా
తగవు లగవులాయఁ దమకించకువే
[15–59

అగవూ తగవు
మృగరూపై గద్దెమీఁద మెఱసీ వాఁడదిగో
అగవూఁ దగవెఱిఁగి యహోబలేశుఁడు
[11–193

అగ్గమైన బాఁడు
వెగ్గళించి వీరివారివెంటనె పెట్టుక వచ్చి
అగ్గమైనవాఁడ నంటా నానవెట్టేవయ్యా
[17–585

అగ్గళిక
వెగ్గళించి ఆతనిపై వేసితివి చేయి నీ
అగ్గళిక వెల్లఁజెల్లె నాయఁగదె పనులు
[15–26

అగ్గిబాస
అడరి వుత్తమురాలి నగ్గిబాస గొన్నవాఁడు
సడిఁబెట్టి మేనమామఁ జంపినవాడు
[17–235

అగ్గువ

అనువై అట్లానైతి అగ్గువాయఁబో
[16-2-42

చనరపు సరసాలు చాలుమూల వడవఁగా
గుదిగొన్న నగవు లగ్గువ లాయను
[14-276

చేముట్టి నాతో నప్పటి చేరి సరసమాడేవు
అమని తాలముగాఁగా నగ్గువాయ వలపు
[13-83

వేడఁజూచినా నీకు నేమి బాఁతి
ఆడనీడాఁ దిరుగఁగా నగ్గువాయ వలపు
[14-237

అచ్చనలాడు

సైరింపలేక అచ్చనలాడు తమిని
గూరిన చింతఁ గూర్కొనుచుండు తఱిని
[ప. యౌ. వి. 3-205

అచ్చము

కచ్చుపెట్టి బంగారముకరఁగక వన్నెలేదు
అచ్చముగ వోలి నీకు అటువంటివాఁడవు
[13-8

అచ్చలము

నెచ్చెలింటికి రమ్మంచే నీవు నన్ను
ముట్టితివి
అచ్చలానఁగుబ్బు నేసేవదేమయ్యా
[14-232

నిచ్చలు నేవలుసేసి నేనే వేసరితి
అచ్చలానఁ దనకంచే అలసితిని
[14-234

ఇచ్చగించుకొంట గాక యింపులేకలిగితేను
అచ్చలానఁ బెనఁగితే నది జాణతనమా
[15-246

అచ్చి

అక్కరతో నప్పులెల్లా నవి మాకుం
దా మచ్చి
చిక్కఁ యెందుచొచ్చినాఁ జేరు నీ రుణమూ
[5-294

అచ్చికము

భువి నొక రాజునుఁ బొందుగఁ గొలిచిన
యువల నచ్చికం బెరఁగఁడట
[11-59

ఆ యాలు సోఁకిన పని కచ్చిక మేలా
చాయలు సన్నలు నేచవులు గాక
[14-75

అచ్చి వచ్చు

అచ్చి వచ్చిన చోటికి ఆ యాలు దాఁకించు
కొన్న
మచ్చికఁ గళలు రేఁగే మర్మము లౌను
[17-394

అచ్చుగ కాచు

యేపున శ్రీ వెంకటాద్రి నిటు నేను
నా గురుఁడు
చూపఁగాఁ గొలిచే నచ్చుగఁ గావవే
[6-73

అచ్చుత

అచ్చుత నామము అనంత నామము
ఇచ్చిన సంపద లిందటికి
[5-8

అచ్చుతుఁడు

అచ్చుతుఁడవు వీ యచ్యుత పద మది
యిచ్చట శ్రీ వెంకటేశుఁడవు
[9-23

అచ్చుపడు

అచ్చుపడ నటువంటి హరి నిన్నుగొలిచినీ
మెచ్చువడయఁగ లేని మేలేఁటి మేలు
[11-2-25

అచ్చుమోపు

యిచ్చట శ్రీవేంకటేశ యిహమందే
పరమిచ్చి
అచ్చుమోపి యేలఁగా నే నన్నియుఁ
దెలిసితి [6-15

అచ్చుమోయు

ఏపున శ్రీ వెంకటేశ యిది వినేపో నేను
మూపున నీ యచ్చు మోచి ముందర
నిలచితిని [2-15

అచ్చువాయు

అలరి చెలి నీవద్ది కంపినదే ఆ వాహసము
వొలసి యచ్చువాసిన వురమే నీ పీఠము
[18-273

అచ్చు వాసుకొను

అచ్చువాసుకొన్న దానినట్టి నీవు గూడినట్టి
యచ్చల నన్నుఁ గూడితివేరా వోరి
[17-373

అచ్చు వేయు

జక్కవకు చాలమీఁద చందురుల నించె
నంటా
చొక్కుచుఁ జెలులకేల చూపేవే నీవు
అక్కరలో నాకైతే అచ్చువేసియేలినాఁడు
[13-214

అటమటమగు

ఆసలబెట్టే పాయమే అటమటమే నట
నేనే సంసారమే జ్ఞానిఁ జేయునట
[7-25

అటమటము

ఎటువంటి దొరవైతి వేమయ్య నీవు
అటమటముల నీకు నాచారమేల
[16-2-91

అటమటములు

ఇటువలెనేపో సకలము యించుకగన
భావించిన
అటమటముల సంతోషము ఆసలు
నేయుటలు
[5-209

అటమటాలు

అటువంటి వాడువో హరిదాసుఁడు
అటమటాలు విడిచి నాతఁడే సుఖి
[5-309

అటమీఁద

అటమీఁది పనులకు హరినీవె కలవు
సటలైనా నిజమైనా జరపేము గాక
[10-248

అట్టులదరించు

ఆడిన నీ మాటలెల్ల అట్టులదరించీ నన్ను
కోడెకాఁడ నీకు నెంత కొలయైతినో
[17-230

అడచు

వద్దువద్దే మీఁదడవకురే మీరు వా
రిద్దరులోన నుండఁగ నేలే దోసము
[17-328

అడపము వెలది

వెనక నాయడపము వెలది మోవానితివి
అనువుగ నేఁగంటి నద్దములోన
[16-2-91

అడిచిపడు

బెదరియెదుగురికిని భీతిఁబొందుచుఁ గడుఁ
జెదరంగఁ జూతువే చిలుకా
అదయులైన శత్రు లాయిగురికిఁగాక
అడిచిపడుదువే నీవు చిలుకా
[5-50

అడిబండఁడు

చిడుముడి గొల్లెతల చీరలు దొంగిలినట్టి
అడిబండనికి నేటి యాచారమే
[15-102

అడిబరవు

అడిబరవుగ మాయ అందు నిండా
నించుకొని
యెడతాఁకె జీవుఁడనే యీ మరకాఁడు
[9-99

అడియాలము

ఱమళి సరసమాడ చన్నుల కస్తూరి పూత
అమరి నీ వురమున కడియాలమాయను
[13–132

అడియాలములు

అగపడ్డందుకు మేని అడియాలములుగ
[14–64

అడుగడుగుకు

యీ విభుఁడె కలసె నీక నేమినసక
కపటించు ముద మడుగడుగునకు
[14–6

అడువు

యీవలను శ్రీ వెంకటేశు శరణాగతుల
కావటించిన పుణ్య మడువుగాదు
[6–114

వదరుఁ బెదవులెండ వాదు లడువఁగ నేల
అదన నావద్దనుంటే ఆడేరా నిన్నును
[17–186

అత్తకట్టు

ఆ సముద్రములైన నడ్డకట్టెవు
తలఁగా కిట్టె తలఁచితివేని
[అ. మ. క. 2394

అడ్డపాపఁడు

నడ్డి ముక్కు-తోడ వెట్టి నవ్వులు
నవ్విన వాఁడు
అడ్డపాపఁడై యున్న ఆకుమీఁది వాఁడు
[4–43

అడ్డపాటు

ఆటీతి నతని భక్తులైన చనవరులకు
ఆరితేరి పుణ్యపాపా లడ్డపాటులేదు
[7–277

అడ్డపెట్టు

కట్టల్క- నెండలోఁ గమలంగ నడ్డ
పెట్టిన నయ్యెడ్డపెట్టు చాలించి
[ప. యో. వి. 4–1322

అడ్డమాడు

అమర శ్రీ వెంకటేశ అలమేల్మంగను
నేను
అమరిన రతి కడ్డ మాడమయ్య
[14–154

అడ్డాఁక

ఆసపడ్డ చూపులకు నడ్డాఁకలేల
[14–75

అడ్డాఁకు

యిరవై శ్రీవెంకటేశుఁ డిన్నిటా
మాకుఁ గలడు
అరయ దాసులము మా కడ్డాఁకే లేదు
[7–20

అడ్డాలు, దుడ్డాలు

వొడ్డినందుకెల్లా నాతడొపికతో నుండగాను
అడ్డాలు, దుడ్డాలు వచ్చే వప్పటి నీవు
[17–74

అతికి నతుకదు

అటఁడే యెరుఁగును మముఁ బుట్టించిన
యంతరాత్మయగు నీశ్వరుఁడు
అతికి నతుకదు చిత్తశాంతి యిదె
ఆత్మవిహారం బిక నేదో
[11–147

అత్తల

అత్తల నిత్తల నీకుఆపె నేను నుండఁగాను
పొత్తుల నవ్వు నవ్వేవు పోపో నీవు
[15–271

అత్తవిత్తలసేయు

మత్తిల్లి తనతోడ మలసిన యాతని
నత్తవిత్తలనేసి నతఁడువో యితఁడు
[11–2–8

అత్తు

మతి యే పురుషార్థము మావంకలేదు మీకు
అతివదము మా కెంత అత్తువో నీవు
[8–59

అత్తుగడ
చిత్తము వచ్చినచోట సేవలెల్లా నీడేరు
అత్తుగడయితే మాట లనువు లేను
[18-295

అదనఁ గాచుకొను
పటిలము కోట పగవారు
అదనఁ గాచుకొందు రాఱుగురు
[5-61

అదరంట పట్టు
అచ్చట హిరణ్యా నదరంటఁ బట్టి
యిచ్చలఁ దొడపై నిడిచించి
[8-239

అదవద చెందు
ముదుకఁడై యిట్లు కాముక బుద్ధితోడ
నదవదఁజెందు యయాతి చందమున
[ప. యో. వి. 2-1142

అదవదలగు
అదరీ బెదరీ నంత నంత
అదవదలై మాయామృగము
[11-2-24

అదిబిదుకు
పొదిగేవు వొకవేళ పొకలేవు వొకవేళ
అదిబిదుకు వలపులవియాల
[15-226

అద్దము రేత్రి
కదిసి యద్దమురేత్రికాడ నేఁడు
వుదయించెఁ గృష్ణుఁడు చంద్రోదయాన
నేఁడు
[10-179

అద్దరిపాటు
అద్దరిపాటు నేని ఆయములు ముట్టిని
బిడినగోళ్ళ ప్రసన్న తిరువెంగళప్పడు
[16-2-29
ఏల తలవంచుకొనే రిద్దరును నన్నుఁజూచి
తాలిమి నద్దరిపాటు తగదు నావల్ల
[13-7

అద్దుకొని వుండు
వొద్ద నుంతినట్టి నీడవుడివోనియట్టి నిద్ర
అద్దుకొని వుండుఁగాక అదియేల మానుష
[10-24

అద్దో
అద్దో నాతో నీవు అలిగి యంచు చేరిన
పొద్దుగాని పొద్దనక పొందులు సేసేవ
[13-30

అద్దో !
అద్దో ! మానవుగా అదేమే నీవు
గద్దించి నీవు చూచితే కాళ్లు వణకేనా
[17-194

అనంతకోట్లు
జ్ఞానము నీవో అజ్ఞానంబే బలువో
నీ నామంబులు అనంతకోట్లు
నిలుకడగాఁ గాను
[9-29

అనలు గొనబకెక్కు
చెనకితి విటఁడు పైఁజేయి చాఁచకల్లె
అనలుఁగొనల కెక్కువచేమె నీవూ
[14-291

అనుము మినుమగు
కననీ కననీ కనకదల చుట్టరికాలు
అనుమే మినుమైతే నదెవ్వరి మేలు
[15-105

అద్దలించు
పొద్దువొద్దు తనలోన భోగకాంక్ష
ఱండఁగాను
అద్దలించి కర్మమెల్ల ననుభే పాషండము
[5-256

అద్దిగో
ముద్దుల మొగము వాఁడు ముత్తేల
నామము వాఁడు
అద్దిగో శంఖచక్రాల హస్తాల వాఁడు
[13-116

అద్దుకొని మిగులు

పొద్దువొడచుటయును పొరిఁగూఁగుటయె
కాని
అద్దుకొని మిగులఁగ నందేమి లేదు
[7-37

అనలుఁ గొనలు

అక్కట మొదలొకటి అనలుఁ
గొనలు వేరు
యెక్కడని తగిలేది యేమి నేనేది
[7-13

అనరుహులు

మునుప శ్రీపతికి మ్రొక్కిన చేతుల
అనరుహాలకు దండమనుట యెట్టు
[9-167

అనుచరణ

వుద్దండీఁడవు మాతో నూరకను చరణేల
[17-580

అనుభవత

ఎవ్వరికిఁ గలదురా యిటువంటి యనుభవత
యివ్వల నీవాకె వలెనిటు నోమవలదా
[15-151

అనుభవన

అనుభవనవలన మోహాంధకారము గలిగె
తనివిదీరమి వలన తలపోఁత గలిగె
[5-71

అన్నమదము

అన్నిటా నిష్టకాని యగపడదు
అన్నమదమునఁ జిత్త మగపడదు
[10-120

అన్నువ

సన్నలనె యాసరేఁచి జంకెన బొమ్మలు
వంచి
అన్నువతోఁ గొసరీని యలమేలుమంగ
[13-21

అన్నువట్టు

యిది పుణ్య మిది పాప మెట్టని
తెలిసేమయ్య
అదన నన్నపు నామే యన్నువట్టెను
[10-253

అపలాపించు

యిపుడె శ్రీవెంకటేశ యిట్టె
ననుఁ గూడితివి
అపలాపించే నాన నట్టే మెత్తుఁగాక
[13-245

అప్పుఁడు

అప్పుఁడిదె శ్రీవెంకటాద్రిపతి ననుఁగూడె
దప్పివోఁబొరుగువారు తన్ననే పొగడరా
[17-283

అప్పటి [అయిననూ అనే అర్థం]

అప్పటి మానవు బీరాలదేమే సీవు
యిప్పుడేమి దప్పిపోయ నిఁక జూడరాదా
[17-313

కొవ్వు పువ్వులదె కండె గురుతు
చెమట చిందె
అప్పటి నాతో బొంకే వారా నీవు
[17-292

నెలవై శ్రీవెంకటేశ నిన్నుఁగూడె
తన్నుఁదానె
అలమి పైకొనవయ్య అప్పటిని నీవు
[17-298

అప్పటిని

యియ్యెడ సతులలోన నెమ్మెలుమెరసేనీకు
అయ్యజియ్య వెట్టినాను అప్పటిని మేలు
[14-44

అప్పణ

వమ్ముల రాట్నము నిలువక గుండ్రలు
నిల్చినా
పమ్మి నీ యప్పణ లేక భవములుమానునా
[6-130

అప్పణ దెచ్చు
సీకడ నిన్నే కొలిచి నీ యప్పణదెచ్చి వాని
బైకొని చీఁపుటగాక బలిమారాచాజ్ఞతో
[7–209

అప్పణి
అప్పణిచ్చేనిదె నీకు ననుమానించకుమీఁక
చిప్పిల మోహించిన నీ చేతిలోని దానను
[14–88

అప్పణి ఇచ్చు
చెప్పఁగ నా పాలి దేవరా శ్రీవెంక
టేశుఁ డజఁడే
అప్పణిచ్చి మిము సమ్మతినేయుచు నట
మముఁగావగ దానే కర్త
[7–60

అప్పన చేయు
నెచ్చెలులార నా నేర్పు లేమిటికి
నని చెలిఁ జెలులతో నప్పనచేసి
[శృం. మం. 217

అప్పనము
ఆవల నీ కర్మములు కప్పనము నత్తు
మయ్యా
ఆవటించి కామాదుల కాన మీరమయ్యా
[9–16

అప్పలప్పలను
అద్దపుం జెక్కు-లతోడ నప్పలప్పలనినంత
గద్దించి యశోదమేను కౌగిలించు శిశువూ
[4–7

అప్పసము
కప్పిన నీ సేవవలె గన్న నిధానమువలె
అప్పసమై నిలిచె బ్రహ్మానందము
[11–53

అప్పు దిద్దు
ఓద్దరాదా అప్పేమైనఁ దీసుకొంఁటేఁ గనక
[15–4

అబకముంచినట్టి వేడి
ఆతల నబకముంచినట్టివేఁడి చెయ్యంటదు
జాతిదేహము మోఁచిన సహజ మింతే
[7–54

అబ్బిన కొలఁదులు
తలఁచి శ్రీవెంకటాద్రి దానేయవతారమందె
అలసంతోషమందరో అబ్బిన కొలఁదులు
[10–27

అమరకం బొసఁగు
అర్థముల్ ధేను సహస్రముల్‌గాను
అర్థితో భూసురుల కమరకం బొసఁగె
[సు. క. 106

అమ్మఁగారు
అంగమెల్లఁ జెమరించె నమ్మఁగారికి
అంగజరసములబ్బె నయ్యఁగారికి
[15–297

అమ్మవారు
అమ్మవారు నయ్యవారు నండనె
కూచున్నవారు
యమ్ముల నిద్దరూ జాణలేమందమే
[15–293

అయఁగారు
ఆపె నిను దిద్దుకొన నయఁగారుగా
మాపుదాఁకా నూరకున్న మత్తుఁడై
వుందుగా
[15–167

అయ్యవారు
అమ్మవారు నయ్యవారు నండనె
కూచున్నవారు
[15–293

అర
అరలోనఁ బవ్వళించుమనరే విభుని నేను
పొరిఁదూగు మంచానఁ బొరలేఁగాని
[17–493

అరగన్ను మొగుచు
అక్క-రైన మోహముతో నరగన్ను
మొగిచినందు
కిక్కు-వంటితేఁ గోపించే నేమాయనె
[16–2–26

అరగొర
నిరతముగా నీఁక నిను నుతియింపుచు
అరగొరతని నిను నడిగే దేదో
[11–23

అరగొరలు

అడిగేనేననఁగానె అరగొరలెల్లఁ దేర్చె
కడమలు మాని నవ్వగదవె యిఁక
[15–280

అరచేతికి అందు

విండ్రైయిహము వెనకకుఁ దీసీ
అందీ వైరాగ్య మరచేతికి
[8–46

అరచేతికి దొరకు

యిలపై శ్రీ వెంకటేశ్వర యిహపర
మలవడి దొరకెను అరచేతికిని
[8–118

అరచేతిది మోక్షము

శ్రీవైకుంఠుని దాసులమట
యరచేతిది మోక్షము మా కిదిపో
పావనగంగా జనకుని బంట్లము
పాపము లన్నిటఁ బాసితిమి
[9–82

అరచేతి దైవము

వింత పింత విభవాల వెంకటేశుఁడిదె మా
యంతరంగమున నుండే అరచేతిదైవము
[5–114

అరచేతి ధనము

పరగ నంతరంగాన పాఁతినట్టి ధనము
హరినామమిదియపో అరచేతి ధనము
[8–27

అరచేతి మాణికము

అంతనింత గొల్లెతల అరచేతి మాణికము
పంతమాడే కంసునిపాలి వజ్రము
[9–288

అరజాఱు

పయ్యెద యరజాఱఁ బాలిండ్లమీఁద
నొయ్యన హారంబు లయ్యెలలూఁగ
[వ. యో. వి. 2–1167

అరత

హరివురముపైనొమ్ము అరతఁగట్టిన తాళి
సరిలేని దేవుని సంసార ఫలము
[14–84

అరదు

ఎనసి నన్నుఁగాచు టేమియరదు నీకు
ననఘుఁడ పరమతత్త్వానంద
తిరువేంకటాధిప
[5–35

అరమరచు

అరసియాత్మఁ గనుటదియే విజ్ఞానభక్తి
అరమరచి చొక్కుఁబే ఆనందభక్తి
[7–235

అరమరపు

పరదేవుఁడ శ్రీవెంకట భూధరపతి
నీకే శరణనుచు
అరమరపులనేఁ జొక్కితి తనినే
దది యిఁక నెన్నఁడొకో
[6–127

అరమరపు

కరఁగి కరఁగి కొంత కౌఁగిలించినకౌఁగిలి
అరమరపించి ఆయాలంటకుండీనా
[15–200

అరమఱచు

జంకెలబొమ్మల జరసేనని సతి
అంకెల నినుఁగని అరమఱచె
[15–188

అరమఱపులు

అరమఱపుల సుఖమందిన పిమ్మట
మొఱఁగకు మొఱఁగే మొయిలైపోవు
[11–44

అరలేక మ్రొక్కు

సురమువి యేతెంచె-సుపతి పూజించె
అరలేక మ్రొక్కఁగా-నపుడు ద్రౌపదిని
[సు. క–7

అరవాయ బ్రదుకు

విమల మూరితియైన వెంకట గిరిపతి
అమరఁజేరక యరవాయ బ్రదుకు
[5–153

అరవాయి గొను

అరిది యరవాయి గొనక
ట్లరగిలి యనవెలితిరేఫలనఁదగుఁ గృష్ణా
[శే. ఱు. 6

అరవిరిఁజేయు

నరహరి నిత్యానందము నినుఁదగ
నరవిరిఁజేయు సమారాధనము
[7–135

అరవెర మాటలు

దురిత పుణ్యత్రిదోష జ్వరము వట్టి
అరవెర మాటలాడీని
[5–203

అరసుకొను

వెనక మమ్మనవద్దు వెతలఁ బొరలవద్దు
అనుమానమెల్లఁ దీరె అరసుకోవమ్మా
[17–466

అరసుకోను

కరుణెల్లా నీ సొమ్ము కఠినచిత్తము నాది
నరుఁడఁగనక అట్టి యరసుకోను
[8–147

అరిగోరువెట్టు

అట్టి కర్మములకు నరిగోరు వెట్టేము
నట్టుకొట్టి (క్టి?) జీవులకు నరకము
లేలయ్యా
[9–198

అరివెట్టి

అంచల నింద్రియముల కరివెట్టి పెట్టలేక
ముంచి నీ పాదాలకు మొరవెట్టితి
[11–65

అరుహాలు

ఆయము లెఱఁగనేము అరుహాలము
గామా
[13–18

అర్థము

ఆడినప్పటి మాటలో నర్థము నీవెరఁగవా
యీడకు వచ్చుండఁగాను యింతెరఁగవా

అర్థనిక్షేపము

అనువొంద మీవార లర్థనిక్షేప
మునిచిరి నాయొద్ద నున్నది నీకు
[ప. యో. పి. 8–407

అఱచేత నుండు

అచ్చట వీరి ప్రసాద మమృతపానముల
అచ్చమై తెలిసే వారి కఱచేత నున్నది
[5–304

అఱచేతివారు

రామ నేటివారమా రతిలోని వారము
ఆమీఁదటి పనులకు నఱచేతి వారమా
[18–33

అఱచేతివి

ఆదైన చదువులు అఱచేతి వతనికి
మేదినిఁ దిరుగాడు మెట్లు వలెనా
[6–68

అఱమఱ

అఱమఱలేక యిచ్చకము లాడినఁ
జిత్తము వచ్చు భర్తతో
[శృం. శ. 55

అఱమఱపులు

ఎఱఁగరాదు మీగుట్టు యిట్టుండవలదా
అఱమఱపులే కంటి మవ్వల తెలియదు
[17–550

అటిముటి

అటిముటిఁ జూడబోతే నజ్ఞాని నేను
మఱఁగు చొచ్చితి మీకు మహిలో
నారాయణా
[8–127

అటిముటిఁదానె సాదు అందరికిఁ
జూడఁ జూడ
యెఱుకతో నేను వెట్టి నేమిసేతునమ్మా
[17–320

అటిముటిఁ దిరువేంకటాద్రీశు వీథుల
వొఱపుల మెఱయుదువో వో చక్రమా
[5–125

అటిముటి హనుమంతుఁ డట్టి బంటు
వెఱవులేని రఘువీరునికి బంటు
[10-278

తటిలో వరుసవారు దగ్గర కాచుకుండఁగా
నటిముటిఁజేయవచ్చే వంతే కాదా
[13-2

నా మాట విని యప్పు డాగోష్ఠి పూర్ణుఁ
డా మౌనిఁ జేరంగ నటిముటి వచ్చి
[ప. యో. వి. 8-1157

విటిగిరి దానవ వీరులదే
అటిముటి దేవత లాడేరదే
[6-91

అఱువడము

మటి యేపురుషార్థము మావంక లేదు మీకు
అఱువడము మాకెంత అత్తువో నీవు
[8-59

అఱువఱులగు

అఱువఱులై యఱుకట ను
క్క-ఱి యటిముటి యఱచు ననఁగ
నఱువుడు జోళ్కె
[శే. ఱి. 56

అఱువుడు జోళ్కు

అఱువఱులై యఱుకట ను
క్క-ఱి యటిముటి యఱచుననఁగ
నఱువుడు జోళ్కె
[శే. ఱి. 56

అలబలము

వెలినున్న చైతన్యవిభుల దొరలచేతి
యలబలముగాన మాహామేలు
[6-124

అలమటు కలుగు

అన్నముతోడిరుచుల యలమటగలదాఁకా
పన్నిన సుజ్ఞానము పదిలము గాదు
[8-203

అలమటులు

దించక తిరిగే తిమ్మట లన్నియు
అంచలవెట్టిల అలమటలు
[8-137

అలమట పడు

చావిరిని దెఱఁగక వట్టియలమటఁబడి
జీవులేల బడలేరు చింత లిడ్డి పాయరో
[6-94

అలమటఁ బెట్టు

తగవులు దిద్దించ తగ నలమటఁబెట్టి
తగులు ననేకబంధము లెల్లాను
[6-183

అలమట సేయు

ఆసపడ్డవారికి నలమట సేయకిఁక
[14-248

అలయింత వలపులు

పొఱఁతి నాకేలే యీ పొందులు పీని
అలయింత వలపుల నలయుచును
[4-130

అలవోక

సొలసి సొలసి చూచే చూపులే వేడుకగాక
అలవోక లవియెల్లానాసరేఁచీనా
[14-115

అలికిపూసి కుడుపు

ఆరగించ వేలుపుల అలికిపూసి కుడిపి
కూరిమి శ్రీవెంకటాద్రి గోవిందుఁ డమ్మా
[6-165

అలిగించు ములిగించు

అలిగించు ములిగించు సంతలోనె
భ్రమయించు
కొలఁది సంసారపు గుణమిది
[10-223

అలుకదేరు

చలమునం బగవారు సైతము నొకవేళ
నలుకదేరేరట యంతకంచేనా
[4-139

అలుకుడు సేయు

అచ్చపు శ్రీవెంకచేఱ నలమి కౌగిటఁబట్టి
కొచ్చి కూడేవేల అలుకుడు సేనేవే
[18–525

అలుగు

పలుకులే వాఁడైతే పట్టవచ్చునా మఱి
అలుగులైనా వొరల నట్టుండుఁ గాక
[13–98

అలుచు

చూడఁజూడఁ గొత్తలాయ
చుట్టమొకఁడు లేఁడాయ
పీడుఁబట్టుఅలుచాయ వేడుకలుడివోయను
[5–128

అలుగులను కిట్టి మించుట

నట్టనడువనేనైనా ననల యలుగులను
కిట్టినా నిజము మించగెలిచేఁగా
[13–181

అల్లారుముద్దు

తగినట్టిందరితోడఁ దరితీపులేనేసు
వగకాఁడల్లారుముద్దు వానికేమె
[16–2–31

అల్లిదామెర

తల్లివె మాకెల్ల నీవు తగునీకు చెలిమలము
అల్లిదామెరలై నీ వాతని జొక్కించను
[13–66

అల్లిబిల్లి

బల్లిదుఁడలమేల్మంగపతి శ్రీవెంకటేశుఁడు
అల్లిబిల్లియున్నాఁడమ్మ యశోదమ్మా
[10–161

అల్లిబిల్లి యగు

తనువొయ్యని విరిపాదము మీఁద వైచి
పినతండ్రి తా నల్లిబిల్లియై యుండి
[అ. మ. క. 2258

అల్లిరము లారగించు

అన్నిచోట్లానుండి అల్లిరము లారగించ
వెన్నుఁడవై వేడుకతో విచ్చేసినట్లు
[9–144

అల్లెఁడు నాలుక

నారవంటిదే నల్లెఁడు నాలుక
తీరవు రుచులివె తెప్పల కొలఁది
[9–40

అవలయివలచేయు

తివిరి జలధిదాటి దీపించి లంకయెల్లా
అవఁయివల నేనె హనుమంతుఁడు
[6–207

అవసరము

ఏమి భాగ్యముననో యిటు విచ్చేసితి గాక
వోమి నీయవసరము వొకరికి నబ్బునా
[13–22

చవులాసేసుక నీవు సారెసారెకు
అవసరములతోడ నారగించవయ్యా
[14–166

అవసరము ఇచ్చు

చిన్నిలేఁత సిగ్గులను శిరసేఁ వంచేవు
వన్నెలనేకతాన కవసరమీరాదా
[14–20

అవసరములు చెప్పు

సంగతిగా నాపె యవసరములు చెప్పఁగాను
అంగీకరించి యట్టె ఆదరించవయ్యా
[13–110

అవిసరి (?)

ఆతఁడు నేసే చేఁతకవిసరి దాఁకితేను
యీతల నేనిందరిలోనిది వెంగెమాడుటా
[15–286

అవుఁగాదను

అడ్డము చెప్పఁగరాదు అవుఁగాదనఁగరాదు
వొడ్డిన దనుభవించే దోపిక జీవు లది
[7–256

అవుగాములు

అచ్చపు నీకతమున నవుఁగాములెంచఁగద్దు
వచ్చిగా యేమూర్తినైనా భావించగలదు
[7–160

అవ్వల

ఎవ్వరింక సరి నీకు నేమిటికిని
యివ్వలను నవ్వలను నిద్దరికె తగును
[15–290

అసదు

అతను సంపదకంఁటె నసదా చెలిరూపు
[4–7

అసలు

కసరెక్కఁగద దీని కస్తూరిచెమట
అసలుఁ గుంకుమతోడ నలరీని మేన
[4–13

అసము

అసమునసండ వారు అందాలు నేసేమంటే
పిసికితే పసురై పిప్పిరేఁగఁ జొచ్చును
[13–19

కొసరి యశోదానంద గోపులకుఁ
బుత్రోత్సవ
మసమున నిచ్చిమించె నన్నిటా
మేలాయను
[8–161

అసము ఇచ్చు

ఎంత గట్టువాయతన మిదేమే వీఁడు
అంతకంత కేమన్నా నసమీఁడే వీఁడు
[17–182

అసముదించు

యిసుక లెక్కఁవెట్టితే నెంతై నాగలదు
అసము దించని పుణ్యా లటువంటివి
[9–279

పొసఁగ బాదరసముఁ బోలిన నా మనసు
అసముదించక సదా అల్లాడీఁగాన
[7–161

అనము దిగు

యెసగి శ్రీవెంకటేశ యింతలో
నన్నుఁ గూడితి
అసము దిగితేఁ గనక కప్పుడనరాదా
[17–234

అసాదలు

తొయ్యలి నిన్నొకమాటు తొంగిచూచె
నేమంటివి
యియ్యెడకుఁ దానెవచ్చె నేమంటివి
పయ్యదజారఁగ నిల్చె భ్రమియించ
నేమంటివి
అయ్య అసాదలు వెట్టెనందు కేమంటివి
[14–12

అసురుసురు

వసఁగాని పనివడిఁ దలకెత్తుక
అసురుసురు గానివది సుఖము
[9–256

అహోబలము

పూని యహోబలమునఁ బొంచి
శ్రీ వెంకటేశుఁడ
ఆనకమైరెంటాఁ బెండ్లియంఁటెఁగా
మీ వలపు *[14–141*

అక్షంతలు

సుదతి నీకు నొసఁగే సోబనపక్షంతలు
అదన నీవు మీఁజేత నందుకొంటివి
[14–19

ఆ

ఆఁక

చీఁకటివైరి యతఁడు చెలియమనసులోని
చీఁకటి వైరివి నీవు చేచేతనే
ఆఁక జక్కవలఁగూర్చు నతఁడు
నీ వీడనైతే
కాఁక చనుజక్కవల గలపఁగ వలదా
[15–41

ఆందోళము

అతుమలోకరిమీఁది ఆందోళమే వలె
చేతికిలోఁగాకుంఁటేను చింతించవలె
[8–228

ఆఁకలుసేయు

ఆఁకలుసేయక నీకు నట్టినే లోనై తిఁగాక
వూఁకొననైన రతికి నుద్యోగమువుట్టునా
[17–59

ఆకడిమోము

ఆకడిమోమైతేనే యీకడిమోవ కాకగదా
[15–49

కంటే నిందు వచ్చే నాకడిమోమైతే రావు
[17–173

ఆకడి యీకడి కర్మాలు

చేకొని యాతనిరూపు సేవించినఁ జాలు
ఆకడి యీకడి కర్మా లాతఁడెరుఁగు
[11–116

ఆకతాలు

వట్టి యాకతాలు చెప్పి వద్దికి దగ్గిరే విదె
లట్టె వుండరాదా అన్నినయ్యా గాని
[15–242

ఆకలొత్తు

నీకు వలచిన వలపు లాకలొత్తె నామతిని
చాకున నేఁ జెప్పఁజాలరా వెంకటేశ
లోకమెల్లా నెరిఁగినదే
[13–223–23

ఆకాశ నది

ఆకాశమువంటి మేన నమరేమూర్తివిగాన
ఆకాశ నదియే నీకు నభిషేకము
[7–46

ఆకాశపాకాశము

ఆకాశపాకాశమాయెఁ గోమలి నడుము
వైకుంఠవతి పొందువడిఁ దెలుపుకొఱకు
[4–100

ఆకాశపాకాశ మరుదైనకూటంబు
లోక రంజకంబు తమలోని సమ్మతము
[11–3–116

ఆకాసము మోయు

రాకాసులనెల్లా గొట్టి రావణుని భంగపెట్టి
ఆకాసము మోచెనదే హనుమంతుఁడు
[8–143

ఆకునలములుఁ దిను

కలకాలమెల్లను గానలో నాకు
నలములుఁ దిని తిని
యలయ నేమిటికి
[వ. యో. వి. 2–256

ఆకుమేలువాఁడు

మొగము చూచినదాన ముంచినే
రావెంచేనా
జగిఁదాను చెప్పినట్టు నేనేఁగాక
తగని సిగ్గులచే వేల్లో నాకు మేలువాఁడు
అగపడీ రమ్మనవే అల్లనాఁటి వలపు.
[13–99

ఆఁగిచ్చు

నగవులు మానెఁడైతే ననువులడ్డెఁదేళాయ
నిగిడె నన్నిచోట్లా నీ బేరము
అగడుగానాఁగిచ్చి అంగనలకెల్లాను
జిగివడ్డిగొంటివి సిగ్గులెల్లా నీవు
[13–107

ఆఁగు

కొఁగిటఁగూడిన వారు కడమవెట్టురువా
వీఁగక పెనఁగితేనే వేడుకగాక
ఆఁగెను నిన్నురముపై నట్టి శ్రీ వెంక
టేశుఁడు
వేఁగా తీగెకుఁగాయ వినోదమేకాక
[13–81

ఆచమనాలు రచించు

అవ్వల నెవ్వని కేశవాది నామములే
రవ్వగా నాచమనాలు రచియింతురా
[9–69

ఆఁటదానితనము

పోని వూరకుండవే యే పొద్దుదాఁకఁ
గెలసేవు
దానికేమి నీయాటదానితన మించుకా
[7–264

ఆటలో పతిమ

ఎవ్వరివాఁడో యెఱుఁగరాదు
అవ్వలివ్వలి జీవుఁ డాటలో పతిమే
[5–297

ఆటలో బ్రాహ్మణుఁడు

అన్నికర్మములుఁజేసి ఆటలో
బ్రాహ్మణుఁడ నైతి
నన్నివేదముల నేటి యంగడివీధి
[6–6

ఆటవాఁడు

పాటి నా కర్మమే క్రియాభాషాంగము
ఆటవాఁడు నింతే నేను అవధారు దేవ
[6–150

ఆడిక

యేడో వున్న శ్రీ వెంకటేశుఁడే
యింటికి వచ్చె
ఆడికో వాడికో అంగన నీకు
[14–1

ఆడికఁబడు

అన్నిటా నిందటి చేతి ఆడికఁబడుదుగాక
సన్నలఁజాయల మాతో చలమేలా
[17–268

ఆడినదే మాట

ఆడినదేమాట అంగనలు పంతమూన
[14–205

ఆఁడు సొమ్ములు

మేరతో ఆఁడుసొమ్ములు నీ మెడఁ
బెట్టుకొని వచ్చి
సారెఁ గౌఁగలించఁగా బోచలమెక్కి
[13–238

ఆడుకోలు

యీడుకుఁగా మాతోను యింత సేయఁ
బనిలేదు
ఆడుకోలు గలిగితే ననరాదా
[15–193

గోడగడుగఁగఁబోతేఁ గొనదాఁకా రొంపే
ఆడుకోలు తర్కవాదా లటువంటివే
[9–279

యీడనె శ్రీవెంక టేశయెననినిన్ని దెయూపె
ఆడుకోలు చెల్లించె నందు మీదను
[17–19

ఆడుకోలు మాటలు

అనుగు శ్రీవెంక టేశ ఆడుకోలుమాటలేవో
తనివి నిచ్చి పొగడఁదగవా యీవేళను
[17–525

ఆడుకోలుమాటలు ఆయములుగరఁగించు

యీడైన వయసులు యేఁకరింపించు
[18–250

ఆడుమన్నటువలె నాడు

నీడయపోలె నన్నిట వశుం డగుచు
నాడుమన్నటువలె నాడుచునుండు
[ప. యో. వి. 3–877

ఆణికాఁడు

ఔనయ్యా మేలెరిఁగిన ఆణికాఁడవు
తానకమైన నీ దొరతనమెల్లా గంటిమి
[16-2–98

ఆతల

పాతకములెల్లాఁదోనుబహుదానములొసఁగి
ఆతల నొరులఁబోయి అడిగేము నేము
[8–177

ఆతలి

ఆతలి మోమైవుండఁగా నచ్చే చేతులు
చాఁచితే
చేతులనే పన్నసేసి చెనకుదువు
[13–154

ఆతలీతలి సుద్దులు

ఈతఁడే ద్రిష్టవరము లియ్యఁగాఁగాఁక
ఆతలీతలి సుద్దులవి నమ్మఁగలమా
[10–111

ఆతుమ

అంగనకిచ్చికా ఆతుమెల్లజల్లినాకు
సంగతిగా రతిగూడి చనవియ్యగా
[17–129

కాతరించి తిట్టఁగానె కౌఁగిట బిగించితివి
ఆతుమగా మాటలాడి ఆదరించవయ్యా
[13–190

ఆతుర బంధుగుఁడు
ఆతురబంధుగుఁడవు హరినారాయణకృష్ణ
మా తలఁపెటిఁగి వీవే మన్నింతి విపుడు
[7–43

ఆదట
ఆదట దయదలఁచి యాదరించినంతెచాలు
సోదించి యాతనినున్ జోలిఁ బెట్టిఁజాలను
[13–5

ఆదికి ఆది
ఆదికి నాది హరియొకఁడే
పాదుగఁ బుట్టెడి భవములె వేరు
[9–253

ఆదిగొను
ఆదిగొని వెదకితే నట్టె నాలిక కొన
వేదమై నిలిచినాఁడు వీఁడి వో హరి
[8–57

పాదములు పట్టుకొంటి పంకములు
నీ కిచ్చితి
ఆదిగొననే నవ్వితి నప్పుడప్పుడే
[14–145

శ్రీదేవు హరినాశ్రిత పారిజాతుని
ఆదిగొని శరణంటి మన్యమునే మొల్లము
[10–87

ఆధరువు బొమ్మ
నెలవై నీలోనివాఁడ నీవే నేనేదునా
పొలసి నీయాధరువు బొమ్మ నింతే కాక
[6–139

ఆనంద చింత
అంగములో వెదకేటి ఆనంద చింత
నింగివలెఁ బొడచూపే నిర్మల చింత
[10–48

ఆనక
నూనెగొలచే కుంచము నునుపెక్కి
మీఁద మీఁద
ఆనకమైదిగువారీనాయ నాచునయ్యా
[13–108

ఆనకమగు
ఆనకమై నవ్వవేమె అంగన నీ నగవులు
పూనిన కుత్తికెలోన వుక్కిపోవు జుమ్మీ
[15–26

ఆనలువెట్టు
ఔనయ్య జాణఁడవు ప్రహ్లాదవరదా
ఆనలు వెట్టకుము ప్రహ్లాదవరదా
[11–202

ఆనవాల వుట్టి
ఆనవాలవుట్టి అడుకులవుట్టి
పానకపు టుట్టి బలిమినే
[8–149

ఆనవెటు
ఆనవెట్టఁగా విచ్చేనేనమ్మ పాదాలమీఁదనే
కానీ కానీలే యెక్కడికో నీవు
[12–27

ఆనాజ్ఞ
అర్థంబు దేహంబు నాచార్యు సొమ్మని
యానాజ్ఞ దప్పక యాస్థగలిగి
[నీ. శ. 93

తలవరులు ముగ్గురు తగువాదులేపై యారు
పొలసి ఆనాజ్ఞకిందుఁ జోటేదయ్యా
[9–175

దీపనమెక్కుడు నేను దేహములఁ
గొందరికి
శ్రీపతి ఆనాజ్ఞ లివి చెల్లీ లోకానను
[9–117

జీవుఁడేఁటి వాఁడిందు శ్రీపతి యానాజ్ఞగాక
భావించఁ బాప పుణ్యాలు పనిలేదు మాకు
[9–187

ఆనిపట్టు

అనిపట్టినేఁ బాపపుణ్యములు
అనుభవించవలె నన్నపుడు
మానుపనొల్లఁడు తాఁబెరరేఁచును
మతి కనుకూలం బితఁడు
[9–17

ఆనుక

ఆనుక భాష్యకారులు అచ్చెమీరుఁ
జేయరాదా
మానక విన్నపము మా మనవి చనవులు
[8–267

ఆనుకొను

ఆనుకున్నది ముదిమి అచ్చెజారె శాంతము
నేనెంత విఱ్ఱవీఁగినా విందేదేమీ
[6–176

జ్ఞానముతో మేలుకొని సంసారినైన వేళ
ఆనుకొని యెందుండి అంటుకొనెనయ్యా
[9–174

నానాభరణాలువెట్టి నమ్మిన దాసులనెల్ల
ఆనుకొని రక్షించఁ బ్రత్యక్షసింహము
[10–146

నే నిన్నిటా సిగ్గువడి నీమరుగుచొచ్చితిని
ఆనుకొని శ్రీవేంకటాధిపుఁడు కావవే
[8–74

ఆపసోపము

చూపరే నాయకుని సుదతికి మేనెల్ల
ఆపసోపము రేఁగె నద్దిరా చెలికి
[4–35

ఆపసోపాలు

కోపమేమి నేయునె గురియైయీవిరహము
అవసోపాలె రేఁచి అలయించగాను
[16–2–12

ఆపోశనించు

నీరధులాపోశనించిన యతఁడు
కారించి యరకాలఁ గను చూపినతఁడు
[ప. యో. వి. 2–122

ఆమంచు (?)

ముసిముసి నవ్వుల ముంగారు ముంపులు
వసివాడఁ జెమట వానలు
ముసుఁగల నిగ్గుల మూడామంచులు
కుసుమై వలపులు కురిసే జెలియా
[15–230

ఆమనిచేల పచ్చలగు

ఏమిసేయువార మింకను
ఆమనిచేల పచ్చలాయ బ్రదుకు
[5–153

ఆమని భోగము

నీ మర్మమెచ్చిఁగెనో నెలత నీ రతులకు
వేమాఱు బైకొనుఁగాని వేసారదు
నేమపు శ్రీవెంకటేశ నీ వెంత
చొక్కించితివో
ఆమనిభోగమె కాని అలయి కెరగదు
[17–83

ఆముకొను

ఆముకొన్న తాళ్ళసొకన్నమాచార్యుల
పేమరు మెచ్చిన శ్రీవెంకటనిలయ
[6–24

కామితఫల శక్తుఁడు ఘనమహిమ
యుక్తుఁడు
ఆముకొన్న లోకరక్షణ సక్తుఁడు
[10–168

కాముని గన్నతండ్రివి కడుఁ
జక్కఁచనమున
ఆముకొన్నయట్టి చక్రాయుధుఁడవు
[8–202

నేమమున లోభించితిని మంత్ర
మన్యుల కియ్య
ఆముకొని మోహించితి హరి నీయాపునకు
[6–215

రాముని మెప్పించి మధ్యరాతిరి
సంజీవిదెచ్చి
ఆముకొని యున్నాఁడు హనుమంతుఁడు
[8–143

నేమముతో భూపతైన శ్రీవెంకటేశుఁడు
మాకు
ఆముకొని వుండఁగా మాయంత వారు వేరి
[8–34

ఆయ [అయ్యకు రూపాంతరం]
ఆ సుద్దులేల తడవే వాయలేవయ్య
[15–154

ఆయఁబోయ
యెఱఁగక పుట్టితివి యిన్ని
యోనులందు దొల్లి
తటి నీఁటికాయఁ బోయ దానికేమి
[9–42

ఆయపుఁగర్మము
కాయములోపలి నిన్ను గనిమని కొలువక
ఆయపుఁ గర్మమె బ్రహ్మమని వుంటిని
[7–176

ఆయము
ఆపపడినట్టినాఁడు ఆయములె అంటుగాని
వోసరించి గుట్టుతోడ నూరకుండఁడు
[17–145

ఆయమంటు
ఆయమంటి వెతకితే నాతుమలోనాలేవు
కాయముతో వెంటవెంట కర్మమేమిగిలెను
[10–221

ఆయములంటు
కాయపు మదములు కప్పఁగ గప్పఁగ
ఆయములంటే నదె మాయ
[8–118

ఆయము వొడుచు
అరుదైన యాసల ఆయము వొడిచితేనే
అరసి యాకంతగుండా నందవచ్చుఁజుడి
[9–110

ఆయ మెఱుఁగు
ఆయమెఱఁగితేఁ జాలు నాయుష్యము
గరవా
కాయపు టూపిరిలోనే గని వున్నది
[6–7

ఆయాలు దాఁకు
అతివల చూపులే ఆయాలు దాఁకేఁ జుండి
జితమైన పులకలఁ జిల్లులేఁ జుండి
[5–319

అలుగులపైఁబడితేనాయాలుదాఁకకుండునా
కలికి సఖులచూపు వేఁడకుండునా
[8–273

ఆయాలు మోవనాడు
పాయక నేఁజేసినట్టి పాపము లెంచుకొనక
ఆయాలు మోవనాడితి నదివో నిన్ను
[8–192

ఆయిత్తము
అల్లదె నీరమణి ఆయిత్తమై వున్నది
పెల్లుగ జాజవాడఁ బిలిచీఁ బోవయ్యా
[17–172

ఆరఁగపండు
అరుదై తూరుపుఁగొండ నారఁగఁ
బండిన పంట
యిరవై శ్రీవెంకటేశు నింటిలోని పంట
[11–47

ఆరంగూరు
ఆరంగాఁగిన పాలన
నారంగూరెనన రేఫలయ్యెను గృష్ణా
[రే. ఱ. 7

ఆరజము
ఆరజాన నాపె నీకు ఆకుమడిచిచ్చి యిచ్చి
యీరసానఁ గోపగించె నేఁటికేగాని
[17–205

ఆరతులెత్తు
ఎత్తరే ఆరతులు యియ్యరే కానుకలు
యిత్తల నేఁగి వచ్చిని యిందిరానాథుఁడు
[10–31

ఆరిచితీరుచు
అగపడి యెవ్వరైనా నారిచి తీరిచేమంటే
[13–19

ఆరితేరు

అదన శ్రీవెంకటేశ ఆరితేరినట్టి నన్ను
వదలకు రక్షించుకో వన్నెగా సర్వేశ్వరా
[6–36

క్షీరాబ్ధిశాయి నిట్టి సేవింపుచు నున్నవాఁడు
ఆరితేరి తాళ్ళపాక అన్నమయ్య
[6–100

ఆరుపులు నూరుపులు

ఆరుపుల నూరుపుల నందరిఁబారఁగఁదోలె
ఔరా సంజీవికొండ హనుమంతుఁడు
[9–13

ఆరు మతాలవాఁడగు

వా డిక నారుమతాలవాఁడై తిరుగుకంటే
యీడనే శ్రీపతివారై యీదేరరో
[9–279

ఆరుమూరు సేయు

ఆరుమూరుసేసి విద్యలందరికేఁ బారఁజల్లి
పారితెంచి వోలలాడెఁ బాలవెల్లి
[12–48

ఆరేఁదేరు

చేరినన్ను నిటుగూడె శ్రీవెంకటేశ్వరుఁడు
ఆరేఁదేరేఁ బిలువవే ఆతని మాయింటికి
[17–161

ఆర్చు తీర్చు

ఇప్పుడా గిన్నెయ యీపాటి యనుచుఁ
జెప్పిననేమి యార్చెదవొ తీర్చెదవొ
[ప. యొ. వి. 4–1280

ఆర్పులు బొబ్బలు

ఆర్పులు బొబ్బలు నవె వినుఁడు
యేర్పడ నసురుల నిటువలె గెలిచే
[6–108

ఆవగింజంత

నీవు గట్టించు మన్నియల సాలముల
కావగింజంతకు నవి యీడురావు
[ప. యొ. వి. 7–1306

ఆవటించు

నీవల్లనేకాదా నే మిద్దర మొక్కటైతి
మావటించి యిఁకఁ బాయమట్టికా నీవేకా
[17–311

ఆళకుఁడు

అలరి నీవై తేను ఆళకుఁడవూఁ గావు
నెలవైన నీ సుద్దులు నీకె తెలుసు
[16–1–41

ఏమినేయఁగల యెంతాళకుఁడను
తామసపు మనసు తనియదు నాకు
[9–40

ఆశ్చరియము

గోవింద హరిగోవింద గునిసి యాడుదం
బిటు రావో
ఆవటించి మనమెట్టు గడచెదము
ఆశ్చరియం బిది హరిమాయా
[8–109

ఆసగించు

ఆడియాస చూపులకు నాసగించితిఁ గాని
వెడమాయలని లోను వెదకలేనైతి
[5–30

నేనె యనఁగనేల నీ మనసూ నెరఁగదా
ఆనవెట్టి చెప్పేఁజుమ్మీ ఆసగించు నేనూ
[16–2–76

ఆసచేయు

పంకజములోని యింతిం జంకంబెట్టి
యంతఁబోక
అంకులచేతుల వారి కాస చేసేవాఁడు
[4–156

ఆసపాటు

వేసరకుమీ జీవుఁడా వెదకివెదకి దైవమును
ఆసపాటుగా హరియున్నాఁ డిదె
అందుకుఁ బ్రహ్లాదుఁడు సాక్షి
[6–41

ఆసపెట్టు మోసపెట్టు

ఆసపెట్టు మోసపెట్టు నంతలోనె వాసపెట్టు
గాసిల నీ సిరులకుఁ గలదది
[10–223

ఆసరేఁచు

సరి నిన్న భుజియించి చాలనన్న
యన్నామే
అరిది నేఁడప్పటిని నాసరేఁచిని
[9–63

ఆసలాసలు

నేసవెట్టినట్టివాఁడు చేరి కౌగిలించుఁగాక
ఆసలాసలె లేచి అల్చివుడీనా
[17–98

ఆసలాసలఁ దిప్పు

అంచెల నీ చిత్తమేకా ఆసలాసలనుఁ దిప్పి
చంచుల నాకే పొద్దు చనవరియయ్యెది
[8–288

ఆసలుబ్బు

తోరమైన ఆసలబ్బితోవ గానిపించదాయ
కోరి రాకపోకచేత కొల్లఁబోయఁ గాలము
[5–128

ఆసలు మెడఁగట్టుకొను

ఆసలు మెడఁగట్టుక అన్నియుఁజదివినాను
దోసములెల్లా మాని దొరనయ్యేనా
[8–250

ఆసా బాసా

దాసులపాలిటి నిధానమై వున్నాఁ డదిగో
ఆసా బాసానితఁడే అహోబలేశుఁడు
[11–193

ఆసానలు

అమరని సరసాలు ఆసానలై యుండు
[17–14

ఆసోదము

కాయము నొక్కఁతెమీఁద కనుచూ
పొక్కఁతెపై
ఆయనాయనెంత నీకు ఆసోదము
[14–38

కూడివ నీకూటములే గురుతులు నేతువుగాక
యాడనే మా యాసోదా లేమున్నవి
[14–155

నవ్వుతానేనుండఁగానె నంటునగిలిగించేవు
అవ్వల నీ కింకా నెంత ఆసోదమోయి
[15–225

ఆసోదకత్తె

వాసితోడ నేవలి నేయంగా
ఆ సోదకత్తె నీయందువుగా
[3–126

ఆసోదకాఁడు

ఆసోదకాఁడవో అన్నిటా జాణవో
నాసితోనే నుండితేను వలచి వచ్చేవూ
[15–155

కడు నాసోదకాఁడవు కౌఁగిలించుకో రాదా
అడియాలమైన నీ యాఁటదానను
[17–105

తమకపుఁజూపె కాని తలపు దెలియనీవు
అమరిన రతులలో ఆసోదకాఁడ
[16–2–83

ఆస్తియుఁబాస్తి

ఇదివో నా సంపదా ఆస్తియుఁబాస్తి
నీవు యితరంబు నాకుఁ బనిలేదు
పడిలంబుగ నా బ్రతుకెల్లా నీవే
పాలించఁగదే నారాయణా
[7–106

ఆహికము

ఆహికముగ నిట్టి అధమవృత్తికి నే
సాహసమున నెట్టు చాలుదునయ్య
[5–138

ఆహివెట్టు

పిలిచి రాఁగదె తన బిరుదెట్టు చెల్లీనో
పెలుచుమే నాహి నాకుఁ బెట్టినాఁడు
[15–22

వెదకి కామునికి విషయములకు నే
అదివో నావయసెల్ల నాహివెట్టితిని
[10–142

ఇ

ఇంగితాకారము

ఇంగితాకారములెల్ల నెరిఁగినవాఁడవు
సంగతాయఁ బనులెల్ల జయవెట్టేమయ్యా
[17–96

ఇంచుముంచు

అప్పుఁ డవ్వినమోము
అలిగిన మారుమోము
యెప్పటిదె కాదా యించుముంచాయె
[14–253

ఇంటి కాణాచి

కందువ నీవే నా యింటఁ గాణాచై
వుండఁగాను
చెందెనా మనవి నీతోఁ జెప్పనేది
[17–529

ఇంటి మూలధనము

అంతరాత్మే మా ధనము హరిదాస్యమే
ధనము
యింతటా లక్ష్మీకాంతుఁడింటిమూలధనము
[7–223

ఇంటిలోని పంట

అరుదై తూరుపుఁ గొండ నారఁగ
బండిన పంట
యిరవై శ్రీవెంకటేశు నింటిలోని పంట
[11–47

ఇంటివేలుపు

కంటిమి నేఁడిదె గరుడాచలపతి
యింటివేలుపగు యీశ్వరుఁ డితఁడు
[11–209

ఇండులు [ఇంటికి బహువచనం]

యిండులు దాఁజొరగాను యింతులు
పైకొనఁగాను
బండుకు లోనాయను గోపాలకృష్ణుఁడు
[15–173

ఇండెవట్టు

రెండుఁజూచి వగయుఁ గూరిమి
దోఁచె నింతలోనె
యిండెవట్టి నిన్నిటికి నేమిసేతురా
[12–172

ఇంతకు·అపుడె [ఇప్పటికే]

ఇంతుల నెంతదూరునో యింతకపుడె
యింతట రావమ్మ హెచ్చు నింత కపుడె
[15–34

ఇంతటి మీఁదట

ఏగతి నుద్ధరించేవో యింతటి మీఁదట
మమ్ము
భోగపుఁ గోరికలఁచే బొలిసె
బోప(గ?) తులా
[11–16

ఇంతలోని పని

ఇంకనేల వేగిరము యింతలోని పనికిఁగా
తెంకి నే పానుపుమీఁద దిద్దుకొనేఁగాని
[15–63

ఇందరు నిందరే

మందగొల్లెతలకెల్ల మరఁది దానైనాఁడు
యిందరు నిందరే వీరి కెన్నటి
సంబంధమో
[7–275

ఇందుకంటే

ఇందుకంటే మరి యిఁకలేదు
హితోపదేశము వో మనసా
అంది సర్వసంపన్నుఁడు దేవుఁడు
ఆతనికంటే నేరుతుమా
[8–101

ఇందుమీఁద

శ్రీ సతీశు రచనలే చేకొన్న రుచులెల్ల
యీసుతోడ నిందుమీఁద నెట్టు రోసేది
[10–148

ఇందులోపల

ఇందులోపలఁ దనకు నెంచువారమెనేము
[13–34

ఇందువంక
ఇది నమ్మలేఁడు పుణ్యలేమేమోచేసీ
దేహి
పొదలి యిందువంకనే పొడవెకూ లేఁడా
[9–86

ఇంబు
బింబాధరుఁడాతఁడు పికవాణిని నేను
యింబడర నిద్దరికి నేఁటి పొందులే
[15–281

ఇక్కువ చేసుకొను
యిక్కువసేసుక యిందులో నొకటి
పక్కనేనొక మరి పలుకుటగాకా
[7–71

ఇక్కువ తెక్కువలు
చక్కఁదనముల వారసతులాఁ
యిక్కువ తెక్కువల మీరేమి నేనెవ
రిఁకను
[11–3–37

ఇక్కువలంటు
ఎక్కడకైనా విచ్చేసి యేరా నీవు
వెక్కసమాడేవు వెఱవక
ఇక్కువ లంటగ వచ్చేవేరా నీవు
నిక్కపు నీ ప్రేమ నెరపుచు
[3–59

ఇక్కువెఱుఁగు
చిక్కశ్రీవేంకటేశుఁడు జీవులకంతర్యామి
యిక్కువెఱిఁగితే నీడకిదే సూత్రము
[6–234

ఇగ
మరిగేమీ నెఱఁగను మంకు గొల్లదాననేను
సరిలేని నవ్వులతో సరసమాడుదును
[13–26

ఇగిరించు
మొగమునే జూచితేనే
ముచ్చటలతో భ్రమసేవు
అగపడగా నేఁగూడినా నందుకోలేవు
తగిలి శ్రీవేంకటేశ తమితో మన్నించితివి
యిగిరించేవు పైపైనె యిట్టిదివో వలపు
[13–90

ఇగురువెట్టు
పగగొన్న మోహతాపము వేరుగ విజ్ఞాన
మిగురు వెట్టకమానె నేఁటిబ్రదుకు
[5–98

ఇచ్చకుడు
చావుఁబుట్టుగులవేళ సతము నితఁడే
సావి భోగములకు నిచ్చకుఁ డీతఁడే
[10–205

యెక్కువ నాతో రమించె నిచ్చకుఁడా తాను
[14–159
ఆరీతి మాటాడఁగా నిన్నేఁ గాదనరాదుగాక
కూరిమి నీ పతి యిచ్చకుఁడె కాఁడా
[15–283

ఇచ్చకాలు
పచ్చిగా వేంకటగిరిపతి యింతిఁగూడఁ
గాను
ఇచ్చకాలె గనమాయె నింక నేఁటిదే
[4–16

ఇచ్చకురాలు
చెచ్చెర నీ వ్రతమే చెల్లెఁగాక
యిచ్చకురాల నేను యింకా నేడ నుద్దులా
[17–75

గతిగా శ్రీవేంకటేశ కలసితివిటు నన్ను
యితవరి యిది యెంత యిచ్చకురాలనరా
[17–447

యెత్తలఁ జూచినాను ఇచ్చకురాల నీకు
పొత్తులమాటల నెంత పొదిగేవయ్యా
[18–292

ఇచ్చకొలఁది
పచ్చడాలుగాఁ గుట్టి బలు వేంకటపతి
ఇచ్చకొలఁదుల నమ్మే ఇంటిబేహారి
[5–178

ఇచ్చకొలఁదులు
తచ్చి రావణాసురుని తలలు చెండాడినాఁడు
ఇచ్చకొలఁదుల నిట్టి యీ రాముఁడు
[11–207

ఇచ్చరేఁచు

మాయఁగట్టి విడిచిన మలినపుఁ గోకలు
యీయెడ నుదికితేనే యిచ్చరేఁచీని
[9–63

ఇచ్చలాడు

అన్నిటా యిచ్చలాడి సుద్దాత్మురాలనైతేను
వున్నతి వోజకు వచ్చి వుబ్బున మెచ్చేవు
[13–102

ఇట్టాయ నట్టాయనను

అటుగాన నిట్టాయ నట్టాయ ననునేల
యిటు నీ చిత్తము కొలఁ దింతే కాక
[11–71

ఇట్టిక పీఁట

గట్టిగఁ బుండరీకుఁడు కడువేడుకఁ బెట్టిన
యిట్టికపీఁటపై నున్నాఁడీ విట్ఠలుడు
[6–217

ఇట్టే

కలసితి నిట్టె వచ్చి ఘను శ్రీవెంకటేశ్వరుఁ
గొలచి యిట్టేవుండే గుట్లెందాఁకనే
[14–22

ఇంతయేటికి చాలు నిందరూ వినేరు
రంతునేయ కిపు డిట్టే రావచ్చు లోనికి
[14–41

ఇడుమ పొట్లు

పొడవైన మమతతోఁ బొదలఁబొదలమాన
మిడుమపొట్లఁబడె నేఁటిబ్రదుకు
[5–98

ఇడ్డెనలు

మేరుమందారలవలె మెరయు నిడ్డెనలు
సూరియ చంద్రులవంటి చుట్టుఁబళ్ళెలు
[9–10

ఇతవరి

గతిగా శ్రీవెంకటేశ కలసితి విటు నన్ను
యితవరి యిది యెంత యిచ్చకు రాలనరా
[17–447

ఇత్తల

అత్తలనిత్తల నీకు ఆపె నేను నుండఁగాను
పొత్తుల నవ్వు నవ్వేవు పోపో నీవు
[15–271

తత్తరపు నీలోని తాపము మానితేఁ జాలు
యిత్తల మీఁదటి పను లెట్టయినా గాని
[17–330

ఇత్తల నత్తల

ఇత్తలనత్తల యిరువుర కౌఁగిటి
జొత్తుల రతులకు శుభమంగళము
[5–273

ఇత్తల మోనుగు

బత్తితోడ తనమీఁది పాటలు వాడితేను
యిత్తలమోమై తిరిగె నీ విట్ఠలుడు
[6–217

ఇద్దరును ఇద్దరే

ఇంకనేల రావయ్య యిద్దరము నిద్దరమే
సంకె దేరేఁ బనులెల్ల సరికి బేసాయను
[15–285

ఇనాము

యెంచఁగ నీదాస్యము నాకినామిచ్చితిగాన
పంచల నా పుట్టుగు సఫలమాయ నిదివో
[9–177

ఇనుప గుగ్గిళ్లు నమలుట

నానించినుప గుగ్గిళ్లు నమలుట బలిమిని
ధ్యానించి మనసుఁబట్టి దైవముసాధించుట
[6–49

ఇనుమున నిరిగిన నీళ్లు

మనసుఁ దాగిన పాలివి మదిగల
కోరిక లిన్నియు
యినుమున నిరిగిన నీళ్లు యిల నాహారములు
[6–133

ఇప్పల్లేరు

యెప్పటి కెప్పటి సుద్దులేమోయి నీపై
నుప్పరా లెగసీఁ జున్ను లేమోయి
యిప్పల్లేరులాయ మోని యేమోయి
వొప్పన గొనుమీ నేఁడు వోవోయి
[13–250

ఇముడుకోఁబడు
ఆరసి నాకుఁ బ్రత్యక్షమైన ఫలమున నన్ను
యీరీతి శ్రీవేంకటేశ యిముడుకోఁబడెను
[8–59

ఇమ్ము
ఇదివో నీ ప్రతాపము యెక్కడ చూచినాఁ
దానే
యెదిటి బ్రహ్మాండము యిమ్ము చాల
దిందుకు
[7–80

ఇరవు లెరుఁగు
సిరులు చనకుండినాఁజేయిచాఁచుఁ బరులకు
యిరవు లెరఁగరాదు యిదివో మాయ
[9–1

ఇరవెఱుఁగు
యిరవెటిఁగీతని నిందరి లోపల
సరిగా మొక్కుట సహజపు వెట్టి
[9–269

ఇయ్యకోలు
యేది నీవు నేసినాను యిన్నియును
నియ్యకోలే
సోదించనేఁటికియందు సొట్టులెంచనేఁటికే
[5–322

ఇరుగడ బంట్లు
బలిమిని వేదాంత పట్టభద్రులకు నిల
బలు రాజ్యపదవు లిరుగడ బంట్లు
[6–114

ఇరుమేలు
సారధియల్లవాఁడె చాలి రణభేరి యదె
ఆరయ నిరుమేలా బ్రహ్మాదులు వారె
[8–274

ఇరుమొనసూది
నగవు నాతో కొంత నవ్వుతానే ఆవల
బగటు మరియు గొంత పచరింతువు
మొగచి నీ మనసు యిరుమొనసూదియై
యిపుడు
తగిలీని నీవు యెందలి వాఁడవో
[13–596

యిరుమొనసూదివి యెవ్వరివాఁడ వందుమూ
దొరవై నన్నుఁ గూడితి తొల్లె నీవు
[15–174

ఇరువు కొను
సిరులు మించఁగ మించ
శ్రీ వేంకటేశుఁడ కూడి
యిరువుకో వలదా యిచ్చకము లిపుడు
[14–150

ఇష్టివలె యెలయించు
వొట్టియై ప్రకృతి వొరసి వేఁటలో
యిట్టివలెనే యెలయించిని
[8–224

ఇలవు
జలధిఁజావమువేసి సాధించె బాతాళము
నెలఁత నీ రమణుఁడు నీకుఁగానె
యిలవెల్లా హరించె. నెనసేఁ గొండ
గుహలు
యెలమి నిన్నిటాను నీ కితవుగానె
[15–300

ఇలువెళ్ళరాని యిల్లాలు
బలిమి నీవంతలోనె పైకొనఁగా లోనాయె
యిలువెళ్ళరానియట్టి యిల్లాలు సుమ్మీ
[15–248

ఇల్లిందాఁకా
పెల్లున నప్పటి నన్నుఁ బిలువకురా నీవు
యిల్లిందాఁకా కాశఁబెట్టి యిఁకనేలా
ప్రియము
[17–333

ఇల్లిటుము
చల్లనిచూపుల సతికి వలచిపోయి
యిల్లిటమున్నా వాఁడీతఁడు
[12–224

ఇల్లిదే
వెల్లివిరై హరి నీవు విషయాలఁజిక్కించితే
యిల్లిదే నిన్ను దలఁచి యిటుదూరే నేను
[7–22

ఇల్లు ముంగిలాసపడు
యిల్లు ముంగిలాసపడే నెప్పుడే
యీ గుణము
తొల్లి జనించనినాఁడు తొలఁగి
యెందుండెనో
[9–139

ఇల్లు ముంగి లొక్కఁరిది
వెల్లవిరిగి నడియెంత విచారించనిది యెంత
యిల్లుముంగి లొక్కఁరిది
యెరవు వొక్కఁరిది
[6–92

ఇల్లురికి మాటాడు
యిద్దె నా యింపునుండి యిల్లురికి
మాటాడేవు
తిట్టినంటా నాపె నిదె సందుగా *[17–321*

ఇల్లురుకు
ఇల్లురికి మాతోనేల యీసడించ వచ్చేవు
చెల్లుఁబడాతని మీఁదఁ జేయవే నీవు
[13–252

ఇవల
చవిగంచే విడువఁడు సారెసారె నేపనులు
యివల నీతని పొందు లెట్టునేనేదే
[13–87

ఇవ్వల
ఎవ్వరింక సరి నీకు నేమిటికిని
యివ్వలను నవ్వలను నిద్దరికె తగును
[15–290

ఇసిళ్ళపుట్టు
మదనజలంబుల కాలువ మీ పెద్దల
పూర్వంబులా (?)
పొదలిన పుత్రుల యిసిళ్ళపుట్టలావెట్టిదము
[9–51

ఇసుక గుళ్లు
బాలులా యిసుకగుళ్లు వసఁగట్టు కాడినట్టు
వీలి వెట్టివాఁడు గంతువేసినయట్టు
[6–37

ఇసుకపాతర
ఇసుకపాతర యిందుకేది కడగురుతు
రసికుఁడ నన్ను నింత రవ్వాయ నేఁటికి
[13–222

ఇసుకమీఁదగు
వెసఁగాఁగిలించుదాఁకా వేగిరించి
కొసరుదు
యెసగి నన్నుఁగలయ కేల మానేవు
కొసరి శ్రీవెంకటేశ కూటిటివి నన్ను నీవె
యిసుకమీఁదైన చేఁతలేల మరచేవు
[15–263

ఇసుమంత
గట్టి నా చెవు లిసుమంత
కథలు నీకవి యెన్నో
పట్టవు నేనెట్టు విని భజియించేనయ్యా
[9–166

ఇసుమంతలు
కడు నిసుమంతలా కన్నుల చూపులా
ముడుఁగక మిన్నులా ముట్టెడిని
[8–47
పిసికి పూతకి చన్ను బిగియించి షట్టిన
యిసుమంతలు చేతులివియపో
[5–108

ఇహపరనాయకుఁడు
యిందిరావల్లభుఁడు యిహపరనాయకుఁడు
కందువ శ్రీవేంకటాద్రిఁ గాపున్నవాఁడు
[7–275

ఈ

ఈ [తద్ధర్మార్థక క్రియాప్రత్యయం]
విన్నప మేఁటికి వేమారు
పన్నిన కరఁగులఁ బవరీ చెలియా
[15–230

ఈఁగు
వుప్పతిల్లు వలపెల్ల నొక్కమాఁ రేఁగఁగాను
నిప్పువంటి తమకము నీఁగఁగ రాదాయను
[14–25

ఈఁతలు మోఁతలు

లేఁతనాఁకు గొనగోఁక లేఁత నీ వయసు
యీఁతలుమోఁతలు నికనేలయ్యా
[15-35

ఈఁతలేల మోఁతలేల

ఎంతలేదు చిత్తమా యీఁతలేలమోఁతలేల
వంతులకుఁ బారనేల వగలించనేల
[11-131

ఈఁతో మోఁతో

అప్పుడు వేంకట విభుఁడలరించె నిదె
యిప్పుడె యీతని కృప యీఁతో మోఁతో
[12-340

ఈఁదించు

నినుపై శ్రీవెంకటేశ నీదాసుల నంటదు
యెనసి పరులనై తే యీఁదించీని మాయ
[11-11

ఈచవోయిన కాళ్లు

తప్పకన్నును బట్టతల గూనిపీఁపు
పుప్పిగోళ్లును నీచవోయిన కాళ్లు
[ప. యో. వి. 4-754

ఈటాడు

ఈటాడఁ దిరువేంకటేశుఁ గన కిన్నాళ్లు
కోటకొమ్మల కెగసి గుంపించ వలసె
[11-2-27

ఈటు

మాట వొడఁబడికైతే మనసులుగరఁగును
యీటుకుఁ బెనఁగితేను యిచ్చకమౌను
[14-86

వాటమై వరతవచ్చె వనిత కోరికలు
యీటువెట్టుకొన నేను యెవ్వరిఁబోలుదును
[14-121

తేటలుగా నీ నిజాలే తెలిసేఁ జెలులకెల్ల
యీటుతోడి కుచ్చితాలు యీఁకనేలయ్యా
[14-157

యేఁటవెట్టి శ్రీవెంకటేశుఁ డిదె
నిన్నుఁ గూడి
యీటుగానే మన్నించె నీఁక నెదురేదే
[14-169

నీటముంచు పాలముంచు నీ చిత్త మీఁకను
యీటున నీ పతి భావ మిది గలది
[15-39

నాటకపు నవ్వులే నవ్వి నాతో వేగించఁగ
తాఁటలుఁ దూటలు కాక తాపము మారీనా
కూటము గలిగెనంటా
కోరిన సంతోషముతో
యీటున నుండినదెల్లా నిందుకొరకా
[17-366

మాఁట నీతో నాడితిని మనసు దెలిసితిని
యేఁటికి నన్నుఁ బిలిచేవేరా నీవు
యీటుతో బెండ్లాడితివి యిట్టి నేసవెట్టితివి
వాఁటమాయె వలపులు వద్దనేనుందానను
[17-377

చీటికి మాటికిఁ దొల్లి చేసన్నకె వచ్చేవాఁడ
నీటున రాజసాన నీవెవ్వరి గైకొనవు
[17-386

ఈటున శ్రీవెంకటేశుఁ డింతలో
విచ్చేసి కూడె
పాటించి తా నేమనీనె పంతము లీడేరెనూ
[17-439

తేటలఁ గతలు చెప్పి దిష్టపు మన్నన లిచ్చి
యీటునఁ గోపముదీర్చె నిదివో విభుఁడు
[17-500

[వ్యర్థము, శూన్యము అని శ.ర.లో అర్థాలు. ప్రయోగాలు ఇవ్వలేదు. సూ. ని. ఇవే అనువదించారు. అర్థం చిత్యం]

ఈటుకు చేయు

నాటకపు తొంటివారు నడచిన మార్గమని
యీటుకుఁ జేసేఁగాక యిందేమి గలదు
[6-74

ఈటువెట్టు
పాపెల్లా నొక్కచో నుండు
భాగ్యమొక్కచో నుండు
యీటువెట్టి పెద్దతనా లెంచఁబనిలేదు
[6-182

ఈటువెట్టి శ్రీవేంకటేశుఁడిదెనిన్నుఁగూడె
మాఁటు దానవా నీకు మతకము లేఁటికే
[14-76

ఈటువెట్టుకొను
ఏఁటిశయ్య మాఁటలు యింకా
తాఁటతూఁటలు
యీటువెట్టుకొని నిన్ను నేమనేమునేము
[15-233

ఈడగిలఁబడు
వోడుపోయినట్టి వుంగిటి బతుకుల
యీడగిలఁబడే మేమొకో [16-5

ఈడుకు చేయు
బేడిదపుఁ బెద్దలెల్లాఁ బెట్టిన తిట్టములంటా
యీడుకుఁ జేసేఁగాక యిందేమి గలదు
[6-74

ఈడుకు నీడు
చేచేతఁ బెనఁగకురే సిసినట్టి సేయనీరే
యేచి నేనే నేవనేనే నీడుకు నీడు
[17-168

ఈడు తోడు
తొయ్యలికిఁజేసన్నఁ దోరణపుఁజిగురాయ
యెయ్యెడఁదొయ్యలి మోహ మీడుదోడాయ
[15-24

ఈడుజోడు
యీడుజోడు గూడుక మీరిద్దరు
బదుకరయ్య
యేడ సుద్ది మిమ్ము నేము యెరవు నేనేమా
[15-298

ఈడుజోడగు
కొంచిపెనఁగినమేను గొబ్బునఁగూడినమేను
యెంచఁగ నిదియె కదా యీడుజోడాయ
[14-253

ఈడు జోడాడు
సురగిరితో నీడుజోడాడు హేమ
గిరి శేఖరంబు నిక్షేపంబు నేసి
[ప. యో. వి. 2-787

ఈడువడు
నీడలనింతా నీ రూపములనె
యీడువడని తెలివియ్యఁగదే
[11-146

ఈడువెట్టు
చక్కని కన్నుల సూర్యచంద్రులుగాఁ
గలవాడు
యెక్కడుగాకిందరిలో నీడువెట్టేదా
[9-56

యీడనె శ్రీవేంకటేశ యెనసితి నిదె నేను
యీడువెట్టి మెరయించు మిన్నిటా నీవు
[14-262

యేల మాతో నీడువెట్టే వెవ్వరినైనా
గాలి ముడియగట్టితే గట్టిపడీనా
[18-388

ఈడువెట్టుకొను
యేడకీడ నాగుణ మెఱఁగనివాఁడవా
యీడువెట్టుకొనేనంటే నెలతదాన నేను
[18-191

ఈడెఱుఁగు
ఈడెఱుఁగక వెంకటేశుఁడ నినుఁ గొని
యాడుట యది నా యపరాధము
[5-174

ఈడేరు
వీడని తలఁపుతో శ్రీవేంకటనాథునిఁగొల్చి
యీడేరి బదుకుఁబె యెన్నికింతె కాకా
[16-35

ఈడేర్చు
విత్తొకటి వెట్టితేను వేరొకటి మొలచునా
యెత్తిన శ్రీహరి నీవే యీడేర్చవయ్యా
[9-189

ఈతల [ఇవతల]
ఆతఁడె నామీఁది ఐత్తిఅవునట యిఁకనీవు
యీతల వెంగెముఁలాడి యేమిసేనేవు
[17–353

ఈతల ఆతల
యీతల నాతల నేనెవ్వరి నేమనలేను
చేతనుఁడ నింతే నేను చిక్కి–న వేమెఱుఁగ
[9–248

ఈతలికి
ఘాతలఁ దానొక్క–ఁడే లంక
సాధించి వార్ధిదాఁటి
యీతలికి వచ్చినాఁడు ఇదివో వాఁడే
[11–206

ఈదగాలి
అలజడి చేతఁబాయనె యీదగాలి
యలజడి చేతఁ దా నంచంద వొణఁకి
[ప. యో. వి. 4–611

ఈనము
మున్ను నీకరణి సొమ్ములును వస్తువులు
నెన్ని గైకొనినారొ యీనంబు లనుచు
[ప. యో. వి. 4–1196

ఈని [తద్ధర్మార్థక క్రియాప్రత్యయం]
అప్పటి నన్నె కొసరీనది వో అపె
నెప్పున నన్ని పనులు నీకె తెలుసును
[15–223

నినుపై శ్రీవేంకటేశ నీ దాసుల నంటదు
యెనసి పరులనై తే యీఁదించీని యాయ
[11–11

ఈపారు
యీపారి నేనై తే నిహపరాలకుఁ జిక్కి–
పై ఘాతలేమిగానఁ బాలించ వో గురుఁడా
[9–153

ఈరసపు పగ
శౌరి నీ చక్రము నా భుజము మీఁద
నుండఁగాను
యీరసపుఁ బగలేదు యెదురూ లేదు
[9–242

ఈరసము
యీరీతి శ్రీవెంకటేశ యిటునన్నుఁ గూడితివి
యీరసము మానెఁబాయకిఁక నుండేనేను
[13–255

ఆరజాన నాపె నీకు ఆకు మడుపిచ్చియిచ్చి
యీరసానఁ గోపగించె నేఁటికో గాని
[17–205

ఈరికె లెత్తు
చెలి చెమటలనాని చిత్తములో వలపులు
పులకలై మొలచెను బుజ కలిగె
యెలమి కోరికలై యీరికె లెత్తెనవే
బలుపంట లిఁక నీ భాగ్యము కొలదయ్యా
[17–442

ఈరుచు
శిరసునెరులునీవుచిక్కు–ఁడియ్యగావిభుఁడు
కరఁగి నీమోము చూచి కగ్గీరుపఁగా
[15–278

ఈల కరచు
గాలపుఁ జిక్కుల కర్మపు తొడసుల
యీల కరచే మేమొకో [16–5

ఈలకొను
యీలకొని మాయామృగ మెమ్ముల
నొరసినమ్ము
రాలించె నుత్తర గోపురముపై గొడుగులు
[8–133

యీలకొన్న యెముకల యింటిలో
కాఁపురమింతే
యేలమాయ వెంటబెట్టేవేమి గద్దు నీకును
[9–45

ఈసడము
లాసిన శ్రీవెంకటేశులాగుల్లఁగనుఁగొని
యీసడము దీర వుర మెక్క–నై తినా
[15–32

ఈహా
ఈహా శ్రీహరిఁగంటే యింతలేదుగా వట్టి
దాహపుటాసల వెట్టిదవ్వు టింతే కాకా
[6–69

ఉ

ఉంకువ

గబ్బి బొమ జంకెనలు కళల మేనుంకువలు
అబ్బెను నేఁడు నీకు నంగనవల్ల
[14–58

అంకెల రతుల గెలిచె నలమేలుమంగ దన
లంకెలనుఁ గూడి నిను లాలించెను
వుంకువలు శ్రీవెంకటో త్తముఁడనీకొసఁగె
యింకా నిట్ల మీకు నిద్దరికె తగును
[15–290

ఇంకెల బొమ్మల జరసేనని సతి
అంకెల నినుఁగని అరమఱచె
సంకెలేని నీ చాయలలోనె
వుంకువ నీ వెట్లుండితివో
[15–188

ఇంకాఁ బెనఁగనేల యింతచాలదా
ఉంకువగా నింతపని కోరిచిన దాననా
[17–276

మంకులుదీరినాఁ దీరీ మాటలూఁకొనేవు
సుమ్మీ
వుంకువగా రాతిరింటి వొట్లకును
[17–434

ఉంకువలిచ్చు

వొల్లనే చేతులు చాఁచి వుడివోని వలపులు
చల్లి వుంకువ లిచ్చేవు చతురుఁడవు
[14–148

ఉంగిటి

కొంగువట్టి విచ్చెదనీవు కొలఁదిమీరేను నేను
వుంగిటాయ సరసము లుండవయ్య
[17–142

ఉంగిటఁ గలుగు

కుంగేటి భోగములకుఁ గొనచింత
వుంగిటఁ గలిగె మాకు నోహో యీచింత
[10–48

ఉంగిటి

సంగడి నేనే నిన్ను సాదించ నేరక
వుంగిటి మొగమోటాన నుండితిఁగాని
[15–194

చెంగట నిందరిలోన సిగ్గుపడి వుందానను
వుంగిటి దీరనివేళ నూరడించవలదా
[17–87

కొంగువట్టితియ్యగాను కోమలిమేనుమరచి
వుంగిటి నీ మేనిమీద నొరగున్నదా
[17–300

కొంగువట్టి తీసే నిన్ను కొమ్మదానె
యిందు వచ్చి
వుంగిటిఁ జిన్నఁబోయి వున్నాడవంటా
[17–392

ఉంగిటి బతుకు

ఓడుపోయినట్టి వుంగిటి బతుకుల
యీడగిలఁబడే మేమొకో
[16–5

ఉంగిలి

కొంగుపట్టితియ్యకుర కూచున్నదానినన్ను
వుంగిటి నే రానోప నొళ్లు నొచ్చిని
[17–265

ఉంచము

మించు జక్కవలు తీఁగెమీఁద
వాలి వుండఁగాను
అంచెల నీ రమణుఁడు అది చూచి
వుంచానఁబయ్యెద జార నొగివిరులగోసెటి
చంచని తాలేచివచ్చి సరి గాఁగిలించెను
[15–67

వుంచపు గోరితాఁకులె వుంకువ సొమ్ములు
ముంచిన పలు సోఁకులె ముయ్యికిములు
[15–129

ంచెల సీ వానలేఁగా అచ్చి విని
చొక్కుకొంటా
ంచముతో సారెసారె నూఁకొసుఁబెమేలు
[17–84

ఉంటువిల్లు
ఉవిద చన్నులు నీవు వుంటవింట వేసితేను
తవిలి పూబంతిఁ గొప్పు తరుణి వేసె
[13–124

ఉంటు వింటువేయు
ఒంటినున్న నవ్వ వచ్చీ నో యమ్మా
వుంటవింట వేయుమనీ నో యమ్మా
[17–170

ఉండబట్టుకొను
అంది వుండఁబట్టకుంటే
ఆతని నిన్ను గూర్చినా
నుందరి మరునికే మొరవెట్టవే
[13–252

ఉండినట్టే ఉండు
యెడనెడఁజేఁదుగాదు యింతలోనేతీపుగాదు
వొడలితోడవే యివి వుండినట్టె వుండును
[9–252

ఉంబళి
యెంచి నడచే కాలమే యిందరికి నుంబళి
తెంచి యెచ్చుకుందు లిందుఁ దెలుప
నేమున్నది [7–76

జ్ఞానమే మాకు ధనము సర్వవేదములు
పూనిన వైరాగ్యమే వుంబళి మాకు
[8–63

ఉంబళ్లు ఊళ్లు
పంచిన భూకాంతపతిఁ బాయకసేవించరో
వుంబళ్ల ఊళ్లనిచ్చే వున్నతుఁడు నతఁడె
[10–238

ఉక్కుఁబట్టు
వుక్కుఁబటి కట్టిమీఁద నునిచి రోలుదీసే
బొక్కిలా నెందున్నాఁడో చొవ్వయిదే
కంటిమి
[6–166

ఉక్కిపోవు
ఆనకమై నవ్వవేమె అంగన నీనగవుది
వూని నీకు త్తికెలోన వుక్కిపోవుఁ జూమ్మి
[15–26

ఉక్కిస కూడు
వుమురఁబెట్టఁగనచ్చి వుక్కిస కూడయేమి
తమకము చెల్లఁబెచ్చి దగ్గరి రమ్మనవే
[14–57

ఉక్కుమీరు
చక్కనివాఁడవు మరి చంద్ర సూర్య
నేత్రుఁడవు
వుక్కుమీరి నీవెట్లా నుండినా నమరును
[8–202

చుక్కలు మొలపూసలు సూదులవాఁడి
రోమాలు
వుక్కుమీరెఁ జూడరమ్మ వుగ్ర
హనుమంతుఁడు
[10–85

నిక్కి కలశాపురిని నిండి శ్రీ వెంకటాద్రిని
వుక్కుమీరి హరిఁగొల్చి వున్నాఁడవట
వెడుకల
[10–141

గక్కున నహోబలాన శంబములోన వెడలి
వుక్కుమీరి హిరణ్యుని నొడిసిపట్టి
[10–162

వొక్కొక్క రోమకూపాన నొగి
బ్రహ్మాండకోట్లు
ఉక్కుమీరి భరించక ఉన్నాఁడవట
[7–96

ఉగము దివ్వు
ఊరు దిప్పినట్టి యాన వుగము
దిప్పిన యాస
చేరవచ్చి దైన్య మందించిన యాస
[11–161

ఉగ్గువలేని ప్రసాదము
యెగ్గులేదు తగ్గులేదు యిఁక సీదాసులలోన
వుగ్గువలేని ప్రసాద మూనినది వొడల
[9–171

ఉగ్గువెట్టు
పాపపుణ్యము లొల్లక వరగ నాకెట్టువచ్చు
తేపఁ దల్లి వుగ్గువెట్టఁ దినకుండ వచ్చునా
[10–248

ఉచితము సలువు
అసవృళ రత్న ధనాది వస్తువులు
నాసగి తక్కినయట్టి యుచితములసలిపి
[ప. యో. వి. 3–2139

ఉచ్చిష్టపు దిడ్డు
తనువిది మలమూత్రంబుల దాకొని
యుండిన పట్టము
దినదినము వుచ్చిష్టపు దిడ్డిం దూరెదము
[9–51

ఉట్టిగొట్టు
అనుక కోలల నంది యంది కొట్టి
తేనెవుట్టి (?) గొట్టి దేవకి సుతుఁడు
[8–149

ఉట్టిపడు
అట్టేశ్రీవెంకటేశ నీవంతరంగుఁడవుహరి
వుట్టిపడి కానకున్న వొచ్చము దేహికిహరి
[5–245

వుట్టిన భ్రమవంటిది పొదిగిన మచ్చరము
వుట్టిపడి నోరూరించు నూరకే ప్రాణులను
[6–211

వుట్టిపడీ మానుషము వొకనాటికొకనాఁడు
పట్టి కాంతుల యెదుట భంగపడే మిదివో
[8–248

అట్టి శ్రీవేంకటేశుఁడ వంతరంగుఁడవు
హరి
వుట్టివడి కానకున్న వొచ్చెము దేహికిహరి
[9–80

తొట్టిన పెంజెమటలతోడనె బుసకొట్టులా
వుట్టిపడీఁజూడరమ్మ వుగ్రహానుమంతుఁడు
[10–85

ఉట్టిలేక ఱోగు
వొగ్గిన సిగ్గులతోడ నుట్టిలేక వూఁగేవారి
అగ్గలపు టాసల వుయ్యల లూఁచేవా
[17–523

ఉట్లపండు
పైకొనిచూడరో వుట్లపండుట నేఁడు
ఆకడ గొల్లెతలకు నానందము నేఁడు
[8–161

ఉట్లు గొట్టు
బాలులతో వీధులలోఁ బారాడువాఁడు
కోలలెత్తుక వుట్లు గొట్టేఁ జుండి
[5–159

కోలలుచాఁచి వుట్లు గొట్టఁగాఁ బాలుఁబెరుగు
కాలువలు గట్టి పారెఁ గదవమ్మ
[10–161

ఉడిబడు
వుడిబడి కోర్కెలు నొక సంసారము
బడిబడియాసలఁ బరగీని
[7–270

ఉడివోయు
ఉడివోసి పెనుమంట లుడువీధి గెంట
నడిదంబు రుళిపించి హారులఁ జిక్కాడి
[ప. యో. వి. 6–409

ఉడివోవు
వుడుగ కన్నిటిలోన నుండుటయులేదు నీ
వుడివోయి యందుండ కుండుటయు లేదు
[5–173

ఒకటఁ గళాపూర్తి కొనరి యుండువట
ఒకట నిష్కళుఁడవై వుడివోవట
[11–3

వుడివోని పక్షియై వుండనైనా వచ్చుఁగాక
విడువ కెవ్వరినైనా వేఁడవచ్చునా
[5–222

వుడివోక వనములో వొప్పైన విరులు నే
ముడిచివేసి నంతనే ముట్టరా దాయను
[6-80

వుడివోవురాఁగరాఁగానున్నతకర్మఫలాలు
వుడివోదు దేవునిపై నొనరుభక్తి
[7-8

వుడివోఁగల దెన్నఁడు వుడివోఁ గలిగినదే
కడగడనే తిరుగు కర్మమార్గము
[7-247

తడవి శ్రీవెంకటేశు దానులఁ దప్పించి
వుడివోని జీవులకు నుపదేశించేరు
[8-13

వుడివోవు కోరికలు వొదుగదు కోపము
కడఁదాకా నీ మహిమ కాదనరాదు
[8-200

వుడివోదే కాలము వొకతతి రావద్దు (?)
చెడని శ్రీహరిభక్తి చెట్టుకట్టితేను
[8-230

చూడఁజూడఁ గొత్తలాయ
చుట్టమొకఁడు లేఁడాయ
వీఁడుబట్టుఅలుచాయ వేడుకలుడివోయను
[5-128

ఉడుబడి
చెమ్మఁజెమటలతోడ చేసన్న నేనేనబల
వమ్మి మాకు నుడుబడి పనులు చెప్పేవు
[13-251

ఉడుమండలము మోయు
ఉడుమండలము మోవనున్నతిఁబెరిగినాఁడు
బెడితపు మేనితోడఁ బెనుహనుమంతుఁడు
[11-198

ఉద్ధ గచ్చకాయలు
వుపటునఁ బారిపారి వుద్ధగచ్చకాయ లాడే
ముదము వొలఁకఁగాను ముద్దుకృష్ణుఁడు
[10-172

ఉత్తర గోపురముపై గొడగులు
యీలకొని మాయామృగ మెమ్ముల
నొరసినమ్ము
రాలించె నుత్తర గోపురముపై గొడగులు
[8-133

ఉత్తరాలాడు
నీడనున్న రమణుని నిందలింద రాఁగాను
యీడ నీ వుత్తరాలాడ కెందువోతివే
[14-136

ఉత్సవబేరము
అతులితంబగు భక్తి నా రమాపతికి
నతని యుత్సవబేరమై ప్రకాశించు
[ప. యో. వి. 5-396

ఉదిలి తొలగు
ఇదె చిక్కితివిఁక నెందువోయెదవు
వుదిలి తొలగరా దొహో నీవు
[9-108

ఉదుటులాడు
సిగ్గువడ బుద్ధిగాదు నేవకురాలఁ గనక
వొగ్గి నీవెంత పచ్చిగ నుదుటులాడినను
[18-322

ఉద్దండీఁడు
పొద్దువోదా తనకేమి పోరువెట్టి వేగి లేచి
ఉద్దండీఁడు తనకేమి వూరకుండ బట్టదా
[17-160

పెద్దచేసెనంటానె పెనగొనవచ్చునా
వుద్దండీఁ డీతని మేనివొరపు లరయకా
[17-507

ఉద్దగళలు.
కూలిన తలలును గుట్టపు దొక్కులు
నేలపై బారిన నెత్తురులు
వోలిఁ జూడుఁడిదె వుద్దగళలీ రణ
కేలిని విష్వక్సేనుఁడు గెలిచె
[6-108

ఉద్దము
వుద్దాలువెట్టేయాపె వూడిగము సేయగాను
వొద్దఁ గూచుండు మనుచు వొడివట్టేవు
[13–171

ఉద్దవిడు
వుద్దవిడి లంకచొచ్చి వుంగరము సీతకిచ్చి
అద్దివో రాము మెప్పించె హనుమంతుఁడు
[10–272

ఉద్దువుద్దులగు
నిద్దురలో తెలివంటా నీడలోని యెండంటా
వుద్దువుద్దులై లేని వొద్దిక నున్నారము
[11–3–7

ఉద్యోగము
పడఁతులు సేసినట్టి భాగ్యము కొద్ది
వుడివోనియట్టియెన్నో వుద్యోగాలవాఁడవూ
[14–256

ఉనికిమనికిసేయు
కొనమొదలైనవాఁడు గురిదానైనవాఁడు
వునికిమనికి సేయ కూరకుండేనా
[6–119

ఉనుచు
వుడివోక తారుమారై వునిచిన వుంగరాలు
[14–278

ఉనుపు చేఁతలు
పెనగుచు నీ విట్టి ప్రియములు నెరపేవు
వునుపుఁ జేఁతల వూటుకూరి చెన్నరాయి
[16–24

ఉనువగు
కనక మిత్తడితోడ కలయ సరిఁదూచితే
ఉనువవునా అది దోషమవుఁ గాక
[6–17

ఉన్నతి అంతరంగము
విన్నపాల కెవ్వరికి వేళగాదు
వున్నతినంతరంగాన నున్నాఁడు దేవుఁడూ
[15–93

ఉపకారపు చుట్టము
చిరజీవి యీతఁడా జితేంద్రియుఁడితఁడా
సురుల కుపకారపు చుట్ట మీతఁడా
[6–223

ఉపజిహ్వ
వున్నతి నీకడకు రాకున్న కొల్ల మరగాల్ల
సన్నుతినేయని జిహ్వ సరి నుపజిహ్వ
[7–216

ఉపమ
ఉపమల నేనార్జించిన ఉన్నతధనంబు నీవు
తపము నేయఁగాఁగలిగెడు తత్ఫలంబునీవు
[7–106

అపరిమిత దురితాలైనవి యే
ఉపమచేత నన్నుద్ధరించెదవయ్య
[5–17

ఉపమ గెలిచెననే యొరుఁ జెఱుచుటయి
వివరీతపు గుణ విధ మొక రోతా
[5–26

ఉపారము
దిందుపడ నుపారము దేవరకుఁజూపినట్టు
ముంచరనన్నియుఁబెట్టి మొక్కేదెచాలును
[16–53

ఉపారమిచ్చు
దప్పిగొంటివని నీకు గప్పుర ముపారమిచ్చి
ముప్పిరి నీ విరహానను వెంకటేశ
నిప్పనుచు భ్రమసితిరా
[13–223

ఉప్పటించు
తప్పక చూచితిఁగాక తడవితినా నిన్ను
వుప్పటించి యంతేసి మమ్మొరసేవే
[17–1+8

ఉప్పడమగు
ఉప్పడమయి దేహమనే వూరఁబెద్ద చావడి
ఉప్పతిల్లి దేహి కొలువున్నపుడు
[6–124

ఉప్పతించు
నారుకొన నెన్నికంకణాలు దీఁగట్టుకొనినా
వూరివారి కేమిటికే వుప్పతించసు
[13–152

ఉప్పతిల్లు సంపద
యిప్పటికిఁగలపాటి యెంత పేదయినామేలు
వుప్పతిల్లు సంపద నాకుండినా మేలు
[8–15

ఉప్పరములు మాను
ఉప్పరములు మానియైన నుండలేదు
లోకమందు
నిప్పుడైన నీ విహారమిట్ల నాయెను
[5–67

ఉప్పరా లెగయు
యెప్పటి కెప్పటి సుద్దులేమోయి నీపై
నుప్పరా లెగసీఁ జన్నులేమోయి
[13–250

ఉప్పరిగె
అదివో యుప్పరిగెపై నాకుమడిచి నీపీఁగా
వదనాన నందుకొనే వడినెంత వలపో
[4–2

ఉప్పవడమగు
ఉప్పవడము గావయ్యా
ఉయ్యాల మంచముమీఁద
గొప్పగొప్ప కన్నుల గోవిందరాజా
[4–102

ఉప్పవడము
ఉప్పవడము గాకున్నా రించఱు
యెప్పుడురేయి నీ కెప్పుడు పగలు
[5–90

దప్పిదేరుతనమోముఁ దమ్మిలోడనిదెపీఁడె
వుప్పవడముగఁ బాదాలొత్తరమ్మా
[12–337

ఉప్పునీరును జొచ్చియుండు
ఉప్పునీరును జొచ్చియున్నట్టి మనుజుఁ
ఉప్పరో లోనుగా కతఁడేల యుండు
[ప. యో. వి. 4–431

ఉబ్బడఁచు
పట్టరాని జవ్వనము పరసిపోతే ముదిమి
నెట్టుకొని వుబ్బడఁచీ నీ మాయ
[16–180

ఉబ్బు-సగ్గు
వుక్కున గర్వించి యుబ్బుదు సగ్గుదు
కక్కసమైనది కడగనరాదు
[10–293

ఉబ్బు-సగ్గులు
నెలవై వుబ్బుసగ్గులేనిచ్చటఁబోటునుఁబాటు
బలువైన యానే బడబాగ్ని
[6–56

యేతుల వుబ్బుసగ్గులా
యిలమీఁదనాతనికి
చైతన్యమొప్పదితఁడు సింగారవిభుడు
[8–114

ఉబ్బలిక త్తె
గుబ్బలునీసారెలంటాఁగూడి పట్టేవొనంతే
వుబ్బలిక త్తెయనుచు నుప్పటించరా
[18–399

ఉబ్బుఁగవణములు
వుడివోని యాసలే వుబ్బుఁగవణములై
విడువదు మతికేటి విచారమో
[11–75

ఉబ్బు మాను
నిత్తెము వేనీళ్లఁ గడిగినాను
మత్తిలి వుబ్బు మానదేలయ్యా
[5–160

ఉమినాకే చవుతాలు
వోయయ్యయిదియెల్లావుమినాఁకేచవుతాలు
చాయల శ్రీవేంకటేశ శరణను జీవుఁడా
[6–157

ఉమురఁబెట్టు

వుమురఁబెట్టఁగనట్టి వుక్కినకూడా యేమి
తమకము చెల్లఁబెట్టి దగ్గరి రమ్మనవే
[14–57

ఉమురు వెన్నెల

వుమురు వెన్నెలకుఁగా కూహింతు
నిన్ను బైకొన
భ్రమసి నీవే నేనని భావించి వూరకుందు
[18–190

ఉమ్మగింత

కమ్మని నీమేనితావికానుకియ్యగానియ్యవే
వుమ్మగింత చల్లెడి నీ వూరుపులకు
[12–220

ఉమ్మగిలు

యెన్నాళ్ళ పాపమొకో యెడతెగగ నాలోన
వున్నతపుఁ గోపమై వుమ్మగిలీని
[6–105

సడిఁబెట్టి సారెసారె సరసమాడుటకంటే
వుడివోని బత్తితోడ నుమ్మగిలుచే మేలు
[18–109

ఉమ్మచెమటలు

వుమ్మచెమటలఁ దోగె నువిదకాఁకలరాఁగె
యిమ్ముల నన్నీకడకంపె నెఱఁగమరి
[17–312

ఉమ్మడి

చిమ్ముచుఁ గొసరఁగాని చేతులు నీపైఁజాచి
ఉమ్మడి నా గోరికొన లొడలెల్లనింతును
[13–26

ఉమ్మిడి

నెమ్మదినిసింహమే నెన్నడుమైవుండఁగాన
వుమ్మడి నాకసముతో వుపమేఁటికే
[13–166

ఉరుటు

గురుమంత్రము నేర్తుమా
గోవిందుఁ డితని నామ
ముర మై లోకాలనెల్ల నుండఁగా గాక
[10–111

ఉరుటుగాఁ జూడరంటా నువిదనేల
జంకించేవు
శిరసు వంచఁగవద్దా చిన్నదానికి
[13–91

ఉరుటునాయఁడు

రొమ్మునఁబొసగల వురుటు నాయఁడంటానే
బిమ్మరపోవుచు మాపై నొరగేవు
[14–194

[ఈమాట 'బలుదొర' కోవలోనిది. ఈ సంకీర్తన తొలిచరణంలో దానినివాడారు.]

ఉరుత మెచ్చు

నీకుఁ దొల్లే యలవాటు నిరుహేతుకపుదయ
జోక నురుతమెచ్చిన సులభుఁడవేకా
[9–162

ఉర్వికి మింటికి నొక్కటుఁ బెరుగు

ఉర్వికి మింటికి నొక్కటఁ బెరిగిన
సార్వభౌమునకు శరణ్యము
[11–81

ఉఱక

మఱియుసురతపుఁజెమటలుజొబ్బిలఁగాను
వుఱక నాపైఁ బూనేవు వుద్దండాల వోరి
[17–373

ఉఱట్లుగొను

వెఱచి బ్రహ్మాదులు వేదమంత్రములో
వుఱట్లు గొనియాడేరో చక్రమ్మా
[5–125

ఉల్లూఁతలూఁచు

తమకముగడురేఁచు తలపు ఉల్లూతలూఁచు
నిమిష మూరకుండదు నీ మాయ
[9–251

ఉలిపచ్చి

ఉలిపచ్చియై యుండ నొకయింత యూరి
పలకెక్కి గుగ్గిలపదునుగా నిచ్చి
[ప. యో. వి. 4–77

వులిపచ్చినవ్వులతోవున్నాఁడవందుకు నీవు
యెలమి నీమనసాపె యెటులా నెరిగెనో
[16–116

ఉలివచ్చి
ఆలగి రాకుండఁగాను ఆనలెపెట్టెఁగాక
చెలి నిన్ను దిట్టితే చెల్లదా నేఁడు
వులివచ్చిసిగ్గుతోడ నూరకున్ననుండెఁగాక
చలివాయఁ జెనకితే జంకించేవా నీవు
[15–145

యెలమి జివ్వనమున నెదిగి
వులివచ్చి గోరు మోప కొదిగీ నడివో
[14–68

నెలవికి నవ్వువచ్చె చేరి నీతోమాటాఁడగ
వులివచ్చి సాము నీతో నోపమయ్యా
[15–55

వులివచ్చి విరహాన నుడుకుతా నుండేవారి
వలపుల యెండలనే వడచల్లేవా
[17–523

ఉలివెచ్చ
వొగిఁబన్నీరు చల్లితే వులివెచ్చ దోఁచెఁగా
నగినగి ఆపె నీతో నాలిసేయఁగా
[17–48

ఉలుకుట్టుఁ జేఁతలు
వులుకుట్టుఁ జేఁతలకు నుస్సురంటా
నున్న నాతో
యెలయించి నవ్వు నవ్వేవేఁ నీవు
[17–384

ఉబుగులిగెత్తు
వలపుపచారాల వనె తము
వులు గులిగెత్తఁగాను వోదువువా నీవు
[14–133

ఉలుపాపట్టు
వడఁతి పయ్యెదలోని పాలిండ్లు నీకు నిచ్చె
విడిదలసేసె నిందు విచ్చేయవయ్యా
వుడివోని వలపుల వులుపా వట్టిన దిదె
వెడఁగుఁదనా లేఁటికి విచ్చేయవయ్యా
[14–21

ఉల్లిపు బంఘువుఁడు
తల్లియై పోషించు తండ్రియై రక్షించు
వుల్లిపు బంధుఁవుఁడై వొడలరయ
[7–183

ఉవ్వాబు
జవ్వాది మెఱుఁగు హస్తముల డాలించి
యువ్వాబుగా నూర్పు లోసరింపుచును
[ప. యో. వి. 3–1219

ఉవ్విళ్లూరు
పువ్వులదండలు యిరుబుజాలపై వేసుకొని
ఉవ్విళ్లూరగొలువై వున్నాఁడు దేవుఁడు
[11–229

రవ్వగాఁగూడె శ్రీవెంకటరాయఁడిదిచాలదా
వువ్విళ్లూర నన్ననేయ వొద్ద నిచ్చేవలెనా
[14–138

నివ్వటిల్ల నీ నవ్వు నేఁడె నాతో వలెనా
వువ్విళ్లూర రేపు గొంత వుండనీరాదా
[17–499

ఉసికొలుపు
కదుముక వచ్చేటి బలురోగపుఁ
గుక్కల నునికొలిపి
వదలక ముదినిన ముదిమే వాకట్టుగఁగట్టి
[5–201

ఉసురుగొను
ఉగ్గున రేవల్లె వుసురుగొనేటి వాని
దగ్గరి తమకాన దడవీనయో
[12–260

ఉసురుతోడి సుఖము
వుసురుతోడి సుఖము వుండినపాఁచేచాలు
కొసరి జన్మము లింకాఁ గోరనోపనేల
[8–7

ఉసురు మానై పుట్టు
వుసురు మానైపుట్టి వుండనైన వచ్చుగాక
విసువక పీరి వారి వేసరించ వచ్చునా
[5–222

ఉసురెక్కఁ

ఉసురెక్కెఁగదె దీని యొరపు నూరుపుల
పొసఁగి వేంకటపతి పొందు దెలిపెడిని
[4–13

ఉసురై వుండు

పొసగి లోకములెల్లఁ బూర్ణుఁడవైన నీవు
వుసురై నాలోన నీ వుండు చెంత
[7–217

ఉస్సురను

దప్పము చెడినవాని తరుణీ కౌఁగిటఁజేతి
అప్పటప్పటికి నుస్సురనిన యట్టు
[5–143

ఉస్సురస్సురను

తిక్కఁపట్టి నాకునాకే దేవతలకెల్లామొక్కఁ
వొక్కరి వాఁడగాకుందు
వుస్సు రనుకొంటాను
[8–98

లెస్సబుద్ధి చెప్పరే లేమ లిందరుఁగూడి
వుస్సురస్సు రనఁగానె వొద్దికి నేఁబోదునా
[17–274

ఊ

ఊఁకు

వచ్చినవూఁకున నిన్నువడి దమకింతుఁగాని
యిచ్చకురాలనే నీకు నిటు నేను
[15–296

ఊఁకొను -

అండఁబేరుకొంట నాది
అందుకు నూకొంట నీది
దండియైన దేవదేవోత్తముఁడవు గాన
[7–199

ఊఁచి విడుచు

తూచిన నిరుదెస దుఃఖసుఖంబులు
వూఁచి విడుచుఁ వోపిన తెలివి
[9–50

ఊటచెలమ

కందువ శ్రీవెంకటేశ కరుణించవయ్య
యింక
పొంది వూటచెలమాయఁ బుట్టగులసివము
[11–122

ఊటెత్తు

చినుకుచు జడివట్టి చెమటలవాన
చనుగొండ లూటెత్తె జాలువారంగ
[ఉ. కీ. 557

ఊడించు

గరిమఁగర్మబంధాలు గట్టినతాళ్లు వూడించ
నిరతిఁగలదుగా నీ భక్తి నాకు
[ ]

ఊడిగేలవారు

పూని వూడిగేలవారు పొంచి వాకిటనుండిరి
మేనులు సోఁకిన రతిమీఁద నేమెరఁగము
[15–278

ఊడిపడ్డవాఁడు

యెంచనేలమమ్ము నీవు యిలజాణలలోనెల్లా
అంచె నూడి పడ్డవాఁడవంత మాతోవలెనా
[17–510

ఊడుచు

అభయ మభయము శ్రీయాదినారాయణ
ఉభయకర్మము నాకు నూడుచుట కొరకు
[11–121

ఉరియై తగులుఁ గర్మమూడిచితే నూడును
ఇరవైన హరిమాయ లెలయింపుచున్నవి
[11–179

ఊతగొను

వుండినీశరణమను వూతగొని యొక్కతిని
కొండలప్ప నీవనేటి కొన ఫలము కొరకు
[10–200

ఊదర బలసినట్లు

పరదేశి పట్టణమున పదుగురు నేగురుఁ
గూడుక
తరఁగఁగవరిచెడ నూదరబలసినయట్లాయ
[11–3–6

ఊదితే పోవు

నేదదేరే చనవులు చిత్తమునఁ దగిలితే
దూదే వయసేమి వూదితేఁబోను
[16–74

ఊను—ను

[కూడా, సైతం అనే అర్థంలో మాట చివర వచ్చేది]

మక్కువ నాపైఁజల్లి మన్ననలు నించితివి
యెక్కడి సుద్దులు నీకు నేమి చెప్పేము
చెక్కులూనుఁ బులకించె చేతులిచ్చి
చెమరించె
వెక్కసానని నిన్ను వెంగమాడ నేఁటికే
[15–234

దొడ్డవాఁడ వౌదువు దొరావూను నవుదువు
[15–240

ఊఁరఁగల కర్మములు

సారెసారెఁజిచ్చిచచ్చి జననమునొందేదెల్లా
వూరఁగల కర్మము లొగిఁజేయుట
[9–271

ఊరఁజుట్టము

ఊరఁజుట్టపు శ్రీవెంకటోత్తముడైన వానికి
యేరీతిఁ దమిరేగి నేమి చెప్పేవే
[13–241

ఊరఁబంచుకొను

వొకని రతిసుఖమంటి యిందఱును
వొనరఁ బొందవలదా
వొకని దుఃఖ మందఱు వూరఁ
బంచుకో వలదా
[7–19

ఊరఁబసులు

కావించిన యల కామధేనువుల
కేవి యూరఁ బసు లీ డవునా [9–61

ఊరఁబొత్తు

యీసరినే శ్రీవెంక టేశుఁ డిచ్చెనన్నుఁగూఁడె
వోసరించితే బువ్వము వూరఁబొత్తుగదా
[7–51

ఊరఁబొత్తులు

అత్తనంటాబిలిచేవు అక్కడ నిక్కడ నీకు
అత్తలెవ్వరోయి వూరఁబొత్తు లల్లుడా!
[17–322

ఊరగాధలు

నాలుకను మంచి హరినామ మొకటుండగా
గాలిఁబోయేటి వూర గాధలేలా!
[8–187

ఊర జాతరబోనాలు

గండపురాకాసి వేఁటకాఁడవు నీ కమరును
దుండగపుటూర జాతరబోనాలు
[15–9

ఊరట మాటలు

సారెకు నోరికిఁ జూడ చవులై నవ్వులై
వూరట మాటలై వుండుగాన
[5–91

ఊరదయివములు

చేరి యాతఁడే శిక్షించ రక్షించ
వూరదయివములు వొగిని తనిసిరా
[9–240

ఊరబావ

వంతపు రమణుఁ డూర బావయై రాఁగాను
యింతేసి బుద్దులు చెప్ప కెందువోతివే
[14–136

దోవల వలపుచల్లి వూర బావలైతివి
కావించి మమ్మునేలి మగఁడవైతివి
[18–540

ఊరమాటలు

నగుతా నిన్నుఁ బొగడ నాలు కిచ్చితివిగాక
అగడుగా నూర మాఁటలాడు మంటివా
[16–40

ఊరవదినె

ఇదియేమె పీని గుణ మెటువంటిదే
వదలక నవ్వ నూరపదినె నా నేను
[16-89

ఊరవిందు

కిందిచూపుల గిలిగించి ఆల
మంద గొల్లెతల మరిగించి
సందడి వలపించి జవరాండ్ల వూర
విందులైనట్టి వేడుకకాఁడ
[16-82

ఊరవెట్టి

ధర్మానఁ గొనితెచ్చిన దాసులకు వూరవెట్టి
అర్మిలిఁజేయఁగఁ బని అంతలేదు
[9-173

ఊరసుద్దులు

సొలసి నాలుక నూర సుద్దులె తడవఁగాను
యిలపై నిన్ను నుతించే దెన్నఁడయ్యా
[16-36

ఊరుపుగాలి

వొప్పుగఁ బ్రాణములవి వూరుపుగాలి వెంట
యెవ్వుడులోని వెలికి నెడతాకును
[5-259

పంచభూతముల చేతి
బంధమొక్క దేహము
యిది యొక్క దేహము
[10-47

ఊర్పుగాలి

వొక్క చిత్తమేల యొను వూర్పుగాలి
విసరుగా
చిక్క గుణత్రయముచేఁ జెవరుఁగాక
[10-61

ఊసివాసిఁ గైకొను

వేసరి బానిసిఁ జవివెదక న దిఁకనేల
వూసివాసిఁగైకొంట వొల్లకుంటే మానుట
[10-223

ఊహాపోహలు

మోహ బాంధవములకు మూలంబు తనువు
వూహాపోహలకు వునికి యీ తనువు
[10-42

ఎ

ఎంకలి

కొమ్మ నిన్నంతలోఁ గూడి మోవులనె
చిమ్ముచు విందులు సేయఁగానె
యిమ్ముల శ్రీవెంకటేశర తెంకలి
కమ్మరఁ బెంచేవు కడలేదా
[17-383

ఎంగిలికిఁ జేతులొగ్గు

వేవేగ బిడ్డలబేర్లు విభునికిఁ బెట్టరో
వోవో యెంగిలికిఁ జేతులొగ్గరో రక్షించీని
[7-11

ఎంగిలిపొత్తు

రంగుగానీవున్నచోటు రాతిరేవింటిమినేము
యెంగిలి పొత్తులమాట లీడనేలా
[15-231

ఎంగిలిబాయు

పుట్టినట్టివున్నవాఁడు పోలేదు రాలేదు
యిట్టి నీ దాసుఁడనై తే యెంగిలెల్లఁ బాసె
[8-8

ఎంగిలి బుట్టిన మేను

యెంగిలిఁ బుట్టినమేను హేయమే
వెదకుఁగాక
చెంగలించి పావనము నేసుకొనీనా
[10-186

ఎంగిలి మనుజులు

అంగనల రతుల యాసల నీఁదేటి
యెంగిలి మనుజుల కెగ్గేది
[5-257

ఎండకన్ను
నిండు రాజసముతోడ నీవాతని వద్దనుండి
యెండ కన్ననీడ కన్ను నెరిఁగే నటే
[14–110

ఎండ చూపులు
అండల యానల నాఁకలా యిటువంటి
యెండచూపులను దవ్వులేలతీరునోయమ్మా
[4–54

ఎండనీడ
యెడపుల నివిరెండు యెండ నీడవంటివింతే
కడనుండి నీమేల (?) కరగేమో నేము
[8–9

ఎండనీడ బదుకు
యింపు సుఖదుఃఖాల యెండనీడ బదుకు
మంపుఁ గామక్రోధాలమాటు బదుకు
[7–163

ఎండపొడ
మట్టమై తలిరు జొంపములతో నొక్కి
పొట్టిమై లోనెండ పొడవడకుండ
[ప. యో. వి. 2–164

ఎండమావి బయళ్లు
భ్రమయకుఁ డెండమావి బయళ్ళు
చెరువులంటా
అమర నీతఁడే సుండి హరి వాసుదేవుఁడు
[10–183

ఎండమావుల నీళ్లు
సతులతో నవ్వులు చందమామ గుటుకలు
మతితలపోఁత లెండమావుల నీళ్లు
[7–34

ఎండలోని నీడ
ఎండలోని నీడ యీ మనసు
పండు గాయ నేయఁ బనిలేదు మనసు
[11–3–125

ఎంత కెత్తుకొను [= ఎంతపని చేయు]
ఎంత కెత్తుకొంటివి నీవేరా వోరి
చెంతల నవ్వు నవ్వేవు చెల్లరా వోరి
[17–373

ఎంతలేదు మాటలు
ఎంతలేదు మాటలు యేడకేడ సుద్దులు
యింతవాఁడవౌత నిన్ను నెరఁగనా నేను
[15–229

(బహువచన ఏకవచన మిశ్రమవాక్యం)

ఎందాఁక
ఏమి నవ్వేవు మాతోను యెందాఁకా
నీ పంతము
[15–265

ఎకసక్కేఁడు
వికటించి మేనమామ వీటికేగి తానె చంపే
యెకసక్కేఁడు వీనితోనేఁటి చుట్టరికమే
[15–102

ఎక్కసక్యము
మొక్కలే సారెకున్నైనా మోపులై
వేసట వుట్టు
యెక్కసక్యాలకుఁ బాదమేల పట్టేవయ్యా
[13–31

ఎక్కిరింత
చెక్కుల రేకలునీవి సిగ్గుల రాసులు నావి
యెక్కిరింత పతివైతి వేమనేమయ్యా
[14–237

ఎక్కు
నేఁచు నేనేయందు మారు నీవే చేకొంటివి
నేమపు నా పూజలెల్లా నీకు నెక్కినయ్యా
[10–46

ఎక్కువ
ఘనచక్రముతో గరుడని నెక్కుక
కినిసి మెరయు నలకృష్ణునిని
[9–30

ఎక్కుడు
చెల్లునయ్య నీవు నాకుఁ జేసేచేఁత
యెల్లవారిలోన నిది యెక్కుడా నీకు
[14–139

ఎక్కుడు కెక్కుడగు
మర్మంబుశ్రీహరి నీమఱఁగు చొచ్చినఁగదా
కూర్మఁ దనజన్మ యెక్కుడు కెక్కుదౌట
[6–104

ఎగదిగ చూచు

చిగురుటాసఁ దగిలిఁ దగిలి
చింతా జలధిఁబడి
యెగదిగఁజూడఁబోతే యెందుకు నెక్కినది
[9–24

ఎగదిగనాడు

జగతిఁ బ్రాణములు సంసారబంధము
యెగదిగనాఁ డగు నెవ్వఁడనయ్యా
[9–150

జగడాలు మానరాదా సరసమాడేటివేళ
యెగదిగనాడితే యెగ్గులున్నవా
[13–84

ఎగదిగరవములు

యెగదిగరవముల హోల్ల యనుచు
నగపడి యవి మోచి యరుదెంచి వారు
[ప. యో. వి. 7–443

ఎగపోఁతకాఁడు

సొలయు నీ చలిగాలి సోమరిపోతు
ఎలయించు విలుఁడన్న నెగపోఁతకాఁడు
[ప. యో. వి. 3–2077

ఎగపోయు దిగపోయు

యెదుటనే ఆపె నవ్వు యెగపోసి దిగపోసి
కదిసెందరు నవ్వినాఁ గనుఁగొనవు
[13–158

ఎగనక్కిఁడు

నిగిడి పోపోచాలు నిన్నునెవ్వఁడెఱుఁగును
యెగనక్కిడవు తొల్లే యేమీ ననసోపము
[13–59

ఎగనక్కిఁడవు నినునేమి చెప్పేము
నగితేనే నెలవుల నానఁ చాలుచూపేవు
[13–156

నగువారి నెరఁగడు నీపై నానవాలు వెట్టి
యెగనక్కిఁడు వీనిదెంత నేరుపే
[17–198

ఎగసక్కెము

తగు నీకు నిటువంటి తగవులెల్లాఁజెల్ల
యెగసక్కేలాడ మాకు నేలయ్యానిన్నును
[10–164

నగినగినీతోను ననుపు నటించితేను
యెగసక్కేలి వియంటా నేలదూరేవు
[15–102

ఎగసక్కెమాడితేనే యెంత నేసేవు
మగువతోనె నేఁడు మంకులేల నీకును
[[17–392

ఎగసక్యం

మొగము చూపులే కడు ముంచుకొనునే పొద్దు
యెగసక్యా లిఁకమీఁద నెట్టుగాఁ గలదో
[14–32
(యత్వయుతం)

ఎగసక్యము

ఎగసక్యపు దాననా యిందరు నెరఁగకుండ
అగడునేయవలసి అనీ నంతెకాకా
[14–225

ఏలోయి మాతోడి యెగసక్యాలు
జాలిఁబడి వున్నవారి సటనేనేవా
[17–523
(యెగసక్కెము, యెగసక్యము అనిరెండు విధాలా ప్రయోగాలున్నాయి. నిఘంటువులు 'ఎక' అనే రూపాన్నేగాని 'ఎగ' అనే సరళరూపాన్ని స్వీకరించలేదు)

ఎగువ దిగువ

అగవడి శ్రీవెంకటాధిపుఁ గొలిచితే
యెగువ దిగువ మా కెదురేదయ్యా
[10–260

ఎగువ లోకపతి

నగు శ్రీవెంకటనాథుఁడె మూలము
యెగువ లోకపతి యితఁడే కాఁడా
[9–202

ఎగుసనబెట్టు
తగువులుచెప్పు తాగాఁతాళముగొంకరేచుక
యెగువనబెట్టే రేసు లెవ్వతో యీపె
[17–77

ఎగ్గుతగ్గులేదు
యెగ్గులేదు తగ్గులేదు యిక నీ దాసులలోన
వుగ్గువలేని ప్రసాద మూనినది వొడల
[9–171

ఎగ్గు, తప్పు
సిగ్గరిచెలులము నీ చిత్తము వచ్చునోరాదో
యెగ్గులు తప్పులెంతుము యింతేసికనోప
[17–11

ఎగ్గుపట్టు
వుడివోని నీమన్నన నుల్లసము లాడినాను
యెడనెడ నందుకుఁగా నెగ్గుపెట్ట నేనూ
[18–377

ఎగ్గువట్టు
మచ్చిక గలిగినది మందెమేళాన సొలయు
యెచ్చుకుందులెంచి మరి యెగ్గుపట్టఁదగదే
[18–146

మఱి నీచిత్తమురా మాటలాడేనంటా వచ్చి
యెఱుఁగ కేమాడుదునో
యెగ్గుపట్టకువయ్యా
[18–258

యెగ్గుపట్ట బుద్ధిగాదు యిచ్చకురాలఁ గనక
దిగ్గన నీవే వనితఁ దెచ్చుకొన్నను
[11–322

ఎగ్గులెంచు
వొగ్గివిన్న పాలు నేతువుబ్బునఁజిత్తమెరఁగ
యెగ్గులెంచితే నావల్ల నెన్నిలేవయ్యా
[7–89

ఎగ్గువట్టు
యిందుకుగా నాఁతడు యెగ్గువట్టినా నిన్ను
విందుల వెరపుజల్లీ వెరపేలమ్మా
[17–10

ఎగ్గుసెగ్గెఱుగు
యెలమి రతిపరవళము యెగ్గుసిగ్గెఱుఁగునా
బలిమిఁ దిట్లకు నొడఁబఱచుఁగాక
[6–11

ఎచ్చరించు
కొంచక బుజియించుమని
కోరి యచ్చరించవద్దు
పెంచిన తనయాఁకలే పిలిచితెచ్చీని
[8–184

ఎచ్చరు
కొండవంటి తనలోనె కోపమురేఁగవచ్చితే
దండనే యెచ్చరి వూరకుండుఁటే బుద్ధి
[6–195

ఇంతలోనే యెచ్చరేది యింతలో
మోసపోయేది
చెంత వలసినట్లుఁ జేసుకొంట (?) దేహికి
[9–60

ఎచ్చారిక
అచ్చపు శ్రీవెంకటేశ ఆయమెరిఁగి కూడితి
వెచ్చారికతోనుండఁగ యిచ్చెమెచ్చనైతిక
[15–251

ఎచ్చు
నిచ్చలూ శ్రీ వెంకటేశ నిధానము నీభక్తి
యెచ్చినాఁడ నింతటా నీదేరే జన్మము
[6–172

ఎచ్చుకుందు
ఇచ్చగించి నవ్వు నవ్వేవేమనేవయ్యా
యెచ్చుకుందులేదు మీలోనిఁకనానతీవయ్య
[14–29

యెచ్చుకుందు లేకున్న నెక్కుడైనాసుఖమే
యిచ్చకుఁడైన హరి తనకియ్యవలెఁ గాని
[7–128

ఎచ్చుకుందు అగు
అరిది శ్రీవెంకటపతి ఆలయము లంటితి
నిన్ను
యెరవుగా నిన్నేమనిన యెచ్చుకుందుగాదా
[15–31

ఎచ్చుకుందులాడు

ఇన్నాళ్లు నెఱఁగనైతి నెచ్చుకుందు లాడితి
[13–27

ఎచ్చుకుందులు

మచ్చికతో నీవునేను మాటలాడఁగా విని
యెచ్చుకుందు లెంచవచ్చి నెవ్వతో యీవె
[17–77

యెంచినడచేకాలమే యిందరికి నుంబళి
తెంచి యెచ్చుకుందు లింపుఁ దెలుప
నేమున్నది
[7–76

విచ్చనవిడిఁదమకు వేడుకైతేఁ జాలుఁగాక
యెచ్చుకుందులు వెదక నిఁక నేలే
[18–232

ఎచ్చుకుందు లెంచు

మచ్చిక నీవు గూడఁగ మరినేలోనైతిఁగాక
యెచ్చుకుందు లెంచుకోవా యిందాఁకాను
[17–591

ఎచ్చుకొను

పచ్చి పాపాలఱఁచ నీ ప్రసాదమే చాలు
యెచ్చుకొందు వుపాయాలు యిఁకనేల
వెదక
[7–248

ఎడగాళ్లు

తొక్కె యషికుమారునిఁ దుంచి
యడగాళ్ల సంచి
నిక్కించెను తోఁక యెత్తి నింగి మోవను
[10–167

ఎడగిలిసి

పరచింతలలోఁ దడఁబడక
పరమార్థంబుల కగపడకా
పరహింసలకును యెన్నఁడుజొరక
పరదూషణలకు నెడ గిలిసి
[6–127

ఎడతాఁకించు

కొత్త సతులవలెనే గొందులనుండి
నిన్ను
తత్తరానవాడకెడ తాఁకించనైతిరా
[17–331

ఎడతాఁకు

యెప్పుడు నీచులయిండ్ల కెడతాఁకి
పాదములు
తప్పని తపములెల్లాఁ దలఁగిపోయ
[6–61

అడిబరవుగ మాయ అందునిండా
నించుకొని
యెడతాఁకె జీవుఁడనే యీ మరకాఁడు
[9–99

ఉండనెన్నఁడుఁ దనకు ఊర పెన్నఁడులేక
యెందలకు నీదలకు యెడతాఁకినాఁడు
[11–2–56

యెనయునాసలకుగుఱియెడతాఁకులేచెలియ
[13–35

కడుఁ బసిబాలుఁడవు కటకటా
యెడతాఁకి బడలితి విటువలెఁ గలదా
[17–332

ఎడనవ్వు

పన్నీటి యివము కప్పుమీఁది చలువ
వెన్నెలలో సీతు వెడనవ్వికొనుచు
[ప. యో. వి. 4–341

ఎడపఁ దడప

వెడఁగుఁదనము విడువలేదు
వేదమైనఁ జదువలేదు
ఎడపఁదడప నిట్లనీకు నేమినేతువయ్యా
[5–67

ఎడపడు

యెడపడకందుకంచే నెక్కుడైనబంధము
కడునాసఁ బొరలించు కనకము
[9–72

ఎడపుఁజావడి

యెలమి స్వప్నమనే యెడపుఁ జావడిలో
వొలసి జీవుఁడు కొలువున్నపుడు
[6–124

ఎడమ పురిపెట్టు

ఎడమపురివెట్టి పరకీత వివేకములోన
గుడుసువడెఁ జదువు మెరుఁగులు
వారెఁ జలము
[11–3–103

ఎడమాటలు

ఎడమాటలన్నియును యెనసినందాఁకా
అడియాస కోరికలు అదుకునందాఁకా
[5–152

ఎన్నిక వారిగుణాలు యెడమాటలాడఁగాను
విన్నవారికినూరకే వేడుకలు పుట్టును
[11–185

ఎడలేని యాసలు

యేలమాను దేహ మెప్పటి తనగుణము
యేలమాను మనసెడలేని యాసలు
[10–135

ఎడసావి

యెడసావిగాఁ జూచి యింటిలో నున్న
నడబావిలోనఁ గ్రన్నన నీడఁజూచి
[ప. యో. వి. 5–641

ఎడాటము

యెప్పుడునువింతలేదుయేసతులయడాటాన
మెప్పించుకోనేర్తువు మేలుగా నీవు
[14–162

చాయసేసుకొనుఁగాక సతుల యడాటాన
సాయపురమణుఁడైతే పంతము గొనీనా
[17–79

చేయుచు నానతిచ్చిన వాక్యసరణిఁ
ద్రోయక భాగవతుల యెడాటమున
[ప. యో. వి. 3–873

ఎడ్డ

ఏల మమ్మల జనకేవు యెడ్డనా నీవు
వేలజూపేరు నిన్నునే వినుకొనరాదా
[17–158

ఎడ్డతనము

నడపెడి యీ జగములన్నియును
నటనలు నీవట తొలుతనే
యెదయక యిందే వినోదించెదవు
యెడ్డతనంబా నీకేమి
[8–257

ఎత్తిన యసరు

కనుచూపుల కొసరు గబ్బితనపు టుసురు
దినవలపులకు నెత్తినయసరు
[17–526

ఎత్తెత్తి వెళ్లదియ్యు

అంచెల మా విజ్ఞానమనెడి కామధేనువు
వంచేంద్రియపు రొంపిఁ బడినది
మించివైకుంఠానకేఁగేమేటి తెరువరులాల
దించకయెత్తెత్తి వెళ్ళఁదియ్యరో
[5–331

ఎత్తిన వెఱ్ఱులు

అత్తిన శ్రీవెంకటేశ యన్నియు
నీ మాయ లింతే
యెత్తినవెఱ్ఱులు లోకులిట్టే భ్రమతురు
[10–251

ఎత్తుకోలు

యెలమినీవేడుకకు యెత్తుకొన్నయెత్తుకోలు
తెలిసినవాఁడ వీక దించవచ్చుఁ
[14–128

ఎత్తుసేయు

యేఁపురేఁగి కోరికలకు యెత్తుసేసి
మీఁదమీఁద
తాపమందఁజేయలేని తనువు లేఁటికే
[4–180

ఎదిటి కొలుచులు

పాయని జన్మంబుల కర్మంబులు
పాయక జీవుల ప్రారబ్ధములై
యేయెడఁజూచిన నెదిటి కొలుచులై
యిచ్చట నిటు భజియించఁగను
[5–199

ఎదిరి

యెదయక చూచితేను యెదిరికి నిగ్గువట్టు
[13–31

ఎదు

పెదవిపై సుద్దులు ప్రియముల బద్దులు
ఎదుగాఁ జదివితివి యివుడు నీవు
[14–275

ఎదురు కట్టులు

నాయెదురుకట్టులని నవ్వఁబోయే వాపెతోడ
యీయెడ నప్పుడె యెంత కెత్తుకొంటివి
[17–321

ఎదురుకట్లు

పైపై నెదురుకట్లఁ బంచదార వుండఁగాను
చేపట్టి యడిగితెచ్చి చేఁదుదిన్నట్లు
[6–103

దానికేమి యిప్పుడేమి తప్పిపోయినా
పూని యెదురుకట్లనే వున్నాఁడుగా
[14–278

గుట్టుతోడ నిందరిలో కొంచి కొంచి
నవ్వఁగాను
యెట్టనెదురుకట్ల నెందుకెక్కఁ బనులు
[17–134

ఎదురు గాలము

పెదవులెత్తి చెలియప్రియముచెప్పఁజూచితే
ఎదురుగాలములైతే నేమిసేసును
[14–293

ఎదురు త్తరము

మొదలనాతఁడె ముచ్చటలాడీ
యెదురు త్తరము నీ వియ్యగరాదా
[17–547

ఎదురుబడి మాటలు

పొదిగి నీవనఁగాను పూఁచినిన్ననేనాడఁగా
యెదురుబడి మాటలు యిఁకనేలా
[17–517

ఎదురూఁ గుదురుగా

ఇంకనేలసద్దులు యెదురూఁ గుదురుగాను
సుంకుమోచిన కళలు సూట్లాయను
[13–32

ఎదురు చేసుకొను

నీవు సర్వగుణ సంపన్నుఁడవు
నేనొక దుర్గుణిని
మానవు ననొక యెదురు చేసుకొని
మనసు చూడనేలనయ్యా
[7–280

ఎదురు లేమి

యెదురులేమికిఁ దనకేదైనఁ దలపిఁది
మదమత్తునకుఁ దన మఱిపేమాట
[6–63

ఎద్దు ఎనుపోతు

చద్ది సంసారమున వరుస సుఖదుఃఖములు
యెద్దు యెనుపోతునై యేకంబుగాదు
[5–311

ఎద్దుబండి కంటిసంది

ఇద్దరూ నవ్వుతా నున్నా రింతటిలోనె
యెద్దుబండి కంటిసంది యేమాయనయ్యా
[15–295

ఎద్దుబట్టిన సివంబు

ఎద్దుబట్టిన సివం బెఱుకమాలిన ప్రియము
ఒద్దిక విహారంబు లాబ్ధుఁ గవణంబు
[11–3–30

ఎద్దువంటి వాఁడు

ముద్దులోఁ బొరలే మల
మూత్రము మఱిచితిఁగా
యెద్దువంటివాఁడ నేను యెటిఁగేటి దేదో
[9–65

ఎన్నటి సంబంధమో

మందగొల్లెతలకెల్ల మరఁది దానైనాఁడు
యిందరు నిందరే వీరికెన్నటిసంబంధమో
[7–275

ఎన్నికకుఁ జెప్పు

అన్నము భుజించేదియు నాఁకలి
గొనేదె కాని
యెన్నికకుఁ జెప్పి చూప నేదియులేదు
[7-37

ఎన్నిక కెక్కించు

చిన్ని యలమేలుమంగ శ్రీవెంకటేశుఁడా
యెన్నిక కెక్కించి వన్నె నేలుకొంటిరిదిగో
[9-149

ఎన్నిక కెక్కు

చన్నుదాగి రాకాసి పీఁచము హరించితివి
యెన్నిక కెక్కు నీ బిరు దిటు విభలేశ్వరా
[10-171

ఎన్ను

జంటల నీ చన్నులు జవ్వనపు టెన్నులు
అంటఁగాఁ బయ్యదనేల అట్టె మూనేవే
[15-249

ఎమ్మె

పలుకఁగనేరుతును భ్రమయించ నేరుతును
యెలమి నాతో నింక యెమ్మెవలెనా
[15-289

ఎమ్మెల సంసారము

నమ్మినదొకటే నాకు నీ శరణము
యెమ్మెల సంసారమింతే యిందేమిగలదు
[6-74

ఎరగలి చిచ్చు

ఎరగలి చిచ్చున నెరియఁగ
నెరగా నాహార మనఁగ నేరికిఁ జిత్తం
బెరయఁగ నన నెర విమ్మన
నెరవనఁ గాలాఁతిరేఫ లెన్నగఁ గృష్ణా
[రేఫ. ఱ. 13

ఎరగొను

పొరిఁగర్మముఁబొడిచిపోటుగంటులఁదూరి
యెరగొని తిరిగేరు యేకాంగవీరులు
[6-25

ఎరపరికము

శరణని బ్రదికేరు సరినేరు వైష్ణవులు
యెరపరికానఁ బొయ్యేరిప్పుడూఁ గొందరు
[8-5

హితవుగల సతికి యెరపరికములేదు
పతిమాటే తనమాటై పరఁగు గాని
[14-107

యింతఁ బిలిచితే యెరపరికము లేక
యింతలోఁ బలికే నీతఁడు
[16-15

ఏమిసేయుమన్న జేసీ యెరవరికము లేల
చేముంచితి నాయడకు శిబ్బితి పగకురా
[17-224

ఎరవు

కరగించే ననఁగానె కాఁగిటగూడి చొక్కి
యెరవులేక చనవియ్యవే నీవు
]15-280

నే నీకు వేరుగాను నీవు నా కెరవుగావు
యేనెపమూవేయ నీపై నింటికిరావయ్యా
[18-253

ఎరవుల వారు

యిరవైనశ్రీవెంకటేశుఁడెతాననుఁగూడె
యెరవుల వారెల్ల నేమినేతురే
[17-462

ఎరవుల సన్న

వరుసకు ఐచ్చి యావనిత గాచుకుండగా
యెరవుల సన్నఁ బతి నేల పిల్చేవే
[7-51

ఎలయింపుఁ గోరికలు

చలమా శ్రీవేంకటేశు సంగతినే వుండవో
యెలయింపుఁ గోరికలకేల పారే ఏఁకను
[10-14

ఎర వెరవైయుండు

తలఁపులో మెలగిన వెలయు సంతోషంబు
లెరవెరవై యున్న నెడయుభక్తి
[నీతి. శ. 82

ఎఱిఁగీ నెఱఁగదు
ఎఱిఁగీ నెఱఁగదు యేమిసేతు మతి
హరి దాస్యం బది యే సుఖము
[11–160

ఎర్లించు
దిట్టవై ముచ్చటలుగా తీపులు మాటలాడేరు
యిచ్చెదనెగారి నెప్ప లెర్లించే పొద్దు
[14–176

ఎఱీఁగీ నెఱఁగక
పుట్టితి సన్యాసినై బుద్దెఱీఁగీ నెఱఁగక
అట్టి నడుమ సంసారినైతి నేనూ
[5–290

ఎఱీఁగీ నెఱఁగరు
ఎరుగుదు రిందరు నెఱీఁగీ నెఱఁగరు
హరి దానే నిజ పరమాతు మనె
[5–156

ఎఱికెత
యెఱఁగవా మా గుట్టు యేమోయి మమ్ము
ఉఱక గుట్టరసేవు వోవోయి
యెఱికెతనా నీకు యేమోయి - మాపై
వొఱగుంకేనే మాయనో వోవోయి
[13–250

ఎఱుక మఱవులు
అందె నిద్దిరించు వాఁడ
నటు మేలుకొనువాఁడ
బొందితో నెఱుక మఱపులకు నొక్కఁడనే
[9–208

ఎఱుకచుఁడి
ఎఱుకముడి విశ్వాస మిఁక నేలా
నెఱి నిటమీఁది కీర్తి నీదే కాకా
[17–469

ఎలగోలు
వలపులదాడి వచ్చె వనితలారా మరుం
డెలగోలేయంగఁ జొచ్చె నేలాగె
[4–16

ఎలయించు
చలివాసినట్టివాఁడు సరసము లాడుఁగాక
యెలయించి యెడమాట లిక నేటికే
[17–90

ఎలయింపు
యెలమి శ్రీవెంకటేశు నిటునీవె కూడితివి
యెలయింపుఁ జెలులచే నెగపోఁత లేటికే
[17–40

ఎసకొల్పు
యిమ్మెయి నెవ్వరే నెసకొల్పి నేఁడు
మిమ్ముఁ జేయించిరో మీరె చేసితిరో
[ప. యో. వి. 3–1036

ఎసగొను
యింతి నీపై మోహ మెసగొని యుండు
[సుభ. క. ద్వి. 686

ఎసపెట్టు
కపురు, మొకదాకిరి గడించ నీకు వచ్చునా
యిపుడిచ్చి నీకుదా యెసపెట్టెనా
[17–577

ఎసరెత్తు
కొసరుచు నాతోఁ గూటమి నేనే
ఎసరెత్తుకుమీ యింకాను
[శృం. సం. 12–276

ఏ

ఏఁకటి
యిరవై శ్రీవెంకటేశుఁ డితడిట్టేనన్ను నేలె
యెరవుల వారికేలే యేఁకట చూపఁగను
[13–152

ఏఁకటో శ్రీవెంకటేశుఁడె
తా నన్నుఁగూడె
సోఁకె చన్ను మొనలకు జోడు దొడిగీనా
[15–238

ఏఁకటార

మూఁక గమికాఁడ నేను మొక్కెఁద
శ్రీ వెంకటేశ
యేఁకటారఁ గడపేవా నెంచుకో మా
పొఁజు
[6-64

ఏఁకారు

వరుసకు వచ్చినాపె వద్దనే వుండఁగాను
యిరుగు పొరుగులాపె యేఁకారఁగాను
పరిఁ గానుకిచ్చినాపె సారెకుఁ జూడఁగాను
గొరబుగ నన్ననేల కొంగువట్టేవయ్యా
[13-161

ఏఁగివచ్చు

యేఁగివచ్చి శ్రీవెంకటేశ నన్నుఁగూడితివి
చేఁగదేర మెచ్చితీను చెవిసోఁకెనా
[14-33

వీఁగాక శ్రీ వెంకటాద్రి విభుఁడిట్టె
నన్నుఁగూడె
యేఁగివచ్చి యే యింతుల కిట్టె
పంతమిచ్చెనో
[14-156

ఏఁగుపెండ్లి

పైపై నీకిది వో పల్లకి వెట్టంపెనమ్మ
యీపొద్దే తమకు నేఁ డేఁగు పెండ్లా
[13-55

ఏఁటవెట్టు

మాటాడఁ దరిలేదా మనసియ్య దరిలేదా
గాఁటముగ దెరవేసి కలయరాదా
ఏఁటవెట్టి శ్రీవెంకటేశుఁడిదెనిన్నుఁగూడె
యీటుగానే మన్నించె నిఁక నెదురేదే
[14-169

మేటినిన్ను మెచ్చఁబోయి
మేనవావి చుట్టుకొంటే
యేఁటవెట్టిఁ దమకము యేమిసేతురా ;
[17-455

ఏఁటేఁటివో

అంతరాత్మ శ్రీ వేంకటేశ్వరుఁడు
అన్యము భజించఁజోఁదు
యింతట నమ్మక దేవతాంతరము
లేఁటేఁటివో మరి చెప్పుదురు
[8-117

ఏఁతపు మెట్లు

యితరలోకా లనెడి యేఁతపు మెట్లప్రాణులు
కతలమోక్షమార్గము గంటిమనేరు
[7-27

ఏఁపు

మొగమెంతచూచినా మొక్కులె
మొక్కుటఁ గాక
యెగసక్యాలకు నిన్ను యేఁపఁడీరునా
[14-266

ఏఱూరి కే ఱూరు

కలువరేకులముంపు కలికి నీ కనుసొంపు
జలజపురూపు నీ చాయలచూపు
యెలమితో నిందు కే వూరి కే వూరు
తొలఁకుగచ్చులుమాని తొలవయ్యా నీవు
[15-17

ఏకతము ఆడు

ఈడనేకతమాడఁగానింతి నిన్నుగోపగించె
ఆడరాదా అందు గొంత ఆపెతోడను
[13-106

ఏకతవేళ

చెక్కుచేతితోడ నింకా సిగ్గువడేవు పతితో
మక్కువ నేకతవేళ మరఁగేటికే
[14-100

అమర శ్రీవెంకటేశ అచ్చెనన్నుఁగూడితివి
సమమై యేకతవేళ సతమైతి గాక
[17-553

ఏకాంగ వీరుఁడు

అదివో నిత్యశూరులు అచ్యుత నీ దాసులు
యెదురులేని వారు యేకాంగవీరులు
[6-25

ఏకాంతము చెప్పు

యీడనికుఁజెవిలోన నేకాంతముచెప్పితిమి
వాడుమోవి చవిగొని వలంబెఁబేవూ
[శృం. సం. [18-393

ఏచికాచు

నానా జంతువులందు నవభ క్తి గలిగితే
హీనాధిక్యములేక యేచి కాతువు
[9-190

ఏచిన సమయులు

ఆచార్య పురుషులు అవ్వలఁ గొందరు
యేచిన సమయులై యేర్పడిరి
[5-324

ఏటువెట్టు

గూటిలో దవ్వుల వాఁడు
కొండలెల్ల నునుపంటా
యేటవెట్టి యేఁగినట్టీ హీహీ నేము
11-3-28

యీటుతో శ్రీవెంకటేశయీకెనిబ్బేకూడితివి
యేటవెట్టే యీలాగు లేమిచెప్పేమయ్యా
[18-285

ఏటువెట్టుకొను

మాటలేదా మరి తన మనసుకు రూపుగద్దా
చీటికి మాటికినేల చేఁత చేసీనే
పాటించిన తమకాన పంతమెల్లా తనకిచ్చి
యేటవెట్టుకొంటే యాల యెగ్గుదేఁచీఁదాను
[14-69

ఏటి నడుమ పైరులు

శ్రీకాంతునిపై జేయని భక్తులు
చెంబుమీఁది కనకపుఁబూత
దాకొని విష్ణుని తెలియని తెలువులు
తగనేటి నడిమి పైరులు
[7-1

ఏటు

పోపో మరుని యేటు పూచిన పువ్వు
[14-283

ఏడ

యేడగా నాకునిట్టె యిచ్చకా లాడేవు నీ
రాడు వచ్చి ముంతచొచ్చె రారాదా లోనికి
[14-214

ఏడతేడ

జోడుజోడు గూడదాయ
చొక్కుఁదనము మానదాయ
యేడకేడ తలపోఁత యెంతసేనెదైవమా
[5-128

కూడపెట్టుఁ దేనెలు గొండులఁ బిల్లలఁబెట్టు
యేడకేడ సంసార మిఁక నెంతగలదో
[9-179

ఏడు జలధులు

వేడుక వాల మాకాశపీథితోఁ బెనచినాఁడు
యేడుజలధులు చేసె నిదె మోకాళ్ళబంటి
[7-116

ఏడేజేనలు దేహము

ఏడేజానలు యీ దేహంబును
యేడానిఁక మరి యెరఁగము నేము
[9-36

ఏడుజానల మేను

యిల నేడుజానలమే నిందులోనివాఁడనింతే
తలఁపు బహ్మాండాలు దాఁటిపొయ్యాని
[7-193

ఏతరీఁడు

నీతోడిచుట్టరికాననేమొక్కఁతేనన్నుఁగూడె
యీతల శ్రీవెంకటేశుఁ డిచ్చకానమా
నీతికో నన్నడిగేవు నీ వెఱఁగవటే యిటి
యేతరీఁ డాతఁడు నీతో నేమెందునే
[17-459

ఏతా యాతన

యెంపరొకో యీ దుఃఖ నివృత్తికి
యెడసి మిమ్ముఁ గొలిచినవారు
యెందరొకో సంపదలకు లోనై
యేతాయాతనఁ బడువారు
[6-138

ఏతు

ఆతఁడు సీవు నొక్కఁ బైతే నౌదుగాక
యేతునమమ్మంటకు నేమెవ్వరిలో వారము
[13–23

చేతికి విడెమిచ్చి చెమరించీ మేనెల్లా
యేతున నే మడిగెనో యియ్యవయ్యో
[14–248

చాలఁజాలు నేతులు సటలు నీ రీతులు
[15–133

యేతు వీకు గలిగితే నెందై నాఁజూపుదుగాక
ఆతని నావద్దఁ దిట్టి వదేమే నీవు
[17–313

నీతగులు చూపితివి నెగులెల్లాఁ బాపితివి
యేతు నీకు గనమాయ యియ్యకొంటి
వందుకూ
[17–377

[మా.ని.లో లోపము, దోషము, గర్వోక్తి బడాయిమాట అనే అర్థాలే ఇచ్చారు]

ఏతున

కాతరపు జన్మానకుఁ గార్యకారణమేది
యేతున గరుడునికి నెదురా పాములు
[6–72

ఏతుల

కాతరానమాయింటికి గక్కునఁ బిలిచితేను
యేతులెంత నేనేనని యెట్టుండునో
[13–14

చేతులు చాఁచినది నేసలు వెట్టినది
యేతుల శ్రీవెంకటేశ ఈ పిన్నది
[15–245

ఈకఁడె నీకెంత చనవిచ్చెనో కాక
యేతుల నీగుణముల కిందరూను మెత్తురా
[17–195

దొరతనము గలది యేతుల చిట్లుగందాలది
ముడిపేన నీదిక్కు మొకమైనది
[17–204

జాతిగ శ్రీవెంకటేశ చనవిచ్చితివి నాకు
యేతుల నిన్నుఁగూడితి యిఁకనేలమరఁగూ
[17–250

చేతికిలోనై యున్నాఁడు చిల్లరచేతలు మేన
ఘాతలుగ లేవు శదా శనుకోవమ్మా
యేతుల నీ చెప్పినట్లు
యేమి సేయుమన్నాఁ జేసీ
యీతల నొరసిచూడు మింకా నోయమ్మా
[17–466

ఏతులు

ఏతులకు వనితలు యెవ్వరేమియాడుకొన్న
నాతఁడు నేను నొక్కఁటే అంటిగదరే
[13–73

యేతులు నెఱపవచ్చు నెమ్మెలాడుకొనవచ్చు
నాతోడి నవ్వులె నయమా నీకు
[14–270

కామించి నగవచ్చేవు కాఁగిట బిగించేవు
యేమిన నని వారితో యేతులా నీకు
[17–223

చేతనిన్ను నంటగాను సిరసు వంచితివింతే
ఆతఁడె శ్రీవెంకటేశుఁ డందుకేమి
యేతులకుఁ గూడితిరి యిద్దరు నిక్కడనే
నీతితో బదుకవమ్మ నీకేల వెరవ
[17–382

ఏదెసాఁ దానై యుండు

యేదెసాఁ దానై యున్న యీతనికి శరణు
శ్రీదేవి మగఁడైన శ్రీపతికి శరణు
[9–85

ఏపొద్దూఁ గలుగు

దానై శ్రీవెంకటేశు పాదములందుఁ
గాణాచి
యేపొద్దూఁగలుగువాఁడు యెక్కువగాలేఁడా
[9–68

ఏలాటాలు

యేఁటికయ్యానీవుమాతో యేలాటాలాడేవు
నాఁటకపు దాననా నవ్వేదానఁ గాకా
[18–278

యెగ్గులేకాతనికవి యేలాటాలై వుండఁగాను
కగ్గి కాంతాళించ నేలే కన్నవారికి
[18-374

ఏలిక బంటు వరుస
యేలి ప్రహ్లాదునికిఁగా హిరణ్యకశిపు నొద్ద
యేలిక బంటు వరుస లిందె చూపితిరి
[8-68

ఏవపుట్టు
అంచలఁ దెరువుకని యడతిఁ బడఁగనేలా
యించుకంత యేవ పుట్టదేమి పాపమయ్య
[11-27

ఏవ్వూరి కే వ్వూరు
వేవేగనరాని విభునితోడి పొందు
యేవ్వూరి కేవ్వూరు యేవ్వూరే
[12-177

ఏవ్వూరికేవ్వూరు ఏనాటి రుణము
సోవల నీ శరణము చొచ్చిన నాకు నివి
యేవ్వూరికేవ్వూరు యేనాఁటి రుణము
[11-126

ఏహి
నూలికోకఁ గట్టువడి నున్న నేనేమురినేను
యీలాగు నా బదుకెల్ల యేహీ నేను
[7-279

ఓ

ఓంటికాలనె యాఁగు
కని మీరు చని వరకాల చోరకుని
ఘనరోషమున నొంటికాలనె యాఁగి
[ప. యో. వి. 6-256

ఓంటిన యాసలు
వొంటివాఁడనై వుండివూరఁగలవెల్లాఁగోరే
వొంటిన యాసలతోడ నూహూ నేను
[7-279

ఓండు
మెండుగఁ జీరలు దీసి మెరసిన చేతుల
దుండగాలెంత నించినా దోసమనేమా
అండనే పదారువేల ఆయాలుమోచిన నీమై
వొండె మా చన్నులు మోవనోవ దనీనా
[13-92

చెక్కున బెట్టినచేయి నేసవెట్టినట్టి చేయి
వొక్కటికాదా మనసొండు రెండాయ
[14-253

నిండఁ బన్నీరు చల్లరినిట్టూర్పు నించి
దండనె విసరె దప్పిఁ బొందీ
వొండుపచారాలు నేనొకటి నేసినా లోఁగీ
యెండలెల్లఁబాపి తగ నిటు రోడితేవే
[15-266

ఓందిలి
మందావులు కల్లలు మాకులెల్లా మొల్లలు
వొందిలి మాతోడి పొందు కోపుదువా
[13-209

ఇందుకంపె నేమినేతు నిదివో నేను
వొందిలిఁ దాఁవిలిచితే నూఁకొనవా నేను
[15-125

ఒక కాసు చెల్లింపకుండు
అకట యెన్నాళ్ళాయె నౌరౌర నగరి
కొకకాసు చెల్లింపకున్నాఁ డటంచు
[ప. యో. వి. 6-210

ఒకపొత్తునఁ గుడుచు
జడిగొని యేకాంత లోకాంతమై
మతిసంగతి నాపుఁ డీతఁడు
పొడలుచు వైదిక లౌకికముల నొక
పొత్తునఁగుడుచును యీతఁడు
[7-158

ఒక మొక్కు మొక్కు
భావించొక మొక్కుమొక్కి భారము
నీపై వేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు
[8-49

ఒకటి పదియారగు

వొకటి పదియారై యనుభవింపఁ
జేయుంగాని
ముక్తికిం దెరువు చూపనే రావు,
[వై. వ. మా. గే. 7

ఒకరిఁ దడవు

అకటా శ్రీ వెంకటాద్రీశ దాసులు
వొకరిఁ దడవుదురో హరిమాయా
[8-109

ఒక్క కొలికికిఁ దెచ్చు

బలు భూమి దూరి వొక్క కొలికికిఁ
దెచ్చినాఁడు
నిలిచి యంతరిక్షము నిండి భేదించినాఁడు
[11-10

ఒక్కపాటు అగు

యెలమి శ్రీ వెంకటేశుఁ డింతలో విచ్చేసి
కూడె
పలుకుఁబంతమునొక్క పాటాయఁ గదవే
[15-50

ఒక్కసరి

ఇందరు నీకొక్కసరి యెక్కువ తక్కువ
లేదు
చెంది నీసుద్దులా యేమి చిత్రమో కాని
[10-8

ఒక్కు

విందుల నెవ్వరియింట వేఁడిపాలారగించితి
కందువ నీమోవి నొక్కెఁ గటకటా!
[17-332

ఒగరు

నిగిడి శ్రీవెంకటేశ నీ మహిమలే యవి
ఒగరులేక మన సొడఁబడి వుంటేను
[11-178

ఒగరువేయు

చిగురుటధరము చిందఁజొచ్చె నింతలోనే
వొగరువేసునో యేమో వోపుదువా నీవు
[14-133

ఒగ్గాలివాడు

ఒగ్గాలివాఁడుగదె వో యమ్మా
నిగ్గున నాకగపడె చిలుకచందమున
[16-2-115

ఒగ్గు

దగ్గరి విన్నపానకు తరుణి గాచుకుండఁగా
వొగ్గకవుంటివి తడవున్న దాఁకాను
[17-144

ఒచ్చముదీర

మెచ్చమి కానేఁటికి మేకుల నిన్నుఁబొగడి
వొచ్చముదీరా నాతఁడు వుపచరించగను
[15-209

ఒట్టి

వొట్టినసీకాఁగిలయోధ్యలోని పట్టము
నెట్టన శ్రీవెంకటేశ నీ దేవికి
అట్టుగా నీ వింతలో నాఱడి రాజ్యమేలితివి
యిట్టె మరురాజ్యమేలె యింతి రతులను
[15-228

ఒట్టికొను

వూపిరిమోచిననాఁడే వొట్టికొంటి నాసలెల్లా
మాపుదాఁకా వేసరిన మానఁ బొయ్యానా
[8-53

ఒట్టిన సొమ్ము

వొట్టినసొమ్ముకు వేరొకరు చేయి చాఁచితే
తట్టినీవు వహించుకోఁ దగదా నర్వేశ్వరా
[6-36

ఒట్టుక

పట్టినదే పంతమా పైకొని మాటాడరాదా
గుట్టుతో నీ పతిచెంతఁ గూచుండఁగా
వొట్టుకదోసములేదు వొగినీకుఁబొద్దువోదు
పెట్టే గిలిగింతలకే బెట్టి నవ్వరాదా
[13-101

ఒట్టుకమాటలు

గట్టిన చనుమొనలైతే కరసానఁబట్టేని
వొట్టుకమాటలె తేనెలూరఁగని
[13-87

ఒట్టుకొను
ఇట్టుండవలదా యిరవైన మోహము
వొట్టుకొనీఁ జెమటలు ఉవ్విళ్ళూరను
[13–118

ఒట్టుదిద్దు
చుట్టైన దివి సోమసూర్య వీథులకు
నొట్టుదిద్దెడు సూర్యసోమ వీథులును
[ప. యో. వి. [3–771

ఒడచూఱలగు
ఒట్టినసొమ్మెల్ల నుడచూఱఁగాఁగఁ
బట్టి లేదను సర్వభక్షకులార
[ప. యో. వి. 4–1199

ఒడబడికె
మనసులో నంతలో వొడలుడికె
చేసి మలయుచునేవే నిలుతువు
కనుఁగొన నీవే సుజ్ఞానమార్గము
కైవసముగాఁ దెలుపుదువు
[8–240

ఒడలిమోపు
పాపపుణ్య లంపటాలఁ బరగిన జీవునికి
నోపననవచ్చునా వొడలిమోపు
[10–88

ఒడలి రోఁతలు
కడనుండే విజ్ఞానికిఁ గాదిటువలెను
వొడలిరోఁతలు చూచి వూరకైన నవ్వును
[9–78

ఒడలుమాను
ఓహో వొడలు మాని(మా వొడలునేఁ)
వోపికె గడు మేలు
యాహల నీ వుపకార మేమని నుతింతు
[10–41

ఒడలు మోయు
ఒక్కఁడే యీ జీవుఁడు
వొడలు మోవనినాఁడు
యెక్కడికెక్కడి మాయ యేమి
గట్టుకొనెనో
[8–263

ఒడలెత్తు
పశుమృగాదుల వొడలెత్తినప్పుడు
పాయని బందుగుఁ డితఁ డొకఁడే
విశదపు దుఃఖపు వేళలనైనా
విడువని బంధువుఁ డితఁ డొకఁడే
[11–104

ఒడలోము
జడిగొన్నగుక్కిళ్ల చవిగొన్న యందాఁక
వొడలో మూటలు మోహ
ముడుగు నందాఁకా
[5–152

వుడుగని కర్మము లొడ లోముటలును
జడులము మా కిది సహజము
[10–15

ఒడలోముకొను
వొడలోము కొనకుంటే వుపేంద్రుఁడు
రక్షించు
పొడిఁబడకుంటేనే పూర్ణభావ మలరు
[8–152

ఒడికపు రాజసము
పడఁతు లిద్దరిమీఁద బాదములు చాఁచుకొని
వొడికపు రాజసాన నొత్తిగిలి
[5–303

ఒడికము
వొడికాన విడెమిచ్చి వున్నతిఁజేతులచాఁచి
కడపలోననె వుండి కాంతయదే
[15–248

ఒడిగట్టు
ఎన్నఁడిక యేది గొలఁదిపాటు
వున్నతలపు మాయలకే వొడిగట్టవలనె
[9–151

వేగిలేచి సంసార విధులకే వొడిగట్టి
యేగతిఁ గొపరిసిపై నేఁట (?) వేసేము
[10–2

పాపముఁ బుణ్యము పరగ నొకటనదె
వోపిన వారలు వొడిఁగట్టేది
[10–218

ఒచ్చపుఁబాపాలకెల్లా నొడిగట్టె మనసు
బచ్చనచంచలముల బాటిచెడెమనసు
[11-40

ఒడిగట్టుకొను
వొడిఁగట్టుకొనిన వుభయకర్మములు
గడి దాఁటినపుడె కైవల్యము
[9-287

ఒడిపికట్టు
ఒడిపికట్టుకు వంక నొకవంక డిగ్గి
కడు నేమరిల సందుకట్టుగాఁ జూచి
[ప. యో. వి. 7-99

ఒడివటి
వొలిసీ నొల్లని నిన్ను వొడివటి
తీయుటకంటే
అలిగి నేనుఁ బవళించు టదియే మేలు
[17-327

ఒడివట్టి తీయు
వద్దనుండి నీకాపె వలపులు రేఁచఁగాను
బుద్ధిచెప్పితే వినేవా పొరుగువారు
వుద్దండాననె నిన్ను వొడివట్టి తియ్యగాను
కొద్దినుంటి వింతేకాక గుణమెరిఁగేవా
[17-20

ఒడివట్టు
వొడివట్టి నన్నింత వొడఁబరచ నేలయ్య
వుడుకు నిట్టూర్పుగాలి వెఱ్ఱు సోఁకీని
[18-381

ఆడనుండి గందము వీ కంపఁగాఁ
దెచ్చితి మింతే
వూటిగపు వారి నేల వొడివట్టేవు
[18-398

ఒడులు
ఊరకున్నా నెఱఁగడు వొడులు
సోదించ వచ్చీ
కేరి వొక్కరొక్కరమే గెలువఁగ లేమా
[13-134

ఒడ్డారము
చెప్పినట్టు నేసితేను చిత్తమేపో చుట్టము
యెప్పుడూ వొడ్డారమైతే నెరఁగఁగాని
[14-215

అడ్డమాడకువమ్మ నీ వాతనితోను
వొడ్డార మతఁడు నీతో నొనరించీనా
[17-448

ఒడ్డుఁబొడవు
ఒడ్డుఁ బొడవగు గుబ్బ లొరయుచు
గానరాఁగా
దొడ్డవారికిఁ బయ్యద తూల నింత యేఁటికి
[4-30

ఒడ్డుకొను
వొయ్యనె ధనధాన్యాలు వొడ్డుకొని
వుండఁగాను
అయ్యో సుజ్ఞానము లల్లాడఁ బడెనా
[అ. 16-21

చేయొత్తియొడ్డుకోకువే చేరియానవెట్టకువే
చాయల నాఁడు నీ చల్లలంటీని
[18-385

ఒడ్డుదప్పులు
ఒకరికొకరు వొడ్డుదప్పులనే
పకపక నవ్వు పచరించేరు
[8-162

ఒత్తగిలి బోరగిలి వుండు
వొత్తగిలి బోరగిలి వుండఁజొచ్చేఁ
గృష్ణుఁడు
తత్తరానఁ గూర్మావతారమైన గతిని
[10-262

ఒత్తినచేఁతలు
చిత్తమో కర్మమో జీవుఁడో దేవుఁడో
వొత్తిన యాచేఁత లొకరివి గావు
[5-212

ఒత్తుకోలు
చిత్తమువచ్చి నావద్దచేరి వున్నాఁడవు గాక
వొత్తుకోలు వలపైతే వుండేవా నీవు
[17-337

ఒత్తుకోలుసేయు

వుడివోని యాసలు వొత్తుకోలుసేయఁగాను
యిడియక యీ ప్రాణుఁడేల మానును
[16-1-8

ఒదికిలు

ఖిన్నుఁడై వారి వాకిటనున్న పంచ
తిన్నెపై వొదికిలి దేవుఁడా యనుచు
[ప. యో. వి. 4-832

ఒద్దికి

వహికెక్కుఁ ద్రిపురాల వనితల బోధించి
మహి నిందర వొద్దికి మరలినట్లు
[9-144

ఒప్పగొను

చెప్పితేఁబాసునందురు చేసిన దోసములెల్లా
వొప్పగొని మన్నించ నుచితమౌ నీకు
[7-77

ఒప్పన

ఎట్టువలసినాఁజేయు మేమీనన నేరమయ్యా
వొట్టిన నామనసు నీకొప్పన సుమ్మయ్యా
[9-16

ఒప్పనగొను

యిప్పల్లేరులాయ మోవి యేమోయి
వొప్పనగొనుమీ నేడు వోవోయి
[13-250

వాటమై యెవ్వరికిని వసముగావు
పాటించి పీటిని వొప్పన గొనవయ్యా
[10-154

ఒప్పనచేయు

అంచల నీవంతర్యామివై న యీదేహము
పంచేంద్రియముల కొప్పన సేతురా
[8-55

అందపు శ్రీవెంకటేశ యన్నియు
నీమాయ లివి
పొంది నీ కొప్పననేసి భోగింతమయ్య
[10-253

ప్రాణేశ దయఁజూడు వదరితివేని
ప్రాణము ల్నీకు నొప్పన నేతుమింక
[అ. మ. క. 23-58

ఒప్పనము సేయు

నీతితో శ్రీ వెంకటేశ నీపాలివాఁడఁ గాన
బాతితో సర్వము నీ కొప్పనముసేసితిని
[9-154

ఒబ్బిడి

వొబ్బిడైన వేదమార్గ మొల్లని
పుణ్యమంచేవు
జిబ్బిటాయ తపమేల జీవుఁడ
[16-1-14

ఒమ్ము

మమ్మునేల కడువేరు మాటిమాఁటికి
వొమ్మదు మాకు వలపులో చెలులాల
[17-399

ఒరఁగుదిద్దు

ఉరుతరంబగు దీని యొరఁగు దిద్దంగ
వెరవుగల్గిన మాకు వినిపింపుమనిన
[ప. యో. వి. 521

ఒరగోసుకొను

వొడ్డినగర్భాన నాతో వొర గోసుకొన్నది
సడ్డలాడి నీవింత చనవు లిచ్చితివా
[శృం. 16-52

ఒరటు

చెప్పరాని తిట్టుదిట్టి చేయెత్తి మొక్కితేను
వొప్పుగొనవద్దా మరి వొరట్లేమిటికి
[13-243

అపకార మింతేకాని వొరటుగాదు
కపటాలు మాని సతిఁ గాఁగిలించవయ్యా
[14-111

యీహల మనసురాక యితవెంతనేసినాను
వూహించి చూచినను వొరటువై తోఁచును
[17-394

ఒరతొమ్మిదిచాఁచు

వొరసేవదేమోయి వోఁబావ నన్ను
వొరసేఁబో నీకు చాలె వోమరఁదల
వొరకునెత్తుకు సరి వోఁ బావ నీవె
వొర తొమ్మిది చాఁచావో వోమఁరదలా
[15–57

ఒరపరి

వుంటిమి నీ వన్నిటాను వొర సరివొదువు
పెంటపట్టు సరసాలఁ బెనఁగనేలా
[15–231

ఒరపులాడు

ఒరపులాడకపోవె వోసి మాయ నాతోఁ
దొరలేవు నినుముట్ట దోసము
[11–3–41

ఒరపోలిక

ఇయ్యంతి మురిపెము యెట్టుండెనే
ఒయ్యారముతో నొఁరపోలికనో యనఁగా
[4–124

ఒరసుదైవాలు

పరుసవారిఁ బిలువ (చలువ?)
బడిబడిఁ బారితెంచి
ఒరసుదైవాల మిండఁ డూళ్ళవెంట
[11–2–69

ఒట్టి

వొట్టియై ప్రకృతి వొరసి వేఁటలో
యిట్టి పలెనే యెలయించీని
[81–224

ఒలపఱిము

ఒలపఱిములే నొక్కఁ దేవుఁడవు
నలినాక్షి వూర నమో నమో
[11–97

ఒలయు

కలికి సూడిదవట్టి కమలపు మొగ్గలను
వొలిసి నీ వురమున వొత్తుకొంటివి
[14–19

ఒలసే నొల్లములు

ఎలజవ్వనము కొల్లలీదొ వాదొ
ఒలసీ నొల్లములనీ వొల్లకుంటే నొల్లవు
[4–119

ఒలియు

బలిమి శ్రీవెంకటేశ పట్టి నన్నుఁ గూడితివి
వొలిసే నీ తలపులోన వుండేరా నేను
[17–260

బలిమిలోనై నమీఁదఁ బంతమాడఁబనిలేదు
వొలిసి కాఁగిట నిట్టి వుండు మనరే
[17–277

ఒలిసినొల్లములు

ఎంతనడ కెంతవడి యేమిచలఁచు
కొంటివో
యింతవొలసీ నొల్లము లెరఁగదా చెలియా
[17–293

ఒలుగులు వారు

సలిగె మాటాడితే సాదించేవారు గలరా
వొలుగులు వారఁగ నవ్వుదురుగాక
[14–98

ఒల్లనొలు

కమ్మినీకు మోహించి కానుకియ్యఁగానువట్టి
కొమ్మల నిమ్మపండ్లందుకొమ్మందువా
వుమ్మడిఁజూచినవారు వొల్ల నాలుగాఁగాను
యెమ్మెల కిప్పుడితఁ డింత నేనె ననరా
[13–115

ఒళజొత్తులు

జొత్తులుగా గరంగె వొళజొత్తుల
నాడుము వెంకటేశ్వరా
[శృం. వృ. ప. శ. 38

ఒళవు

తనువే వొళవు తలయే దండెకాయ
ఘనమై వూర్పులు రెండు కట్టినతాళ్లు
[9–178

యెలమి శ్రీవెంకటేశ యిట్టి నీవినయాలకు
వొళవుగా సిగ్గుపడ నోపుదునా నేను
[14–202

ఒళ్ళఁదప్పు
యెక్కుడు నీసవ్వులకు నీసడింతు వింతెకాక
యెక్కడానీవొళ్ళఁదప్పులెంచజోటుగలదా
[17–106

ఒళ్ళబట్టు
వూహల నభోగమెల్లా వొళ్ళఁబట్టి
నంటానుంతె
దాహముతోడ నినుము దాగిన నీరాయఁగా
[8–41

ఒళ్ళఁబెట్టు
యిల్లిదె శ్రీవెంకటేశ యిటనన్నుఁగూడితివి
వొళ్ళఁబెట్టిన సొమ్ములివొద్దికెఁగూడఁదవా
[13–254

ఓ

ఓక
రాసికిమీఁద మిక్కిలి రాకాసితులున్నారు
మోసమోక యేలుకో నీ మోహమునను
[14–262

ఓగు నూతులు
ఆయములుసోఁకనాతఁడానలెల్లబెట్టుకోఁగా
యీయెడ నవ్వులు నవ్వే వేమమ్మ నీవు
వోయమ్మ శ్రీవెంకటేశుఁ డోగు
నూతులలోఁ గూడె
నీయిచ్చ నాతఁడున్నాఁడు నివుమెచ్చరాదా
[17–385

ఓజ(=పాడి, ధర్మం,)
ఇల్లాలికిదె వోజా యిచ్చకమే వలెఁగాక
వొల్లని ఆతఁడు దానే వొద్దికయ్యాఁ గాక
[17–286

ఆనవెట్టకుర నీ వన్నట్టే ఏనేఁగాని
మాన వెంత చెప్పినా నీమంకు వోజలూ
[17–317

ఒదన్నా మానవు నీవోజ లిట్టివి
పెద్దరికములు సేయుచుఁ బ్రియములాడేవు
[17–499

ఓచిక (?)
చూచినయండెల్ల చూపును రూపము
వోచిక (?) బొగడిన వుండునోటను
[8–141

ఓజ
నీవోజ గా దిది నిన్నెఅగనా
బూవపుసరసాలేల వూఁచవచ్చేవూ ?
[17–3

ఓజకు వచ్చు
అన్నిటాయిచ్చలాడి సుద్దాత్మురాలనై తేను
వున్నతి వోజకువచ్చి వుచ్చన మెచ్చేవు
[13–102

ఓజ తప్పు
యేజాతి నోరికైన నెంగిలిలేని మంత్రము
వోజదప్పితేఁ జెడక వుండే మంత్రము
[6–153

ఓజలు దిద్దు
యెగ్గుపట్టిమాటునేనే నిటువంటివాఁడవని
దిగ్గన నీవోజలు దిద్దేనా నేనయ్యా
[17–144

ఓజా(?)
అద్దుక శ్రీవెంకటేశ అంతర్యామివి నీవు
వొద్దికతో రక్షించు నావోజఁ(?)దోడు
[8–216

ఓటు
తరితీపులవల్లను తమి వుట్టిమీఁద మీఁద
కెరలిన వోట్లలో కిసరులు వానెను
[14–72

ఓడబేరము

వోపినవారికి వయసోడ బేరమువంటిది
వోపనివారికి వేఁట వుచ్చువంటిది
[13–204

ఓడబేహారి

తగిన సంసారసముద్రములోనఁ దిరిగెడి
బిగువు దేహపుటోడ బేహారివాఁడ
[9–35

ఓడ విడిచి వదరిడు

ఇంటివేలుపు వేంకటేశుఁగొలువక పరుల
వెంటఁ దిరుగుట దోడవిడిచి వదరిడుట
[11–3–38

ఓడికజేయు

ఆడికఁబొందనంచు నిజమాడి మరి
నన్నుఁగూడి జూద మి
ట్లోడి కలంగి సాక్షి సతి నోడికఁ
జేతురె వేంకటేశ్వరా
[శృం. వృ. ప. శ. 44

ఓడుపడు

దొడ్డతన మేదియందు దొరయాడ
నున్నవాఁడు
వొడ్డి హరిఁగొలువక వోడుపడె జీవుఁడు
[6–13

ఓడుపోవు

ఓడుపోయినట్టి వుంగిటి బతుకుల
యీడగిలఁబడే మేమొకో
అ. *[16–1–5*

ఓఁదానఁబడు

అండనే మోహాంధకార మనెడి
మా దిగ్గజము
దండి మీ దయనేటి వోఁదానఁబడెను
[5–331

జనులలో నుత్తమపు జన్మమే నమ్మితినా
వొనరఁ గర్మమనే వోఁదానఁ బడినది
[6–20

ఓపనోపేనను

వోపనోపే ననరాదు వొద్దిక శ్రీవెంకటేశు
చేపట్టిన మాయలోనఁ జిక్కినది లోకము
[10–193

ఓపిక వోపములు

వోపిక వోపములుదుటు చూపెఱిది(వి),
చేపట్టుకయిటు చెలఁగే మిదివో
[10–294

ఓపె

అందివాదులకు వచ్చేవదే మోపె
మందపసులు దవ్వేఁగె మమ్ము విడవోపె
[13–12

ఓమరు

పొల్లవోనిపూవుల పుప్పొడి పొది నేనెనే
వొల్లనన్నఁబోదు దీని కోమరమ్మ చెలులా
[16–2–44

ఓము

ఏమి భాష్యముననో యిటు విచ్చేసితిగాక
వోమి నీ యవసరము వొకరికి నచ్చునా
[13–22

నేమమున మాటాడఁగా నేరకుండినాఁ జవి
వోముచును ముద్దరాలై వుండినాఁ జవి
[13–65

మేమాడుఁ దనతోడ వేసరితిమిన్నిటాను
వోముచు నెన్నాళ్ళుదాఁకా వోరుచుక
వుందునే
[17–437

ఓముకొను

యీమురికి దేహమెకా యెంతగాలమైన
నేను
వోముకొంటా భువిమీఁద నుండఁగోరేది
[18–288

ఓరంతప్రొద్దు

వొప్పించె నాసలకు వోరంతప్రొద్దు
తిప్పించె కోరికల తిరిగి నలుగడల
[8–127

ఓరంతప్రొద్దు నొసఁగు

కోరినవారికిఁ గోరిన వరములు
ఓరంతప్రొద్దు నొసఁగుచును
[11–3–108

ఓరపారు

తారుమారు తాఁకు సోఁకు తప్పుఁదోఁపు
లిన్నియు
వోరపారులేనివెల్ల వొక్కటికా నిజము
[5–91

ఓరసేయు

భారపు వెంకటగిరి బాపఁడా మమ్ము
వోరనేయక కూడితి వో బాఁపఁడా
[4–90

అందు నున్నందుల కావగింజంత
చిందునేసిన నోర నేసిననైన
[ప. యో. వి. 7–1080

వోరనేయుచు నెంతలేదని
వూరకే మీ రుంటిరేనియు
వారికినిఁ గొఱగాను నే నెవ్వరిని
నెఱఁగను మిమ్మేకాని
[6–35

ఓరికొట్లు

ఓరిపోయదేడ సుద్ది వుండఁబట్టదా (వోసి)
వోరికొట్లు గొట్టగా వొద్దికి వచ్చితినే
[17–346

ఓలవేయు

యేలుకొన్నవానివలె నెవ్వరుంటానెరఁగను
వోలవేయవచ్చి నాపై నో యమ్మ వీఁడు
[16–2–6

బాలుఁడు నేనేటి పనులా
ఓలవేయవచ్చి నో యమ్మా
[16–2–81

చెల్లఁబోకె కోకుంటినా సిగ్గున నుంటిఁగాక
వొల్లనె నన్నింత దూరి వోలవేసేవు
[17–252

మిక్కిలి వాసికత్తెవు మించి వోరుచు
నాతఁడు
వొక్కఁడైతిరిఁక నీపై నోలవేసేనా
[17–448

ఓలివెట్టు

ఓలివెట్టక మున్న యువిద దా నిన్న
నిన్నడిఁ బొడగాంచె నిరతి నో దేవ
[చక్ర. మం. 97

ఓవ

శ్రీవెంకటేశ నీవు చెలియఁ గూడినవేళ
ఆవటించి నిజలక్ష్మి యనవచ్చును
వోవల నీసొమ్ములలో వురమునమోచువేళ
దేవి యలమేలుమంగ దిష్టమనవచ్చును
[15–56

ఓవ(లు)

ఓవలనే వేగిరించి వూరకె నిందలుగట్టి
శ్రీవెంకటేశ్వరుఁ జూచి సిగ్గువడియున్నది
[17–256

ఓవలు (?)

పూవులనొప్పెల్లజార పుడిసిట నిన్నునెత్తి
వో వలపతికి లోనై వుండవే కొంతా
[17–176

ఓవలపెట్టు

వోవరిలో నాచేతికి వొంటిఁ జిక్కి
యిప్పుడిట్టె
వోవలబెట్టెనంటా వొ ల్లేలయ్యా
[14–226

ఓవరి

శ్రీవెంకటేశ్వరునికి చెలి యలమేలుమంగ
వోవరిగా నెలకొని వురముపై నున్నది
[13–198

నీవే నేనైతే నిలిచుందువా ఆడ
వోవరి నామీఁద నొరగుందువు గాక
[15–95

చేవదేర విన్న నదె చిలుకచేఁ బిలిపించి
వోవరిలోఁ బానుపుపైనుండి మగువ
[15–248

వున్నది నీ రాకగోరి వోవరిలోపల నిట్టె
విన్నపమిదె యింటికి విచ్చేయవయ్యా
[15–265

ఓవరి నందలి మేలు

శ్రీవెంకటేశ్వరుని నేవ దనకెప్పుడబ్బె
వోవరి నందలి మేలు వొల్లనన్నఁ బోదు
[5–330

ఓవనేయు

లావుల నీమన్ననకొలఁదులవారము నేము
వోవనేని మమ్మునేల వొరనేవు విభుడా
[14–285

ఓవోయి

ఇద్దరము నిద్దరమే వోవోయి
వద్దు సుమ్మీ వట్టి పంతాలో వోయి
[13–250

ఓసరించు

ఓసరించి యేమిటికి నోపినట్టిదానఁగాను
ఆసలరఁచుఁ బుణ్యమదేసుమ్మి యిఁకను
[13–36

ఓ హరిసాహరి

ఆకట యీజగతి నోహరిని సాహరిని
యొకఁడు నాతోఁ బోరనోపునే పోర
[ప. యో. వి. 6–465

ఔ

ఔఁగాదను

వెలసినదేహము విషయాధీనము
యిల నౌఁగాదన నెవ్వఁడనయ్యా
[9–150

చాయలనే యెడనెడ నేనేమి చూచినా
సర్వము నీ ధ్యానమే కాక
యీయెడ నీ యర్థములో నితరంబిది
యోఁగాదన నెడమేదయ్యా
[10–76

దైవమా నీకల్పనలు తగనీవే యెఱఁగుదు
పీవల నౌఁగాదన నితరుల వశమా
[10–121

ఔఁగాములు

వూరకే మాయింట నీవు వొదవిన పాటి నీ
వొరగించవయ్య చవు లౌఁగాము లెంచకా
[6–60

అతని నడుగవో చిత్రగుప్త నా యందలి
యౌఁగాము లన్నియును
అతఁడే మీకుత్తరము చెప్పెడిని యన్ని
టికిని మముఁ దడవకుమీ
[7–60

ఇదె మున్ను నీవు మా కిచ్చిన పత్ర
మదె సాఁటిలున్నార లౌగాములకును
[ప. యో. వి. 7–1072

ఔభళపు సింహము

నానాటికిఁ బెరగని నరసింహము
ఆనుక వరమునిచ్చి నౌభళపు సింహము
[8–153

ఔభళము

కాఁగలించుక యిందిర కనులవలపు చల్లి
ఆఁగెను శ్రీవెంకటేశు నౌభళా నను
[14–140

క

కంకణదారాలు

యియ్యెడ నాయెడ మీ యిద్దరి సరసములు
కయ్యములు లేని కంకణ దారాలాయ
[15–24

కంకణముగట్టు

నీకంకణముగట్టి నట్టి నెలత నేను
ఆకంటు దీరుచవయ్యా అపరాధి నేను
[14–9

కంకణము కట్టుకొను

గరిమమాటాడితే నాకంకణముగట్టుకొంట
సరుగరావే యేల జాగులు నేసేను
[14–168

కంకణము సూడిగములు

కంకణసూడిగములెకడు నీతోమాటలాడీ
యింక ననుమానము నీకేటికే నేడు
[15–236

కంకణాలు కట్టు

కందువమాటలనే కంకణాలు కట్టికట్టి
సందడిఁ బెండ్లాడేవు చతురుఁడవు
[14–148

కంకి

కంకిగ బహునరకంబులు చొచ్చితి
నింకా భయము మది యెరఁగను
[9–28

కంకిగఁ జెరువులు కాల్వలనంటా
లంకెల నిర్మితమయ్యా నివిగో
[9–93

కొంకక నీ రతులకు గులి నీ దేవులేకాక
పంకలొత్తే చెలులము వావిచెప్పేమా
కంకిగా శ్రీవెంకటేశ కంకదానేవచ్చికూడె
లంకెల చుట్టాలము మేలములాడేమా
[14–37

వంకలచంద్రులనించి వాఁడివెట్టఁగాక నీకు
కంకిగారాతులలో ఘాతవేసునా
[14–112

కంగనాడు

బంగారు మెఱుఁగు చాయ
పడతి నొకతెఁగూడి
కంగనాడేవు నాతో కానియ్యరా
[శృం. నం. 12–51

కంగు

కొంగు జారినంతలోనే కూలెను
త్రిపురములు
కంగి గమనించినంతనే కలి
దోషములు మానె
[6–756

యింగితానగానరాదా యేలమొరఁగేవునాకు
కంగవద్ద ఆపెఁ జూచే కంగనైతిఁ గాక
[13–29

కొంగులేలపట్టను గుట్టున నుండిన వారి
కంగి వున్నవారులేరా కామినులు
[41–207

కంగుదేసు

సింగారించుకొనఁబోతే చీరగట్టవచ్చిఁ దానె
కంగుదేరిన బిడ్డనిఁ గంటివో యమ్మా
[13–188

కంచపు గాలావటించు

కంచపుగాలావటించే కలిమిలోవారమింతే
చంచలపు టాసలు చేయి చాఁచ నేఁటికి
[9–45

కంచపు పంతము

కంచపు పంతపు దానివి మాకత
లాలకించనేవే యీ
పంచల మాయలుమాని పదరాదా
[15–100

కంచపుఁ బెండ్లి

యెంచఁగ శ్రీవెంకటేశ యిందిర
వీ కూటములు
కంచపుఁబెండ్లి మీకు గలిగెఁగా నేడు
[15–129

కంచపు రతి

యెంచఁగ శ్రీవెంకటేశుఁడేలె నించుకే
కంచపురతి యొసఁగె కదుమకువే
[13–155

కంచము కూడు

మంచమువైఁ దలపోతు మండె
మేళమని యన
కంచము కూ డర్పింతుఁ గాదననేర
[7–89

గట్టిగా నెవ్వరెవ్వరి కంచముకూడో
యీ మాయ
దట్టపు సంసారముల ధర్ముములై యున్నవి
[7–124

కంచముకూడును కట్టిన కోకయు
వంచన మేనికి వలసిన దింతే
[10–242

కంచముపొత్తు

కంచము పొత్తుకురాఁగఁ గప్పురానవేసితిని
యెంచక యెవ్వరిది మేలేర్పరచరే
[14–43

కంచముపొత్తువాఁడవు గనక నీ పాదాలకు
వంచనలేక యేల వాడి మొక్కేఁ నేను
[14–126

కంచములోని కూడు

యెంచరాని సురులవి యెన్నిగలిగినా
కంచములోని కూడే కలిగినది
[9–249

కంచాన నన్నముపెట్టి కాచు

అంచల దేవతలకు నమ్మకమిచ్చిన నీవు
కంచాన నన్నముపెట్టి కాచుట వన్నెంత
[7–217

కంచుఁగుత్తిక

కంచుఁగుత్తికల వారి గానములఁ
జొక్కి చొక్కి
కంచుఁబెంచునాయఁటో నాకడలేనిగుణము
[5–226

కంచుఁబదను

కంచుఁబదనుల కాంకల నేఁడిచ్చి
వంచుకొన నీకు వశమా
[14–289

కంచుఁబెంచు నగు

కంచుఁగుత్తికల వారి గానములఁ
జొక్కి చొక్కి
కంచుఁబెంచునాయఁటో నాకడలేనిగుణము
[5–226

కంచునుఁ బెంచును

మంచిదివో సంసారము మద
మత్సరములు మానిన
కంచునఁ బెంచును నొకసరిగాఁదాఁ
జూచినను
[5–45

కంటగించు

ఇంటికి రావయ్యా యిఁకనేఁటికి
కంటగించఁ దొల్లింటి కతలెన్ని లేవు
[14–160

కంటమాల

కంటిఁగంటి వాఁడెవాఁడె
ఘనమైన ముత్యాల
కంటమాలలే పదకములా నవే
[5–75

ఇదిగదే తనమేన యెరవుల కంటమాల
బెదరక నామెడఁ బెట్టవచ్చిని
[13–48

కంటవాయు

యింటికి విచ్చేయవయ్య యేమైనాఁ
జేనెఁగాని
కంటువాని నందుమీఁద కడుఁ దడవేటికి
[18–31

కంటుదీరుచు
నీ కంకణము కట్టినట్టి నెలఁత నేను
ఆకంటు దీరుచవయ్యా అపరాధి నేను
[14-9

కంటువాయు
అరిదిశ్రీవెంకటేశఁ డలమేలుమంగఁగూడి
గరుడనిమీఁదనెక్కి కంటువాయనేనెను
[6-107

కండగట్టుకొను
చెనకి నేనె పూజనేయఁగా మెచ్చెకంటే
నేను కొనేవండేమి కండగట్టు కొంటిమో
[16-1-34

కండగట్టుకొంటివా వేంకటరమణుఁడ దీన
బండునేసితివి నన్ను బాపురా లోకానను
[12-62

కండగర్వము
అనియని పంతంబులాడు నాయక్క-
కనుగొని యేనును గండగర్వమున
[ప. యౌ. వి. 4-1500

కందుకుందు
కాకివోటుజముచేత కందుకుందు మరుచేత
మాకా పనిగాదు మనుజులాల
[5-102

కందువలంటు
గక్క-నఁ గవించుక కందువ లంటేవు
నేఁడు
[17-272

కందువవేళ
కాటుకకన్నులజూచి కందువవేళలుగాచి
చాటిచెప్పేఁగాక యిఁక జాగు లేదే
[14-3

కందువాయు
ముప్పిరి నా కందువాయు ముందటికి
వచ్చితిమి
[17-435

కంబము సాము
కాంతనీతో కౌఁగిటిలో కంబముసాముసేసె
అంతటా నీవు పెన్నుద్ది వందుకైతివి
[శృం. సం. 18-314

కంబానవెళ్లు
మనసున దలఁచితే మాటలఁ బిలిచెనంటా
తనిసి కంబానవెళ్లే దైవమవుగా
[9-162

కకిపికలు
వొకమానఁ జేదూ వొకమానఁ దీపూ
కకిపికలై రెండూఁగలవే తొల్లి
[10-5

కక్క-ర
నిక్క- తుమ్మిదలవంటి నెఱులెల్లాఁ
దెల్లనాయ
కక్క-ర మాయమేను కాంక్షలు నుడుగవు
[6-4

కక్క-సపెట్టు
కక్క-సపెట్టినన వలవుగల్గిన
పాటియెకాక యీగినేఁ
డెక్కు-డు వచ్చునే సుదతు
లేఁకరినంతనె వెంకటేశ్వరా
[శృం. వృ. ప. శ. 70

కక్క-సమగు
నెక్కొన్న వానలో నిలువక రమ్ము
కక్క-సంబైన యిక్క-డ నీవు మేము
[ప. యౌ. వి. 858

వుక్కు-న గర్వించి యుబ్బుదు సగ్గుదు
కక్క-సమైనది కడగనరాదు
[10-293

కకూ-రితి తనము
కకూ-రితి తనమేల కడదాఁకాను
అక్క-రత నిఁక నిజమాడి బదుకరాదా
[14-172

కగ్గుదేరు

వెగ్గళించెఁబులకలు వెటుకలు గనమాయ
కగ్గుదేరనేమని కానుకలిచ్చెను
13–275

అగ్గమై నీచిత్తమురాననిన్నిటనాతఁడుగూడె
కగ్గుదేరి నంచుఁమీఁద గవటము చెల్లునా
[17–340

కగ్గులు ముగ్గులు

నుగ్గుచంబులై నుఱుములై జడిసి
కగ్గులై ముగ్గులై కకపికలగుచు
[ద్వి. అ. మ. క. 4218

కచ్చు

పచ్చినేతలెల్లాఁ జేసి పదరకుమీ అయ్య
కచ్చుకపెట్టుకవుండే నీకొఁగిటిలోదానను
[14–145

కచ్చుపెట్టు

నిచ్చలునిద్రాధ్యాస నిర్మల యోగినైతి
కచ్చుపెట్టి మేలుకొని ఘనకర్మనైతి
[5–290

చొచ్చితి నీకు శరణు సుదులిఁక నేఁటికి
కచ్చుపెట్టిరి వల్లాఁ గలిగేదేమీ
[6–176

కచ్చుపెట్టు శ్రీవెంకటపతి దాసుఁడైతే
హెచ్చుకుండేమిలేదు యేలినవాఁడితఁడే
[10–264

కచ్చుపెట్టుకుండవలె కానుక లందుకోవలె
కొచ్చి విన్నవించరే కొలువు వేళాయెను
[18–138

కటారికాఁడు

కక్కసించి పెనఁగేవు కటారికాఁడవావోరి
వొక్కమాఁటె యింతయితేను పరా నేను
[17–237

కటారు పరుజుబు

వాఁడి వూకంచెరటరే వన్నెలవాఁడు
పైటిమోలము కటారు పరుజాలవాఁడు
[13–116

కట్టుకానికలు

కడిఁచగవు చెప్పేవు కట్టకానికలు వెట్టి
అడిగితిమా నిన్ను నయ్యో నేము
[శృం. 16–2–77

కట్టడ

కట్టడలోనే మేనఁ గస్తూరి నేఁ బోయగాను
అట్టి కాఁగిలించుమంటా నానావెట్టేవు
[17–504

కట్టడిమతి

కచ్చుపెట్టి నేనెంత కట్టడి మతి దాననో
యెచ్చి నా జవ్వన దుదమింక నేనె నన్ను
[17–519

కట్టనికట్టు

తగుచుట్టరికాలలో ధనమె చుట్టరికము
జగతిఁ గట్టనికట్టు సంసారము
[9–262

కట్టల్క-నెండ

కట్టల్క-నెండలోఁ గమలాగ నడ్డ
పెట్టిన నయ్యెడ్డపెట్టు చాలించి
[ప. యో. వి. 4–1321

కట్టికవార

కారుకమ్మె నడురేయి గదచేఁ గట్టికవార
సారెసారెఁ బలుకరో జాలిజాలి
[10–166

కట్టుణి

యెగనెక్కెపు సవతు లేమేమో
నవ్వఁగఁ జూచి
మొగము చూడక నామోము వంచితి
తగవెఱఁగక నేనే తమకించితి నీమీఁద
జిగి నన్నింత కట్టిఁ జేసెగా దైవము
[17–393

కట్టిన ముడుపు

కట్టిన ముడుపగు ఘన కృష్ణ భక్తి
ముట్టిన పాపవిమోచనము
[9–275

చెట్టవట్టి బలిఁగాచిన నీవు నాకు
కట్టిన ముడుపలై కలవుగా నీవు
[11–55

కట్టుకంబము

కట్టుకంబంబులఁ గదియంగ జేర్చి
కట్టునేనుంగుల కరణి మీరలును
[ప. యో. వి. 501

కట్టుకొను

యెక్కువ నాతావము నీవేలకట్టుకొనేవునేఁ
బుక్కట నాలో నెట్టైనఁ చొరవేఁగా
[15–152

కట్టుగాడి

వసిమిఁ బాపమనేటి బండెలు మేసితిని
వేసరిదేహపు కట్టుగాడి నుంటిని
[10–227

కట్టువగట్లు

కట్టువగట్లు కందువ కుచములు
వట్టు శ్రీ వెంకటపతి మాయ
[9–6

కట్టువడు

అవధారు శ్రీవెంకటాధీశ నా జన్మము
కవిసి యింద్రియములఁ గట్టువడ్డాఁడ
[6–106

యీ మనసేకాదా యిన్నిటిపైఁ బారినది
కామించి నిన్నుఁ దలఁచి కట్టువడెఁగాక
[10–56

కడకట్టు

ప్రణుతింపఁగ శ్రీ వెంకటరమణుని
బహుళ మహిమెల్లా
గణనకెక్కఁగా పురాతనులు మును
కడకట్టిన మతము
[5–276

కడకడ నణగు

కన్నులు దెరచిన యప్పుడే
కాన్పించును యీ లోకము
కన్నులు మూసిన యప్పుడే కడకడఁ
దా నణుగు
[9–68

కడకుఁబార

విడిచితే నిటులనే కడకుఁ బారు మనసు
వొడలిలో నణఁచి వొద్దికై వుండును
[7–107

కడగడలు

కాళింగు మదమణఁచి దవ్వుగా
కడగడలకుఁ దోఁజోఁపితివి
గోలవై యజ్ఞఫలము లిచ్చి తివిగో వాళ్లు
నేనేటి పను లివియా
[8–277

కడగను

చెంతల నిన్నాళ్ళుదాఁకా చిక్కఁ
కర్మముల వట్టి
గంతులు వేసితిఁగాని కడగానసైతిని
[8–172

కడజన్మ

కడలేని నీ భక్తి గలిగితేనే చాలు
కడజన్మమయినా నిక్కపు విప్రకులమే
[10–128

కడదాఁగు

కనురెప్ప మూసితేనే కడఁదాగె జగమెల్ల
కనుదెంచినంతనే కలిగెఁదాను
[9–252

కడపరాలు

నేరుపరులకు నెల్లా నీవు నేసినదే పాది
అరయఁ గడపరాయి అంతవాఁడవౌదువు
[14–148

కడపల

ఈదేహ వికారమునకు నేదియుఁ
గడపల గానము
మోదమెఱుంగని మోహము
ముందర గననీదు
[5–171

కడమ కలుగు

నావంక గడమలేదు నాఁడు నేఁడు
భావించితే సీతో నేను పంతమాడేదానన
[శృం. సం. 18-409

కడములు

గహనపుఁ గర్మాలు కడములైన నేమి
మహిఁ గనకాద్రికి మటిపైడివలెనా
[6-68

కడమాటలు

మాటలెల్లఁ గడమాటలుగాక మాయదు మలినంబు
కూటంబులు కాలకూటంబుగాక
కొనకెక్కదు భవము
[5-276

కడముండు

నాకున్న మాపాటు కడమున్నదా
నీ కృప వంకనే నిలిచితిఁ గాక
[10-56

కడము కడమ+ఉన్నదా

నీవల్లఁ గడమున్నదా నెరజాణతన మందు
భావ భేదములలోని భాగ్యమి మింతేగాక
[17-368

[సూ. ని. లో కడమ అని ఉత్వరహితం గానే ఆరోపం ఉంది]

కడలసుద్దులు

పరమాత్మఁ దలచిన మనసులోపలను
వరులఁ దలఁచితే నొడఁబడునా
[7-79

కడలి యుబ్బు గిబ్బిన తేఁడు

ఉక్కఁబిగ నక్కడలి యుబ్బు
గిబ్బిన తేఁడ
[వేం. ఉదా. 23

కడలుడిపి నీరాడు

కడలాడిపి నీరాడఁగాఁ దలఁచు వారలకు
కడలేని మనసునకుఁ గడమ మెక్కడిది
[11-3-97

కడలుదొక్కు

చోదించి చిగిరించేవు పూచిన
కడలు దొక్కేవు
ఆదిగొని నిన్నెటు గాదనవచ్చును
[15-268

కడలుదొక్కక నా కాఁగిట నుండినఁగదా
అడియాలముగఁ గళలంటుదు నిన్ను
[16-2-56

కడలేని నవ్వు

కడలేని నవ్వుతోడ కడురాజసముతోడ
అడరించీఁ బంతము ప్రహ్లాదవరదుఁడు
[10-163

కడవరగను

కటకటా యేమిటాను కడవర గానఁడిదే
నిటలపుఘాత యెట్టో నిజము దెలియదు
[8-79

కడవరెండూ లేదు

కప్పిన యీ మాయలకు కడవరెండూలేదు
తిప్పని హరిభక్తికిఁ దిరుగులేదు
[9-280

కడవారిపొందు

కడవారిపొందు నాతోఁ గసిపచ్చుకొనేవిట్టే
అడరి వారితో మాఁటలందు దాకేను
[7-57

కడళ్లు

పాల జలధివంటిది పవ్వళించు నా మనసు
గాలి వూర్పులే కడళ్లు కలదు లోఁతు
[6-149

తగిన గంగాది తీర్థముల నీ కడళ్లు
జగతి దెవతలు నీ జలజంతులు
[7-192

కడిఖండలు

ఖరదూషణాదుల కడిఖండలుగ నేసె
సరుసఁ గుంభకర్ణునిఁ జావనేసెను
[6-107

కడీది యిచ్చు
గుట్టున నాకె పొత్తున కోరి
యారగించు కొంటా
అట్టినాకుఁ గడీఁ దిచ్చేవదేరా వోరి
[17-373

కడికండలు
యెడరుగై కొనియొక్క యెడలశాత్రవుల
గడికండలుఁ దలలో గత్తిరింపుచును
[ప. యో. వి. 6-348

కడిగడి గండము
కడిగడిగండమై కాలము గడపేవు
కడుగఁగడుగ రొంపి కలియుగమా
[11-3-52

కడిగడియగు
విడువక చేతిలో విష్ణుప్రసాదము
కడిగడియైనది కానరు గాని
[6-10

కడిబంటు
కామక్రోధములకు కాణాచికాఁపను
ఆమని యింద్రియముల కడిబంటను
[7-246

కడివోవు
కడివోని జవ్వనము కలిమి లేమెఱుఁగునా
బడినుండి మిగుల రుణపఱచుఁగాక
[6-11

కడుపు కూటికి పోవు
కడువు కూటికి పోయాఁగాని జీవుఁడ
చెడనిజతము పొంతఁ జేరఁడాయ
[11-2-13

కడుపునించు కొరకు
కడుపు నించుకొరకుఁ గామసుఖమునకే కా
చెడని వుద్యోగాలు నేయఁగోరును
[9-271

కతకరచు
కతకరచిన యీ కన్ను లెదిటివే
మతిదోఁచీ నిఁక మఱఁగులు గలవా
[8-244

కతకారి
నీవొళ్లు నేరములెంచి నెరవాది నైతిఁగాక
కావించినేఁ దొల్లేమి కతకారికా
[16-2-37

కతకుకాళ్లు
కదిసిచెప్పే కతకు కాళ్లడిగితిఁ గాక
యెదురుమాటాడ నీతో నెంతదానను
[17-460

కతగరచు
పతి నలువలుకఁగ బలుమారుఁ గొసరఁగ
కతగరచిన వారు గాని నేరరు
[14-287

కతనడపు
ఎంతకత నడపితివేమి జోలిఁబెట్టితివి
చింతించ లోకములు నీ చేతివే కావా
[7-81

కతలెల్లా గఱచు
యీ తెరువులో నొకటి నేరుపరచుకోలేను
కాతరాన కతలెల్లా గఱచితి నేను
[5-321

కత్తరాలు
కత్తరాలు చిమ్ముచుండెఁ గదలుచుండె
చిత్త(జు) జనకుఁడైన శ్రీమూరితి
[11-2-61

కదలని కంబము
యెలయించేటి దానవు యేల
మొక్కితివే ముందు
అల కదలని కంబమై యుండరాదా
[13-239

కదియు
లోఁగుచునే నిను లోనికిఁ బిలువఁగ
కాఁగిట తానేల కదిమీనే
[15-254

కద్దుపని
అంతే వో మదిరాక్షి యాడ
మా కెదురు చూచ
ఎంతైనాఁ గద్దు పని యాడనే లోసి
[12-9

కన=[కనుక]

నీకు దొరికితేఁ గన నీవు మానేవా
మైకొని నన్నిన్నిటాను మన్నించు నతఁడు
[14–8

కనతల్లి

[కన్నతల్లిలో జడ్డకు లోపం]
శ్రీయలమేల్మంగ జిరకృపాపాంగ
గాయజుగనతల్లిఁ గాంతామతల్లి
[అన్న-పుట. 1

కనిమని యుండు

యెనయఁగ శ్రీవెంక టేశు మహిమ లివి
కనిమని యుండు టె ఘనవివేకము
[10–173

కనియు కానని

తనుదట్టఁ గమికించు తలఁపు డెందమున
గనియుఁగానని వానిగతిఁ జిక్కనిలచి
[ప. యో. వి. 3–2249

ఘన తపోరాశి భార్గవ మౌనివర్యుఁ
గనియుఁగానని దానిగతిఁ జేఁవచ్చి
[ప. యో. వి. 2–158

కనియుఁగానని మనసు కడమగాక
యెనలేని హరిమహిమ కిది గుఱుతుగాదా
[5–229

కనియుఁగానరు

కనియుఁగానరు నీ మహిమ కౌరవ
కంస జరాసంధాదులు
మనుజుల దనుజులఁ జంపిరన్నఁగ
విని మరి నీశరణము చారవలదా
[8–277

కనీఁ గానమి

ఏరా నావద్ద నుండే యిది దగవా
ఆరీతిఁ గనీఁగానమి నది కొంతగాక
[17–387

కనుకలుగు

కనుకలిగి హరిఁ గొలిచి ఘనులైరి
గాక మును
మనుజులే కారా మహారుషులును
[5–229

కనుగోర

ఆవనిని పరకాలుఁడా శైవగురుని
గనుఁగొన లేనివ్వు గనుగోర గదుర
[ప. యో. వి. 17–1170

కనుచూపుకాఁకలు

కనుచూపు కాఁకల గలయుట వెడయాన
లనుభవింపుటగాక యందేమి గలదు
[5–92

కనుచూపు కొనవాఁడు

కనుఁగొని చూఁచినాను పలుకక మానినాను
పలుకుల కొనవాఁడు పరమాత్ముఁడే
[9–91

కనుచూపులఁ గట్టు

కాంతలు తమ వాఁడంటాఁ
గనుచూపులఁ గట్టేరు
చెంతలఁ గాంచనములు చేయి
వట్టుకొనె నన్ను
[9–41

కనుదిష్టి

నెలఁతల కనుదిష్టి నెరిచుంగులై యంది
వలఁబెట్టి చలపట్ట వద్దనవే
[15–97

కనుదుదఁబాఱ నేవ్వు

తోయజాక్షుఁడు కనుదుదఁబాఱ నవ్వి
యీయలేఁదు రే మాయె లెమ్మనిన
[అ. మ. క. [2714

కనుమాటి వినిపించు

అనిశంబు పీతాపహరణంబు పట్టు
కనుమాటి వినిపింపఁగా నొక్కనాఁడు
[ప. యో. వి. 3–1617

కనుమాయ

ఏయెడ వీక్షింప నిట్టిది విష్ణు
మాయయో యిది కనుమాయయోయనును
[అ. మ. క. 881

కనుమాయగావించి యనురక్తి మించి
ఘనగతి నాగలోకమునకు జనెను
[సు. భ. క. ద్వి. 72

కనుమాయలు

వనిలేని ధనవాంఛఁబడి పొరలిన నిట్టి
కనుమాయలేకాక కడనేమి కలదు
[5-92

కనురెప్ప మరఁగ

కనురెప్ప మరఁగునని కలియును
లేమియును
తన మనోభావనలఁ దగిలి తోఁచీని
[10-73

కన్నపెట్టు

ఇలలోన నొండరు నెఱఁగరాకుండఁ
గలయ నామడయైనఁ గన్నపెట్టుదము
[ప. యో. వి. 7-532

వన్నెమాటలు వలతువా నీవు నా మనసు
కన్నపెట్టఁగఁ గదా కడుబేలనైతి
[17-212

కన్నళవి

ఇన్నళవలెనె యంటా నీపెకువరుసియ్యక
కన్నళవిఁగూడినదె కల్ల నావల్ల
[13-7

కన్నీరువాలిక గోళ్ళ జినుకు

నిలుచుఁదలయూచుఁ గన్నీరు వాలికగోళ్ళఁ
జినుకు నివ్వెఱఁగుపడుఁ జింతించును
[4-72

కన్ను కొనచూపుల పంట

గొనకొని హరికన్నుఁ గొనచూపుల పంట
వినువిధి నెగడిన వెన్నెలల పంట
[11-47

కన్నుగానక తిరుగు

తడసిమమతల నిరంకరధైర్యమదియొండె
నడుమనే కన్నుగానక తిరుగుఁబొండె
యెడపకీతీరు వెంకటేశుఁ దలఁపఁగలేక
పడనిపాట్లు నెల్లఁ బడి వేఁగుఁబొండె
[5-99

కన్నుగిరుపు

కొఁగలించేవిటు నన్ను కన్నుగరిపేవాడెతో
దాగిలి ముచ్చులాడేవు తగదేలరా
[17-173

కన్నుఁదనియు

గక్కునఁ గడుపునిండె కన్నుఁదనిసె నిదె
యెక్కడి పలురుచులు యిఁక నేలయ్యా
[10-79

కన్నుదనియు

అన్నిట నంతర్యామివి నీవే
కన్నుదనియ ననుఁ గావఁగదే
[11-169

కన్నుల కట్టినట్లు

పక్కునఁబాయని తనపట్టి రూపంబు
గ్రక్కునఁ గన్నులఁ గట్టినట్లైన
[ప. యో. వి. 3-291

కన్నులకు నిధానము

ఉన్నదల్లా నటుండ నీవొద్ద నిలుచుండనీ
కన్నులకు నిధానము గలిగెఁగా నీకు
[17-482

కన్నులకెంపు (=కోపము)

కాతరపు మాటలాడి కన్నుల
కెంపెక్కించేవు
యీతరుణీ మదరాగమిది యెమ్మె లనరా
[17-447

కన్నులగప్పు

కంతువిచారము కన్నులఁ గప్పిన
పంతపు విరితియు బయలేను
[11-106

కన్నులచేఁ జవిగను
నాలికచేరుచులెల్ల నంజి చూడవచ్చుఁ గాక
జాలిబడ్డ కన్నులచేఁ జవి గానవచ్చునా
[10-83

కన్నుల నీళ్లు గుక్కఁ
తెక్కఁల నీ వూరకుండి తెలిగన్నుల నీళ్లు
గుక్కేఁవునీచేతులేమికూరగోయఁబోయెనా
[కృం. సం. 12-270

కన్నుల పండుగ
మున్నిట మునుల హస్తములఁ
గప్పురపు ధూళి
కన్నుల పండుగగాఁ గప్పెనదె
[8-163

కంటిమి నీదాసులను కన్నులపండుగగాను
కొంటిమి పాదతీర్థము కొల్లలుగాను
[10-243

కన్నులపండుగు
కన్నులపండుగైన గరుడధ్వజపుఁ దేరు
యెన్నఁగ శ్రీవేంకటేశుఁ డెక్కనిదే తేరు
[7-5

కన్నుల పండుగులు
కన్నుల పండుగులాయఁ గన్నవారందరికి
వెన్నుఁడేఁగీ నిల్లిదివో వీధులను
[10-178

కన్నుల పండువు
పసమించు కన్నుల పండువుఁగాఁగ
వసుమతీ సతి కన్నువలె నుండఁజేసి
[ప. యో. వి. 5-429

మిన్ననేలా నొక్కఁడైన మేటితేరు
కన్నులపండువయిన శ్రీకాంతునితేరు
[6-227

కన్నుల పొరలుగప్పు
కప్పిన ముదిమిచేఁ గన్నులపొరలు
గప్పెనో భ్రమసి యెక్కఁడఁ గానలేరు
[ప. యో. వి. 3-1302

కన్నులమెచ్చు
కలమీ నహాజానకు కన్నుల మెచ్చటగాక
తలపోసి మిమ్మడుగఁ దగదా యీవేళనూ
[17-525

కన్నులమొక్కఁ
యిన్నిటా శ్రీవెంకటేశ కూడితివి
కన్నుల మొక్కేఁటి గంజికాఁడా
[17-424

కన్నులవంటివారు
అన్నిటాను హరిదాసు లధికులు
కన్నులవంటివారు కమలజాదులకు
[16-170

కన్నులా నోరావిను
కన్నులానోరావినెను కాంత నీవుమాటాడఁగ
సన్నపుఁ జిరునవ్వులు జాలువారగా
[15-184

కన్నులార్చు
మన్నన కౌఁగిట నన్ను మరపించి
యొక్కఁడికొ
కన్నులార్చితివి వేంకటరాయ యోరి
]4-6

పాయపువాఁడై తేను బదుకనీవె యిట్టె
కాయకమై యెవ్వరిపైఁ గన్నులార్చినె
[16-2-89

కన్నులెత్తఁజేయు
అనలునుబెట్టుదుగా అప్పటినందుకుఁదోడు
కానిలేరా దానిపైనే కన్నులెత్తఁ జేయరా
[18-528

కపిలెద్దు
తడవి దేవరలను దామెర(నఁ)లను గట్ట
గడఁగి మానిసిరూపు కపిలెద్దు
[11-2-74

కపురు

జపములవలన గలిగెడు నా తేజః
ప్రభావమును నీవు
కపురుల దాన ధర్మ పరోపకారంబులఁ
బొందెడు మేలా నీవు
[7-106

వుపమ నేరుతువె వొద్దికతో నతఁడు
కపురుగా నవ్వినవ్వి కరఁగించును
[13-66

కలదింతె మావొళ్ళి కపురులు
పలుమారు తనకేది బాఁపె యయ్యినా
[14-261

కపటాన నీమీద గచ్చి చూపు చూచితిని
కపురుల నీమనసు గాలఁచితిని
[17-559

కప్పముపెట్టు

తలఁచేటి నామనసే నీకును
ధనముగాఁ గప్పము వెట్టితిని
పలుమారు నన్నును తగవుకుఁ దియ్యక
పరమాత్మా ననుఁ గావఁగదే
[7-68

కప్పి కప్పి కాఁగిలించు

కప్పకనే జూచితేను తమకించితి ననుచు
కప్పికప్పి నన్ను నట్టె కాఁగిలించేవు

కప్పుకొను

దెప్పరపు భవములఁ దివ్పు దీరైతి మిదె
కప్పుకొని కావఁగదో కర్మమా
[11-37

కప్పుఁదిప్పు

అప్పులవారే అందరును
కప్పఁగఁ దివ్పఁగఁ గర్తలు వేరే
[11-3-15

కప్పురకాపు

యితవుగా లోలోప యెనసి వుండేటివేళ
గతిగూడ నవ్వే నవ్వు కప్పురకాపు
[13-129

కప్పొదవు

చన్నులపై ముత్యాలనరులెల్ల జల్లనాయె
కన్నులకుఁ గప్పొదవె గాంత నాకిపుడు
[శృం. నం. 4-149

కప్రకాపు

చంద్రుఁడు వీ మనసులో జనించెనటుగాన
చంద్రికలు కప్రకాపై పరినిండెను
[7-46

కమ్మటి

చేయిచాచేవప్పటిని సిగ్గువడేవు కమ్మటి
ఆయమెరఁగని రతులవి యాల
[15-226

కాలుదొక్కఁకర నీవు కమ్మటినవ్వకునాతో
జాలి నీ యిచ్చకములు చాలుచాలు
[17-165

కమ్మటి [కమ్మర]

గద్దరి శ్రీవెంకటేశ కమ్మటిఁ గూడితిననుచు
వొద్దనీ విచ్చేవుంటే దొరనేనా నేను
[17-227

కాఁగిలించి పట్టకురా కమ్మటియిచ్చెపొంది
పీఁగి నిన్నుఁ బాయనోప వేసటయ్యా
[17-265

కలికి నీ కాలుదొక్కఁ కమ్మటినీకు మొక్కఁ
వలవని సిగ్గుతోడ వడిఁబడీని
[17-298

కమ్మటిని

పలికేవు కమ్మటిని వరాకు నయ్యేవు
అలిగినాఁ బోనీవు అదేరా నీవు
[17-159

కలయుమనీనె కమ్మటిని నన్నును
కలనే తనవురము కాయగాచెనదిమో
[17-210

నవ్వఁగదవె తాను నాతోనుఁ గమ్మటిని
నవ్వేటి తన చెక్కఁలు నంజులాయను
[17-210

కమ్మటీఁడు

ఏమందునే వీనిమాయ లెనై్ననాఁ గలవు
కామించి నన్ను నీవె కమ్మటిని చూపరే
[14-142

కమ్మగట్టు పావురము

తలఁచుకొంపెఁజాలు తానాడ కేఁగునమ్మా
వొలసి కమ్మగట్టు పావురము వలె
[శృం. 16-115

కమ్మరించు

చిమ్ముచు నీకాఁగిటిలో చేతలెంత నేసినాను
కమ్మరించి నాతోను నిగుట్టు చెప్పేవా
కమ్మటి శ్రీవెంకటాద్రి కడపరాయఁడవై
నెమ్మఁదిఁ గూడితి విదె నిజమాయెగాని
[17-45

కమ్ముకొను

యెడయక చూచితేను యెవిరికి సిగ్గువుట్టు
కడు నీయెడుట నేల కమ్ముకొనేనయ్యా
[13-31

కయ్యమునకు కాలుదువ్వు

పొదరి చిందకొట్టి భువి తల్లడిల్లఁ
గదిసి కయ్యమునకు గాలుదవ్వుచును
[అ. మ. క. 6632

కయ్యమునకు కాలుద్రవ్వు

కన్నె కయ్యమునకుఁ గాలు ద్రవ్వుచును
జెన్నొందు మరుని రాచిలుక వావురమొ
[ప. యో. వి. 2-1107

కయింకర్యము

అమిత శ్రీవెంకటాధిప యిదెనా
క్రమమెల్లను నీ కయింకర్యమే
[7-232

కరకర

కాదనఁగా నౌననఁగా కరకరేమిటికే
మీఁదమీఁద జగడాలు మితిమీరీని
[16-2-70

కరకరిఁబెట్టు.....

విరసములేక నీకు విడిమిచ్చినంతలో
కరకరిఁ బెట్టవుగా కప్పురపుటుండలు
[15-7

కరజము

కరజపు వినయాలు కాఁగిటి రతిబువ్వాలు
సిరులతోవించు విచ్చే శ్రీసతి నీకు
[14-166

కరత

కరఁగినచ్చే కరఁగి కరతలెల్లా మొరఁగి
సిరులఁ గూడదుఁగాక బింకలేవే
[14-3

కరతలా మకరంబు [?]

హరియని యారీత ననిన వారలకుఁ
గరతలామకరంబుగాదె మోక్షంబు
[అ. మ. క. 3762

కరతలామలకంబుఁ గావించు

కరతలామలకంబుఁ గావించెఁ గనుక
అరయఁగ దాళ్ళపాకాన్నయాచార్యు
[అ. చ, 27

కరతలామలకము

అరయ నీకథ వినునట్టి వారలకుఁ
గరతలామలకంబు కైవల్యపదము
[ప. యో. వి. 5-762

కరవట్నాలు

కాంతల మానమనేటి కరవట్నాలకు దిగె
మంతనానజీవుఁడనే మంచి మతకాఁడు
[9-99

కరసానపట్టు

గట్టి చనుమొనలై తే కరసానఁబట్టీని
వొట్టుక మాటలె తేనెలూరీఁగాని
[13-88

కరాఁచు

బతిమాలించి మతులు భ్రమయించఁజేసేవు
రతికేళినే కడుఁగ రాఁచేవు
[13-170

కరికర఼బెట్టుట

కరికర఼బెట్టనేల కాంత నీవు గూడితేను
అరయ఼గ మంచివయ్యా నన్నిపనులు
[17–180

కరికరించు

కరికరించ఼గ రోలగట్టితే నప్పుడు మా
హరి గా఼డుగదా ఆడనున్న బిడ్డ఼డు
[6–65

కరిగోయి

వెట్టిసాకిరి చెప్పేవు విత్తూ఼ దిమ్మరివేసి
నెట్టన఼ గరిగోరేమా నేఁడు నిన్నును
[16–2–77

కరుగుగట్టు

చిత్తమెల్ల నీరాయె సిగ్గులెల్ల నెగ్గులాయ
వత్తినవె విరహాన వాడెదేహము
యిత్తలనీవెట్టబొంది యెన్నఁడీ఼కవడదేరు
కొత్తగా కరుగుగట్టి కోమలీ఼ జేసితివా
[14–63

కరువునబోయు

కరమిష్టము కరణీయన఼
గరువున఼బోసిరి యనంగ఼ గర఼గిరనంగా
[శేష. ఱ. 15

కర్తతనము

ఘను఼డైన తిరు వేంకటనాథు఼ డిన్నిటికి
యును భోక్తయు఼గర్మియును నైనవాఁడు
పనిలేదు నిష్ఠూరపరు఼డు దానైవుండు
తనపు఼డానే కర్త తనమౌట఼గాన
[5–49

కర్పూరకాపు

పోలింప కర్పూరకాపు పురుషోత్తమునికి
యేలీల నుండెనని యెంచి చూచితే
[10–177

కఱకరి

ఎఱ఼గమైతిమమ్మ యిన్నాళ్లును
కఱకరీ఼ బెట్టగోరే కాతరీ఼డాకాను
[14–159

కఱకులాడు

వెఱకుమనుచు మొక్కి వేసరినా మానదే
కఱకులాడేవేళ కా఼గిలించీనే
[15–146

కఱత

తెఱవకు నంపిన తెల్లని కలువలు
మఱపున కెందామర లాయె
నెఱు఼గము నీవిపు డింత చేతువని
కొఱతల కలికివిగా విభుడా
[4–3

కఱతల కలికి

కొఱతలకలికియనఁబాలు గను఼గొన఼గృష్ణా
[శేష. ఱ. 65

కఱతల కలికి

ఎఱు఼గము నీవిపు డింత చేతువని
కఱతల కలికివిగా విభుడా [4–3

కట్టుమడ్డు

ఈవతెచ్చితివని యే బాసయైన఼
గావించెదము నెంత కట్టుమడ్డునను
[ప. యో. ఏ. 7–1014

కట్టువలె కా఼గు

యెట్టి఼గా఼ క్రూరత్వమెప్పుడు఼ గొలిమిలో
కట్టువలెనె కడు఼గా఼నీని
[8–224

కల [వినా=ఉన్న]

అలుగకుమీ నీవందుకు రమణు఼డ
కలసహజమె యిది కసరులాగావు
[14–7

కలక

తీరిచే఼ గలకలెల్ల఼ దిరుతేరు
ధర గరుడవాహము఼ దిరుతేరు
[11–24

కలకల నవ్వు

నీవు చేసినచేతకు నెల఼త యేమీ ననక
కావి కన్నులకొనల కలకల నవ్వెను
[17–395

కలగంప

నెలకొన్న యీవన్నెలు నీపల్లెనేనచ్చెనచే
కలగంపగాఁ గలసే కన్నెవా నీవు
[14–201

కందువ తేనెలమోవి కలగంప చనవులతో
విందులు నీకుఁబెట్టి విచ్చేయవయ్యా
[14–21

వలపుల కలగంప వానికేమె
వలరాజుఁగన్న తండ్రివానికేమె
[శృం. 16–31

కలగంప దేవతలు

గట్టిగా శ్రీహరితోడ కలగంప దేవతలు
బెట్టికొలుచుట విందు వెట్టి పగగాదా
[6–17

కలగంప పతి

కలసితిఁగదె నిన్నుఁ గలికి! నీవు
కలగంప పతికాకఁ గంటిరా నేను
[15–72

కలగూర

కూడినవారికి రతి కొట్టిన పిండి వంటిది
కూడని వారికి కలగూర వంటిది
[13–204

కలగొను

కను చూపతఁడంతటా కలగొనఁ
జూడఁగాను
చనవిచ్చి కృపాదృష్టి చల్లమనేలా
[8–66

కలితి; కలితివి [=ఉంటివి]

నున్నన లుపచరించ మాటిమాటికి నవ్వ
అన్నిటికి మారును నీవు ఆపెకుఁ గలికిగా
అందపు శ్రీవెంకటేశ ఆపెఁ గూడి
నన్నుఁ గూడి
వెందులో మాయిద్దరికి నిటు గలితివిగా
[17–530

కలుపుకోలుఁదనము

మలసి చల్లలమ్మిక మంచమునుండిరాఁగానే
కలపుకోలుఁదనాన గాఁగిమిచేవు
[14–198

కలలోని సిరులు కనుకూర్కులు

కలలోని సిరులెల్ల కనుకూర్కులే కాక
మెలఁకువఁ జూడ నవి మెరసీనా
[11–3–91

కలలోపలి సంభోగములు

కలలోపలి సంభోగము
ఘనమగు సంపద లిన్నియు
వలలోపలి నిధి పరువులు వన్నెల
విభవములు
[6–133

కలవు = [కలవాఁడవు, కలదానవు]

ఒత్తికలవని నేను భామలలో నన్నందుకు
తత్తరపు నీచేత తగవాయను
[15–244

కలశము లెత్తు

కలిమెఱుంగని విందు కాంతవయనే కదా
కలశంబులెత్తెఁ దమకపు మేడకు
[శృం. 4–135

కలసి మెలసి

కలసి మెలసి నిన్ను గాఁగిలించుకొనగాను
సొలసి పెనఁగి బిగిసితి ననేవు
[14–108

కలసుఁజేయు

పొంది ఆవులు దూడలుఁ బొలానఁ
గలసుఁ జేసు
అందాఁకా నీవు మా యింటి
యాడ నుంచవయ్యా
[17–273

కల్లమాడు

కల్లమాడ దొడ్డ ముద్ర కటకటా
చెల్లబడి కల్లలు చెప్పేరు లోకులు
[6–18

కల్లలు గారులు
కైవసపు వనితలు కల్లలుగారులు నిన్ను
ఆవటించి వూరకైనా నాథుదురుగాని
[14–160

కల్లాను [=కలిగినను], [=ఉన్నను]
విచ్చేయుమనవె విభుని సిక్కడికె
యిచ్చటనె విన్నవించేనేమి గల్లాను
[15–150

కల్లాను [=కలిగినను]
రంకులనేడె నీకు రాజసమెంత గల్లాను
కాంకలమీఁదనె కాక కడఁజూపేవా
[17–351

కలికితనాలు
కలికితనాలతోడఁ గడుమించేఁ గదవే
జలజాక్షి మోమువనె చకోరములు
[7–52

కలిగిన పాటేకానీ
అలసి యిందు నా యాసలేమిటికి
కలిగిన పాటే కానీవయ్యా
[9–165

కలిమెఱుంగని విందు
కలిమెఱుంగని విందు కాంత వయసేకదా
కలిశంబులెత్తె తమకము మేడకు
[4–135

కలుపుతోలు
తలఁచిన కొలదే దైవము తన
కలుపుకోలు కలఁదే కడనరులు
[10–220

అలరి శ్రీవెంకటేశ అంటితేనే కూడితివి
కలుపుకో లన్నిటాను కలఁగా నీవు
[14–162

కలుపుకోలుదనము
కలసిచ్చె వుండిన దగ్గరాక మానేవా
కలుపుకోలుఁదనము కానిదా యేమి
[15–144

కలుపుదవ్వు
కామక్రోధాదులనే కలుపుదవ్వి వేసి
వేమరు వైరాగ్యమనే వెలుఁగువెట్టి
[9–70

కలుపు దీయు
వనము వెట్టినవాఁడు వాఁడకుండా నీరువోసి
పెనచి కలుపుదీసి పెంచినయట్లు
[7–109

కలువడాలు
కట్టుఁడు కలువడాలు ఘనమైన ధోరణాలు
గట్టిగాఁ బట్టుకోము సింగారించరే
[15–55

కవకవ నవ్వు
వివరించ మాముర విచారించఁ దగదా
కవకవ నవ్వి నవ్వి గండి గట్టుకొంటివా
[17–250

కవకుండెనలు
రవిబింబ మధ్య నారాయణ కృతుల
కవకుండెల నుండఁగా నేర్చిరంత
[అ. మ. క. 701

కవగూడు
యివల శ్రీవెంకటేశ యేమనిమెచ్చెనోకాని
కవగూడి మన్నన ఒకడు మించీ నిపుడూ
[17–153

కవడిఁ బట్టుకొను
కలికి చూపులకాంక్ష కడుసందడించఁగాను
వలపు నీకుఁగాను కవడిఁ బట్టుకున్నది
[18–286

కవడు వాయు
యివల శ్రీవెంకటేశుఁ డింతలో
దిక్కయి కాచె
కవడువాసె జీవుఁడు కన్నవారి చేతను
[8–64

కవణము
వొరసితే గురిసేను నుబ్బుఁగవణపు గోరు
సరసమాడేవేళ దవిరేఁచుగోరు
[13–157

కవిలెగట్టు
పాపములు హరినామవతనచేఁ బాపుకొంటి
కైపుగఁ జిత్రగుప్తఁ డాకవిలెగట్టు
[6-145

కసటువాపు
గర్విత మదముల కసటువాపినను
నిర్వహించె నిదె నీ నామము
[8-131

కసవుదురుగు
గంటవాఁగకుండా నిండఁ గసవుదురిగి మా
యింటివారు నిద్దరించ నిల్లుచొచ్చెను
[6-166

కసిగాట్లు
సమ్మతించినదె తాను సరసము నేనాడితి
కమ్మరఁ గమ్మర నయితే కసిగాట్లై
[14-263

కసిపుచ్చుకొను
కడవారిపొందు నాతోఁ గసిపుచ్చుకొనేవిద్దె
అడరి వారితో మాఁట లందు దాఁకాను
[7-57

కసిబిసి మెసఁగు
వసపు చుంగల తలపాగ నెట్టంబు
కసిబిసిమెసఁగు బాగాల వీడియము
[ప. యౌ. వి. 6-614

కసిమసఁజేయు
కలుషంబుఁ యిలుగుల కసిమసఁ జేసి
మలసిపిల్చినఁ గేలిమై వచిత్రాల
[ప. యౌ. వి. 3-2034

కసివోటు వేయు
పసలు మించఁగ సూత్ర పట్టిన పగిది
విసువక గసివోటు వేయువారలను
[ప. యౌ. వి. 7-428

కసుగాటు
దసముగాని పతితో వాసులేల నెరపేవే
కసుగాటు వలపుల కాయవు నీవు
[13-103

యెసఁగి యిందాఁకా మీరు యేకతననె
వుంటిరి
కసుగాటు ఋతులలో గడమ యేమాయెనో
[14-258

ముసుఁగుదెరవరే మొకముచూతమునేఁడు
కసుగాటు చేతలెల్లఁ గందముగాని
[17-183

కసుగాయ
పచ్చితనానఁ దిరిగి పండవద్దా చిత్తము
గచ్చులఁదాఁ గాసుఁగాయే కలకాలము
[9-147

కస్తిఁబడు
ఆస్తిక నాస్తికుఁడై తానం దెవ్వరి
వాఁడూఁగాక
కస్తిఁబడి వాలి వృధా కలహానఁ బొలిసె
[8-130

కస్తిసేయు
కాఁగలించి నిన్ను నంత కస్తిసేయ
నోపఁ గాని
రాఁగిన నావలపులు దాసులై వున్నవిరా
[17-200

కహకహ నవ్వు
ఘనమైన కోరలతో కహకహ
నవ్వుకొంటా
దనుజుముంచరొక చేతనుఁబట్టె
[10-140

కళలమించు
కామించినిధిగంపే కళలమించు నొకఁడు
శ్రీమంతుఁడగు హరిచిక్కె మాకు నిదివో
[8-35

కళలెక్క-
బాయకు దెచ్చినది సరసమాడినది
కాయముల కళలెక్కఁ గైకొందువు గాక
[15-245

చెక్కఁనొక్కి వేఁడుకొనెఁ జెలియ నిన్ను
గక్కున సీమోమునఁ గళలెక్కఁను
[18-69

క్రయమిచ్చు
యిప్పుడే శ్రీవెంకటేశ యీదేర్చినామనసు
కప్పిన గురుఁడు సీకు క్రయమిచ్చెను
[10-142

కా

కాంకాళము
బిగిసియాడ నెవ్వతో పిలువని కంకాళన
నగుతా నెవ్వరేమనినాఁ దిట్టేవు
[17-347

కాంకాళించు
కాంకాళించాడిన మాఁటగదు సుమ్మీ
వో విభుఁడ
దొంతి మాయలఁ జిక్కఁగ దొరలకు
చెల్లునా
[శృం. 16-71

కాఁకదీరు
కాఁకక శ్రీవెంకటేశు దాసులై తేఁ
జాలుఁ గాని
కాఁకదీరు నిందరికిఁ గనుకోరో జనులు
[8-104

కాఁకదేర్చు
ఎన్ని వేఁతలైనఁ జేయునిపుడు యీతఁడు
కన్నెవయసు వారినెల్లఁగాఁకదేర్చెనీతఁడు
[12-161

కాఁకరించు
ఓమ్మరిజనాఁడ వోరి తిరువెంకటేశ నన్ను
క్రమ్మరక్రమ్మరఁగూడి కాఁకరించేవేలరా
[4-8

కాఁకలదగులు
చెలియ నాకేలే యీ సిరులు వీని
తలఁపంత కాఁకలం దగిలిన వెనుక
[4-130

కాఁగినపోట్లు
వీఁడెవచ్చేఁగృష్ణుఁడిదె వేయరో కైదువులు
కాఁగినపోట్లు రాఁగి కదియకుమో
[7-11

కాఁగిపడు
నిన్ను నేమైననంటినా నేనెఱిట్టికొంటిఁగాక
కనులెఱ్ఱఁజేసి నీవె కాలగి వడేవు
[17-232

కాఁగిలించుకొను
గందవుడిమీదజల్లి కాఁగిలించుకొనేవు
అందగాఁడవె కావా అన్నిటా నీవు
[17-1

కాఁచికరఁచు
పూఁచిన చోటుల పుత్రమిత్రులై
కాఁచి కరఁచినాఁ గరఁగవివి
[9-50

కాఁజేయు
హరియే స్వతంత్రుఁడు అన్ని
వనులుగాఁ జేయు
పరుల ఉద్యోగాలు పనిలేవు
[9-164

కాఁడిపారు
యిల నా యెంకకురావు
యింద్రియాలు నాపైనా
కలసి నా మర్మము కాఁడి పాఁడిగాని
[10-58

చన్నులు ఘనములై తే సాదించవేరమణుని
కన్నులు ఘనములై తే కాఁడిపారఁజూడవే
[14-119

కమ్మని పువ్వులు మేను కాఁడి
పార సూడుగద్దా
[శృం. 16-2-49

మొక్కలానఁ జింతతోఁడ
మూసిన రెప్పల చూపు
గక్కన నిన్నుఁగంచే కాఁడిపారదా
[18–481

కాఁడివారు

కన్నుల కాంక్షల నెంత కాఁడివారఁ
జూచినాను
అన్నిటా దిష్టిదాఁకెనని యెంచఁజెల్లదు
[శృం. 8–222

కాఁడు

అలుగులపైఁబడితేనాయలువాఁకకుండునా
కలికి సతుల చూపు కాఁడకుండునా
[8–273

కాఁతాళము

నూఁతులు దవ్వఁగఁబోతే బేతాళము వుట్టె
కాఁతాళపులోకులాల కంటిరా యీసుద్దులు
[6–8

అసలును కాసులును అవి రెండును నీవే
కాసు సేయని పనికి కాఁతాళమేలే
[17–308

కాఁతాళించు

కాఁతాళించి వున్నది నీకడ సుద్దులెల్లా విని
చేఁతలేమీఁ జూపక చేరి వూరకుండుమీ
[14–245

మేతలు మరిగిన మీలపిల్లలకు
వీఁతలు నేరిపి యీ తరుణి
కాఁకాళించిన కన్నుల నీళ్లు
చేఁతల నిండిన చెరువులలోన
[12–293

కాఁపిరేలు

పుక్కిటలోకాలుచూపి బొమ్మెలు నేతువుగాక
కక్కసించి మాతోడి కాఁపిరేవేలా
[17–268

కాఁదారి మాఁదారి పొద్దు

యింతి సముద్రమువంటి
తమకాన యెదురెదురె చూడఁడా
యింతలోఁగాదరి మాఁదారి బొద్దున
నెవ్వఁతెఁజూచేనయ్యా
[16–2–106

కాకరి

కాఁకరివై దూరేవు గక్కనవిడెమీనంటా
పోకులఁబోక నీవాపెఁబాఁట వెట్టరాదా
[14–197

కాకరిచేతలు

దీకొని కూడితి నన్ను తిరువెంకటేశ యీ
కాకరిచేఁతలకు లోకమువారు నగరా
[12–341

కాకరితనము

నీకేచెల్లుఁగాని నే నింకా కోపను
కాకరితనా లెపుడుఁ గలవే నీకును
[17–173

కాకరితనాలు

యేకులకు నీతో నేను మేలము లాడఁగాను
కాకరితనాల నవ్వి కమ్మటి సాదింతురా
[18–302

కాకరి మతములు

కాకరిమతములెల్ల గలిఁబుచ్చి వరమిచ్చి
పైకొనఁగఁ గరుణించె భాష్యకారులు
[5–104

కాకరి విద్య

నీకు నీకే యేలికవు నే నంటినా
కాకరివిద్యలఁ బొంది కరఁగేవు గాక
[14–39

కాకరి శత్రులు

లోకులఁగోపింతుఁగాని లోని కామాదులనెటి
కాకరి శత్రులమీఁదఁ గడుఁ గోపించ
[10–7

కాకలురేచు

కప్పుఁము నోటికచ్చి కాకలెల్లా రేచేవు
[17–1

కాకిజున్ను

కాకిజున్ను జున్నులంటా గంపెఁడేసి
తిసిపించి
వాకొలిపి బాలులెల్ల వాపోవఁగా
[6–167

కాకిబెగడచీర

కాకిబెగడ శీరను కాశవోసినాఁడు తాను
వాకిటికి వచ్చినాఁడు వలసితి ననవే
[17–93

కాకిబేగడబొట్టు

కాకిబేగడ బొట్టుకంచు మట్టియలు
కైకడ సంకు టుంగరమునుం గలిగి
[ప. యో. వి. 4–1247

కాకిపోటు

కాకి పోటుజముచేత కందుకుందు మరుచేత
మాకాపనిగాదు మనుజులాల
[5–102

కాకుచేయు

చేకాకుపడిన నా చిత్త శాంతముసేయు
లేకకా నీపు బహూలీల నన్ను
కాకుసేసెదవు బహుకర్మములఁ బడి వారు
నా కొలఁదివారలా నారాయణ
[5–146

కాకుసేసి నన్ను వీఁడెంతగట్టువాయయనక
శ్రీకాంతా నీవింతట నుండువు
చిత్తగించి వినవే
[7–61

కన్నవిన్నవారెల్లా కాకుసేయరా
వున్నతుఁడవైన నీకి వొచ్చము లేలయ్యా
[8–90

కాకుపొకిళ్లు

కాకిపోకల సడిగాక యీ కాకు
పోకిళ్ళ మావాఁడు పోనేర్చు నటవే
[అ, మ. క. 867

కాకులసేయు

కలలోన నిన్నువేడ్కల శయ్యమీద
గలసి యాడితుఁ గాకులసేయ
[ఉ. + క. 495

కాకువిషయాలు

నీకు నరహంబైన నిండిన యీమనసు
కాకు విషయాలపాలు గానరుహామా
[8–55

కాకుసేయు

పైకొని వలచి కిందుపడిన యింతులమాఁట
కాకుసేసే మగవాఁడు గలఁడా లోకానను
[12–62

నీవు నాలో నున్నాఁడవు నేనున్నాఁడ
సముఖాన
కావరపు బింద్రియాలు కాకుసేసేని
[11–236

ఆకసానఁబారేవూరి అతివల మానములు
కాకుసేయువాఁడు తరగమూ పైవాఁడు
[12–294

కాచన పోచన

కాచనపోచన మారు కల్లపబొల్లపమల్లు
బాఁచన దేచనగారిఁ బాడిపాడి
[11–3–77

కాచిన యాఁకలి

అచారమేదీ యిఁకనసాచార మేదయ్య
కాచిన యాఁకటి కరిగాపులము
[10–253

కాచేటి పూచేటి జన్మము

చీచీ మనసా చీ మనసా
కాచేటి పూచేటి వో ఘనజన్మమా
[9–151

కాటారించు

వొల్లనివాఁడవై వుండి వొకొ్కక్క
నెపము వేసి
కల్లయలుకలుగాఁ గాటారించేవు
[17-281

కాడికై

జోడువిడువరాక చులుకఁదనంబున
కాడికెలకు లోనాయ బ్రదుకు
[5-153

కాడిగట్టు

పాడైనయెరుకతో బంధమోక్షము లొక్క-
గాడిఁగట్టుట తెలివిగానకే కాదా
[11-2-16

కాణాచి కాఁపు

కామక్రోధములకు కాణాచిఁ ఏను
ఆమని యింద్రియముల కడిబంటను
[7-246

కాతరపు జీవులు

ఈతగవే నాకు నీకు నెంచి చూచితే
కాతరపు జీవులకుఁ గలదా వివేకము
[8-97

కాతరీఁడు

కఱికరిఁ బెట్టగోరే కాతరీఁడా కాను
[14-159

కాదన నవు ననరాదు

కమ్మి అంతర్యామి కల్పితంబు లివి
కాదన నవు ననరా దెవ్వరికి
సమ్మతించి ఆసపడి యెడిదొకటే
సర్వలోకపతి నిజదాస్యము
[5-269

కాదవునను

ఆయమిందుఁ గాదవునన నెవ్వరు
కాయజగురుఁ డొక్కఁడే ప్రేరకుఁడు
[9-273

కాను కూడదను

కాదు కూడదనకు మీ కాఁకలు
నేయకుమయ్య
యేదెస చూచినా నీకు నింటిలోనిదానను
[14-145

కల్లనిజమెఱిఁగక కాదు గూడదని నీపై
వెల్లవిరిగా నిందలు వేయబొయ్యేనా
[17-495

కాదు గూడదను

కాదు గూడదనరాదు కలస్వభావమునకు
ఆదినుండి హరిమాయ నత్తినది లోకము
[10-193

కానికై

యిందుముఖి నీకు మొక్కి యిచ్చె
నిదివో కానికె
[14-29

కానిలేని బంట్లు

కానిలేనిబంట్లఁ దేరకాండ్ర వెట్టిగొనఁగ
దానికి నీ కూరకుండ ధర్మమా పర్వేశ్వరా
[6-36

కానుకపట్టు

గక్కన నాజవ్వనము కానుక పట్టితిఁగాక
వుక్కుమీటి గుబ్బల నిన్నొరసితినా
[శృం. సం. 18-386

కానుకపెట్టు

గుట్టున మది మొక్కి కోరా కానుకలు
పెట్టరో దండముక పెట్టరో యిపుడె
[అన్న. పుట. 21

తడబడ జుట్టిన తన పంచకొంగు
కడనున్న దొకకాసు కానుకవెట్టి
[అన్న. పుట. 22

కామధేనువు వద్దిపూడ

చెంతల శ్రీవెంకటేశ చేరితి నీవద్ద నేఁడు
వంతుకుఁ గామధేనువు వద్ది దూడవలెను
[9-49

కాయకపు గాడిదె

కాయపు గాడిదెకు కవణము వెట్టి మరి
పీయపు చుట్టాలెల్ల పీడువెట్టరో
[9–172

కాయకపువారు

నేయరాని చేఁతలెల్లఁ జేసివచ్చి నీవు నన్ను
పాయని చుట్టమువలెఁ బె కొనేవు
కాయకపు వారినెకాని లేపీ వినయాలు
వోయమ్మ నిన్నేమన్న నూరకుండేఁ గాక
[17–358

కాయకమగు

పాయపువాఁడై తేను బదుకనీవె యిట్టి
కాయకమై యెవ్వరిపైఁ గన్నుదార్లినె
[16–2–89

కాయకములు

కాయకము లందరునుఁ గార్యపరవశులే
పాయని నీవకారణ బంధుఁడవు
[7–72

కాయదారులు

మాయలోనఁబుట్టేది మాయలోనఁ బెరిగేది
కాయదారులకు నెల్లాఁ గలిగినదే
[6–9

కాయపుజుట్టాలు

మాయలు నీతో నడిపి మరులుగొలిపేవారు
కాయపుఁజుట్టాలె నీకు గలిగేవారు సుమ్మీ
[15–253

కాయబెట్టు

గాలించి సున్నకాయ బెట్టించె
[సుభ. క. 1042

కాయాటగు

గాఁటపు సతులఁబొంది కాయాలైన వానికి
యేఁటికిఁ గరఁగీ గుండె యేమి చెప్పేవే
[13–241

కాయాటులు

రాయడి రతిఁబెనగ రారాఁపులకు నోప
కాయాటులయిన వారు గాని నేరరు
[14–287

కాయో పండో

వున్నతుఁడా మమ్ము నొలిపేన యేలె
కన్నుల నవ్వేవు చెలి కాయో పండో
[12–340

కారించు

కొండలె కదలె బాగుల చన్నులు-యీ
గండుఁగోవిల కూఁత కారించీ నటవే
[13–189

కారుకమ్ము

వూరకె వొక్కరినైతె వొచ్చములావట్టెను
కారుకమ్మినట్టి నా కల్లవెంచను
[16–1–24

కాలకాసు

నాలిక రుచులయాస నాతులకాఁకలయాస
కాలకాసుకైన బొంకు గరపే యాస
[11–161

కాలగాలము

ఏలనాదే మొక్కించేవే యిప్పుడే నన్ను
కాలగాలమున మేలు కనుఁగొనేఁ గాక
[14–71

కాలదొబ్బు

కామించి మొక్కఁగ నిన్నుఁ గాల
దొబ్బి నేరుతునా
నేమమున గాఁగలించీ నేరుతుఁగాక
[15–94

కాలము కాలమగాదు

కాలము కాలముగాదు కపటాలే తఱచాయ
చాలునింక దీనితోడి జాలిమానరే
[5–208

కాలము గంటువేయు

అల గాలిదెచ్చి ముడియగాఁ గట్టఁగరాదట
వెలయ గాలము గంటువేయు రాదట
[7–28

కాలము గొలుచు

గాలిముడిగట్టినట్టు కాయము మోచితిమి
కాలము గొలిచితిమి కనురెప్పల
[9–267

కాలఁజేతఁబెదగు

అతుమపంజరములోన నయమునను౦డినా
చేతనే పెరిగిన చిలుకా
జాతిగాఁగర్మపు సంకెళ్ళఁ బడికాలఁ
జేతఁ బెడ్డైతివే చిలుకా

[5–50

కాలము కొనలవాఁడు

మేలుకొనివు౦డినాను మించి నిద్దిరించినాను
కాలము కొనలవాఁడు ఘనుఁడీ హరే

[9–91

కాలము వొగ్గి కాచుకొను

వున్నతి నెంతకాలము వొగ్గికాచుకు౦డవలె
విన్నవించి నీనేవ వేఁడుకొనే కొరకు

[7–77

కాలాఁజేతాఁ బెనఁగు

చచ్చేవారిఁజూచి చావును వెరఁతుగాన
రొచ్చుల సంసారముపై రోతఁగాని
కచ్చుపెట్టి ఆదియె కాలాఁజేతఁ బెదఁగఁగ
మచ్చిక నేయుదుఁగాని మానవేను

[16–1–45

కాలిగోరఁబోలు

యేలకిందుపడి మొక్కేవేమి బాఁతినేనీకు
కూళ నింతేని కాలిగోరఁబోలను

[4–170

కాలీఁచపడు

కాలీఁచపడగ నెక్కడికి నేఁగెదెని
పాలుమాలిన యట్టి ప్రాణి

[11–3–72

కాలిసన్న

ఏమీ ననకురే యెప్పుడు మీరు
గామిడియై కాలిసన్నఁ గద వీని బిడ్డఁడు

[12–217

కాలుకొక్కు

మల్లాడికోపముతోడ మంచముదిగకుండిన
తొల్లె నీకాలు దొక్కితి దోసము లేదు

[15–6

కాలుదవ్వు

వాలుగన్నుదోయి మెఱుఁగువల్లె
వేసివేసి రతికి
కాలుదవ్వు రమణి చల్లకడవతోడను

[12–161

కాలుదొక్కు

మాటలాడ నేపట్టె మనసు చూడనే పట్టి
ఈటునం గాలుదొక్కెది యెన్నఁడే తాను

[4–115

కాలురులు

కనినా సంసారము కడలేని ఘోరమౌట
కనినాఁ దొలఁగరాదు కాలురులు

[9–73

కాలూఁదు

కాసుకునుఁ గొరగాని గతిలేని
పనికిఁగా కాలూఁదనీవేల కర్మమా
వోసరిం చొకమారు వొయ్యనే
వొకరీతి నొల్లనని తలఁగుమీకర్మమా

[5–187

కాల్నడ

యెలమి శ్రీవెంకటేశు హితులకే కాల్నడ
తలఁచి యితరులెల్లా దాఁటలే రెవ్వరును

[6–56

కావనియేడ్చు

కనువిచ్చిచూడండు కనువిప్పకున్న
నెలుగెత్తికావని యేడ్చువండెపుడు

[వ. యో. వి. 3–150

కావిరిఁగాలము

గోవింద యనియంఁగె గూడని పదవులేవి
కావిరిఁగాల మూరకే కడపేసు నేము

[5–232

కాసుకునుఁ గొరగాని

కాసుకునుఁ గొరగాని గతిలేని పనికిఁ
గాకాలూఁదనీవేల కర్మమా
వోసరించుఁ మారువొయ్య నే వొకరీతి
నొల్లనని తలఁగుమీ కర్మమా

[5–187

కాసువీసపు బదుకు
కల్లలోసి బదుకు కాసువీసపు బదుకు
కల్లరిప్రాణులు నమ్మి కట్టుపడెను
[11-165

కాసువీసములు
రాసికెక్క యిందరి రక్షించే దేవుఁడె
కాసు వీసములపాటి కావనోపడా
[16-6-42

కాసువీసము
ఆసుద్దివిని యొకఁడట వెండ్లియాడ
గాసువీసము నాకుఁ గల్గి దీవింపు
[అ. చ. 1015

కాసు సేయనిపని
మోసమున మాయావి మోహితుఁడై పోయి
కాసుసేయని పనికి గాసిఁబడెఁ బ్రాణి
[5-101

కాసుసేయని పనికి కమ్మటి నానవెట్టేవు
వేసరక నీవుమాయెట వెంటలబాయవు
[17-457

కాసు సేయుఁ
యీసునను నీవలవ నెక్కువ కులములెల్లి
కాసుసేయకపోయెఁ గలికాలమా
[11-277

కాసె
కట్టుకవున్నాఁడదె కానెగా యెవ్వతో చీర
వెట్టకినాపెఁ గొంచు వేయవచ్చిని
[13-48

కాసెపోయు
సారెకు నావలపు రచ్చలబెట్టే నే నికా
పోరుచు నాచీర కాసె పొయుఁటివి
[13-126

కాళాంజి
కాళాంజివట్టే సతికై దండవట్టుకొని
గోలవై శ్రీవెంకటేశ గోరనూ దేవు
[13-117

కాళింగు
మెట్టఁడా కాళింగు మేటిశిరములు నవియు
గొట్టఁడా దానవులఁ గోటానఁ గోట్ల
[5-68

కు

కుంకుపుగోళ్లు
కుంకుమగోళ్ళతోడ కోరదొడలతోడ
అంకెల రవిచంద్ర నయనములతో
[10-157

కుంగని రాజసము
ముంగిట బులుకడిగిన ముత్యము
వలె నున్నాఁడ
కుంగనిదాటసముతో కొండవంటి దేవుఁడు
[8-125

కుంగించు
చేడిచీరలిచ్చువాఁడు చెలిగుంగించినవాఁడు
ధీరుఁడై దేవల్లెలోనఁ దిరిగే రడే
[8-178

కుంచవేయు
కొండవంటి దొరవని కుంచ
నీకు వేయఁగాన
న్నుండఁ గూచుండు మనుచు నానవెట్టేవూ
[17-504

కుందనపు ముద్ద
ఇందిరానామ మిందతీకి
కుందనపు ముద్దవో గోవింద
[5-8

కుందణము
అందముగ నిలుచుండి
ఆకు మడిచియ్యఁబట్టి
కుందణపు గద్దెమీఁదఁ గూచుండే దెపుడు
[14-208

కూరిమితో నాపెకు వీకుందనము
వంటిమేను
యీరీతిఁ జేయగఁ జేతులెట్టాడెనో
[16-2-86
[కన్నడంలోలాగే టవర్గపంచము ఈ వరంలో ఉండడం గమనించాలి]

కుక్క-నోట కళానము
అక్కడనాపాట్లువడి యిక్కడనీపాటువడి
కుక్క-నోట కళసమై కొల్లఁబోయ బదుకు
[11-3-24

కుచ్చిక మెచ్చిక
కుచ్చిక మెచ్చిక కొనసాఁగి వలపు
లెచ్చిక యిచ్చిక మిటు నేయకున్న
[ప. యౌ. వి. 3-1898

కుచ్చికాలపు దినాలు
లచ్చనఁ బదారంగుళాల ప్రాణమింతే
కుచ్చికాలపు దినాలు గొలిచీని
[7-193

కుచ్చి కౌగిళ్లు
అచ్చపు బాలుఁడై శకటాసురు
మర్దించిన వాఁడు
కుచ్చి కౌఁగిళ్ళ నింతులఁ గూడినాడు
[8-235

కుచ్చిసారు
కుచ్చిసారీ వలపులా కొమ్మచెమట యేరుల
మచ్చరవేమిగుల్లాను మోనవయ్యా
[14-47

కుచ్చు
పాటించి నీపేరు కుచ్చి బయలు
మాటలాడితే
మాటలోనుగానే వచ్చి మన్నింతువు
[13-154

కుడిచికట్టు
పుడిమి కాధారము పురుషోత్తముఁడె
కుడిచికట్టైదివారు కోటానఁగోటి
[10-183

కుతదీరు
సతి లేనివానికి జరగినదే యాలు
కుతదీరుటకు రచ్చకొట్టమే యిల్లు
[6-63

కుతిలపడు
కుతిలపడు శూద్రకుని గొట్టెముచ్చుగఁజేసె
మతిమాలి కురురాజు మడుఁగు చొరఁజేసె
[5-76

కుతిలము
కుతిలములును దుర్గుణములునుఁ దృణీ
కృతములు నేయఁగ గుఱుతొకటే
[5-188

ధృతి శ్రీవేంకటేశుఁడు కిరువీధు వేఁగితేను
కుతిలాన శత్రులు దిక్కుల కేఁగిరి
[13-220

సతమైన కూరిమికి సాదించనేల
హితమైన వినయాలే యింపులుగాక
కుతిలంబు లేని మతి కొసరనేల
రతికెక్కు చనవు మెరయుట గాక
[14-75

కుతిలాలు
కుతిలాలు మాని సరిఁ గూచున్నవి చూడవే
సతి యురము మీఁదట చక్రవాకాలు
[7-52

కుత్తికలనుఁ గూయు
పెదవినెత్తురు వీర్చి పెనుగోళ్ళుఁ
జించుకొంటా
కొదలు కుత్తికలనుఁ గూనేరు జీవులు
[9-205

కుత్తికలోన పావురములు
మిగులరతివేళను మెరనేఁడా మిన్నిటాను
వగటు గుత్తికలోన పావురములు
[7-52

కుత్తుకపట్టు

మనసునఁ దలఁచిన తలఁపులు
మాటల వెడలఁగ నాడిన
గొనకొని కన్నుల సీళ్ల గుత్తుక వట్టెడిని
[11-290

కుదువపెట్టు

మొదలఁ గర్మములకు మోసపోయి
యీ బ్రదుకు
కుదువపెట్టితి నే గురిగావశ
[10-142

అప్పకమై తలఁపెల్లా ఆపెకుఁ గుదవపెట్టి
దెప్పరమై మామొటఁ దిరుగ నోపుదునా
[16-2-51

కునివడఁజుట్టు

కునివడఁజుట్టిన కుఱుమాపు పాగ
యనువంద పంచలోహంపు టుంగరము
[ప. యో. వి. 6-66

కుప్పలుఁ దెప్పలగు

కుప్పలుఁ దెప్పలనై గుబ్బతిల్లి మతిలోన
యెప్పుడుఁగానీ రాఁదో యేమిసేతునే
[18-463

కుప్పలుఁ దెప్పలు

కుప్పలుఁ దెప్పలనైన కోరికెలు మతిలోన
యెప్పుడుఁ బాయకపోయె
నెన్నిలేవు రోఁతలు
[11-3-77

నెప్పునఁ దలవంచఁగా నేరమెంచెరాదుగాక
కుప్పలుఁదెప్పలుగాఁగ కూడుట యెఱఁగవా
[15-283

కుప్పలూ తెప్పలు

ముప్పిరి నీతోగానక మోనాననే వుండితేను
నుప్పలూఁ దెప్పలూనై న కోపములివెనవా
[15-162

కుప్పవడు

కూరిమిగొసరితేను కుప్పవడీఁ దరితీపు
యేరీతి నుండునో చిత్తమేమందునా
[శృం. సం. 18-264

కుప్పళించు

కుప్పళించెజవ్వనాన కొంకు గొసరెరఁగవు
యిప్పుడు నీతో మాకు నెదురాడరాదు
[15-271

కుప్పళించి పెంజెమట గురినేఁగాని నీకుఁగా
తప్పకిట్టి మోము చూచి తలవంచనోపరా
[17-107

నేరుతువే యిటువంటి నెరజాణ తనములు
కోరికలింకా నెంత కుప్పళించేవే
[శృం. సం. 18-522

కుప్పె (సవరములో భాగం)

కుప్పె సవరపుపతిఁ గొప్పువట్టి తీసితివి
దెపరపు చేఁతెల్లాఁ దీరుచుకునేవే
[14-231

కుమ్మలుగనాడు

గోవిందాది నామోచ్చారణ కొల్లలు
దొరకెను మనకిపుడు
అవలనీవల నోరఁ గుమ్మలుగ
నాడుధమీతనిఁ బాడుదుము
[9-43

కుమ్ముడి

చెంత నీపాదాలొత్తిసిగ్గునఁ గుమ్ముడిజారె
కాంతుడవు యింతటను కాఁగిలించరాదా
[15-10

కుమ్మోలగు

సంకెగాదు నిన్నుఁ దన చన్నులు
నాటించితేను
అంకెఁ గుమ్మోలయ్యానంటూ నచ్చి
మూనెఁ బయ్యద
[14-111

కుయివోవు

చేరి తమ వూరివారి చెఅవట్టుకొనిపోతే
కోరి కుయివోయి తెచ్చుకొన్నట్టు
[6-5

కురుచబుద్ధులు

అరగు నాదుర్బలాన కరుదైన యన్నంబు
కురుచబుద్ధులును నరమి గొనుఁగాక
[5-145

కుఱుకుఱుదైవాలు

కుఱుకుఱు దైవాలఁ గొందరును గడియించి
యెఱఁగి నెఱఁగనట్టి యేమి నేనేవయ్యా
[9-25

కుఱుఁగలిగొను

కుఱుఁగలిగొను నసఁగ
జాలుగొనకొనె గృష్ణా
[రేఫ. ఱ. 66

కుఱుచబుద్ధి

వెఱతువెఱతు నిందు వేడుకపడ నిట్టి
కుఱుచబుద్ధుల నెట్టు తూడుదనయ్య
[5-138

కుఱు వాఁడిసూది

తఱచు కుట్టులవడఁ దనబొంత పొంత
కుఱు వాఁడిసూదిచేఁ గూర్చుచున్నంత
[ప. యో. వి. [2-644

కులగిరులూఁటాడు

గుదిగొను కసరుల కులగిరులూఁ టాడ
వుదయించె నదివో వుగ్రసింహము
[8-239

కులధనము

కుల ధనెములతోఁ జిగురుఁగండె నీమాయ
నిలువు నిపురగాయ (?) నీ మాయ
[9-58

కులముగోటి నేసును

కులముగోటినేసును గుంపులజన్మాదులై తే
అలరివారులఁ బోయి అడిగేదే యెపుడు
[8-248

కులువ

ఏమే నంగతెరఁగమితిరో నీవు
ఆమె కుఱవచరించ కయ్యో నీవు
[17-74

కువ్వ

కువ్వలాయ నీ చేఁతలు గురియయితి
మింకకు
పవ్వళించితిరి పండరంగినాథా
[17-127

కువ్వలగు

దవ్వుల నుండేమమ్మాఁ దడనేవు నీవొళ్ళ
కువ్వలాయ వలపులు గోమిదరాజా
[15-174

కువ్వలువడు

ఇవ్వల నప్పటి నిన్ను నింటికిఁ బిలిచితేను
కువ్వలవడఁగ నాపె కోకవట్టి తీనెవు
[18-454

కుశీలికాఁడు

మచ్చిక బందిలివెట్టే మాయకాఁడ
కుచ్చికపు నేరుపుల కుశీలికాఁడ
[16-2-83

కుసిగింపు

కొదుకక మీతోడి కుపిగింపు చాలఁ
బదివేలు వచ్చె మీ పట్టనాం బిడియే
[ప. యో. వి. 6-723

కుసిగుంపు గావించు

కొనిపోకుమని కుసిగంపుఁ గావింప
దనతెచ్చు టెఱిఁగి రిత్తతినంచుఁ దెలిసి
[ప. యో. వి. 7-1018

కుసుమఅగు

ముసముసి నవ్వుల ముంగారు ముంపులు
వసివాడుఁ జెమటవానలు
ముసుగులసిగ్గుల మూడామంచులు
కుసుమై దలపులె కురిసేఁ జెలియా
[15-230

కుళకము

కుళకమగు సాత్వికపు గుణమేడ నేనెడ
కలియుగంబిది యిందుఁగలవాఁడ నేను
[7–174

కుళుపు వట్టు

వెలి కురికినపండ్లు వ్రేలాడుచండ్లు
కుళుపు ఎట్టిన మేను కోఁతి మొగంబు
[ప. యో. వి. 4–752

కుళ్లాయి గబ్బాయి

చెల్లా చీటియు నిచ్చి చేచేత మేలు
కుళ్లాయి గబ్బాయిఁ గొమ్మంచు నొసఁగి
[ప. యో. వి. 6–696

కుఱిఁబెట్టి పెంచు

నానాఁటినిఁకినేమి నమ్మితి మనేదేమి
పేనిమమ్ముఁ దనకుఱిఁ బెట్టి పెంచఁగాను
[8–252

క్రుమ్ముడి

క్రుమ్ముడి జారినవాఁడు కోమలి
చిమ్మనంగోవి
చిమ్మెడి పన్నీటిమోఁము చెమరించువాఁడు
[4–5

కూ

కూఁకటవేరు

ఘోరమైన ఆసలనెడి కూఁకటవేరు దవ్వి
పారవేసి యిడుములఁ బడనొల్లక
[5–115

కూఁకటవేళ్లు

ఆవలఁ జూడఁగ జల్లనై వుండుగాని
కావలఁగూఁకటవేళ్లు తెగఁబారునుమిగులా
[16–1–60

కూతలార్పులు సేయు

మదసాహసమునఁ బల్మఱు కత్తులంది
పొదలుచుఁ గూతలార్పులు సేయువారు
[ప. యో. వి. 6–324

కూకు

మెచ్చితేనె మేతులు మీరితేనె కూకులు
[15–215

కూకులు వత్తులు

వత్తునంటాఁ జెప్పంవేవు
వడదాఁకి కూకులను
వత్తులనై పోదుఁగాని వచ్చి చూడరాదా
[12–322

కూచు

నినుఁజూచినవ్వితేను విజము నెరవెనంటా
గునిసి యల్లంతేనే కూచుంటివి
[14–206

కూచుండు

కూచుండు మనుచు నన్నుఁ
గొంగువట్టి తియ్యకునే
చూచిచూచి యెవ్వతైన కుడువట్టును
[17–285

ఎప్పటి కెప్పటి వాదు లిఁకనేఁటికి
కుప్పలుగాఁ బంతమిచ్చేఁ గూచుండఁగదరా
[17–218

కూటిచేతి ప్రాణము

పట్టితే వసిఁడిరాలీ బచ్చన సంసారము
గుట్టుఁదెలియఁ ప్రాణము కూటిచేతిది
[8–248

కూటువకూడు

కోటిసూర్యు లొక కూటువ గూడుక
చాటున మెరసేటి చక్రము
[7–281

కూడఁగట్టిన ముడుపు

ఘనపాశములఁ గూడఁ గట్టిన ముడుపు
తనుదానె యతని పాదములపై వ్రాలె
[ప. యో. వి. 5–295

కూడవెట్టు

వేడుక వారెవ్వరో వీ రెవ్వరోకాని
కూడవెట్టి పిరికే కోట్లాడే వారికి
[6–92

శరణు నేఁజొచ్చినది సరి నీవు మన్నించేది
యిరవైన గురుతుగా కిందుఁ గూడవెట్టీవా
[8–250

నరహరి నామమెంచి నాకుఁ గూడ
పెట్టేసంచే
అరుదైన పుణ్యములు అన్నిలేవుభూమిని
[10–230

కూడవెట్టుకొను

తక్కకదాస్యమనేటి ధనముదమకుండఁగా
లెక్కించికూడపెట్టకోలేరు యేలో జీవులు
[8–279

కూడ పోయు

గోవింద నామమొకటే కూడపోసేఁ
బుణ్యములు
పెనేలా నామములకు వెలలున్నవా
[9–8

కులుకుఁ జూపులెల్లాను కూడ
పోయఁగానె కాదా
తలరాఁతై చీఁకటి దట్టపుఁ గొప్పాయేను
[13–139

కూడిమాడు

కూడిమాడి వుండఁగా నీగుణాలు వెదకనేల
జోడైన రతులఁబొంది చొక్కుటగాకా
[18–360

గుట్టుచూపబుద్ధి కూడిమాడి వుండుఁగాక
నెట్టన నేడ సుద్దులా పీ వడిగినాను
[18–322

జోడు కోడియలమై జోఁకతోఁ దోడు
నీడలమగుచు నన్నిటఁ గూడిమాడి
[ప. యో. వి. 2–868

కూడు చీరగానిచోటు

కూడు చీరగానిచోఁట కొరగాని పాఁట
వాడివాడి వేసారితి వదలి వేసారితి
[11–3–22

కూడువెట్టు

నెఱివుగ శ్రీ వెంకటేశ్వర నీకే నే
శరణాగతి చొచ్చితిని
తఱిదరి చేర్పఁగఁ గూడువెట్టఁగా
దైవము నీకే భారము
[9–84

కూను మేలువాఁడు

యిక్కువ శ్రీవెంకటేశ యిందునె
నన్ను గూడితి
మిక్కిలి నాయెడ కూనుమేలువాఁడవైతివి
[17–2

[ఎడకు + ఊను + మేలువాడు
అనా విరుచుకోవాలి]

కూరాకుఁ జెయు

చెలఁగి కూరాకుఁ జేసేవు నీ
తలమీఁద నుండే తరుణీఁబో నేను
[12–193

కూలఁగుమ్మ్రి

కోరి యింద్రజిత్తుఁజంపె కుంభకర్ణునిర్జించె
ఘోర దానవులనెల్ల కూలఁ గుమ్మ్రెను
[7–228

కోలచేఁ బసులగాచె గోవిందుఁడు
కూలఁగుమ్మ్రెఁ గంసుని గోవిందుఁడు
[15–257

కూలదొబ్బు

తొడిఁబడ మద్దులు భువిపై గూలఁగ
దొబ్బి యఘసురఁ జంపితివి
బడినె గోవర్ధనగిరి యెత్తితి పడుచుల
నేసేటి పను లివియా
[8–277

కూలి

బాలకినై యెంత నిగ్గువడినాను నీకేమి
కూలిచ్చినవారు పనిగొనక విడుతురా
[14–184

కూలికి వలచిన వలపు

నాడుదేరు కూలికి వలచిన వలపులు
యీడేరించు కొనేది యింత పిన్న పనులా
[16–2–63

కూవ

శ్రీవెంకటేశుఁడు నేస శిరసుపైఁజల్లితేను
కూవగాఁ గొప్పులో దాఁచుకొనవేమే
[13–176

కూహకము

వూహాపోహలు సారె వువిదతో నేవే
కూహకములేల పతి కొంగువట్టి తియ్యవే
[41–114

కూళతనము

కూళతనమున నిన్నుఁ గొనరే మింతేగాక
జాలి మా వలపు నీకుఁ జవులయ్యానా
[15–287

కూళప్రాణులు

పెట్టినదైవమెరుఁగు బీరకాయలోనిచిక్కు-
దిట్టకూళప్రాణులమై తిరుగుత గాకా
[9–24

కూళ సంసారము

తోలుబొంత గట్టుకొన్న దొర
నింతే నన్ను నీవు
కూళసంసారమూ యేల కొసరేవు
[9–45

కింకపు కిసరు

కింకపు కిసరుచేత కీడైన దేహము
వంక వంక తెరువుల వడినేని
[5–208

కింకలుడుపు

నియతము మాకిదె నీ పాదములె గతి
క్రియగా మమ్మేలి కింకలుడుపవే
[9–131

కిందటు మీఁదటు [కిందా మీఁదా]

మందలించి కన్నవారిమాట విన నాకేల
కిందట మీఁదట నీ కృప యుండగా
[17–539

కిందా మీఁదా

తలఁగి శ్రీవెంకటేశు దాసులైనవారు వీని
గిలిచి నటించఁగాను కిందా మీఁదా సుఖమే
[9–125

కిందు పడు

కిందుపడి పరుల ముంగిలిగాచు సుఖము
పందివలె తనుఁదానె బ్రదికేటి సుఖము
[5–77

కిందుమీఁదు కను

చోమటిసంసారపు దొంతికర్మములఁజిక్కి-
కాముకుఁడై కిందుమీఁదు గానఁ దింతే కాక
[8–78

కిందు మీఁదగు

తనంతఁ దా నూరకున్న దైవమే తోడౌను
కినిసి తాఁబదరితే కిందు మీఁదౌను
[6–94

కిందు మీఁదు నేకమగు

కిందు మీఁదు నేకమైన కేవల చింత
సందులేక నిజమైన సహజ చింత
[10–48

కిందు మీఁదెరుఁగు
యిక్కఁడ నక్కఁడ నితని దాసులే
యేచి సుఖింతురు నిజసుఖము
కిక్కిరినిన యజ్ఞానాంధకారులు
కిందును మీఁదును నెరఁగరు
[9–83

కిందుమీఁదెఱుఁగు
గిరికొన్న తమకాన కిందు మీఁదెఱుఁగక
మరచె మే నలమేలుమంగనాచారి
[4–65

కిందేడు మీఁదేడు
కోరి శ్రీవెంకటపతి కుక్షిలోనే లోకములు
ఆరయఁ గిందేడు మీఁదేడై వున్నవింతే
[8–14

కిచకొట్టు
పాశంబు చేఁబట్టి పొంద్రక నాముఁ
గీశంబుకైవడిఁ గిచకొట్టజేసి
[అ. మ. క. 5156

కిట్టు
నెట్టిన నీవు నన్నాడే నిందలెల్లాఁ దప్పదని
చుట్టి మనుగుడివాసి చొచ్చి వెళ్ళేవా
నట్టనాడుమ నేనైనా ననల యలుగులను
కిట్టినా నిజము మించ గెలిచేఁగాని
[13–181

కట్టుఁడు కలువడాలు ఘనమైన కారణాలు
గట్టిగాఁ బిట్టుగోము సింగారించరే
కిట్టి రుక్మిణీదేవి గృష్ణుఁడు పెండ్లాడివచ్చె
పెట్టుఁ డిందరికి నేఁడు పెండ్లివిడేలు
[15–55

కిరుదు
యినుమేమి పసిఁడేమి యెంచిచూచితే
మనసు దెలిసిన నిర్మలానికి
ఘనమేమి కిరుదేమి కలదెల్లా నీ
తనువుగఁ దెలిసిన తత్వజ్ఞానికి
[16–1–48

కివ్వ కివ్వ నవ్వు
ఎవ్వరు వెంకటపతి కెఱుగించ నారగించి
కివ్వకివ్వ నవ్వు నణఁకించీ జుండీ
[5–159

కిసమ
కరితీపులవల్లను తమివుట్టి మీఁద మీఁద
కెరలిన వోట్లలో కిసరులు వానెను
[14–72

కిసరు
కొసలెల్లఁజెమరించి నున్ననిచెక్కులజారె
కిసరి యెవ్వతె యలిగెనో నీతోను
[17–401

కిమ్ము
కిమ్మురా నిన్నుఁ గాదనేమా
కిమ్మిలా నిన్నుఁ గీర్తించేఁగాక
[15–128

కిమ్మిల వారాడెడిటి కీరితి నీదె కాక
యెమ్మె నెవ్వతె దెచ్చి నా నెగ్గువెంచేమా
[17–398

యెమ్మెకు నాతో నెంత నవ్వినా
కిమ్మిల నీతోఁ గినిసేనా
[17–474

క్రిందటు మీఁదటు లాడు
కిలకిల నవ్వి నిన్ జెనకి
క్రిందట మీఁదట లాడుచున్నదీ
[శృం. వృ. ప. శ. 91

క్రియ
క్రియ దెలియక వేరేకెలనఁ బెండ్లాడితివి
నయగారి పతినెట్టు నమ్మవచ్చునయ్యా
[13–177

నయగారి వానికిఁగా నంటుతోడి సరసాలు
ప్రియునికిఁగ మంచి ప్రేమమెల్లాను
క్రియగలవానికిఁగా క్రిందిమీఁది విచారము
భయములేనివానికి పట్టినదే పంతము
[14–129

ప్రియములు చెప్పితివి పెనఁగితి విందాఁక
నయమాయ సరసాలు నవ్వు లంతేల
క్రియ నేనెఱుఁగుదు కెరవించ కిఁక నీవు
జయముచేకొంటినిదె చక్కని నీమాటలు
[14-277

క్రియఁగూడె శ్రీవెంకటగిరిపతి నే మెచ్చితి
ప్రియపడే విదె నీవు భేదమేమి గంటివే
[15-241

క్రియ గలుగు
నయమగు శ్రవణానందము వినినను
క్రియ గలిగిన నీ కీర్తనము
[7-135

క్రియగా
నియతము మాకిదె నీ పాదములె గతి
క్రియగా మమ్మేలి కింకలాడుపవే
[9-131

క్రియ చూపి
దయఁదలఁచుక నేనె తగిలి కూడితి విన్ను
క్రియచూపక నేనుంచె గెంటించఁ గలవా
[15-221

క్రియావిరుద్ధము
ప్రియముమానిన యట్టి పెనఁగేలా మాది
క్రియావిరుద్ధపు కీర్తనలేలా
[7-180

కీ

కీలితము
పాల జలనిధితేట బంగారులోపలి కళ
కీలితముగా నీ కెంగేలు వట్టెను
[13-3

కీలు
బయలీఁదించీనదివో ప్రాణులను
హరిమాయ
క్రియ దెలుసుకొనేటి కీలింతే కాని
[9-4

కీలుగంటు
బలువాల మల్లార్చి పట్టకున్నాఁడు
వెలయఁగఁ గీలుగంట వేసుకున్నాఁడు
[8-148

కీలుబొమ్మ
పరమాత్ముని నాత్మభావములో కీలుబొమ్మ
....
అరిది సంపద లది అలమేల్మంగ
[14-84

కీలువదలు
కాలవిశేషమో లోకము గతియో
సన్మార్గంబుల
కీలువదలె సౌజన్యము క్రిందయిపోయినది
[5-63

కీలైనది
కీలైనది వైకుంఠాన మెరసిన రూపము
కీలైనదిదే శేషగిరిమీఁది రూపము
[7-198

కీర్తన కెక్కు-
పేరగు జవరాలి పెనిమిటి పేరఁ
బేరఁ గీర్తనకెక్కు- బెరసి నందవర
[వ్రత: మం. 76

కీర్తికెక్కు-
కీర్తికెక్కిన నిజాకృతి డాఁచి ధరణి
వర్తించుచున్న సంవర్తు చందమున
[వ. యో. వి. 2-451

కె

కెంగేలు

పాలజలనిధి తేట బంగారులోపలి కళ
కీలితముగా నీ కెంగేలు వచ్చెను
[13–3

కెలపు

తనివిమారిన తలఁపు తడవోరుపని బులపు
అనువెఱుంగని కెలపు అడియాస యలపు
[4–20

కెల్లురేఁగు

కెల్లురేఁగీ నిక్కి హరికీర్తి భుజములవె
పల్లపు పాతాళానఁ బడరో దనుజులు
[6–79

కెల్లురేఁగె దేహమందే కిమ్ములచుట్టరికాలు
పొల్లువోదెన్నఁడు భూమిపుట్టుగాఁబుట్టినది
[7–256

తెల్లని మేనితోడ దిండైన పిరుఁదుతోడ
కెల్లురేఁగీఁ గరుణ సుగ్రీవ నారసింహము
[9–229

కెల్లురేఁగి వీధులనుఁ గేరిపుట్టి చెండులాడీ
బిల్లిదుఁడు గదవమ్మ బాలకృష్ణుఁడు
[10–172

కెల్లురేఁగి యాడనో తా గిజిగిజిమె వచ్చీ
కల్లగదె చూడఁబోతే గదురుకొనీని
[17–248

కెచ్చురేగు

పచ్చి వీ గుణములకు పరిణామించుటగాక
కెచ్చురేఁగి బొమ్మల జంకించ వచ్చునా
[15–15

కెల్లొత్తు

క్రియ నిసుకపాతర కెల్లొత్తు నీ మాయ
జయమంది వెడలఁగ జనులకు వశమా
[9–58

కెళవుల దొక్కు

పరకాంతల భంగపరచుకొంటే మేలు
దొరకని కెళవులు దొక్కుకుంటే మేలు
[9–158

కే

కేఁగండ్లు (కేఁగన్నుకు బహువచనం)

కేరికేరి నవ్వేవు కేఁగండ్లఁజూచుకొంటూ
[17–379

[నిఘంటువులు క్రేఁగన్ను అని క్రావడితో నున్నరూపమే స్వీకరించాయి]

కేకిసల్లొట్టు

రాకేందుముఖులు సంభ్రమమున నిట్లు
కేకిసల్లొట్టుచు కేరి నవ్వుచును
[ఉ. క. 344

కేనము

అనలు నీకేమిటికి నంత నిజమరివై తే
కేనాన నీవే బదికేవుగాగ
[17–323

కేపు

ఆపె నీకు మొక్కనీ ఆపెకు నీవైనా మొక్కు
కేపుగ మాకేటికి మొక్కించేవయ్యా
[15–183

కేరడము

బీరమాడవద్దు గాక పెనఁగ వద్దంటినా
కేరడాన నేఁటికో జంకించీఁ గాక
[15–238

కేలునఁ గేలు దెమలించు

ఇలఁ బొరలుచు నున్న యింతి భావించి
తెలిపి కేలునఁగేలు దెమలించుకొనుచు
[వ. యో. వి. 3–307

కేలెత్తి మొక్కు

వేలముద్దుటుంగరము వేడొకనిది ప్రధాని
కేలెత్తి యిందరిచే మొక్కించు కొన్నట్టి
[9–160

కేళాకూళి

కొమ్మనినుఁగూడికేళాకూళిలోఁ గస్తూరినీట
నిమ్ముల నోలలాడి దెటువంటి వలపో
[4–2

కోరిజలకము కేళాకూళిలో నే నడుఁగాను
ఆరసి తానీఁద వచ్చినాడ నేతను
[13–100

కైకొలుపు

కాతాళించి వున్న వేళ కైకొలుపరాదు గాక
చేతల నీచెప్పినట్టు నేయఁడా తల్లీ
[15–283

దగ్గరికాఁగలపని తనుఁదానె తోఁచీని
కగ్గినంచుమీఁద పతిఁ గైకొలుప వసమా
[17–397

కైదప్పు

చెఱఁగుమాసిన సుద్ది చెప్పఁజాలకుండేవు
చెఱఁగము కైదప్పు లెందు మోచుకో
[15–57

కైపగు

కడుపు నిండినంతనే కైపాయ రుచులెల్లా
బెడిదపు టాఁకలై తేఁ బ్రియమాయను
[9–252

కైపు

కోపముదీరిన మీఁద గూడేవు గాక
కైపున వీవుళ్ళిదె కల్లయనవయ్యా
[17–157

కోపమేఁటికి నీవు కొంగువట్టుకుండగాను
కైపువేటికి నీవు గలిగుండఁగా
[17–410

కైపు చేయు

యేపుగఁదేహమురోసి యింద్రలోకానవిడిచె
కైపుసేసి రోయకనేఁ గాయము
మోచితిఁగాని
[7–242

కైపుసేసియిన్నిటానుగడచి శ్రీవేంకటేశు
నోపి శరణని మనే దొక్కఁబే నుండి
[10–108

కైమీరు

నాముపెక్కుబంధములు నాలినేయనిఁకనేల
కైమీఱి నందుకతనినిఁ గాఁగిలించుకొనవే
[15–237

కైయెత్తులు

ఆపదలు సంపదలు అందులోని మకరాలు
కాఁపురపు లంపటాలే కైయెత్తులు
[6–56

కైరవడి నాళము

కైరవడినాళమునఁ గాంతపై నీవూదితేను
పూరక నీపైఁ దమ్ముల ముసుసె నాపె
[13–124

కైలాటము

నివ్వటిల్లఁగైలాటాలు నేఁబెట్టితిననేమిక
జివ్వని యూపెఱఁగదా చల్లని నీగుణములు
[14–147

కైలాటాలు పెట్టు

బిద్దుల నేరుపులెల్లా పచరించి నీ మోహము
పెద్దనేసి కైలాటాలు పెట్టకుండేవా
[16-2-41

కైవాలి పండు

కాయపు సుఖములు గంపల నున్నవి
పాయమే కైవాలి పండె నదే
[9-47

కైవాలు

లలియింతరేఁచకున్న లాగుల నీవయసెల్లా
పలచనై లోలోనె వండితాఁ గైవాలుగా
[15-167

పాయము నీకొక్కనికే చాయగా
మీఁ దేతిని
యీయెడఁ గైవాలకుండను వెంకటేశ
మా యింటనే పాయకుండరా
[13-223

కైవీడియము

ఒకనేర్పుమైఁ బ్రసంగోచితోక్తులను
వికసింపఁజేసి కైవీడియం బొసఁగి
[ప. యో. వి. 5-102

కైవ్రాలు

నిగ్గుల శ్రీవెంకటేశ వీవు నన్ను నేలుకొని
దగ్గఱినాలోనుండఁగా తలపూఁ గైవ్రాలదు
[6-4

కొ

కొంకుగొసరు

కొంకు గొసరులేని మంచి
కూటమలర నిట్లఁ గూడి
వెంకటాద్రి విభుఁడు లేని వేడుకేఁటికే
[12-55

రంకెలు వేయుచు రాజులెదుట నీవు
కొంకు గొసరులేని కోడల
[12-312

కొంకు గొఁసరులు

పంకము పంకము పైకొని రాకురో
కొంకుఁ గొసరుల కూళలము
[5-144

కొంకుదీర్చు

గోవిందుఁడు గలఁడుగా
కొంకుదీర్చి ననుగావ
కావరపు భవములు గదిమినాను
[9-128

కొంకుదేరు

బత్తితోఁగూడితిఁ దనపచ్చడముముసుఁగిడి
కొత్తయింతనేయక తానే కొంకుదేరునటే
[13-165

కొత్తపెండ్లికూతురు కొంకుదేఁ దేరదు
చిత్తగించి నీవైనా చేయి వట్టవయ్యా
[17-178

కొంకువాయు

కొంకువాయఁ గాఁగిలించి
కూరిమి నవ్వు నవ్వి
యింకఁ జెమరించితిని యిఁక నేఁటిదే
[17-79

కొంగిచ్చు

కలిగినది యొక్కఁటే కమలావతి సేవ
తెలుపకొంగిచ్చేను దిబ్బెము దొడికేను
[5-267

కొంగుజారు

కొంగుజారినంతలోనేకూలెనుత్రిపురములు
కంగి గమనించితేనే కలదోషములుమానె
[6-150

కొంగు పట్టి తీయు

కొంగుపట్టి తీసితేనె గొబ్బున లోనొదువు
[17-175

కొంగుపైఁడి
చేరి కొల్చినవారికిఁ జేపట్టుఁ గుంచమవు
కోరి నుతించిన వారి కొంగు పైఁడివి
[6-173

కొంచిన వారల కొంగుపైఁడి
ములిగిన వారికి మొనవాఁడి
[7-197

తేరి శ్రీవెంకటపతి దేవుఁడైనందుకు గురి
కోరినవారి వరాలే కొంగుపైఁడిగగాదా
[7-233

కొంగుపైఁడి యగు గురుమంత్రంబులు
సంగడి వైష్ణవ సంభాషలు
[8-247

కొలచిన వారల కొంగుపైఁ డితఁడు
బలిమిఁ దారక బ్రహ్మమీతఁడు
[9-130

తోపుల మోవియ్యవే తెలుసుకోలే నీవు
తోపులఁచరితోపుల కొంగుపైఁడైవున్నది
[13-208

సరసపు సముద్రము సతమైనకొంగుపైడి
అంది సంపదలది అలమేల్ మంగ
[14-84

కొంగు పసిండి
ధనధాన్య సంగతి తంగేటి జున్ను
గొనకైన ప్రాయంబు కొంగు పసిండి
[ప. యో. వి. 3-713

కొంగు పసిఁడి
తెమ్మలుగా మోవి తెనె లొసఁగుదువు
కొమ్మలపాలిటి కొంగు పసిఁడి
[18-86

కొంగు బంగరువు
కోరిన కోర్కియు కొంగు బంగరువు
సారె విష్ణుదాస్యము లోకులకు
[5-264

కొంగు బంగారము
ఇంగితంబుగ వెంకటేశుఁ గూడిన పొందు
కొంగు బంగారమై కోరికలు మీఱె
[4-100

కొంగు బంగారు
అఁగమయిన మొలపీతాంబురంబున
కొంగు బంగారై కూడె నితఁడు
[11-2-7

కొంగు భత్యము
ప్రేమపు నీ యధరకు పెట్టరాని జీతము
కోమలి నీ తమ్ములమే కొంగు భత్యము
[12-205

కొంగు మాటువాఁడు
యెక్కడి దొరనంటాన్ నేనివె
శ్రీవెంకటేశుఁడు
మక్కువఁ బయ్యెద కొంగుమాటువాఁడును
[17-419

కొంగు రొక్కము
కొలది పుణ్యపాపాలే
కొంగు రొక్కములు వెట్టి
వెలదెంచి బేరమాడ వేగిరమే రారో
[8-170

కొంగుల పసిఁడి
కారూమికఁడే కలిగిన దైవము
కోరినవారల కొంగుల పసిఁడి
[10-261

కొంగులుపట్టి కొసరు
చెంగట లేత నవ్వులు సీసపాలవంటివి
కొంగులు వట్టుచు నీవు కొసరేటి వేళ
[7-58

కొంచని మూర్ఖుఁడు
అంచన నాస్తికునకు నాచారమే లేదు
కొంచని మూర్ఖుఁడ నాకు గుణమే లేదు
[8-121

కొంచపడు

కోరివోకరినడగి కొంచపడుకుంటె మేలా
సారెసారె జీవులను చంపకుంటె మేలా
[9–158

కొంచపు భోగము

యెంచఁగనీకుక్షిలోన నెత్తినయీజన్మము
కొంచెపు భోగము వలన గురిసేయవలెనా
[8–55

కొంచెము చేయు

పెంచినఁ బెరుగును పెను యింద్రియములు
కొంచెము సేసినఁ గుందును
[10–12

కొంచించు

వొక్కొక్కవేళ తలిదండ్రులైన మీర
లాత్మభోగంబు లొసంగును
బాహ్యాభ్యంతరంబులం గానకుండగా
కొంచించక సిగ్గు విడిచి
మలమూత్రంబులు విసర్జించితి
[వై. వ. మా. గ. 17

మంచముమీఁదికిదీసి మన్నించి అంతలోనే
కొంచించి నిద్రవోఁ బోతే కొలదాఁకదా
[14–33

కొంచి కొంచి యుండు

మంచితనమే వలె మాటలాడే యప్పుడెల్లా
కొంచికొంచి యుండవలె కోపపువేళ
[8–158

కొంచిన

కంచుమాయఁ బొరలఁగాఁ గాచితె
శ్రీ వెంకటేశ
కొంచినయిన్నాళ్లు నాగుణా మేఁటిగుణము
[7–194

కొంచి యాడు

యంకి నీవు వచ్చావంటె నిందాక
నెదురు చూచె
అంతయు నీతోఁ గొంచి యాడఁజాలదు
[17–532

కొంచు

యెంచి విభీషణు కిటు లంక యొసగి
కొంచని ప్రతాప కోదండరామా
[8–184

కొంచెపడు

గాటమైన సంపదల కడలేని పుణ్యుల
కోటికిఁ బడగెత్తక కొంచెపడనా
[5–202

వుమ్మడి నీ విందుకెల్లా నూరకున్నఁ
గన మిమ్ము
నమ్ముమన్న వేదాలయానతి కొంచెపడదా
[8–191

కొంట [=కొనుచు]

కొలదివేనిసొమ్ములా కొంటవచ్చె నీకునిచ్చె
[17–357

కొండగద్దె

కొండగద్దెమీదివాఁడు గొప్పకిరీటమువాఁడు
దిండుపైఁడి చీర కేళ తెక్కలివాఁడు
[7–274

కొండ గొడుగు

కొసరివేలనేయెడ కొండగొడగెత్తుచేడ
వసమా నిన్నుఁ బొగడ వరజగన్నాథా
[7–196

కొండ గొను

కొండగొన్న సుఖమెల్లఁ
గొల్లలాడుదువు గాక
బొండుమల్లెపానుపుపైఁ బొరలఁగ నేటికే
[4–28

కొండచరిఁ బొలయోర

యెండదాఁకితివి కడునిచ్చల రచ్చలు సేసి
కొండచరిఁ బొలయోరఁ గూరుచుంటివో
[4–40

కొండల నునుపులు

కొండల నునుపులు కొనకొన మమతలు
అండలకేగిన నదవదలు
[5–24

కొండలై కొల్లలై కొలఁదికి మీఱు
వెండియు శ్రీరంగ విభునిపైఁ బ్రేమ
కొండలై కొల్లలై కొలఁదికి మీఱి
[ప. యౌ. వి. 5–1206

కొండలై కొల్లలై కొలఁదికి మీఱు
వెండియు శ్రీరంగ విభునిపైఁ బ్రేమ
కొండలై కొల్లలై కొలఁదికి మీఱి
[ప. యౌ. వి. 5–1206

కొండాటము
వసుదేవుఁ డల్లవాఁడే వరుస దేవకి యదే
కొసరే బ్రహ్మాదుల కొండాట మదే
[10–1

కొండించు (?)
నరహరి యచ్యుత వో నారాయణ
గురుఁడు విన్నఁ గొండించెఁ (?) గోరి
నే వింటి
[9–200

కొండుక
రెండుచేతుల యిద్దరికిఁ గాఁగిలిచ్చి యిచ్చి
నొండుక జమళి పెంట్లికొడుకవు నైతివి
[13–183

కొండె గోడితనము
ఉండనీరా యీపాటి వూరక్షే నన్ను
కొండెగోడితనాలకుఁ గోపమెల్లాఁ హెచ్చును
[13–59

కొంతము
పంతపు నీ మాటలు భావించి తెలియబోతే
కొంతములై నాటుఁగాక కొరతయ్యీనా
[

కొంపవెళ్లు
తేఁకువైన హరిభక్తి తెరువుగానని వాని
వేఁకపుసిరులు కొంపవెళ్ళుఁబో లోలోనె
[5–143

కొచ్చి
కోపమెల్ల గలిగిన కొచ్చి శాంతమిచ్చుటకు
చేపట్టి కలవుగా నా చిత్తములో నీవు
[7–196

కొచ్చి కొచ్చి
నచ్చిన సిరులు నాలుక తుదలు
కొచ్చి కొచ్చవో గోవిందు
[5–8

చెచ్చెరవీనుల నాలించేది సురల నుతులు
కొచ్చికొచ్చి తోఁకఁ జుట్టుకొన్నది నింగి
[8–232

చచ్చి చచ్చి పుట్టి పుట్టి జారవద్ద కర్మము
కొచ్చి కొచ్చి నేసి నేసి గోరపడేఁగాక
[9–147

కొచ్చి కొచ్చి యొక కొండంత కనకము
వెచ్చపుఁ బోకకు వెల యిడినట్లు
[9–285

కొచ్చి కొచ్చి తిట్టు
యిచ్చకపు పతివి నీ వేమన్నా నితవే నాకు
కొచ్చి కొచ్చి తిట్టినాను కోపమున్నదా
[17–213

కొచ్చి కొచ్చి రుచిగొను
యెచ్చునాలుకఁదపు మింగకెట్టుమానపచ్చు
కొచ్చికొచ్చి సారె రుచిగొనుటగాక
[11–79

కొచ్చిన
కొచ్చినశ్రీవెంకటేశకొలువుబంటనింతే
పచ్చి యింద్రియాలకెల్లాఁ బంపు నేనెను
[7–193

కొచ్చు
కొచ్చిన గోరయవు కోపములు
గచ్చుల గుణములు గలనాళ్లు
[11–48

యిచ్చకములే నేసి యింతి నిన్నుఁజెనకఁగా
నొచ్చకు మీ మేనంటా గుట్టు నేనేవు
[14–127

యింగిత మెరిఁగి నిన్ను యింటికిఁ
బిలిచేఁ గాన
కొంగువట్టి తోసి యంత కొచ్చేదాననా
[14–167

కొట్టఁగొన
కొట్టఁగొనకు మతిగోరి పాతే
జట్టిగ హరికథ చవి గలుగు
[9–21

కొట్టఁ గొన కెక్కు
కొట్టఁగొన కెక్కలేదు కోరిమొదలనులేదు
నట్టనడుమ నున్నది నా బ్రతుకు
[8–110

కొట్టు నూకించు
కుడిచేత దునుజుఁ గొట్ట నూకించినాఁడు
ఎడమచేఁ బండ్ల గొల పిడికిలించె
[11–198

కొట్టిన పిండి
కూడిన వారికి రతి కొట్టిన పిండి వంటిది
కూడని వారికి కలగూర వంటిది
[13–204

కొట్టువడు
కోపపు శాంతము(?)చేతఁ గొట్టువడ్డప్రాణికి
తాపపుకర్మము వెట్టి తప్పించుకో వచ్చునా
[10–88

కొట్నాలు దంచు
కూరిమి విషయముల కొట్నాలు దంచేము
చేరి నీవు చెప్పినట్టి నేనేము
[9–198

కొడితెఁడు బయలు
కొడితెఁడు బయలిలో గోవిందుని నెలవఁట
చిడిముడితో నిట్టే చేరి పట్టరో
[11–180

కొడిమెలు కట్టు
కూడీఁ గూడక తొల్లె కొడిమేలే కట్టెవు
వాడలో నుండఁ బానేఁగా వన్నె మగవాడికి
[17–324

కొడిమెలు గట్టుకొను
పొడమి కాంకలకుఁగా పురుషుఁడు
బెడ్డఁ గన్న
కొడిమెలు గట్టుకొనె గోవిందరాజు
[13–195

కొడిమె లెంచు
అడుగఁబోతే సుద్దులు అంతా మేలే కదలే
కొడిమె లెంచేనంచేఁ గొంకీఁ దాను
[14–197

కొడిసాగు
ఉడుగని వెలుపటి వుద్యోగము వలె
కొడి సాగెడి మితి కోరికలు
[11–78

కొతికి
పతిబెండ్లాడివయాలుపక్కనుండినిద్రించితే
కొతికి కాలానుభాగి గొనవచ్చునా
[6–214

కొత్త పెండ్లికూఁతురు
సారెకు నవ్వులేల పచ్చడములో
నున్న యాపె
కూరిమి నీ కొత్త పెండ్లి కూఁతురుగాదా
[15–284

చిత్తములో చింతలేలె సిగ్గులు వడఁగ నేలె
కొత్తపెండ్లి కూఁతురవా కొమ్మ నీవు
[15–291

కొత్తలగు
హత్తిదేవతలు నిన్ను నందరు
బూజించఁగాను
కొత్తలాయ నీ బ్రదుకు గోవిందరాజా
[7–130

కొత్తలు
అప్పుడు వేంకటరాయఁడడ్డపాఁ డరకాల
కుప్పవడఁ దన్నె నిట్టి కొత్తలెందుఁ గలవా
[4–60

కొత్తెన గమనము

చిత్తమాతని మీద చేయు చెలియ మీఁద
కొత్తెన గమనంబు కొన లేళ్ళమీద
[4–133

కొద

పలుకుల కొదలుతో పయ్యెద వదలితోడ
చెలి సీపై వలపులు చిందఁజొచ్చెను
[15–288

కొదదీరు

తదియ్య గురుప్రసాదపు పురోడాశ మిచ్చి
కొదదీర ద్వయమను కుండలంబులు వెట్టి
[6–148

కొదలు

యెదుట నామోము చూచి యంటి
కిచ్చె రాఁగాను
కొదలు గుణఁగుల నా కోప మింకానా
[15–123

కొద్దిమాలిన కర్మము

కొద్దిమాలిన కర్మము కొంత మాకు
గడియించి
వద్ద నిన్ను గాని వాని (ఁ) వలె దాఁగవలెనా
[9–25

కొద్దిమాలు

కొద్ది మాలినట్టి తనఘోరము విచారించఁడు
సుద్దులైన హరిభక్తి సోదించినా
[8–135

కొద్దిమీరు

అద్దుక శ్రీవెంకటేశు బంటై వరమిచ్చి
కొద్దిమీర సంతోసాలె గుప్పి
హనుమంతుఁడు
[10–272

కొద్దులు

కొద్దికతోమారుకుమారొకరొకరుంగరాలు
కొద్దులై వున్నవి మీఁద కొనవేళ్ళనినినో
[18–119

కొనకుఁ గొన

కొనకుఁ గొన యదే కోరెది దదియే
తను దా రక్షించుఁ దలఁచినను
[9–188

కొనకెక్కి బోయి కొంచెపడు

తనుఁ దానే చెరె హరి దది విభాండకునకు
కొనకెక్కిఁబోయి నివి కొంచెపడెఁ దొల్లి
[6–99

కొనకెక్కు-

ఘనుఁడ తిరువేంకటవతి యని కని
కొనకెక్కుట తేఁకువగాకా
[5–163

గోవిందుఁడు మన్నించితేఁ గొంచెము
దొడ్డుస్నదా
కోవరపుసిరలంది కొనకెక్కుఁగాక
[9–134

గోవిందు దాసులమై కొనకెక్కుదుముగాక
వేవేలు విధులనమ్మి వెతఁబడ గలమా
[9–260

పొందుగ నచ్యుతుఁ బూజించు పూజలు
కిందటఁ గొనకెక్కిది నిచ్చెనలు
[9–275

కొండవంటిదినుమీ కొనకెక్కు నా మనసు
వుండుఁ గామాదులను వురు మృగములు
[10–200

కూడఁ గూడ నానాఁటఁ గొనకొక్కెఁ
గోరికలు
వీడని బంధము లన్ని విడిచినా
[10–219

యెనసిన శ్రీవెంకటేశుఁడె యంతా
కొనకెక్కిన నిజ క్రోవిదునికిని
[11–111

సిబ్బితి పడఁగనేల చింతలఁ బొరలనేల
గొబ్బున మొదలె నీరు కొనకెక్కఁదా
[11–153

కొనకొన మమతలు
కొంపల ననుపులు కొనకొన మమతలు
అండల కేఁగిన నదవదలు
[5–24

కొనచింత
• కుంగేటి భోగములకుఁ గొనచింత
వుంగిటఁ గలిగె మాకు నోహో యీ చింత
[10–48

కొన దాఁడు
కుచ్చిన నిట్టూర్పుల కొనదాఁకే వునికి
తచ్చిన మాటల ధ్వని దాఁకేటి వునికి
[10–25

కొన దేవుఁడు
యేకోదకముగ వటపత్రమున యీఁదెటి
నీళంచే
దీకొని పలికిన కాలంబుల కొనదేవుఁడు
మటి వేఁడ
[10–104

కొనద్రైవము
యెనసియులెల్లా నెటిగియు మరిఁగియు
కొనద్రైవము నేలో కొలువము మనము
[9–159

కొన నాలిక
అరిచితే మూరఁడెక్కినదే నామకీర్తనము
కొరిమి శ్రీ వెంకటేశ కొన నాలికకును
[8–248

కొన నాలికలు
మునుకొని వేదముల ముడిగిన మంత్రము
కొన నాలికలలోఁ గుదురై నిలిచె
[8–10

కొన నాలికె
సతి నీతో విన్నవించె జవ్వనపు గతమెల్ల
సతమై కొననాలికెఁ జదివితిని
[14–19

కొన నాలుక
మునుకొన్న గామముల్ ముందర
నుండే వాఁడు
కొననాలుక మీఁదటి గోవిందుడే పో
[10–11

కొననాలుకే హరిగుణము తనుడోగవో
మనసా ఆతని దివ్యమహి మెంచవో
[10–14

కొనబు
కొనబు శ్రీవెంకటేశ కూటితివి నన్నునిట్టి
మనసిచ్చి నేఁగాఁగా మన్నించితిఁ గాకా
[17–542
[ఈ పదాన్ని గొనబు అని వర్గతృతీయం
తోనే నిఘంటువులు స్వీకరించాయి]

కొన మొదలు
ననిచి యందుకును నారాయణుఁడై
కొనమొదలై తా గురి యైనాఁడు
[7–270

కొనమొదలైనవాఁడు గురి దానైనవాఁడు
వునికి మనికివేయ కూరకుండేను
[6–119

కొన మొదలేదో గుఱిగాన రొరులు
మునుకొన సంసార మోహాంధమందు
[6–118

ననిచి యీ రెంటికిని నారాయణుఁడే కర్త
కొనమొద లాతనిదే కొనరు మాకేల
[8–91

కొన మొదలు నడుము
వెనకను కృష్ణుడే లెసముం దచ్యుతుఁడే
కొనమొదలు నడుము గోవిందుఁడే
[7–229

కొన మొద లెఱుఁగు
తలచి యెవ్వరినేఁ దగుఁదగ దనలేను
కొలది జీవుఁడ నింతే కొనమొద లెఱుఁగ
[9–248

కొన మొద లేర్పడు
ఘనుడగు శ్రీవేంకటపతి గావఁగ
కొన మొద లేర్పడే కొంకే లేదు
[5–317

కొన యగు
గొనకొన్నయర్థము గోరిన యటువలె
కొనయగు మోక్షము గోరదు
[8–213

కొనలు సాగు
కోరిక లూరక కొనలు సాగఁగా
బారలు చాఁచే బ్రపంచము
[8–118

కొనుదుంచు
పుట్టియమాయ నిట్టే పుణ్యపాపము
లందులో
కుటిలపు గోరికల కొనదుంచుట
[5–277

కొన్న కోలు
మన్ననలు దనవంక మరియింతకంటెనేవి
కొన్నకోలై యిఁకనేమి
గొంగువట్టీ నన్నును
[17–546

కొన్నది కోలు
కన్నులఁ జూచేవు మాతో
కందువ మాడలాడేవు
కొన్నది కోలు నీ కిక గోవిందరాజా
[15–174

కొన్నది కోలై కోరు
ఇన్ని కోరికలు యిదియే తనకని
కొన్నది కోలై కోరుట గాకా
[5–193

కొన్నదే కోలు
నన్ను నిటె శ్రీవెంకటనాథుడ కూడితివి
కొన్నదేకోలిఁక నీకుఁ గోనచెన్నరాయడా
[16–19

కొన్నే్ సి విలుచు (?)
కన్నతండ్రి బాలునిఁ జంకబెట్టి దించితేను
కొన్నేసివిలుచు ముద్దు గునిసినట్లు (?)
[7–221

కొప్పు వట్టి తీయు
చెప్పవద్దు నీసుద్దులు చెంగట నేనుండఁగానె
కొప్పువట్టి తీయవా ఆ కొమ్మన నీ విపుడు
[13–123

కొయ్యకాఁడు
మచ్చిక నేమాడెటి మాటలు వేలుచుకొని
కుచ్చితాలు సేసితిగా కొయ్యకాఁడా
[17–589

అంకుల చేతులవట్టి యానలేల పెట్టీని
సంకెలేని కొయ్యకాఁడు జాజరకాఁడు
[13–134

కొయ్యగాఁడు
కోరి నేరా లెంచనేలే కొయ్యగాండ్లతోడ
[17–458

కొయ్యతనము
కొయ్యతనా లెల్లనాడి కొంగువట్టి తీసితేను
యియ్యకొంటిఁ బనులకు నేమో కాని
[15–147

వ్రయ్యముల తొమ్మిదైన వనితమానితెనని
కొయ్యతసమున బాస గొనక నిన్నొల్లను
[4–168

కొయ్యతనమునన్నిటెకోనేటిరామునిఁగూడి
వుయ్యాల మంచముమీద నో యమ్మా
[12–327

కొరమాలు
విరసపు బాపముల వినికిచే వీనులెల్లా
గొరమాలె మాకు నేటి కులాచారములా
[6–61

కొఱకొఱ మాటలు
గురునాయకుని కొఱకొఱ మాటలకును
హరి మేనబావను నాత్మఁ గైకొనక
[అ. మ. క. 6449

కొఅకొఅ సేయు
కొఅ కొఅతల సేయ
ననుకూలపు భార్యకు వెంకటేశ్వరా
[శృం. వృ. ప. శ. 55

కొఅమాలు
నెఱయువిభవములెల్ల నిజములాయందరికి
కొఅమాలినట్టి తమ గుణము గాక
[5–151

కొలకొలమను
నిలువుఁదాళలో నిడుఁగూతలతో
కొలకొలమని గోవిందుడు
[8–142

కొలగట్టు
మలసె నిన్నుఁ దలచ మనసిచ్చితివిగాక
కొలగట్టి విషయాలఁ గోరుమంటివా
[16–40

కొలిచిన వారి పాలి కొల్లలు
కొలచిన వారి పాలి కొల్ల లివివో
యిలనిట్టి దైవమవు యిఁక వేరే కలరా
[9–193

కొలచి పోయు
అంచల సూర్యచంద్రులనే నడెకుడు కల
ముంచి కొలచి పోసేని మునుకొని కాలము
[6–172

కొలదాఁకు
మంచముమీఁదికిఁదీసిమన్నించిఅంతలోనే
కొంచించి నిద్రపోఁబోతే కొలదాఁకదా
[14–33

కొలఁది
మెచ్చితేనే మేకులు మీరితేనే మాకులు
యిచ్చకొలఁది నడతు వేమందురా
[15–215

కొలఁది జీవుఁడు
తలఁచి యెవ్వరినేఁ దగుఁదగ దనలేదు
కొలఁది జీవుఁడు నింతె కొస మొదలెఱిగ
[9–248

కొలఁది పాటు
ఎన్నఁ డిక యేది గొలఁదిపాటు
వున్నతపు మాయలకే వొడిగట్ట వలసె
[9–151

కొలది పెట్టు
పలుమారు నీ గుణాలు పైకొని నుతింతురు
కొలఁది వెట్టుచు మీ గుఱుతు లెంచలేరు
[7–53

కొలఁదిఁబడు
దంటలైనా చేతఁ దలపించుకొనఁగ దొర
కొంట వింక నిది నీకు కొలఁదిఁబడునా
[4–38

కొలఁదిమీఱు
చెలి చక్కనిదిగాదో చిత్తమేమి రాదో
కొలఁదిమీఱిన నీపై కూరిమి లేదో
[4–119

కొలఁది వెట్టు
లలిత లావణ్య లీలావిగ్రహము గాన
కొలఁదివెట్టఁగారాని గోళ్లు నిడుపాయ
[11–3–39

కలిగితేజక్కదనము కొలఁది వెట్టఁగరాదు
లలిఁ దానెంత మీరినా చలములేదు నాకు
[18–246

కొమ్మసింగారములవి కొలఁదివెట్టఁగరవు
పమ్మిన యానొబగులు భావించరే చెలులు
[18–513

కొలదిమీఱు
కొలది మీఱిన యూర్పు
కుచయుగములకు వేగు
బలువు కుచములు నాభిపయి కల్లవేఁగు
[4–150

కొలదీర్చు
అట్టిపూతనఁజంపి ఆఁడుఁగొలదీర్చినాఁడు
గట్టిగాఁ గృష్ణుఁడు లోకమువారికెల్లను
[6–57

బలురావణుఁజంపి బాఁపన కొలదీర్చినాడు
యిలమీదఁ గలిగిన ఋషులకెల్లా
[6-57

కొలదిమీరినయట్టి కోఁతి కొల దీర్చినాఁడు
అల తన దాసులైన అమరులకు
[6-57

వొల(లి)సి పురాలు చొచ్చి
వూరఁ గొల దీర్చినాఁడు
అల తన దాసులైన అమరులకు
[6-57

పట్టకాళింగునిఁదోలి పాముకొలదీర్చినాఁడు
బట్టబాయిటనే రేపల్లెవారికి
[6-57

కొలపట్టు
మగనిపై బత్తెనేసి మంచిలోకాలెక్కిరట
తగుదండ కొలవట్టి తత్వగతి గనేరట
[7-30

కొలిచినవారిపాలికొల్లలు
కొలిచిన వారి పాలి కొల్ల లివివో
యిలనెట్టి దైవమవు యిఁక వేరే కలరా
[9-193

కొలుదాసి
పొరుగు సతులుండితే పొరచివేడుకకాఁగా
దొరకొలుదాసికిఁ బొరిదులుబాఁతే
[14-198

కొలుపు
తప్పక చూచినగాళ్ళ దగ్గరివాఁ గొలుపదు
[13-39

కొలువఁబెట్టి
తొలుత రాముని గాంచి తోడనే సుగ్రీవుని
కొలువఁబెట్టి యాతని కొమ్మ నిప్పించి
[10-141

కొలువు చావడి
కడువిరహినై నిన్నుఁ గన్నులఁ
జూచేమంచేను
వాడ తేరి కొలువు చావటి నుందువు
[13-22

కొలువు చిత్తరువు
కొంతవడిఁదనపేరుకోరినాలుకఁదలుఁతునే
కొంతవడిఁదనసుద్దులు కొమ్మలచేఁయందునే
కొంతవడితానున్న కొలువుచిత్తరువుచూతు
కొంత యీరీతిఁ బొద్దు గడుపుదునె నేను
[15-78

కొలువుడు బంటు
కొచ్చిన శ్రీ వేంకటేశు కొలువుడు
బంటు నింతే
పచ్చియింద్రియాలకెల్లాఁ బంపునేనెను
[7-193

కొలువుఁడు వలయు
కొలువుఁడు వలసితే గొలువక మానుఁడు
తెలియ నతఁడే సుండి దేవదేవో తముఁడు
[10-183

కొలువు పతిమలు
కొలువు పతిమలెల్లా గోడ చేరుపులెకాక
కలయిక రతులకు కారణమేమి
[14-212

కొలువు నిబువు
వెలయ రాజులను దీవించే ప్రాణులాల
కల శ్రీవెంకటనాథు గానఁగరాదా
వలెనని యిందరికి వరాలిచ్చే దేవుఁడేమి
కొలువు నిలువుపాటి గుణమియ్యనోపఁడా
[16-42

కొల్లఁబోవు
తోరమైన అసలబ్బితోవ గానివించదాయ
కోరి రాకపోకచేత కొల్లఁబోయఁ గాలము
[5-128

అక్కడనాపాట్లువడి యిక్కడనపాటుపడి
కుక్కనోట కళసమై కొల్లఁబోయ బదుకు
[11-3-24

కొల్లలిచ్చు
యీరీతి శ్రీవేంకటాద్రి నిద్దరునునేకరూపై
కోరి వారి విరాలు కొల్లలిచ్చేరదివో
[8-178

కొల్లలుదొరకు

గోవిందాది నామోచ్చారణ
కొల్లల దొరకెను మన కిపుడు
అపల నీవల నోరఁ గుమ్ములగ
నాడుద మీతనిఁ బాడుదము
[9–43

కొల్లలొసగు

చేరినేఁడునిలచుండి శ్రీవేంకటాద్రిమీఁదఁ
గోరిన వరములెల్లా కొల్ల లొనఁగితివి
[8–94

కొల్లు నించుకొను

యెవ్వరు బుద్ధి చెప్పిరి యిలపైఁజీమలకెల్లా
నెవ్వగఁ బుట్టల గొల్చు నించు కొమ్మని
[6–45

కొల్లున నవ్వు

పాడిగాఁగానట్టి పక్కన శ్రీవెంకటేశుఁ
గూడితి వింతటిలోనే కొల్లున నవ్వేవు
[13–24

గుబ్బలురమునగూఁది కొల్లుననునవ్వునవ్వి
అబ్బురము నేసినది ఆనవాలు
[13–203

కో

కోఁడు

కోఁడినన్నులోనునేసుకొని నీయిచ్చఁదిరిగి
ఆఁడుజాతికిదే చాలు అంటెనా కోయతారా
[14–246

కోటకొమ్మ

సీటున వయ్యారివోయి నీవురాగా నదెచెలి
కోటకొమ్మ నొరగూడి గొబ్బునఁ జూచీ
[15–277

కోటానఁగోటి

యీటులేని శ్రీవెంకటేశుఁడేఁగీ నల్లవాఁడె
కోటానఁగోటి దాసుల కోరిక లీడేర్చెను
[8–274

వీరఘోరతపముల వెలయ బాణాసురుఁడు
కోరిచే కొన్నవరాలు కోటానఁగోటి
[9–75

కోటానఁగోటివరాలు

వాటపు సింగారముతో వాకిట వచ్చి నిలిచీ
కోటానఁగోటివరాలు కొమ్మనియిచ్చుచును
[8–122

కోటానగోట్లు

ఆరటఁబెట్టేఁడు అన్నమువాఁడను
కోరినకోర్కులు కోటానగోట్లు
[9–40

మతి నాసుద్దులు యెంచఁగ నెంచఁగ
మంచము కిందె నూయి
గుటి నీ కథలవి వినఁబోతే
కొండలుఁ గోటానగోట్లు
[9–84

కోటికిఁ బడగెత్తు

చేఁబెఱుంగని కూన చెలిచిత్తమే కదా
కోటికినిఁ బడగెత్తెఁ గోరికలను
[4–135

కోటిచేయు

నీటిలోన నొకబుగ్గ నిమిషములోనఁ బుట్టి
కోటినేసినట్లుండఁ గొంత వడ్డి
[7–126

కోటిసుద్దులు

పాటించి నమ్మినవారి భాగ్యము గాదా
కోటిసుద్దులేల యిదే కోరి చేకొనేది
[8–82

కోఁపెరువైచు

మీఁదైన యెద్దుల మెడ కాడిమీఁద
గోఁపెరువైచి నెక్కొని రొప్పికొనుచు
[ప. యో. వి. 7–744

కోట్లకొలఁది

సిసు వితనికి మొక్కి చేసేము జాగరలు
కొసరరో వరములు కోట్లకొలఁదులు
[10–27

కోడు

వాడికె నొండొరులము వలచిన వలపులే
కోడి యెరుకలు నేసి కొనవచ్చేరు
[14–14

కోతవేఁత

బూతాల పొంగటికే పొడమిన పంటలెల్లా
కోతవేఁత చూచుకొని కోరుకొటారు (?)
[9–175

కోన [గ్రామనామం]

పిడెమిచ్చీఁ గోన తిరువెంగళేశుఁడై వచ్చి
కూడెను శ్రీవెంకటాద్రి కొండమీఁదఁ
జూడవే
[14–142

లోనై నీకు నుండఁగా లోనింటికిఁ బిలిచేవా
కోనల నిందుకు నియ్యకొనగలనా
[14–220

నానాటికి నీ గుణాలు నానించి కడిగేనంచే
కోనల ముంజేయి పట్టి గోరనె తేవు
[14–221

కోనాడు

కోటులై నవేదములుకోనాడినిన్నందులోన
నోటి విన్నవము లొక్క నువ్వుగింజంతె
[8–42

కోపు

కోపినఁ దొలగవు కోరికలు
గాసిలి చిత్తము గలిగి నన్నాళ్లు
[11–48

కోపుల నుడుగు

చేవట్టి నామాంకితపు సిద్ధరసము గలిగి
కోపుల నుడిగి పనిగొనఁజేలో జీవులు
[8–279

కోమటిండ్ల పొరుగు

ముద్దుముద్దు నేసినిన్ను మోదఁబెంచె మీతల్లి
పొద్దువొద్దుఁగోమటిండ్ల పొరుగాయబదుకు
[15–73

కోమటి మేనరికము

వొలిసీ నొల్లనివాఁడ వూరకే ఆసియ్యనేల
పొలసి అప్పుడే నన్నుఁ బొమ్మనరాదా
కులికి నేఁగొసరఁగఁ గోమటి మేనరికమా
నెలవై సుఖాన నుండు నీ వొక్కఁడవే
[17–305

కోయని కట్లు

కోరిన కోర్కిలా కోయవికట్లు
తీరవు నీ వవి తెంచకా
[17–241

కోలు

యేల కొనేఁ దీ దేహి
ఆలరి భోగములడిగీఁ గాక
చాలించఁగఁ జాలఁడు
కోలుముందు హరిఁ గొలువఁగరాదా
[16–1–10

కోలుపడు

ఇందరి బుద్ధులు యీశ్వరేచ్ఛకు సరిరావు
గొందినున్న మానుషము కోలుపడెంతైనా
[6–94

కోలు ముందగు

కోలుముండై తండ్రిగల కొడుకు
కేది తొడుగు
యీ లీల హరిదాసుని కెక్కఁటి కోరికలు
[7–3

కోలుముండై బ్రహ్మయజ్ఞ కుండము
లాహుతి గొని
వోలినుండే ఆది నీకు హోమము
[10–46

నాలిసేసిపానుపుపైన నవ్వులనవ్వేవునీవు
కోలుముండైన మీఁద గొంక నేఁటికే
[14–100

కోలుముందు

బాలుఁడు వృద్ధనియెటి వరిభాష లన్నియును
మూలమూలలను దేహమునకె కాక
యీ లో నెంచి చూచితే నెన్నటివాఁడు
కోలముండై పెరిగీను కొంచె మయ్యానో
[16-1-26

మేలిమితుమ్మెదలాలమెలుఁత వోరువలేదు
కోలముండై కూసిన మీ కులమునాన
[16-2-43

శ్రీలలనాధిప శ్రీవెంకటేశ్వర
కోలముందు నిను గొలిచితిమయ్య
[9-241

కోవరము

చేవదేర బుజ్జగించి చెక్కఁలినొక్కిన నేఁటి
కోవరపు నీ చెనకులు నిజమాయెను
[17-67

కోవరమై వెంటవెంటఁ గొలిచిన బంట్లకు
తావులఁ గొంతవడైనా దప్పి దీర్చవాఁడా
[5-237

గ

గంటవేఁటరి గూఁడు

వెడవిల్తడను గంట వేఁటరిగూట
నిడిన దివియపోలె నినుఁ డస్తమించె
[అ. మ. క. 2226

గంటువేయు

గంటువేసి పోఁకముడిగట్టిగాఁ గట్టినయట్టు
వొంటిగాకుండా నాతని వొడిఁగట్టి నేరవా
[14-97

గంటు గిందుగాఁ బొరలు

గంటుగిందుగాఁ బొరలే కాఁపురమా
కంటమి శ్రీపతి కృప కాఁపురమా
[6-34

గండము దాఁకు

పొరి గుంభకర్ణునికి పుట్టినదినము వచ్చె
మరలి గండము దాఁకె మందోదరికి
[11-225

గండికాఁడు

అందనే నాయందు లోకులందు
నుండు టరుదా
గండికాఁడై తన మాయ గాననీఁడు గాక
[9-283

కొండల శ్రీవెంకటేశ కూడితిరిద్దరు నేఁడు
గండికాఁడ యిఁకనేలకదానేవు మాటలు
[13-244

యిన్నిటా శ్రీవెంకటేశ యిచ్చె నన్ను
గూడితివి
పన్నిన గండికాఁడవు భళిరా మెచ్చితిని
[17-41

గండి గడచు

కమలాక్షుఁ డితఁడు గలుగఁగఁగదా దేవతలు
గమిగూడి రిందరును గండిగడచి
[11-3-50

గంత బొంత

యింతవానికి నీకు నిటు సూదిఁ బూని
గంతబొంతయుఁ గూర్పఁ గారణంబేమి
[ప. యో. వి. 2-698

గక్కన సిద్ధులకైనా గంతయు
బొంతయే కాని
చిక్కఁ పరుసము గలిగి నెలవులేదు
[6-89

గంధాక్షతలు

పొత్తుల విందులు దెచ్చి బువ్వమున నిడరే
హత్తి గంధాక్షతలీరె అందరునేఁడు
[15-55

గంపఁగమ్మ

వెన్నచేతఁ బట్టుకొని వేఁడనేలే నేతికి
కన్నుచూపుల నతని గంపఁగమ్మే నేరవా
[41-97

వలపేమి గంవఁ గమ్మనుచు నాయండైన
[16–2–90

ఆకెచేమొక్కించేవంటా అట్టిసిగ్గువడమటా
కాకునేసి నిన్ను గంవఁ గమ్మవచ్చునా
[17–411

చంపవచ్చిన కర్మ సంగ్రహంబగుబుద్ధి
గంపగమ్మక తన్ను గాచీనా
[5–129

గంపమోపు కోరికలు
లంపటమే సహజము లలిదేహధారులకు
గంపమోపు కోరికల కలకాలము
[8–32

గంపయెత్తు
అలవోకనెండైన ఆసమానలేవు
కలగన్నచోటికెల్ల గంపయెత్తేవా
[16–1–14

గంపల కొలఁది
దేవునిఁ బూజించితిమి తేరో నై వేద్యాలు
కైవసమై కృష్ణునికి గంపలకొలఁదులు
[10–27

గంపల నుండు
కాయపు సుఖములు గంపల వున్నవి
పాయమేకైవాలి పండెనదే
[9–47

గంపెఁడేసి మాటల్లు
మతీనల్లెఁడు నాలికె మాటలు గంపెఁడేసి
యెఱుక గొంచె మజ్ఞాన పెంచఁగరాదు
[7–115

గక్కదులు
కాంతుడ నే నెంతాడినా గక్కదలవు నీవు
[14–175

గక్కన
గక్కనఁ గాఁగిలించితే కన్నులదేవించితివి
వక్కన నా రతులకు భ్రమసితివి
[17–2

గగనము మోయు
తగుమునులు ఋషులు తపములు పేయఁగ
గగనము మోచియుఁ గర్మము దెగదా
[9–26

గగ్గులకాడు
మురవైరి పంపులవె ముందరి నేవలవె
పరచిగగ్గులకాడై పారరో దానవులు
[6–79

వీర నారసింహానకు వెరపులు గలవా
దూరాన గగ్గులకాడై తొలగుఁ గాక
[8–1

గచ్చు
యిచ్చకము లాడేవు యిట్టె కాఁగిలించేవు
గచ్చుల నలమేల్మంగఁ గానా నేను
[15–25

రచ్చలబెట్టక యిట్టె రావయ్యా
గచ్చులమాని యిన్నిఁ గనుకోవయ్యా
[17–151

గచ్చులాడు
గచ్చులాడుటెకాక కలికి పాలిండ్లు
బిచ్చన సకినల పరిపాటులన్నీ
[అ. మ. క. 2525

గచ్చువంటి యిహము గనివంటి పరము
గచ్చువంటి యిహమింతే గనివంటి
పరమింతే
ముచ్చటి కిందుకుఁ దుదమొద లాన్నదా
[11–158

గజ భజించు
గజ భజింపుచు వచ్చి కాచుక నుతించేటి
ద్విజముని సంఘముల దేవసింహమా
[7-129

గజరు
నిజమాడితేఁ గనక నీవే నా దేవరవు
గజరు నీ చేతలకుఁ గలఁగీనా చిత్తము
[17–278

గజరుజేఁతలు

భజనమెరయ నన్నుఁ బచ్చినేనేవు నింత
గజరుఁజేతల కోపఁగలనా యిఁతను
[12-242

గజబెజలు

త్రిజగాన నాతనిఁ జేరిన దాసు లిదె వీరు
గజబెజలిఁక నుడుగరో రాక్షసులు
[7-253

గజస్నానములు

హరిఁగొలువవి కొలువులు మటి
యడవిగాసిన వెన్నెలలు
గరిమల నచ్యుతు వినని కథలు
భువి గజస్నానములు
[7-1

గజిబిజి సేయు

నిజమే యాడుదురుగాక నీకేల యీ వెరపు
గజిబిజినేసి నిన్ను గాసిఁబెట్టేనా
[17-464

గట్టుగు

శ్రీవెంకటేశ్వరు నాకుఁజేరి వొప్పగించితివి
కావించి నీవాడే నింద గట్టాయలేదే
[17-353

గట్టువాయ

కాకునేసినన్ను వీఁడెంత గట్టువాయయనక
శ్రీకాంతానీవింతటనుందువుచిత్తగించివినవే
[7-61

గట్టువాయతనము

శ్రీకాంతుఁడప్రత్యక్షమైశ్రీవెంకటాద్రియిదె
కైకొంటి నీకృపనెంత గట్టువాయతనమో
[6-187

గట్టువాయతనమునఁ గదిసి నన్ను
పచ్చేవు నీ చుట్టమనో పక్కమనో
[16-2-100

ఎంత గట్టువాయత మిదేమే వీఁడు
అంతకంత కేమన్నానసమీఁడే వీఁడు
[17-182

గట్టువాయి

కాంతుండవోగట్టువాయి జాణతనమోయిద్ది
మంతుకెక్కించే నా మీఁది మన్ననోయి
[14-175

గడకుఁ గట్టిన పాత

గడకుఁ గట్టినపాత గతిదోఁచె మనసు
అడుసులోపలి కంబమై తోఁచె మనసు
[11-3-125

గడగడ నదురు

ముడివడు బొమ్మలు ముంచిన వూర్పులు
గడగడ నదిరేటి కటములును
[10-32

గడపల

ఈ భవమునకుఁ జూడనేది గడపల తనదు
ప్రాభవం బెడలించి బాధఁబెట్టించె
[5-127

గడ్డబడు

గడ్డబడి యీఁత కాండ్లేటిగాని
వొడ్డునఁమ నీఁదనోప రెవ్వయను
[5-133

గడ్డము వట్టి వేఁడుకొను

గక్కున నాతనిగని గడ్డమువట్టి వేఁడుక
చెక్కు నొక్కినపుడుగా చింతలెల్లబాసును
[17-598

గడ్డాయము

చెనకి గడ్డాయముగాఁ జేసిన బానలెల్ల
అనువుగా నడపఁగ నల్లాడఁబడెనా
[16-2-63

గడి చీటి

బడలికె వాపవు పరమేదో చూపవు
గడిచీటియును నీవు కలియుగమా
[11-3-52

గడి చీటిచ్చు

కర్మకోట్లకు గడి చీటిచ్చెను
నిర్మలమతులకు నేఁ డిపుడే
[11-2-43

గడి దాఁటు
వొడిగట్టుకొనిన వుభయకర్మములు
గడి దాఁటినపుడె కైవల్యము
[9–287

గడి దొంగ
దొంగను నాతోడి దొంగలు మీరు
దొంగిలుడని గుడిదొంగయై శౌరి
[అ. మ. క. 767

గడియ
కందువ రతికేళికి గడియనేఁ బెట్టితేను
[14–230

గడియించు
యేమేమినేసి వచ్చినా యింటికి వచ్చేసితివి
కామించి కన్నులజూచె కాంత నీ మోము
గామిడి చెలువెంతేసి గడియించి చెప్పినాను
ఆముకొనవలచి నీ కలుగునాఈకె
[14–56

గడిరాజు బదుకు
గడిరాజు బదుకాయ కడలేని మనసు
నడిపీది పెసరాయ నయమైన మనసు
[11–3–125

గడిపోతు
ల్లంగడిగించి వచ్చెద నిజన్యై
గడివోతది వెంకటేశ్వరా
[శృం. వృ. వ. శ. 35

గడుసుఁదనము
కడలేని మగవాని కాతరము జాడిట్టిదే
గడుసుఁదనా నింతెఁగాకు నేయఁజూచును
[14–173

గడివెట్టు
ఏలమమ్ము రట్టునేసే వింతటిలోనే పెను
వేలనే గడివెట్టితి వెళ్ళనియ్య నిన్ను
[13–30

గతుగతుకు
యీవల వానగురిసి యేరెంత బంటివారినా
కావరపు జీవునకు గతుగతుకే
[6–33

గతచను
గత చన్నవేదాలు కమలజునకు నిచ్చి
అతని కరుణచేత నన్నియుఁ గవి
[5–104

గతిమాలు
ఈ మేను తిరువేంకటేశుఁ జేరకపోయి
కామాంధుఁడై మిగుల గతిమాలఁ బ్రాణీ
[5–101

గదరుకొను
కెల్లారేఁగియాడనో తా గిజగిజయై వచ్చి
కల్లగదె చూడఁబోతె గదరు కానిని
[17–218

గద్దరి
పొలించి ముగ్ధవుగాఁగ పొదిగీఁగా కాతఁడు
ఆలరిగద్దరివైతే నాయాలు పోకించడా
[14–100

గద్దరీఁడు
వద్దురా మరఁగునాతో వనిత నెందుదాచితి
గద్దరీఁడ నాలోనిఁ కెల్లఁ బాపరా
[17–217

గద్దెపేఁటు
కొలనిచెంగటి పువ్వు గొమ్మ చండమునఁ
గొలని చక్కటిఁ బాదుకొని గద్దెపేఁట
[అ. మ. క. 546

గనమగు
వెగ్గళించెఁ బులకలు వేడుకలు గనమాయ
[13–253

గనము
సొంపుల నీ యిచ్చకాలు చుక్కలకంటె
గనము
[15–89

1. విన్నవించే నేఁటికి విచారము వేఁటికి
నిన్నటినుండియు నాస నీకంటె గనము
2. తగ్గని మోహము నీ చిత్తముకంటె
గనము
3. చిత్తపు కోరికల నీ జిగికంటె గనము
4. మితిమీరెయందు నీమేలుకంటెగనము
[15–250

గబ్బితనము

గబ్బితనములుగాదు కాఁగిలించిపట్టి నిన్ను
తబ్బిబ్బు గాకుండ రతిఁ దానిపేనంటా
[14–111

గబ్బియగు

వుబ్బి సముద్రమువలె నున్న
నీ ప్రకృతియందు
గబ్బినై యీఁదుచున్నాఁడఁ గలఁగకుమీ
[8–231

గరగరకలు

గరగరక లన్నియును కలసినందాఁకా
విరసంబు లన్నియును విసుగునందాఁకా
[5–152

గరగరిక

సరిలేని తమకాన జలకేళి నేసేవు
అరి శ్రీ వెంకటేశుఁ డంటీనంటా
గరగరికల నిన్నుఁ గలసె నాతఁడిట్టి
అరయఁగ నంటుముట్టు లవి దీరెఁగదవే
[15–57

నెరవుగ శ్రీవిష్ణుభక్తి నిలుకడైన మరికదా
గరగరికలానె శ్రీవెంకటనాథునిఁ జేరుటా
[16–1–4

గరడిలో చెట్లు

తలచకున్నా భోగాలు తనువుతోఁ బెనఁగీని
చెలరేఁగి గరడిలో జెట్లువలె
[7–97

గరిడి

చిగురుమోవి మాటలచే కత్తులసంకల
దగిలి నీపై నాపె దండవెట్టీని
నగుతాశ్రీవెంకటేశ నంటున నీవుగూడితివి
అగపడి నీ గరిడి నన్నిటా మించినది
[14–149

గరిమె

గరిమెలఁ బాణిగ్రహణము నేసిన
సిరుల చెలులఁ గలనేనంటే
[11–19

గరివడు

తెలిసియుఁదెలియునుతెగదీచిక్కేమిటాను
కలకాలమిందుననే గరివడె బ్రదుకు
[9–109

కంచపు భోగపుఁగాఁక గరివడీ నీ యాత్మ
యెంచి విజ్ఞానమెన్నఁ దెరిగీనోయాత్మ
[11–151

తిరువేంకటాద్రిపై దేవునిఁ గొలువక
గరివడే (?) భవమెల్ల కర్మశేషం
[11–3–47

మూలనున్న నిట్టూర్పుముంగిటనేలవేనేవే
గాలిగొట్టై యధరము గరివడీని
[13–44

కన్నుల నీచూపులకే గరివడఁ బులకించె
[14–192

చేకొనివాడఁవా శ్రీవెంకటేశుఁడవు
కాకునేయఁబోతేను గరివడును
[14–280

గరివి

ముంపునేగరివినై నా మొదల వినయివాఁడు
పెంపునఁ దానెవచ్చి బిల్వరే వాని
[17–88

గరిశించు

ఏమినేనేరో తాము యిద్దరము నేకము
కామించి తామెంత నన్ను గరిశించేరు
[14–14

గరిసించు

ఏఁటికింకా నీ విభునేల దూరేవే
గాఁటపు మదమునను గరిసించ నేఁటికే
[13–172

కన్నుల జంకెనలతో గరిసించి యడిగేవు
అన్నివాట్లకు గురియాపోనీవూ
[16–2–78

ఇంత యెరఁగని యట్టి యెడ్డనా నేను
కాంతుఁడ నీవంతేసి గరిసించ నేఁటికి
[17-452

గరుడపచ్చఁ బూస
కాంతులమూఁడులోకాలగరుడపచ్చఁబూస
చెంతల మాలో నున్న చిన్నికృష్ణుఁడు
[9-288

గరుపారు
మందలించియాడేడ మడుగులుచొచ్చితివో
యిందునీమైగరుపారె నిటువలె గలదా
[17-332

గరుపాఱు
అరిదండధరుని పాదాంబుజాతములఁ
గరిమర్దిత్రాలిమై గరుపాఱ నిలిచి
[ప. యౌ. వి. 7-1264

గఱివంకబొమలు
గఱివంక బొమలు నిక్కఁంగ సంపంగి
నెఱితావి నెరయంగ నిట్టూర్పు లిడుచు
[ప. యౌ. వి. 2-191

గలితిరి
ఇంచుకంతా నెరఁగరు యేఁటిదేమీరు
మంచివారు గలితిరి మానరుగా చెలులు
[17-211

గలితేను
పదిలమై వేంకటపతి భక్తి గలితేను
తుదిపదంబునకెల్లఁ దొడ్డ వవునపుడే
[5-20

గల్లా (=గలిగినను)
తగుమాటవేమిగల్లా దవ్వులఁజెప్పుదుగాని
అగదయ్యా నీవు నన్ను నన్ను నంత
దగ్గరకురా
[15-130

గల్తే (ఉంటే)
సుద్దుల నీకు లోనయ్యా చుట్టముగ
జేసుకో యిఁక
తిద్దుకొనేవారు గల్తే తెరిఁ దగవులు
[14-223

గవుక పుచ్చుకొను
బంతిఁగట్టి నురిపేటి పసురము లెడనెడఁ
బొంతనొక్కొక్కఁ గవుక వుచ్చుకొన్నట్టు
[10-201

గ్రహబలిమి
కనుఁగొను నీ విగ్రహమే గ్రహ
బలిమిదే నాకు
విను నీ దాసుల నేవే వెనుబలిమిదే నాకు
[6-109

గా

గాఁటము
గాఁటాన నన్నుఁ జూచేల కడుఁదలవంచేవు
[15-264

గాఁడిపారు
అక్కడనవ్వినవ్వు ఆయమెల్లగాఁడిపారి
చొక్కుచు నిన్నుఁ దప్పక చూడ దిదీ
[17-33

గాటాన దొరనను
పీటునలోకములెల్లా నీవేయేలుచుండఁగాను
గాటాన దొరనంటా గర్వింతు నేను
[7-70

గాడపు టిల్లు
ఆడియు నాడని ఆరమాటలె నీ
కాదనె చిరునగవై వెడలె
గాడపు టింటికి కట్టల కట్టిన
వేడుక నలుగుల వెళ్ళినయట్లూ
[15-29

గాడికట్టు కూటము
జూడనింతులకు మోవి చవులేల చూపేనే
గాడిఁగట్టు కూటముల కతలకాఁడు
[13-149

గాడిని కట్టు

కాలమెల్లావిషయాల గాడినె కట్టుండఁగాను
ఆలించి నీ సేవ సేసే దది యెన్నఁడయ్యా
[16-1-36

గాదిలి

పావమున నేనిచ్చే బయలు చిమ్మిన నీవు
వాదుకు వచ్చేవేమో వనితా
యీదెసనించి చూచితె నిటువంటిబయలెనా
గాదిలి నడుమవుత కానవా నీవు
[15-43

గాదెఁబోయు

మనసు చీఁకట్లు నీ మదనతాపపు జింత
కనుఁగవలెపోఁ గాదెఁ బోసేని
[12-280

గాదెఁబోసిన కొలుచు

గాదెఁబోసిన కొలుచు కర్మసంసారంబు
వేదువిడువని కూడు వెడమాయ బదుకు
[11-3-116

గాదెఁ బోసుకొను

సోవల నాలోని భక్తిచూచిన్ చే నంటివా
కావలసి నీవెంత గాదెఁ బోసుకొంటివో
[16-1-34

కన్ను సన్నలు నాకేఁ గాదెఁబోసుకుండితివా
వన్ని పైఁడియము లిన్నిఁ బారవేసేవా
[17-499

గాదెల కొలుచు

గాదెల కొలుచువో నీ గాధలు
ఆదెస నీదెస నేమంత కోపఁగలమా
[15-116

గాదెల కొల్చు

అమృతమధనుమహిమదెమాగాదెలకొల్చు
విమతదైత్యారి యావేశమే భయహరము
[10-51

గాఁబువలె పెరుగు

ఏబలిమినమ్మి వెరపెరఁగరు దేహులాల
గాఁబువలెఁ బెరిగేరు కాలము మీచుట్టమా
[10-28

గామిడి

గోమునహేయపు గుండకూడు నించితినట
గామిడినే గారే తిత్తిఁగానోపనా
[5-111

యిక్కవకఁ జేయిచాఁచీ నేడనెనా
దొండి చొచీ
యెక్కడుగామిడిగాదె యీ బాలకృష్ణుడు
[17-141

అముకొని యింతవేసి ఆసలకుఁబెనఁగితే
గామిడి యెవ్వతెయైనా గలిగీలేదే
[17-202
[ఉభయలింగానికి ఉదాహరణ]

గామిడితను

కోమలపు చేయిచాఁచీ కొత్తపెండ్లికొడుకు
గామిడితనాల నన్నుఁ గాశలువేచీని
[17-162

గామిడితనము

నీ మనసాపె యెరుఁగు నిక్కముగాను
గామిడితనానఁగాని కలుగదు వలపు
[14-52

గామిడి తొండ

నిడుసాగిలఁగ నెట్లు నెట్లు వడంగ
మెడవట్టి ద్రొబ్బి గామిటి తొండయనుచు
[ప. యో. వి. 4-818

గామిడి మాయ

గామిడిమాయే కర్త యిందుకును
సోమరి మమ్మంటఁ జోఁదీ
[10-254

గాముల మోఁచిన గంప

పాము చెలిమి రంపపు సంసారము
గాముల మోఁచిన గంప యిది
[5-122

గాముల యిల్లు

గాముల యింటనే కాఁప నయితినట
పాముపుట్టనుండియైన బతుకలేనా
[5–111

గాములిల్లు

గాములిల్లా పుట్టమీఁది కప్పతోలు పైకొప్పు
నేమాయెఱుఁగము నివుణులాల
[5–102

గాముల గాచుకయుండు

గాములు గాచుకయుండే గాలితెరువు
యేమిటా నెక్కడవుత నెఱుఁగని తెరువు
[5–147

గాములువారు

గాములు వారెడిపొద్దు కావలికాండ్లాల
జాముజాము దిరుగరో జాలో జాలి
[10–166

గాయగండివాఁడు

నేయరాని చేఁతలెల్లాఁ జేసితి నేను నీ
గా (కా) య గంటివాఁడ నేను
గతి చూవవయ్యా
[9–22

గాయగంట్లు

చిత్తమెక్కడనోపెట్టి చేరినాతోమాయలకు
బత్తిగల వానివలె పలికేవిదే
హత్తిగాయగంట్లెకాని అంతేసికారరు
యిత్తల నెట్టు వూఁకొందు నిట్టినవ్వేఁగాన
[17–358

గారబము

కోరి యాపె నన్ను నిట్టె కూడి కెంగేలు
పట్టఁగా
గారబానఁ గంకణము కట్టేవు నీవూ
[18–508

గాలికి ఓరుచు

తప్పక చూదఁగవచ్చు తలవంచు కానవచ్చు
అప్పుడు గాలికోరి చేరరుదుగాని
[15–240

[దెబ్బకు తట్టుకొను అనే అర్థం. 'గాలి గొను' అనే రూపానికే సూ. ని. లో ప్రయోగం ఉంది]

గాలిగొట్టు

మోలనున్న నిట్టూర్పు ముంగిటనేలవేనేవే
గాలిగొట్టై యధరముగ గడివడేని
[13–44

గాలిచాప

కడుఁజంచలములనే గాలి చాప లెత్తినాఁడ
వెడమాయపు సరకు వెలకియ్యరో
[9–35

గాలి దాగువాఁడు

పాలవారియింటి పిన్నపావఁడై తిరిగినాఁడు
గాలిదాగువానిమీఁదఁ గాలుసాఁచినాఁడు
[4–156

గాలినె పోవు

బాలనాఁటి పుట్టుగిది భ్రమయో నిజమో
గాలినెకాలముఁబోయ కతలాయను
[11–112

గాలినే పోవు

గాలినేపోయెఁ గలకాలము
తాలిమికి గొంతయుఁ బ్రొద్దులేదు
[5–14

గాలిఁ బుచ్చు

కాకరిమతములెల్ల గాలిఁ బుచ్చి పరమిచ్చి
పైకొనఁగఁ గరుణించె భాష్యకారులు
[5–104

గాలిఁబోవు

ఘనమోహపాశముల గాలిఁబొయ్యేడి నాకు
కొనల నీపాదచెంత కొమ్మయే దిక్కు
[6–146

గాలిఁబోయే మాటలు లోకములోని
సుద్దులెల్లా
గాలిఁబో వెన్నఁడును శ్రీకాంతు నుతులు
[7–8

ఈతఁడు నరకువడఁ డీతఁడగ్నిఁ గాలఁడు
యీతఁడు నీట మునుఁగఁ డీతఁడు
గాలిబోఁడు
[7–185

ఇట్టి ప్రతాపము గల యీతని దాసులనెల్ల
కట్టు నా కర్మములెల్ల గాలిఁబోవుఁగాక
[8-1

కేవలుఁ డచ్యుతునొద్దఁ గీడు చూపఁగలవా
కావరమై తాఁడానె గాలిఁబోవుఁగాక
[8-1

కోరియాశ్రీవెంక టేశుఁగొలిచితిమిమిదివో
కారుకొన్న వగలెల్ల గాలిఁ బోవుఁగాక
[8-1

ఆలకించియహంబ్రహ్మమనెడిబుద్ధులచేత
గాలిఁబోయ భక్తి యల్లకాలమందే
[8-68

నాలుకనుమించి హరినామమొక టుండగా
గాలిఁబోయెటి పూర గాథలేల
[8-187

తాలిమిలో హరిదలచక యెట్టుకెల్ల
గాలిఁబోవుట పూర్వ కర్మశేషం
[11-3-47

వెలయఁగఁ గోప మొక వీసమంతఁ
దోఁచినాను
కలిగిన ముదమెల్లా గాలిఁబోయాని
[12-34

గాలి ముడియఁగఁగట్టి కలుగుడి కట్టు
గాలి ముడియగఁగట్టి కలుగుడిగట్టు యోగి
నాలిమింటి విత్తువెట్టి నగు నొక యోగి
[6-125

గాలిమూఁట
వుడివోనిపరిమళము లొకనిమిషమాత్రమే
బెడిదంపు భ్రమతోడి పెనుగాలిమూఁట
[5-311

గాలిమూఁటఁ జిక్కితిమి కన్నచోఁటె
తొక్కితిమి
ఆలించి యేమిటి వారమయ్యేమో కాని
[9-243

గాలి యావటించుకొను
గాలి యావటించుకొని కాలము కడపేను
వోలిఁ బుణ్యపాపమందు వోహో నేను
[7-279

గావువట్టు
ఏవంకఁజూచినా యిట్లనే ధర్మంబు
గావు వట్టితివిగా కలికాలమా
[11-2-77

గాసిచేయు
ఏలమమ్ముగాసి సేసేరింకా మీరు
కాలముతో నిలిచెను కైవల్యపదవి
[6-145

గాసిఁబడు
ఉన్నతోన్నత బుద్ధి నొనగూర్పకది దేహి
కన్నచోటికిఁ బఱపి గాసిఁబడెఁ బ్రాణి
[5-101

యీసుల నొఁకటి (లిఁ) విషమేమైనాఁ
దినిపించె
గాసిఁబడె జీవుఁడిదె కన్నవారిచేతను
[8-64

వాసుల సంసారమున వలఁబెద్దీ నీమాయ
గాసిఁబడి యిఁకనెట్టు గడచే నీ మాయ
[10-67

గాసిఁబెట్టు
కటాకటా దేహంబు గాసిఁబెట్టఁగ వలనె
నిటువంటి దెసలచే నిట్లుండవలనె
[5-120

ఆశాబద్ధుఁడవై యలసి నిన్నుఁ గడు
గాపిఁబెట్టిన వాఁడఁగాను
[5-117

వేసరితిమెట్ల నీవెంటఁ దిరిగి
గాసిఁబెట్టక మమ్ముఁ గావరాదా
[5-134

ఆనకమై వైరాగ్యమంట దలవాటులేక
కానఁబడు కర్మములు గానిఁబెట్టఁగాను
[10–257

గానిఁబెట్టకునన్ను యేకతములు మానునాతో
నీసటలకింతేసికల్లా నే నోపెనా
[18–39

గి

గింజియాడు

జయకాముఁ డలుగులు జల్లించిమ్మ్మి
క్రియఁ గరచరణములే గింజి యాడుచును
[అ. మ. క. 659

గిజిగిజియగు

కెల్లరేఁగి యాడనోలే గిజిగిజిగియై వచ్చి
కల్లగదె చూడఁబోతే గదరుకొనీని
[17–248

గిజ్జడియగు

చెదరిన మెదడు గిజ్జడియైన తొడలు
చిడిసిన కాయము సిందువండైన
[డ. క. 1727

గిజ్జడిగొను

చుక్కలు మోవిఁ బొడమె
చూపులుఁ గెంపుదడమె
కిక్కిరించిన కళలు గిజ్జడిగొనె
[18–389

గిడిబిళ్ళు

కిన్నెర మఁటఁగాను గిడిబిళ్ల వాయింతురా
పన్ని నీవు సుతిగూడి పాడుట గాక
[18–416

గిరవు

పొరిఁగస్నిటిపఱుదఁ బోకవచ్చేఁగాకాచూపు
గిరవై చింతలమునిఁగిన వేళను
[15–52

గిలిగించు

కాయము గిలిగించఁగ గక్కున
నవ్వులు వుట్టె
[14–159

నవ్వుతా నే నుండఁగానె నంట నగిలించేవు
అవ్వల నీకింకా నెంత ఆసోదమోయి
[15–225

గిలుకొట్టు

నెలకొన్న నేతులును నితరంపుచక్కెరలు
గిలుకొట్టుచును నారగించవయ్యా
[5–80

వెలయ నీ వితీచిన విల్లువంటిదిగాదు
విలసిల్లు నా బొమ్మల విండ్లుగాని
చెలఁగి తపసుచేసే చిత్రకూట గిరికాచు
గిలుకొట్టు నాకు చాగిరిలు కాని
[13–119

గు

గుంగిలి

గుంగిలిసరసాలకు కొంతైనా మరఁగువద్దా
సంగతిగాదని నీతో సన్నసేసే నదిపూ
[14–102

గుంజిళ్ళ బెట్టి

కోలగగ్గెరఁ ద్రాసి గుంజిళ్ళఁబెట్టి
పైలావు దొరుగంగ బడిపెట్టు పెట్టి
[అ. చ. 115

గుండు గూలి విరుగు

కొండవంటి రథమదె కొనపైఁదికుండలవే
గుండుగూలివిరుగరో గొబ్బునదై తేయుల
[7–253

గుండె దిగులు

ఒఱపైన జడవిరహాల వెన్నుతరటు
కొఱనవ్వు వర భుజంగుల గుండెదిగుల
[వ. యో. వి. 4–196

గుండె రాయి సేసుకొను

వండవండనట్లాయె వలచిన వలపెల్ల
గుండెరాయికొంచేఁ గొసర నేమున్నది
[14–50

గుండెలు గోసిపెట్టు

(మారుచేఁ)తులీయవద్దు మారుగాళ్లీయవద్దు
బీర(రాఁ)న గుండెలు గోసి పెట్టవద్దు
[11–2–62

గుండెలోని అమ్మ

తటి పీ మనసును దలఁచినట్లుండు
గుటిగానదివో నాకు గుండెలో అమ్మ
[17–247

గుంతదోషము

బూ(పూఁ)తకి జంపిన వాఁడే
బూతకి వాకటు రక్ష
పాతాళానఁగూర్మమైన పతిగుంత దోషరక్ష
[10–54

గుంతఁబడు

అంతా నొక్కటియనే అధర్మవిధులచేత
గుంతఁబడే బుణ్యమెల్లా గొల్లఁబోయి
[8–68

గుంతలగు

బంతినేమీరిద్దరును పాదుగాఁ గూచుండేరు
గుంతలయ్యాఁ బరపెల్లాఁ గూడేటిపొద్దు
[14–176

గుంపించు

కోరిక కోరిక నీవు గుంపించి నేనేదేమి
[14–235

గుంపెన

అంపక అంపిన అంగన కానికె
ముంపు కంచములు మొనుమూపే
గంపెనతో నీఁక కూరిమి గొసరము
పెంపు విరహమె పెనగొసీఁ గాని
[17–100

కోపము మానుము గుంపెన లాడుగుము
తీపుల నీపైఁ దెగఁ డతఁడు
[17–456

గుంపెనలాడు

ఱొరకుండవుగా ఓసి మాయ సిన్నఁ
చేరఁబిలువము గుంపెన లాడేవు
[11–3–41

గుక్కళ్లు కొలుచు

మనసునఁ దాగేపాటి మరి లెక్కపెట్టనేల
గొనకొని గుక్కళ్లు కొలవనేల
[18–287

గుక్కళ్లు మింగించు

వొక్కచేపదార్థము వూరివారెల్లాఁ జూచిలే
గుక్కళ్లు మింగించి యాన కొలపుచుండ
[7–119

గుక్కళ్లు మింగు

కోరి మోవితేనెలంచే గుక్కళ్లు మింగనేల
[15–104

వొక్కతెపైక తీపై వుండెటి విభునిఁజూచి
గుక్కళ్లుమింగే దాని గుణమేఁటి గుణమే
[17–297

గుక్కుమిక్కును

దొక్కలి చెరబారి దుక్కలి దూరి
గుక్కు మిక్కునుచు దగ్గుతి కల్వడగ
[ఉ. క. 939

గుగ్గిలి పదను

భగ్గుభగిల్లని పరమామృతము
గుగ్గిలిపదనుగఁ గురియఁగను
[12–57

గుగ్గిల పదునుగానిచ్చు

ఉలివచ్చియై యుండనొక యింతయూరి
పలకెక్కి గుగ్గిల పదునుగావిని
[ప. యో. వి. 4–78

గుగురు

గుగురఁజిగురునకు కుత్తికె కోవిలఁజూపు
పొగరు చంద్రపు మోము
పున్నమ మారుకుఁ జూపు
[15–82

గుజ్జనఁ గూడు

గుజ్జనఁగూడు వండెనె కోమలి నేఁడు
గొజ్జువెన్నెల బాయిటఁ గొమ్మలుఁ దాను
[ను. క.

గుజ్జన గూళ్లు

వరున గుజ్జనగూళ్లు వండుదమనుచు
నరవిరి దాసనం బనలంబుగాఁగ
[ప. యో. వి. 5-603

కొమ్మలతోగూడ గుజ్జనగూళ్లు
ఆ మగువ వడ్డించ హర్షించ దొక్కొ-
[ను. క. 734

గుట్టుచెడు

బెట్టిమాఁటలాడి నీవు విరిదూరిఁగాను
గుట్టుచెడ నెవ్వత్తైనాఁ గోపించకుండునా
[16-2-77

గుట్టువాఁడు

గుట్టువాఁడవంటూఁ గొపరితి
యిట్టినోవంచేది యెఱిఁగముగ
[15-13

గుట్టుసేసుకొను

యివ్వుడే శ్రీ వెంకటేశ యేలితి నన్ను నీ
కొవ్వు ముడవఁగా నెట్టో గుట్టు
సేసుకోవయ్యా
[18-258

గుడికొను

గుడికొనియితరపు గోమయమేళద్దిమాయ
అడరి మానుష ధర్మ మతి హేయమాయ
[10-81

తొడఁగి పొగడించను దూషించ
ముఖ్య లెవ్వరా
గుడిగొన్న తనలోని గుణాలే కాక
[6-174

గుడిగొను

కడుపులో లోకములు కడుజయవెట్టగాను
గుడిగొనె వీఁబ్రదుకు గోవిందరాజే
[7-130

పొడమిన జగములు పుట్టెడి జగములు
గుడిగొనె మీ రోమకూపముల
[8-116

వుదుటైనయింద్రియాలనొడిసివంచుకొనుట
గుడిగొన్న తనలో కోరెకె లిడుగుట
[8-212

గుడిగొన రాకాసాఁ గొట్టినది వలకేలా
పొడసూపీఁ గలశాపుర హనుమంతుఁడు
[11-211

అడవిలోనిసింహమును అట్టిచేఁతబట్టితేను
గుడిగొన నాయకునిఁ గొసరానేవే
[13-172

కడఁగిన శ్రీ వేంకట విభుఁడా నీ
గుడికొను కొఁగిటఁ గూడితిని
[18-57

గుడిచుట్టి వాసిచొచ్చుట

నెట్టననీవు నన్నాడే నిందలెల్లాఁదప్పదని
చుట్టి మరు గుడి వాసి చొచ్చి వెళ్ళెవా
[13-181

గుడివడు

ఎడపక మరుఁడు సొమేఘువుల్వాఅప
గుడివడు శిత ఖడ్గ కోదండమనఁగ
[అ. మ. క. 2233

గుడుసువడు

ఎడమొపురివెట్టె పరహిత వివేకములోన
గుడుసువడెఁ జదువు మెరుఁగులు
వారెఁ జలము
[11-3-103

గుణమంతుడు

ఎట్టునేసిన నాతని నేమీ ననకురమ్మ
గుట్టునేసుకుండితేను గుణమంతు డౌనె
[17-89

గుత్త

యిచ్చి నేసవెట్టి నీవు యేమరేవా నీ పనులు
బట్టగుత్తవైన వారు ఫల మందకుందురా
[14-184

గుదిగుచ్చు
నిదుర కన్నులతోడ నిన్ను గొంత
చూడఁగాను
గుదిగుచ్చి కుమ్మరించే కోపమనేవు
[14-108

గుదిగొను
ఆదివో చూడరో అందరు మొక్కరో
గుదిగొనె బ్రహ్మము కోనేటిదరిని
[7-264

కదిసిన రుద్రుని గర్వమడఁచితివి
గుదిగొని దివిజులు కొలుచుట యెట్టు
[8-236

గుదిగొను కసరుల కులగిరులూఁటాడ
వుదయించె నదివో వుగ్రసింహము
[8-239

వదివేల శిరసుల బలు వరసింహము
గుదిగొన్నచేతులు గురుతైనది
[11-13

అదెచూడరయ్యా పెద్ద హనుమంతుని
గుదిగొనె దేవతలు గొనియాడేరయ్యా
[11-214

గుదిగొను హరిభక్తుల కోట్లలో
వెదకు నొకఁడు శ్రీ వేంకటపతి
[11-2-3

గుదిగ్రుచ్చు
గుదిగ్రుచ్చినట్లు తగులై
పదము తుదిన్ మతీయు
మతీయుఁ బల్లవియలరున్
[సం. ఉ. 30

గుద్దిరము
యిద్దరమె కతమాడె యీవేళ మనవద్ద
గుద్దిరాన నాపె విచ్చి కూచున్నది
[15-4

కడవారు నవ్వేది కానవు గాక
గొడవల మమ్ముఁజూచి గుద్దిరము వేఁటికే
[17-297

గుబ్బతిల్లె తమలోని గుద్దిరా లింతేకాక
గొబ్బున నీడకు వచ్చి కొంగువట్టగలదా
[17-402

గుదులు గుచ్చు
కొరవించి వలపుగుదులా గుచ్చినవాఁడవై
వరమున నిహమునఁ బాయవు నీవిపుడు
[14-38

గునియు
గునియుచుఁ దను నెత్తుకొమ్మని తల్లిపై
నెనయఁ జాఁచిన చేతు లివియపో
[5-108

గునిసి యాడు
గోవింద హరిగోవింద గునిసి
యాడుదం బిటురారో
ఆవటించి మనమెట్టు గడచెదము
ఆశ్చరియం బిది హరిమాయ
[8-109

గునుకుచు పారు
గోవిందుడు దాడివచ్చె గునుకుచుఁ బారరో
కావుమని మెడలఁ బాగలు వేయరో
[7-11

గుప్పన నూఁదు
కేలి దండములు వాకిలి నడ్డగించి
నేల గుప్పన నూఁది నిలు నిలుండనుచు
[ప. యో. వి. 3-905

గుబ్బతిల్లు
గుబ్బతిల్లె తమలోని గుద్దిరా లింతేకాక
గొబ్బున నీడకు వచ్చి కొంగు వట్టగలదా
[17-402

గుమ్మలాడు
గోవులచన్నులనోర గుమ్మలాడిన నీమోవి
యీవల మాకియ్యఁగాను యెంగిలనేమా
[13-92

గుమిగట్టు
గుట్టువేఁచెమదనుఁడుగుమిగట్టెఁగోరికలు
[14-122

గుమితము

చెమటలుగార సిరిసింగ నవతియాడ
గుమితానవీడెయమ్మా గోపాలకృష్ణుడు
[10–172

గుమితనింతనేసి కూడుదువు నన్ను నని
అమరఁ గలఁగని వల్లనాడె
[15–194

గుమీతానరేపుమాపుఁ గోసి రాపించఁగనేల
సముకాన దాని నన్ను జగడించ విడువరా
[17–227

గురుగు

గోమున నేవంతిపువ్వు గురుగుల లోపల
యేమరకపూఁదేనె నెసరువెట్టి...
[16–2–101

[సూ. ని. లో భక్ష్యవిశేషము అనే అర్థం ఇచ్చారు. (ప్రమాణం, ప్రబంధ - 112) అయితే బ్రౌను చెప్పిన 'చిన్నగిన్నె' అనే అర్థాన్ని విస్మరించారు. ఇప్పుడీ ఆరోపం ఆ అర్థాన్ని చెప్తుంది]

గురుతుపెట్టు

కొంకక ఆడినమాట గురుతువెట్టఁగలేము
లంకె వేదవాక్యము దలఁచఁగలమా
[9–260

గురుమ

వొంటి నే నుండగాను వొతివట్టి పెనఁగేవు
కంటిఁగంటి గురుమ కతలేల
[15–231

గురు వూళిగకాఁడు

జపితఁగాను శాస్త్రిగాను
వుపదేశపు గురువూళిగకాఁడ
[10–212

గుటి సేసుకొను

నీటున శ్రీవెంకటేశ నీ వేలితి వింతలోన
కూటపు రతులా నీకు గుటి సేసుకున్నది
[18–286

గులిమి కొలుచు

గులిమికొలుచుదీరఁ గుడువనియ్యక కొత్త
కొలుచు మీఁద మీఁదఁ గొలవఁగా
[5–110

గుల్ను చేయు (?)

మించు మురిపాలె కావా
మిగులం జొక్కించేవి
కొంచని బీరాలె కావా గుల్ను నేనేవి
[3–132

గూ

గూఁటఁ బడి వెడలు

ఏఁటివిజ్ఞాన మేఁటి చదువు
గూఁటఁబడి వెడలుగతి గురుతు గనలేడు
[11–3–11

గూఁటఁబడు

గూఁటఁబడే పదవులు గోరేటిజీవుఁడు
కూటువైన నిజముక్తి గోరది (డి?) ది
యేఁటికే
[10–204

గూఁటవేయు

కోరియంతలోగురుఁడు గూఁటవేసె మనసు
ఓరుపుతో నీపాలి కొప్పగించె మనసు
[11–40

గూశెము

కోలచేఁ బసులగాచె గోవిందుఁడు
కూలగుమ్మఁ గంసుని గోవిందుఁడు
గోలయ్యె వేఁగొండెత్తె గోవిందుఁడు
గూశెపు సతులదెచ్చె గోవిందుఁడు
[15–257

గె

గెంటు

నంటుమీతి నెలవుల నవ్వువేల వుమిసేవే
గెంటువేని కన్నులను కెంపువ్వే ?
[13-44

గెంటులేని ఆచారము

అరుదుగగెంటులేని ఆచారదంతుఁడఁగాను
హరి నీకరుణ నాపై నంటుఁబెట్లయ్యా
[8-181

గొ

గొంజెగొడుగు

వింజామరలను విసనకట్టలను
గొంజెగొడుగులే కొండెల్లా
[11-3-53

గొంట

గొంటవై శ్రీవెంకటేశ కూడితివిన్నునిచ్చె
దంటతనమాన నవి తలచుకో నీవు
[17-11

గొంటరి

ఇంటికి రానివాఁడవు యేడనైనా నవ్వనేల
వెంటనే మాతో తగ్గులు విడువరాదు
గొంటరై యిందుకు నాపై
కోపగించినాఁ గోపించీ
[13-45

గొంటరియాపెదానె చిగురువంటి నీమోవి
అంచె యింతనేనె నెంత అగ్గలికాని
[16-2-86

అంటీముట్టి యిందుకెల్ల నాతఁడు
కాఁగానె కాక
గొంటరి చెలులకైనఁ గోపమురాదా
[17-236

గొంది

ఇందరి బుద్ధులు యీశ్వరేచ్ఛకు సరిరావు
గొందినున్న మానుషము కోలుపడెంతైనా
[6-94

అందుకే వేగిరమయ్యి నప్పటినుండీ
గొందికిచ్చే రాఁడు నుమ్మీ కొంకు
విడిపింతును
[13-6

గొందిఁ జిక్కు

గొందిఁ జిక్కె నరకాలు కోపముఁ
బాపముఁ బాసె
యిందునందు శ్రీ వెంకటేశుఁడే మిగిలెను
[10-221

గొందిఁదోయు

కుంచని శ్రీ వెంకటాద్రి గోవిందుఁడు
గొందిఁదోసె నసురుల గోవిందుఁడు
[15-257

గొంది నిముడుకొను

సందటించి తమవంటి శరణాగతులుఁదాము
గొంది నిముడుకొందురు గురుకృపజనులు
[9-70

గొందినున్న స్వర్గము

గొందినున్న స్వర్గముగోరి పుణ్యము
నేయును
యెందో తన్ప్రాఁత ఫల మెరఁగడు
[8-206

గొందులుఁ దరిబడె

గొందులుఁ దరిబడె శాంతము
కొంచెంబాయె వివేకము
మందుకు వెదికినఁ గానము
మంచితనంపుఁ బనులు
[5-63

గొందులు సందులు

దురిత విధులు గొందుల సందులఁ బడి
ధరలోపల నెందరు చనరిట్లా
[5-163

గొట్లు

తలపోయ నీతుమ్మెదలు గూడగొట్లు
మలయమారుతము ద్రిమ్మరి దిప్పకాయ
[వ. యో. వి. 5–1387

గొడవకూటమి

యెడయక తిరువెంకటేశ మాపై వెరపు
గొడవకూటమి నిన్నుఁగూడిన మైమరపు
[12–149

గొడవలు వెట్టుకొను

గుటియైనవారు నీతో గొడవలు వెట్టుకొంచె
అటమటి నేనేల అడ్డము వచ్చితినో
[17–568

గొడసేటి జిహ్వా

ఘనమగు కోరలు కరాళవదనము
చెనకుచు గొడసేటి జిహ్వా యను
[6–113

గొడ్డుఁ బుల్లితిగె

కొల్లలాడే బాగులు గొడ్డుఁ బుల్లితిగెల
నొల్లనొల్లమివిడె లంగిటయ్యా మాకును
[17–344

గొడ్డువోవు

వెడ్డువెట్టికూడెనిదివెంకటేశుఁడింతులను
గొడ్డువోని వరముల గోవిందరాజు
[12–141

గొడ్డేరు

అడ్డగించుకొంటివి నా కవ్వలవాఁడ
వావ్వేరి
గొడ్డేరు నీ కొడ్డిగాదు కోపము నాకు
[17–237

గొడ్డేరు తెచ్చు

బొడ్డునఁబుట్టిన పూఁపనితే నిన్ను
గొడ్డేరు తెత్తినే కోడల
[12–312

గొరబగు

తిరమై శ్రీవెంకటాద్రి తిరుపతి లోపలను
గొరబాయ నీ బ్రదుకు గోవిందరాజే
[7–130

గొరబు

సరిఁగానుకిచ్చె కాపె సారెకుఁ జూడఁగాను
గొరబుగ ననుఁ నేల కొంగువట్టేవయ్యా
[13–161

తరవాతి చేఁతలెల్ల దక్కె నీకు నిందరిలో
గొరబై శ్రీ వెంకటాద్రి గోవిందరాజా
[15–174

గొరబుసేయు

చదురుల దొరవట జవ్వనినేట
అదనెఱఁగక నిను నలముదునా
కదిమి కొసరితివి గర్వినై తినని
గుదిగొని కామిని గొరబుపేతునా
[15–239

గొరిశరాయడి

అతురాన గొరిశరాయడికి నోపఁగలేరు
చేతిగోరు మీటితేనే భిన్నభిన్న మవుదురు
[8–186

గొరుపు

చిప్పివె నిట్టూరుపులు నిగ్గులివెగొరుపులు
యిప్పుడిట్టి యీ సతి నేమినేసితో
[15–137

గొల్లదోమటి

కోయఁదోయఁదల్లి వెన్నతోఁ
బెట్టై ముచ్చములు
పోయఁబోయ గొల్లదోమటాయఁ
బోమా పెరుగు
[15–73

గబ్బినై యదలించిన కన్నుల
మొక్కుచు నన్ను
గొబ్బునఁ గాఁగిలించేవు గొల్లదోమటా
[16–2–38

కమ్మియాపెపైకొరగి కమ్మటిన న్నేలపట్టీ
కమ్మి చిందులాడనేమి గొల్లదోమకే
[17–505

గొల్లలెక్కలు
చిల్లర చెమటలతోడ చిక్కిన
వూర్పులతోడ
గొల్లలెక్కలాదేవు కోవమేటికే
[15–117

గొల్లు
గొల్లెతలనంటి యంటి గొల్లి మేన
నిండె నిదే
వెల్లవిరాయఁబనులు విశ్వలేశా
[17–427

గో

గోడ కడుగు
ఆడకేల పిలిచేవే అప్పటి నన్ను
గోడ గడుగఁగనేల గొబ్బున రాగదవే
[17–475

గోడ గురుతు
విప్పుచుఁ చెదవులను వినయముచూపిరావే
ఆప్పటి గోడగురుతు నటు వ్రాసి రావే
[13–215

గోడచిత్తరువు
ఇంతవాఁడు చెనకీ నెక్కడ చూచేవే నీవు
యింతలో గోడ చిత్తరు వేమి వ్రాసేవే
[15–178

గోడనేరు
దండువెళ్ళే మదనుని డాడికి సతుల చన్ను
గొండలెక్కి సారెసారె గోడనేరయ్య
[5–137

గోడపై సున్నము
సీడలోపల యెండ నెలకొన్న బంధంబు
గోడపై సున్నంబు కొదలేని యెఱుక
[11–3–38

గోడమఱఁగు
గోడమఱఁగువంటిదిగుట్టుతోడిసంసారము
పీడని కట్టువంటిది వేడుక యాస
[6–211

గోడమీఁది సున్నము
చెలువపు వినయాలు చేమకూర శ్రీత్యాలు
కొలఁదిలేని నసుపు గోడమీఁది సున్నము
[7–34

గోడలేని చిత్తరువు
జోడుగూడి నీవు నేను నాడుకొన్న
మాటలెల్లా
గోడలేని చిత్తరువులై వెంకటేశ
యాడ నా మతి బాయవురా
[13–223

గోడలేని పెనుచిత్రములు
వావిరిఁగేళవునొల్లని బదుకులు
వర తగలపు చింతవండు
గోవిందుని కటుమొక్కని మొక్కలు
గోడలేని పెను చిత్రములు
[7–1

గోడాడు
తలపోఁత బ్రాఁతె తలఁపులకుఁ దమ
కొలఁదెఱుంగ నియతి గోడాడఁగా
[5–41

గోదిలు
ఆదరించేవారితోడ నంటి పొందవలెఁగాక
గోదివేటి మగవాని కొంగువట్టవచ్చునా
[17–274

గోదు
అదిగొనిపై నొరగేవు అట్టబ్బే పోతేఁ
బబ్బేవు
సాదులతోనే యింత బలమా నీకు
గోదిలి సాదించేవు గొనుగొన్నవానివలె
యీదెస నీ గాతికని యింత కోపఁగలవా
[17–223

గోవాళ్లు

కాళింగుని మదమణచి దవ్వుగా
కడగడలకు బోఁజోపితివి
గోలవై యజ్ఞఫలము లిచ్చితివి
గోవాళ్లు నేనేటి వను లివియా
[8–277

గోరంటు

గగనాననుండి వచ్చే గంగాజలములైన
వొగినా గోరంటితేనే యోగ్యముగావు
[6–80

గోర

సారెకుఁబెరుగుల చెడెలూ నేఁడు మొదలు
గోరయై కోలలఁ బగులమొత్తఁడు
[5–57

గోరఁజిమ్ము

చేపట్టఁగ గోరఁజిమ్మిన యంచుకు
మోపుచు శిరసున మొక్కఁవె యిపుడు
[17–456

గోరనూఁదు

సుదతి తనతోనవ్వె సురటిమాటిడుకొంటి
గుదిగొని నన్ననేల గోర నూఁచీనే
[18–371

గోరపడు

గోరపడి గడించేవి కోట్లికొలఁదుల
తారితూరి నోటికిఁ దగ్గంత గాదు
[9–249

గోరసేయు

పోరిపోరి నేఁజెప్పిన బుద్దులెల్లా నీవాపె
జేరఁబోయి కానికగాఁ జెప్పకుండేవా
గోరసేసి నడుమను గోళ్లురాచి నీ వలపు
పేరడిగా జగడాలు పెంచకుండేవా
[16–2–41

చుట్టమయ్యె మటి నీవు సూడు బంటవో
గుట్టుతోడ నుండఁగానే గోరనేతురా
[13–127

వలపుడబ్బాల వేసేవారు గలరా
కులమువాండ్ల నింత గోరసేయవలెనా
[17–447

గోరివాఁత

కోరికలు సమకూరె వాఁత మానవమ్మా
గారవించె నాతఁడు నీ కైవసమాయ
[17–113

గోరూఁదు

అన్నిరతులకులోనై అట్టే చొక్కించఁగాను
చన్నులేల గోరూఁదేవు సారెకు నన్ను
[14–183

గోరొత్తు

జోడుగాఁజెలియిచ్చిన సొమ్ములవలెనున్నవి
కూడినవేళ నీ మేని గోరొత్తులు
[13–164

గోరొత్తులు

విందులమోవుల యీవులు
వీఁపున నానిన కుచములు
పొందుల కొన గోరొత్తులు
పొలతికి నీ కమరె
[13–131

గోను

గొల్లవారిమాటలు గోనుఁ బువ్వుపాటులు
[17–344

గోస

యీసరిశ్రీవెంకటేశుఁడిందఁగూడినమీదట
గోస నాస సేయఁబోతే కోపమేవే నీకు
[17–313

గోలతీరు

ఈతనిఁగొలిచితేనే యిన్నిగోలలనుఁ దీరు
చేతనంబెట్టు పుణ్యాలు చేరువనే కలుగు
[6–57

ఘ

ఘటన నెదురుకొను
తటుకన నన్నుగూడే దయ నీకు లేకుండితే
ఘటన నెదురుకొని కాఁగిలింతువా
[17-563

ఘడన గడించు
కాయము మోచితి ఘడన గడించితి
చేయారఁ బుణ్యము నేనితినా
[8-156

ఘూతమాను
అతఁడే శ్రీవెంకటేశుం డటు మాకు
మీకుఁ గర్త
ఘూతమాని యిఁక మాకు
కడు గుణమ్మియరో
[9-35

చ

చంకగుదియ
చంకగుదియ యిదే శరణా ర్తి నే నిదే
తెంకి నా భావము దేవుఁడే యెరుఁగు
[9-100

చంకచరిది
తిరిచి మీరిప్పుడు తెచ్చిన చంక
చరిదిలో నింత ప్రసాదింపవలయు
[వ. యో. వి. 7-316

చంకదుడ్డు
సాకిరి చంకదుడ్డు శరణా ర్తి రెండునేల
మేకొని యీమాటవిం చెమెత్తురా నిన్నును
[10-203

చంగనదాఁటు
నీరధి చంగనదాఁటి నెట్టన లంక చొచ్చి
శ్రీరాము నుంగరము సీతకిచ్చి
[9-214

చంచలపడు
చంచలపడఁగవద్దు సారెసారెఁ గోరవద్దు
పొంచుకున్న దైవమే బుద్దులా నేర్పిని
[9-47

చంచు
మంచితనములకే మగలా లోనౌదురు
వంచన చేతలకే వలతురు
చంచులఁ బాడినందుకే సతమై కరుగుదురు
అంచల నింతుల కివి అందములే చెలియా
[13-105

పొంచి వేరొక్కఁ తె నిన్ను బొమ్మల
జంకించితే
చంచులమోవిచూపి సన్నచేసేవు
[13-117

చంచుల శ్రీవెంకటేశ నన్నెరిఁగిఁకూడితివి
మించిన నీ నేరుపులు మేలయ్య నేఁడు
[17-205

చంచు మీరు
ఇంచుకంతసిన్నది నాకెదు మాటాడెనిదే
మించి నీ నవ్విన మందె మేళమయ
నించి వొక్కఁవూరనె నేలెనో ఆనెలేదో
చంచుమీరియింతేసి రచ్చలకునెక్కఁదుమా
[17-496

చంచుల మెరయు
యెంచఁగలోకములెల్లాయెడనెడసందులుగా
చంచులమెరసినాఁడిచ్చట హనుమంతుఁడు
[6-218

చంజురేఁగు
వన్నెమేనుఁ జంజురేఁగె వాడుమోవి
గడుమాఁగె
ఇన్నాళవలెఁగాదు యేమినేసితివో
[15-137

చండ
చంపాడివిని చండకు నోపక నేను
చెలరేఁగి కాపురము నేసితినో యమ్మా
[17-322

చండిచేయు

దండనుంచెఁ గైకోడు దవ్వులనుంచేఁ
బైకొను
చండిసేసేది ఆతని సాజమే కాదా
[17-6

చండిదీరు

అండనె శ్రీవెంకటేశుండె గోవిందరాజవై
చండిదీర సిరికి భూసతికి నీవు
రెండుచేతుల యిద్దరికిఁ గాగెలిచ్చి యిచ్చి
కొండుక జమళి పెండ్లికొడుకవునై తివి
[13-183

చండిపడు

సారెకుఁ దమయన్నతో చండిపడిపెనగఁగ
కోరి సుగ్రీవు వహించుకొన్నదే గురుతు
[7-82

గుట్టుగానీకింతగలదో గుణము చండిపడెనో
[14-175

నిండిన నా పాదములు వీటిలోని తాఁబేళ్ల
చండిపడ నీవు నన్ను సారెఁ జెనకకురా
[15-130

చండిపెట్టు

చండిపెట్టిమాకై తేస్వతంత్రమించుకాలేదు
నిండిన మాచేఁతలెల్లా నీకే నెలవయ్యా
[8-11

దుండగాననాపెచేతఁ దుటారములాడించేవు
అండకు రావద్దంటే నేనట్టే మానినా
చండిపెట్టి యాఁటవాని జవ్వనముగాకుసేసి
కండగట్టుకొంటేఁ జాలుకాదనేనా నేను
[17-227

చండిపెట్టి మగవానిసాదించి వలవుమంటూ
బండునేసే యాఁటదాని బదుకేఁటి బగుకే
[17-297

పండఁబడి మోవి తేనె పానకము చవిచూపి
చండిపెట్టి చన్నులతో సాము నేయించీని
[18-126

చండివెట్టు

తండోపతండములై తలమోపులు పనులు
చండివెట్టి వనిగొను పంసారము
[8-111

చండిసేయు

చలముసాదించనీ చండిసేసి పెనఁగనే
నెలకొని కౌఁగిటిలో నించేఁగాని
[18-241

చందనకాపు

చందనక (కా)పులు నీకు సరిగట్టగంపె
నమ్మ
[13-55

చందమామ గుటుకలు

అందియు నందనియాసల నిటువంటి
చందమామ గుటకలు సతము లవునా
యమ్మ
[4-54

సతులతో నవ్వులు చందమామ గుటుకలు
మతి తలపోఁత లెండమావుల నీళ్లు
[7-34

కందువమాటలనే కంకణాలు గట్టికట్టి
సందడిఁ బెండ్లాడేవు చతురుఁడవు
చందమామగుటుకల సారె నవ్వివావులెల్లా
అందలానఁబెట్టుకొంటె నంతవాడవౌదువు
[14-148

పందములే కఱచాయ బయలీఁత
సుద్దులాయ
చందమామ గుటుకల చాలదటరే
[17-493

చందాలు చేయు

యిందరి శ్రీ వెంకటేశ యిట నన్నూఁ
గూడితివి
చందాలుసేయకువయ్య చావులేలమూపేవు
[14-224

చందురుల నించు

జిక్కవకు చాలమీద చందురులనించెనంట
బొక్కుచుఁ జెలులకేల చూపేవే నీవు
[13-214

చంద్రగాలి

కామిని కెమ్మోవి కాంతి కట్టుకొనే
చంద్రగాలి
[13-168

చక్కజాడ

యెక్కువతక్కువలేదు యెఱు
కెఱుగమిలేదు
చక్కజాడలో నీకు శరణంచేఁగాని
[6-86

చక్కఁజాయకు వచ్చు

తక్కరీఁడవుకాదువు తగవరివినౌదువు
చక్కఁజాయకురా నేను జాణఁ
జుమ్మి విభుఁడు
[17-591

చక్కటి సేయు

చక్కటిసేయఁగనేల చవులు చెప్పఁగనేల
గక్కన నాతఁడు నిన్నుఁ గాఁగిలించేను
[17-537

చక్కటులు

చక్కటులు నీవాడితేను సారెకువినేఁగాని
అక్కరతో మారుమాట లడుగకు వయ్యా
[14-272

చక్కటులు చెప్పు

చాలువేరె మీరేల చక్కటులు చెప్పేరే
[16-2-72

చక్కటులు దిద్దు

తడవకు నీవు మమ్ము నినుఁ
దప్పులు సారెకుఁ బట్టనేలనే
నడవడి యెప్పుడుం గలది నాకిఁక
జక్కటులేల దిద్ద
[శృం. వృ. ప. మ. 77

చక్కట్లు చెప్పు

ఒక్కరికొకరు లోనై వుండుటగాక
చక్కట్లు చెప్పఁబోతే సమ్మతౌనా సుద్దులు
[15-158

చక్కదొబ్బు

చనుఁ గొంగు జారెనంటాఁ
జక్కదొబ్బ వచ్చేవు
చనువున నన్నిటాను జాణవా నీవు
చెనకి కాఁగిలించితి శ్రీ వెంకటేశ నీవు
ననిచి నీ పచ్చడము నాకుఁ గప్పరాదా
[17-158

చక్కఁబట్టు

కేవలమైన నీ మాయ గెలువనే రాదట
భావించి మనసుఁ జక్కఁబట్టరాదట
[7-28

చక్కాడు

వాఁడి వాఁడి కోరలతో వడినసురఁ జక్కాడి
తోఁడేటి మీసాలతోడి దేవసింహము
[8-153

చలమున హిరణ్యుఁ జక్కిడి యిటు భూ
వలయము నిలిపిన వరాహమా
[8-184

చక్కురము

జక్కవ చన్నులనీడ సరినీయుదునంచెనో
నిక్కి నీచేతులు సంకుఁ జక్కరాలై
పున్నవి
[13-218

చక్కెరబొమ్మ

చక్కెరబొమ్మవంటిది చవిగొంచేనీవలవు
యెక్కడఁ జిక్కించుకొన్నా నింత
నీపై వుండును
[4-188

చక్కెర కవణాల సాంబ్రాణితేజి
చక్కనిగుమ్మ వాసనల పూరెమ్మ
చక్కెర కవణాల సాంబ్రాణి తేజి
[వ. యో. వి. 3-1827

చచ్చన మాటలు
సటలు చూపకుము చచ్చాన మాటలేల
మటుమాయలాడ ముమ్మాటికి నీవు
[వ. యో. వి. 4-959

చనవున నొక కొన్ని చచ్చనమాట
లసి సరసములాడినంత లోపలనె
[వ. యో. వి. 4-1001

చచ్చిపుట్టే పొద్దు
ధరలో మనుజులింతే తామే దయివమనేరు
పొరిఁదాము చచ్చిపుట్టే పొద్దెరఁగరు
[8-40

చట్టుపడు
చట్టుపడఁదోలె నాఁడు సముద్రాలపైఁదేరు
ఘట్టుగాఁ దోలెను పొంద్రకునిపై నదేతేరు
[6-110

చట్టెడు
వొట్టుక యీదును వుభయ కర్మముల
చట్టెడు సంసార సాగరములను
[6-118

చతురుఁదనము
పదరి సంసారమనే బహురూపమే కాని
చతురుఁదనాన నందు సమర్థుండఁగాను
[7-21

చద్ది
మాటలమూటలు చద్ది మనసులో చిలపాలు
యేఁటినేసి విందువెట్టే నింతి నీకును
[14-166
[పులిహారకు చద్ది అనడం విశాఖజిల్లాలో పరిపాటి]

వొద్దికై నీవటువలెవొనగూడివూడుదుగాక
వద్దికివేఁడికి వెదజల్లులాయ వలపు
[15-39
[ఒక్క బ్రౌణ్యంబులోనే చల్దికి రూపాంతరంగా దీనిని గ్రహించారు. ఈ ఆరోపం వల్ల శీతలాన్నం అనే అర్థంలోనే కాక చలువదనానికి ఈ మాట వాడుతారని భావించవచ్చు]

చద్ది కర్మములు
నిద్దిరించువానిచేతి నిమ్మపంటివలెనే
చద్దికర్మములు తానే జారితే జారె
[5-256

చద్దికి వండిన వంటలు
అద్దములోపలినీడలు అందరిదేహరూపులు
చద్దికి వండిన వంటలు జంటఁ గర్మములు
[6-133

చద్దికి వేఁడికి
చద్దికి వేఁడికి మంచి చక్కని సతులమోవి
వొద్దువొద్దు కారగించే భోగి యాతఁడు
[12-5

చద్దికి వేఁడికి నీవు జాణతనా లెన్నాడినా
వద్దనేమా వూరకుండేవార మింతేకాక
[18-368

చద్దికి వేఁడికి వచ్చు
అద్దివో శ్రీ తిరువెంకటాద్రీశుఁ డితఁడని
చద్దికి వేఁడికి వచ్చి సనకాదులు
[11-3-99

చద్దికూళ్ళ పొద్దు
చాలునిక నిద్దురలు చద్దికూళ్ళపొద్దు
వేళాయ నా తండ్రి వేగలేదే
[9-254

చద్దిమూట
వొద్దనే పెక్కుగాలముపూనినపురాకృతము
చద్దిమూఁటై యనుభవించఁగ జేసే మానదు
[8-216

చద్దివేఁడి
ఇద్దరుఁ గదిసి కొంక నిఁక నేఁటికే
చద్దివేఁడి సరసాలు సవిచూడరాదా
[14-125

చద్దివేఁడివలపులు
చద్దివేఁడివలపుల సందడి నున్నాఁడేమో
బుద్దిగా సన్నల నింపు పుట్టించరే
[18-120

చద్దిసంసారము

చద్ది సంసారమున సరుస సుఖ దుఃఖములా
యెద్దు యెనుపోతునై యేకంబుగాదు
[5-311

చదురంగము

చవికె లోపలనుండి చదురంగ మాడుతాను
వువిద కిచ్చితివి నీ వుంగరము
[13-112

చదురాలు

సరసుఁడవు నీవైతే చదురాలా నీకాపె
అరుదాయె నన్నిటాను అమరు నిద్దరికె
[17-128

చదురుఁడు

అదనశ్రీవెంకటేశ అట్టి నన్ను గూడితివి
చదురుఁడ వన్నిటిని జాణవు నీ వనరా
[15-224

చదురుఁదనము

సరికి బేసికి మీ చదురుఁదనాలా మించె
[13-109

చదురులాడు

చదురులాడియాతఁడు సారెకునేరుతునంటా
వదరుఁదనములనె వాదించెనే *[14-260*

చదువక తర్కించు

వేదార్థము దప్పఁ దెలిసిన
విద్వాంసుని వంటిది
పాపుగఁ జదువక తర్కించఁబోవు
పాండిత్యము వంటిది
[7-86

చదువుమీఁది చదువు

చదివెఁబో ప్రాణి సకలము-యీ
చదువుమీఁది చదువు చదువు డాయఁ గాని
[11-3-127

చద్దులగు

వద్దేలే కోపము వలదని తాపము
సుద్దులు విన్నందుకె సూడు వచ్చేవా
చద్దులాయను వొట్లు చలము సాధించనేల
గద్దించినందు కతనిఁ గాఁగిలించుకొనవే
[15-237

చనరము

చనరపు నరసాలు చాలు మూల నడవఁగ
గుదిగొన్న నగవు లగ్గువలాయను
[14-276

చనవరి

చనవరి యింద్రుని స్వర్గము చేకొనె
యెనగొని హిరణ్యం డిది వో దేవా
[10-36

చనవరి బొడుక

సరిఁ గర్మములకెల్ల చనువరి బొడఁకను
పొరలే జన్మముల యప్పుల వాఁడను
[7-246

చనవి

యెనసితిమి శ్రీవెంకటేశ నేనిన్నుమెచ్చితి
చనవి మనవి నాకె సతము నేనేవు
[15-270

చనవి మనవి

మనసిచ్చి నీవే నన్ను మన్నించుకొంటేనే
చనవి మనవి నీకే శరణు చొచ్చితిమి
[11-43

చనవు చెల్లించు

చూచినవారెల్ల నన్నే సొరిది నుప్పతింతురు
మా చనవు చెల్లించి మన్నించరాదా
[18-19

చనవు మనవులు

చనవు మనవులకు జగమెల్లా నిదె
కొనకు మొదలికిని గురి నేను
[6-99

చనవులిచ్చు

కనలి తాటకిఁజంపి కౌశికు జన్నముగాచి
చనవులిచ్చిన రామచంద్ర నరేంద్ర
[9-216

చనవుఁ నలిగె

చనవిచ్చె నాతఁడు నలిగె గలదె నీకు
[17-10

చనవులెల్ల నెరపి సలిగెల బొరలుచు
ననుపు నీకాపెనేసీ నా యెదుటనే
[17–11

చన్నమన్నవారు
యెన్నఁగ సంసార ధర్మ మిదివో
మోక్షము చూప
చిన్నమన్నవారికెల్లా సాధనముగాదు
[8–205

చప చప
కపురంబు చపచపఁగానాడిమంచు
రపణంబు విడియించు రమణఁ జెన్నొందు
[ప. యౌ. వి. 4–865

చపచపంగాఁజేయు
నరసను శోభిల్లు చైత్రరథంబు
గరిమలు చపచపంగాజేయు రమణ
[ప. యౌ. వి. 2–20

చప్పఁజేయు
కూరిమి గలపతిని కొసరఁగ బోదురా
సారమైన వలపెల్లాఁ జప్పఁజేతురా
[18–443

చప్పుచారు సేయు
కోరిననువేడుకుంటా గుట్టుతో నున్న చెలి
జేరదీయవద్దు గాని చెక్కఁనొక్కవచ్చును
వూరకై నవట్టితేనెలూరుమాటలాడి చప్పు
చారుసేయవద్దుగాని చవిగొనవచ్చును
[13–142

చలుకు చేయు
ఎగసిన గరుడుని ఏపున ధాయని
జిగిదొలఁక చలుకు చేసినను
[11–3–26

చమరు
జవ్వాది శిరసునిండఁ జమరుకా యిచ్చి
పవ్వళించేవిదె నా పక్క నీవు
[4–15

అల్లవిగో తనమేన నప్పటి పెంజెమటయి
మల్లాడి నామేనఁ జమరవచ్చిని
[13–48

చమురు దీసిన దివ్వె
జమునోరితో బ్రదుకు సంసారము చూడ
చమురుదీసిన దివ్వెసంసారము
[11–3–70

చయ్యాటము
నెయ్యమెఱింగిచెలియ నీవెపో యతనితో
చెయ్యాటములనే పగచాటేవు
[4–82

అయ్యో దయవలదా ఆఁటదానికి
చయ్యాట మాడినాను సంగతి గావలదా
[16–2–86

చయ్యాట(లు)
చయ్యాట లిన్నియు మాని చవిసేసుక
పొదిగి
యెయ్యెడనున్నదో తాను యెవ్వతో యీపె
[17–77

చరిసేయు
పంచభూతము లనెడి పలువన్నె నూలు
చంచలపు గంజివోసి చరిసేసి
[5–178

చరుము
కన్నుల కాఁకలుదీర కప్పురము చరమవే
[14–234

చఱిగొను
చఱిదొనె ననఁ జిలమగుము
చ్చిఱుటయు ముచ్చటయు
చెఱగు చీఱుట యనవా
[రేఫ. ఱు. 75

చఱులు
చఱులఁబొరలి యాచార ధర్మములు
మఱచినదే తన మలిన మది
[5–166

చలపట్టు
చలపట్టితేఁ జాలు సర్గమేమి బాఁతా
చలివేఁడి నాలికపై సత్యములోనున్నాఁడు
[6–7

వలపువెఱపెఱుఁగనా వాఁడిమొనలకునై న
బలిమి దూరించఁ జలపట్టుఁగాక
[6–11

యెలమి శ్రీవెంకటేశ యేలితివి నన్నునిట్టి
చలవట్టి నాకు నీ శరణమె చాలు
[6–131

తటిఁ జలపట్టితిని తప్పని భక్తియందు
వెఱవక నిన్నొల్లని విధుల నిందించితి
[6–215

వలయ శాసనాలు వడి నాల్గువేదములు
చలపట్టి జాణలు చదువుకోరో
[7–259

వేగిరించి పెరరేఁచి వేసరించీఁ బనులు
సాగి ముందరఁ బొలసి చలపట్టే సిరులు
[9–168

చలపట్టుకొను
పంతాన రానని చలపటుకొని వుండఁగాను
యెంత దడవైనఁ బోరనేలే మాకు
[17–479

చలపదము
ముక్తికిశ్రీవెంకటేశ మూలమునీపాదములు
సక్తులయి నమ్ముటగాక చలపదమేఁటికే
[5–322

చలపాదము
చదివితి ననియెడి చలపాద మింతేకాని
అదననందులోని అర్థమెఱఁగ
[7–21

చలపాదితనము
సొలసిసొలసి వోరచూపులఁ జూచే వదేమే
చలపాదితనమింత సతులకుఁ జెల్లునా
[17–340

చలమరి
యెలమి శ్రీవెంకటేశ యెరవుల వనితలు
చాలమరివని నిన్ను సాదింతురు గాని
[14–160

నవ్వుతా నే దిటితేను నయమిచ్చినా
జవ్వనము చల్లజంపు చలమరివాఁడు
[17–235

చలమరి యంటిఁగదే చల్లజంపంటిఁగదే
ఆలపుసొలపె ఘనమంటీగదే
[17–266

మలయక నిద్రించునప్పుడు
మత్తుఁడై యున్నప్పుడు
చలమరి జీవునితొడుత సమ్మతమే లేదు
[9–68

పలుయోనులలోపలుమా(మఁ)రుఁబొడిమిన
చలమరి నా తోలు జన్మంబులాను
[16–19

చలముకొను
పిలువని పేరటము ప్రియునివద్దకు వచ్చి
చలము కొనేటిదాని చలమేఁటి చంచలమే
[7–297

చలమో ఫలమో
పలుమారు వాదమేల పంతమేమి వచ్చె
నీ(మీఁ)కు
చలమో ఫలమో సాధించుకోరయ్య
[8–134

చలాలఁబోవు
యీ నిజ మిక్కడివారు యిన్నియుఁ
దెలిఁకుండియు
మానకచలాలఁ బోయి మాయలఁబొందేరు
[9–94

చలిగొను
పులకలమేనితోఁ బొరలేను కడుఁ
జలిగొని చల్లకు జాజర
[12–331

చలిఁబడు
సంతులేని సతి యింటిచాయ తెరువు
యింతలోనె చలిఁబడి యెందఁదాకే తెరువు
[5–147

చలిమందులు

నీరువట్టుగొని యిచ్చి నెయ్యోనాఁ
దెమ్మననేల
నీవు రానప్పటి చలిమందులేలా
[15–69.

చలిమి

వెలయించెనితఁడేకా వేదపురహస్యములు
చలిమి నితఁడే చూపె శరణాగతి
[7–138

చలిమి శ్రీ వెంకటేశు శరణాగతితోడ
బలిమి మించిన బ్రహ్మపట్టము సరియా
[7–171

చలిమి బలిమి

తిలకించి నీచేతకు తిట్టకేల మానును
చలిమి బలిమిగల జవరాలు
[17–19

తక్కి చలిమిబలిమి తనకింత గలిగితేను
చిక్కించుక నిన్నేమైనా జేయఁగవలె బో
[17–31

చలి యెండ గాలిచాటు

యిందుమైఁ గప్పిన యెలమించు సోగ
కందువఁ జలి యెండ గాలి చాటుగను
[ప. యో. వి. 3–275

చలివందిరి నీడ

కొలువుకాంతలనెల్లా కొంకకశ్రీవెంకటేశ
వలపుల నీమేను చలివందిరి నీడాయ
కలగొన నీ వురాన గాఁగిలించేవు
[13–185

చలివాపు

వూరకె మాయింట నాతఁడున్నాఁడంటూ
నాడేవు
సారెకు నీవిక మరి సాదించే దేమే
యీరీతి మాచలివాపి యింత ఱట్టు నేసితివి
తీరేఁబన్నులన్నియును తెగనాడే బదవే
[17–353

చెలియరో యీతఁడిన్ని చింతలవాఁడే
చలివాపి తన మోవి చవులెల్లఁ జూపెనే
[18–92

చలివాయు

చలివానె భవములు సడిదీరెఁ గర్మములు
యెలమినీమహిములుయేమి చెప్పేమింకను
[7–23

వెలయ నన్నిఁజదివి వివేక మొల్లనివాఁడ
చలివాసి నీభక్తి చవిగానేనా
[8–108

చలి వేఁడిఁబొరలు

చలివేఁడిఁ బొరలకే సర్వేశు పాదాల కింద
తలకొన్న తన్నుఁదానే తలఁచఁగవలెను
[6–198

చలివేఁడి నాలిక

చలపట్టితేఁజాలు సరమేమి బాఁతా
చలివేఁడి నాలికపై సత్యములో నున్నాఁడు
[6–6

చలువకు వేఁడికి సరికి సరి

చలువకు వేఁడికి సరికి సరి
కలదిఁక హరి నీ కరుణే మాకు
[10–213

చలువలోపలి వేఁడి

చలువలోపలి వేఁడి సంసారము చూడ
జలపూత బంగారు సంసారము
[11–3–70

చల్లబాడె

చల్లబాడె లంటుకొని జాణతన లాడేని
పల్లరపు గద్దరీఁడు బయకాఁడు
[13–134

చల్లజంపు

చలమరియంటిఁగదే చల్లజంపంటిఁగదవే
అలపునొలపె ఘనమంటిగదవె
[17–266

చల్లతోడి బోనము

చిలరైన మాయింటఁ జేసిన పాటారగించు
చల్లతోడి బోనమైన చాఱఁజాల దనకా
[6-60

చల్లదుబ్బ

చల్లదుబ్బదుచ్చెడు సాదించితే వలపులు
[13-209

[హంసవింశతిలో(2-75)దుబ్బను పేర్కొనే టప్పుడు చలదుబ్బ అని చెప్పడం గమనించాలి.]

చల్లుఁజూపులు

వల్లెవాట్లతోడ వదిఁ బెద్దకన్నుల
చల్లుఁజూపుల బోయ జవరాలు
[4-118

చల్లుఁ జూపుల జవరాండ్లు రే
పల్లె బాలునిఁ బాడేరు
[12-245

చల్లులాడుకొను

భవనాశిలోవి నీరు పైఁజల్లులాడుకొంటాను
నవకపు సిరులను నవ్వుకొంటాను
[11-216

చల్లువెద

సరులెల్లఁ జిక్కువడి చల్లు వెదలైన వివే
సిరుల నన్నింతా చేయముద్దిను
[17-401

చల్లువెదలాడు

పేటలుఁ బేటలు పెనుఁగు
గూటములుగా దెచ్చి
చాటులైన వరములు చల్లు వెదలాడుచు
[11-2-69

చవిగను

చవిగంటే విడువఁడు సారెసారెనే పనులు
యివల నీతని పొందు వెట్టునేనేదో
[13-87

చవిదేనె

మతిలో చీఁకటిమాన్పు మాణిక్య దీపమువై
సతమై నాలికెపైకి చవిదేనెయ్యై
[9-92

చవుక

పెక్కు-మాటలాడితేను ప్రియమెల్లాఁ
జవుకీను
[13-31

కొంగువట్టివేల నీవు కొనవేటి నేఁబట్టగా
జంగిలి సతులకెల్లా చవుకాయ వలపు
[14-237

చవులుగొను

భ్రమఁబడి మాయపుఁ బడతుల తమ్ములు
నమలి చవులుగొనె నా జిహ్వ
[5-56

చా

చాకి మణుఁగుల జాడ

చాకిమణుఁగులజాడ చంచలపు సంపదలు
చేకొనిననేమి యివి చెదిరినను నేమి
[11-3-116

చాటిచెప్పు

అప్పుడే వీఁడు దొంగని యేను జాటి
చెప్పిన నామాటఁ జెవిఁబెట్టవైతి
[ప. యో. వి. 4-1393

చాటువ

ఆటలుఁ బాటలునవె అచ్చర లేములు వారె
చాటువ నలమేల్మంగ సంగది నదె
[8-274

యీటున నాతఁడుఁ చాను యేక
ఐత్తియై వుండితే
చాటువకెక్కిన జన్మసాఫల్యము గాదా
[13-147

మాటుననుండివచ్చి మనవద్ద నిలిచిరి
చాటువ సురటులు విసరు చందమే
[17--374

చాటువకెక్కు
మాటలాడవచ్చుఁగాని మనసులు హట్టరాదు
చాటువ కెక్కినయట్టి సతులఁగంటే
[7-240

చాటువ మెరయు
కోటిసూర్యు లొక కూటువగూడుక
చాటున మెరసేటి చక్రము
[7-281

చాడిచెప్పు
చనవున నీ ముఖచందురుని వంక నీ
చనుజక్కవలె పో చాడిచెప్పేని
[12-280

చాడిముచ్చు
మూయకువే చల్ల చాడిముచ్చు గొల్లలేవోరి
పోయవోపోవో మా చల్లపులువేల నీకును
[4-113

చాడెలు
సారెకుఁచెరుగుల చాడెలూ నేఁడుమొదలూ
గోరమై కోలలఁ బగులమొత్తఁడు
[5-57

చాతపడు
సకలవేదాధ్యయ శాస్త్రపాఠంబు లివి
శౌరి సంకీర్తనం బిదియె నాకు
సకల కర్మానుష్ఠానముల యితని
కీచ్చటఁ జాతువడి కైంకర్య మిదియే
[6-132

చాపకింది నీరు
పాపముఁబుణ్యము పైపైఁ గూడుకొని
చాపకింది నీరు సంసారము
[8-105

వోవనన్నఁబోనీదు వూరకైనఁ బనిగొను
చాపకింది నీరు వలె సంసారము
[8-111

చాపకూడు
బూటకపుసురలతో బున్నముగప్పురమున
కూటువుగాఁ జాపకూడు గుడిచినవాఁడు
[4-43

చాపలము
యేపున నీయంత నీవు యింతి
విచారించకున్నా
ఆపెమాట వినవద్దా అయ్యో నీవు
చాఁలాన నీకంటె సతతికి దయవుట్టి
పాప పుణ్యములు నీవు భావించకో
వలదా
[14-65

చాపలెత్తు
కడలేని నిట్టూర్పు గాలి విసరఁగాను
జడియుఁ గోరికలనే చాపలెత్తి
[9-99

చాయకాఁడు
ఆయములు సోఁక మాటలాడి యంత
కొసరిన
చాయకాఁడవె కాక సమ్మతించేవా
[17-45

చాయకు తెచ్చు
మాయలవాఁడ వన్నిటను మాటలు
నేర్తువు చేఁత విన్నియుం
జాయకుఁ దెచ్చి చెప్పెదవు
జాణతనంబిది మేలు వింటినే
[శృం. వృ. ప. శ. 76

చాయకు దెచ్చు
మాయామయములివి మాయకునీవేలికవు
చాయకు దెచ్చేనంటె స్వతంత్రుఁడనయ్యేనా
[5-208

చాయకు దెచ్చుకొను
రాయడించెచోటుగాదు రతికెక్కినపుడైనా
చాయకుఁదెచ్చుకోమాట చవులైనయపుడు
[14-93

చాయకు వచ్చు
కాయమునాదే అట శ్రీపతి నే నటనా
చాయకవి రావు నన్నే జరసేఁగాని
[10-58

సరసపు వాఁడతఁడు చాయకు వత్తువు నీవు
[14-143

చాయగు
యేయెడ శ్రీవెంకటేశ యింకనీదాసులకైతే
చాయై చెప్పినట్టు నేను సకలబంధములా
[9-72

చాయచూపు
సత్తగు శాస్త్రము చాయ చూపినా
కొత్తగ నేనీక గుణి నయ్యేనా
[10-60

చాయచేసుకొనివుండు
చాయ నేసుకొని వుండి స్వామి
ద్రోహిఁ జెప్పనట్టి
తోయపుఁ జెలి మంచితోవనే పెట్టితివి (?)
[8-94

చాయదప్పు
మాయగొంత నిజమార్గమునుఁగొంత
చాయదప్ప దిదే సంసారము
[8-105

చాయపాటు పొందు
చాయపాటు పొందులకు సమ్మతించ
రాదు గాని
నేయించు కొంఁచేఁ బనులా నేయవచ్చును
[18-288

చాయపాట్లు
ఆయాలసోఁకిన మాటలివియే యికవుగాక
చాయపాటైన వెల్లా చవివుచ్చీనా
[14-115

చాయమేను
వేయివడిగలతోడ వెలసిన శేషుఁడు
చాయమేని తళుకు వజ్రాల శేషుఁడు
[9-76

చాయల పంట
సందెకాడఁబుట్టినట్టి చాయలపంట యెంత
చందమాయఁజూడరమ్మ చందమామవంట
[11-47

చాయల మాటలు
యీయెడ నేఁ ఓట్టుతో పీ యెదుటనె
నిలిచున్న
చాయలమాట లనక చాల నీవు నమ్మేవా
[4-107

చాయల మేను
సంకుఁజక్రములతోడ చాయలమేనితోడ
సంకెదేర్చే యభయ హస్తముతోడ
[10-163

చాయలుదేరు
తోయధిమీఁద నటుతొఁడిగిన బాణము
చాయలు దేరుచున్నది చనరో దైతేయులా
[10-283

చేయమ్మునెకవారు చెప్పులు రాగి
చాయలుదేరు నచ్చపు నీలిదట్టి
[వ. యో. వి. 6-766

చాయలు మరచు
పాయక యిందే పనుపడి పనుపడి
చాయలు మరచిరి జంతువులా
[8-118

చాయవాటు
చాయవాట్లుగా నెట్టు సరసము లాడినాను
చేయిచాఁచి పెనఁగక చెమరించునా
[18-131

చాయవాటుగఁ జేయఁ జరిగి వచ్చితిమి
పోయినవే కావె భువినిఁ బ్రాణములు
[అ. మ. క. 5179

చాయ నేసుకొను
చాయనేసుకొని నీతో సరినవ్వే దెఱఁగవు
నీయంతనే వచ్చి నిజము నెరిపేవు
[17-541

చారువాకాలు

జాతులకు వీవాడెటి చారువాకా లింతే కాక
ఆతల నిన్నుఁ గొసర నంత పొందులా
[17–503

చాలు

ఆఁడుజాతెల్లా నొక్కఁ కై అందరికి
నొక్కఁ చాలే
[14–128

చాలుకొను

తోలియాడఁ దిరుతేరు దుష్టులెల్లనణఁగఁగ
చాలుకొని శిసులెల్ల జయవెట్టఁగ
[10–178

ఏల వేగిరింపించేరే యేమిరేవో చెలులాల
చాలుకొన్న నాయకుని చరితలు చూడకా
[17–507

చాలుగట్టు

మదిఁ గొంకులేక యేమటి చాలుగట్టి
యదె చేరవచ్చుచున్నది మహాసేన
[ప. యౌ. వి. 7–69

చాలు మానిసి

యేలికయై మన్నించు నిష్ఠుఁడై బుద్ధిచెప్పు
చాలు మానిసియై యంచలఁ దిరుగు
[7–183

చాలుమూల

చనరపు నరపాలు చాలుమూల నడవఁగా
గుదిగొన్న వగవు లగ్గువలాయను
[14–276

['చాలుమూలవుభయ నానాదేశాలపెక్కుండ్రు' అనే మాట శాసనాలలో కనబడుతుంది. శాసనశబ్దకోశం పుట. 108]

చావడి

కడువిరహినై నిన్ను గన్నులఁ
జూచేమంచేను
వడదేరి కొలువు చావడి నుందువు
[13–22

చావులతోడి సద్ద

తొలుత నాకుఁ జావులతోడి సద్ద వద్దు వద్దు
బలువైన యచ్యుతుని బంట్లము గాన
[9–197

చి

చింకచూపులు

వంకరగోళ్ళ వైపులు వెడకే వడకీ
చింకచూపులను శ్రీ నరసింహము
[9–278

చించరాని బుద్ధి

పెంచి యజ్ఞానతమము పెద్దల నెరఁగనీదు
చించరాని నాబుద్ధి చీఁకటిపాలాయ
[8–30

చించి చెండాడు

చెక్కులవారగోళ్ళఁ జించి చెండాడినయట్టి
వెక్కసఁడు వీఁడివో వీర నారసింహుఁడు
[10–162

చించుక

చించుకమిన్నులఁబారే చింకలనుబండిగట్టి
వంచుకొనే మున్ననవి వసమయ్యాన
[5–119

చించుబొట్టలు

చించుబొట్టలు ఖడ్గశిఖిచేత మిగుల
నొంచు దానవుల మేనులు గదాహతిని
[ఉ. క. 1298

చించె

యితఁడా తాటకిఁ జించె యీ పిన్నవాఁడా
ఆతల సుబాహుఁగొట్టి యజ్ఞముఁగాచె
[5–299

చింతకాయ కజ్జము

పడఁతుల వేడుకలు వచ్చి వడఁగఁడ్లగుళ్లు
కడమోవితీపు చింతకాయ కజ్జము
[7–34

చింతకాయ కజ్జాయము

చింతకాయ కజ్జాయము చేరి
యిసుమంత వుంచె
అంతటనే నోరూరు నందరికిని
[9–4

చింతలు రేచు

చింతలురేచకు మమ్ము చిత్తమా నీవు
పంతముతో మముఁ గూడి బతుకుమీ నీవు
[8-63

చింతలు సిలుగులు

అంయుఁ జూచిన హరిసంకల్పమే
చింతలు సిలుగులు జీవులవి
[8-126

చింతాయకుఁడు

చింతాయకుఁ డగు (?) హరి
చిత్తములో నుండఁగాను
వింత వింత విచారాల వెట్టి మోకేలా
[8-190

శ్రీ వెంకటేశుఁడు నీవే చింతాయకుఁడవు
కావించేటి నీ వుద్యోగము లేమిబాఁతి
[9-98

శ్రీరమణుఁడే చింతాయకుఁడని
వూరక వుండుట వొక సుఖము
[9-256

చింతారతి

చెదరనియలపై చింతారతియై
హృదయమురేఁచీ నేమినేతురా
[4-138

చిందరకొట్టు

కడిఁది చిందరకొట్టి కడిమి క్రాళ్లుటికి
నడి రంకెలిడుచుఁ గ్రేవలి నాకికొనుచు
[అ. మ. శ. 3023

చిందర వందర

ఇందిరానాథుఁడవు యిందరికీ నేలికవు
చిందరవందరలైన చింతలు మరేలా
[10-209

చిందరవందరలైన జీడివంటిది వలపు
యిందులోనె కొనవచ్చె నేమినేతుర
[14-163

చిందులేక కొలుచు

కందువెట్టిఁగి వేంకటగిరి రమణుని
చిందులులేక కొలచిన దిహపరము
[11-3-20

చిందువందగు

సిరులకొరకుఁగాఁ జించువందయ్యా బ్రాణి
పుడువైపుట్టినపుడే బుద్దులెందువోయనో
[9-139

చెదరిన మెదడు గిజ్జడియైన తొడలు
చిడిసిన కాయము ల్చిందువందైన
[ఉ. క. 1727

చిందువందు

యెడవడకుండ వీరెత్తనా నీట
వడిమడమలు చిందువందుగాకుండ
[ప. యో. వి. 4-542

చిందువందు చిత్తము

బొందిలోన నొకటియు భూమిలోన
నొకటియు
చిందువందు చిత్తమైతేచేరునావైకుంఠము
[10-196

చిందువందురు

పెట్టిన కస్తూరిబొట్టు బెరసి నీకురులతో
నట్టునిట్టుం జిందువందురై యుండంగా
[4-142

చిందువందులగు

చిందువందులైనవి జిగిగొని తుదుము
పొందులొకరికి పొసఁగెనో తోలుతే
[18-489

చిందువందులు

పందడించి పెనగఁగా చనవులు మితిమీరె
చిందువందులైనట్టి సిగ్గువెడజారెను
[14-72

సింగారపు వీమేని చిందువందులెల్లఁజూచి
యింగితానఁ బులకించె నిందుకుఁగానె
[15-223

చిందునేయు

అందు నున్నందుల కావగింజంత
చిందుసేసిన నోరసేసినన్నైన
[ప. యో. వి. 7–1080

చిక్కన పేరులు

మరుతండ్రిఁ జూచిన మంచి కన్నులను
మరొకరిఁ జూచిన నింపౌనా
సిరవరునామము నొడిగిన నోరను
చిక్కనపేరులు యితవౌనా
[7–79

చిక్కనవి (=తక్కనవి)

వుప్పరిగలోన నుండి వువిద నిన్నురమ్మని
చెప్పిరమ్మన్నది యింతే చిక్కనవెరగము
[17–293

చిక్కుపడ్డ పని

చిక్కుపడ్డ పనికిఁ జేసినదే చేత
లెక్కలేని యుప్పునకు లేమి కలిమి
[6–63

చిక్కుపెట్టు

ఁలఁపును నొకచే తత్వములే వేరు వేరు
చెలరేఁగి విష్ణుమాయ చిక్కుపెట్టీ నిదివో
[9–261

చిగురుఁగండె

కులధనములతోఁ జిగురుచుండె నీ మాయ
నిలువు నివురగాయ(?) నీ మాయ
[9–58

వినినా యీదేహము విరసపుహేయమౌట
వినినా జిగురుగండెఁ విడిపించరాదు
[9–73

చిగురుఁ గర్మాలు

చిగురుఁగర్మాలు తమ సీమవాఁడ ననేరు
వగఁదల్లి దండ్రి తమవాఁ డనేరు
[9–41

చిగురుఁగొమ్మును చాగ

అగవడి యెవ్వరైనా నారి చింతించేమంచే
చిగురుఁగొమ్మనుఁ చాఁగై చిమ్మి
రేఁగఁజొచ్చును
[చూ. 'అచటఁ బుట్టిన చిగురుఁ గొమ్మైనఁ
చేవ' మనుచరిత్ర.
[1–50

చిగురుఁ జేగైవుండు

తగశ్రీవెంకటేశుఁడాతానేవచ్చిననున్నుఁగూడె
చిగురుఁజేగై వుండు చిమ్మి రేఁచినామా
[18–267

చిగురుఁ జేవయగు

చిగురుఁ జేవయగు శ్రీ వెంకటేశుఁడు
అగు వరము లొసఁగు నటుగాన
[11–38

చిగురులెక్కి చేఁగదేరు

ఇంతే యింతే యింకా నెంత చూచినా
చింతలఁ జిగురులెక్కి చేఁగదేరినట్లు
[10–80

చిగురులోన చేఁగ

భావించరే చెలులాల పరమాత్ముని
చేవదేరి చిగురులో చేఁగయై యుండెను
[8–165

చిగురెంత

చిగురెంత చేగెంత శ్రీపతి యిందులో నీ
పగటు దెలియువాఁడే పరతత్వవేది
[11–68

చిగులు

నగనేలె యాతఁడు నీనటనకుఁ దగినట్టు
చిగులుతా సారెసారెఁ జెప్పినట్టు నేయఁగా
[17–329

చిచ్చుఁ గొఱవి

బలుముల పగదాయ పగటుల వచ్చ
చెలువంబునకు గొంగ జిగి చిచ్చుఁగొఱవి
[ప. యో. వి. 2–1038

చిచ్చుమీఁద గాలిచల్లు

ఒడలి తాపము మీఁదనుసురనీని
కడలేని చిచ్చుమీఁన గాలిచల్లీఁ దరుణి
[4–163

చిచ్చుటికించు

[.....నేన
ట్లురక పగవారి నటు చి
చ్చుటికింతు ననంగ
బాలయును మేలు కృష్ణా
[రేఫ. ఉ. 61

చిచ్చువంటి వెన్నెల
అచ్చపు దీమసమందరి కెక్కఁడి
దయ్య తుమ్మెదరో
చిచ్చువంటి వెన్నెల చెలిమి
నేయకువయ్య తుమ్మెదరో
[4–32

చిటికె తీయు
తవిలి యొకతెపై పాదము నీవుచాఁచగాను
తివిరి వేళ్ళచిటికె దియ్యవచ్చి వీకును
[13–174

చిటిపొటి
చిటిపొటి రతులను శ్రీ వెంకటేశ్వర
యెటుపలె నొకటయి యెనసితివో
[5–188

చిటిపొటి యలుకలు
మటమాయములఁ దనమగువ పసిఁడిసీరు
చిటిపొటి యలుకలఁ జిలికించంగా
[5-178

చిటిమిటి కోపము
చిటిమిటి కోపాన చెలియ సుభద్ర
[సుభ. క. 778

చిట్టంటు
అంటువాయఁ జెమట నీరాడవా నీవు చి
ట్టంటు నీ చేఁతల నా మైనంటవలదా
[15–48

చిట్టంటు చేఁతలు
జిట్టిగొనెర నిన్ను జవరాలు
చిట్టంబు చేఁతల జెలఁగితి వపుడు
[12–325

చిట్టంటు చేతను
చిట్టంటుచేఁతల నేదలు దీర్చి
చదరిన యలుకల చిక్కల్లఁ దీర్చి
[శృం. మం. 244

చిట్టంట్లు
పుట్టినచే నగ్నత్వము బూతో బండో
యెరఁగము
చిట్లంట్ల వాచవులగు జీవుల మ్రింగెదము
[9–51

చిట్టకము
ఎట్టకేల కిదేలరా యెన్నఁడు లేనలవాటు
చిట్టకాల కిన్నాళ్ళి ట్టె నేయవత్తురా
[16–2–1

గట్టిగా నీవాసతి కౌఁగిట నుండఁగా జూచి
చిట్టికానకుఁ బాదానఁ జిమ్మితిఁ గాకా
[17–472

మట్టులే కలుగనేల, మరి వెచకఁగనేల
చిట్టకముదీర బుద్ధిచెప్పరె యీతనికి
[15–159

వెట్టదీరఁగ సురటి విసిరితి నాతోని
చిట్టికాన కింక నేమి నేయు మనేరే
[17–314

చిట్టి
ఇంక బాఁతిపడేవాని నేల మాకుఁ
దక్కరించ
చెంతనిదే వెన్న చిట్టిఁ జిట్టిఁదేసి వలపు
[13–180

చిట్లుగను
చేరి వుప్పమ్మోవాఁడు చిట్లు వేఁగనఁడట
వూరకే శ్రీవెంకటేశ వోపికతోడ
[6–39

చిట్టెలు గటు
కఱకెక్కించి చిట్టెలుగట్టిలోముఱిఁగి
కుఱుచలై వంకర కొంకరకవోక
[ప. యౌ. వి. 2–338

చిడిసి మల్లెపట్టు
ఐడి విభీషణునిఁ జేపట్టితే రక్కసు లెల్లా
చిడిసి మల్లె వట్టిరి శ్రీ వేంకటరామ
[10–281

చిడిముడి
మిడిసి లోకములెల్లమెప్పించ నడచుఁగాని
చిడిముడి హరి మెప్పించే ననలేఁడు
[9–271

చిడిముడి మొగమడఁచినఁ గానరాక
కడుఘోరమగు నందకారంబు వొడమ
[వ. యో. వి. 839

పడఁతి మీ పెదతండ్రి భక్తిసారుండు
చిడిముడిఁ దనుఁబిల్చి చెప్పినయట్ల
[ప. యో. వి. 5-960

చిడిముడి సేతలు
చిత్తపుటీఁతలు చిడిముడి సేఁతలు
పొత్తుల తమ తలపోఁతలును
[4-154

చిడుముడి
అడియాలము లివే అక్కడ నిక్కడ
చిడిముడి విష్వక్సేనుఁడు గెలిచే
[6-108

నడుమ నడుమ విజ్ఞానపు కథలు వినుట
చిడుముడి నాచార్య సేవసేయుట
[8-212

పొడచూపె నదిగో భూవి దేవతలకు
చిడుముడి శ్రీ నరసింహుడు
[9-218

అసల నీవద్ద నుండి అచ్చెతానె ఆనవెట్టి
నేసచల్లే పతిమీఁద చిడుముడి యేలే
[17-325

కడు రాజసపు నీతో కలకలనవ్వుటకంపే
చిడుముడిఁ జిన్నఁబోయే చింతమేలు
[17-327

[సూ. ని. లో 'చిడిముడి' అనే రూపమే ఉంది. బ్రౌను 'చిడుముడి' అనేది కూడా చూపించాడు.]

చిడుముడి కోపము
వెడలేటి వూర్పుల వేఁడిమి చల్లి
చిడుముడి కోపపు శ్రీ నరసింహము
[9-278

చిడుముడి గోళ్లు
చిడుముడిగోళ్ళతోడ సింహపుమోముతోడ
తొడమీఁదఁ గూచున్న తొయ్యలితోడ
[10-163

చిడుముడి నుండి
అదరి పిసొమ్మలైన ఆత్మలలోనొకఁడనై
చిడుముడి నున్నవాఁడ చిక్కవఱచకుమీ
[8-231

చిడుముడి పడు
వెడరావణునిఁ జంపి విభీషణునిఁ గాచె
చిడుముడి పడక సీచే శార్ఙ్గము
[9-145

చిడుముడి ముచ్చట
వడదాఁకెఁ గదె దీనివాత గన్నుఁగొనలు
చిడుముడి ముచ్చటతో సిగ్గువడని
[4-13

చిడుముడి మూఁగు
చిడుముడి మూఁగిన జీవులలోపల
కడఁగి నేనొక్కఁడ నింతే
[6-71

చిత్తగించు
భోగము నేను నీకు భోగివి నీవు
శ్రీగురుఁడ విన్నిటాను చిత్తగించు
నన్నుచు
[7-40

చిత్తడి
చిన్ని చెమటలవాన చిత్తడిపాలైన నా
చన్నులంటీఁ దన్ననే జంకించఁగలనా
[ఈ పదానికి 'చిఱుతముడి' అనేది వుత్పత్తి అర్థమేమో అని సూ. ని. లో అని సందేహించారు. ఈ ఆరోపం దాన్ని రూఢి చేస్తుంది.]

చిత్తరు పటము
బడిబడి విరహానఁ బడలేక మా
పడఁతి నీకుఁ జిత్తరు పటమంపే నిదివో
[16-2-47

చిత్తురు వ్రాయు

తెరలం గ్రాఁగిన నెయి క
స్తురివంటిది మంచిదనఁగ దొలితొలి
కడుఁ జి
త్తురు వ్రాయఁగ నుద్యోగిం
తురు వేడ్క-ననంగ రేపు దూకొనెఁగృష్ణా
[రేఫ. ఱ. 29

చిత్తశాంతము సేయు

చీకాకుపడిన నా చి త్త శాంతము సేయ
లేకనా నీవు బహూలీల నన్ను
[5–146

చిత్తానఁబెట్టు

చిత్తానఁబెట్టకుమీమాఁట శ్రీరమణమరవకు
హ త్తి నిన్నేమెరుఁగుదు నజ్ఞాన నేను
[7–103

దోసము నీవల్లలేదు తొలితె శ్రీవెంకటేశ
నేసినవారి పుణ్యమే చిత్తానఁ బెట్టితివి
[8–43

చిత్తానఁ బెట్టుకొను

చేసిన నా పిన్నపము చిత్తానఁ బెట్టుకొమ్మీ
వేసరించి యిప్పుడే నేవేఁడుకొంటిజుమ్మీఁ
[6–177

చితుకెక్కు-

వొప్పుగ మేనులు వొరయగ మీకును
చిప్పిలుఁ జెమటలు చితుకెక్కే-
[17–12

చిదిరించు

నెరులేరుపడి నిగనిగ చిదిరించు
మురులైన కుచ్చెల మొరమొర మొఱయ
[ప. యౌ. వి. 2–137

చిదుగగు

చిదుగాయ నిగ్గులెల్లాఁ జెప్పరమ్మా వొళ్ల
చిదిమినా నెఱుంగదు చెప్పరమ్మా
[4–126

చినుకు చీఁకటిపొద్దు

వనిత కొండంత వలపులే నీ
వరుసకుఁ గాచకుండునా
చినుకుఁ జీకటి పొద్దున నీ వేడ
చెవితో నవ్వేవయ్యా
[16–2–106

చిన్నబోవు

ఏలనీవు చిన్నబొయ్యేవేఁటి కానలువెట్టెవు
[15–219

చిప్ప

నేయమ్మేవారము నవ్వనేరము పోనేమిదే
చేయిచాఁచు పెరుగుచిప్పఁ జిప్పిఁజేసి వలపు
[13–180

చిమ్మ చీఁకటి

యిమ్ములవారి వాకిటి తిన్నెమీఁదఁ
జిమ్మచీఁకటిలోన జింతింపుచున్న
[ప. యౌ. వి. 4–1044

చిమ్మిరేఁచు

యెదుటనీవుగలవు యిహములో నేఁగలను
చెదరిన చిత్తమేల చిమ్మిరేఁచీని
[6–36

దేవుఁడవు నీవే యని తెలిపితి విదే మాకు
జీవులము మమ్ము నిఁక చిమ్మిరేఁచనేఁటికి
[8–55

మోవరాని మోవయి ములుగనియ్యదు
మమ్ము
చేవ సంసారముపైఁ జిమ్మిరేఁచీని
[9–63

నేనేమి నేయుదును నిన్నుఁబో వివేకము(?)
శ్రీనాథ మహిమలు చిమ్మిరేఁచఁగాను
[10–53

చిమ్మిలిబొమ్మ

కావరాన నీవుగూడి కౌఁగిటనే పిసిపేవు
శ్రీ వెంకటవిభుఁడు చిమ్మిలిబొమ్మ
[13–97

చిముడఁబెట్టు
ఎంతపని యిది యానతియ్యరాదా యీ
. చింతచే నీ మనసు చిముడఁబెట్టేవు
[12-202

చిముడు
చెక్కఁతని నేనొక్కఁతే చిమిడేవదేమే
[14-199

చిమ్మదొమ్మ దిమ్మలు
చిన్న చిన్న చిటిపొటి చిమ్మ
దొమ్మ దిమ్మలవి
వున్నవన్నియుఁ జూడ నొకచేకా నిజము
[5-91

చియ్యను
నెయ్యపు హేయము నిచ్చలుఁ గడిగెద
చియ్యని రోయను సిగ్గుఁబడను
[9-28

చిరుతపొగలు
అటమరి పెటపెటమని బేర్లెగసి
చిటచిట రవములఁ జిరుత పొగలెగసి
[8-239

చిల్లర
కాంతమాటలు నీకుఁ గట్టిన ముడుపుగాక
చింతల నింతలోననే చిల్లరయ్యేనా
[14-158

చిల్లర కులము
చెల్లఁబెట్టుదు రెండైనా చిల్లరకులము వారి
తెల్లమిగా మంత్రోపదేశమున
[10-199

చిల్లరదోషాలు
చేయనివాఁ డెవ్వఁడు చిల్లరదోషాలు
యేయెడ జీవులజాడ లీశ్వరకల్పితమే
[6-72

చిల్లరపని
చిల్లరపనికే కాని చేరఁబిలిచి వైకుంఠ
మిల్లసాన నిచ్చేవారు వొకరూ లేరు
[9-34

చిల్లర మనుజులు
దేవుఁడు కారణము తెలిసిన వారికెల్లా
జీవుఁడు గారణము చిల్లర మనుజులకు
[5-295

చిల్లర సతి
కొల్లగా శ్రీవెంకటేశ కూటితివిన న్నేఁడు
చిల్లర సతిని నా చేతి కియ్యవలెనా
[17-252

చిల్లర సింగారాలు
చిల్లరసింగారాలు చెలులు నేయఁగ నేను
వొల్లనని యిన్నాళ్లు నుంటింగాని
[4-127

చిల్లరైన యిల్లు
చిల్లరైనయిల్లా మా యింటఁ జేసిన
పాటారగించు
చల్లతోడి బోనమైన చాలుఁజాల దనకా
[6-60

చిల్లులఁగాదు
వొడలు మోఁచితిమి వున్నతిఁ బెరిగితిమి
వెడఁజిల్లులఁ గారేది విడిపించ లేమయ్యా
[10-136

చిల్కలేని పంజరము
పంజరంబైతి లోపలఁ జిల్కలేని
పంజరంబునుబోలె పట్టలేకున్నా
[ప. యో. వి. 5-1471

చిల్లాపొల్లు
చిల్లాపొల్లాయ నీ మెయి జెమట
ముత్తెములెల్ల
పెల్లారేఁగి నీవె చక్కఁబెట్టుకొనరాదా
[17-158

చిలికించు
మటమాయములఁ దనమగువ పసిఁడి సీరు
చిటిపొటి యలకలఁ జిలికించఁగా
[5-178

చిలి విషములు

వలువిధంబులఁ బాలుపడి మాపుదనకఁ
జిలివిషంబులు గొన్ని నేయుచున్నాఁడు
[వ. యో. వి. 5-242

చిలుక చదువులు

తెలిపే గురుడుండఁగ తెలియఁగ నేరమ
చిలుకచదువు వేఁకో జీవుఁడ
[16-1-14

చిలుకలవోఁ చాలు

బలిమిని యాసల బారి బడకు మరి
చిలుకలవోఁ దాలో చిత్తమా
[16-1-12

చిలుకవొట్లు

పలుమారు వనములో బాయకవుండఁగానో
చిలుకవొట్లు మోవిఁ జెలరేఁగెను
[18-414

చిలుకవోట్లు

చిగురుఁగెమ్మోవిపై చిలుక వోట్ల మనునా
మిగులఁగ కోవిలల మేఁతగాక
[14-60

చిలుకు

సెలవుల నవ్వువుచ్చి చేరువకు నీవు రాఁగా
కలసిన నీకాఁగిట గర్వమువుచ్చి
యెలమి శ్రీవెంకటేశ యిన్నిటా
ధైర్యము వుచ్చి
చిలుకుఁ జెలువముల చిత్తగించవయ్యా
[14-15

చిలుకు గోళ్లు

చిలుకు గోళ్ళతోడ నెలవి నవ్వులతోడ
బలుజిహ్వతోడ యోగవచ్చెముతోడ
[7-44

చిలుకుఁ జూపులు

చిలుకుఁ జూపులతోడ నెలవి నవ్వులతోడ
నిలుచున్న దెవ్వతో పి ముందరను
[18-310

చిలుకులు

కన్నుల చూపులు గాలపు చిలుకులు
వెన్నెల నవ్వులే వెలితెరలు
[9-6

చిలుకొట్టు

నెలచెల్వరాల వెన్నెల సొగడాల
చిలుకొట్టి నేవల నెజ్జలమీఁద
[అ. మ. క. 2434

చిలుపము

మాటలమూటల చద్ది మనసులో చిలుపాలు
యేఁటినేసీ విందువెట్టే నింతి నీకును
[14-166

చివుకు తవ్వు

చిరకాల ధర్మములు చివుకుదవ్వఁగఁబోతే
హరిమఱఁగు చొచ్చితి మాతఁడేరక్షించెను
[7-261

చీ

చీఁకటికి దీపమెత్తు

తెలియఁ జీఁకటికి దీపమెత్తక పెద్ద
వెలుఁగు లోపలికి వెలుఁగేలా
[5-18

చీఁకటి కొన

కనకము దటితేనే ఘన సుఖమున్నది
వెనక చీఁకటికొన వెలుఁగున్నది
[9-19

చీఁకటి తప్పు

పుడికి సతిఁ గైకొంటి పురుషోత్తమా
పొడమెఁ జీఁకటితప్పు పురుషోత్తమా
[7-49

చిట్టికాన రేపల్లెలో చీఁకటితప్పు సేయఁగా
అట్టె రాత్రులు మేననంటి నట్టుండెను
[10-177

చెవ్వఁబోతేఁ బనలేవు చేసిన నీచేఁత లివి
యిప్పటి చీఁకటితప్పు లివియే కాని
[14–222

చెదరేవు నీమేను పెనుగోత నంటితేను
చెదరి చీఁకటి తప్పునేయ వానిపలెను
[15–19

చీఁకటి తప్పుగొను
యెక్కి-గుఱ్ఱము గోళిగె నెనసి
పైకొంచే రౌతు
తక్కి-క దానిఁ జీకటి తప్పుగొనవచ్చునా
[6–214

చీఁకటి తప్పునేయు
మొక్కి-లమది చాలదా మున్ను
త్రిపురాంగనుఁ
జిక్కి-ంచి చీఁకటి తప్పు నేసినది
[15–25

చీఁకటి దవ్వు
జీవులు నిన్నెఱుఁగక చీఁకటి దవ్వగనేల
శ్రీవెంకటేశ్వర నిన్ను సేవించేదే నేరుపు
[16–182

చీఁకటి దవ్వుకొను
కలికాలము చీఁకటి దవ్వుకొనెడి
వలలభ్రమల నెవ్వరు వడరిట్లా
[5–163

చీఁకటి దేహము
మాకువంటి జన్మము గల కాలము
చీఁకటి దేహపు చిత్తపు గుణము
[10–268

చీఁకటిద్రవ్వు
అడియాసవలనపాయవి చలంబునుఁగలిగె
కడు మమతవలన చీఁకటి ద్రవ్వుఁగలిగె
[5–71

చీఁకటిపడు
విడువవు భవముల వెంట వెంటనే
చిడుముడిఁ జిత్తము చీఁకటివడెను
[8–50

చీఁకటి విరిచుక్కు-
కడుదూర మరిగి చీఁకటి విరిచుక్కు-
వొడుచువేళకుఁ గృష్ణపురిఁ జేరవచ్చి
[ప. యో. ఎ. 7–721

చీఁదరగొను
చీఁకటి వాసినమీఁద చీఁదర గొనఁగనేల
మాఁకు వంటి వెడబుద్ధి మానదిదేమయ్యా
[11–27

చీఁదరరేఁగు
అంగమెల్లఁ జెమరించినట్టే గందము
గరఁగె
సింగారించుకొన్న కొప్పు చీఁదరరేఁగె
[14–196

చీకురు వాయులు
సాకిరి వయసు సంసారము గోరు
చీకురు వాయులు జీడిమాను గోరు
[10–107

చీటుకము
చీటకపు చెమటల చిట్లు గందాలట
మేటిదొర బిలువరే మెరసీనట
[17–183

చీటి
ఆ రమణికి నీవు అంపిన సొమ్ము వీడకుఁ
జేరెను తబ్బిబ్బుగాను చీట్లతోనే
[13–213

పావురము రెక్క-ఁజీటి నీవొద్దికిఁ
గట్టి యంపి
దేవరకే మొక్కి-కుందురా - వెంకటేశ
సేవించు రావలెనంటాను
[13–223

చీటికి మాటికి
పాటించి తనిప్పుడు నా పానుపుపై
గూచుంటితే
చీటికి మాటికి సేవనేనే నేను
[14–11

చీటికిమాటికిం బలుకు చెల్లఁగఁ
బెట్టెను వీదు చెక్కలం
గాటుక లేలవచ్చె నవి గానక
యాఁతితివేమొ చూచుకో
[కృం. వ్ర. ప. శ. 99

చీమంత

చీమంత యిడక తెచ్చిన కాసులెల్ల
వేమాఱు డావంగ వేసరి యేను
[ప. యో. వి. 4-509

అయెడవేము చీమంత యోడినను
వేయింపు శూద్రులఁ జేయించునాజ్ఞ
[ప. యో. వి. 4-1225

చీమంత మాటు

చీమంతమాఁటైన చెవిలో నీకు బోధించు
కోమలి నీ కెన్నాళ్ళకు గురుతాయఁగా
[17-482

చీరచిక్కు

యిందరితో నీమాటయేమని చెప్పుదునమ్మ
చెంది యీ కృష్ణుడు చీర చిక్కించేను
అందము నేసుక నేను అణంచుక
వుండే నంచే
మందనున్నాఁ డిదె నా మగఁడూర లేఁడు
[17-258

చీరవెలిగా నవ్వు

చీరవెలిగా నవ్వేవు సిగ్గు విడిచేవు
మోరవిడుపు చేసుక మూఁతులు నాఁకేవు
[4-128

చీరికిఁ గైకొను

కలుష రౌద్ర దుఃఖముల కించుకా
కలఁగను చీరికిఁ గైకొనను
[6-181

చు

చుంగు పయ్యెద

కుంగిచేతిపై నొరగి గొబ్బున మెయి
చెమరించె
చుంగువయ్యెత్తరాదా చుఱుకనె మనసు
[13-106

చుంగులు వాలు

చుట్టిన కెలఁకులఁ జుంగులు వాలఁ
గట్టిన హేమాంశుకంబు చూపట్ట
[ప. యో. వి. 673

చుంచు

మించిన నీ చెక్కి లద్దముల మించులు
వంచమోవి చుంచులు బింబపు టంచులు
[13-155

చుక్కబొట్టు

వెక్కసమై నా మాట వీను లాలకించునట్టి
చుక్కబొట్టి పెట్టఁబట్టి సూటియెందాకనే
[14-22

చుక్కల పొడవగు

సూక్ష్మమై శ్రీ వెంకటేశ చుక్కల
పొడవుగాఁగ
పక్ష్మనక్షత్రములవలె యాభరణ హారములు
[7-46

చుక్కలు మూయు

జలనిధి పొంగణఁగె చాయల
చుక్కలు మానె
వలరాచగురు నుప్పవడము గమ్మనరే
[10-130

చుక్కల మూక విప్పు

కలువలవైరి చుక్కల మూకవిప్పు
జలజబాంధవుఁడు క్రొంజాయతో బొడమె
[ఉ. క. 1097

చుక్కలు మొలపూసలగు

ఒక్క మొలగంట చంద్రుఁ డొక్క
మొలగంట రవి
చుక్కలు మొలపూసలై చూపట్టఁగా
[11-175

ముంచిన చుక్కలు మొల పూసలుగాఁ
జెంచె మేను పెళపెళ నార్చి
[11-2-67

నిక్కిన కర్ణము లవే నీలమచ్చు వుర మిదే
చుక్కలు మొలపూసల నొక్కరూపమిదే
[7-145

మొక్కరయ్య అన్నిటికి మూలమీతఁడు
చుక్కలుమొలపూసలై సొంపుమీరీనీతఁడు
[8-148

పూని చుక్కలెల్లా మొలపూసలుఁ గాగఁ
బెరిగి
భానుకోటి కాంతితోఁ జావ్వడు
హనుమంతుఁడు
[11-195

చుక్కలు మోచిన దవ్వు
చుక్కలుమోచినదవ్వు చుట్టటీకమిదియని
యిక్కువతో వీధినేఁగ నెన్నికైనదేవుఁడు
[5-249

చుక్కలు మోయు
చుక్కలుమోవఁ బెరిగి సుతు
(సూర్యు)ని వద్ద వేదాలు
పుక్కిటఁబెట్టఁ గలశాపురహనుమంతుఁడు
[10-167

ముట్టిన చుక్కలు మోవఁగఁ బెరిగితి
విట్టి ప్రతాపివి యెదురేదయ్యా
[9-132

యెదిరె నిదిరె నదె యిందిరాధిపుని తేరు
కదిసి చుక్కలుమోచె కనకాద్రివలెను
[10-55

చుక్కలుమోఁచీ జూపు లెదుటనే
నెక్కొను మతికిని నిలుకడ యేది
[10-131

చుక్కలు మోవఁగ సొంపుగఁ దోలితి
తొక్కుల దేవర దేవెచ్చరికె
[11-2-30

చుక్కలు మోవ పెరుగు
చుక్కలు మోవఁబెరిగి సూర్యుఁడు
దానై నాఁడు
చిక్కుబాతాళము దూరి శేషుఁడై నాఁడు
[11-167

చుట్టపు వరుస
చుట్టపు వరుసఁ గొంత చూచిఁ గాక
అట్టి యేమన్నా నెదురాడేవా నీవు
[15-145

చుట్టముఁ జేసుక వచ్చు
ఎట్టివేసాలు నేయఁగ వద్దు గాక
చుట్టముఁ జేసుక రాఁగా సూడు వట్టెనా
[18-331

చుట్టాల సురభి
చుట్టాల సురభివని నోకనాడినంతలోనె
నిట్టచూపులు చూచేవు నీ వెరఁగవా
[16-2-25

చుట్టాలు పక్కాలు
నెట్టన సర్వాంతరాత్మ నిలుచున్న
దేవుఁడిట్టి
చుట్టాలపక్కాలపాటి శుభమియ్యనోపఁడా
[16-1-42

చుట్టుకొను
యిట్టి శ్రీవెంకటేశు నిరవుగ సేవించి
చుట్టుకొన్న యానంద సుఖమే చాలు
[10-65

నీఁగని నా మొరులిదె నీవుచుట్టుకొననేల
ఆఁగినేనే పొట్టు పొరలయ్యేఁగాని
[15-152

చుట్టరికమైనచోట చుట్టుకొనుమొగమోట
పొట్టఁబొరుగై తేను పొందుగలుగు
[18-255

చుట్టుఁ బల్లెము
మేరుమందరాల వలె మెరయు నిద్దెనలు
సూరియ చంద్రులవంటి చుట్టుఁబళ్ళెలు
[9–10

చుట్టువేడెము
మట్టిదైత్యపురాల మర్మాలవిదళించినాఁడు
చుట్టువేడెమున యింతా సోదించినాఁడు
[11–10

చుట్టుచొల్లేలు
చెట్లఎంటి చన్నులు చేతముట్టి పెనఁగీని
చుట్ల చొల్లేలతోడఁ జూడరే యీబాలుని
[18–139

చుట్టుత పారపు చుంగులు
దండవెట్టె నల్లవాఁడే దైవాలరాయఁడు
దండినెట్టెపుఁ జుట్టుత పారపు చుంగులవే
[7–253

చురు చూండ్లు
చూచిన మోహపుఁ జూపులఁ
జురుచూండ్ల కెడమియ్యని
రాచటికపు నెరజాణఁడు రసికుం
డాతఁడెపో
[5–132

చుఱచుఱఁ జుట్టుకొను
కఱతలయోగిని కర్మము లివంటునా
చుఱచుఱఁజడునై తేఁ జుట్టుకొనుఁగాక
[7–211

చులకఁదనము
చనవునఁ బెనగఁగా సమ్మతించకుండితేను
ఘనతయేది? చులకఁదనవే కాక
[13–11

చులుకఁదనము
వెలినున్న రమణుని వేడుకనేఁ బిలిచితే
చులుకఁదనమురాదా చూడగానె యిపుడొ
[17–498

చుల్లరపు నేతలు
ముల్లుచూప తొలుతేల మొక్కి-
తల వంచనేల
వొల్లనె యప్పటిజాడ నుండరాదా
చుల్లరపు నేతలేల సుదతికి చిక్కనేల
జెల్లబడిగా బుద్దులు చెప్పరే యీతనికి
[15–159

చుల్లరవెట్టు చేఁతలు
చుల్లరవెట్టుఁజేతల బొక్కినాధడు
వుల్లముతో నీ నెలఁదలూరి బొక్కినాధడు
[16–2–20

చుల్లరీఁడు
చుల్లరీఁడవైయెందైనా జొరఁబారేవుకెరలి
పల్లటీఁడవై పడుచుపనుల దిరిగేవు
[13–170

చూ

చూడు
ఒప్పదువో యింక కొరపులం జూడేవు నా
కొప్పులెఱుంగవు యింక నొగిలించేవేలరా
[4–8

చూపు నొప్పు
యాగాగ్ర పూజార్హుఁడైనట్టి దివ్య
యోగివాఁడని చూపు నొప్పు దీపింప
[ప. యో. వి. 2–1610

చూపెట్టుకుండు
మనవార్తి నానాటి మాయచూపెట్టుకుండితే
జనించిన తనకు విజ్ఞాన సిద్ధియగుట
[7–272

చూపోపు
ఉదరి మాయక్కఁ జూపోపక మీరు
పదివేలు ననునేలఁ బందలా రనుచు
[ప. యో. వి. 4–1299

చూమరలు
చూమరలఁ జూడఁ జూడఁ జుట్టాల
వలనెవుండి
దోమటి పంచేంద్రియాలు దోడుగాక
పోయను
[16-1-6

చూరగొను
నీవు నిర్మించినవే నీకే సమర్పణసేసి
నోవల నీకృపయెల్లఁ జూరగొంటిమి
[8-49

చూరలాడు
అతని సద్గుణకీర్తు లనెడి చంద్రికల
శ్రుతిచకోరములచే జూరలాడుచును
[అ. మ. క. 4551

చూరలుగొను
వలవనిజోలే యింతాను వడినిది
గాక యేమినేసినను
సులభమిందునే తొల్లిటివారలు
చూరలు గొనిరదే మోక్షంబు
[8-101

చూరవిడుచు
వేడుకలర వెంకటాద్రి వెలసి
భూతకోటి దన్నుఁ
జూడఁదనుచు మోక్షపదము
చూరవిడిచె నీతఁడు
[11-3-112

చూరాడు
కొదలు మాఁటలనె గొణఁగుచు భువి
నుదతల సిగ్గులు చూరాడి
[16-2-82

చూఅ
అట్టడియాపె పెదవి చూఅలకు
నాసపడేవు
[14-205

చూఅలుగొను
అరదిశ్రీవెంకటేశుఁడలమేలుమంగఁగూడి
చూఅలా.ొన నెక్కెను శోభనపు తేరు
[10-35

చె

చెంగలించు
తచ్చి నీకు వేఁడె తే తామర వోరుచునా
చెచ్చెరఁజల్లనై వుంచేఁ జెంగలించుఁగాక
[13-81

చెంగావి
సింగారపు సొమ్ములతో చెంగావి
ముసుగుతోడ
[13-58

చెంజెమట
ఇచ్చకమాడ నెఱఁగ నేమినేతునే
హెచ్చేఁ జెంజెమటలు యేమినేతునే
[15-71

చెండివేయు
కొండమీవఁ గూచుండి దైత్యుమై
చెండివేసె నీ సింహము
[10-175

చెందిన చుట్టము
చేరిదగ్గరిన తొల్లి చెందిన చుట్టాలమే
తారుకాణలేక నందడి మరుపాయెను
[17-400

చెంబుమీఁది కనకపుఁ బూత
శ్రీకాంతునిపై జేయని భక్తులు
చెంబుమీఁది కనకపుఁ బూత
దాకొని విష్ణుని తెలియని తెలివులు
తగనేటి నడిమిపైరులు
[7-1

చెక్కడచు
చెక్కడచితేను చేటఁడు వలపులు
వొక్కమాఁటె నే నోపుదునా
[15-208

చెక్కలువారు
చెక్కలువారగోళ్ళఁజించి చెండాడినయట్టి
వెక్కసీఁడు వీఁడివో వీరనారసింహుఁడు
[10–162

చెక్కుచేతనుండు
అక్కలాల అమ్మలాల అందరునున్నారిదె
చెక్కుచేత నుంటిఁగాక సిగ్గువడి వుంటినా
[15–96

చెక్కుచేయి
చిక్కని తేనెలవంటి చెలియమాటలె నీకు
చెక్కుచేతి చింతలకు జిగురై యంపె
[14–224

చెట్టుడచు
చెట్లడచిన నిదె చేటుపువండ్లు
గుట్టుదెలుసుకొన గురి నేను
[6–99

చెట్టాపట్టాలాడు
చేలలంటి గోపికల చెట్టాపట్టాలాడితివి
యాలేల మాఁడు పూరిలో యిట్లాడేవా
[8–179

చెట్టునడిగిన పిండియ
చెంచిన జిగితోడఁ జెట్టు నడిగిన
పిండియుకరణిఁ గాన్పించెద విపుడు
[ప. యో. వి. 2–1153

చెదరు
చెక్కులతమ్మ చెదరుచేతఁ దుడిచితిఁగాక
తక్కిన వెఱుగుదునా తప్పులు నేను
[17–380
[నిఘంటువులలో క్రియగానే ఉంది. ఈ ఆరోపం విశేషణానికి ఉదాహరణ]

చెన్నుఁడు
అన్నిటా శ్రీవెంకటేశు నిన్నాదరించి
నిన్ను గూడె
చెన్నుడంటా నితనిఁ జెవిలో మెచ్చేవే
[14–171

చెన్నుమీరు
చెన్నుమీర నీవెట్టుఁ జెల్లే జీవులెల్లాను
వన్నెగా నీ సొమ్ము నీవు వలసినట్టు నేయ
[11–9

చెప్పుఁ జూపుఁ గతలు
ఎలమితోఁ దిరువెంకటేశుని బొందినయట్టి
చెలియ గర్వమునేఁడు చెప్పుఁజూపుఁగతలు
[4–33

చెప్పితేఁ బాసును
చెప్పితేఁ బాసునందురు చేసినదోసములెల్లా
వొప్పుగొని మన్నించ నుచితమౌ నీకు
[7–78

చెప్పుడు బుద్ధులు
చెప్పుడుబుద్ధులెందాక చిత్తములో నిలిచెనే
[17–288

చెప్పుడు మాటలు
చెప్పుడుమాటలె చెప్పుకొనుటగాక
చెప్పినట్లఁ దాము సేయరెవ్వరును
[5–133

చెయ్యారఁగను
నెయ్యనిపోసుకోరాదు నీళ్ళనిచల్లఁగరాదు
చెయ్యారఁగంటిమి నేఁడు చేరి నీతోఁ
పొందులు
[14–35

చెయ్యారచేయు
అయ్యేపను లేవిధాన నయ్యాఁగాక
చెయ్యారఁ జేసిన పనికి సిగ్గు లిఁకనేలా
[17–458

చెయిచాచు
శ్రీపతి నీకే చెయి చాఁచెదము
యేపున మమ్మిఁక నీదేర్చవే
[8–19

పాలజలధిపై దేవుని వారము పాఁడి
మాకు నిఁక నేమరుదు
ఆలింపగ నే మింతటివారము
అన్యులకిఁకఁ జెయిఁ చాఁచేమా
[9–82

చెయిమీఁదగు
నీచెయ్యే మీఁదాయె నీకుఁ జెల్లురా నిన్ను
యేచి వలపుల బయ లీదించ నైతిరా
[17-331

చెయిమీరు
మేలముతోఁ బిల్చి
చెయిమీరెదనంచుకొ వెంకటేశ్వరా
[కృం. వృ. ప. శ. 103

చెయి లోనగు
చెక్కులెల్లఁ బులకించె చెలికి
చెయిలోనాయ
వెక్కసాన దగ్గరిని వీఁడె చూడరె
[15-243

చెయివూత
చెలిమి విషవలేక చెయివూఁలా
యిచ్చేఁ గాక
[16-2-68

చెయ్యూఁదు
పల్లక డిగి వెంటఁ బరగు వైభవుని
నల్లన చెయ్యూఁది యాలోని కరిగె
[అ. వ. 825

చెయ్యొగ్గు
నాకు నాకే సిగ్గయ్యాని నన్ను
జూచుకొంటేను
చేకొని నీవే మన్నించఁ జెయ్యొగ్గేఁగాని
[10-2

చెఱఁగు మాయు
మొఱఁగికురా నీ మోహము నా
చెఱఁగు మానె నిదె చెల్లె నీ చేత
[12-285

చెఱఁగు మానినవేళ చేరి ముట్టపచ్చేవు
కొఱకంటా వద్దంటేఁ గోపగించేవు
[17-268

చెలప
వలపు వీపైనించె వడిఁ బులకలు వెంచె
చెలవ వెమటలవె చెక్కున ముంచె
[15-121

చెలువరి
సింగారపు మేని చెలువరీ ముంక
చెంగలింతురా చెలువరీ
[16-2-21

చెల్లపిళ్ళలు
తలిదండ్రిగలవారు తమ లేము లెఱఁగక
చెల్లపిళ్లలై యాటలఁ జెందినట్లు
[8-54

చెల్లఁబెట్టు
కల్లని మీ త్రివిక్రమాకారము చూపె మీరు
చెల్లఁబెట్టితిరి వేదశిఖలందు మరియు
[8-68

యిదివో శ్రీవెంకటేశు డిచ్చెదా నన్నునేలె
చెదరని ప్రియమెంత చెల్లఁబెట్టీని
[18-354

చెల్లుచీటి
శీతినాచుచే సొమ్ము చెల్లినందులకు
నితనికి నిప్పింపుఁ డిటఁ జెల్లుచీటి
[వ. యో. వి. 6-610

చెల్లుబడి
చెల్లుబడి ధర్మరాయ చెప్పరాని వలరాయ
కొల్లలైనభోగరాయ కొండలకోనేటిరాయ
[7-225

యిల్లాలై సుఖమిచ్చి యెంచఁ బుత్రులై న
వాఁడ
చెల్లుబడిఁ దామొక్కొటి చేతిపై శ్రీహరియే
[10-11

ఇల్లరికి మాతో నేల యీసడించ వచ్చేవు
చెల్లుబడాతని మీఁదఁ జేయవే నీవు
[13-252

చెల్లుబడిగలవారు చేసినసేత
చెల్లఁబెట్టవలసితేఁ జెల్లింతువు
[14-18

మల్లరపు నేతలేల సుదతికి జిక్కనేల
జెల్లుబడిగా బుద్ధులు చెప్పరే యీతనికి
[15–159

చెల్లుబడి దయచేయు
తల్లికిలేని ముద్దు దాదికి గలదా మరి
చెల్లుబడి నీవే దయచేయుట గాక
[8-167

చెల్లుబడి యిచ్చు
గాసిరి మచ్చరాన నీ కాంతమాసకేనివలె
నేనినచేతలకల్లా చెల్లుబ డిచ్చితిరా
[16–2–52

చెల్లుబడివాడు
చెల్లుబడివాడవు నే నేనినదే చేతగాక
పల్లదానఁ గొంగువట్టి భావ్యమా నాకు
[18–193

చెల్లుబడులగు
ధర దదీయ ప్రసాదపు విశేషమెకాదె
సిరుల శ్రీవెంకటేశ చెల్లుబడులాయ
[5-224

చెల్లుబళ్లు
జగతిఁగల జెల్లుబళ్లై
నగినగి భూషించునట్టి నానుడి పలుకుల్
[నం. ల. 59

చెవి పండుగ
అనుచు సుభద్ర దానాడు వాక్యములు
విని చెవి పండగై విజయు డిట్లనియె
[సుభ. క. 622

చెవిఁబెట్టు
చిటకాలు వద్దనిన చెలుల మాటలు చెవిఁ
బెట్టవు వీకుఁ దగిన బీరములె కాని
[15–220

అప్పుడే వీఁకు దొంగనియేను జాటి
చెప్పిన నామాటఁ జెవిఁ బెట్టవైతి
[ప. యో. వి. 4–1394

చెవియొగ్గి విను
చేదెల్లా నీ మాటలె చెవియొగ్గి వినఁగాను
[16–2–85

చెవి సోఁకు
ఉదిరి యస్మద్గురుభోసన్న మో యనిన
సుదతి వాక్యము చెవిసోఁకె సోఁకుటయు
[ప. యో. వి. 6–856

తవిలి కొందఱు వచ్చు దళముల దళము
చెవిసోఁకఁ గడనుంచి చేబుట్టలిడఁగ
[ప. యో. వి. 7–90

చెవులకు వేఁడియగు
వినియది చెప్పలకు వేఁడియై యున్న
ననయుంబు వగచు రామానుజార్యునకు
[ప. యో. వి. 8–689

చెవుల పండుగ
అంతరంగములోనను ఆయము
నీ చింత నాకు
బంతి నీ మాటలె చెవులపండుగ నాకు
[15–197

చెవులఁ బడుకలు విఱిచు
గడుసులేమియు నెఱుంగని రాజు చెవులఁ
బడకలా విఱిచి రేపును మాపు వచ్చి
[ప. యో. వి. 3–1247

చెవులు చిల్లులగు
చెప్పకువే వాని త్రిసుద్ది చెవులెల్లాఁ
జిల్లులయ్యా
[15–102

చే

చేకత్తి
చిగురుమోవి మాటల చేకత్తుల వంకాల
దగిలి నీపై యాపె దండవెట్టీని
[14–149

చేకత్తి గోళ్లు
చెంతలఁ బెనగఁబోతే కత్తిగోళ్ళే తాఁకు
నంతేసి లోఁతులు బొగనాఁడువారికేలా
[17–458

చేకాచి

వనుమొనలసోఁకఁగా జాణతనపుఁజేఁతలు
చెనకలేకనా కొంత చేకాచి కాక

[16-2-58

చేకానిక

ఆకెఱుఁగు నీవూ నెఱుఁగు దదియె మాట
చేకానిక నీకిమ్మనె చెలియ నన్నిపుడు

[13-112

చేకానికలు

వరివార వాద్యసంభ్రమము రెట్టింప
కరమొప్పఁ జేకానికలు గొనివచ్చి

[అ. వ. 1725

చేకానిక

వన్నులు నేలమోవ సాగిరి మొక్కి రావే
వున్నతి చేకానికె వొద్దబెట్టి రావే

[13-215

చేకానుకలు

కైకొను నీ రతిఁ గలవేటి కాంక్షలు
చేకానుకలనే చెప్పిని

[18-403

సొలయక 'శ్రీనివాసోరక్ష'తనుచు
నెలమిఁ జేకానుక లిచ్చి రిచ్చుటయు

[వ. యో. ఎ. 3-1029

చేకానుకిచ్చు

శ్రీవెంకటేశ్వర నీకు చేకాను కిచ్చేనంచు
లావు సంవదల నీవు లక్ష్మీనాథుఁడవు

[8-159

చేకొద్దివాఁడు

చేకొద్దివాఁడవు గాన చెప్పె నీకుఁబనులెల్లా
మాకు నిన్ను గేలిసేయ మరి యేలా

[13-202

చేకొను

ఆకటి రుచులివి యణఁగినపుడవో
చేకొని సుఖమును జెందేది

[7-177

శ్రీవెంకటేశ్వరుఁడు చేరి నిలాచున్నవాఁడు
నేవించినయంతలోనే చేకొని యేలానితఁడు

[10-138

చేకొలఁది

యీకడ శ్రీవెంకటేశ్వరుఁడ వైతివిదె
చేకొలఁది నిటుపిదె చెల్లా నీమాట

[11-103

చేగదేరు

కాఁగిట నంగన గలసినవాఁడవు
మాఁగిన సిగ్గులు మరియాల
చేఁగదీర్చె నీదె శ్రీవెంకటేశ్వర
వీఁగక వనుపులు విడువకు మీఁకనూ

[17-34

[సూ. ని. లో చేగ అని అర్థాపస్వార రహితంగా మాట ఉంది]

చేఁగ దొలుచు

తొంద్రాయపు మిండ తుమ్మెదా కడు
దొలిచేవు చేఁగవే తుమ్మెదా

[4-9

చేఁగెక్కు

వదిమరు నీతో పంతములాడగ
చెలియకు గుచములు చేగెక్కు

[17-12

చేగడియ

చేగడియదీసి వొచ్చి శ్రీవెంకటేశుఁ గూడి
వేగిలించి మావిదన వెలువల నున్నది

[17-476

చేగదేరు

అగమభోగములకుహరినాలోనున్నవాఁడు
చేగదేర నాకు మేలె చింతించుఁ గాక

[7-245

భగవతులైనవారు వట్టినదెల్లా నీదేరు
చేగదేర వారలు నేసినదే చేఁత

[8-119

చేగదేర నీవు నన్నుఁజేసిన మానిసినింతే
సోగల నా యజ్ఞానము చూడక రక్షించవే

[8-199

చేగమీరిన పనులు
చేగమీరిన వనులే నేనేవెల్లి
బాగుమీఱ దనపై వచ్చే దెఱఁగదు
[17–502

చేచాచి మొక్కి
యీ లీల శ్రీ వెంకటేశుఁ డెదుటనె
వుండ(గాఁ)
మూలలకుఁ జేచాఁచి మొక్కి నిక నేలా
[8–187

చేచాఁచు
అదన మన్నించఁగానే ఆసఁ
జేఁచాఁచిఁ గాక
చెదరకనాఁడే నాకుఁ జేతిలోని వాఁడవు
[8–269

పిరిదై పొడలెక్కి విరుగఁబడఁగనేల
చేరియుండి నంతకే చే చాఁచరాదా
[11–131

చేచేత
చూచిచూచి నీ మూరితి నా సొమ్ముగఁ
జేసుకొని
చేచేత నాలో ధ్యానము సేయుచు
నున్నాఁడను
[7–61

కాచేదెఱఁగరా ఘను దితఁ డెవ్వరైనా
చేచేత శరణంటే జేకొనే విరుదు
[9–62

యేచిన శ్రీవెంకటేశుఁడే యితఁడట
చేచేతఁ బూజింప నేవలి గొనఁడా
[8–141

చేచేత చేయు
లాచిపెంపుడుఁ గుఱ్ఱలు లలిన జీవులెల్లాను
చేచేత నీ దాసులను సేసినట్టు నేయు
[11–9

చేటుకాడు
చేటుకాళ్ళ మించిన భూతము
పోటుదారల పెద్దభూతము
[11–3–48

చేటుఁడేమి గంపెఁడేమి
పెలవి నవ్విన వవ్వు చేటఁడేమి
గంపెఁడేమి
వలఁతులన్నెయ నేమి పదరనేమి
[18–287

చేటువేలుపులు
సరి నెందువోయ్యేవంటే పకినాలువాటించి
తిరిగి తిరిగి వచ్చి తిట్టేవేరా
అరుదు నీకింతె తే నందువుయ్యేపనులకు
పెరవుతోడఁ జేట వేలుపులఁ జూడరా
[17–212

చేటువాటు
కీటమై వేంకటగిరి కిందనై ననుండక యీ
చేటువాటు కేలనోఁచె చెల్లఁబో ప్రాణీ
[5–202

చేతెఱుంగని కూన
చేతెఱుంగని కూన చెలిచిత్తమే కదా
కోటికిని బడగెత్తేఁ గోరికలను
[4–135

చేదవెట్టు
బొడ్డుచెర్ల బొమ్మిరెడ్డి పొలమెల్లఁ జేదవెట్టి
గడ్డనుండి పైరువిత్తి కారుకుండగా
[11–2–41

చేతఁజుట్టుకొను
చేసిన పుణ్యము చేతఁజుట్టుకొఁ
రాసి వెనుతగిలి రక్షించు
[11–7

చేతలు చిగుళ్ళగు
చేవ మా చేతలు నిచ్చెఁ జిగుళ్లై
నిలుచుఁ జూమ్మీ
శ్రీవెంకటేశుఁడ ముందే చేకొనే
ఉన్నదానను
[18–11

చేతికిచ్చు
శ్రీవిష్ణునామమొక టే చేతికిచ్చె వైకుంఠము
తా వైయున్న నామములు తమికించి నివికి
[9–8

చేతికి లోఁజేసుకొను

చూతమిఁక దనలాగు చూపే సీకు వట్టిసిగ్గు
చేతికి లోఁజేసుక చెనకఁగరాదా
[18–465

చేతికి లోనగు

చేతికి లోనైనప్పుడు చెప్పేఁగాని
యేతులనెలవి నవ్వు పీడనేలా
[15–231

ఏమని విన్నవించేను యెన్నని కాచేవు నీవు
శ్రీమాధవుఁడ నీకుఁ జేతికి లోనయ్య
[10–208

చెలరేఁగే వదియేమే చేతికిలోనాయనంటా
వలపుమీఁద గలవాఁడు గాఁడా
[17–340

చెలిమినేసినవాఁడు చేతికి లోనైనవాఁడు
తలచినప్పుడే నా దండకు రాఁడా
[18–348

చేతికి లోనైవుండు

చేతికి లోనైవుండునే చెప్పినట్టు నేనునే
యీతలఁ దనగుణము లేమని చెప్పుదునే
[18–123

చేతికివచ్చు

చింతించఁ జింతించఁ జేతికివచ్చె మనసు
అంతలో శ్రీవెంకటేశుఁ డందికాచెను
[10–219

చేతి నిధానము

చేతి నిధానము శ్రీ వెంకటపతి
యేతలఁ జూచిన నిందరికి
[6–43

చేతి పరుసమై యుండు

శ్రీవెంకటేశుఁడే మనచేతిపరుసమైయుండి
తావున నిహపరాలు తానియ్యఁగాను
[8–196

చేతిపైఁడి

వెక్కసాన చేతిపైఁడి వెలవెట్టికొనవద్దు
చిక్కులెల్లాఁ బాపెటి నంజీవి వున్నదిదివో
[16–1–54

చేతి ముసిడికాయ

జిగిగల చేతి ముసిడికాయయగునన్ను
మొగిఁగల్పకము ఫలముగఁ జేయగ
వసమా
[5–124

చేతివాఁడు

యింతటిదైవమవు నిన్నింతనెందువెదకేను
చెంత కరణాగతుల చేతివాఁడవు
[8–188

చేతిలో మాణిక్యము

నేవచేసిన వారికి చేతిలో మాణిక్యమవు
భావించువారికి వరబ్రహ్మమవు
[9–129

చేతిలోనిది

చేసినట్టి నేనుఁగాక చెప్పేదేమి
నేనవెట్టినట్టి తన చేతిలోని దానను
[13–226

చేతిలోనివాఁడు

నేనా సిగ్గెరుంగ నీవే విచారించి కావు
శ్రీనిధి శ్రీవెంకటేశ చేతిలోనివాఁడను
[2–19

అదనమన్నించఁగానే అసఁజేచాఁచితిఁగాక
చెదరక నాఁడే నాకుఁ జేతిలోనివాఁడవు
[8–269

చేతిలోనుండు

యీతలనేర్పరులకు నిందే యిహపరములు
చేతిలో నున్నవి యిది చింతించరో జనులు
[8–104

చేతుల తుద

కనురెప్పల తుదలఁ గట్టువడేఁ గాలము
ఘనమై చేతులతుదఁ గర్మమున్నది
[9–19

చేతులెత్తు

చెప్పఁగా నెఱఁగరా చేరి వేదవ్యాసులు
తప్పక చేతులెత్తి దైవమితఁడన్నది
[9–62

చేఁదగు

పోయిన రాతిరి నిన్నుం బోకుమంటాఁ
బలుమారు
చేయివట్టి పెనంగుట చేఁదాయంగా
[4-131

చేఁదు తీపగు

అరిది చేఁదుం దీపై వంతకంచేనా
వరిలేవి విభుతోడఁ బయ్యాట మాడేవు
[4-139

చేదోడు

చేదోడిందుకు శ్రీ వెంకటేశ్వర
ఆ దెప నిను శరణంటిమి గొంత
[9-286

చేనిమ్మపండు

కమ్మర నిదె వెంకటేశ నీచే
నిమ్మవండైవ నీ బంటు
[11-2-67

ఇద్దరిచేనిమ్మవండవేమి సేయవచ్చు నిన్ను
అద్ది పితో మాటాడ ననువెయ్యకా
[15-174

చేనుగా దున్ను

పొత్తులపావమనేటి బోడు నతికివేసి
చిత్తమనియెడు చేను చేనుగా దున్ని
[9-70

చేపట్టు

ఒక్కఁడే అంతర్యామి వుపకారి చేపట్టు
తక్కినవి యిన్నియును తలఁపురేఁచెడివి
[5-325

కందువ నీ బిరుదు సత్యము కానిమ్మని
నేము చేఁబట్టితిమి
అంది నీవే మాకు దిక్కైతివి అన్నిటా
సంతోసాన నున్నారమయ్యా
[7-105

ఒకటి సుజ్ఞానము వొకటి అజ్ఞానము
ప్రకటించి ఒకటి చేపట్టరో వివేకులు
[7-123

చేపట్టి పుణ్యము చేరువలయితే
శ్రీపతి దాసుల నేవే దొరకు
[9-21

చేపట్టు గుంచము

ఎంతమహిమో నీది యెవ్వరి కలవిగాదు
చింతించితే దాసులకుఁ జేపట్టుఁగుంచమవు
[6-191

చేపట్టుఁగుంచము శ్రీవిభుఁడు
నై పేరిఁగి బొగడవలెఁగాక
[10-174

చేపడు

చేపడిన మాత్రమున చేటులేని పదవుల
యేపున నెవ్వరున్నారో యెరుఁగరయ్యా
[8-134

చేమకూరనై త్యాలు

చెలువపు వినయాలా చేమకూరనై త్యాలా
కొలఁదిలేని ననుపు గోడమీఁది సున్నము
[7-34

చేమీఁదగు

నేము నీవారమె యించు నెరుసులేని
చేమీఁదయిన మీఁద చెప్పనేల వనులా
[13-69

చేముంచు

నా మనసే చక్కనై తే నాకుఁ
బ్రత్యక్షము గావా
చేముంచి నేరమేమి నేసితివో కాక
[6-175

కామక్రోధము లాజ్ఞగించుటయే
కల్యాణానుభవము
చేముంచి పాపము నేయక
మానుటే చెప్పఁగ లాభము
[6-209

యీమాట గర్వముగాదు నీ మహిమే
కొనియాడితిఁ గాని
చేముంచి నా స్వాతంత్ర్యము
చెప్పిన వాఁడఁగాను
[7-104

చేముంచి యిందరిలోన జితేంద్రియుఁడఁ
గాను
భూమెల్లా దానమిచ్చిన పుణ్యుఁడఁగాను
[8–181

సౌమిత్రి సహోదర దశరథరామా
చేముంచి గుత్తిలో వెలసిన రఘురామా
[9–210

కోమలపుమేనివాఁడు గొప్పకిరీటమువాఁడు
చేముంచి హిరణ్యదైత్యు జించినవాఁడు
[10–275

కామిని నవ్వులు నీకుఁ గప్పురవిడేలేకాక
చేముంచి మరివేరే చేఁదయ్యికా
[14–158

కామిని శ్రీవెంకటేశ కాఁగిటఁ గలసి నేఁడు
చేముంచి ఆ కారణము చెప్పఁగలవా
[14–249

చేముంచి శ్రీవెంకటేశ చెలగికూడితిననుు
వాములనిదెల్లా మరవకురా నీవూ
[17–231

నేమపు వ్రతాలకోప నిండుమాయలకునోప
చేముంచి తమకముల చింతించుటే గాని
[17–370

ఏమిసేతు నిందుకు నిన్నెటువలె
వేఁడుకొందు
చేముంచి నీ మోము చూడ సిగ్గయ్యా నాకు
[17–519

చేరి చేముంచి గొజ్జెగి పీటముంచి
సారెకు నీరితి సరసంపు రీతి
[ప. యౌ. వి. 3–1976

[అర్థనిర్ణయంకోసం ఈ ఆరోపానికి వివిధ ప్రయోగాలు చూపడమైంది.]

చేముట్టు

పీముద్రలు ధరించితి నీగుణాలు వొగడితి
చేముట్టి పూజించితి శ్రీయంగాలు
[7–23

చేముట్టు నరసము

చేముట్టి నీవు నాతో చేరి పరసమాడఁగ
యేమంటినో నిన్ను యెరఁగనేను
[15–270

చేముళ్ళఁదాల్చు

కందినిహారమ్ముల గదివాడి యినుప
చదురులవలే దాల్చి చేముళ్ళఁ దాల్చి
[అ. మ. క. 3509

చేయంటు

దీపములందెల్లఁజారె తిమిరమంతయు జారె
శ్రీ పురుషోత్తమునిఁ జేయంటి లెమ్మనరే
[10–130

చేయార

చేయఁబోతే పుణ్యుఁడుగా జీవునికిఁ దడవా
చేయారఁ గర్మము తన చేతిలోనే వున్నది
[6–7

కాయముతోనింద్రియ కింకరుఁడనై యేమని
చేయార నీ బంటు నని చెప్పుకొనేను
[10–2

చేయారచేయు

పాయమెల్ల సంసారము పాలేవడితిఁ గాని
చేయార నీవేవ నేఁ జేసుటలేదు
[8–60

కాయము మోచితి ఘడన గడించితి
చేయారఁ బుణ్యము నేసితినా
[8–156

చేయారఁబూజించు

చేయార నిన్నుఁ బూజించి చేరి
నీ ముద్రలు మోఁచి
యీయెడ నుండఁగా నీవే యీ దేరింతుగాక
[6–52

చేయి చాఁచు

సిరులా దనకుండినాఁ జేయిచాఁచుఁబరులకు
యిరవు లెరఁగరాదు యిది వో మాయ
[9–1

కంచపు గాలావటించే కలిమిలోవారమింతే
చంచలపు టానలా చేయిచాఁచ నేఁటికి
[9–45

చేయిచ్చు

చేయిచ్చి వున్నాఁడు శ్రీ వెంకటేశుఁడు
యీయెడ నీ రెండు నేకమే
[8–105

చేయిచ్చి యలమేల్మంగ శ్రీవెంకటేశుఁడ
కూడే
వాయింతినే నేను నిజమాడి బదుకరాదా
[14–172

చేయినోరు నోడగు

పోయేఁబోయేఁ గాలమెల్ల పూఁటపూఁటకు
చేయినోరునోడాయ చెల్లఁబోయాఁతలు
[11–3–77

చేయిమీఁదగు

సాయరాదు కోయరాదు పడఁతుల
సంగములు
చేయిమీఁదయిన దాక నిగ్గుపీడదు
[14–146

నాయంతనె వచ్చెనా నాతుల కిదె చాలు
చేయి మీదాయెను నేఁడు చెల్లదా నీకు
[17–163

దాయకపాయక లోలోఁదగిలినవ్వుకొనేరు
చేయిమీఁద్దై మీలో మీకు నిగ్గులెల్లాఁ
దేరెనో
[18–489

చేయి మీఁదుసేయు

నేర మొకరిపైనేయ నీచేయి మీఁదుసేయ
నేరుపు నాలితనాలా నీ వియ్యవలెనే
[17–522

చేయిముంచి చేయు

చేయవలసినప్పుడే చేయిముంచి చేసేఁగాక
యీయెడ నుండియుఁ బంతాలేలే నాకు
[17–160

చేయిముట్టు

వరులెల్లఁజిక్కువడి చల్లావెదలైనవివే
నిరుల నిన్నెంతాపె చేయము ట్టైనో
[17–401

చేయి సేసుకొను

నీయంత నీవెఱుఁగవు నేనా చెప్పితీఱుమ్మీ
చేయి చేసుకోఁజాలక నిగ్గున నున్నదాననను
[18–11

చేయెత్తి మొక్కు

కదిసి శ్రీపతిఁగూడి గద్దెమీఁదఁ గూచుండి
యెదుటఁ బ్రహ్లాదుఁడు చేయెత్తిమొక్కఁగా
[10–162

చేయెత్తు

దేవతల మొరాలించు దీకొంటి వింతపనికి
చేవ నభయము ఇచ్చి చేయెత్తితివి
[7–127

చేయెత్తుకుండు

పొడిమిదైత్యులపూఁచి చేయెత్తుకున్నాఁడు
వాఁడి ప్రతాపముతోడ వాయుజుఁడు
[11–191

చేరఁడు

బారెఁడె కురులుగాని చేరెఁడేసి పాదాలు
[14–299

చేరఁడేసి కన్నులు

చెంగట మా మొగమున చేరఁడేసి
కన్నులంటా
అంగనలందరు నన్ను నాడుకొనేరే
[15–210

చేరలంతేసి కన్నులు

ఈరకే పోనియ్యరా నన్నుద్దండాన
చేరలంతేసి కన్నులఁ జెంగలిచ్చే విప్పుడు
[4–165

చేరికెసేయు

చేరికనేసి కూరుచకు చేరి కరంబులనంటి
మమ్ము నీ
[కృం. వ్ర. వ. క. 40

చేరుముత్యాలు
చేరువఁ గాఁగిటిలోనఁ జెమరించేవిదియేమె
చేరుముత్యా లిటునటుఁ జిందినట్టు
[15-120

చేరువ బంధువుఁడు
జీవునికే కాలము శ్రీహరి చేరువ
బంధువుఁ దీతఁడు
భావములోపలి పెరరేవకుఁడై
భక్తి చేకొనును యాతఁడు
[7-158

చేర్వ
ముదివె యొకఁడనును మోక్షము చేర్వని
తుదఁ బుట్టొకఁడది దూరమనును
[10-4

చేలాగిచ్చు
చెమటమేని తనకు చేలాగిచ్చిన దావ
అమరఁ గాఁగిటఁగూడ నరుదా నాకు
[17-478

చేవదీరు
చేవదీరె పందియము లేదిదే
భావము నమ్మి ప్రపన్నులకును
[11-3-157

దేవుఁడవు నీవు జీవులు నీ బంట్లు
చేవదేరి నీనేఁతే శేఖరమై నిలివె
[9-226

దేవకి కృష్ణునిఁగాంచె దేవతలు నుతియించ
చేవదేరెఁ బనులెల్లా సేయరో వండుగలూ
[18-383

చేవమీరు
చేవమీర సిరుల బూజించేదేమి నిన్ను
శ్రీవెంకటేశ నీవు శ్రీపతివి
[7-222

దేవ నీ విచ్చినయట్టి దేహపు టూరిలోన
చేవమీర గాఁవురము నేనేమయ్యా
[9-16

చేవమీర సురల రక్షించే కల్పతరువు
యీవేళ జన్మించినాఁడు యిదె కృష్ణుఁడు
[10-139

వావిరి సుగ్రీవాది వానరకోట్లు గొలువ
చేవమీరి పొగడొందు శ్రీరాముఁ దీతఁడు
[11-4

చేవయెక్కు
తగిలినేఁ గాలమెల్ల ధ్యానము నేయగనీకు
జగి నీ మేనికిఁ గొంత చేవయెక్కినా
[10-232

చేవలుమీరు
వోవితోడఁ గంసునికి నూరునిండెఁ
బాపఁగానె
చేవలు మీరినయట్టి శ్రీజయంతినాఁడు
[8-258

చేవల్లకు వచ్చు
చేవల్లకు రాకుండితేఁ జిగిరించు పంతము
భావించక లోఁచితేను వచ్చిదేరును
[13-225

చేవ నంసారము
మోవరాని మోవయిములాగవియ్యదుమ్ము
చేపనంసారముపైఁ జిమ్మిరేఁచిని
[9-63

చేవొడ్డుకొను
కంటికిఁ గంటిరెప్ప కాచుకవుండిన యట్టు
వొంటిదేహమెల్లా జేవొడ్డుకొన్నట్టు
[6-96

చేసుకొన్న చెలి
చేసుకొన్న చెలిగాన చేకొని కొవరితే
యీసులా రేచుకొనవేమీ వీవు
[15-192

చేసురటి

కడిని చేసురటి కొంతుఁడు విసరీ
నదె పి చేతుల నందుకోవె
[17–547

చేసూటి

సిగ్గువడనివా రదె చేసూటినె వున్నవారు
కగ్గులేక గొబ్బునను గాఁగిలించు మనవె
[15–214

చొ

చొక్కుఁదనము

జోడుజోడు గూడదాయ
చొక్కుఁదనము మావదాయ
యేడకేడ తలపోఁత యెంతసేపె దైవమా
[5–128

చొక్కుమందు

కందువమై చమరించి-గందవొడిచల్లుకొని
పొంద నిన్నుఁదలఁచితిరా-వెంకటేశా
అంది చొక్కుమందు లాయిరా
[13–223

చొచ్చుకొను

నీ దాసుఁడననుచు నీమరఁగుచొచ్చుకొంచె
యేదెసనైనాఁబెట్టి యాడేరింతుగాక
[6–52

చొటు

అచ్చె మన్నింతువుగాన అనవెట్టి యడిగితి
జట్టిగా మోహము నీకె సతివైనయ్యా
చుట్టమ వందరికట చొటు నీకెన్ని నట
[15–186

చొప్పు

చొప్పుగా నీకెదురులు చూచిచూచివాకిటను
రెప్పలు ముయ్యగలేక రేసు వడితి
[14–25

యెవ్వరు వత్తువో యని యెదురు
చూచినందుకు
చొవ్వుతో నీవున్నందుకు జూకలాయను
[15–244

చొప్పు పట్టు

చొప్పుగా శ్రీవెంకటేశుఁ డొక్కుఁడే
దైవమని
చొవ్వువట్టి కొలిచిరి ఋకాదులు
[9–280

చొప్పుమాపు

చొప్పుగు నంసార మిది వున్నది
నాచార్యనేవ
చొప్పుమాపి పుణ్యానకుఁ జొరకుండా
జేవెమ
[8–80

చొప్పులెత్తు

చిప్పిల సరికిబేసిఁ జెనకిన చెనకులే
చొప్పులెత్తి తమకెల్లాఁ జూపుమనేరు
[14–14

కళలు నీమోమునసే కానవచ్చి నంటిఁగాక
సొలసి నీ రతులలో చొప్పులెత్తేనా
[14–45

చొప్పువేయు

కొప్పువిరులు రాలఁగ కొమ్మ
సితోడఁ జెవఁగి
చొప్పువేసె నీవు దన సొమ్ముగాను
[18–427

చొప్పెత్తు
యెప్పుడు శ్రీ వెంకటేశుఁ డెదలోన
నున్నవాఁడు
చొప్పెత్తి యాతని మూర్తి చూచుటేబుద్ధి
[6-195

చెప్పకున్న దోసము నేసిన చేఁతలు సీతో
చొప్పెత్తి వయ్యెదగంటే సోదించక
మానఁడు
[17-490

చొల్లుగుట్టము
గొల్లముంజూరాతజడ్డుకోరి బుద్ధుడైనగ్గు
చొల్లుగుట్టపు సూఁగు రొచ్చులు మానునా
[13-198

చొల్లెము
చొల్లెపుఁజట్టుతోడి చుంగల రాజసములో
వెల్లివిరిగాఁ నేగీ వెలదులు గొలువ
[13-58

చో

చోద్యపడు
గొనకొని యావేత్ర కుంజంబు వెడలి
తనవారలెల్లనెంతయుఁ జోద్యపడఁగ
[వ. యో. ఏ. 2-368

చోడుముట్టు
పూసిన సిరి గందవొడి బుగబుగలు
దాసి పంకజ కరాందము చోడుముట్ట
[వ. యో. ఏ. 4-1602

చిగురాకు బోఁడుల నేదలు దీర్చి
గొబ్బునఁదావి దిక్కులఁ జోడుముట్ట
[శృం. మం. 73

చౌ

చౌకపుట్టించు
కడఁగి మీఱిన నెన్ని గతులను లేని
సడివై చిన్నపునకుఁ జౌకపుట్టించి
[వ. యో. ఏ. 3-1273

చౌకలు సేయు
పంగతిగాదు మానినులఁ జౌకలు
సేతురె వీవు కాంతకున్
పంగెన వాఁడవా యెఱుఁగ
బత్తి మొనర్పఁగ నిన్నుఁ జేపట్టెద
[శృం. వృ. ప. శ. 83

చౌలు
పదపదార్థంబు లేర్పడఁ జౌలకింపు
బదయింప రసరీతు లబ్బొంగుచుండ
[వ. యో. ఏ. 3-1660

జ

జంకెన
జంకెనలనె వలి చదువులు చదివితి
మంకుఁ దనం బిదిమూనదు
[9-28

చలములేటికి జంకెన తగదీఁక
బలిమి శ్రీవెంకటపతి గూడె
[17-456

జంగచాఁచు
వొక్కఁ జంగచాఁచినాఁడు వొగిఁ
దూర్పుఁ బడమట
తక్కక భుజా లాబ్ధించె
దక్షిణోత్తరాలు వింత
[7-116

నులిచితే వాలము మిన్నులు మోవఁ
జాఁచినాఁడు
బలధిదాటఁగ జంగచాఁచినాఁడు
[9-230

తూరుపుఁ బడమరాకు దొడ్డగా జంగచాఁచి
సారెకు నర్కు-నివద్దఁ బదివీ వాఁడే
[10-158

జంగదండ
పెట్టిన జంగదండ ఏడికిటి మొలచేయి
అట్టె వలచేయె త్తిన యాయితము
[10-85

జంగవెట్టు
వవలుగా జంగవెట్టి వండ్లగు త్తి చేతఁబట్టి
అసురలనెల్లఁ గొట్టి హనుమంతుఁడు
[10-272

జంగిలి
జంగిలి పతుల సీవు సారె సారె
నమ్మించఁగా
అంగడిబడే నవె పీ అన్నమాటలు
[14-151

నంగది నేఁ జెనకితే నమ్మతించే
వెందుకై నా
జంగిలి రతులకు వేనరపుగా సీవు
[14-162

తరుణి యెదుటనె తలవంచుక వున్నది
వెరవున సీవెను నవ్వించ గలవా
నరవము లాడితేను జంగిలి కడుపులోన
దొరలితే నది గడు దోపమనీ సుమ్మీ
[14-249

పాలు తనపైఁ గారగా వడతులు నవ్వగాను
గేలికి లోనాయను జంగిలి కృష్ణుడు
[15-173

సంగది జాతితనాలు పతులెల్ల నాడఁగాను
జంగిలి వలపులేల చల్లవచ్చేవూ
[17-3

[సూ. ని. లో అల్పనై న్యాధిపతి, గో సమూహము, మంద, మృగముల సమూహము అన్న అర్థాలే యిచ్చారు.]

జంగిలింతే
జంగిలింతే నంసారము సాధించేది
లోకమెల్లా
అంగడి బడి జీవుని కలపు లేదయ్యా
[7-115

జంగిలి మనుజుఁడు
జంగిలి మనుజావకు సరుసఁబావమే వవి
అంగలించవలదంచే నగ్గలమౌను
[9-1

జంగిలి విడెము
సరుసగూచుండేఁ గాని జంగిలి విడేలోవ
వొరిమొకుఁ జేయి చాఁచనోవరా నేను
[17-214

జంట జూజము
సరిబేసి మాటలాడ జంట జాజిలా యివి
సిరులతో బెనఁగఁగ జెట్టిసాదనా
[13-121

జంటమొనసూది
సునరముగాదు జంటమొన
సూదిని రెంటి ముగ్గవ్వ నొక్కఁబే
[శృం. వృ. ప. శ. 75

జగజోగమాటలు
మటియున్న జగజోగమాటలు మాని
తెఱవవే చనుదెంచి తెఱవవే గడియ
[వ. యో. ఎ. 4-969

జగజోలి
ఫలము వారలొ కాక పనిమాలినట్టి
చలమువారలొ వట్టి జగజోలి యేల
[ప. యో. ఎ. 7-1030

జగడగాడు
బిగిసి నామైనున్న పెనుకట్లుండఁగా
జగడగాండ్లు పగ చాటఁగను
[5-124

జగడించు
వనజాక్షి చూపులను వలరాజు తూపులను
యెనయకే జగడించె నిన్నాళ్లను
[12-36

గమితాన రేపుమాపుఁ గోసిరాడించంగనేల
నముకాన దాని నన్ను జగడించ విడవరా
[17–227

జగఱాగ
మగిడివచ్చిన సిగ్గుమాలాతు ననుచు
జగఱాగ ముదుసలి సాదింపుచుండె
[4–302

జగఱాఁగ
రమణుని వేఁతలు రచ్చల వేసితేను
రమణి అది జగఱాఁగ గాక
[18–393

జజ్జరించు
దండి శ్రీ వెంకటపతి దాడిముచ్చైనదెయిదె
ఐందుబండై జజ్జరించి పారరో దైతేయులు
[6–79

జట్టి
అచ్చె మన్నింతువుగాన ఆనవెట్టియడిగితి
జట్టిగా మోహము వీకే సతిపై నయ్యా
[15–166

జట్టిగా నొనగూడు
జట్టిగా నొనగూడితే సంసారమే ఫలము
యిచ్చె హరి దనకు నియ్యవలెఁగాని
[7–168

జట్టిగా మెరయు
రట్టడి శ్రీ వెంకటేశుఁ డిచ్చె వీధులన్నెల్ల
జట్టిగామెరసేయట్టి సంభ్రమము లాయను
[8–161

జట్టిగొను
చదువులోనె హరినె జట్టిగొనవలెఁ గాక
మదముగప్పిన మీఁద మగుడ నది గలదా
[5–274

జట్టిగొనితోలె జరాసంధునిపై నదేతేరు
కొట్టి తోలె హంస దిభకులపైఁ దేరు
[6–110

అచ్చె లోకమువారు ఆర్థకామపరులే
జట్టిగొని సీవైతే సర్వదాతవు
[7–72

పుచ్చేటి జీవులా పొదలేటి జీవులు
జట్టిగొని రిదియే జగమెల్లా
[8–29

ఇట్టి యవివేకబుద్ధి యేపనికి వచ్చునీఁక
జట్టిగొని నా గుణము చక్కఁజేయఁగదవే
[8–189

జట్టిగొన్న దాసులకు శాంతసింహము
పట్టపు శ్రీవేంకట యొఱళ నారసింహము
[11–120

జట్టి చేరగాఁడు
ఇచ్చెకూడినందుకను యిచ్చగించవలెఁగాక
జట్టిచేరగానివలెనట వేఁటికే
[14–96

జట్టిమాయలు
పట్టపు శ్రీరమణ భవరోగ వైద్య
జట్టిమాయలతోడి శౌరికృష్ణ
[11–36

జడధి లోపలి యీఁత
సడిబెచ్చె గటకటా సంసారము చూడ
జడధిలోవలి యీఁత సంసారము
[11–3–70

జడనువాపు
పాలుపడి నిన్నుఁజేరి పట్టి కొలిచినవారి
జాలిపాటు తొలఁగించి జడనువాపి
[11–32

జడిగొను
జడిగొన్న గుక్కళ్లు చవిగొన్నయందాఁక
వొడలోమాటలు మోహముడుగునందాఁకా
[5–152

జడిగొని యెన్నఁడు బాయని
సంసారపు బంధంబులు
విడుమని వొక నిమిషములో
విడిపించును యితఁడు
[5–177

జడిగొని యేకాంత లోకాంతమై
మతి సంగతి నాప్తుఁడీతఁడు
పొడలుచు వైదిక లౌకికముల నొక
పొత్తునఁ గుడుచును యీతఁడు
[7–158

జనవేషము

జనవేషమేడ పారిజాతము దెచ్చినదేడ
తిని వెన్నముచ్చిమేడ దైవికమేడ
[7–195

జన్నెపట్టు

సంతతము నా వయసు జన్నెవట్టితి నీకు
యెంతైనా నా విన్నప మీడేరించవయ్యా
[15–270

జన్నెవట్టి వుట్టి జక్కఁగఁ బెట్టిన
వెన్న దిన్నవాఁడు వీఁడుగదే
[10–288

జవ్వాది మెత్తినది తన
జవ్వనమే జన్నెవట్టినది [12–315

జన్మకోట్లు

కొలఁదిమీఱి జన్మకోట్లఁ బెనగొని
తొలఁగని నాలోని దురితము
[5–212

జపిత

జపితలు గొందరు శాస్త్రులు గొందరు
ప్రవత్తి గొందరు బలువులు [5–324

జమళి

జమళి వచ్యుతుని సమారాధనలు
విమలములే కాని వితథము గావు
[6–88

జమళి శ్రీవెంకటేశు సరసపూదిగానకు
తిమురుచునుండే యట్టి హనుమంతుఁడా
[7–16

జమళి నీ యాయుధ లాంఛనము
మోచినప్పుడే
అమరఁ గాలదండము లవియెల్లఁ బొలివె
[8–12

నిమిషములో నిది నింగిఁ దిరిగాడేది
జమళిలోను వెలికి సరితూఁగేది
[9–60

జమళి నరనమాడ చన్నుల కస్తూరిపూత
అమరి నీ వురమున కటీయాల మాయము
[13–132

చెమరించేవేఁటికే చెక్కు-నొక్కు-యాతఁడు
జమళి వేఁడుకొని యిచ్చకమునేయఁగాను
[15–209

సమరతి నీపాన్పుపై నరి నేనుండగాజూచి
జమళిఁ దమలోననె పన్నినేరు
[17–124

రమణితో నొకమాట రతినాతో నొకమాట
అమరదు యెన్నఁడు నీ వాడకురా
కమలము వొక కన్ను కలువయు
వొక కన్ను
జమళి రండు నడప సాజమే నీకును
[17–173

తమకించే వింతలోన తలరావోలి నాతో
జమళి నక్కడే మేలా చల్లేవా వోరి
[17–203

జమళి క్రొమ్మెనలఁ జంచలపెట్టు కొప్పు
కమలారియై కళంకము లెన్ను మోము
[ప. యో. వి. 3–1554

జమళిపుట్టు

అమరుల జన్మములా నసురుల జన్మములా
జమళిఁ బుట్టినంతలో పరియౌనా
[6–44

జమళి పెండ్లికొడుకు

అందనె శ్రీవెంకటేశుఁడె గోవింద రాజైతై
చండిదీర సిరికి భూసతికి వీవు
రెండుచేతుల యిద్దరికిఁ గాఁగి లిచ్చిచ్చి
కొండుక జమళి పెండ్లి కొడుకవునే తివి
[13–183

జమళి భుజములు

తిమిరి మమ్మ్మీ గావగ దిక్కయి
మాకు నిలువ
జమళి భుజముల శంఖచక్రములగలిగె
[8–3

జమళి విధులు

రమణి నేర్పు నేరములాయె
జమళివిధుల సరసపు విభుఁడా
[4–3

జమునోరిలో ద్రిదుకు

జమునోరిలో ద్రిదుకు పంసారము చూడ
చమురుదీసిన దివ్వె సంసారము
[11–3–70

జయంతి యగు

దాదాత రోహిణి నక్షత్రము గూడిన రేయి
సాదించ లోకులకెల్లా జయంతి యాయను
[8–161

జయంతి వండుగ

హరి కర్త్యము లీరో జయంతి పండుగ
నేయరో
కైరలి శ్రీవెంకటాద్రి కృష్ణుఁదితఁడు
[10–1

జయజయవెట్టు

సురలు జయజయవెట్ట నసురలెల్ల
మొరలెట్ట
సిరితో మెలఁగీ నరసింహదేవుఁడు
[6–228

జయపెటు

అనుచు లోకములెల్ల నదె జయవెట్టిరి
నినుఁ గొల్చితిఁ గావవే నీరజాక్షుఁడా
[6–111

ఎల్లవారలు జయపెట్ట నేలుచుండి
వినుతికెక్కిన యధిపుఁడు ఘనుఁడుదలఁప
[నీతి. శ. 30

జయలిడు

మొక్కరే మొక్కరే మీరు ముందు
ముందే జయలిడి
దక్కఁ శ్రీ వెంకటేశుఁడే తానైన దేవునికి
[7–145

జనులెల్ల జయలిడ నకలరాజ్యంబు
జనువడ నెంతయుఁ బాలించుచుండి
[ప. యో. ఎ. 5–35

ఇలయెల్ల జయలిడి నిష్టభోగముల
పలుపుచుండిరి మహోత్సాహంబు లెసఁగ
[అ. మ. క. 450

జయలు వెట్టు

వంతతము నందరును జయలువెట్టఁగపీక
కాంతలిఁక వేరి నిన్నుఁ గాదనేరా
[14–286

జయవెట్టు

జగములెల్లా నీదేరె జయవెట్టి రిందరును
తగనేఁడు కృష్ణావతారమాయ నిదివో
[10–20

తోలియాడేఁ దిరుతేరు దుష్టులెల్లనణఁగఁగ
చాలుకొని శిష్టులెల్ల జయవెట్టఁగ
[10–178

సనకాదు లొకవంక జయవెట్టుచున్నార
ఎనసి సురలు చేతులెత్తి మొక్కేరు
[11–174

జరగు

ఊరకె గుట్టు నేసుక వుండసీవయ్యా
పేరఁబెట్టి నటువంటి పెరుగెమా జరుగు
[1–7–344

జరచు

పొందుగా శ్రీ వెంకటేశ పూఁచి
నన్నుఁ గలసితి
చందముగా యిఁకనేమి జరసేమునిన్నును
[17–108

జరయు
పిరలేల యెత్తైను సిగ్గువడి వున్నవారి
జరసేటి వారు లేరా సారె నింతలు
[14–207

దొరలకె కాని లేదు తుంటతనము
జరసి సీతో నవ్వ సరి చాననా
[14–287

సారె నిన్ను వెంగమాడి జరయఁగ
నేరుతునా
ఆరీతినె నిన్నుఁ గొనియాడ నేర్తుఁగాక
[15–94

ఇందరు సవతులకు నేనె గురియా
సందడి నాతనినే జరయరాదా
[15–99

ఏఁటికి జాగులు సేసేరింకా మీరు
చాటిచెప్పి పతినిచ్చి జరయరమ్మీ
[17–309

సంతసాననే సీతో జరసి మాటాడఁగాను
వంతము దప్పినంటాఁ బలుకవు
[17–351

కాయము నాదే అట కర్తను నేనటనా
చాయకవిరావు నన్నే జరసేఁగాని
[10–58

జరాసంధునిఁ దోలిన తేరు
సమరములో జరాసంధునిఁ దోలిన తేరు
అమరుల వెనుబలమగు కౌరి తేరు
[6–227

జఱియు
వెఱగందిమోవిసీకు విందుచెప్పేఁబో
నిన్ను
జఱసి నే గుక్కిళ్ళఁ జవిగొంటిబో
[15–59

మఱియెందూ గతిలేదు మనువ సీవేదిక్కు
జఱసి లక్ష్మీక సీ శరణమే దిక్కు
[6–146

జలగొను
మరియు గృహ రామక్షేత్రంబులు
జలగొను మాయా జనకములు
[9–176

జలగవలె వీరుచు
లయించక లోభము జలఁగవలేఁ వీరుచఁగా
నియమించి మట్టుపెట్ట నేఁడు నాకు వసమా
[8–208

జలధిలోపలి మీను
జలధిలోపలి మీను జలధి దానౌనా
జలములాధారమైన జంతువుగాక
[6–139

జలధిలో వానలు
కెరలమీఁద మిక్కిలి నీ సేవలు
వరుస జలధిలో వానలు
[9–114

జలపూత బంగారు
చదువలోపలి వేఁడి పంసారము చూడ
జలపూత బంగారు సంసారము
[11–3–70

జలములోపలనున్న చందురు నీడ
జలములోపలనున్న చందురునీడవలె
నలుగడలఁ గదలీ నా మనసు
[11–53

జలుక
అలుకేది జలుకేది ఆకెయింటనున్న నన్ను
పొలసి చూచిన మారు చూడనా నేను
[15–32

[నణుఁగు, గొణుఁగు; వేసట, ఓసట అన్నట్లు అలుక, జలుక అని జంటగా వాడుతారేమో అని ఈ సంకీర్తనలోని ఇతరప్రయోగాలు చూస్తే అనిపిస్తోంది.]

జల్లిబట్టు
జవ్వనము తనసొమ్ము జల్లిఁబట్టవచ్చునా
చివ్వనఁ దానే నావై పేసవెట్టీఁ గాక
[18–472

జవకట్టినంత
వివరము మాలినట్టి వెట్టిదేహి తొల్లి
జవట్టినంతేకాక చండి పోరనేటికే
[8-96

జవకట్టు
భవరోగములు పీడి పారఁగబెద్దలా మున్ను
జవకట్టి కొనిన నిచ్చలమైన మందు
[5-140

జవకట్టి పూర్వవాసనల సంసారమే
చవియే కాఁగాని ముక్తి చవిగాదు
[11-29

వివిధంబు లగు నేకవింశతి శ్రుతుల
జవకట్టినట్టి యా సప్త స్వరముల
[అ. మ. క. 2287

జవదాఁటు
చవిచేసుక యిటు జరిగెదము
జవదాఁటకురో సంసారులార
[9-253

జవళి
జవళి నీ పాదములే శరణము చొచ్చినాఁడ
తవిరి నీ చిత్తమింతే తరవాత నింకను
[6-106

చవికి కర్మం బనెడి చిచ్చు చొచ్చిన నాకు
జవళి నాచార్య కృప జలధియే దిక్కు-
[6-146

యివియు నీమాయే యిన్నియు నీ యాజ్ఞలే
జవళిఁ బ్రాణులకెల్ల సమ్మతైనవి
[6-158

ఇవిగో మీమహిమలు యేమనిపొగడవచ్చు
జవళినెంచి చూచితే సరి బేసివంటివి
[7-58

తివిరి నన్ను నీకుషిఁ దెచ్చిడుకొన్నఫలము
జవళి నా నేరములు చక్కఁజెట్టఁ బడెను
[8-59

భువి శ్రీవెంకటమున నున్నాఁడిదె
జవళి వరంబుల సంతాయ జగము
[9-44

జవళి నాళాపాళములకుఁ గొడవలి
నవనీతచోరు నామంబొకటే
[10-16

భవనాసియేటి దండఁ బాదుకొని కూచుండి
జవళిదైత్య వేగులా జండేలా వేసి
[10-162

చవికె లోవలనుండి చదురంగమాడ తాను
వువిద కిచ్చిశివి నీ వృంగరము
జవళి నదే నిన్ను సారెఁ దలపించునని
తవిలి నీకెచ్చరించఁ దరవిచ్చె నిపుడు
[13-112

జవళి గన్నీరుతోడ చలపట్టుకుండఁ గాను
తవిలి నీకింకా నేల దయవుట్టదు
[14-292

జవళి పంతాలవాఁడు
జవళిపంతాలవాఁడు శంఖుచక్రములవాఁడు
తివిరిన అహోబల దేవుఁడఁబె వీఁడు
[7-274

జవళి వేడుకలు
పవళించబోయి నీవేపరపయి వుండగఁజెలి
జవళి వేడుకలకు సంతసించెను
[17-153

జవళి శాస్త్రములు
భువిఁ దొల్లి లేరా పుణ్యము నేసినవారు
జవళి శాస్త్రములెల్లాఁ జదివినవారు లేరా
[7-261

జవ్వనపుఁ గాక
సతి కౌఁగిలొకటే జవ్వనపుఁ గాఁకరేచు
సుత కౌఁగి లొక వేరే సుఖమైతోఁచు
[6-163

జవ్వనపు ముక్కు-గొయ్య
నగుబాటుగని జన్వనపు ముక్కు-గొయ్య
యగునట్టి ముదిమి వాయఁగజేసి నన్ను
[వ. యో. వి. 2-1043

జాగంట

వుప్పటించి యాడకుండా వూరివారికెల్లాను
చవ్వుడు జాగంటవేసి చాటుదములేవయ్యా
[14-222

జాజరకాఁడు

అంకుం చేతులవట్టి మానవేల పెట్టిని
నంకెలేని కొయ్యకాఁడు జాజరకాఁడు
[13-134

జాజరకానికి నంకోచపడరాదు
మొగమోట దూతకుఁ దగవుకాదు
[నీతి. శ. 38

జాజరగు

కక్కసించేవు రతికి శదుఁదమకించే నేను
చక్కని యింతులమీఁద జాజికాయవలపు
[14-237

జాజరపంట

వలరాజ పంపువ వలపు విత్తిన పంట
చలువై పున్నమనాఁటి జాజరపంట
[11-47

జాజరలో వాఁడు

సంతలోని జాణవు జాజరలో వాఁడవు
సింత లేదు నాకు నీకు విన్నప మిదయ్యా
[13-209

జాజరాడు

అల్లదె పీ రమణి ఆయత్తమై వున్నది
దగ్గరి విన్నపాలకు తరుణి గాచుకుండగా
వొగ్గక వుంటివి తడవున్నదాఁకాను
[17–144

దగ్గరు

తలఁపులోపల నీవు దగ్గరితేనే చాలు
కలలోని కాపురముఁ గైపల్యమే
[10–128

తప్పక వొట్లువెట్టి దగ్గరి రమ్మనవేమే
వట్టి యాకతాయి చెప్పినద్దికి దగ్గరె నిదే
[15–242

దగ్గరుచు
మేరలో దగ్గరుతానె మెచ్చె నిన్నిటా నీకె
ఆరతి నీవెఱుఁగదు వధికుఁడవు
[17–101

దడి సుడులు
సరగున మంగళస్నాన మాడించి
తరుణికి జిలుగారు దడిసుడు లిచ్చి
[ప. యో. వి. 5–1570

దట్టమైన పుట్టు
పుట్టితేఁ దనపాలికిఁ బుట్టె నీ ప్రపంచము
దట్టమైన పుట్టెల్లఁ దనతోడిదే
[9–163

దట్టి కట్టుకొను
చెలియ మునుపు సింగారించుకొన్న
చెంగావిచీర యిది నీవు
తలఁకక నేఁడు దట్టిగట్టుకొంచె
దానికేమి దోసమా
[16–2–57

దప్పము చెడు
దప్పము చెడినవాని తరుణి కౌఁగిటఁ జేరి
ఆప్పటప్పటికి నుస్సురనినయట్టు
[5–143

దప్పికిఁ బన్నీరిచ్చు
తడఁబడే పెదవుల దప్పికిఁ బన్నీరిచ్చి
అడియాలాలెల్లాఁ దన్ను నడుగనేలే
[18–338

దప్పిదీరు
కప్పియట్టె కల్లలాడఁ గలిగిన నాలికె
దప్పిదీర శ్రీహరి దలఁచఁగ లేదా
[8–139

దప్పిదేరు
వ్రేఁకపుటారుపులేలె వెచ్చని మేనిది యేలె
తాఁకియుఁ దలఁచవదేలే దప్పిదేరవదేలె
[4–53

ఎప్పుడు వచ్చునోయంటా నెదురు
చూచీఁ బతికి
దప్పిదేరుమోముతోడ దాఁచలేదుప్రియము
[12–335

యిప్పుడు వచ్చితివి మాయింటికి నీవు
దప్పిదీరె నాపయి దయ దలఁచఁగవలదా
[18–281

దప్పులుదేరు
తప్పకాతని మోవినే దప్పులు దేరీఁగాక
యిప్పు డింత పన్నీరు ఇచ్చిరే నాకు
[18–242

దయాధర్మపువాఁడు
ధర్మపువారిలో నీదయాధర్మపువాఁడ
మర్మపువారిలో నీ మాయల మర్మము
వాఁడ [9–20

దరి దరి
దరిదరిఁగాకనే దగ్గరి కూడగఁబోతే
సరసమే విరసమో సకియలాల
[17–498

దరిచేర్చు
పురుషోత్తముఁడ నీవే పుణ్యము
గట్టుక నన్ను
దరిచేర్చి రక్షించి దయఁజూడఁగదవే
[8–121

నెఱవుగ శ్రీ వెంకటేశ్వర నీకే నే
శరణాగతి చొచ్చితిని
తటి దరిచేర్పఁగఁ గూడువెట్టఁగా
దైవము నీకే భారము
[9–84

దరిదాపు
దొరకె మాపాలికిఁ గందువ యర్థము
దరిదాపై యుండిన తత్వార్థము
[6–3

తక్కక మాయలోఁబడి దరిదాపులేని
నన్ను
వెక్కసార రక్షించక విడిచేవా నీవు
[8–70

దాసవర్గములకెల్లా దరిదాపు మీరె కాన
వాసికి నెక్కించరాదా వసుధలో మమ్మును
[8–267

దరిదాపు యితఁడేకా తగ వెనుక వేసుకో
విరవిరఁబాపాలు నావెంటఁ బడినాను
[9–128

దరియించు
ఎట్టు దరియించవచ్చును యిటువంటి
వెల్లఁ జూచి
బట్టబయ లీఁదించఁగా భ్రమసి నట్టయ్యాని
[13–238

దరిశనభక్తి
దరిశనభక్తిచేఁ దనరినవారికి
యిరవైనమోక్షము యెదిటిది
[9–106

దఱికొలుపు
దఱికొలిపెఁ దేఱి కనుఁగొనఁ
దఱుమఱయనఁ బెద్దఱాలు తలకొనెఁగృష్ణా
[శేష. ఱు. 80

దవ్వు చుట్టుతీకము
తలపోసి అదియును దవ్వు చుట్టుతీకమని
యిలఁదేరి మీఁదనేఁగీ నిందిరా విభుఁడు
[5–249

దవ్వు చేరువ
ఎవ్వరి భాగ్యం బెట్టున్నదో
దవ్వు చేరువకు తానే గురుతు
[6–43

దవ్వులు తిరుగు
దినకర సోమగ్రహణ కాలముల
తీర్థాచరణలు వేసిన ఫలములు
తనుఁదానె సిద్ధించును వూరకే
దవ్వులు దిరుగఁగ మఱియేలా
[7–2

దవ్వులే చేరువలగు
యివ్వల నప్పుడే వెంకటేశుం డిదె
నిన్నుఁ గూడె
దవ్వులే చేరువలాయె దక్కెఁగా నీ పనులు
[4–145

దవ్వువోవు
జీవములు దవ్వువోయ చీమలనుఁ
బుట్ట చొచ్చె
వేవేలయిన నిది విడువనయ్యా
[10–79

దళ్ళావితనము
వెల్లవిరినింత యాల వెనక ముందరిపాటు
దళ్ళావితనము మాని తలఁచుకో రాదా
[16–1–31

దళ్లుకొను
మురిపంబు నొయ్యారమును దళ్లుకొనఁగ
నొరయు ముద్దులాగురియుచునొక్కనాఁడు
[ప. యో. వి. 5–741

ధర్మపుణ్యం
నీవు ధర్మపుణ్యానకు నెలవై కూడితిగాక
దావతి నానలువెట్ట దగవున్నదా
[17–25

దా

దాకొని శ్రీవెంకటేశు దాసుఁడైన వానికిని
యేకముగఁ బంపు నేసు నేమి మాయో కాని
[10–134

దాకొనియాకెముందరతనగుఱుతెరుఁగించి
ఆకార మటు చూపె హనుమంతుఁడు
[10–155

దాఁగిలి ముచ్చిములాడు

దాఁగిలి ముచ్చిములాడే దాయగాఁడ
వైన నిన్ను
తోఁగి చూచెట్టు నీరతి దొమ్మికిలోనైతిరా
[13–10

దాఁగిలి ముచ్చిములు

చావులఁ బుట్టుగు లాడెడి సరి
దాఁగిలి ముచ్చిములా
భవపు టారంభంబుఁ బాలలీలగతులు.
[5–270

దాఁగిలి ముచ్చులాడు

అక్కఁడ దాఁగిలి ముచ్చులాడి దానిఁ
గన్ను మూసి
దక్కినామోదాని నాకుఁ దమ్ములమువెట్టేనే
[16–2–94

దాఁగిలి ముచ్చులు

తగు విభాండకునితో దాఁగిలి
ముచ్చలాడితి (వి:)
అగడుగా బండివిరిచాటలాడితి
[8–179

దాఁచబెట్టు

వెన్నుఁడ నిన్ను నిట్టె విడెము దెమ్మనేవు
యెన్ని దాచబెట్టితివి యేరా నీవు
[16–2–99

దాడి

కాలముపారేటిదాడి కాయముతూంట్లబొంత
అలరి శ్రీవెంకటేశ యది నీచేత
[11–102

దాడింబు

దాడింబపువ్వులవన్నె తళుకుఁ
బయ్యెద కొంగు
వేడుకతో వల్లెవాటు వేసి
[4–42

దాడిపోవు

చూడరో చూడరో నేఁడు సురలార
నరులార
దాడివోయి దనుజుల దండించి తావచ్చె
[9–223

దాతపు దైవము

శ్రీ తరుణీశ శ్రీవేంకటపతి నేవారతి
నిను నే భజియించెద
దాతపు దైవమవై నను గావుము
తలఁచెద మిదియె తత్వంబు
[11–155

దాదాత

దాదాత రోహిణీ నక్షత్రము గూడినరేయి
సాదించ లోకులకెల్లా జయంతి యాయను
[8–161

పొలఁతికి బాసయిచ్చి బొమ్మచారవై
వుండఁగ
చెలి వేరొకతెవచ్చి చేయివట్టీని
బలిమి యెవ్వరిదో పనులా దాదాత మోచె
నిలావు నూరివండీని నీమేని పులకలా
[14–66

దాపిరము

మూసి దాఁపిరము వేల మోవి నున్నవి
కెంపులా
[14–105

తగులనాడినవాఁడు దాఁపిరపు మాటలేకె
[13–74

చేసుకొన్నయట్టివాఁడుచెప్పినట్టినేసుగాఁక
మూసి దాఁపిరములేలె మొరగులేలె
[17–90

దాపుదండ

చావలపు గుణములే సరిఁజొచ్చేయేరులా
దాపుదండ చేకొని దాఁటలే రెవ్వరును
[6–56

సమరవిజయమైన శార్ఙ్గాది శరములా
తమితోడ మాకు దాపుదండై వుండుఁగాక
[6–101

నెలవైన సుఖమియ్య నీధ్యానమే చాలా
అల దాపుదండకు నీ యర్చనే చాలా
[7–248

దామెన
ఏమని వూరడించేవో యిఁక నీ చిత్తము కొద్ది
దామెన తిట్లతోడ తలవంచీ నదివో
[14-102

దామెన కట్టు
పామరపు టింద్రియాల బారిఁ దొసితివి నన్ను
దామెన కట్టుగాఁ గట్టి తత్వమా నీవు
[6-59

దామెన సంసారము
ఏమినేతుదైవమా యెన్నఁడుగరుణించేవో
దామెన సంసారములోఁ దట్టుపడీ మనసు
[6-105

దాయక పాయక
అయమందుకును హరిదానైయై
దాయక పాయక తగిలున్నాఁడు
[7-270

దప్పిదేర గూడితిమి దాయకపాయక మన
మెప్పుడు నిట్లానుండేడిచివో మూట
[13-205

దాయగాఁడు
దాఁగిలి ముచ్చిములాడే దాయగాఁడ వైన నిన్ను
[13-10

దాయగాండ్లు
దాయగాండ్లెవ్వరినైనా దప్పించుకొనేవారే
బాయిట నున్నా నీపాన్న శరణ్యుఁడవు
[7-72

దాయము
చాయలకె మాటలాడీ సన్నలకె పాటపాడీ
దాయముగా జూడరే సంతసపుఁ జూపు
[15-213

దాయికొను
దాయికొని రమణుఁడు దగ్గరఁ గూచుండితేనే
పాయక అవ్వలి మోమై పవ్వళించేవు
[13-24

దాయిదండ
నేయఁగలకర్మమెల్లానేని తొల్లి ఫలించెను
దాయిదండగల హరిదాసులకును
[8-256

తతి నెవ్వరికెవ్వరు దాయిదండయ్యేరయ్య
అతివ నీకుఁగాఁగ నాయఁగాక
[14-284

దాయిదండయి నా తమకము లివియె కా
నేయరాని వినయాలు నేయించెను
[18-52

దారకత్తిసాము
తరుణి కొనగోరనే దార కత్తిసాము నేనె
అరిది ముంజేయి కొర డందుకుఁ దోడు
[18-314

దారదప్పు
మేరతో శ్రీవెంకటేశ మీరె దయ జూడఁగాను
దారిదప్పకిట్టె మీ దాసుఁడనైతి
[8-283

దారదప్పి మగవాఁడు తనయిచ్చఁ దిరిగాడి
యీరసాన నేమనిన యెగ్గులునుఁ బట్టడు
[17-477

దారఁబెట్టు
తేనెదెచ్చి కత్తికి దారఁబెట్టి (న)
నానావిధముల నాఁకేరు
[11-2-4

దారాసుద్దపు మాఁటలు
దారాసుద్దపుమాఁటలు తాఁకనాఁటి మదనుని
నారసాలు నేయకు నారసింహుడా
[16-2-18

దారిదప్పు
నేరమెల్లా జీవునిది నేరుపెల్లా దేవునిది
దారిదప్పి విట్టివీఁగఁ దనకేల
[8-132

దాలు (శి) వేఁడు
వాలిన కొలుని వసమైనప్పుడు
దాలు (శి) వేఁడఁగాఁ దలఁచినా
[5-207

దావతి
జీవన్ముక్తుడనైతి శ్రీవెంక టేశ్వరుఁ జేరి
దావతులిన్నియు మాని తన్మయుఁడనైతి
[5-290

కాఁచించినట్టి కాఁపురములలో
నీవలావలయ్యే మేమొకో
దావతి సుఖమిల దారి దెలిసియు
నేవగించవే మేమొకో
[16-1-5

భావించి నీదాసులనె భజించు మంటివిగాక
దావతి లంపటాలలోఁ దడఁబడు మంటివా
[16-1-40

నీవు ధర్మపుణ్యానకు నెలవై కూడితి గాక
దావతి నానలువెట్టఁ దగవున్నదా ?
[17-25

నీ వేలివుంగరమిదె నేఁడు నాచేఁజిక్కినది
దావతి యిఁక నేఁటికిఁ దగువైతి నేను
[17-104

దావతి పాట్లు
దావతి పాట్లుమానె తరవు లుడిగెను మా
తోవ రాకుండితేఁ జాలు తొయ్యలి లాల
[17-334

దావతు
దావతుఱఁ దానుగన్నతల్లి గొడ్డనివల్కఁ
దేవతా నిందతుల దెలుపంగ వశమా
[16-1-58

దాసానుదాసి
దంటనై యాతని దాసానుదాసినై
వొంటినుండెదనేమి నొల్లనోయయ్య
[5-138

దాసోహము నొల్లరు
నీ ముద్రలూ నొల్లరు నీ దాసోహము
నొల్లరు
కామించి నీమీఁది భక్తి కడు నొల్లరు
[8-52

దాస్య గరుఁడడు
కనలి మనసనెడి యాకాసమున నున్నాకు
కనుఁగొనఁగ నీ దాస్య గరుడఁడే దిక్కఁ
[6-146

దాస్య బలవంతుఁడు
బలువులలో నీ దాస్య బలవంతుఁడ నేను
యెలమి మాకిఁక జూడనేమి గడమయ్యా
[9-20

ధా

ధావతి
భావించి చక్రమీతఁడు పట్టితే నసురలెల్ల
ధావతి తొడుతను పాతాళము వట్టిరి
[13-220

ది

దిందుపడ
దిందిపడూరకుండక దీపమెగసనద్దొచ్చి
ముందు నేనే నవ్వినది మోసము నావల్ల
[13-7

దిండుపైఁడి చీరకాళతెక్కఁలవాఁడు
కొండగద్దెమీఁదివాఁడు గొప్పకిరీటము
వాఁడు
దిండుపైఁడి చీరకాళతెక్కఁలవాఁడు
[7-274

దిందుపడు

యిందుకు నందుకుఁ బోసి రిహలోకమందు
వారు
దిందుపడని వళకు తీరుచవయ్యా
[9-41

కందువ శ్రీ వెంకటాద్రి ఘనవరము
లొసఁగె
దిందుపడ్డలోకులకు ద్రిష్టమిదేకాదా
[9-56

దిఁదుపడి దేవతల దేవునికి శరణు
అందిమిన్నునేల నేకమై నతనికి శరణు
[9-85

చెంది చేఁదుదిన్న నోరు చేఁదేయయి
వుండుఁగాక
దిందుపడి కొంతైనాఁ దియ్యనుండేనా
[10-186

జమళి నిద్దరూ నెంతపరులకుఁ బెనఁగేరు
తిమురనేఁటికి మీలో దిందుపడరాదా
[13-121

మందలోననున్న నేము మాపటంతఁగాని
రాము
దిందుపడీఁ గొంగువట్టి తియ్యకువయ్య
[17-273

దిక్కుదెస

దిక్కుదెసవై నాకు దేఖఁడవై యేలికవు
చొక్కి నామనసింత సోదించవలెనా
[6-59

దేవ నీయాధీనము దిక్కుదెస నాకు నీవే
దేవనేయకుండీనా రక్షించ నీకు భారము
[6-214

అక్కజతోఁజేసిన పుణ్యమే కట్టివేసునట
దిక్కుదెస యెవ్వరు యీ దేహిఁ
గరుణించను
[7-25

దిక్కుదెసయి స్వతంత్రుఁడయి తేరిన
ఆదిమూలమై
అక్కజపుమహిమల యాతనికే శరణు
[7-48

మనిపికావఁగ దిరుమణి లాంఛనమే చాలు
యెనసెను దిక్కుదెస యిఁకనేల వెదక
[7-248

దిక్కుదెసయగు

తెగనిమూయైయుండు దిక్కుదెసయై
యుండు
నగుతా మాపాలనుండి నటియించు బసిఁడీ
[5-283

దిక్కుమొక్కులు

దిక్కెవరు యీ తీదీపులలో
దిక్కుమొక్కులకు దేవుఁడెకాక
[11-3-15

దిక్కులవారు

మిక్కిలి నీవు మెచ్చఁగా మేనికి వెంగయై
తోఁచీ
దిక్కులవారు నవ్వేరంతేశాలయ్యా
[13-108

దిగవిడుచు

మహిమల నీవిది మరిదిగ విడువవు
వివారణజీవులు విడువఁగ గలరా
[7-162

దిగులుచొచ్చు

తెరలి దైత్యులగుండె దిగులుచొచ్చెనత్తరి
సిరులమించినయట్టి శ్రీజయంతినాఁడు
[8-258

దిగ్గుడుకు దిగ్గుడు

శ్రీ వెంకటేశ్వర నీ నేవే ధ్రువపదము
దేవతాంతరమెల్లా దిగ్గుడుకు దిగ్గుడు
[8-201

దిచ్చరి

దిచ్చరి చెంచువారికి దేవరకు మీపని
ముచ్చటలాడఁగ చన్నుమొనలునాఁటీవి
[14-194

పచ్చని మోవి చిగురువందిరివెల్దెమాటల
దిచ్చరి సిగ్గులా నింతి తెరగజ్జెను
[14–259

నిచ్చసిరులా విరులా నీకుఁ బాదపూజలాయె
దిచ్చరి నీయలాకింకాఁ దీరదాయనా
[15–106

దిచ్చరిమనసు
చంచలపుఁ గనుదోయి నతుల బారికిఁ
జిక్కి-
చంచలమందెను నా దిచ్చరిమనసు

దిచ్చరీఁడు
దిచ్చరీఁడై యిట్లు దిరువెంకటేశ్వరుండుఁ
నిచ్చనిచ్చలానుఁ గడుబెచ్చువెరిగీని
[4–62

దిట్టతనము
అట్టునేయదావె నిన్నాఅడిఁబెనఁగకున్న
దిట్టతనము నేరక దిగేవంటాను
[14–111

దిడువగు
ఆడరి వైరాగ్యధనమర్పించనోపెనా
దిడువై జితేంద్రియస్థిరుఁడాతఁడు
[7–218

దినకొత్తలు
కోపములై తేను కోటానుకోట్లు
దీపనములై తేను దినకొత్తలా
[11–11

దినదినకోరికలు
తీరెఁ దీరె అన్నములా దినదినకోరికలా
కోరఁబోతే యాసలెల్ల కోటానఁగోటి
[10–221

దినదినభోగాలు
యెనసితి వీలాగున యిచ్చే శ్రీవెంకటేశ
దినదినభోగాలఁ దీరవు నిరతులూ
[18–318

దినదినము
కాయముపై మోఁచిపెట్టిఁ గట్టివేసిన
సొమ్ములా
మాయలై దినదినము మమతరేఁచీని
[9–63

దినదినముదొబ్బు
మదినొక్కవేళఁ దనమూట దలపోతునే
కదిసి యొకవేళ దన్ను కలలోనఁ గందునే
పదపడలనె నొకవేళ యెదురునడకునేఁ
దనకు
తుదనిట్లు దినదినము దొబ్బుదునే నేను
[15–78

దినదినరుచి
దినదినరుచిగోరేటి దేహమా
ఘనమోహపాశాలఁ గట్టెఁగదె దేహమా
[5–241

దినదినరుచులు
దినదినరుచులివి దేహమువి
చెనకేటి కోరిక చిత్తముది
[10–81

బాలులకు వృద్ధులకు పాయపు వివేకులకు
తేలించే బంధములా దినరుచులా
[9–72

తనువు మోచితినంటా తరుణుల
పొందులంటా
దినదినరుచులంటాఁ దిరిగేము
[11–75

దినబాధ
మనసున నెప్పుడు మానదిది
దినబాధెటువలెఁ దీతీనో
[5–122

దినభోగాలు
తీరని నా జన్మమిది దినభోగాలకుఁజర
యీ రీతి విడిపించ నీక నెవ్వరో
[10–202

దినమత్తులు

ఘనసిద్ధగంధర్వులు కడగానలేరట
దినమత్తులయు మా తెలిఁటిది
[8-124

దినములు దొబ్బు

పనిగొంటే జవ్వనము బంగారువంటిదె పో
దినములు దొబ్బితే వన్నెదీసఁగాని
[14-59

తుంచరాదు నీమదము దొబ్బరావు
దినములు
[14-122

దినములె ఘనము

యిలయును జగమును యిదే యిదే
తెలిసిచూడఁగా దినములె ఘనము
[9-253

దినమొక్క వయసెక్క

దినమొక్క వయసెక్క దేహమాపారె
పెనుమదము గురిసే బెండుదేహమా
[5-241

దినలెక్కలు

దినలెక్కలూరుపులు తెచ్చితెచ్చి
వొప్పించఁగ
యెనలేని జన్మముల కెవ్వరు గురి
[11-6

దినవలపులు

కనుచూపులకొసరు గబ్బితనపుటుసురు
దినవలపులకునె త్తిన యసడు
[17-526

దినవేడుక

తనదాసునికొరకు ధరియించె నీమాసము
దినవేడుకఁ గదికి నారసింహుఁడు
[16-1-37

దినసంతలెక్క

కొనేవారుఁ దినేవారు కూడికూడి మూఁకలై
దినసంతలెక్కనిదే దేహులాల రారో
[8-170

దినసంసారము

దినసంసారమే మాకు దేవుఁడని కొలుచుక
వెనుకొని ఘనము క్తి వెదకేము
[8-174

దిబుకారనవ్వు

తొబుక కపిత్వాల దోషాలఁ బొరలితే
దిబుకారనవ్వఁడా దేవుఁడైనాను
[7-260

దిబ్బలువెట్టు

దిబ్బలువెట్టుచుఁ దేలినదిదివో
ఉబ్బునీటిపై నొకహంసా
[5-16

దిబ్బాలు దొడుకులు

కలసితి నేను శ్రీవెంకటపతినిపుడని
తొలుత నీచనుదిబ్బాలు దొడికేగాని
[13-181

దిబ్బెము

యింతలో నా పిరుఁదులు యిసుకదిబ్బె
లంటూ
రంతులుగాఁ గడునేల రాఁపునేనేరే
[15-210

దిమ్మరివిద్య

దేవరదానైన దిమ్మరివిద్యలతఁడు
యీ వేళ నాకోరిక యీడేర్చలేఁడా
[14-13

దిమ్మరిమాఁటు

నెమ్మొగమువాడెనంటా నిండుఁజెమచేడ
దంటా
దిమ్మరిమాటల నిన్నుఁ దిట్టవచ్చునా
[17-411

దిమ్మరిమాయ

పుట్టుమాలినబరుబోఁకిలి నన్నుఁ
దిట్టేవదేమోని దిమ్మరిమాయ
[11-3-41

దిమ్మరివాఁడు
నీయంత నీవే యెరిఁగి నిచ్చ నన్ను
గాతుగాక
మాయలతోఁ బొరలే దిమ్మరివాఁడ నేను
[7–258

దిమ్ముఁరేఁచు
తుమ్ముఁగానే లేచేవు తొయ్యలి యెప్పుతె
యైనా
దిమ్ముఁరేఁచి వాదుదీని తిట్టకుండీనా
[13–30

కమ్మరఁ గమ్మర నీతో కందువ నవ్వినన
వ్వు
దిమ్ముఁరేఁచి నీ గుణము తేలించకుండీనా
[15–200

దివెపంజులు
దీమసపుపారివార దివెపంజులు చేఁబట్టి
యేమరక మీలో మీరు యియ్యరోజవి
[10–116

దివ్వార్దుబ్రువ్వులకోవి
ఇసుముఁ గన్నపుఁగత్తి యెద దట్టిలోనఁ
బొసఁగిస దివ్వార్దుబ్రువ్వులకోవి
[ప. యో. వి. 6–770

దివ్వెత్తు ఫలము
ఏమియుఁ జేయఁగపద్దు యింతలోనె
మోషము
దీమపు విజ్ఞానమే దివ్వెత్తు ఫలము
[5–255

దివ్వెత్తుఁ బొద్దు
దివ్వెత్తుఁబొద్దుదాఁక తిరిగివచ్చియింటిలో
వువ్వియ్లారుచు నసురుసురై వున్నాఁడు
[14–189

దివ్వెన
నవ్వులనె నొకమాట నటనల నొకమాట
దివ్వెనల నొకమాట తిట్టేవేమే
[14–73

దిష్ట దిబ్బములు
పడఁతికి నీవు నమ్ముమని బాసలు
చేయుచు నున్నవేళ న
క్కడ నొకలేమ మీ నటన కాంక్షలఁ
జూడఁగ దిష్టదిబ్బముల్
[కృం. వృ. ప. శ. 86

దిష్టదైవము
దేవశిఖామణివి దిష్టదైవమవు నీవు
యీవల నీబంటు నాకు నెదురింక నేది
[9–129

దిష్టపు జన్మము
ఆవల నాకర్మమున కాచార్యుఁడే గురి
దేవ నీశరణు గురిదిష్టపు జన్మానకు
[10–224

దిష్టపు నాలిక
పరమపదమె గురిపట్టినవ్రతమునకు
తిరుమంత్రగురి దిష్టపు నాలికకు
[10-224

దిష్టపు మన్నన
తేటలఁ గతలుచెప్పి దిష్టపు మన్నన లిచ్చి
యీటునఁ గోపము దీర్చె నిదివో విభుఁడు
[17–500

దిష్టము
తెలిపితివి బుద్ధులు దిష్టముగాఁ గూడితివి
[14–277

గుంపెన శ్రీ వెంకటేశ గూడితిమయ్యా
నిన్ను
దింపక నా వురమున దిష్టము మోచితినే
[15–59

నేనేల తనునాడె నేఁడు గొత్తలా నాకు
తేనెగారె తనమోవికి దిష్టమున్నదనవే
[15–262

కలడుగా యిటువంటి గడుసరి భూమిమీద
తెలిసితి మిన్నాళ్ళకు దిష్టముగ వీనిని
[17–198

తుచనుదాఁచఁగరాదు తోడ దిష్టమైవుండఁగ
మదిమది యిచ్చైతి మగఁ డూరలేడూ
[17–258

దిష్టించి చూచు
తేరకొన నాపె నున్నది దిష్టించి చూచినది
కోరి సి చేయివేసిన గుణమయ్యా
[17–496

దిష్టించు
అగడుఁ దాపపు రవికినారనే రాహువడె
తెగి యందుమీఁద నది దిష్టించగలదా
[13–1

చూపులు సిపైనిలిపి సుద్దులు నేఁజెప్పఁగాను
తీపలేమి వెదకేవు దిష్టించి నన్ను
[14–183

చగురాకు నామోవి చిత్తజు నాడిదమట
తెగుఁజేసు సి వంత దిష్టించకురా
[15–86

దీ

దీకొను
దేవతల మొరాలించి దీకొంటి వింతపనికి
చేవ నభయము లిచ్చి చేయెత్తితివి
[7–127

వైకుంఠ మెరుఁగుదుమా వర్ణించి
యింతక తొల్లి
దీకొని శ్రీవెంకటాద్రిఁ దిరిగి కాక
[10–111

దీకొనుచుఁ జేసేరు దేవపూజాది యజ్ఞాలు
యేకాత్మవాదులాల యిటవా యీమాట
[10–269

దీనకులు
పెట్టించె ఆసలను పెడకొడమలఁ దన్ను
తిట్టించె నిజద్రవ్య దీనకులచేత
[5–127

దీపంబు లెత్తు
అలచోటి చెంచెతలకి శిరోమణుల
బలు పొదరిండ్ల దీపంబు లెత్తెదరు
[ప. యో. వి. 5–1840

దీపనము
వుడివోని దీపనమున కోరిచిననె మరికదా
జడివట్టి నా జిహ్వాచాపల్యము మానుటా
[16–1–4

దీపనాగ్ని
దీవనాగ్నితోఁ దిరిగేటి దేహము
పైపై విరతికిఁ బచ్చేది
[2–284

దీపమగు
దీపమైవ హరిభక్తి దెలిసి యింతటనైనఁ
గాపాడి వరమీవో కర్మమా
[11–37

దీపమిడు
కలయఁ జీకటియైతేఁగాని దీపమిడుకోఁడు
యిలనజ్ఞుఁడైనఁగాని యెరుక వెదకఁడు
[10–37

దీపమెత్తు
యిల నంధకారపు టింటిలో నొక
దీపమెత్తి మెఱసినట్టు
వొలసి శ్రీ వెంకటపతి శరణాగతి
వొకచే నాకు
[10–77

దీపాళిపండుగ
తివిరివేగుదాఁకా దీపాళిపండుగ నేనె
జవకట్టి నినుఁబాసి జాగరాలను
[17–184

దీమసము

కోమలాలు మీఁదమీఁద కోపగించినాఁజవి
దీమసానఁ బెదవుల దిట్టినాఁ జపి
[13-65

దీము

భూమికి దిక్కైనవారు పొడచూపికావవద్దా
దీముగా నిలువలేరు తెలిసేమంచేను
[8-115

దీము భోగములు

వెట్టిదెలిసి రోఁకలివెసఁ జుట్టుకొన్నట్టు
యిట్టి దీము భోగములు నెనసేము
[8-174

దీవెత్తు పొద్దు

యీరీతి నింత గలిగితె యింటికె నా
దోడితేవే
తీరవు మీముచ్చటలు దీవెత్తుఁ బొద్దాయెను
[17-190

దొ

దొంగల ధర్మాసనము

ధీరతఁజెడి తను జీవుఁడు తెలియఁగ
నేరకయుండిన
ధారుణిలోపల దొంగల ధర్మాసనమాయ
[11-3-6

దొండెము

తుతుమురె కోరికెల దొండెము
రేఁగఁగఁ జొచ్చె
జోత్తుల వెకగుఁబడి చూచేఁ బుట్టుగులు

దొండ్లు వొడుచు

చక్కిలాల కుండలెల్లా చలాన దొండ్లు
వొడిచి
దిక్కున దోఁటి కోలలఁ దీసేనమ్మ
[10-161

దొంతరకొండ

అగ్గమై శ్రీవెంకటేశుఁ డలమేలు
మంగఁ గూడె
తగ్గులేని మొత్తపు దొంతరకొండ వలెను
[10-55

దొంతర కొడుకు

పంతుకు యశోదకు నవ్వల నందగోపునికి
దొంతరకొడుకైనాఁడు తొల్లి పీరేపుణ్యులో
[7-275

దొంతినుండు

అంతట మాటలెయాడి హరిశరణనకుంఠె
దొంతినున్న భవములు తొలఁగునా వివేకికి
[10-196

దొంతిపెట్టిన కుండలు

ఇంతయు నీ మాయామయమేగతిఁ
దెలియఁగ వచ్చును
దొంతిబెట్టిన కుండలు తొడరినజన్నములు
[6-133

దొంతి విషయములు

దొంతి విషయములాల దొరలాల
చెంతమీఁదటి బుద్ధి చెప్పరో మాకు
[7-173

దొంతులకు ఉరుకు

సంతసాన నిన్నుఁ జూచి సరసమాడి
నంతలో
దొంతుల కురుకఁడుగా దొరకనిమనుఁడు
[15-7

దొంతులకు నెక్కు

అలమె శ్రీ వెంకటేశుఁ డంటిన మా
వొడఁబాటు
తొలుత మీ నవ్వులెల్లా దొంతులకు
నెక్కువా
[13-41

దొడ్డవిండి పండుగ

తూటి సీతపెండ్లి హరు దొడ్డ విండి
పండుగాయ
పాటిపాటి నమ్మ నేటువలె వచ్చు వీరిని
[6-8

దొడ్డివారు
కెలసి వెన్నారగించీ గోవిందుఁడు
తొలఁగ దోసేరు దొడ్డివారు
[8–162

దొడ్డు
కోటిపూజ లిల లేవా కుమతులు సేసేవి
పాటలప్రపన్నుని భక్తి దొడ్డుగాక
[9–123

దొడ్డు ఎంచు
తొరలిశ్రీవెంకటేశ దొడ్డుగొంచయెంచనేల
యిరవై లోకహితాన కేదైనా నేమి
[7–203

దొప్పఁదోఁగు
మంచికస్తూరి యుమ్మవి దొప్పఁదోఁగి
యించితంబైన కంఠాంబుజాతంబు
[ప. యో. ప. 333

దొబ్బు
వూరకే దినదినాల యుగాలు దొబ్బితిఁగాని
నేరిచి వివేకము నిలుపనైతి
[8–283

—దొబ్బుకొను
నిబ్బరమైలోకమెల్లా నిండుకవుందురువట
దొబ్బుకొంటాఁ దిరిగేము తోవల నిన్ను
[8–231

దొబ్బుఁ దెడ్లు
పాపపుణ్యములు రెండు పక్కనున్నచీలలు
తోపుల యన్నపానాలు దొబ్బుఁ దెడ్లు
[6–152

దొమ్మిచేయు
పంచేంద్రియములాల పంచభూతములాల
అంచెలఁ దొమ్మిసేయకురో మీరు
[9–208

దొమ్మిపూజ
దొరతనానకుఁ రాగా దొమ్మిపూజలాయెఁగా
[17–600

దొమ్మి పౌఁజు
చిడిముడి జంకింతము చెక్కులబ్బె
నొక్కుదుము
తొడసోఁకిన జీతాలఁ దొమ్మిపౌఁజువారము
[14–182

దొమ్మిసేయు
జలకమాడెటివేళ సంగడికి వచ్చేవు
తొలమంటే కాఁగిలించి దొమ్మిసేసేవు
[17–262

గుట్టుతోఁ గాఁగిలించఁగఁ గొప్పవీడె
నింతే కాక
తొట్టిన రతులలోన దొమ్మి సేయవచ్చెనా
[17–316

దొమ్ములఁ బెట్టు
చెల్లునంటా వచ్చి వచ్చి చెట్టవట్టేవు
తొల్లియునెందరినిట్టే దొమ్ములఁ బెట్టితివో
[12–29

దొమ్ముల మేయు
దొమ్ముల మేసువారికి దొడ్డవరి కేటిమాట
[14–194

దొమ్ములు
నమలెడి నా వాచవులకు నానావిధ
భక్షణములు
కమలిన దుర్గంధపు శాకమ్ములు
దొమ్ములును
[11–3–129

దొరకాలువ నెత్తురు
కాంచన దైత్యుఁడు దొరకాలువ
నెత్తురువార
చించెను గోళ్ళ నరసింహదేవుఁడు
[6–228

దొరకోలు
తొలఁగక నన్నుఁగూడి దొరకోలు
సేసుకొని
చెలఁగీ శ్రీ వెంకటాద్రి చిన్నబావగాడు
[17–355

దోఁగిపోవు

వున్నతి దోలఁగ వాని వొళ్ళెల్లా
దోఁగిపోయ
కన్నెలార యాకృష్ణుఁ గంటిరఁటరమ్మ
[6–165

దోఁటు

వేడుకనీమోవినా పె విందుగా మోవంటితివి
ఆడనీడా దోఁటిగా నేఁదండెగా మీ వలపు
[14–141

దోమటి

దొడ్డ మేఁకపాల గూడు దోమటి
దొడికినాఁడు
గడ్డు వయసగు బిడ్డ గన్నవాఁడు
[4–43

దోమటి నామతిలోనఁ దోడునీడవై యుండి
పామె పె సుఖములనే భ్రమయించ వలెనా
[6–59

యేమాయ నీపాదములిటు నేము పిసికితే
దోమటి నాపె కాలు దొక్కఁగఁ గాక
[13–9

తొడఁదొడ మోచిన మేలము
దోమటి వీడెపుఁ టుదుటులా
జడిగొను చూపుల నసుపులా సతికిని
నీ కమరె
[13–131

కామినికెమ్మోవికాంతి కట్టుకొనే చంద్రగావి
ఆముకొన్న మోహకళ లాభరణాలు
ధోమటిమాటలవిందు ధూపదీపనై వేద్యాలు
కామించినటువలె కలిగె వీ కిపుడు
[13–168

దొంతుల వెరిగి గొల్ల దోమటాయ వలపు
యెంతటిదాన నయ్యేనో యిందరిలో నేఁడు
[14–121

ప్రేమపు మోవితేనెలు పెదవిమీఁదనే
వుండు
చే ముట్టి వడ్డించఁబోతె చిరునవ్వులు
గామిడి శ్రీవెంకటేశ కలసితివిటు నన్ను
దోమటి దొడికేమంటే దొడ్డమాకు
[14–267

మటియేఁటి సుద్దులు మ మ్మేమడిగేవు నీవు
మెఱసి మీయిక్కవలు మించెను దోమ పె
[14–174

కూడిన నీ సతులనుఁ గూచుండఁ
బెట్టుకోఁగా
తోడులు నీడలు నొక్క దోమటాయను
[14–273

ప్రేమమునఁ బిలువఁగా బెట్టి వూఁకొంటిఁ
గాన
దోమటిఁ దడవకుంటె కొమ్మి నేతునా
[15–132

ఏమినేతు నీ సుద్దుల కేమందును
దోమటిఁ గొంగువట్టఁగ తొలఁగి పోరాదు
[15–271

చూమరలఁ జూడఁ జూడ జుట్టాల
వలనె వుండి
దోమటి పంచేంద్రియాలు దోడుగాక
పోయను
[16–1–6

దోమటి చెనకులనె దుండగాలు నేసేని
దీమనము తోప నన్నతి వెంగళప్పకు
[16–2–29

ఏమి దాఁతినే నీకు యిటు నాకె దక్కితివి
దోమటి నిందుకె పోసి తొత్తనైతి నేను
[17–2

యేమాడిన నాఁట దాని కెగ్గులేదు తప్పులేదు
నేమాన నూరకుండిన నేరమిలేదు
దోమటిగా జూచినాను దొరతనమై తోఁచు
వేమారు నవ్విన నవి వేడుకలై నిలుచు
[17-15

కామించి శ్రీ వెంకటేశ గక్కన గూడితి నన్ను
దోమటి దొడికించితే దూరను నే నాపెను
[17-68

నీ మేలులోనిదాన నీవు మన్నించేటిదాన
దోమటి నన్నియు నీ చేతుల నున్నవికను
[17-138

యేమనినే చెన్నుఁడూ యేకతాన నన్ననూ
దోమటి వావులు నాపై దొరలించీని
[17-162

కామించి నగవచ్చేవు కాఁగిటి బిగించేవు
యేమి ననినివారితో యేతులా నీకు
దోమటి దొడికితివి దొడ్డ చుట్టమువలెనె
నేమపు శ్రీవెంకటేశ నీవె నేనైతిరా
[17-223

తామరవేసె నతఁడు తట్టితివి చేత నీవు
దోమటి దొడికేవేళ దోసమా యేమి
[17-382

దోమటి కర్మాలు

దోమటికర్మాలు నేనితుదకెక్కివాఁడఁగాను
యేమిటికిఁ గాచెతివో యిది సోద్యమయ్యా
[8-181

దోమటి కుడుచు

శ్రీమంతుఁడ నీచేఁత దేహమిది
దోమటి గుడువక తోయఁగ వశమా
[9-119

దోమటి దొడికినట్టు

తొల్లియు రేపల్లె గోల్లదోమటి దొడికినట్టు
తల్లి అనసూయ పాలఁ దవిసినట్టు
[6-60

దోమటి దొడుకు

దొంతివెట్టిగొల్లెతలు దోమటిదొడుకఁగాను
బంతిచిక్కినట్టిమోవిపండునే దాఁచితినే
[14-79

దోమతెర

ఎన్నపాలు వినవలె వింతవింతలు
పన్నగపు దోమతెర పైకెత్తవేలయ్యా
[4-25

దోమతెరవేయించి తొంగిచూచే విందరికి
వోముచూ నీ వేసాల కోపునా ఆపె
[13-251

కామిని నీవురాఁగానె గక్కన లేచి నిలిచి
దోమతెరమాటు కేఁగి తొంగిచూచీని
[17-300

దోసకారి

యీసుద్దులకె నే నీ యింటికిరాను వెఱకు
దోసకారి చెలికత్తె తోడితెచ్చేఁగాని
[13-2

దోసాలు గట్టు

వావిగాదు నీకు నాకు వద్దువద్దు నీ
తోవ రా వెఱుతుమన్నా దోసాలుగట్టకురా
[4-137

దోసిలించు

తూలేటి నెరులతో దోసిలించి మొక్కఁగాను
[14-292

దోసిలొగ్గు

అసలనియెడివెట్టి యంగడివెంటాఁ దిప్పె
దోసిలొగ్గించె దైన్యము దొరలెదుట
[8-64

ద్వా

ద్వాపరమునాటి ముసలి

తగ నలవడఁజేరి తను జూచువారు
మొగి ద్వాపరమునాఁటి ముసలి వీఁడనఁగ
[వ. యో. వి. 7-298

ద్రి

ద్రిమ్మరి దిప్పకాయ
తలపోయ నీ తుమ్మెదలు గూడ గొట్లు
మలయమారుతము ద్రిమ్మరి దిప్పకాయ
[వ. యో. వి. 5–1388

ద్రిష్టి మంత్రము
ఘాతఁగరుణాకరుఁడై కరుణ దృష్టివాఁడే
మా తరతరము ద్రిష్టిమంత్రపు రక్ష
[10–54

దు

దుంకదూరు
ఏలవచ్చి యేలపోయీ నెందుండీ ప్రాణి
తోలితి తిలోనఁ జొచ్చి దుంకదూరనా
[5–202

దుత్త
ఆలదొడ్డివారము నే మంతేసి యెఱఁగము
పాలదుత్త దుత్తెఁడేసి పట్టవయ్య వలపు
[13–180

దుప్పటి
అప్పటిఁ బోదువుగాని అందాకా
విచ్చేయుమంటా
దుప్పటి కొంగువట్టేవు దొడ్డదానవే
[13–4

దుబ్బ
తోడనె వెన్నదుబ్బలు తోడుత నేలవచ్చిని
వేడుకకాఁడు శ్రీ వెంకటేశుఁడు
[13–134

గొల్లెతలమెఱఁగము గొప్ప జాణతనములు
చల్లదుబ్బ దుబ్బెఁడేసి చల్లేమువలపు
[13–180

దుమ్ము దూరుపెత్తు
ఇంతే మఱేమిలేదు యిందుమీఁదను
దొంతుల కర్మాలు దుమ్ము దూరుపెత్తుటా
[5–223

దుమ్ములు
దుమ్ములాగా సాల్వనిపై దొడ్డగాఁ
దోలిన తేరు
దొమ్మి రుక్మిణిపెండ్లికిఁ దోలినట్టి తేరు
[10–35

దురదుర
మరుని కార్ముకబాణము మహిమ
గడు నెఱుఁగించె
దురదురనఁ జేతులనె తుడిచేరు సతులు
[4–173

దువ్వటము
చివ్వనమై చెమరించి చిత్తడి చెమటతోడ
దువ్వటపుఁ బయ్యెదెల్లాఁ దొప్పఁదోగెను
[13–144

దూ

దూఁటి [ఔపవిభక్తికం]
పీఁటమీఁద గూచుండి ప్రియములు
చెప్పి చెప్పి
దూఁటి చన్నులు నొత్తెను తొలుతాతని
[14–140

దూతికె
కాతరాన నీ గుణాలు కడుఁగడు గొనరిని
దూతికెవలెనే మాట దొమ్మినేసీనో
[14–92

దూపిల్లు
దూపిలేవు నీచేఁతకు దొరలకుందాననంటూ
చావలాన నీ వాపెను సమ్మతింపించరాదా
[14–197

దూరిపాఱు
రూపువో సౌఖ్యంబుడిచి చేసినది పువ్వుఁ
దూపువో హృదయంబు దూకి పాటినది
[4–159

దూరి మాఁటలు
ఆడకు దూరిమాఁటలిఁక నాడకు
వత్తువుగాని వూరకే
[కృం. శ. 31

దూరుకెక్కు
దూరుకెక్కరి నీచేత తొల్లేగొల్లెతలెల్లా
యీతి విద్యలు నీకు నింకా నెన్ని గలవో
[18–226

దూరువేయు
నేరకుంఁ నరకము నేరిచితే స్వర్గమంటా
దూరువేసే లింతేకాక దోషమెవ్వరిదయ్యా
[5–234

దూఱుగా జెప్పు
అయ్య మీ పనులన్ని ఆగడాలాయె
తొయ్యలి నాతోన దూఱుగా జెప్పె
[ను. క. 416

దూఱుముట్టు
పాముతో నటుపొందు పాటింపఁగా రాదు
దుర్జనసంగతి దూఱుముట్టు
[నీ. శ. 36

దూఱులు వల్కు
దొరకొన్న యపుడె చెంతకు
దొరకొల్పాట మేలనంగ దూఱులవల్కున్
[రేఫ. 31

దూఱు లెక్కించు
దూఱులెక్కించెదో తోయజాక్షునకు
[ను. క. 625

దూవు
పీవుగుఱ్ఱముదోలఁగ నెలతచిక్కుదీయుచు
తావులమేడపైనుండి తప్పక చూచె
కావించి నీ సమక్షల్లో నల్లజల్లి
దూవిన నేరుపుల కెదురువలచెనయ్యా
[16–2–102

దూళికాళ్లు
చెడ్డచెడ్డ మనసుల చెంచువారము ఆల
దొడ్డివాఁడ పోపయ్య దూళికాళ్ళరాక
[12–58

దృ

దృష్టంబఱచే నుండు
అకటా దృష్టంబఱచే నుండఁగ
సకలము నుపదేశము లిఁక నేవి
[8–120

దృష్టించి చూచు
కష్టపు విధిగాక కడపట దీని
దృష్టించి చూచిన దృష్టి దాఁకెడిని
[ప. యో. వి. 4–1426

దృష్టి తీయించు
దృష్టి తీయింతుమే తెలివిరా నీకు
[ను. క. 775

దృష్టి దాఁకు
కష్టపు విధిగాక కడపట దీని
దృష్టించి చూచిన దృష్టి దాఁకెడిని
[ప. యో. వి. 4–1426

దె

దెత్తి

తత్తరించి తలఁచక దవ్వుపోయి పరులకు
దెత్తివై యేలనోళ్లు దెరచేవో మనసా
[8–196

దెత్తిగొను

నెత్తికన్ను మానినవాని పెండ్లికి
దెత్తిగొన్నయట్టి దేవుఁడు
[11–3–45

దెసలఁ దిరుగు

తిరువెంకటాచలాధిపుని మాయలచేత
దెసలఁ దిరిగినయట్టి కర్మమా

ఱారిదానులగువారి నాదరింతువు గాక
అంత నొప్పింతువా కర్మమా
[5–187

దెసల దేవుఁడు

పసులగాచేవాని బ్రహ్మ నుతించె నంచేను
దెసఁదేవుఁడే యని తెలియవద్దు
[5–328

దెసలు వెదకు

పసుర మడవిఁబడ్డ బసురము గలవాఁడు
దెసలు వెదకింటికిఁ దెచ్చుకొన్నట్టు
[9–148

దే

దేవకాంతరాలు

తప్పుఁదెరువుల దేవకాంతరాలు
దడవకు వోవోలు జీవుడు
[16–1–3

దేవపిండము

యిల దేవపిండమ వయ్యిన నీ యాటలయ్య
బలు సముద్రాల మీఁది పాటపరుపు
[15–9

దేవరలేని పూజ

వట్టిజోలితో నూరక దేవరలేని
పూజవంటిది
వొట్టుక ఫలములులేని వంటలకు
వొడిగట్టే యటువంటిది
[7–86

దేవాసనము

శ్రీ వెంకటేశుఁడు వాఁడె చేరి
యలమేలుమంగ
సావధానమున సరసములాడఁగ
దేవాసనం బెక్కి తేఁకువ నారగింపులు
వానివిరిఁ జేకొనీ వాఁడె వాడవాడలను
[17–304

దేవులమ్మ

దేవులమ్మ యిందిర మా దిక్కై
విన్నపించరాదా
శ్రీ వెంకటపతికి చిత్తమందను
[8–267

దేవులసాని

దండికోడనూడిగపుదాన నయ్యేనంచేనేల
చండిపోరి నీ దేవులసానిఁ జేసేవయ్యా
[17–504

దేవులు [దేవికి గౌరవసూచక బహువచనం]

దేవరవైతి విన్నిటా దేవులాయ నావెనీకు
[13–3

దేవుళ్లు [దేవికి బహువచనం]

నీవు నే నొక్కటిగాఁగ నిజము నిన్ను
జించితి
దేవుళ్ళు నీ కెందరు తెలుపవయ్యా
శ్రీవెంకటేశ నేను జిగి నలమేల్మంగను
తావుగాను రమించితి తగు వింతగలదా
[15–166

వదియారువేలు నూటయెనమండ్రు
దేవుళ్ళకు నన్నిరూపులై
వినోదించిన నెరజాణుండవని
[వై. వ. 40

దేశాంత్రులు
తగ నూటయిరువై యెనిమిది తిరువతుం
గల స్థానికులును చక్రవర్తి పీఠములును
అగణితంబైన దేశాంత్రులు మఠంబులును
నదికమై చెలువొందఁగాను
[5-130

దేహపుటూరు
దేవ నీ విచ్చినయట్టి దేహపుటూరిలోన
చేవమీరఁ గాఁపురము నేనేమయ్యా

దేహమెత్తికను
సరిమూఁడులోకములఁ జాటి నర్థము
గరిమ నీదేహమెత్తి కంటిమి మేమిదివో
[10-137

ధే

ధేయను
వాగియబిగువింత వదలి దాఁటించి
రాగేలు బిగియించి రవళి ధేయనుచు
[ప. యో. వి. 2-674

దాఁటించి ధేయని తరులు గావించి
యాటోపకోపంటు లడతఁ దోడ్తున
[ప. యో. వి. 3-1726

ధ్వ

ధ్వవపట్టము
శ్రీవెంకటేశుదాసులు చేసినదెల్లా సృష్టి
యేవంకా ధ్వవపట్టమే యిటు వారికి
[8-119

వై

వైలువారు
తలవంచే నిన్నుఁజూచి వైలువారే
నా చెమట
[14-128

యినుమడించెఁ జెమటల వేఁటికె
యింతిఁ రతిఁ
దీనివోని కళలెల్ల వైలువారెలా
[16-2-42

వైవారు
తలఁపు లీడేరెను తమకము వైవారెను
చలపట్టితే నింక చప్పఁగాదా [15-289
చిప్పిల నెలవులను చెలియట్టి నవ్వఁగాను
తప్పక చూచే వక్కడె వైవారుతా
[17-54

వైవిక మెరుగు
దీమసాన నీ దాసుల ద్రిష్టమెరుఁగుటగాని
యీమేర నీవైవిక మెరిఁగే వారెవ్వరు
[7-69

న

నంజువంటి పాము
నల్లని నాయూరు యిది నంజువంటిపామట
[15-86

నంటు
పీతోనె ఆనతీవయ నంటున సంతసించేను
చేతికి లోనైతి వింక జేరె నాకు మేలు
[17-115

నంటుచేయు
అంటి మేనుదాఁకించి ఆకుమడచి నీ కిచ్చి
నంటునేనె నీతోను నా యెదుటనె
[17-11

నంటు తమకము
జంటవై శ్రీవెంకటేశ సరినన్నుఁ గూడితివి
నంటుతమకము లింత నానవేతురా
[17-152

నచ్చికములేకుండు
కమ్మటి నీ భక్తియనే కామధాను
వున్నవారు
వుమ్మడి నచ్చికము లేకుందురయ్యా
[7-75

నచ్చు
మచ్చరము నాకుఁ చీరె మనసెల్ల
నొక్కటాయ
నచ్చులనాపె నీతో నవ్వఁగాను
[13-255

యిచ్చకమైయుండేవాఁడ వెగ్గులేల వచ్చేవు
నచ్చుల నే తిట్టినాను నవ్వవలెఁబో
[17-49

నటనలు సేయు
నవ్వి నవ్వి నీతో నటనలు సేసేనంచే
యెవ్వలనో జాజమాడే వేమిసేతును
[14-28

నట్టెటి వరద
నట్టేటివరదవలె నానాటి నీ మాయ
కొట్టుకపారఁగఁజొచ్చె కూడిన విజ్ఞానము
[8-32

నడ
వడియుఁ జెమటలతోడ వత్తివంటి
మోవితోడ
నడ మురిపెముతో(డ) నవ్వేవేమే
[13-42

నడగొండ
నానావర్ణములి నడగొండవలెను
దానవారి తేరదె తగ తిరువీధుల
[10-55

నడపు
నడపుల హంసలనయన చాతకములా
వడతి శ్రీవెంకటపతి పొదిగె
[14-7

గుంపెన మానడపు కొప్పు గడు నిడుపు
[15-114

నడిపీది పెసర
గడిరాజు బదుకాయ కడలేని మనసు
నడిపీది పెసరాయ నయమైన మనసు
[11-3-125

నడుమంతరాలు
నామమాత్రజీవులము నడుమంతరాల వచ్చి
నేము గర్తల మనుచు నిక్కేము గాక
[8-61

నడుమగు
ఉడివోని సంసారాన నున్నారము
నడుమాయ నవ్వులకు నా బ్రతుకు
[8-110

నడుమ రుచులు
నడుమ రుచులకే నాలుక అమ్ముడువోయ
యెడయేది నిన్ను నుతియించే అందుకును
[8-176

నడుముచొచ్చు చుట్టాలు
వుటిగినా గామాదు లొక్కొక్క-
వ్యాజానవచ్చి
సుడిసి నడుముచొచ్చు చుట్టాలవలె
[7-97

ననచు
యెనలేక శ్రీవెంకటేశ నన్నుగూడితివి
ననిచితి నిది నీకు నయమే కాదా
[17-197

ననుపుచేయు
చనవులెల్లి నెరపి సలిగెల బొరలుచు
ననుపు నీ కాపె వేసీ నా యెదుటనే
[17-11

ననుపులు నడుపు
పెనగక నాతో ప్రియములు చూపేవు
ననుపు విందుననె నడపేవా
[17-8

నన్ను దగ్గరకు వచ్చు
తగుమాటలేమి గల్లా దవ్వులఁ
జెప్పుదురు గాని
అగడయ్యా నీవు నన్ను నంత దగ్గరకుదా
[15-130

నమ్మిక
నవ్వునవ్వ వేళలేదా నమ్మికకు వేళలేదా
[14-169

నమ్మిక బొంకులు
[3-72

నమ్మినవారి నిధానము
నెట్టన నమ్మినవారి నిధానమై వున్నవాఁడు
పట్టపు శ్రీ వెంకటాద్రి పతియైన దేవుఁడు
[8-125

నయగారము
నయగారి నీ సుద్దులు నాకుఁ గొత్తలా
ప్రియములన్నియు దాఁచిపెట్టిఁచెట్టవయ్యా
[13-108

నయగారి
నయగారి మాటలెల్ల నమ్మితిఁగనక యిట్టే
భయము విడిచి నీతోఁ బలికే నేను
[14-126

నవ్వుల జాణతనాలు నయగారి వినయాలు
యెవ్వతె నేరిపెరా యేరా నీకు
[17-231

నయగారి మాటలు
నయగారి మాటలాడి నవ్వులు మాతో
నవ్వేది
నియతము నీకుఁ దొల్లె నేఁడు గొత్తలా
[15-253

నయగారి మాటలు నటన చూపులను
బ్రియము నయముల బెల్లించి పొంచి
[అ. మ. క. 3352

నరకమే కురియు
దరిచేరుటా లేదు తగులు లేదు నానాఁడు
నరకమే కురిసీని నా బ్రదుకు
[8-110

నరమిగొను
అరగునా దుర్భలున కరుదైన యన్నంబు
కురుచ బుద్దులను నరమి గొనుఁగాక
[5-145

నలఁకువ
ఇలదుర్గుణముల కీ జన్మంబున
నలఁకువ సేనెఁబో నా వ్రాత
[5-136

నలినలి సేయు
నలుగడఁ జూచి చూచి నరహరి మోవి
నలినలి సేతురా నరహరి
[13-229

నలిరేఁగు
పిలిచి యిప్పటివేనే ప్రియములు
చెప్పఁగాను
నలిరేఁగి మెచ్చేది నా భాగ్యము
[13-133

సొలసి సొలసి నిన్నుఁ జూచిన
యీ చెలిమావు
నలిరేఁగి నీ మఱిలో నాటకుండేనా
[15-200

నలుగుల పాఁతర
కాంతలు నవ్వుచునై నాఁ గన్నులఁ
జూచిన చూపు
పంతమున నలుగుల పాఁతర సుండి
[6-26

నలుదిక్కుల కడగను
కలయ నలుదిక్కుల కడఁగానఁగ రాదట
జలజాక్ష నీరూపు తలపోయగలనా
[7-28

నల్లతిండి
నల్లతిండేమరి మీఁద మరగితేరోఁతలౌ(?)
వుల్లమిచ్చే వెంకటేశు వొద్ది కిటువంటిది
[11-3-60

నల్లనిచేత
చెలఁబో తనకుఁ దెచ్చెడు నంత లేదె
నల్లనిచేఁత మానక పోయి తెపుడు
[ప. యౌ. వి. 6-518

నల్లువెద
వెట్టి విన్నపములాయ వేఁగుదాఁకా
మా కతలు
జట్టిగా మా విరహము వెదలాయను
[17-413

నల్లెటినాడు
పొదలుచు మృత్యువు పందివోలె
నల్లెటినాడఁగ
పదిలముగాఁ గింకరులును చొప్పుల
బర విడిచి
[5-201

నల్లేఁడంత నాలికె
నడుమనె నల్లేఁడంత నాలికెవాఁడ నింతే
వుడివోని సుద్దులెల్లా నుగ్గడించేను
[7-193

నవకము
తివిరి శ్రీవెంకటేశ తెరవేసి నిన్నుఁగూడె
నవకానఁ బట్టు మీ కొన్నది కోలువలపు
[13-71

నవరేత్రి
శ్రావణ బహుళాష్టమి నవరేత్రి కాడను
శ్రీవిభుఁడుదయించెఁ జెలులాల వినరె
[10-287

నవ్వులకైనా
నవ్వులకైనాను నా మాట మీరని నిన్ను
యెవ్వతెరా నిన్ను నింతగ జేసినది
[16-2-97

నవ్వులుచేయు...
ఎవ్వరికైనను యీ వ్రాఁత నను
నవ్వులు సేసెఁబో నా వ్రాఁత
[5-136

నస
కొసరే మా మాటలు కూరిములో తేటలా
నసలు నేఁడింపౌనా నాఁడే కాక
[17-154

నసచేయు
పసతో శ్రీ వెంకటవతి నన్ను నిటు గూడె
నసచేసి నాతోనె నవ్వినటా
[17-183

నా

నాకు నాకే.....
అన్నేసి నాకు నాకే అడుకోరాదు
యెన్నుకొమ్మీ నా మాట లితవైన యపుడు
[14-93

నాఁగువారు
చేఁగదేర గూడితివి శ్రీవెంకటేశ నేఁడు
నాఁగువార మీఁదమీఁద నవ్వవచ్చుగా
[14-254

చేఁగదేరఁగూడెనిన్ను శ్రీవెంకటేఁడు
డతఁడు
నాగువారె సరసాలు నవ్వకుండఁ గలవా
[15-170

నాఁగువార శ్రీ వెంకటనాథ నన్ను
గూడితివి
యేఁగివచ్చి యిచ్చెది మా యింట నుండ
వయ్యా
[16-2-23

యేఁగివచ్చి శ్రీవెంకటేశ నన్నుఁగూడితివి
నాఁగువారె వలపులు నమ్మి కియ్యవలెనా
[17-558

నాఁగేటిగీఁత
బాఁతిలేని దారవోత పాపము
చూడని చేఁత
నాఁతిమీఁది తలపోఁత నాఁగేటిగీఁత
[12-274

నాగవల్లి సోబనము
నంబుతోడి సరసాల నాగవల్లి సోబనాల
పెంటలైన సమరతి పెట్టినపేఁట
[15-199

[నాగవల్లి నిష్ఠూరం అన్నది ప్రసిద్ధమే. అన్నమయ్య కాలంలో నాగవల్లి నాడు సోబనమేగాని నిష్ఠూరం లేదా?]

నాగవెల్లి
పానుపుమీఁదికిఁ దీసె పాణిగ్రహణమున
నానారతులఁ జేసె నాగవెల్లి
[14-259

నాగవెల్లి కట్నాబు
చందకావులు వీకు సరిగట్ట నంపెనమ్మ
యిందు నాగవెల్లి కట్నా లింతలోనె
వచ్చెనా
[13-55

నాగేటి వేగిలి
రానికెక్కే ముసులకు రచ్చైన పొలము
పేసరక నాఁగేటి వేగిలైన పొలము
[10-52

నాఁటకపుది
యేఁటికయ్యా నీవు మాతో యేలాట,
లాదేవు
నాఁటకపుదానన నవ్వేదానఁ గాకా
[18-278

నాఁటకుఁడు
గాఁటపు కమలజుఁ గాంచిన యీ
నాఁటకుఁడే మా నమ్మిన విభుఁడు
[11-3-17

యేఁటికి బొంకేవు నాతో యెవ్వతెఁ
దెచ్చితి వోరి
నాఁటకుఁడ నా మనసు మన్నించరా
[17-217

నాటికి నాఁడే
ననిచిన వావులెల్ల నాటికి నాఁడే కాక
కొనవేసి మమ్మునేల కూరిమి గొసరేవు
[17-457

నాఁటకీఁడు
ననిచి శ్రీవెంకటేశ నాటకీఁడ వవుట నిన్ను
యెనసిన వేళనేమీ నెరగమైతిమిరా
[17-18

ఆసల శ్రీవెంకటేశ అలమేలుమంగ నేను
నాసరి నాకేఁ గూడితి నాటకీఁడా
[17-589

నాఁటెపుముద్ర
ధరణీశునాజ్ఞల తమదేశములందు
సిరుల నాఁటెపుముద్ర చెల్లీనట
[5-215

నాదించు
వేదాలకొడయడట వెన్నలదొంగవె నట
నాదించి విన్నవారికి నమ్మికా యిది
[17-415

నాదు దీయు
తెగరాఁచోట వాదుదీసి యెంత మాటాడిన
పగలేదు చనువులు బలిమె కాని
[15-223

నాదుపుట్టు
దట్టమై యీతని భేరిఁ దగనాదు వుట్టితేను
పుట్టి నుత్పాతాలు వైరిపురములందు
[8-92

నానుడి బాసలు
మానకురా యిటు మాటాడీని
నానుఁడి బాసలు నమ్మితిని
[18-57

నానుడిమాఁట
సరిగాఁడు వీఁ దనవలదు జగమున
రాజు వలసినది దేవులు
యిరవుగ నందరు లోకము లోపల
యిది నానుడిమాఁట
[7-64

నా భాగ్యము నీ చిత్తము
యెఱఁగను శ్రీవెంకటేశ్వర యెంతో
ఇఁక నాలోపలి దుర్గ(ర్గు?)ణములు
మెఱఁగు చొచ్చితిని నే విన్నాకు మరి
నా భాగ్యము నీ చిత్తము
[8-88

నాము

మోమునఁ గళలుముంచె మోవిపై
చేఁతలురఁగె
నాముతో శ్రీవెంకటేశ నన్నుఁగూడితి
[14–196

నాము మేయు

మింగుచుఁ గర్మపు నాము మేసిన సంసారికి
అంగడి కర్మమే బ్రహ్మమై తోఁచును
[9–78

నాముఁరేఁచు

రవ్వలై నవెన్నెలల రాఁసాయమోహము
నవ్వినవ్వి వానిచూపు నాముఁరేఁచేనే
[16–2–44

నాములెక్క-

యేమిటికే బిగువు యింకానా తగవు
మోముచూచి నవ్వితేనె మోపుగట్టేవా
నాములెక్కఁ బంతములు నావిసేయ
నీక నేల
కైమీకినందు కతనిఁ గాఁగిలించుకొనవే
[15–237

నాముఁవారఁ గల్లలాడు

నాముఁవారఁగల్లలాడి నాలికఁగొంతపాపము
గోమునఁబాపముమేనఁ గుప్పలాయనివిగో
[9–38

నాముఁవారు

నాముఁవార సెలవినె నవ్వులు లోలోనదాఁచి
[14–248

నాయఁడు

రొమ్మునఁ బూసగల వురుటు నాయఁడ
నంటావే
బమ్మరపోవుచు మాపై నొరగేవు
[14–194

నాయిటిగాలి

అంగన విరహవేళ నాయిటిగాలై వూర్పు
వెంగలితనాన నట్టి విసరఁజొచ్చె
[17–442

నాయిటివోవు

వేవేగ నాయిటివోతె విసరదు బెట్టుగాలి
[16–2–104

నారవలె నారటీలు

చీరినఁ దునుఁగక చేసిన దురితము
నారవలెనే కడు నారఁచేలి
[8–224

నారుకొను

వూరకే పరాకైనట్టుండును దేవుఁడు
నారుకొన మతిలోఁ దనపైనే చింత
[7–110

నారుకొన్న పంటలు నీ నైవేద్యాలుగాఁ
దలతు
నీరెల్లా నీ తీర్థమని నెమ్మిఁదలఁతు
[7–90

నారుకొనె సంపదలు నానారూపములై
తీరదేమిటా నీ చిక్కు దేవుఁడు వెట్టినది
[7–256

తగిలి శ్రీ వెంకటేశ తతినీకేఁ గూడితివి
నగవులు సెలవుల నారుకొనఁ జొచ్చెను
[13–139

నారుకొన్ననెన్నికంకణాలుదాఁగట్టుకొనినా
వూరివారి కేమిటికే వుప్పతించను
[13–152

నారువోసుండు

లావుగా నీప్రసాద తులసి నారువోసున్నది
వేవేలు పాతకాలెల్ల విదళించుమనుచు
[6–102

లావుగా నీ ప్రసాదతులసి నారువోసున్నది
వేవేలు పాతకాలెల్లా విదళించు మనచు
[8–285

నాలి

నవ్వులు నవ్వగరాదు నాలినూరకుండరాదు
యివ్వల నీతో సరసమెటుఁ బోరాదు
[17–404

నాలిక త్తె

నాలిక త్తెలు నీమాఁట నవ్వుదు రింతెకాని
వాలాయించి మంత్రముగా వ్రాయవచ్చును
[13–140

నాలిక త్తె దానిమాట నమ్మితివా సీవప్పుడె
మూలల ములిగేమేలు ముందరనె వున్నది
[18–62

నాలికాఁడు

నాలికాఁడు మొదలనే నవ్వులనె పొద్దువుచ్చి
యేలినప్పుదేవీఁ గాక యింతకోపఁగలనా
[14–49

నవ్వ నవ్వనోపనా నాలికాఁడు రమణుఁడు
[14–189

నాలికాఁడు శ్రీవెంకటనాథుడు నన్ను నిట్టె
వోలివెట్టకె కూడ నోయమ్మ వీఁడు
[16–2–6

నాలికూళలు

మాయలు నేర్చినవారు మహిమలోన
జాణలు
నా యాలు నడచేవారే నాలికూళలు
[17–86

నాలికేఁ గడచు

మేలు దెలుసుకొని మెచ్చెదమంచే
నాలికె గడచితే నరకములు
[8–137

నాలిక కొన నిలుచు

ఆదిగొని వెదకితే నాలిక కొన
వేదమై నిలిచినాఁడు వీఁడివో హరి
[8–57

నాలిఘోరములు

నానాజీవులావడే నాలి ఘోరములు చూచు
దీనికెంత వగతువో దేవనిచిత్తానను
[8–246

నాలిచేయు

ఏల వొడఁబరచేవు యింతలోనె నన్ను
నాలిసేని సీతోను నవ్వేదాననా
[17–65

నాలితోడ సన్నచేయు

తాలిమితో మీఁద మీఁద దరవయ్యాఁ
గర్మము
నాలితోడ సన్న నేనె నవ్వునవ్వి మర్మము
[9–168

నాలిమింటి విత్తు పెట్టు

గాలిముడియగఁగట్టి కలుగుడి గట్టుయోగి
నాలిమింటి ఎత్తువెట్టి నగు నొకయోగి
[6–125

నాలిసంసారము

నాలిసంసారము బ్రహ్మనాఁటనుండిఁ
జేసేఁగాని
మేలిమి మోక్షముతోవ మెలఁగఁగ నైతిని
[8–285

నాలిసేయు

నవ్వులు నవ్వనే పట్టె నాలిసేయనే పట్టె
ఇవ్వల నన్నుంగూడేది యెన్నఁడే తాను
[4–115

నాలి వెన్నెల

క్రొవ్వెల కావరె కోమలి మనము
నవ్వినట్ల నె యుండు నాలి వెన్నెలలు
[అ. మ. క. 4591

నాలిసేయు

నాములెక్కఁ బంతములు నాలిసేయకు
నీఁకనేల
కైమీరినందు కతనిఁ గాఁగిలించుకొనవే
[15–237

ఏల మాతోఁ జెల్లఁబెట్టే వెమ్మలా నీవు
నాలిసేయ కీఁక నవ్వు వచ్చి మాకు
[17–110

నాలుక కెక్కు-

పాలపొంగినటువలెఁ బాయము మోచితిమి
నాలుక కెక్కినవెల్లా నమలితిమి
[9–267

నాలుక కొనల నాను

నాలుక కొనలనె నానుచునున్నది
గాలపు నిజమును గల్ల యును
[9–105

నింగిమోచిన చేఁతలు
చెంగట మొఱఁగి కలసితివి వేంకటరాయ
నింగిమోచిన చేఁతలు నే నెఱంగనా
[12–26

నింగిమోయు
నిక్కిన కర్ణములు నింగిని మోచిన
బొమ్మలు
చక్కి శిరసుఁపై జారఁజూచిన తోఁక
[10–85

నించాఁ బెంచా
నేరమి నేరుపు నించాఁ బెంచా
నేరితినైనా నితఁడే
[11–2–12

నించు
నించేవు కాఁగిటను నిన్నుఁజూచినవ్వితేను
మంచముపైకిఁ దీసి తా మన్నించేవు
[14–41

నిండిన సంపదవలె....
నిండిన సంపదవలె నెలఁత నిన్నంటితేను
అండ నోరెత్తవేవైతి వదేమయ్యా
[15–23

నిండు కుండ
వేగినంతా నిన్ను నేల వేసరించగు
నీ గతి దవ్వకు చాలు నిండుకుండే నేను
[18–22

నిండు గర్వి
నీటున నే నూరకున్న నిండుగర్వి నేననేవు
యేఁటికిఁ గొసర నీ మే లిటువంటిదయ్యా
[18–14

నిండు జాగరము
బొంకుమల్లి పానుపుపై-నుండి నన్నుఁ
బాడి పాడి
నిండు జాగరము లింటిరా-వెంకటేశ
యెండలాయ వెన్నెలలురా
[13–223

నిండు నిధానము
అండనే శ్రీవెంకటేశు నలమేల్మంగనుఁ
గొల్చి
నిండునిధానములై నిల్చినారయ్యా
[7–32

నేర్చినవారికిం వలపు నిండు నిధానము
వేంకటేశ్వరా
[కృం. శ. 82

నిండుబండికిఁ జేటు
వేసఱకు వీదేల యనకుము విభువ
నిన్నింక శరణుచొచ్చితి
నీ సరెవ్వరులేరు వెదకిన నిండు
బండికిఁ జేటవేఁగా
[6–35

నిండు మేఘవర్ణుఁడు
మేకొని నీవే నిండు మేఘవర్ణుఁడవ గాన
నీకు మేఘపు పుష్పాలే పన్నీరు కాపు
[

నిండు దానాలు
నేనే స్వతంత్రుఁడ నంటా
నిండు దానాలెల్ల మాని
హీనయికఁజేయఁబోతే పొంచి యవినగవా
[8–74

నిండె నిండదను
నిండె నిండదనరాదు నిచ్చనిచ్చఁబ్రకృతికి
కొండవంటిహరిమాయ గురియైన లోకము
[10–193

నిండు నిధానము
దండితోడ నీ మాయదాఁటే యందు
కుపాయము
నిండు నిధానమైన నీపై భక్తే
[7–100

నెట్టనఁ దలఁచేవారి నిండు నిధానమవు
పట్టినవారి చేతి బంగారమవు
[9–219

నిందవాయు
అందుకు హరికథ యను తీర్థంబున
నిందవాసె నిఁక నిర్మలమైతి
[10–187

నిచ్చ కల్యాణాలు
వున్నతి శ్రీవెంకటాద్రినుండి లక్ష్మి
దేవి తోడ
వన్ని నిచ్చ కల్యాణాలఁ బరగినమ్మా
[8–193

ఇంతటి నీ నోము ఫలమేమి చెప్పేదా
కాంతరో యిదె నిచ్చకల్యాణము గాదా
[18–147

నిచ్చ కొత్త పంటలు
సకలధాన్యం నిచ్చ కొత్త పంటలై
రాసులవుచున్నవి
[వై. గీ. 12

నిచ్చకొత్తలు
నీరుబుగ్గతంటిది నిచ్చకొత్తలైనది
పోరచి పంచభూతాల పొరుగైనది
[9-60

యింటనింట శ్రీవెంకటేశ పంతమిచ్చి
నన్ను
నంటియంటి నిచ్చకొత్తలాయెఁబోనా
మనువు
[15–73

నిచ్చన
నిచ్చనలవంటివి నా నిండుఁగోరికలు నీకు
హెచ్చిన వలపు తలకెక్కఁజేసే యిందుకు
[17–414

నిచ్చనిచ్చ
చెచ్చెరవానులెక్కించ చెప్పినపనులు నేయ
నిచ్చనిచ్చ నాపెకు నీవు గలిగితివిగా
[17–530

నిచ్చపంట
యెన్నఁడుఁ గలఁగనట్టి హితుఁడవు నీవె
పన్నినచ్చెవుండె నిచ్చపంట నీవె
[16–1–46

నిచ్చ పండుగలు
నిచ్చ పండుగలుసేసె నీతోటి మాటలనె
[17–184

నిచ్చ పెండ్లికూతురు
నిచ్చ పెండ్లికూఁతురనై నేనె పీటై
యుండగ
నచ్చుల పి మోవితమ్మె నావంతు నేనేవు
[15–264

నిచ్చ పెండ్లి
కొచ్చి శ్రీ వెంకటేశుఁడ కూడితివి
అందుకేమి
నిచ్చఁ బెండ్లాయను లోనికి నేఁగరాదా
[14–165

నిచ్చ సంపదలు
నీ దేవియైన లక్ష్మి నిచ్చ సంపదలు నిండె
ఆదిమై శ్రీవెంకటేశ ఆకె నీవురాన నిండె
[9–127

నిచ్చళించు
బలిమిగూడఁగా నీవు పైకొంటి విపుడెకాక
తెలుసుకొందమనెంటే తేటపడేవా
నెలవై శ్రీవెంకటేశ నిచ్చళించ నెట్టువచ్చు
కులికెటి నీ వలపు కొలఁదే కాక
[17–140

నిజబాస
నెమ్మదిఁగూడినదాన నిజ బా సడుగనైతిని
[17–528

నిజమరి
అయ్యెడ నిజమరి అడ్డై వుండక
కయ్యానఁ దానేల కలఁగీనే
[15–254
ఆనలు నీ కేమిటికి నంత నిజమరివై తే
కేనాన నీవే బదికేవు గాక
[17–323

నిజము గల్లలు
నీ శరణాగతి యొక్కటి గలిగిన
నిజము గల్లలకు వెఱపేలా
ఆళల నీ వంతర్యామివి గన అందిన
దేహమె వైకుంఠము
[10–76

నిజము నిష్ఠూరము
నీలో నేమాటాడితే నిజము నిష్ఠూరము
నీ తెరిఁగి మాటలెల్ల నీ వాడనయ్యా
[14–85

నిటలపు వ్రాత
కటకటా యేమిటాను కడవరగానఁ డిదే
నిటలపువ్రాఁత యెట్టో నిజము దెలియదు
[8–79

నిట్టచరులు
సర్వదేవతలు మృగజాతులై చరించేకొండ
నిర్వహించి జలధులే నిట్టచరులైనకొండ
[9–182

నిట్టచూపు
నిద్దిరించు మంచేను నిట్టచూపు చూచీని
[17–361

నిట్టచూపు గుడ్లు
నిక్కిన కర్ణములతో నిట్టచూపు గుడ్లతో
మిక్కుటమైన పెద్ద మీసాలతోడ
[9–229

నిట్టతాడు
వెట్టగా రావణురొమ్ము విరుగఁ జేతనే గుద్ది
నిట్టతాడువంటిది వాఁడు నీ బంటు
[11–3–3

నిడిగూఁతలు
నిలువుఁ గాగతో నిడిఁగూఁతలతో
కొలకొలమని గోవిందుఁడు
[8–142

నిడుద మొక్కులు
అదరి శ్రీవెంకటేశ అన్నిటా గెలుతువు యీ
నిడుద మొక్కులు దొల్లె నేఁడు గొ తలా
[15–253

నిడుప పగ్గాలు
నిరతితో పట్టునూలి నిడుప పగ్గాలతోడ
యిరవై శ్రీపతి తేరు యేఁగీ వీధులను
[9–221

నిడుప మీసాలు
నిడుప మీసాలతోడ నిట్టూరుపులతోడ
మిడిగుడ్లతోఁ దెల్లని మేనితోడ
[7–44

నిడువుల గూడు
నచవుల హంసల నయన చాతకములు
పడఁతి శ్రీ వెంకటపతి పొదిగె
నిడువులఁ గూడుచు నిన్ను సోఁకించెనని
జడియకుమీ నీ చనవులె మెరసే
[14–7

నిడుసాగు
తరవులనే పెట్టీని తతిలేని యాసలవి
నిరతంపు జన్మములు నిడుసాగఁగా
[9–194

నిత్యకొ త్తలు
ఆతుమ దొల్లిటిదే అంతరాత్మ దొల్లిటిదే
నీతితో యీ దేహములే నిత్యకొ త్తలు
[8–104

నిద్దరమడలు
పెన్నవాఁడుకృష్ణుఁడు పెద్దవాఁడురాముఁడు
వన్నె నిద్దరమడఁవలె నున్నారు
[8–4

నిద్దిరించు
కద్దుగద్దు నీవల్ల కడమలేమీ లేవు
నిద్దురించు నీగుణము నిన్ననె పో వింటిని
[17–348

నిద్దిరించువాని చేతి నిమ్మపండు
నిద్దిరించువానిచేతి నిమ్మపంటివలెనే
చద్దికర్మములు తానే జారితే జారె
[5–256

నిదులు
నిదుల శేషాచలము నిక్కి పైపైఁ
బొడచూపె
యిదివో కొలువున్నాఁడు హృదయాంత
రాత్ముఁడు
[6–111

నిద్దురగంతెఁ బెట్టు
ఆద్దమురాతిరివోయ నమ్మలాలా అమ్మో
నిద్దురఁ గంటఁబెట్టదు నిన్నటినుండి
[12-32

నిద్దుర చిత్తము
వొద్దిక భూమెత్తిన యా యెద్దుకు
నే ముద్దుగాక
నిద్దురచిత్తముతోడి నీకు నే ముద్దా
[11-3-20

నిధి నిధానము
వంచుక శ్రీవెంకటేశ వారివారి బ్రదుకులు
నించి నీవేయైతివి నిధి నిధానమవై
[7-124

నీ నామమె మాకు నిధియు నిధానము
నీ నామమె యాత్మ నిధానంజనము
[11-130

నిద్రామందము
కరచరణాదులు గల చైతన్యము
గక్కున బానుపుపై నుండి
సరుగన సడలిన నిద్రామందము
సమకూడీ నరుల కటువలెనే
[11-22

నినుచు
ఐచ్చెనరూపులు పెక్కువడెచ్చుల వేసినట్లు
నిచ్చల నినుచున్నది నీ మాయ
[6-180

నిన్న నేఁటివారు
మున్నె నీ కొప్పగించితి ముంచిన
నా దేహమెల్ల
నిన్న నేఁటివారి మాటనే వినేనా
[17-445

నిన్న మొన్న
కాకలించ నిన్న మొన్న కాఁగిలించఁ
గలమా
[15-155

నిప్పు లేతైపారు
గోరపు వెన్నెల వెల్లిగొని మీఁద
మీఁద నిప్పు
లేతైపారఁగఁ జొచ్చెనెందు చొత్తమే
[4-16

నిప్పువంటి....
మనసార నీవె నిప్పువంటి బాస
మగువగు నిచ్చివచ్చితి
[16-2-106

నిబ్బరికము
తెఅవక చనుద్రోవఁ దివురిని బిడ్డఁ
బరికించి యింత నిబ్బరికంబు లేదు
[ప. యో. వి. 3-223

నిమిషమేఁడగు
భ్రమయించే విడ్డే పదిమూరులు
నిమిషమేడాయె నీచేత నాకు
[4-103

నిమ్మకుఁ బులుసు
కలదిగలట్టే కర్మఫలంబులు
నిలిపితిమా నేము నిమ్మకుఁ బులుసు
[5-275

నిమ్మపంటు గొనివేయు
రమ్మని చేరఁబిలిచీ రాకున్నాఁ దనచేతి
నిమ్మపంటఁ గొనివేసేనె నన్నును
[17-468

నిమ్మపంటఁ గొను
అమ్మరో పానుపుమీఁద నాకె నీవు
నున్నారంటా
నిమ్మపంటఁ గొని నేము నిన్ను
నేయవచ్చునా
[17-411

నిమ్మపంటు వేయు
ఏమ్మపంట వేయగాను నిశ్శ్రమముగా
వచ్చేనవి
నమ్మితిగా యాదవ నారాయణా
[16-2-22

ఉమ్మగిలుఁ జిత్తముతో నుడుకుతా
నుండే నన్ను
యెమ్మెలకుఁ జెనకేవు యేరా నీవు
తమ్ముమొగ్గ వాల్లకె తల్లడించేరా మేను
నిమ్మపంట వేసేవు నే నోపఁగలనా
[17–384

పువ్వులనే వేయఁగాను పూచి నిమ్మ
పంట వేసీ
[17–470

నిమ్మపండు అందుకొను
సమ్మతించననఁగను సందటీమాటాడరాదు
నిమ్మపండందుకొంచే నీవే నే నమ్మ
[14–135

నిరత పుణ్యాములు
ధరపైఁ దపసుల తపముల చెరచెను
నిరత పుణ్యాముల నీరు సేసె నదె
[10–36

నిరుహేతుక దయానిధి
నిరుహేతుక దయానిధివి నీవు
కరుణించు నీకు నొక్కటి విన్నపము
[6–106

నిఱిగొను
నిఱిగొనియె ననఁగ నిండుట
[రేఫ. 85

నిలగు
చలము నీకు గలిగితే సాదించవలెఁ గాక
నిలిగి ముసుగిడుచే నిష్ఠూరము గాదా
[17–195

నిలిచిన నిలువున
పిలిచినంబుల నడ్డపెట్టి యీ సొమ్ము
నిలిచిన నిలువున నేఁడు గైకొనుఁడు
[ప. యో. వి. 4–1220

నిలువ నీడ
మలసి యితఁ డొకఁడు వొడమఁగఁ
గదా యిందరికి
నిలువ నీడలు గలిగె నిధి నిధానములై
[11–3–50

నిలువక నిలువున
నిలువక నిలువున నీ మోహము
చూచి నేను
బలిమినేసి పెనఁగితేఁ బసురువేయదా
[15–31

నిలువుగన్నులు విల్లు
అలవడ నంగజం డరుదెంచి పొంచి
నిలువగన్నుల వెల్లి నెరినెక్కు ద్రోచి
[ప. యో. వి. 5–1364

నిలువుఁ గొలువు
వలపుల చెమటల వసంతము చల్లిని
నిలువు గొలువ్ములను నెయ్యము నించీని
[18–299

నిలువున బొంకు
కలదిగలట్టే మాకు కల్లలాడరాదు గాక
నిలువున బొంకు బొంక నీకుఁ జెల్లదా
[17–545

నిలువున నూరు పండు
చెలరేఁగే ముంజేతి చిలుకవో వలపు
నిలువున నూరువండేటి మొలకవో వలపు
[13–212

నిలువు నూరు
నీ రచనల నీవును నిలువు నూరు నిండు
[14–267

నిలువు నూరు వండు
నెలఁత నిన్నుఁ జూచితే నిలువు నూరు
వండేని
యెలమి నీ పుణ్యమిఁక నెంతనఁగ
వచ్చునే
[18–424

నిలువెంత నీఁచెంత
నిలువెంత నీఁచెంత నీ మాయ లివి భువి
బలిమిఁ దెలియువాఁడె పరతత్వ వేది
[11–68

నిలువెల్లఁ బులకించు
అలమోహనాంగి చేయంటుటవలన
నిలువెల్ల బులకింప నెనరామతింప
[ప. యో. వి. 4-692

నిలువెల్లాఁ జేఁదు
నిలువెల్లాఁజేదే నెరిఁ గొన్ని వృక్షములు
కలదెల్లఁ దీపే కమ్మరఁ గొన్ని
[9-261

నివురుగాయ
కులధనములతోఁ జిగురుఁగండె నీ మాయ
నిలువు నివురుగాయ (?) నీ మాయ
[9-58

నివ్వరి ముల్లంత
నిలువెల్లా నెంచుకొంటే నివ్వరి
ముల్లంతలేను
బలువుఁడ నీవైతే బ్రహ్మాంచము
[8-45

నిష్ఠూరపరుఁడు
పనిలేదు నిష్ఠూరపరుఁడు దానైవుండు
తనకుఁదానే కర్త తనమౌటఁ గాన
[5-49

నిష్ఠూరి
తలవయ్య మమ్మునేల తడవేనయ్య
నెలవైనే నిజమూడి నిష్ఠూరినింతే
[17-167

రవ్వగా నీవు ముద్దరాలవౌట యెఱఁగరు
నివ్వటిల్ల నాతనినే నిష్ఠూరి యనరా
[13-70

నిష్ఠూరులు
యిచ్చకమాడేటివారు యిన్నిటానితవరులు
నిచ్చ బుద్ధి చెప్పేవారె నిష్ఠూరులు
[17-86

నీ

నీతోడి వారమా నిను దూరేమా నీ
చేతిలోనివారము నీ చిత్తము నా భాగ్యము
[15-268

నీటముంచు పాలముంచు
నీటముంచు పాలముంచు నీ చిత్తమిఁకను
చాటితి నీ కృప గురి సంసారమునకు
[10-224

నీటమునిగి వేచుట
ఇలనేఁగ పటినని యీపూపుఁదేనె నీటను
నెలకొని నీవు మునిఁగి వేచేవా
[13-18

నీటిపై వ్రాఁత
లలనల జవ్వనాలు లక్ష్మీపూసక పురుషు
నెలకొని నేనే బత్తి నీటిపై వ్రాఁత
[7-34

నీటిపై వ్రాఁతలా నీరజాసమవ్రాత
లెఱఁగెనా తత్త్వంబు నింతలోన
[నీ. శ. 40

నీకు నీకె
నీకు నీకె తెలుసుకో నీ సుద్దులు
నాకుఁ బొద్దుసేసి నవ్వు నవ్వఁదగునా
[15-63

నీఁగు
నీఁగని నామములిదె నీవు చుట్టుకొనవేల
ఆఁగి నేనే పొట్టువోర లయ్యేఁగాని
[15-152

కాఁగిట నేనించగాను కన్నులు మూసు
కొనేవు
మాఁగఁబెట్టేవు వలపు మతిలో మేలే
సాఁగిన శ్రీవేంకటపతి నన్నుఁ గూడితివి
నీఁగనిరతులు నేఁడు నేరుచుకొంటివా
[17-360

నీ చిత్తము నా భాగ్యము
నీ కెటువలనె నటునేయ నీ చిత్తము
నా భాగ్యము
యేకసనైనా లక్ష్మీకాంతుఁడ యిదియెపో
నా విన్నపము [9-84

సీటిలోన బుగ్గ
సీటిలోన వొకబుగ్గ నిమిషములోనఁ బుట్టి
కోటిసేసి నట్లుండుఁ గొంతవడి
[7–126

సీటుగర్వాలు
యెన్నగ శ్రీవెంకటేశ యిందరినేలేవు నీవే
నిన్నే కొలిచుటగాక నిటు గర్వాలేల
[9–124

సీటుల మిత్తి
సీటుల మిత్తి వన్నెల వేఱువిత్తు
పాటించి చూడ రూపము పాలిమరి
[ప. యో. వి. 2–1093

సీడకన్ను యెండకన్ను
యిదె సీడకన్ను యెండకన్ను మతి
కదిసి నీయందే కలిగెనటా
[5–240

సీడ దిరుగని చింతాడు
బడిబడి నొసఁగుచు (నుఁ) బ్రాణచారులకు
కడిమి సీడ దిరుగని చింతాడు
[11–3–108

సీడమాను
మంతన మేమాడుదువు మాఁటిమాఁటికి
నాతోను
మంతుకెక్కిన సీడమానివంటివాఁడు
[14–78

సీడయపోలె వళమగు
సీడయపోలె నన్నిట వళం డగుచు
నాడుమన్నటువలె నాడుచునుండు
[ప. యో. వి. 3–876

సీడలేని యెండ
నిద్దురలో తెలివంటా సీడలోని యెండంటా
వుద్దువుద్దులై లేని వొద్దిక నున్నారము
[11–3–7

సీడలోపల యెండ
సీడలోపల యెండ నెలకొన్న బంధంబు
గోడపై సున్నంబు కొదలేని యొఱుక
[11–3–38

సీడవంటివాఁడు
యీడనే శ్రీవెంకటేశుఁ డిచ్చె నన్నుఁ
గాచెఁగా
సీడవంటివాఁడ నేను నేరుపింక నేదో
[9–65

సీడవెట్టు
దట్టపుఁ దమకపు మైదావానలానకు
నిట్టూరుపులె పో సీడవెట్టీని
[12–280

సీదెసఁ జుట్టమా
ఏదిర నాదుకంటసరి యిప్పుడు
నీ చెలిమేనఁ బెట్టితిన్
సీదెసఁ జుట్టమా యదియు నెట్టన
నీవలె నుండఁగానె పో
[శృం. శ. 90

నీరగు
మనసులో పాపబుద్ధి మరి యెంతదలఁచినా
నినుఁ దలఁచినంతనే నీరౌను
[9–88

నీరాటి రేవు
నీరాటి రేవుల బొంచీనమ్మా
నిక్కినిక్కి తానె చూచీనమ్మ
వేరులేక యెట్టు దగ్గు నుదుము
గోవింద కృష్ణరాయని
[16–2–111

నీరాడు వచ్చి ముంత చొచ్చు
వాడాలేదు పీడాలేదు వచ్చేవంటా నీరాకకు
తోడనే యెదురుచూచె తొలఁగ కిదే
యేడగా నాకు నిచ్చె యిచ్చకాలాదేవు నీ
రాడువచ్చి ముంతచొచ్చె రారాదలోనికి
[14–214

నీరార్చు
ధావతిఁ దలిదండ్రులు తమబిడ్డల
తనువులఁ బంకములంటినను
యే విధముల నీరార్చి పెంతురటు
యిన్నిట నీవేగతి నాకు
[9–103

సీరాళ్ళ గొంది
నెఱయ మించులతోడ సీరాళ్ళ గొంది
మెఱచెం దఱుక్కున మేఘుంబుల చెంత
[ప. యో. వి. 4–579

సీరుకొలఁది తామెర
సీరుకొలఁదితామెర నేరిచితేను వలపు
యీరీతి విన్నవించరే యింతులాల పతికీ
[18–228

సీరుచందమున నిలువన గరఁగు
నలినశరుండైన ననుఁ జూచెనేని
నిలువునఁ గరఁగడే సీరు చందమున
[ప. యో. వి. 4–410

సీరుచేయు
ధరపై దపసుల తపములు చెరిచెను
నిరతపుణ్యముల సీరు నేనెనదె
[10–36

సీరుబుగ్గ
సీరుబుగ్గవంటిది నిచ్చకొత్తలైనది
పోరచి పంచభూతాల పొరుగైనది
[9–60

సీరువంక తుంగ
కదిసి చేరూరితేను ఘనమై హర్షించు
వెద సీరువంక తుంగ విధమాయ మనసు
[11–122

కోరికలు మించినట్టి కొలని సకులచేత
సీరువంక తుంగైనవి నీ గుణాలు
[14–151

మేరమరినవ్వరాదు మెలఁతనుదూరరాదు
సీరువంక తుంగవలె నీ వున్నాఁడవు
[14–179

సీరువంక పొలము
నిండినట్టి మడుగుల సీరువంక పొలము
కొండలు మోఁచిన పెద్ద గొబ్బరపుఁ బొలము
[10–52

సీళ్లునమలు
సీళ్ళే నమలేవు నీ లోనె సన్నల
వేళ్ళే చూపేవు వెలుపలికి
[4–58

నీవు సీళ్లు నమలితే నిండెను వేసములు
యీవలఁ దలెత్తితేనె యింద్ర పదవులు మించె
[6–156

సు

సుగ్గాడు
పక్కన జరాసంధు బలమెల్ల సుగ్గాడి
నిక్కము మధురము నిల్పె నీచే గద
[9–145

సుగ్గు సూచంబగు
సుగ్గు సూచంబులై సుఱుమీలై జడిసి
కగ్గులేముగ్గులై కకపిక లగుచు
[అ. మ. క. 4217

సుగ్గునూచంబు
డిగ్గనంజొచ్చి యేడ్తెర వీరవరులు
సుగ్గునూచంబుగా సురుమాడఁ దలఁచి
[ప. యో. వి. 6–346

సుగ్గు సూచము సేయు
ఎగసి రాక్షసబలం బిట్టట్టుగాగ
నొగల కేతువు సుగ్గుసూచంబు నేసి
[ఉ. క. 957

సుడుగులు దప్పినాను నోము ఫలము చప్పరు
అడిగిరావె విభు డందు కేమనీనో
యెడయని బాస నీ కిచ్చినాఁడు
సుడుగులు దప్పినాను నోము ఫలము దప్పరు
కడవి యింతటినైన దగ్గరి రమ్మనవే
[15–22

నుద్దము
నెట్టన నుద్దాలమెట్టెనిలాచుండి తమకము
మెట్టుక నెరపీఁగాని మీఁదుకిం దెరఁగదే
[17–240

నున్నని నుద్దులు
పేరు నారాయణుఁడవు బెంబాడిచేతలు నీవి
నోరు మూసుకొన్నఁ బోదు నున్నని
నీ నుద్దులు
[6–162

నున్నని మాటలు
అన్నియుఁ జదివితిఁగా అహా నేను
నున్నని మాటల నోరు నుడిగెదదేదో
[9–65

నుయ్యో కొండో
నిక్కము నాతనికింక నేనేలె నీవు
నొక్కుకువే నా చెక్కు నుయ్యో కొండో
[12–340

నుఱుపు
నుటిపిరి పాపములన్నియు నుగ్గుగ
నిటు తూర్పెత్తిరి
వెఱవము వెఱవము శర్మపు విధులిఁక
మాకేలా [9–79

నులిపచ్చి పయ్యెదకొంగు
పనుపడ నులిపచ్చి వయ్యెద కొంగు
మొనల నానిన కుచముల నొప్పుదాని
[ప. యౌ. వి. 4–633

నులివెచ్చ నూర్చు
నులివెచ్చనూర్చి కన్నులకెంపు నెఱయఁ
దలఁపున నెలకొన్న తాల్మిచో విడిచి
[ప. యౌ. వి. 529

నులివెచ్చమాటలు
నులివెచ్చమాటల నొవ్వనామనముసోఁకఁ
బలికేవదేర బట్టబాయిటను [4–96

నులివేఁడి
బలుపైన పొట్టమీఁది పాల చాఱులతోడ
నులివేఁడి వెన్నదిన్న నోరితోడ
[4–1

నూ

నూఁగురులు
నున్నని గోరుదీసి నూఁగురుల కొప్ప దీసి
యిన్నినే రట్టు నేసితే నేమినేసేవే
[14–73

నూఁటికి నెలవు
నూఁటికి నెలవు గాఁగ నూలిపోఁగే
యందురు
యేఁటికి మాఁటలెల్లా నిందులోనే వున్నవి
[17–435

నూరార్చు
ఓర్చి ప్రియంబు వల్కఁటకు నొద్దిక
తోడఁ గరంగిమాట నూ
రార్చి పెనంగు నవ్విభుని నక్కున
జేర్తురు గారవంబునన్
[శృం. శ. 82

నూరిపోయు
పామరులఁ దనమీఁది పాటలెల్లాఁ
బాడుమంటా
భూమికెల్లా నోర నూరి పోసినవాఁడు
[11–3–55

నూరునిండు
నోవితోడఁ గంసునికి నూరునిండెఁ
జూడఁగానె
చేవలు మీరినయట్టి శ్రీజయంతినాఁడు
[8–258

నూరు పండు
బలిమి యెవ్వరిదో పనులు దాదత మోచె
నిలువు నూరువండీని నీమేని పులకలు
[14–66

నూరు వండు
నిలువు నూరు వండేని (?) నిచ్చలు
నీ దేహమైతే
వొలసీ దుఃఖములకు నోరువలేదు
[8–248

నూరూఁ బండు
వెలయ నాతఁడె నిన్ను వెల్లివిరిగాఁ గూడె
నిలువు నూరూఁబండె నీకేలె వెరపూ
[17–335

నూరేండ్ల బ్రతుకు
వరగ నూరేండ్ల బ్రతుకునకే కా
ధర నన్నియును గూర్చి దాఁచుకొనేది
[9–271

నూఱు బండు
మీఱు జవ్వనము క్రొమ్మిసిమితో నిల్పి
నూఱుబండెడిని గన్నులఁ దన్నుఁజూడ
[ప. యో. వి. 4–406

నె

నెంజరివి
వాలుకరెప్పలువంచి వడిఁదప్పక చూచేవు.
వోలినిందాఁక నేడనుంటివంచేను
తాలిమి లేనప్పటిని తగఁ గసరుకోనేవు
యేలని నెంజిరివింక నెంతటాఁ దీరదురా
[17–345

నెక్కొను
చెక్కులఁ జెమటవుట్టి చింతతోడసిగ్గులను
నెక్కొని రానికోపాన నిట్టూర్పు వుట్టె
[14–15

నెటికలుదీయు
సిగ్గులు వడుతా నీ చేతి నెటికలు దీసె
అగ్గమై నీ లోని యాయాలు ముట్టెనా
[18–359

నెటుకలు విఱచు
నివురుచు సొగసుగా నెటుకలు విఱచి
పవరగాఁజే పరుసన మించకుండ
[ప. యో. వి. 3–1216

నెత్తి మాసారు
నెత్తిమాసారని నెత్తురుకందు
తిత్తటీ నను నాజి నీల్గింత మనుచు
[అ. మ. క. 3085

నెత్తిమీఁది చిచ్చు
మిత్తివలెఁ జెల్లరేఁగి మీఁదఁ
గానే యెండకంటే
నెత్తిమీఁది చిచ్చుగదా నీడలోని యెండ
[12–198

నెత్తురు గుండాలు
పైపై నితఁ డడుగిడ పాతాళానఁ
గుంగుదురు
కోపించినంత నెత్తురుగుండాల పాలౌదురు
[8–186

నెత్తురు నీరు
వాలి నెత్తురునీటను వాఁడి పదనిచ్చినమ్ము
కూలిచె నొక్కమాటునఁ గుంభకర్ణుని
[8–133

నెత్రు పట్టము
ఆసవడి వరదాన మడిగిన పొలము
బొసలతోఁ గడునెత్రు వట్టమైన పొలము
[10–52

నెవ్వున చేయు
యిప్పుడే శ్రీవెంకటేశ యిటు
నిన్నుఁ గొలువఁగా
నెవ్వున నేఁ జేసినట్టి నేరములెల్లా నడఁగె
[6–61

నెప్పు
తప్పక చూచినవాఁడు తలవంచుకొనవేవే
నెప్పుదాఁక గురువేసి నేఁ గాననీనా
[14–2

అప్పటి నన్నె కొపరీనది వో ఆపె
నెప్పున నన్నిపనులు నీకె తెలుసును
[15–223

నెవ్వున దాఁచగనేల నిన్నుఁ బాయలేనంటి
యివ్వుడిచ్చె విచ్చేసితి వియ్యకోలా నీకు
[17–115

నెవ్వున నీ మహిమకు నేనె తారుకాణ
చెప్పెనేల నీకవేరె చేసి చూపఁగాను
[7–116

కప్పురపు బాగాలు కట్టివేసితి నీపై
నెవ్వున నందుకొంటివి నిచ్చెనెక్కఁ నీవూ
[17–137

నెమరువెట్టు
నీరాని నెమ్మది నెమరు వెట్టుచును
జేరువ గుమురుగాఁజేరి ధేనువులు
[అ. మ. క. 3210

నెమలి చుంగులు
నెలఁతల కనుదిష్టి నెమలి చుంగులై
యుంచె
వలఁబెట్టి చలపట్టు వద్దనవే
[15–97

నెమలి నడపు
నెమలి చుంగులవాఁడ నిలునిలురా ఆ
నెమలి నడపులెల్లా నీకు లేదటే
[15–108

నెమ్మెలు ఆఁడు
నీవే జాణవైతే నిన్ను మెచ్చేరు
ఆవల నెమ్మె లూరక ఆడుకోకుపే
[13–125

నెయ్యము దియ్యము
తన భక్తవరుఁ బరాంతకుఁ గేలఁజూపి
యనియె నెయ్యమునుదియ్యమును రెట్టింప
[ప. యో. వి. 7–18

నెరజాణఁడు
చూచిన మోహపుఁ జూపులఁ
జురుచూడ్ల కెడమియ్యని
రాచటీకపు నెరజాణఁడు రసికుం
డాతఁడెపో
[5–132

నెరపరికలు
పొరపొచ్చెమెట్లుండు పొలయలుక
లెట్లుండు
నెరపరికలెట్లుండు నెఱుకలెట్లుండు
[4–27

నెరవాది
ఇయ్యకొంటిగానీవే యిందుకేమి
నెయ్యపు మాటలకెల్లా నెరవాది తాను
[13–72

నెరవాదితనము
పైకొని కొంగువట్టితే బలిమి నుసురనేవు
నీకు నీకే తెలుసునే నెరవాదితనము
[15–2

నెరసులెంచు
నిర్మితము నీదింతే నెరసు లెంచఁగనేల
ధర్మమందు నింక గజదంత పరీక్షేఁటికే
[5–322

నెరివిరి
నిదురమోముతో నెరివిరి గుండఁగ
గుదిగొనిఁ బైకొనఁ దగవా
[17–156

నెఱజాణఁడు
అంగనలాల మనచే నాడించుకొనెఁగాని
సంగతెఱిఁగిన నెఱజాణఁ డితఁడే
[5–279

నెఱమంటుల పిల్లలు కత్తి
మానిసిదిండ్లమొత్తు నెఱమంటుల
పిల్లలకత్తి వేల్పు పెన్
బోనపుముద్ద నిద్దముల పొల్పు
దొలంకెడు సంకుఁ గలు
[లో. 16

నెఱిగుజ్జు మెడ
నిడువెడఁదగు వెన్ను నెఱిగుజ్జు
మెడయుఁ
గడుదొడ్డ పిఱుఁదు చక్కనిముద్దు నడలు
[ప. యో. వి. 2–539

నెలకట్టు

నిగనిగం దళుకొత్తు నెలకట్టు క్రింద
జిగివిభూతి ద్వియచిత్రితంబగుచు
[ప. యౌ. వి. 269

నెలవరి

వాసుదేవ నీవు నెలవరివి మగుడనేల
యీసరి నీవద్ద నుండే యె(నెఁ)ట్టినఁ
జేయవయ్యా
[10–143

నెలవుకొను

యీతల శ్రీ వెంకటాద్రి విటు విజనగరాన
నీతితో నెలవుకొని నెగడితివి
[10–274

నెవ్వదీరు

నెవ్వదీర నిదె నిను విశ్వరూపుఁ
డెవ్వల నని శ్రుతు లెంచీఁగాక
[11–123

నెళనెళన విరచు

నెళనెళన విరిచె నిక్కి వాని యెముకలు
పెళపెళనారిచి పెచ్చుపెరిగె హరి
[11–218

నే

నేమస్తుఁడు

యిట్టి వదిలితేను యెందైనాఁబారు మనసు
కట్టుకనేమస్తుఁడైతే కైవసమై యుండును
[
చెంతల నేఁబిలిచితే చేరి వూరకున్నాఁడవు
పంతముదప్పేనా పలికితేను
యింతలో నేమస్తునిగా నెవ్వతె సేసెనో
నిన్ను
నంతోసించేగాని ఆ సతిఁ జూవరాదా
[13–104

నేరాలెంచు

నిర్మించి శ్రీవెంకటేశ నేరాలు నన్ను
నెంచుట
ధర్మము దలఁచి నీవే దయఁజూడవే
[8–177

నేల దలకిందు చేయు

మూల నిధానముగని ముందుగానఁ
దొకయోగి
నేల దలకించునేసి నిక్కు నొకయోగి
[6–125

నేల మిన్ను నొకటగు

నేల మిన్ను నొకటై నిలుచున్నరూపుతోడ
పాలువడి మెరసీని ప్రత్యక్షదైవము
[11–64

నేర్తము సేయు

ననిచి నేరమా నా నేరమింతే కాక
నిను దొరవని నమ్మి నేర్తము నేసినది
[16–2–69

నొ

నొచ్చమను

అన్నిటా నేనే మతి యప్పటిమాటేయంచు
సన్నల నన్నందుకు నొచ్చమని దూరకుమీ
[6–177

నొప్పులు సేయు

పొడపుఁ జందురుఁడు నొప్పులు
సేయు విరహాలను
పెడమొకము చేసి నొప్పించేవు
[4–111

నొసలివ్రాత

మొగి సురలకు మేలు ముంచి
దైత్యులకుఁ గీడు
తగిలి నొసలివ్రాఁత తప్పదిది తొల్లి
[10–5

నోటి చదువు
ఆదికాలపు వైష్ణవులందరి నోటిచదువు
గాదిలి నారాయణాష్టాక్షర మిదియే
[10-33

నోటి విన్నపములు
కోటులైన వేదములు కోనాడీ
సిన్నందులోన
నోటి విన్నపము లొక్క- నువ్వుగింజంతె
[8-42

నోరఁ జిక్కించి నుడుగు
జిగి నీనామము నోరఁ జిక్కించి
నుడిగేదేమి
మగుడి శబ్దాక్షర మంత్రరూపుఁడవు
[7-222

నోరార గన్నుల విను
యీడుగాని చెలినన్ను నేమేమో ఆడఁగాను
వేడుక నోరార గన్నుల వినేవు నీవు
[17-409

నోరు నిండా నుతియించు
ఆరసి పెద్దలనన్ని నడుగుచుండఁగవలె
నోరునిండా నుతియించవలెను
[8-228

నోరు మూసుక మొక్కు-
ఊరకే మూసుక వొంటి నీకు
మొక్కే-మయ్యా
చేరి నారాయణ నీవు చేసినట్టు సేయవే
[10-230

నోరుబారు
కెరలి తరువఁగ నరుదుమీఱఁగ
సురల దొరలకు నోరులూరఁగ
[శీ. 3

నోరూరు
నొక్కుచు మోవియ్యగానె నో రూరెను
[14-159

నోళ్లు దెరచు
యీకడ నచ్యుత మరఁగు చొచ్చితిమి
యెన్నటికిని నాశములేదు
యేకొఱఁతనియిఁక నాసపడుచు
నే మెవ్వరికి నోళ్లు దెరచెదము
[9-82

ప

పంగించి చెప్పు
కొంగువట్టి తీసితేనె గొబ్బున లోనౌదువు
పంగించి చెప్ప నీ కొక్క-పాటి వున్నదా
[15-175

పంగించు
జూటుఁదనాలవాఁడవు సుగ్రీవ నారసింహా
పాటించి నిన్ను నేము పంగించే వారమా
[10-164

యెంగిలి మోవితోడ నేమి మాటలాడినాను
వంగించె యెంతైనా నంటు
పాయదంటాఁ జుమ్మీ
[14-249

ఏల వేగిరించేవు యిట్టె నిన్నుఁబంగించి
మేలిమి చేఁతలాచూపి మెప్పించెఁ జుమ్మీ
[15-253

చెలిమి నీతో నింకాఁ జేయవచ్చితేఁ గనక
పలుమారు నీ వప్పుడు వంగించరాదా
[17-234

అనుక శ్రీ వెంకటేశుఁ డలమేలు మంగఁ
గూడె
పానిపట్టి యింతలోనె పంగితమిపుడు
[17-301

నిన్ను నేఁగూడినరతి నేరుచునా యెవ్వతైన
పన్ని నిన్ను నేనిచ్చి పంగించఁగాక
[17-368

పంగు
అంగన విరహావేళ నాయిటిగాలై వూర్పు
వెంగలితనాన నట్టి విసరఁజొచ్చె
పొంగుచుఁ దూరు పత్తంగఁ
బొరివారె నివ్వెరగు
పంగులఁ గోరువట్టు నీ భాగ్యము
కొలరయ్యా
[17-442

పంగెనలవారు
యెంచుకొంచె నిన్ను నన్ను నెంతకెంత
పంచబాణుని బలము పంగెనల వారము
[18-291

పంగెమగు
కాలమునడపి వూర్పుగాలిఁబుచ్చెబదుకు
పాలుమాలే యింద్రియాల
పంగెమాయ బదుకు
[7-163

పంగెము
అవల నిశ్చలబుద్ధి అదియేడ నేనేడ
భవము చంచలమనసు పంగెమే యెపుడు
[7-174

జక్కవలె చన్నులై జంట వాయకుండఁ
గాను
పక్కనఁ గొండలతోడి పంగెమేటికే
[13-166

పంగెమైన వాఁడు
పాయపు మదములకు పంగెమైన
వాఁడను (?)
యీయెడ నీ వాఁడనని యెట్టుగొలిచేనయ్యా
[7-246

పంచగాల వేలములు
అంచెలశ్రీవెంకటేశుఁడనే బోయనాయఁడు
పంచఁగాల వేలముల బలుబోయనాయఁడు
[5-285

పంచదారిడినఁ జేదు
చేరి పంచదారిడినఁ జేదు దెచ్చి పెట్టినాను
ఆరగించి తనివొందే యతఁడే సుమీ
[5-309

పంచబంగాళము
పారిరి దానవులెల్లా పంచబంగాళమైరి
తూరిరి గొందులెల్లాను తుత్తుమురై విరిగి
[10-21

పంచబేరములు
పరగి నీ ముందరను పంచబేరములుండఁగా
గరిమఁ జక్రము నీకుఁ గాపై వుండగా
[7-130

పంచబేరములకుఁ బ్రణుతిగావించి
పంచి పాత్రములఁ దప్పక విలోకించి
[ప. యో. వి. 4-1169

పంచలఁదోయు
బహుసంసారములెల్లఁ బంచలఁ
దోసినవాఁడ
సహజపింద్రియముల జారినవాఁడ
[9-22

పంచల నిధానము
హరికృపాధనముచేనబ్బిన
మహాత్ములకు
సరకుగాకుండు పంచల విధానములు
[6-114

పంచలవేయు
యెంచగా నావె నీకు హితవరుగాలు గాని
పంచలవేయఁగ నీకుఁ బగవారమా
[17-515

పంచినపాళ్లు
యెంచగ శ్రీవెంకటేశు దాసులకు
బంచినపాళ్ళఁ బరగిన దొకటే
[10-16

పంచేంద్రియ పదిలములు
కడుపునిండితే ఘనమై నిందును
బడిఁ బంచేంద్రియ పదిలములు (?)
[10-213

పంజ

వుదయచందురుఁజూచి - అదె సీ
పంజని నవి
యెదురుకోనే వచ్చితిరా - వెంకటేశ
బెదరి మారుమోమైతిరా
[13-223

పంటముద్ర

పండువంటి మోవికేలే వచ్చి లక్ష్మ
ముద్రలివి
పండిన పంటకే కావా బలాముద్రలు
[13-38

పండఁబడు

యిలనేఁ బండఁబడేవి యీశ్వర
నీకు మొక్కులే
తలఁచే నా తలఁపెల్లా దామోదర
నీ ధ్యానమే
[6-201

పండితనాయం

బడిబడి నీవు చెప్పే పండితనాయానకు
తొడిఁబడు నెవ్వతైనా
తుచ్ఛమాడకుంటునా
[16-2-77

పండిన వసిఁడి

అండనున్న హరి నాత్మ దలఁచిన
వండిన వసిఁడే బ్రతుకరో ప్రజలు
[11-3-85

పండిన మనసు

అంద నిన్నిటాఁ దనిసి యాసలెల్లాఁ
దెగఁగోసి
పండిన మనసువారు ప్రపన్నులా
[5-287

పండి పొల్లవోవు

తల్లడించి పడనేల దైవము దూరనేల
చెల్లఁబో నేఁడే వండిపొల్లవోయెనా
[11-2-50

పండి రాసులగు

నిండెను లోకములెల్ల నెరినితని కరుణ
పండిరాసులాయఁ గీర్తిప్రతాపము లెల్లను
[11-3

పండుగమొక్కఁ

నీడనుండె అలసీని నిలుచుండె కలసీని
పాడితోడనె మొక్కఁరే పండుగమొక్కఁ
[15-213

పండు గాయసేయు

ఎండలోని నీడ యీ మనసు
పండుగాయసేయఁ బనిలేదు మనసు
[11-3-125

పండ్లగొల

బెట్టుగానొకచేతఁ జూపెడి తన ప్రతాపము
పట్టుకున్నాఁ డొకచేతఁ బండ్లగొల
[8-232

పెక్కుపండ్లగొలలు పిడికిలించినవాఁడు
మిక్కిలి లంకసాధించి మించినవాఁడు
[9-230

యెడమచేతఁబట్టె నిదివో పండ్లగొల
కుడిచేత రాకాసి గుంపులఁ గొట్టె
[10-167

పండ్లఁ బెట్టుకొను

పాని సీపై మచ్చరము పండ్ల బెట్టు
కూటితేను
మోనాన వాండ్లెక్కఁ సీమోవిమీఁదనిండెను
[14-221

పంతపు వుబ్బు

పంతపు వుబ్బు మానితే పరమాత్ముఁడు
తోడౌను
వింతలు దలఁకొంచే విశ్వరూపమే
[8-152

పంతనము

వవ్వళించేవేమే నీ వంతనాలో పొంతనాలో
యివ్వల శ్రీవెంకటేశుఁ డెడమియ్యగాఁ
[17-341

పంత మిచ్చు

వెన్నడించి సూడువచ్చే విష్ణుమాయ
నీకు నేము
యిన్నిటా బంతమిచ్చేము యింకఁగావరో
[6–40

సవతి మచ్చరమున సతులదూరితి నేను
పవళించనేల నీకుఁ బంతమిచ్చేమయ్యా
[24–216

పంతము చెరచు

పంతము చెరచి వాఁడు పానుషమీదికివచ్చి
యింత నేయలేని వలపేటికమ్మా
[4–21

పంతియ

అంత రెండవయోగి యతనిపైఁ బ్రేమ
పంతియ మితిలేని భక్తియే చమురు
[ప. యో. వి. 882

పందెమేయు పసురము

బట్టబయటఁ దోలితేను బందెమేయుఁ
బసురము
పట్టిమేపితేను తన పనులు సేయు
[7–107

పంపుచేయు

కొచ్చిన శ్రీవెంకటేశు కొలువుడు
బంటు నింతే
పచ్చియింద్రియాలకెల్లాఁ బంపు సేసేను
[7–193

యింపుల శ్రీవెంకటేశ యిదె నీ దాసులవి
పంపుసేసి బ్రదికించె ప్రపన్నసుగతి
[8–32

తగు శ్రీవెంకటేశ్వరు దాసుఁడై గెలిచితేనే
పగటున నివియెల్లాఁ బంపు సేయకుండునా
[8–273

దాకొని శ్రీవెంకటేశు దాసుఁడైన వానికిని
యేకముగఁ బంపుసేసు నేమి మాయోకాని
[10–134

తొరలిన యింద్రియాలఁ దోసిపోవ
నెట్టు వచ్చు
సిరుల నేలిక పంపు సేయు టింతేకాక
[10–248

శ్రీపతి పంపిటు సేసితి మింతే
తాపి మమ్ముఁ దగులఁ దగవేది
[10–254

సూటినీవు దలఁచితే సురలు పంపుసేసిరి
చాటితేనే నీపేరు జపమాయను
[10–280

పంపుఁజేయు

పంపు నాకుఁ జేయదు భవమది నాదైనా
తెంపున కర్మవీధులఁ దిప్పేఁగాని
[10–58

పంపుడు దయ్యము

పంపుడు దయ్యమై బాధఁబెట్టెడు యాన
కొంపలోన నుండనీఁ గోరీనా
[5–129

పంపువెట్టు

కాకాసురు వేసిన కసవే రావణుమీఁద
నాకడఁ బంపువెట్టితే నప్పుడే సమయఁడా
[7–81

పంచేంద్రియములు నాపైఁ బంపు
వెట్టితివి నీవు
యెంచి వానినే దండించే దిది
నేరమౌఁ గాదో
[8–20

పంపువెట్టి దండంపిన బలు నీ వుద్యోగాల
గుంపు గూర్చి ముక్తి చూరగొనరాదా
[8–217

పంబి

అంబరాననున్న ధ్రువునజ్ఞానమెల్లఁబాపె
పంబి నీచేతనుండిన పాంచజన్యము
[9–145

పకపక నవ్వు
మొక మొక మెదుటనె ముంగోప మిఁకనేల
పకపక నగుతానె పంతమిచ్చె నాతఁడు
[17–385

యీయెడ శ్రీవెంకటేశ యిట్టి నిన్నంగన గూడి
పాయపు మదముతోడ పకపక నవ్వెను
[17–395

పక్కన జన్మాలు
పక్కన జన్మాలనెల్లాఁ బాటువడేదెల్లాను
యెక్కడో సంసారాన కిందుకింతే కా
[6–69

పక్కనఁ బొడచూపు
చెక్కుమీటిపాలువోయ చేరినోరుదెరచితే
పక్కనను బొడచూపే బ్రహ్మాండాలు
[10–237

పక్కున నెక్కు
పక్కున మొక్కేరా నీపయిఁది
కాళ్లకు వోరి
అక్కతోఁ జెప్పేఁగాని అందుకొనే రారా
[6–14

పగ గెల్చు
యేలికకు ధనమిచ్చి హితభోగా లందేరట
కేలఁగ త్తి పూని పగ గెల్చేరట
[7–30

పగటు
పలుమారుఁ బెనఁగక పదవే నీవు
నిలుచున్నాఁ డెదుటనే నీకెంత పగటే
[17–171

పగటుఁ గోవెల
పగటుఁ గోవెలమించి పాఅదా సతిపలుకు
జగడమునఁ బతిఁబాసి సన్నగిలేఁగాక
[4–7

పగటుమేలము
పగటుమేలము చాలు పదవోయి నీకేమి
తగులువీరికాఁడవు దక్కినట్టే వుందువూ
[17–465

పగ చేసుకొను
పగసేసుకొన్నవాఁడుఁ బలుమందసము లోన
వెగటు జాగరముల వేగించినట్టు
[8–107

పగపాడు
పగపాడే చూచుచుండ భాగవతులను హరి(?)
తగిన పుణ్యులనిందు తప్పులెంచవచ్చునా
[8–245

పగలగు
ఎడయక తిరువెంకటేశుఁ దలఁచని వాని
అదరుబుద్దులు పగలేఁబో లోలోననె
[5–143

పగ్గాలు పట్టితీయు
పరగు వేదరాసులే పగ్గాలువట్టి తియ్యఁగ
సరుగ దుష్టులఁగొట్టి జయము చేకొనెను
[8–122

పచారము
సరి సంసారము సంతల కూటమి
సొరిదిఁ బచారము చూపే దిది
[11–21

పచారాలు
విచారించుకోరో యిది వివేకులాల మెండు
పచారాలు చూచి మీరు భ్రమయకురో
[8–241

పచారించు
విచారించుకొనేవారి వివేకాల కొలఁదులు
పచారించి వున్నవెల్ల భావన మాత్రములు
[10–30

అదరి యెవ్వతో యింటి కరిగేవేళ విభుని
పడిఁ జేపట్టి తీసితే వచ్చినచే
బడి నేయరిగి యాకెఁ బచారించియానవెట్టి
కడు బలిమిఁగూడిఁనఁగాకనీఁడబ్బునట్టే
[13–165

చెలిపంత మేమాడినా చెల్లించగ వలదా
బలిమి నీ వింతలోనే పచారించవలెనా
[14–98

అలరి నిన్నాపెచూచు నా వెనుక
నేనుఁజూతు
బలిమిదెలియక నేఁబచారించఁగాని
[14–115

చెంతలనే నిన్నుఁగూడె శ్రీ వెంక
టేశుఁడు లోలో
బంతినే మోవి తీపులు పచారించవమ్మ
[14–135

బాసలు నీ విచ్చినవి పచారించ వచ్చెనా
[14–?13

పచ్చగందు
పచ్చగందని పదుచఁబడఁతి నేను నే
డ(ఐ)చ్చి వేసినట్టి వనితనె కదవె
[4–105

క్రమము తప్పక వచ్చగందక తెచ్చి
యమృతోపమానంబులైన శాకముల
[అ. మ. క. 6293

పచ్చలకొలపులు
బిచ్చనరూపెలు పచ్చల కొలపులు
నిచ్చల నిచ్చల నెయ్యములు
[5–24

వచ్చారు
యిచ్చగించి యేపొద్దు యీపె చన్నుఁగవకే
పచ్చారేది యెఱఁగ మా పంతగాఁడా
[13–141

పలుమారుఁదన్నుఁజూచి పచ్చారుకంచేను
తలవంచుక తనముందర నుండుఁ మేలు
[18–109

పచ్చికపట్టు
పనివడి గొల్లవాఁడు వచ్చికపట్టునఁబసుల
తనియగ నిల్పినిల్పి తానే మేపినట్లు
[7–109

పచ్చిగచ్చు మేను
యెచ్చరికతోడ వేంకటేశు దాసులఁగూడి
పచ్చిగచ్చుమేనితోడ భయమెల్ల బాయుఁడు
[5–102

పచ్చిగరికె కాలము
పచ్చిగరికె కాలము ప్రపంచములో బ్రదుకు
తచ్చిచూచెటి సూత్రము తన జ్ఞానము
[10–24

పచ్చిచేయు
మెచ్చితి బళిరా వోరి మేటి జాణ నన్నుఁ
బచ్చి చేసేదింత నీకుఁబంతమా లోకానను
[12–62

పచ్చితనానఁ దిరుగు
పచ్చితనానఁ దిరిగి వండవద్దా చిత్తము
గచ్చులఁ దాఁ గసుఁగాయే కలకాలము
[9–147

పచ్చితిట్టు
పయ్యెదపై జెయివేసి పచ్చితిట్టు దిట్టితేను
నెయ్యమునఁ గరఁగితి నిదేమో గాని
[15–147

పచ్చిదీరు
బచ్చెన చేఁతల నిన్ను భ్రమయించే
దానఁగాను
పచ్చిదీర నాకిచ్చిన బావలు నీచేతివి
[18–10

పచ్చిదేర నవ్వు
విచ్చన విడిని శ్రీవేంకట నారసింహుఁడు
పచ్చిదేరనట్టే వకపక నవ్వి
[11–210

పచ్చిదేరు
పచ్చిదేరుచు నుట్లి పండుగాయను
గచ్చులకు గొల్లెతలు కౌఁగిలించి పట్టఁగా
[8–150

అలిమేలుమంగ వీయక్కమీఁదనిదివఁగా
బలిమి శ్రీ వెంకటేశ పచ్చిదేరేవు
[18–136

పచ్చి నవ్వు
ఏయ్యేదమఱఁగుననే పచ్చినవ్వు నవ్వనేల
చయ్యనఁగూడి మోవి చవిచూపవే
[18–382

పచ్చినెత్తురు
పగఁగొని మానక పచ్చి నెత్తు రెప్పుడును
తెగికొనుఁ దానె తి త్తి తి త్తి తి త్తితి
[11–3–54

పచ్చి పాపాలు
పచ్చిపాపా లణఁచ నీ ప్రసాదమే చాలు
యెచ్చుకొందు వుపాయాలు యిఁకనేల
వెదక
[7–243

పచ్చిపాలలోని వెన్న
పచ్చిపాలలోని వెన్న పరమాత్ముఁడు
బచ్చన చాసినరూపు పరమాత్ముఁడు
[5–235

పచ్చిపొక
అది సోఁక నొక కాంత యదరంటి కాఁక
యెదసోఁకఁ గోసి జయ్యెన పచ్చిపోక
[ఉ. క. 267

పచ్చిమీఁద పచ్చి
కలయునిపతివచ్చె గక్కన నిన్నిదెమెచ్చె
పలికిని చిలుకలు పచ్చిమీఁదఁ బచ్చి
[15–16

పోఁకనన్నమానదు నాసోగయే నేమొకాని
పైకొని నీ పచ్చిమీఁదఁ బచ్చిదగునా
[15–64

పచ్చి యింద్రియాలు
కొచ్చిన శ్రీ వెంకటేశు కొలువుడు
బంట నింతే
పచ్చియింద్రియాలకెల్లాఁ బంపు నేసేను
[7–193

వచ్చి వడఁగండ్ల గుళ్లు
పడఁతుల వేడుకలు పచ్చివడఁగండ్ల గుళ్లు
కడుమోవితీపు చింతకాయ కజ్జము
[7–34

వచ్చి వెచ్చి
మచ్చిక నాఁడు నేఁడు మా యింటికి
వచ్చెనంటా
పచ్చిగొంతా వెచ్చిగొంతాఁ బలికేవేమే
విచ్చనేఁ గాఁగానె కాక నీచేత మరొకతె
పచ్చివెచ్చి రోఁతల బడఁబోయినా
[17–215

పఱుకుఁ బంతాలలోని పచ్చివెచ్చి వెంగేలు
వెలయించీ నీకె చేత వింటేరటే చెలులు
[18–328

పచ్చివెచ్చి చదువులు
నిచ్చలుఁగోరిన యంతే నిజమైనలోకము
పచ్చివెచ్చి చదువుల భ్రమయఁగ నేలా
[10–220

పచ్చివేఁడి
నగవులోపలి యలపునంపైన పొలయలుక
పగటు లోపలి వెరగు పచ్చివేఁడి
[4–70

పచ్చివొళ్లు
పచ్చివొళ్లు మోచితిమి పాపమెల్లాఁ
జేసితిమి
హెచ్చినమీఁద సుద్దులేఁటివో కాని
[9–243

పచ్చిసతుల వలపు
తచ్చి విషము మింగితే తలకెక్క-
కుండునా
పచ్చిసతుల వలపు భ్రమయించకుండునా
[8–273

పచ్చిసేఁతలు
ఏయ్యెద చెరఁగుజారఁ బచ్చిసేత
లిన్నియును
మయ్యఁజూచీ నిటువంటి మోహ
మెందుఁ గలదా
[12–327

పచ్చిసేయు
భజనమెరయ నన్నుఁ బచ్చి సేసేవు ఇంత
గజరుఁజేఁతల కోపఁగలనా యిఁకను
[12–242

అకటా నావంటి మంకులైన చెలులైతే నిన్ను
పకపకనవ్వి నిన్నుఁ బచ్చిసేయకుండరు
[18-20

పచ్చివెచ్చి
పగలూరాతిరీఁగాని పటుసంధ్యాకాలమందు
మొగిఁ బచ్చివెచ్చిగాని మొనగోళ్ళచే
[-11-212

పటువాళి చీర
కుటిలంపుఁ జేతలు కుచ్చులుగాఁ గట్టి
పటువాళి చీరలమ్మే బలు బేహారి
[5-178

పట్టపగలై వుండు
పట్టపగలై వున్నాఁడు బాయట నెందు చూచిన
గట్టిగాఁ గాననివారి కల్లయింతే సుండి
[10-244

పట్టపు దేవుళ్లు
పట్టపు దేవుళ్లుఁ దాను బంతి సాగి వున్నవాఁడు
అట్టినేయరో పులుగ మారగింపులు
[9-9

పట్టపు నెమలి చుంగు
బొట్టుల మెకమునేనే బోయనాయఁడు
పట్టపు నెమలిచుంగు బలుబోయనాయఁడు
[5-285

పట్టమెక్కఁ-
యెక్కెను ధ్రువుఁడు పట్టము యిదివో నిన్నుఁ గొలిచి
చిక్కెను నీ శరణాగతి నేఁడు శ్రీవైష్ణవులచేతను
[10-217

పట్టమేలించు
నమ్మితే నితఁడే మన్ననఁ గాచు
ఇమ్మిల ధ్రువునిఁ బట్టమేలించినట్లు
[11-41

పట్టరాని జవ్వనము
పట్టరాని జవ్వనము పరసిపోవే ముదిమి
నెట్టుకొల్పి వుబ్బడఁచీ నీ మాయ
[6-180

పట్టితే పసిఁడి రాలు
పట్టితే పసిఁడిరాలీ బచ్చన సంసారము
గుట్టుదెలియఁ బ్రాణము కూటి చేతిది
[8-248

పట్టినందుకెల్లాఁ దీసు
పట్టినందుకెల్లాఁదీసు పాపమే చవులుసేసు
నిట్టి పిడిఁ బోసీదు నీ మాయ
[9-251

పట్టినదెల్లా నీడేరు
భాగవతులైనవారు పట్టినదెల్లా నీడేరు
చేగదేర వారలు నేసినదే చేఁత
[8-119

పట్టి పిసుకు
పట్టి పిసుక నీఁక బనిలేదు
గుట్టు దెలిసితే గులగులలు
[8-137

పట్టుఁగొమ్మ
అచ్చి శ్రీవెంకటేశ అంతరంగాన నీవెకా
పట్టుగొమ్మవై యుండఁగ బదికేది నేను
[8-288

పట్టువెట్టు
మెఱసి పెండ్లికివలె మేలు కట్లు గట్టించి
పిటిగొన ముత్యాలపేఁట పటువెట్టెను
[18-406

పట్టెడ
నయమే కలిగితేను నమ్మించవలెఁగాక
భయము లేకింతవడి పట్టెడఁ జెల్లునా
[16-2-72

పట్టువెట్టుకొను

పాయలేక నన్నుఁబాసి పట్టువెట్టు
కొంటి వంటా
మాయలు సేసేవదేర మాఁటి మాఁటికి
[4–107

పడగెత్తు

గండరగండఁడై పసిఁడి కంబమునఁ
బడగెత్తి యుల్ల స
త్కుండలి మండలాధిపతి గోత్ర
విచిత్ర నివాస సౌఖ్యమున
[శీ. 13

పడచు మాటు

పడచు మాటనకా బ్రహ్లాదునకు
బొడచూపె నాదిపురుషుడు
[5–219

పడని పాట్లు

కడుపెంత తాఁగుడుచు కుడుపెంతదీనికై
పడనిపాట్లనెల్లఁబడి పొరలనేలా
[5–205

పడిగాలు పడు

పడిగాలు పడియున్న ప్రాణచారముల
పడఁతుల ధనములఁ బాలించితి
[5–183

పడి తళించు

పాయని చుట్టరికాలు పడితళించఁగ వచ్చు
చాయల నీ గురుతులు సరివచ్చి వున్నవి
[13–216

పడివొమ్మ లెట్టు

వరుసతో జోడించి వాడిమి మెరసె
భావజునకు మారు పడివొమ్మ లెట్టు
[ఉ. క. 232

పడుచులాట

తహతహలఁ గర్మబంధములఁ
దగిలిన యపుడే
అహహ దేహికిఁ బడుచులాటవో బదుకు
[5–297

పడెచ్చులు

బచ్చెనరూపులు పెక్కు పడెచ్చుల వేసినట్లు
నిచ్చల నినుచున్నది నీ మాయ
[6–180

పడె దన్నము

మిగిలినదేమిఁక మీఁదట దేహికి
అగపడు నొక పడెఁ దన్నంబు
[9–268

పడ్డవోఁద మెక్కు

యెఱఁగనా యీ లోక మిది
మాయమయమని
యెఱిఁగినాఁ బడ్డవోద మెక్కరాదు
[9–73

పతికి పతి

కూరిమిఁ గాచుచేవు కొనుకొంటివా
వోరి
వూరకె పతికిఁ బతి నోవనా నేను
[17–237

పతివాది

యెదుట మాకల్లా నిజమేరుపరచఁగ వచ్చి
అదె పతివాది వయ్యే వప్పటి నీవు
[17–287

పతివెట్టు

ఇంత నీవు మన్నించుట యిందుకా నన్ను
వింతవారిఁ బతివెట్ట వేడుకా నీకు
[17–250

పత్రసాలము

మొలచు జననలోకమునకు నుదుట బ్రహ్మ
బలాఁడ నిచే నేఁ బత్రసాల మందుకొంటి
[11–126

మనసురానివాఁడవు మాతో నవ్వఁగనేల
అనువు గాదని విడనాఁడగరాదా
చనవున నిన్ను నాఁగ సరి బత్రసాలమా
యెనయుచు నేకరాజ్య మేలవయ్య నీవే
[17–305

పదను దీయు

ఇచ్ఛకము లాడరే యింతులాల
పచ్చిజవ్వన మింతలో పదను దీసేనా
[13–20

పదము

ముసరు సిగ్గులె మోనాన నుండిన
పన నీ పదములె పాడించీని
[14–219

పదవి మీరు

మొదల నంతర్యామి మూర్తివయిన నీకు
వదవిమీర నదియే ప్రాణప్రతిష్ఠ
[10–46

పదారంగుళాల ప్రాణము

లచ్చనఁ బదారంగుళాల ప్రాణమింతే
కుచ్చికాలపు దినాలు గొలచీని
[7–193

పదిఁ బది

ఇదిగాదదిగా దిన్నియు వింతే
పదిఁబద హరి నీ వదమే నిజము
[9–23

యిదివో నా నోముఫల మిఁక వెరపులేదు
సదిఁబదై యాసలు నాపై దనకున్నవి
[18–270

పదిలించు

విదళించె భవములను వేంకటేశ్వరుఁ
గొలిచి
పదిలించె నతని కృప పరమ సౌఖ్యములు
[5–127

పదివేల తెఱఁగుల భావించు

పదివేల తెఱఁగుల భావించి యేము
వెదకెడు లాగుల వెదకి చూచితిమి
[ప. యో. వి. 3–1314

పదివేలను

ఉదిరి మా యక్కఁ జూపోపక మీరు
వదివేలు ననునేఁ బిందలా రనుచు
[ప. యో. వి. 4–1300

పదివేలు

యిచ్చకాన నీకు నాకు నేఁటి
మొగమోట మింక
వచ్చినదే వదివేలు వాదులాటే చాలును
[17–579

పదివేలు చెప్పు

వినుఁడు మీ రిటు పదివేలు చెప్పినను
వినఁగూడునే నాకు వివరించి చూడ
[ప. యో. వి. 3–1116

వెఱవారలవి కనుపెట్టి కైకొనఁగ
వెఱతురు తుదిఁ బదివేలు చెప్పినను
[ప. యో. వి. 3–1397

పదివేలు పనులు

పాయరాని పదివేలు పనులు నీకు యీ
కాయము నీ విప్పుడైన కాఁగలించుమీ
[4–179

పదివేలు పలుకు

పదివేలు మీతోడఁ బలుకంగనేలఁ
బ్రదుకు లచ్చెరువంద దివి భువి క్రింద
[ప. యో. వి. 3–1444

పదివేలు భోగములు

మదన జనకునికి మజ్జనవేళ
పదివేలు భోగములు పరగీనదె
[8–163

పదివేలు వచ్చు

ఎట్టయినఁ జేయరా నీవిఁక నేలా నన్నుఁ
బట్టకుర పలుమారు పదివేలు వచ్చెను
[12–47

పనికి వచ్చు

అనుమాన మైనందుకు అన్ని యాసలు
వెట్టిన
పనికివచ్చునో రాదో భావించరాదు
[17–394

పనిగొను

పెనగొన్న జంతువులు పెక్కు-లెన్నేగలవు
పనిగొన్న నీ దాస వరికరములే
[9-255

పనిగొను

పసిగొంకే భువిలోనే బదియే అక్షరములు
కొనాదితే నీ గుణాలు కోటానఁగోటి
[7-80

పనిగొను వారల భాగ్యమిది
వెనక ముందరికి వివేక మొకటే
[10-7

అతిభక్తిఁ బనిసేసి అధికుడాయ నొకఁడు
సతతముఁ బనిగొని సఖుఁడాయె నొకఁడు
[10-8

తలచినట్టుండదు తలఁపు నాదైనాను
కులికి నన్నే వనిగొనీఁ గాని
[10-58

పని పాటలగు

ముంచి యందరికైనాను మోపులై
వుండి కర్మము
పంచు కందరికిఁ దమ పనిపాటలై
[7-124

పనిపాటలు

చిమ్ముచు నాతఁడు నేమించిన పని
పాటలలో
వుమ్మడిఁ జేసేటి వట్టి వూడిగాలే కాక
[7-250

పనిపూను

పని పూని కరముతో పాంచజన్యము వట్టి
అనికముఁ గరుణించీ నాది నారాయణుఁడు
[9-234

పనివూనివుంటివటు భక్తవరతంత్రుఁడవై
తనిసి వీ వధిక మో దాసులే యధిక మో
[7-215

పనిమాలు

పనిమాలిన యీ పలు లంపటములఁ
తనువు వేఁచు నెంతటి పనియిట్లా
[5-163

ననుఁ జూచి హరి నీవు నవ్వకుండేవా
పనిమాలెంత బయలుపాఁకీ నా మనసు
[6-187

పనిలేని పని

పగటున నీవేళఁ బనిలేని పనికి
నగనేల చెపుమ పన్నగరాజశయన
[ప. యో. వి. 4-885

పనిలేని పనులు

కొసరేరు మునరేరు కోరిక దీర్చు మనేరు
పసలేని పనులకు బడల నే నోపను
[8-220

పనిలేని పాట

వట్టి యాసలనె యిటువలెనె పో యిన్నాళ్లు
బట్టబయ లీఁదితిమి పనిలేని పాట
[11-3-89

పనివడు

తన నీడ యద్దములోఁ దానే యటు చూచి
పనివడి వూరకే భ్రమయవలెనటయ్యా
[7-210

పనివడి భక్తపరిపాలకుఁడవట నీవు
తను భోగాలు భోగించఁ దగవౌను నీకు
[7-78

చనవై శ్రీవెంకటేశ శరణను బొక్కఁటే
పనివడి చెఱకునఁ బండు వండినట్లు
[10-80

పనివడి యొక్కఁటె ప్రపంచమార్గము
కొన నొకటే వైకుంఠమార్గము
[10-218

పనివనిగా

అప్పుడే బలిమినేవే వందుకేమి
చిప్పిల వనివనిగాఁ జెప్పర నాతోను
[17-155

పనివాఁడు
యెలమి నన్నేలితివి యియ్యకొంటినేనట్టె
పలుకుఁ బంతము చెల్లె పనివాఁడ వౌదువు
[15–225

పనివి
పనివి నిన్నుఁ దలచి పాటలు పాడేవేళ
అనుఁగు గాంధర్వ కాంత యనవచ్చును
[15–56

పనివూను
పొనిగి భయదుఃఖములఁ బొరలి
నప్పటి వేళ
పనివూని మీమీఁది భక్తి గలుగు
[17–182

పనుపడి
పెనఁగులాడేటివేళ బెరసిన చెమటల
పనుపడి నీ తమికిఁ బదనాయను
[13–132

పనుపడు
పాయక యిందే పనువడి పనుపడి
చాయలు మరచిరి జంతువులు
[8–118

పనులు అంగడిఁబెట్టు
వెంగలితనాన నిన్ను వెల్లవిరి నేయరాదు
అంగడిఁ బెట్టకు పనులట్టె వుండ
నీయవచ్చు
[15–168

పన్నారు దొంతులు
వన్నారు దొంతుల పాలుఁ బెరుగులు
యిన్ని నారగించె యీతఁడు గదవె
[10–288

పన్నివుండు
పదునాల్గు లోకములు పన్ని వున్నవి
మోక్షము
తుదకెక్కించనవైనాఁ దోడుగావు
[8–205

పన్నీటి పొట్లము
పొక్కిడి చెలిఁ బన్నీటిపొట్లానఁ దాఁకవేసి
తక్కరి నవ్వులతోడఁ దలవంచేవు
[12–37

పన్నీరు
పెదవికిఁ బదనురాఁ బిలిచి పన్నీ రీవే
కదసి యెవ్వతెకో కతలు చెప్పె
[14–234

పన్నీరుకాపు
మేకొని నీవే నిండు మేఘవర్ణుఁడవు గాన
నీకు మేఘపు పుష్పాలే పన్నీరుకాపు
[7–46

పన్నుకొని
వన్నెల నీ పచ్చడాన వ్రాసివ కోలాటపు
అన్నువ పతిమలను అటుచూచి
మున్ను పురకామినుల మోహము
మఱవలేక
పన్నుక వున్నాడవని పకపక నవ్వెను
[15–74

పన్నుకొను
పన్నుకొంటి సంపదలు పంచభూతాలలో
నైతి
యిన్నిటా నీ పంపుననే యిఁకనో బుద్ధి
[8–270

వన్నెల నిష్టానిష్ట వస్తుభేదములెల్లాను
పన్నుకొన్న యటువంటి భావన మాత్ర
ములు
[10–30

పన్నుగడై వచ్చు
వెన్నలు దొంగిలుదురు వీఁడు వాఁడు
నొక్కచే
పన్నుగడై వచ్చినారు పట్టరే యీ బాలలు
[8–4

పమ్మ
వచ్చిదేరెఁ బనులు పమ్మ జూఁపు మొనలు
హెచ్చెనిదె నా మాట లియ్యకొనరాదా
[15–249

పయిడి కాళ్లు

పక్కన మొక్కేరా నీ వయిడి కాళ్ళకు వోరి
అక్కతోఁ జెప్పెఁగాని అందుకొనే రారా
[6–14

పయిరు నేయు

అలరి శ్రీవెంకటేశ అప్పటి నన్నుగూడితి
బలిమిఁ బయిరునేయఁగ పంటవండె వలపు
[13–83

పయ్యాడు

పయ్యాడినవారి చేతి బాగా లందుకోనివే
యియ్యకోలై ఆకుమడిచిచ్చేఁ గాని
[17–147

పరకటనుండు

పాపముఁ బుణ్యము పరకట నున్నది
చేపట్టుము నీ చేతిది ప్రాణి
[9–105

పరకళ్లు

గొందిఁ బంటసేయువాఁడు కొలుచులు పరకళ్ళఁ
జిందకుండా గాదెఁబోసి చేరి కాచిని
[9–148

పరచఁగు

చేఁతలు యీ గుణమైన సిగ్గువడవలదా
బాఁతివడి విషయాలఁ బరచయ్యాఁ గాక
[9–147

పరచు

కాంతుఁడ యిటు గాకున్న కన్నవారి వెంట నెల్లా
పంతపు నీ మనసిది పరచై తిరుగుఁగా
[15–167

పరచుఁదనము

మరలి పద్మజుని మనుమనినైనఁ జంపే
వరచుఁ దనమున వృథా పాలమాలీనే
[4–22

పరఁదు

నరహరి కరుణే నమ్మిన వారికి
పరఁదున నీక భయపడఁ జోచేది
[11–85

పరఁదుకొను

యెంతని పరఁదుకొనే విందిరానాథుఁడా
అంతరంగముల నుండె అందరిలోన
[16–1–41

పరపు

మేనికి నీ కాఁగిలి మెత్తని పరపు నాకు
[15–197

పరబ్రహ్మ

యీ యపరాధము యెంచకుమీ నను యిందునెపో నీ శరణంటి
పాయను నిన్నిఁక శ్రీ వెంకటపతి పరబ్రహ్మవు అటుగాన
[10–103

పరవఁజుక

చూపరఁ బసురము తొరలు వోయినను సొమ్ము గలుగువాఁడే పరవంజుక
పైపైఁదానే వెదకి తెచ్చి కాపాడఁగ నతనికి భారముగాన
[9–103

పరవంజుకొను

బాదల సంసారము పరవంజుకొని తొల్లి యేదినమ్మి పాటువడె నీ జీవుఁడు
[8–79

పరవిడచు

పొదలుచు మృత్యువు పంది వోలై నల్లెట నాడఁగ
పదిలముగాఁ గింకరులను చొప్పరులఁ బరవిడిచి
[5–201

పరసిపోవు

పరగి నాలుకసొంపు పరసిపోయ పరులనే నుతించి పలుమారు
[6–61

వట్టరాని జివ్వనము పరసిపోతే ముదిమి
నెట్టుకొల్పి వుబ్బడఁచీ నీ మాయ
[6–180

పాపపుణ్యాలంచె నంటాఁ బాయవు
సుఖదుఃఖాలా
పైపై ననుభవించఁ బరసిపోవు
[9–270

పరాకుసేయు

యిది నీవు సేయు నుద్యోగంబునకు
బరాకుసేయఁట గాదు గదా
[వై. వ. 14

పరాకై యుండు

పరమాత్మ నీవెందొ పరాకై యున్నాను
వరగ నన్నింద్రియాలు పరచినాను
[10–206

పరాకై వుండు

తలఁచితే నీ రూపము తానే యెదుటనుండు
యిలఁబరాకై వుండితే నెచ్చోటాఁజిక్కదు
[8–201

పరి అరికట్టుకొను

పలు జన్మములే నన్ను పరి అరికట్టుకోఁగా
తొలగఁదోసి నాకుఁ దోడైతివి
[5–300

పరిగలేరు

పరిగలేరేటి వానిఁ బట్టపురా జుఁగా
నిరతభోగము లిచ్చి నిలిపినట్లు
[5–185

పరిణము

కురులు నె న్నుదుటికిని గుఱుతు
లధరంబునకు
మురిపెంపు జిఱునగవు ముద్దుమోమునకుఁ
దిరమైన వేడుకలు తిరువేంకటేశునకుఁ
బరిణాపు మాటలివి పడఁతు లిందఱికి
[4–23

పరిపాటి మార్గము

జితకాములకు గాని చేతికిని లోనయి
చిక్కవే కాలంబు కర్మమా
మతిహీనులైనట్టి మాకు నొక పరిపాటి
మార్గంబు చూపవో కర్మమా
[5–187

పరియ విడచు

దేవా మీరు పంచేంద్రియంబులం
బరియ విడిచి
ప్రాణుల నజ్ఞానంబున ముంచి
యెత్తి భ్రమయింపంగా నీతో
నెదిరించి వాటి నడంప శక్తులమే
[వై. వ. 13

పరివోవు

పరివోని దురిత కూపములఁ బడకుమని
వెరపు చెప్పెడివారు వేరే
[5–70

పరివోని సురత సంపదల నింపులచేత
వరవధూతతికి పరవశమైన దితఁడు
[5–112

పరుజు

వాడి వో కంటిరటవే వన్నెలవాఁడు
పైడిమోలము కటారు పరుజులవాఁడు
[13–116

పరువతము

అఱుత లింగముగట్టి యది నమ్మఁజాలక
వరువత మేఁగిన బత్తుఁడనైతి
[5–19

పరువుదోలు

చేపట్టి యాపె చేతులఁ బిగ్గఁబట్టుక
పైపై వీధులవెంటఁ బరువుదోలీని
[13–58

పరుషవచ్చేకత

కోవరమై యేఁటనేఁటాఁ గోరి
వరములకుఁ గా
కావించి వరుష వచ్చేకత చూచుకోరయ్యా
[8–134

పరుసమంటు

మమ్మఁ జూడనేల నీ మహిమె
చూతువు గాక
వుమ్మడిఁ బరుసమంచే దొక్కమాఁచే
కాదా
[10-232

పరుసము దాఁకు

పక్కన లోహము పరుసము దాఁకిన
మొక్కవనంతా హేమమె కాదా
[9-250

పఱఁడు

వనిమాలినట్టి వట్టి వఱఁడుగాక మాకు
ననిచి యిడియు నొక్క నగఁబాట్లా
[5-214

పఱచగు

వలుశాస్త్రములాచూచి బలుదేవతలఁ
గొలిచి పఱచైన యీ దేహము
పలు సందేహములను వచ్చిన తెరువునను
పాపుకోనేఁ గలనా
[10-77

పఱచుఁ దలఁపులు

తటి విరహవేదనకు తలపోఁతచే బాధ
పఱచుఁ దలఁపులకుఁ దాపముల బాధ
[4-36

పఱివోవు

పటివోని యాసదనుఁబట్టుకొను భూతమని
వెఱచినది యదిగదా విజ్ఞాన మహిమ
[5-123

వెఱమూకలు వెఱచేతను
బటివటియలు నేయు టనఁగఁ
బటివోయె ననన్
[శేష. 92

పలకెక్కు

ఉలి వచ్చియై యుండ నొకయింత యూరి
వలకెక్కి గుగ్గిల పదును గానిచ్చి
[వ. యో. వి. 4-78

వలగొను

వావిరి ముమ్మారు వలగొని వచ్చితి
నీ వారమైతిమి నిలిచితి మిపుడు
[7-88

పలవి

పలులంపటాలఁ బడి బడలినగాని నాకు
పలవి నిన్నుఁ దలచే భక్తిలేదు
[10-106

పలికి తప్ప నడచు

యిల నీ దేహముమోఁచి యింతఁ
గల్లలనుచు
వలికి తప్ప నడచే భావమే పాషండము
[5-256

పలుకఁబాఱు

వలుకఁబాఱెను గనుపట్టె నంతటను
వల నొప్ప నల్ల గల్వలబంతి యారు
[వ. యో. వి. 719

పలుకు పంతం

పిలిచి శ్రీవెంకటేశ పెనగి నన్నుఁ
గూడితివి
పలుకుఁబంతాన వీ నా బలువింతే కాకా
[17-253

యెలమి నన్నేలితివి యియ్యకొంటి నేనట్టె
పలుకుఁ బంతము చెల్లె పనివాఁడవౌదువు
[15-225

పలుకుల కొనవాఁడు

వలికి చూచినాను వలుకక మానినాను
పలుకుల కొనవాఁడు పరమాత్ముఁడే
[9-91

పలుపేగుల జంద్యాల పంతాలవాఁడు

నెలవి నవ్వులవాఁడు చేకత్తిగోళ్ళవాఁడు
పలుపేగుల జంద్యాల పంతాలవాఁడు
[7-274

పల్లకట్టు

వలపు చప్పఁజేసెటి వగకాఁడ నీ
బలిమి నా మనసుకుఁ బల్లకట్టవలెనా
[17-159

పల్లటీఁడు

పంతమాడనేర నా పల్లటీఁడు నాయకుఁడు
[14–189

పల్లదము

చెల్లఁబో నాకె నుద్దులు చెప్పకువయ్య
పల్లదాన నీవు నీవే బిదుకవయ్య
[17–167

చెల్లఁబో నే నెంత దనచేతి కలసత్తినే
పల్లదము దననోరఁ బైపైనున్నది
[17–248

వొల్లన శ్రీ వెంకటేశుఁ డొద్దికతో
నిన్నుఁ గూడె
పల్లదాన నవ్వేఁబో పాసియుండే దానిని
[17–318

పల్లదీఁడు

బాలుఁడటవే సాదటమే వీఁడు
పల్లదీఁడు గాక
[16–2–111

పల్లపు పాతాళము

కెల్లరేఁగీ నిక్కి హరికీర్తి భుజములవె
పల్లపు పాతాళాన బడరో దనుజులు
[6–79

పల్లాండు పల్లాండే

గుట్టనఁ గోరికలెల్లఁ గొల్లవట్టినే
వట్టపు దేవికి నీకుఁ బల్లాండు పల్లాండే
[12–187

పల్లించు

పల్లించిన నీ పసిఁడి గరుడనిని
కెల్లున నీ వెక్కి–న యపుడు
[11–3–26

పల్లుసోకించు

పస నీ మోవిపైఁ బల్లు సోకించీ
పసిబిడ్డల బాగులా
[16–2–81

పశుబంధము

చటుల కరంబులఁ గుటిల దానవుని
బటుగతిఁ బట్టెను బశుబంధముగా
[10–175

పసలు పుట్టించు

ఫణిరాజ ముఖులకుఁ బసలు పుట్టించు
ఫణిరాజ గోత్ర సౌభాగ్యంబు మరఁగి
[శృం. మం. 63

అసమ యశంపాన్వితంబు దోదయము
పసలు పుట్టించు నప్పసము నచ్చటను
[వ. యో. వి. 3–28

పసిగొను

పసిగొని రుజానుబంధము కొలఁదే
పసులనుఁ బడతులు బహుసుతులు
[7–188

పరమపదంబను చేనికి పసిగొను
నర మృగములకును
తరమిడి సంసారపు టోఁదములనె
యాఁగించి
[5–201

పసిగొని యింద్రియాల బంటై
వుండు నొకవేళ
ముసిపితోడై వానకు మొక్కు–నొక్కవేళ
[6–97

వసిగొని తనుఁబాపములు భ్రమించిన
కసరి సృష్టి చీఁకటి వడు నపుడే
[8–69

పసిడితము

పసని గద్దియ పీఁటపై నుంచి మంచి
పసిడితంబుగ నీటఁ బాదము ల్గడిగి
[వ. యో. వి. 4–107

పసిఁడి మొల్లాము

పసిఁడి మొల్లాము గుబ్బల కవాటములుఁ
బొసఁగి చూపట్టు గోపుర మంటపములు
[వ. యో. వి. 3–66

పసిఁడి యక్షంతలు

పసిఁడి యక్షంతలివె పట్టరో వేగమే రారో
దెసఁ బేరంటాండ్లు దేవుని పెండ్లికిని
[8-194

పసిబాల

వుసురన నీక నేలె వొగిఁ
దలపంచ నేలె
పసిబాలవా యేమె పడతి నీవు
[15-291

పసిబాల వయసు

పసిబాల వయసున బండి దన్ని విరిచితి
వెసగె నే మాయెలెల్లా యివె విభలేశ్వరా
[10-171

పసివట్టు

పైకొని మైగలిఁ బసివట్టి తిరుగు
మెలఁగు మయూర గామినులౌట యెటిఁగి
[శృం. మం. 114

పసుబాలు

పాఱుకున్న పసుబాలై బడఁదు మనసు
పాటితే జవ్వనమునఁ బట్టరాదు
[6-157

పసురు వేయు

నిలువుకు నిలువున నీమోహముచూచి నేను
బలిమినేసి వెనఁగితేఁ బసురు వేయదా
[15-31

బలిమిఁ బిసుకఁబోతే పసురువేయు విరులు
యెల జవ్వనిని నేఁడు యింత నేతురా
[17-226

పసురెక్కు-

కొసరియప్పుడునిన్నుఁ గోపించినదియల్లా
పసురెక్కు-గాక యిఁకఁ బంతమిచ్చేనా
[17-234

పసుల పాఁడి

గోపాలకృష్ణుని చూపే కోరిన
పసుల పాఁడి
గోపికావల్లభు కృపే కూర్మి వనిత
[10-51

పళ్లెపు మోవి

పచ్చని చిగురువంటి పళ్ళెపుమోవి చెలి
కుచ్చి తేనె మాటలు కురిసీ నదె
[17-64

పళ్లెము కూటివారు

పరమమైన యీతని పళ్లెము కూటి వారికి
ధరలో నేమిటి వంకాఁ దప్పులే లేవు
[9-277

పక్షి సకినగాఁడు

భవరోగ వైద్యుడైన బలువెజ్జు
సవరని పైఁడి పక్షి సకినగాఁడు
[16-1-22

పా

పాఁగు

యింతగాల మింద్రియముల నిట్టె
పాఁగిన తలఁపు యిఁక
నంతగాలము చిత్తమాఁగినే నది
దిప్పుకోఁ గలనా [10-77

లోఁగుచునే నిను లోనికిఁ బిలువఁగ
కాఁగిట తానేల కదిమీనే
వీఁగక కూడె శ్రీ వెంకటేశ్వరుఁడు
పాఁగి తా నేఁటికి భ్రమసీనే [15-254

దాఁగవీ వనులు నేఁడు దక్కితి
శ్రీ వెంకటేశ
పాఁగిన జాణఁడ నాతోఁ బలికి మెప్పించరా
[17-217

పాఁగని శ్రీవెంకటపతి నన్నుఁ గూడితివి
నీఁగని రతులు నేఁడు నేరుచు కొంటివా
[17-360

పాగకాఁడు
వంతాన నామోము తప్పక చూచే వదియేమీ
వంతుకుఁ బాగకాఁడ వీవల నీవే కావా
[13-151

పాటమగు
కొంచక శ్రీవెంకటేశ కూడితివి నన్నునిట్టి
పంచల నీ మన్ననలు పాటమాయెఁ గదరా
[14-122

పాటి చెడు
ఒచ్చపుఁ బాపాలకెల్లా నొడిగట్టి మనసు
ఐచ్చన చంచలములఁ బాటిచెడె మనసు
[11-40

పాటిపట్టు
వెల్లవిరిగా దొంగిలి వెన్నలు దిన్న నోట
పల్లదాలేమాడినాను పాటివట్టెమా
[13-92

పాటిమీఱు
పాటిమీఱిన భక్తి పరత నీ కట్టు
కోటలెన్నిన రాతి కోటలేవయ్య
[ప. యొ. వి. 7-1299

పాడి నడపు
పంతములాడవదేమే వలుమారును నీవు
అంతేసి పాడినడపే వందుమీఁద గలదా
[13-75

పాడివంతాలు
యింతులెల్లఁ గూటితిరి యియ్యకోలు
నేసితిరి
యింతలోనె పాఁడిబంతా లెన్నికాయనే
[15-243

వేడుకగలవారికి వెంగెములే హితవౌను
పాడిపంతా లిందునేల పచారించేవయ్యా
[18-390

పాడీ బంటా
బల్లిదపు హరిభక్తి పాడీఁబంటా నాకు
వొల్లము కర్మఫలము లొకటి నేము
[8-63

హరిపఁబులె మాకు నన్నపానభోగములు
పరమాత్మపాదములె పాఁడీఁబంటా మాకు
[10-149

పాఁతరఁబెట్టు
అలయకువే నీవు అవ్వటి సొలయకువే
తలఁపులో రతులు పాతరఁబెట్టేవా
[15-237

పాఁతు మాకు
చేతఁలు దవ్వెటివాఁడు నిగ్గువడ నేరుచునా
పాఁతు మాకై వుండేవాఁడు పైకొనినా
[17-475

పాతక కోట్లు
పాతకకోట్లు భవములు భస్మీ
భూతము నేయఁగఁ బొడవొకటే
[5-188

పాతాళముల నిధానములు
పరమాత్మునికిఁ గాని తపంబులు
పాతాళముల నిధానములు
మరు గురునికిఁగాని పూవుల పూజించి
మగఁడులేని సింగారములు
[7-1

పాతురలాడు
పుట్టుగుకెల్లి సుఖము పొల్లులేని నీ భక్తి
తొట్టి కాళ్ళ సుఖము పాతురలాడుట
[10-78

పాతురాడించు
బలిమి నరంట్లను వక్కనఁబైఁదోయనేరే
అలమి యంచులఁ బాతు రాడింతురా
[13-182

పాద

యీదెస శ్రీ వెంకటేశ యిటె నన్ను
గూడితివి
పాదగు జాణవు నే నీ పలుకులో దానను
[15–268

పాదపుఁబరము

వంకజపుఁజేయిచాచి పాదపుఁబరమిచ్చిన
వెంకటేశు కృపతోడ వెలయఁదానే
[5–104

పాదికెత్తు

పాదికెత్తు మెరుఁగారు బంగారుగుండు
సేదదేర మెడఁగట్ట చిత్తగించితి
[12–218

పాదుకొని కూచుండు

భవనాసియేటి దండఁబాదుకొని కూచుండి
జవళి దైత్య పేగులు బండేలు వేసి
[10–162

పాదుకొను

పాదుగా శ్రీ వెంకటాద్రిపై మహిమ
వెదచల్లె
పాదుకొన్న యీతని శ్రీపాదములే సాక్షి
[8–271

వేదమందు శాస్త్రమందు వేవేలు
వాదములందు
పాదుకొని బోధించీ ఐరమాత్ముఁడు
[9–283

వేదవేదాంతములందు విజ్ఞానశాస్త్రములందు
పాదుకొనఁ బలికేటి పరమార్థము
[10–169

పాదుగఁ బుట్టు

ఆదికి నాది హరి యొకఁడే
పాదుగఁబుట్టెఁ భవములె వేరు
[9–253

పాదు పడు

పాదుపడక నడుమను దిరిగాడెడి
ప్రపంచముదే నేరమి
యేదెస నొకచో నిజమేరుపడక
యిటువలెఁ దిరిగాడెఁ గాన
[9–107

పాదై యుండు

యీదెస శ్రీవెంకటేశ నీవు నాలో
పాదై యుండి నన్ను బ్రదికించే
న (వ:) య్యా
[10–107

పాని

నే నున్నదెసయెంత నేఁడుదన వేడుకెంత
పానిపట్టి యింతలో నే బాఁ తైతినా
[17–275

ఆనుక శ్రీవెంకటేశుఁ డలమేలు
మంగఁ గూడె
పానివట్టి యింతలోనె పంగింత మిపుడు
[17–301

పాని కుచములు

కానుకలందే వాఁడవు గక్కన
నన్నంటరాదా
పానికుచముల నిమ్మపండ్లదానను
[17–105

పానిన

ధ్యానమే మా ధనము దయే మా ధనము
పానిన శ్రీవెంకటాద్రి పతియే మా ధనము
[7–223

పాని పట్టు

మానని కాముకులకు మగువలే దైవము
పానిపట్టి వారివారి భ్రమ మాన్పు వశమా
[5–323

పానిపట్టి శ్రీ వెంకటపతి యింతకు
మూలము
ఆనుక యీతని శరణనే వారి నేరుపు
[6–90

పానివట్టి హరియది పరిహరించని వాఁడా
అనుక హరిదాసుల కంతటనే భంగమా
[8-245

కానను ముందరవచ్చే ఘనకర్మపాశములు
పానిపట్టి (?) యించుకంతా భయము లేదు
[9-258

నానాదేవతలకు నరసింహుఁ గంభములో
పానిపట్టి చూపినట్టి ప్రహ్లాదుఁడా
[11-135

పానివట్టి సర్వవిధ బంధుఁడు
విష్ణుఁ డుండఁగా
మానిసి చుట్టరికాలు మరుగఁగఁ జెల్లునా
[16-1-55

అనవెట్టినా మానరు అప్పటి మీరు
పానిపట్టి చెలులాల పగరాన నటరే
[17-555

తానేల నిలచున్నాఁడు తడవుల నుండీని
పానిపట్టి చెలులాల పదమనరే
[17-166

పాను

పాని నీపై మచ్చరము పండ్లఁబెట్టు
కుంటితేను
మోనాన వాండ్లెక్కి నీమోవిమీఁదనిండెను
[14-221

తానకమాయె నిదిగో తగుదివ్వెల పండుక
పాని నీ కరుణఁజూచే పచ్చి చూపులు
[15-87

పానుకొను

పానుకొని దనుజుల బలు కిరీటమణుల
సానలఁదీరిన వో చక్రమా
[5-125

పామరి

పామరివై దుర్వ్యాపారమునకు
పలుమారునుఁ బొయ్యేవు
వేమరు దుర్జన సంగతంబులు
విశ్రామ మనుచు నుండేవు
[5-126

పామఱితనము

పామఱితనమున బహు వేదనలను
నామన నెనసేఁబో నాప్రాఁత
[5-136

పాముతోడి పొత్తు

బలుసంసారపు పొందు పాముతోడి
పొత్తు సుండి
వెలలేని వలపులు విషము సుండి
[5-319

పామునోరి కడి

పామునోరి కడి మీప్రాణవు టూరుపుగాలి
జాముజాము మేలాఁ గడు చక్కఁజేయఁ
గనుఁడు
[5-102

పాము పరపు

పాము పరపుపైఁ బండిన నిద్దుఁడు
పాము పాశముల పరిహారము
[5-263

పాము పుట్ట గొంటు

పాముపుట్టగొంటి మీఁది వడుమటి తెరువు
చీమక దొంతరలోని చిన్న తెరువు
[5-147

పాములవాకట్టు

పాముపైఁ బండేటివాఁడే పాముల
వాకట్టు రక్ష
నేమపు సర్వ జీవాత్మ జీవరక్ష
[10-54

పామెటి సుఖములు

దోమటి నామతిలోనఁ దోడు నీడవై
యుండి
పామెటి సుఖములనే భ్రమయించవలెనా
[6-59

పాయము పిడికిటఁ బట్టు
పాయము పిడికిటఁబట్టుచు నుండేటి
కాయధారులకుఁ గలదా విరతి
[5-257

పాయవట్టము
పచ్చలు దాచినయట్టి పాదుకలు మెట్టినది
లచ్చన మొగపుల మొలనూళ్లది
అచ్చపు టుంగరముల అందెలుఁ
బాయవట్టాలు
గచ్చుల ముంజేతుల కంకణ నూడిగేలది
[15-79

పారఁగొలుచు
కొలుచు ముంచుట పారఁ
గొలుచుటయొండు
దెలియఁ గారాక యెంతే చిత్రగతుల
[ప. యో. వి. 6-663

పారఁదోసు
దంట మమకార మిచ్చే తన్ను నేల
సాగనిచ్చు
బంటుఁజేసి ఆసలనే పారఁదోసుఁ గాక
[5-119

పారఁ బట్టించు
ఇంత మమ్మిట్లా నెలయించకురా నీ
పంతములన్నియుఁ బారఁబట్టింతు నోరి
[12-10

పారణ చేయు
వొక నీ నామము వోగిఁ దలంచిన
అకలంకం బగు నా పాపంబులు
అన్నియుఁ బారఁజేసేనె
[7-142

పారవెళ్లు
పారితెంచి యెత్తివేసి పారవెళ్లితిని (విఁ)
నీరసపు పెద్దలైన నీకు నే ముద్దా
[11-3-21

పారాడించు
పంచల నరులవెంటఁ బారాడించే మనసు
కొంచక శ్రీ వెంకటేశుఁ గొలిపించలేదా
[8-139

పారాడు
చప్పుడుతో నింద్రియ విషయ పరివారమూ
అప్పుడు పారాడుదురు అహా మేలా
[6-124

పారిటాకులు
పట్టుబీరేటికి నాకు పారిటాకులె చాలు
దట్టిగట్టు కొమ్మనవే తన మొలనే
[4-108

పారితెంచు
పాటించి యీ సుద్దివిని పారితెంచి
చూచితేను
కోటికోటి సొమ్ములాయ కొత్తలో యమ్మా
[6-167

పారితెంచి నిన్ను బలిమిఁ గూడేనంటే
నేరుతు రండుకుఁ దగు నెపములెల్లా
[13-22

పారివారు
దీమసపు పారివార దివె పంజులఁ జేఁబట్టి
యేమరక మీలోమీరు యియ్యరో జాలి
[10-166

పారుపత్తెము
బహుముఖంబులఁ బారు పత్తెంబె కాని
యహరహంబొక ముఖమై యుండఁ
దెపుడు
[ప. యో. వి. 3-746

పారుపత్యము
బత్తితోఁ బంచేంద్రియపు పరివారము
గొలువ
చిత్తజు పారుపత్యము నేనే నిదివో
[9-97

పారుపత్యములు ఇచ్చు
కైపుగాక నన్ను శ్రీ వెంకటనాథ
కూడితివి
పైపై నాపెకుఁ బారుపత్యము లిచ్చితివా
[16-2-52

పారుబడి వడ్డి

ముందటి జన్మములెల్లా ముంచెఁ
బారుబడి వడ్డి
యెందుచొచ్చినానుఁ బోనియ్య దీ రుణము
[5-294

పాఱబట్టు

పట్టి శతాంగంబు పైఁ బెట్టికొనుచుఁ
జుట్టియున్నట్టి రాజులఁ బాఱబట్టి
[అ. మ. క. 6526

పాఱితెంచు

పాఱితెంచి దశకంఠు పది శిరసులమీఁద
ఆటికి(?) నమ్ముమేసె నాదిదేవుఁడు
[9-183

పాలకూళ్లు

ఐంతి మోవుల యీవుల పాలకూళ్ళవంటివి
మంతనాన నుండి నీవు మన్నించేవేళను
[7-58

ఆనగల వానికిఁగా అందరితో వినయాలు
బానగల వానికిఁగా పాలకూళ్లు
[14-129

పాలలెక్కు

నంటుమీటి నెలవుల నవ్వులేల పుమిసేవే
గెంటులేని కన్నులను కెంపు లెక్కునని
యింటిలోనే శ్రీవెంకటేశుఁడ గూడితినేను
వంటలై పులకపైరు పాలలెక్కునని
[13-44

పాలకొండ మల

మందల పాలకొండ మలకు నట్టనడుమ
విందగు దాసులతోడ వి(ర)హరించీ
దేవుఁడు
[11-80

పాల చాడె (?)

చెక్కుఁటినొక్కుఁతే నీనెలవులఁ బాలుచింద
చక్కని రేపల్లె పాలా చాడే (?) దొంగవా
[18-447

పాలతోడఁ బోయు

ఎంతవని కెంతవని యిది యేఁటిదే
వంతమె సతులకిది పాలతోడఁబోసిరో
[17-306

పాలతో పోయు

చెల్లులేవే యాతఁడు పీచేతఁ జిక్కెనే
పల్లదమే తల్లి నీకుఁ బాలతోనే పోనెనే
[17-522

పాలనే పెరుగు

పాలనే పెరిగిన వసిఁడి పెంకాయ
పాశెల నెడనీరు పట్టి పెట్టినను
[అ. చ. 53

పాలమున్చిమి

వేసులు మాకుఁ జెప్పె విన భారతముగాఁగ
మోసని పాలమున్చిమి మొదలుగాను
[6-162

పాలవుట్లు పండుగ

పాలజలధి యల్లుండె (డై?)
పాయకుండే యీతనికి
పాలవుట్లపండుగ బాఁతే (తా?) యనఁబే
[8-17

పాలసుఁడు

తాలిమితో నాలో నిన్ను ధ్యానము
నేనేనంబే
పాలసుఁడ నేను నీపాటి వాఁడనా
[7-102

పాలార్చు

యితవై పనిసేసేటి యింటి వసురమునకు
వెతదీరఁ బాలార్చి వెడ్డువెట్టఁ దగదా
[5-237

యితవై పనిసేసేటి యింటి వసురమునకు
వెతదీరఁ బాలార్చి లెడ్డువెట్టఁ దగదా
[10-207

పాలార్చి తొట్టిలోఁ బండఁబెట్టి యశోద
నీలవర్ణుఁ దొంగిచూచె నిద్దురోయని
[10-258

రీతిగా సింగారించి రేయిఁబగలుఁ బాలార్చ
ఘాతల సింగార బొమ్మ గలిగెఁగా నీకు
[17-482

పాలికిచ్చిన రాసి
పండిన కర్మఫలము పాలికిచ్చిన రాసి
అండనే శ్రీ వెంకటేశుఁడైన లోక
బంధుఁడు
[8-281

పాలిమాలు
నీటుల మిత్తి వన్నెల వేఱు విత్తు
పాటించి చూడ రూపము పాలుమాలి
[ప. యో. వి. 2-1040

పాలు
నెలఁతల మర్మము నీ కొక్కనికె పాలు
అలరిన నీ రతులు ఆమె పాలు
[13-69

పాలుకొను
పాలుకొనే బులకలు పమ్మె
సిగ్గు మొలకలు
గోలడానవా యేమే గుట్టు దాఁచేవే
[14-76

పాలుపు
సోలి నే పిరిఁ గొనిచే సూత్రపు
బొమ్మ నింతే
పాలుపుఁ గర్మములాల పట్టుకురో
మమ్మును [5-289

పాలుమాలు
పాలుమాలే మంకునైనా పనిసేయించు
నీ మాయ
రేలుఁ బగళ్ళొకరు ప్రేరేఁపుచుండవలెనా
[8-237

పాలువట్టు
పాయపు వలపు తొల్లే పాలువట్టె
వార మింతే
నాయములు చెప్పి మిమ్ము నవ్వేటి
వారమా [14-134

పాలు వెన్నగాఁగు
తేటి కన్గొనఁ జెక్కు డెసఁబాఁయు వెన్న
గాఁదెడు యీ ముద్దుగాఁదెడి వారి
[అ. మ. క. 3690

పావ
ఇందాఁక రాకుంటితే నిది పావ గావలెనా
చందాలు చెప్పవచ్చేవు సాదించవచ్చెమా
[17-513

పావాలు
దంతపుఁబావాలు మెట్టి
వంతాన నేను రాఁగాను
యింతలో బలిమిఁ బట్టేవు వెంకటేశ
అంత నీకుఁ బ్రియమైతినా
[13-223

పానిక
అంతలోనే పగడ సాలాడుమనే వాకెను
యింతి యలనేఁ బానిక లెత్తియ్యరాదా
[13-151

పాసుండు
ప్రాణికై దేహము పాపపుణ్యము నేయు
ప్రాణి వెంటనె బొంది పాసుండదు
[11-3-93

పాసెములూఁ జక్కెరవెట్టు
చనవున వేంకటస్వామి కౌఁగిటఁ గూడి
కినిసి పాసెములూఁ జక్కెరవెట్టెఁ దరుణి
[4-163

పాశెలపట్టు
పాశెలపట్టుకుఁ బోరో బ్రహ్మ
రుద్రాదు లిందరు
పాలసముద్రాన హరి పవ్వళించెను
[9-236

పిండిలి వండు

శరనిధి మంధర శైలంబు గలఁచు
కరణిఁ బిండితి వండుగానేనఁ గలఁవ
[అ. మ. క. 6730

పిగ్గె

చేపట్టి యాపె చేతులఁ బిగ్గెఁబొట్టుక
పైపై వీధులవెంటఁ బరువు దోవనీ
[13–58

పిడికిటు తృప్తులు

పిడికిట తృప్తులా పితరు లెవ్వనిని
దడవిన ఘనుఁడాతనిఁ గనుఁడి
[5–5

పిడికిటి మొలచేయి

పెట్టిన జంగదండ పిడికిటి మొలచేయి
అట్టిపె వలచేయె త్తిన యాయితము
[10–85

పిడికిలించు

పెక్కు పండ్ల గొలలు పిడికిలించినవాఁడు
మిక్కిలి లంకసాధించి మించినవాఁడు
[9–230

పిడిగుండ్లు

వువిద చన్నులానొ త్తి వూరడించఁ
జూచితేను
యివె పిడిగుండ్లయితే నేమి నేసును
[14–293

పిడిఁబోవు

పట్టినందుకెల్లాఁ దీసు పాపమే
చవులా నేసు
నిట్టి పిడిఁ బోనీదు నీ మాయ
[9–251

పిడుగు వ్రాలిన మాడ్కి

పిడుగు వ్రాలిన మాడ్కి పెళపెళ నార్చి
పొడు పొడు పొడుఁడంచు పోనీకుఁడచును
[ప. యౌ. వి. 7–103

పిడుచ గట్టు

పిడుచ గట్టిన యట్టు పెడచేత నడచి
పడసిక వురములోపలఁ జొరఁబొడడి
[11–3–82

పితాళ్ళు

యిచ్చ నెవ్వనిఁ దలఁచి యిత్తురు
పితాళ్ళకు
ముచ్చట నెవ్వని నామములనే సంకల్పము
[9–69

పినుఁగు దాసరి

బినుఁగుదాసరి నొక పెద్దగాఁ జేసి
కొనివచ్చి పొడవునం గూర్చుండఁ బెట్టి
[ప. యౌ. వి. 5–239

పిన్నవి

మున్నుగా మొలనున్న ముమ్మూలకావి
పిన్నవి వడిమెడం బెనచి తగిల్చి
కడువాడి యేకాంగి కత్తి దెమల్చి
యెడయుచు మెడబూను నంతలోపలనె
నంచులా నచటి స్థానంబులవారు
బంచిన భీతి జేబట్టి గొబ్బునను
బిన్నలీ దప్పించి.....
[4–321

పిప్పిగట్టు

వుప్పతించి దూరఁగానె వొద్దఁ
గూచుండినాతఁడు
పిప్పిగచ్చే సిగ్గులతోఁ బెనఁగేవే
[15–1

కప్పుర మలపినవాఁడు కౌఁగిటికి
వచ్చునే కా
పిప్పిగట్ట మరినవ్వి పెనఁగేఁ గాక
[18–164

పగటునఁ దనతోను పంతమాడే దానవఁ
బిగువుఁ గౌఁగిట మోవి పిప్పిగట్టెనిపుడు
[18–432

పిలిచి వడమియ్యరే పిప్పిగట్టెఁ బెదవులు
చెలులకుఁ గతలెంత చెప్పినాఁడో
[18-462

పిప్పి చవి యడుగు
పిప్పిచవి యడుగుట పెక్కు-
దైవాలఁ గొలిచి
కప్పిన శ్రీ వెంకటేశు కరుణ సాధించుట
[6-49

పిప్పి మీఁగడ
కప్పిదొడ్డివారమైతే కన్నుల
మొక్కినంతలో
పిప్పిమీఁగడున్నదంటూ పెదవు లానేవు
[13-156

పిప్పివంటివాఁడు
ముప్పిరిఁ బెక్కు-గాలము ముదిసిఁ
దనియలేఁగా
పిప్పివంటివాఁడ నేను పెనఁగేటి దేదో
[9-65

పిమ్మటి
కమ్మరనంటఁ బోకక కాఁగుల
పాలంటఁ బోఁగాఁ
బిమ్మటిగాఁ గిందుమీదై పెనగితేనే
[15-87

పిరితియ్యక
బింకమునఁ జూడరో పిరితియ్యక నేఁడు
అంకపు దనుజ సంహార సింహము
[5-13

పిరితియ్యు
వేమర నవ్వఁగవచ్చు విరహము పట్టరాదు
ప్రేమము చల్లితే నాన పిరితియ్యదు
[18-476

పిరితీయు
అగ్గలపుఁబ్రేమ చల్లి అంకలోఁ బిరితీసేవు
నిగ్గులు సీడలు గొన్ని నేరుచుకొంటివా
[17-360

పిరిదూరు
సారెసారెఁ బిరిదూరి సాకిమలు చెప్పగాను
కురిచేటి చెలులెల్ల దీవించకుందురో
[16-2-50

పిరివీకగు
వొక్కటివాఁడు దానైతే వున్నచో
నే మేలు చేరు
పెక్కుబుద్దులఁ బోతేను పిరివీకొను
[6-94

పిరివీకు
దీకొనిజగములోని ద్రిష్టములే చూచుఁగాని
భీకరపు జన్మముల పిరివీకు చూడఁడు
[10-284

పిరివీకులు
చనవు తా నిచ్చినది చలముతో మాటాడితి
పెనఁగఁబోయితే మరి పిరివీకులె
[14-263

నెట్టుకొని వీరు గడు నిజమనుచు
హరి నాత్మఁ
బెట్టనేరక వృథా పిరివీకు లైతి
[5-121

ఎవ్వరివాఁడాఁగాను యిదె పిరివీకులై
నవ్వుచు నీ కరణంటి నన్నుఁ గావవయ్యా
[9-41

చనవులేనిచోటి జగడాలు
పెనఁగఁబోతే వట్టి పిరివీకులు
[14-265

పిరివీకు సేయు
యెక్కడచొచ్చీ జీవుఁడీ కర్మపురుణములు
పెక్కు విధములఁ బిరుపీకు సేయఁగా
[16-1-6

పిలిపోవు
పఱవఁగ నోపక తోడిఁబడఁ
బిలిపోయెననంగ జాలిపెనగొనెఁ గృష్ణా
[రేఫ. 92

పిలిచి బిడ్డ నిచ్చుట
వలరాయని గరిడివంటిదివో వలపు
పిలిచి బిడ్డ నిచ్చిన ప్రియ మిది వలపు
[13-212

పిలుచులు
వలుకల చిలుకల పాటల కోవిలల
పిలుచులుగా చెలి పెంచెనదే
[14-7

పిలిపిలి నడలు
కలకల రవణింవఁ గారుమెఱుంగు
పిలుపనా నింటిలోఁ బిలిపిలి నడల
[వ. యౌ. వి. 5-576

పిలువని పేరంటము
ప్రియముతో మంచమెక్కి పిలువని పేరంటము
లయకాఁడు గదవే తొలఁగు బావగారు
[17-355

పిలువని పేరటము
పిలువని పేరటము ప్రియుని వద్దికి వచ్చి
చలముకొనేటి దావి చలమేటి చలమే
[17-297

పిలువని పేరటము పెందలకాడే వచ్చి
కొలువులా నేసిన గుఱుతెఱిఁగించీని
[18-431

పిల్లదీపులు
పిన్నవై గోపాలతోఁ బిల్లదీపు లాడితివి
యెన్నికమాడుపూరిలో నిట్లాడేవా
[8-179

తెగది సీతోఁ బిల్లదీపులాడఁ బిలిచేవు
[13-201

పిసరు
వసమైన వారిమాట వలచి వచ్చినవారు
పిసరుమందె మేళాల పెంచకుండరు
[13-19

పిసిఁడితనము
పిసిఁడితనంబిది పిమ్మటఁ దిట్టించు
గడు నహంకారంబు కష్టపఱిచు
[నీ. శ. 43

పీ

పీరుచు
మచ్చిక దోఁగెడు తాను ముద్దులు విరిచినాఁడు
పిచ్చిలఁ బూతకి చన్ను పీరిచినాఁడు
[8-235

పీలిచుంగు
పేలరి మాటలాడేవు పెద్దతనమా యిది
పీలిచుంగుతోడి చెల్లి పిల్లరాయఁడా
[6-2-80

పీలిచుంగులు
వచ్చని చీరగట్టిన బలా దొరనంటావే
కుచ్చుల పీలిచుంగుల కొంగువట్టేవు
[14-194

పీలిపించపు పాఁద
పమ్మిన పీలిపించపు పాగ చూచి పీ వనుచు
దిమ్మి విడిచి వొయ్యనె తెప్పిరివె నిపుడు
[16-2-105

పు

పుంగడుగు
మృదువైన తరుణుల మెఱుఁగు బాహులతల
పొదలెల్లఁదూరితూరిపుంగడుగయ్యేరయ్యా
[5-137

పుంటి నొవ్వులు
అంటుకొని మరుఁజొంటి అతివ నేఁపుట కుంచె
పుంటి నొవ్వుల విరులపొల్చె మేలు
[12-42

పుండ్లు బూచులు
పురుషో త్తమా యంచేఁ బుండ్లు
బూచులు మాను
పరమౌషధ మీతఁడే పాటింప మాకు
[5–286

పుక్కఁట
దక్కి శ్రీవెంకటదైవముఁ గొలిచితి
పుక్కఁట గర్వము పొదింకాను
[10–187

నిక్కచందురుఁ జేమోమై నింపు
గళలు దేరఁగ
పుక్కఁట నద్దముతోడి పురుఁడేఁటికే
[13–166

తక్కక పయ్యెదలోన దాఁచిన
నీ కుచములు
పుక్కఁటైన జక్కవల పొరుగాయెనే
[17–94

పుక్కఁట సతులు నాతో పురుఁడుకురాగాను
దక్కినా నీ పంతమదె తగఁజూచేవు
[17–409

పుక్కిటఁ బెట్టు
చుక్కలుమోవఁ బెరికి సుతు
(సూరు:) వద్ద వేదాలు
పుక్కిటఁబెట్టెఁ గలశాపురహానుమంతుఁడు
[10–167

పుక్కిటి పురాణము
ఇక్కడి సుఖము నా కక్కడ సుఖంబని
ఎక్కడివైనా నూరకేఁగి యేఁగి
గ్రక్కున శ్రీ తిరువేంకటపతిఁ గానక
పుక్కిటి పురాణమయిపోయెఁ గాలము
[5–48

పుక్కిలి బంటి
పుక్కిలి బంటియ పీతో పొందుల
మాటలు నాకు
పిక్కటిల్లె వలపులు పెక్కులేల చాలురా
[18–8

పుచ్చకాయలఁ బరసిపోవు
పరగఁ బుచ్చకాయలఁ బరసిపోదు
మంత్రము
గరిమ మట్టంటు లేని ఘనమంత్రము
[6–153

పుచ్చకాయ లోర్చుట
పొంచి యేమినేని నాకు పుచ్చకాయ
లోర్చుఁగాక
యెంచి వేలఁ జూపితేను యికరము
లోర్చున్
[14–131

పుచ్చిన పోక
తెచ్చుకోలు తాలిమల దిట్టతనము చీచీ
పుచ్చినపోకరో చీచీ పోయేఁగా మీకాలము
[11–3–66

పుటమెక్కు
పొలఁతులకాఁకనే పుటమెక్కె మనసు
చలిషేఁడి జవ్వనము నందిఁ జిక్కె
మనసు
[11–40

పుటమెగయు
కుటిల బహా దైత్యాంతకుఁడవు
వెంకటరాయ
పుటమెగసితి జగంబుల యింటికాడ
[5–197

వడిగొని మనసిజ వాయువిసరఁగ
పొడవగు నెఱుకలు పుటమెగనె
[8–19

పుట్టుఁగఁ బుట్టినవి
మునుపనె మొక్కలు మోచివచ్చితె
తెక్కలి
పొనిగిసివు పుట్టఁగఁ బుట్టినవే కదరా
[15–215

పుట్టుఁగోచి
కొనల వెల్వడు పుట్టగోచియు నెరులు
బెనఁగొన్న నునుదబ్బ పేఁడు డాకేల
[వ. యో. వి. 2–327

పుట్టచెండు చేయు
యాతడా వసుదేవుని యింటిలో నిధానము
చేతనే కంసునిఁ బుట్టచెండు నేసినాఁడు
[10-6

పుట్టచెండులు
తెల్లారేఁగి వీధులనుఁ గేరి పుట్టచెండులాడి
ఇల్లిదుఁడు గదవమ్మ బాలకృష్ణుఁడు
[10-172

పుట్టుభోగి
పుట్టుభోగి జవరాలి పొలిఁతి యిది
వట్టిమంచముమీఁదటఁ బవళించే దేవుఁడు
[14-208

పుట్టెడు నీళ్లు
వగఁగొని లోన నప్పటినుండి సొంపు
డిగి కంటకంట పుట్టెఁడునీళ్ళు కార
[ప. యో. వి. 4-1010

పుడిసిళ్ళఁ జల్లు
పొడవులకుఁ బొడలైన పురుషోత్తమా
బిరుదు
పుడిసిళ్లఁ జల్లితివి పురుషోత్తమా
[7-49

పుఱుఁగు కాపు
నేఁడె సుక్కఁరారము నెలఁతలాల
పోడిమి నేవనేయరే పుఱుఁగుకాపు
[14-153

పుణ్యవాజన
పురుఁడువెళ్ళెను మరి పుణ్యవాజన నేసిరి
మురిపేన గొల్లెతలు ముద్దాడిరి
[9-220

పుత్తెంచు
నీవెట్టితనమెంతునో నిన్నుఁ బుత్తెంచికట్టి
ఆ వెట్టితన మెంతునో అమ్మరో నేడు
[13-4

పునుకతల
పరగ పునుకతల పావనము నేసెమంటా
నిరతితోడ దినము నీట ముంచేము
[8-174

పురపు
వెరవెఱుంగని పురపు వింతలాగుల
యెరపు
మిరుమిట్లుగొను మేని మెరపు
[4-20

పురవేదనలు
తరితీపువలనఁ జిత్తభ్రాంతి తగఁగలిగె
విరహంబువలనఁ బురవేదనలుఁ గలిగె
[5-71

పురిగొను
వరులకైతే నిదే పాపముగాదా
పురిగొని నీవంకఁ బుణ్యమాయఁగాకా
[7-82

పురిగొని యిందుమీఁద పొంచి
విశ్వాసములేక
పెరుగఁగఁ బెరుగఁగ పెచ్చురేఁగఁగాని
[10-211

పాఁగిన శ్రీ వెంకటాద్రిపతి నన్నుఁ
గూడితివి
పోఁగువోఁగు బొందినట్టు పురిగొంట గాక
[17-369

పురుఁటి యింటి రక్ష
నేమపు శ్రీవెంకటాద్రి నిలయుఁడై
యున్నవాఁడే
యేమిటాను మా పురుఁటి యింటిరక్ష
[10-54

పురుఁడు
పుక్కట సతులు నాతో పురుఁడుకు
రాఁగాను
దక్కినా నీ పంతమదె తగఁజూచేవు
[17-409

పురుషామృగము
మిన్నక పురుషామృగముల వేఁటలు
పన్నక యాడేరు పడఁతులు భువిని
[9-6

పులకబియ్యము

పులకబియ్యాలఁ బొంగలివెట్టి
బాలి వలపుల చన్నులను
[14–10

పులిగాయ

వినుకలి చదువుల సదలో చేమరు
మాఁగఁగఁ బెట్టిన
ఘనకర్మపు బొగరుడుగదు కమ్మర
పులిగాయై
[5–307

పులిగూడు దిను

పులిగూడు దిన్నవాని పొందొక్కఁ చే
నేసెఁగాని
నలువంక లక్ష్మీనాథుఁ డితఁడే
[5–279

పులిజూజము

వొలిసి పులిజూజము వొడిఁగట్టు
కొని రాఁగా
అలరి నన్నాడించేవు అందగాఁడా
[13–167

పులిబోతు పొందిక

తిని పులిబోఁతు పొందిక నున్న లెక్క
గొనవింటిలోపల గుంద్రించు కొనుచు
[ప. యో. వి. 4–777

పులిమిపుచ్చు

త్రోయంగ మఱియు నందులకువిందులకుఁ
బోయెఁబొమ్మవి వారిఁ బులిమిపుచ్చుటయు
[ప. యో. వి. 6–280

అలవరి వారల నణకించినట్లు
పులిమిపుచ్చిన నిన్నుఁ బోనము నేఁడు
[ప. యో. వి. 7–1006

పులి మేలుకొన్న చందము

కుపితుఁడై పులి మేలుకొన్న చందమున
నపుడు వారలఁజూచి యందంద కినిసి
[ప. యో. వి. 6–283

పులు కడిగిన ముత్తెము

మున్నే పులుకడిగిన ముత్తెమువంటి వాని
చన్నులపై కస్తూరేల సారె నంటించేవే
[18–525

పులు కడిగిన ముత్యము

ముంగిటఁ బులుకడిగిన ముత్యమువలె
నున్నాఁడు
కుంగని రాజసముతో కొండవంటిదేవుఁడు
[8–125

పులుగు దోషము

పులుగునెక్కినవాఁడే పులుఁగుదోషపురక్ష
బలు బాలుఁడైన వాఁడే బాలగ్రహా రక్ష
[10–54

పులు మానిసి

చిత్తములో నిన్నుఁ జింతించ నేరక
మత్తుడనై పులుమానిసినైతి
[5–19

పులు మేపు

చెలఁగి యధర్మము పుట్టింప నీకేల
సృష్టింపఁగ మరినీకేల
పులులను లేళ్ళ నొక్కఁ కదుపుగా
పులు మేపుదురఁటె మాధవుఁడా
[9–180

పువ్వక పూచు

అవ్వల మాటలాడఁగ నందుకె తా
మాటాడితె
పువ్వక పూచినట్టు పుల్లఁబారును
[17–28

పువ్వక పూచె నను

నవ్వకుండఁగానె వట్టి నవ్వు నవ్వే
రెవ్వరైన
పువ్వక పూచె ననేరు పోవయ్య రాక
[12–58

పువ్వు కంకటి

ఉంకించి యవ్వు డయ్యెనపరి పువ్వు
కంకటి మీఁదు దిగ్గన దిగ్గనుఱికి
[ప. యో. వి. 3–1010

పువ్వున పుట్టిన పూప

ఎవ్వరి నేమనలేవు యింతే నేసి నోపమి
పువ్వునఁబుట్టిన యట్టి పూఁపవంటివాడవు
[15–5

పువ్వువంటిది వలపు

యెవ్వ తాసయిచ్చినదో యింతకు
నేరఁడు తొల్లి
పువ్వువంటిది వలపు పోనియ్యఁ గదరే
[17–154

పూ

పూఁచి నట్టగు

హత్తి శ్రీవెంకటేశు దాస్య మధీనము
జన్మము
పొత్తులనందుకు నది పూఁచినట్టయ్యాని
[9–95

పూఁచి పెంచు

పుట్టించినవాఁడవ పూఁచిన్నఁ బెంచలేవా
కట్టఁగడ నమ్మని నాకడమే కాక
[8–6

పూఁచి వాఁగు

పొదలుఁ బూదండలవే పూఁచి వాఁగే
పుంటలవే
యెదుటఁ దిరువీధుల నేఁనీ నేవించరో
[9–212

పూఁచు

పీ వోజగాదిరి నిన్నెఱగనా
బూవపు సరసాలేల పూఁచ వచ్చేవూ
[9–209

పూఁచుకొను

కొంకి తిట్టేదేకావి గురియైన రతిదాఁకా
పొంకపు బూతుమాటలఁ బూచుకున్నది
[14–210

పూచికొలుచు

సర్వేశ్వరా నీతో సరియెవ్వరు
పూర్వపువారు చెప్పఁగా బూచికొలిచేఁగాని
[7–69

పూచినట్టి సంపెంగ

వున్నతినలమేల్మంగ నురమునననుంచువేళ
పెన్నిధై పూచినట్టి సంపెంగవలెనుండెను
[8–165

పూచిన తంగేడు

పూచిన తంగేడువలెఁ బొలఁతినిలుచున్నది
కూచుండు మనరాదా కోరి నీవద్ద
[18–177

పూచినతంగేడువలె పొలఁతిదండనుండఁగ
యేచి కూచుండు మనవిదేమయ్యా
[15–23

పూచినదేహము

పూచిన యీ దేహము పువ్వుగాని
పిండె గాని
చేచేత నెవ్వరికిఁ జెప్పనోపఁ బ్రియము
[8–7

పూజ కుండలు

దొంతిఁబెట్ట వలపుఁ తోరపు బూజ
కుండలా
పంతాలు సంగడిఁ బారఁబండికండ్లా
[13–121

పూజఫలము

వాజి వాహనములట వాఁడిలేదట తొంటి
పూజఫలమిది వెలిత భోగమోఁగాదో
[5–150

పూజ్యము

కొలిచి మాడలుకట్టు గుండలుఁ దూఁచి
నిలువ పూజ్యముగ నన్నియును జెల్లించి
[ప. యో. వి. 6–608

పూఁట కాఁపు

ఎట్టు గడియించెనమ్మ యీ వలపు
పుట్టించినటువంటి పూఁటకాఁపు మరుండు
[4-23

నుదుటవ్రాసిన వ్రాలు నూరేండ్లపత్రము
పొదలు నా కర్మమే పూఁట కాఁపు
[5-294

పూఁట పూఁట

కలడింతె మాఁట కంకునియాఁట
తెలుసుకో నీలో నిదియె పూఁటపూఁట
[15-16

పూఁట పూఁట వరాలు

మేటిశ్రీవెంకటము మీఁద నొనఁగే విదివో
పూట పూఁట వరాలు పురుషోత్తమా
[7-47

పూఁటలు వడు

వలుమాఱు శపథముల్ పలికెడు నాతండు
పూఁటలు వడునటి పోటుకాఁడు
[నీ. శ. 13

పూఁటవెట్టి

తోడికఁ దప్పంచునిదె తోటి
కళావతిఁ బూఁట వెట్టియే
[శృం. శ. 44

పూఁటవెట్టు

కోపులరాజులనెల్ల కొలిచి కొన్నాళ్లు మేను
చూపుడుఁ బూఁటవెట్టితి నొగిసి నేను
[10-142

ముంచి చిగురుమోవి నీమోవి మోఁపె
నని చెప్పి
పొంచి వసంతువి నీకుఁ బూఁట వెట్టినట్లు
[13-62

కాకరివై దూరేవు గక్కున విడెమీనంటా
పోకులఁబోక నీవాపెఁ బూఁటవెట్టరాదా
[14-1-97

పూఁత కోకలు

వొకటిఁ గోరదు వొరులఁ గొలువరు
వొల్లరు బ్రహ్మాది పట్టములు
అకటా వీరల సరియనఁ బాపం
బాఱు మతంబుల పూఁతకోకలక
[5-239

పూఁత మాటలు

పూఁతమాటల సొలపు బొంకులనె దూరేవు
యీఁతలేని చల్లాట యేమినేనేవే
[12-195

పూదియలు గాదియలు

చుట్టుప్రోవులఁ గొంచులఁ గూడఁబెట్టి
దిట్టకూళలకుఁ బూదియలు గాదియలు
[అ. మ. శ. 170

పూనీటి యెసరు

పూనిక నొక కల్వ ప్రోయి యమర్చి
పూనీటి యెసరునం బొలుపారుచున్న
[ప. యో. వి. 5-606

పూఁపలుఁ బిందెలగు

పూఁపల నవ్వులతోడి పొలతులఁ జూచి
చూచి
పూపలుఁ బిందెలనై పొల్లువోయఁదవము
[5-226

పూఁపలుఁ బిందెలు పుట్టు

పరమయోగములఁ బూఁపములుఁ
బిందెలు పుట్టి
పరగె సురలనే వందిటయందు
[6-222

పూప కొడుకు

నీ పాదతీర్థమునెత్తి మోచె నొకఁడు
పూపకొడుకై యొకఁడు బొడ్డున బుట్టి
[8-76

పూపతలపోఁతలు

పూప తలపోఁతలకు పుట్టినయిల్లని యేదో
పైపై నూర్పులు విలువఁగఁ జోఁదో
[7-184

పూవ్వసంసారము
పూవ సంసారము నమ్మి పుంగుఁడై
యిన్నాళ్ళుదాఁకా
దాపులేక బ్రతికితి దానికేమి
[9-42

పూప సుఖము
పూపసుఖమూ నొల్లము పొంచి
దుఃఖమూ నొల్లము
చేపట్టి బ్రహ్మానందము శ్రీ వెంక
టేశుఁ డిచ్చెను
[9-197

పూపిందగు
వెదవడి పుత్తులు ప్రోత్రులే విత్తులు
లోలో వెలిలచిము
పొదిఁ గర్మపు పూమారదు పూపిం
దయిన దిదే
[5-307

పూరిఁ గరచు
పోఁడిమితో భీతివాయ పూరి నోళ్ళఁ
గరవరో
ఆఁడువార మనుకోరో అతఁడు చడవఁడు
[7-11

పూరి కరచు
కరణుచొరఁగ నీకు సారెనాజ్ఞ వెట్టరాదు
సరిఁ బూరిగరవఁగ చంపరాదు
[5-326

పూరి గఱచు
పీడని కర్మము నీకు వెఱచి పూరిగఱచే
మీడనే ధర్మధార మాకింకనైనాఁ బట్టవో
[6-40

పూరిఁ గఱువఁజేయు
తఱచుగా రిపుల నుద్దతి పింజ పింజ
గఱవనేయుచుఁ బూరి గఱువఁ జేయుచును
[అ. మ. శ. 7117

పూరిజీవులు
ఊరకై తే నిన్నుఁగాన మొక కారణానగాని
పూరిజీవులము నీవు పురుషోత్తముఁడవు
[6-161

పూరి మేపు
పుట్టించిన హరి పూరిమేపునా
గట్టిగా రక్షించుఁగా కతఁడు
[5-320

పుట్టించిన దైవము పూరిమేపునా మమ్ముఁ
బట్టిన పూర్వకర్మపు పాసిపొయ్యీనా
[8-7

పూర్ణాహుతిఁ జేయు
యెదయక కౌశికుని యజ్ఞము గాచినమ్మ
అదరి రావణుని పూర్ణాహుతిగఁ జేసెమ
[8-133

పూవక పూచు కావక కాచు
కతలా పూవకపూచె కావకకాచె
[14-214

పూవు
వలపే పూవఁగాను వాననలా మానునా
[14-152

పూవు పిందెవలె
పూవు పిందెవలెఁ బొడమి వున్నవి
యేవల యీ రెండు నేకమే
[8-105

పూవుఁ బరపు
తిరువెంకటాచలాధీశ్వరుని కనుగిరుపు
తిరుజి కీటువంటి మెత్తని పూవుఁ బరపు
[4-20

పూవెంత ఫలమెంత
పూవెంత ఫలమెంత పురుషోత్తముఁడు పి
భావమెరుఁగువాఁడె పరతత్వవేది
[11-68

పూసగుచ్చినట్టు
వాసితో నుండుచే మేలు వనితకు
పూసగుచ్చినటు తన్నుఁబొగడేదే మంచిది
[18-391

పూసగుచ్చినట్టు చెప్పు
పూసగుచ్చినట్టు నీకు బుద్ధులు నేఁజెప్పితేను
ఆసతో నామోవి మోవినందుకోనేవు
[17-564

పూసగుచ్చిన దారము
పూసగుచ్చినదారము పోనీఁడు తాననున్నను
వాసితో పీరివారి వెనువెంట వలలఁ
దిరుగుట చాలదా
[17-449

పూనఁగుచ్చు
వాసికెక్కించి నీతో వాదులెల్లా మానేఁగాక
పూసగుచ్చి నీ గుణాలు పొగడరాదా
[13-46

పూసగొండి
వాసితోడి సిగ్గులా వన్నెకెక్కఁ నన్నిటాము
పూసగొండి(?) సిగ్గులై తేఁ బోదినేయరాదు
[18-445

పూసగొండి మాటలు
వొగరుదీపుగా నీవు వోరగండ్లఁజూచినా
మగటిమిఁ బూసగొండి మాటలెల్లా
నాడుదూ
[18-34

పూసవలేఁ గట్టుకొను
నేసవెట్టిన సతులు చేరి కొలిచే రింతే
పూసవలేఁ గట్టుకొని భోగించేరఁటే
[18-532

పూనుకొను వాసుకొను
పూసుక వాసుక వచ్చి పొందులు
సీతోఁ జెప్పి
వేసరించే కాఁగిటిలో వేడుకున్నదా
[17-506

పె

పెంకులలో వాన
కోరి ముత్యపుఁజిప్పలఁ గురిసిన వానయు
సారె పెంకులలో వాన సరియౌనా
[6-44

పెంచువలె నలినలియగు
ఇల నిందటి నుతియించి పెంచువలె
నలినలి యైనది నా జిహ్వ
[5-56

పెంచెము
నించి శ్రీవెంకటేశుఁడు నీ కాఁగిటఁ
గూటినాను
పెంచె పుటురాన నిన్నుఁ బెట్టుకొనేఁగా
[13-130

పెంజమాటలు
అంగపుఁ జిఱుఁజెమట లర్ఘ్యపాద్యా
చమనాలు
నంగతిఁ బెంజమాటలె జలకములు
[18-273

పెంట
యిరవై. శ్రీ వెంకటేశ యిదె నన్ను
గూడితివి
పెరరేఁగిన రతులు పెంటలుగఁ జొచ్చును
[13-19

ఇంటికివచ్చినదాన నెగపక్కము నేనేనా
పెంటలఁగాఁ గాఁగిటిలోఁ బైనఁగేఁగాక
[13-99

నంబుతోడి నరసాల నాగవల్లి సోఁకనాల
పెంటలైన సమరతి పెట్టినపేఁట
[15-199

ఇంటల నీచన్నుల జవ్వనపు చెన్నుల
అంటఁగాఁ బయ్యద నేల అచ్చెమునేనేవే
వెంటనే కూడితిని శ్రీవెంకటేశుఁడనునేను
పెంటలుగ నిట్లానె పెనఁగఁగరాదా
[15-249

పెంట పట్టు సరసాలు
వొంటి నేనుండఁగాను వొడివట్టి పెనఁగేవు
కంటిఁగంటి గురుమ కతలేల
వుంటిమి నీ వన్నిటాను వొరపరి వొదువు
పెంటపట్టు సరసాలఁ బెనఁగనేల
[15-231

పెంటలగు
బెరసెసంపదలెల్ల పెంటలై శ్రీవెంకటాద్రి
తిరమైమించిన దేవదేవుని పెండ్లికిని
[8-21

మారుమో మయ్యెవదేమె మగువ
నీ మోము కళలు
పేరడై వొక్కచోటనె పెంటలయ్యా
జూమ్మీ
[15-26

పెంట వెట్టుకొను
ఇంటవాన నేనుండఁగా యెరవునతమానీకు
పెంటవెట్టుక నావద్దఁ బ్రియాలు చల్లేవు
[15-269

పెండ్లి కట్నము
జాడతో వాయించరె వంచమహా
వాయిద్యాలు
యీడనె పెండ్లికట్నాలియ్యరె యిద్దరికి
[15-55

పెండ్లికూతురు
పెచ్చువలపులఁ దానె పెండ్లికూతురై
వున్నది
[14-259

పెండ్లి విడెము
కిట్టి రుక్మిణీదేవిఁ గృపుఁడు పెండ్లాడివచ్చె
పెట్టాడిందరికి నేఁడు పెండ్లివిడేలు
[15-55

పెండ్లి వీడేలు
మంతనపు మాఁటవాఁడు మరి
గుట్టుతోడి వాఁడు
వింతలేక తగఁ బెండ్లి వీడే లెట్టువెట్టెనే
[18-367

పెంపుడుఁ బేయ
పెయివఁ గోవెలయన్నఁ బెంపుడుఁ బేయ
కెలయుగీరంబు మిక్కిలి వాతరట్టు
[ప. యో. వి. 5-1385

పెంపు సొంపు
సంపద మెరయుచు సంజీవి దెచ్చితి
పెంపును సొంపునుఁ బేర్కొన వశమా
[9-132

పెచ్చు
పెచ్చువలపులదానే పెండ్లికూతురైవున్నది
రచ్చసేనే వెందాఁక రావయ్య లోనికి
[14-259

పెచ్చుపెరుగు
లచ్చిగొండి నీవంటి నెలఁతనా నేను,
యింత
పెచ్చుపెరిగేవదేమె పిన్నదానవా
[4-105

యిరవై శ్రీవెంకటేశు హితుఁడై
యెప్పుడు బెచ్చు
పెరుగుచు నున్నవాఁడు పెద్ద
హనుమంతుఁడు
[10-158

పెచ్చురేఁగు
పురిగొని యందుమీఁద బొంచి
విశ్వాసము లేక
పెరుగఁగఁ బెరుగఁగ పెచ్చురేగీఁ గాని
[10-211

పెట్టనికోట
పెట్టనికోటిందరికిఁ బెండ్లికొడుకు బొమ్మఁ
బెట్టిన సురలకెల్లఁ బెండ్లికొడుకు
[12-185

ఇంత వానిగలదానిపేల నవ్వితివే ముందు
చెంతఁ బెట్టనికోటవై చెలఁగవద్దా
[13-239

సొలసి యాడెడిమాట సుమాళము మీఁది
పాట
పెలుచుఁ గామినులకుఁ బెట్టనికోట
[17–526

చుట్టును విలసిలుచుం దనుఁదానె
పెట్టనికోటయై పెంపొందుచుండ
[ప. యో. వి. 596

పెట్టుజెట్టు
వలపులు చవియంటా వంతులకుఁగొసరేవు
చెలి యీ విభుఁడు పెట్టుఁ జెట్టా నీకు
[13–97

నివ్వటిల్ల నీయంత నీ వెఱుఁగ వింతేసి
చివ్వన నొకరి పెట్టుఁజెట్టవే యెపుడును
[

పెడకొడములు
పెట్టించె ఆసలను పెడకొడములఁ దన్ను
శిట్టించె నిజద్రవ్య దీనకులచేత
[5–127

పెడగంతు దీయు
పెద్ద తెరువుండఁగాను పెడగంతులు దీసుక
పొద్దువోక యడవులఁ బుంగుడయ్యేరు
[9–94

పెడచెవుల మంత్రము
పెనఁగి వెదకఁబోతే పెడచెవుల మంత్రమై
వినవచ్చి మాటలలో వీఁడివోహరి
[8–57

పెడచేతతో చేత
పెడచేతలో చేత బెరసికొందరిఁ గొట్టి
అదరి దానవుల హనుమంతుఁడు
[9–13

పెడతటి గండఁడు
కాయపుఁ బెడతటి గండడు విధి
దనుఁగడతేర్చిన తన కడ కర్మములు
పోయి సంచితంబులఁ గలసినవి
పొదలుచుఁ గొండలపొడవై పెరుగు
[5–199

పెడతల
చేరి నిన్ను జూడించని చేయి
దంతెనపుఁ జేయి
తారి నీకు మొక్కినట్టి తలమే పెడతల
[7–216

పెడతలఁ బట్టించు
వడి నహంకృత విప్రవరుల నాలుకలు
పెడతలఁ బట్టించి భీతులై వారు
[ప. యో. వి. 2–1824

పెడబాపు
చలపట్టి కరిరాజు శరణంచే విచ్చేసి
కలుషముఁ బెడబాపి కాచినట్టు
[6–85

దురితము లణఁగించ దుఃఖములు
పెడబాప
గరిమఁ గేశవ నీవే కలవు నాకు
[9–162

పెడబాయు
నిగ్గులెల్లఁ బెడబాసె చేరియెవ్వరునవ్వినా
యెగ్గుపట్టదు మనసు యెఱుకతోనే
[6–4

వంత నావల్లవచ్చిన వగపెల్లఁ బెడబాయు
చింతదీర్చు కొంతగాక సిగ్గుపడేదా
[14–61

చింతలెల్లఁ బెడబాసె చెక్కుచెయి
దియ్యవమ్మ
కాంతు తింటికి విచ్చేసె కడమదీరె
[17–113

పెడమర
పెడమరలాండఁగాను పేరునఁ బిలువకురా
వడిమురిపెముల గర్వపువారమూ
[17–155

పెడమరలించు
నిలిచిన నిలువుకు నిచ్చల మొకటే
మలయని పతిఁ బెడమరలించెఁ గనక
[15–119

పెడమరలు

పెడమరలి అటుచూచి పెదవులనె
నినుఁ దిట్టి
వడఁతి మరలెను నీవు పైకొనినను
[15-124

పెడరేఁచు

దీపన మనియెడి తీరని యాస
రేపుమాపుఁ బెడరేఁచఁగా
తోపునేయఁగరాక దురితపు తరువుల
కాపదలకు లోనాయ బ్రదుకు
[5-153

పుట్టుచునే కన్నవారిఁ బుట్టినవారి నాసలఁ
బెట్టిపెట్టి దుఃఖములఁ బెడరేఁచనా
[5-202

ఆమని వంచేంద్రియాల నటు
పెడరేఁచు వాఁడు
నేమపుఁ బుత్రదారలై నిండుకుండుఁగాక
[7-245

ఐడఁబడఁగదవో వో మనసా
పెడరేఁచి యతఁడే పెనఁగీఁ గాక
[8-126

పెడవాడఁ బెట్టు

పెట్ట సంసారమిది వెంక టేశుఁగొలువని
వట్టి మనుజుల పెడవాడఁ బెట్టుఁగాక
[5-119

పెదవుల వుడుకఱచు

తోరంపుఁ బెనుచేతుల మల్లచఱచి
దారుణలీలఁ బెదవుల వుడుకఱచి
[11-3-82

పెదవులెత్తి చదువు

తుద సూర్యమండలముతోడ
మోము దివ్వుకొంటా
పెదవులెత్తి చదివె పెద్ద హనుమంతుఁడు
[11-175

పెదవెత్తు

చదివియు ఫలమేది శాంతముగలుగుదాఁకా
పెదవెత్తి ఫలమేది ప్రియమాడు దాఁకను
[5-262

పెద్ద కొలువు

మొక్కుకువె నిన్నతఁడు మొగము
చూచిన దాఁక
గుక్కుచు నింతుల పెద్ద కొలువులోన
[15-260

పెద్దరికెము

పొద్దువోదా వలపులు పోగులు
వోసి వున్నదా
పెద్దరికేలకు నేల పిలిపించేనే
[14-69

వద్దనా విడువవు వాకిటఁ గూచుండి నీ
పెద్దరికెలెల్లా నాతో పెంచి చెప్పేవు
[17-348

పెనకువ

చనవుగలిగిన యడల నరస మింతయి
నమరు
పెనకువలుగల యడల ప్రియములును
నమరు
[13-34

పెనగొను

పెనగొని భటులకుఁ బెట్టిన కొలఁదియు
వనులును గుర్తులు వంతములు
[7-188

పెనగొని వారల పేరులు మరచిరె
మనుజ కీటముల మరెవ్వఁ డెరుఁగు
[8-255

పెనగొన్న జంతువులు పెక్కులెన్నేగలవు
పనిగొన్న నీ దాస పరికరములే
[9-255

పెనగొన నాతనిపేరు నుడిగినను
తనకు మహానందము లేమరుదు
[10-174

పెనపరి

పెనపరి మాటలెల్లా పెదవిపై నూరి వూరి
తనివోని యధరామృతముపై నిలిచెను
[13–139

పెనపులఁ బెట్టు

యెనసె శ్రీవెంకటేశ యిటు నీ
వాదరించఁగా
పెనపులఁ బెట్టవుగా ప్రేమపు వలపులు
[15–7

పెరరేఁచు

నేరఁగలదొక్కఁ డే నిశ్చల బ్రహ్మవిద్య
వారివారి యంతర్యామె వచ్చి పెరరేఁచీని
[6–184

చేకొని నీవు పెరరేఁచిన యీ చైతన్యము
పైకొని ఆకర్మముల పాలనేయఁదగునా
[8–55

అరుదుగ నంతర్యామగు దేవుఁడు
పొరిఁ బెరరేఁచుచె పొందేఁగాక
[8–75

తీరుగాఁ దమలో నుండే దేవుఁడు
పెర రేఁచఁగా
మేరతోనే జీవులెల్లా మెరసేరు వీరెవో
[8–243

కడుఁదమకము వీకు గమ్మి పెరరేఁచితేను
అడరి నాతో మాటలాడకుందువ
[17–563

పెరరేపకుఁడు

నిరతి నింద్రియాలకు నే వెఱవ నీ వాత్మఁ
బెరరేపకుఁడవై పెరిగితేఁజాలు
[5–228

జీవునికే కాలము శ్రీహరి చేరువ
బంధువుఁ డీతఁడు
భావము లోపలి పెరరేపకుఁడై భక్తి
చేకొనును యీతఁడు
[7–158

పెరరేఁపణ

దైవమా నీ పెరరేఁపణ లివి
తప్పక వున్నవి జీవులకు
భావించి కాదని దొబ్బి దీకొనఁగ
బ్రహ్మాదులకైనను వసమా
[6–190

సాదింప రెండును జగత్తు మూలము
భేదించి యివి నీ పెరరేఁపణలు
[7–255

పెరరేఁపు

రతిఁ బెరరేఁపుల రంతుల యేఁపుల
గతిమాలితి వీఁక గావఁగదో
[5–141

నిలిచి శ్రీవెంకటేశ నీవే నాయెదలోనుండి
మలసి పెరరేపుచు మన్నించేవు గాక
[6–38

పెరరేఁపులు

నిండిన మా కోరికలు నీ పెరరేఁపులే
వుండఁ జోటు నీకు నా వుల్లములోనే
[8–11

పెలుచ

నలుగడ నిందరు నవ్వేరు
పెలుచై తానేల బెదరినే
[15–254

పెలచ మాటలు

పెలలేని సోయగపు విభుని చల్లనిరూపు
పెలచమాటలనే మరపించేరు సతులు
[4–173

పెలుచమాటల రాసిఁ బెట్టనేకాని
తెలియునే మీకు నదృష్టకారణము
[వ. యో. వి. 5–177

పెలుచు

వలచిన సతిగాఁగా వడిగిందు పడెఁగాక
పెలుచు వేరొక్క తయితే పెను
అట్టు నేయదా
[14-127

పెలుచుఁదనము

చలము మానినఁ గాక సమ్మతింపించ
వచ్చునే
పెలుచుఁదనపు నీకుఁ బెనఁగె గాక
[15-241

పెల్లురేఁగు

పెల్లురేఁగి తాఁజేసే పెనుఁ గర్మబంధములే
మెల్లనే నానాఁటికి మేను గొప్పచేసును
[9-52

పెల్లైసగు

యెత్తఁబోయిన నిందిరేశుని యాజ్ఞ
నెత్తరాకున్నఁ బెల్లైసఁగు కోపమున
[వ. యో. ఎ. 7-134

పే

పేఁట్లురాలు

గందానఁబూసినపూఁత కడగి లప్పలుగట్టి
యిందుమూగెల మేల్మంగ కింపులాయను
కందువ శ్రీవెంకటేశ కౌఁగిటఁ బేట్లు రాలి
సందడి రతులలోన సంగతాయను
[13-144

పెనగొనె హారములు బేట్లురాలె గందము
చెనకి యప్పటినేల సిగ్గురేఁచేవయ్యా
[18-362

పేల్లెగయు

అటమరి పెటపెటమని బేల్లెగసి
చిటచిట రవములఁ జిరుత పొగలెగసి
[8-239

పేఁడు

పేఁడుచు మాటలేఁ బెరతేనె నీపైఁ
బోఁడి మాపె బూయగానె
వేఁడి నిట్టూర్పుల వెసఁగారముల
మాఁడనేల నీకు మంకుగద్దా
[17-383

వాఁడివో నీరమణుఁడు వలసినట్టునేయు నీ
పేఁడుకొని మాకు నింత పెనఁగ నేమిటికి
[17-404

పేఁడుకొను

వీఁడిగో నిలిచున్నాడు విజనగరములోన -
పేఁడుకొన్న ప్రతాపానఁ బెద్ద
హనుమంతుఁడు
[9-230

పేఁడుకొనే మాచలము భేదమా తనకునాకు
పోఁడిమి తనకు నింత బుద్ధివచ్చిన దెవ్వతె
[13-246

వాఁడి మాటలాడేనా వచ్చి నన్నేల పొదిగీ
పేఁడుకొని వలపు రేపించెఁజూడ నీవే
[18-277

పేనిపట్టు

నేనూ నీ దేవులనె నిండక వుండుట మేలు
పేనిపట్టి యిందుకేల పిలిచేవు నీవు
[13-128

మోనాననే గొసరినా మోహపుగద్దాతనికి
పేనిపట్టి వచ్చిగాని పిల్వరే వాని
[17-188

పేయ

పేయబొరఁగా యిల్లు బెండిఁ జొచ్చితిఁ
గాక
అయెడ నన్నేల తిట్టేవదే మోపె
[13-12

పేరడి

క్రూరత్వమునకు కుదువ యీ బ్రదుకు
పేరడి నేమిటి పెద్దలమయ్యా
[5-308

పేరఁతి మదములెల్ల పెనగొనఁగా నొరుల
పీరసించ కిదేహి యేల మానును
[16-1-8

కారుకాణ వేఁటికి తప్పులేని వాఁడవైతే
పేరడి నాచారములు పెంచేవుగాక
[17-323

అరయరాజసపు వాఁడానాలెన్ని వెట్టినాను
పేరడి నుండుఁ కాని పెనగరాదు
[17-342

అనుమానము లేదని అనసీపేఁ బెట్టగాను
పెనచి నీ వామాట పేరడిఁబెట్టేవు
[17-423

పేరడి యగు

మారుమోమయ్యేవదేమె మగువ
నీ మోముకళలు
పేరడై వొక్కచోటనె పెంటలయ్యాఁ
జుమ్మీ
[15-26

పేరనిపాలఁ దోడంటు.....

సారెఁబ్రియముచెప్పినా సపతులనమ్ముదురా
పేరనిపాలఁదోడంటు బెట్టితేను పేరునా
[13-254

పేరఁబెట్టు

యీ రీతి నన్ను నేలె యింకాఁ గొసరితేను
పేరఁబెట్టితే పాలు పెరుగే కాదా
[13-241

పేరఁబెట్టితే వలపు పెరుగువంటిదె పో
కేరికాఁచఁబోతే విరిగిపోవుఁగాని
[14-59

పేరిందు

పెనఁగఁగా మర్తాలి ప్రేమనెంతగరఁగెనో
తనివి పేరిందునఁదే తరితీపునిగ్గులా
[18-353

పేరిన తేనె

యీ రీతి వెదురుబియ్యమేరనోపేవా
పేరిన తేనెలు తెచ్చిపెట్టనోపేవా
[12-224

పేరు

సారెఁ బ్రియముచెప్పినా సపతులు
నమ్ముదురా
పేరనిపాలఁ దోడంటుపెట్టితేను పేరునా
[13-254

పేరుకొను

యీరీతి శ్రీవెంకటేశ యిట్టె నన్నుఁ
గూడితివి
పేరుకొని యిఁగ నిన్ను ప్రియాన
మెప్పింతును
[13-26

పేరుపడు

నారదాది సనకసనందనాదులవలె
పేరుపడి నిన్నుఁబాడి పెద్దలైనట్టి
[6-24

పేరుపు

తొరలఁగాఁచినప్పుడు తోడంటువెట్టి
నప్పుడు
పెరుగుఁ బాలను నొక్కపేరుపునేగాదా
[15-222

పేరుపెంపు

ఊరులేని పొలమేర పేరుపెంపులేని
బ్రతుకు
గారవంబులేని ప్రియము కదియనేఁటికే
[12-55

పేరుమాల్చు

బింకపుఁగాకాసుల పేరుమాల్చినవాఁడు
వంకలవంకలమేన వన్నెవెట్టువాఁడు
[4-156

పేరులువారు
ఆరూఢగతులనయ్యా కృష్ణయనుచు
పేరులువారి గంభీరవిక్రమములా
[అ. మ. క. 4188

పేరువాడు
చేరి కర్మములా నన్ను చెఱవట్టుకుండఁ
గాను
పేరువాడివచ్చి విడిపించుకొంటివి
[5-300

బలవంతుఁడైనవాఁడు భయములిన్నిటిబాసి
గెలిచి పేరువాడుచుఁ గెరలీనటా
[8-34

పెక్కుదేవతలు పేరువాడె దరు
తక్కక ఘనలము తామే యనుచు
[9-59

పేరు వీఁపున వ్రాయు
పెనఁగకవుండవయ్య పేరు నీ వీఁపున
వ్రానే
[13-216

పేరెమువాఱు
తగఁబచ్చపదకంబు తళుకుల మెఱుఁగు
చిగి చన్నుగవచుట్టుఁ బేరెంటువాఱు
[వ. యో. వి. 2-194

పేరెలువారు
పెలుచులంకముంగిట పేరెలువారెను తేరు
చెలఁగె దిగ్విజయపు శ్రీహరితేరు
[6-227

పేలరి
ఆలరి శ్రీవెంకటాద్రి నాటలాడనే మరగి
పేలరియై కడుపెచ్చువెరిగీనమ్మా
[8-17

యీలాగుల శ్రీవెంకటేశ ఆకేఁగూడితివి
పేలరియై జాజరాడఁ బిలిచీఁ బోవయ్యా
[17-172

పేలరిమాఁటలు
పేలరిమాఁటలాడిన ప్రియములై తోఁచును
[16-2-66

పై

పైఁడికత
ఒక్కరికిఁ జెప్పరాదు వూఁకొనరాదు
వక్కననేమనినాను పైఁడికతవంటిరే
[13-235

పైఁడిగాదెలు
కానుకపైఁడిగాదెలకాఁడఁ దన నిజరూపు
ఆనుక వొడచూపేని అఖిలేశుఁడు
[9-222

పైఁడిబొద్దులు
ముద్దులవ్రేళ్ళతోడ మొరపంక
యుంగరాల
నిద్దపుంజేతులపైఁడి బొద్దులతోడ
[4-1

పైఁడియము
కన్నుసన్నలు నాకేగాదెఁ బోసుకుంటితివా
పన్నిపైఁడియమ్ములిన్నిఁ జారవేసితివా
[17-499

పైడి వెండి యనుసులు
పాపపుణ్యా లిరువంక పైఁడి వెండి
యనుసులా
పైపైగుత్తికె మేటిపై చనిగె
[9-178

పైకొనరు
అదరి శ్రీవెంకటేశ ఆపై నన్ను నేలితివి
బడిబడి నే మేలు పైకొనరాయను
[13-132

యియ్యెద శ్రీవెంకటేశ యేలితి పదారువేల
నెయ్యాన నన్నుఁగూడితి నిలిచెఁ బైకొనరు
[15-9

పైతరవగు
మనసూ రోసితి మరులూ బాసితి
తనువేలో పైతరవాయ
[9-155

బాగుల నిన్నద్దలించబిరవా బొమ్మలను
పాఁగిన యింతి కుచాలె పైతరవుగాక
[15–112

పైతరవు
దండినేఁ బైతరవా తగునా పీకెరవా
నిండుకొనివుండితేనె నీకు నగవా
[15–155

పైతరవుబత్తి
ఆతుమఁదలఁచేవారు అలాకలు చూపుదురా
పైతరవుబత్తినేని బదుకుటకొఁగా
[18–128

పైతరవుబదుకు
వొడిలితోలెనెమ్ముల వొడిగట్టేబదుకు
బడిఁ బుణ్యపాపాల పైతరవుబదుకు
[7–163

పైతరవువెట్టు
మోతఁ గాఁకలతోనే మోమువంచితి
నింతెపో పైతరవువెట్టి తన్ను బలిమినేసితినా
[15–96

వోరి నీవు నేసినందు కొల్లికవుంటేనంటే
భారపు నా బివ్వనము పైతరవువెట్టురా
[17–200

పైపచారాలు
సుదినిపైపచారాలేచూచి సురతసుఖాన
వడఁతులఁ బొంది పొంది వరిణామించేను
[8–37

పైపైఁ చవులు
నడిఁ బైపై వింతవింతచవులే వెదకుఁగాని
విడువని యాత్మకు వెగటిందులేదు
[11–20

పైపైఁ దోయ
మీ పాదాలేకొల్చి మీ యనుజ్ఞగొని దాని
పైపైఁ దోయుటగాక బలిమారాజ్ఞతో
[7–209

పైరులుచేయు
వంచేంద్రియములకే పైరులానేసితిమి
అంచెలఁ బ్రాణులకిఁక నానాజ్ఞలేలయ్యా
[9–198

పైరువిత్తు
పాపపుపైరువిత్తిన వందిన వంటలలోన
రూపింపఁగ నిందు రుచియేమిగలదు
[5–49

పైరొప్పు
ఈ యింతితో విభుఁ డింపొందుననుచు
నేపునఁ గీరంబులేచి పైరొప్పె
[శృం. మం. 173

పైవచ్చు బవచ్చు
బలువలతోడి పోందు పైవచ్చు నైవచ్చు
[17–536

పొ

పొంగణచు
మచ్చికఁ బన్నీటను మారెనరుగాఁబోసి
కచ్చుపెట్టి మల్లెమొగ్గఁ గలయఁబెట్టి
మెచ్చుల మరువమున మింటినట్టి
పొంగణచి
ముచ్చట చిచ్చాకొనమూఁకుడుమూసి
[16–2–101

పొందికఁ:గల్గు
తెలివ నీతోడి పొందికగల్గువాఁడు
మలియేల దేవసామ్రాజ్యంబు వెదకు
[వ. యో. వి. 2–59

పొందు అంటుకొను

అమరదో పీవు నేనూ నంటుకొన్న
పొందులా
తమితో నా గర్వమింత తగదంటావూ
[17–124

పొందులపని

చేకొలఁదిదాన నేను చిత్తము నొప్పించేనా
పైకొన్నవారి పొండుల వనిదీర్చుమనవే
[17–561

పొక్కులు

ఈ చూపులు నీ తీపులు నీనగవులు
నీతగవులు
నీ చొక్కులు నీ పొక్కులు నీ వెడ
యలుకలును [5–65

పొగరు మగతనము

పొగరు మగతనానఁ బురుషోత్తముఁ
డితఁడు
వెగటై యీతనిపాటి వెదకినలేరు
[8–102

పొగరుముంపు

మొగముచూచి నాకు ముందట
నిలుచుండఁగా
పొగరు ముంపున నిన్నుఁ బొమ్మందునా
[17–590

పొగరుమూఁపుఁదనము

వెగటైన విషయాల వేడుకవడకుమవి
జిగురుఁ గండెలుసుమ్మీ చిత్తమా
పొగరు మూఁపుదనాలఁ బొరలకు
మవియెల్ల
తగులు విరిపందేలదారివంటివి
[16–1–12

పొగులు

ఎన్నఁడూ నెరగమయ్య యిటువంటి
వనులు
ఎన్ను నాపేఁ గంటిమయ్య నేర్పులు
పొగల [14–92

పొఁజు

చిత్తమనే చలవాయి చింతలనే పొఁజువెట్టి
యిత్తలవిషయములు యెన్నికిచ్చిరి
[5–313

పొట్ట పొంకఁబు

బుద్ధిహీనిన చింత పోనియూరికిఁ దేరువు
పొద్దువోవని వలపు పొట్ట పొంకంబు
[11–3–30

పొట్టపొరుగు

చుట్టమైనయట్టివాడు సులభుఁడైనట్టివాఁడు
దట్టమై నాకిన్నిటాను తానేకదే
పొట్టఁ బొరుగుననుండి పొరచివెట్టంపి
నేఁడు
గట్టిగా నింత కరుణ గలదుగా నాకు
[17–149

పొట్టఁ బొరుగు చుట్టాలు భోజనసహాయులే
నెట్టన నీవైతే నిర్వాహకుఁడవు
[7–72

పొట్టఁ బొరుగువారితో పురుఁదు
నా కది యేల
యిట్టి నీవు నాకుఁ జనవిచ్చియుండగా
[17–539

చుట్టరికమైనచోఁ చుట్టుకొను మొగమోట
పొట్టఁ బొరుగైతేను పొందుగలదాగు
[18–255

పొట్టు పొరులగు

నీఁగని నామరులిదె నీవు చుట్టుకొననేల
ఆఁగి నేనే పొట్టపొరలయ్యేఁగాని
[15–152

తడయక దేశమంతయుఁ ద్రవ్వికొనుమఁ
బొడివోసికొని పొట్టుపొరతాచువేఁగి
[వ. యో. వి. 2–736

పొడకమ్ము

గడ్డపార మింగితే నాఁకలి దీరనా యీ
వొడ్డిభవమిదన్ను వొడకమ్ముఁగాక
[5–119

పొడలువెట్టు
పొడలువెట్టెడి పొగులు పొందువాసి
వాసిన దిగులు
పడఁతికి నిది యెల బరికించఁ బగలు
[4–20

పొడలువెట్టుచునున్న పొలతిభావముచెప్ప
తడఁబడె నాలిక తమకాన [4–106

పొడవుకు పొడవు
పొనుఁగని మహిమల పొడవుకుఁ బొడవైన
దినకరకోటితేజమవు నీవు
[7–98

పొడవకుఁ బొడవగు పురుషోత్తముఁడిదె
బుడిబుడి మాచేతఁ బూజగొనె
[8–10

పొడవుకుఁ బొడవైన పురుషోత్తముఁడు
నేఁడు
అడరి తొట్టెలపాలుఁడాయనమ్మ [8–17

పొడవులకుఁ బొడవు
పొడవులకుఁ బొడవైన పురుషోత్తమా
బిరుదు
పుడిసిళ్ళఁ జల్లితివి పురుషోత్తమా
[7–49

పొడవెక్కించు
పుట్టించఁ బెంచఁగ పొడవెక్కించ
దేహాల
గట్టిగా మాఁటలాడించఁగదలించ
[7–85

పొడిఁబడి
అదె పొడిఁబడి పతి యసురసురనఁగా
పదరి నేఁ బిలుచుట పాడియేనా
[17–156

పొడిఁబడు
వాడలోముకొనకుంచె వుపేంద్రుఁడు
రక్షించు
పొడిఁబడకుంచెనే పూర్ణభావమలరు
[8–152

పొడిబడు
పొలమెల్లాఁ దిరిగాడి పొడిఁబడనెవ్వడు
కలఁకక గడ్డపార తవ్వవడ్డు
[16–1–54

పొడిబడుకొను
అడియాసఁ దలిదండ్రులదె యిదే
యనుచుఁ
బొడిబడుకొనుచు నప్పురు పెల్లఁ గడపి
[ప. యో. వి. 3–141

పొడుపుడుకతలు
కానివేరా పొడుపుడుఁగతలు వొడువుమని
ఆనవెట్టి నన్నేల అడ్డగించేవు
[16–2–88

పొత్తర
పొదల పువ్వులుగోసి పొత్తరగట్టు
కుండఁగా
వెదచల్లాదురా నాపై వేసాలవాఁడా
[13–167

పొత్తుమీఁద సిసువు
పొసఁగఁ బొత్తులమీఁదఁ బురుఁడింటి
లోపల
సిసువై మహిమచూపె శ్రీకృష్ణుఁడు
[10–1

పొత్తులకాఁపు
యింతట విడిచేవా నన్నింద్రియాలఁ
గట్టివేసి
పొంతఁజూచేవిటు నాకుఁ బొత్తులకాఁపవుగా
[9–169

పొత్తులకూడు
ఉట్టిపై చెరలాట మూరఁబొత్తులకూడు
పట్టుచాలనికొమ్మ (మ్మ ?) బహా
నాయకము
[11–3–5

పొత్తులబదుకు
ఇందుకా కోరిపుట్టె యిట్టిబదుకు
పొందుల శ్రీహరితోడి పొత్తుల మాబదుకు
[7–163

పొత్తులనుండు

బుద్ధిరఁగక బాలుఁడై పొత్తులలో
నున్నపుడు
కొద్దిలేక తానెవ్వరిగురు తెరుఁగు
[8-268

పొత్తులమగఁడు

కొత్తలా నీచేఁతలా గోవిందరాజ
పొత్తులమగఁడవై భోగించేవిపుడు
[13-183

పొత్తులమగఁడవట పొరచికాఁపురమట
యిత్తల నాపై భక్తి యింకా నీకుఁ గలదా
[15-166

పొత్తులమగువ

పొత్తుల మగువలకుఁ బోవునా యింక
యిత్తలఁ గూడుండుదము యీడ కిచ్చోరావే
[13-249

పొత్తుల సూత్రము

హత్తిన రేపల్లెలోని అంగనామణులకెల్ల
పొత్తుల సూత్రము మా బుద్ధులహరి
[17-343

పొదచాటుమృగము

ఎదురుచూచిచూచి మెలయించి
వెలయించి
పొదచాటుమృగమైపోయేఁ గాలము
[5-48

పొదవెట్టు

పోయిన ప్రాణంబు పొదవెట్టి తేరాదు
గతజలంబున నడ్డకట్టరాదు
[నీ. శ. 18

పొదరులాడు

పొదిగి మమ్ముఁజేఁచక పొపొ నీవు
పొదరులాడక నీవు పొపో నీవు
[17-291

పొదిగొను

పొదిగొని సంసారపుత్రదారలిల
వదలని నీదాసవర్గములే
[7-283

పొదిగొని యడవుల వెదకి చూచితే
భూవరాహమని కంటిమి
చెదఱక కొండల గుహల వెదకితే
శ్రీనరసింహంబున్నాఁడు
[9-81

అదనను శ్రీగురుయానతిగలుగఁగ
పొదిగొని యివి తలపోయఁగవలనె
[10-96

అదిగో శ్రావణ బహుళాష్టమి నేఁడు
పొదిగొన్న రోహిణి సంపూర్ణము నేఁడు
[10-179

పొదివిచ్చఁజేయు

పొదివి గొల్లలమూఁక పొదివిచ్చఁజేయుఁ
దిదెవత్తు మీవెంటనే నింతనంత
[అ. మ. శ. 2127

పొదుగుడుపలపు

కదిసి నేనుండఁగానె కాఁగిటఁ గూడితివి
పొదుగుడు వలపుల పొదువేల
[15-231

పొద్దగు

కావిరింతయువిరిసె కందుసంధ్యకుఁ
బొద్దాయ
శ్రీవెంకటేశుని విచ్చేయుమనరే
[10-130

ఇందిరారమణుఁ దెచ్చియియ్యరో
మాకిటువలె
పొంది యీతనిఁ బూజించఁ బొద్దాయ
నిపుడు [11-135

పొద్దుగాని పొద్దు

అద్దో నాలో నీవు అలిగి యందుచేరిన
పొద్దుగాని పొద్దనక పొందురునేనేరా
[13-30

పొద్దుపొడపుఁ గుంకు

భోగించవేళగద్దు పొద్దువొడపుఁ గుంకును
వేగమే హరిఁదలచ వేళలేదు
[5-292

పొద్దుపొద్దు

అద్దములోఁ దనసీడ అంతటా మెరసినట్లు
పొద్దువొద్దు తనతోనే భోగాలెల్లా
[9-252

బొమ్మల జంకించఁగాని పొద్దుపొద్దు
గాచుకుండి
సమ్మతించ నీమనసు జట్టిగొంతును
[13-26

పొద్దుపోవు

కొలువువిరిసె నిదె గోవిందుఁడు
పొద్దువోయ
వెలుపటి నుక్కఁళాలు వేగుదాఁకానుండరో
[9-2-36

పొద్దుసేయు

నీకు నీకే తెలుసుకో నీసుద్దులు
నీకుఁ బొద్దుసేసి నవ్వు నవ్వఁదగునా
[15-64

పొద్దొకవిధమయితోచు

పొద్దొకవిధమయితోఁచును భువినజ్ఞా
నాంబుధిలో
నద్దినదిది దెలియఁగరా దంబుదముల
మెఱుఁగు
[6-133

పొనిగిపోవు

యెనయెను శ్రీవెంకటేశ తింతసేసినన్ను
పొనిగిపోయిన సుద్ది పోనియ్యఁగదరే
[17-154

చనవరులమానేము సంగడి సీతో గూచుండ
పొనిగిపోయిన సుద్ది పోనియ్యవు
[17-457

పొనుఁగుపడు

మనసులో మర్మమై మరలఁ బారుచు
నుండు
పొనుఁగువడ్డ మదము పోవఁగనేదు
[7-4

పొరచి కాఁపురము

పొత్తులమగఁడవట పొరచి కాఁపురమట
యిత్తల నాపై భక్తి యింకా నీకుఁగలదా
[15-166

పొరచి చేఁతలు

చెక్కఁ నొక్కఁ నొక్కి యిట్టి
శ్రీవెంకటేశ్వర నిన్ను
చెక్కఁ చేతితోడనె తాసిగ్గువడ్డది
పుక్కిటివిడేలఁ గొంత పొరచి చేఁతలఁ
గొంత
గక్కన నీకందియిచ్చి కడమదొడమలు
[17-128

పొరచు

పొట్టఁబొరుగుననుండి పొరచివెట్టింపి
నేఁడు
గట్టిగా నింత గరుణ గలదు నాకు

పొరఁటు

నుడిగొను నప్పాలు నుకినప్పాలును
పొడిబెల్లముతోఁ బొరఁటుచును
[4-4

పొరపొచ్చెము

పొరపొచ్చెమెట్లుండు పొలయలుక
లెట్లుండు
నెరపరికలెట్లుండు నెఱుకలెట్లుండు
[4-27

యీదెస నలమేల్మంగ వెనసితి వితని
పోదితో నిటుగాకున్న పొరపొచ్చ
మెంచడా
[14-243

పొరయించు

కరఁగించి కరఁగించి కాఁగిట నిన్నుఁ
గూడఁగా
పొరయించవలదా పొందుల నేఁడు
[14–150

పొరయు

కరకమలమును కందువ గోపికలెల్లా
పొరసి నినుఁజూపుచే పుష్పయాగము
[13–60

పొరి

సరసపుమాట వేసారె నాడి తమనవ్వు
పొరి నీపై జల్లుచే పుష్పయాగము
[13–60

పొరుగగు

యేచిన బంధమిది మోక్షమిదియన
లేమయ్య
వూచిన పంచేంద్రియాల పొరుగై తిమిదివో
[10–253

పొరుగిరుగులవారు

హరిమాయ కంసు మదమడఁచె నేఁడు
పొరుగిరుగులవా రుప్పొంగిరి నేఁడు
[10–179

పొరుగుపొరచు

వరిగి యాపె నీకు బనులసేయరాఁగాను
పరి నాకుజేయుమంటా సన్ననేనేవు
పొరుగు పొరచిగా నీ పొలతులకుఁ
జేయించు
యిరవు నాతో మాయలేలనేనేవిఁకను
[17–88

పొరుగుపొరచులు

తరుణీ ఆప్పుఁజేగొని తమకించి నాతోడ
యెరవుల నవ్వుట నీవేల నవ్వేవు
వరుసవంతులవారి వాసులగొంతరేఁచుక
పొరుగు పొరచులేల పుయ్యవచ్చేవు
[17–3

పొరుగుపొరచి

పొద్దున నీయింటికి నీపొందులనేయ
వచ్చితే
నుద్దులు చెప్పఁగవచ్చిఁ జూడకా తాను
బుద్దులెఱుఁగుదునంటా పొరుగుపొరచి
యింటా
ఉద్దండానఁ జన్నులంటీనో యక్కఁరో
వీఁడు
[13–96

పొరెవొడుచు

పావనమతిఁ బొరెవొడిచి పరమానందముఁ
బొందుచు
శ్రీవేంకటపతి మనమునఁ జింతించీ
నరమృగము
[5–210

పొలగూడు

దొడ్డమేఁకపొలగూడు దోమటి దొడికి
నాఁడు
గడ్డువయసగు బిడ్డగన్నవాఁడు
[4–43

దేవరొజ్జు లొకవంక దిక్కులతోఁ
బొలగూడు
దీవెనతో నారగించి తీపుమరగి
[6–70

పొలమురాజు

పొలమురాజై తిరిగీ బోయనాయఁడు
వెలయ మోటుననుండే వేఁట బోయ
నాయఁడు
[5–285

పొలమురాజవు నీవు పురుషోత్తమా
పొలఁకువదే కందమునఁ బురుషోత్తమా
[7–49

పొలమురాజులు

అండనే పొలమురాజులుండేటి పొలము
చెండివేసి మాకులెల్లా నెలగిన పొలము
[10–52

పొలయలుక
వరుస మోహపు ఐసల వలలఁ
జిక్కితిఁగాని
గరువంపుఁ బొలయలుక గానలేనైతి
[5-30

కెఱలి కొంతయి నేనుఁగినిసినను
బొలయలుక
విటిచి కలపుదువు గాలి విషయబుద్ధి
[11-3-10

పొలయలుక కూటముల భోగి దాసటుగాన
మలసి యొక్కొకవేళ మారుమొగమాయ
[11-3-39

పొలయలుకలు
అందమధికమునేయు నైక్యములు
పొందులధికమునేయుఁ బొలయలుకలు
[5-88

పొలయాట
చిందుల పాటల శిరి పొలయాటల
అందెల మోఁతల నాడె నదే [12-24

పొలసిపోవు
బలిమిసేయకురే పట్టి పెనఁగకురే
పొలసి పోవచ్చినాఁడు పోనియ్యగదరే
[17-154

పొలసులాడు
పొలసులాడకు నీవు పురుషోత్తమా
బలిసిలోఁగఁగనేల పురుషోత్తమా
[7-49

పొలియు
ఏగతి నన్నుద్ధరించేవో యింతటిమీఁదట
మమ్ము
భోగపుఁ గోరికలచేఁ బొలినేఁబోవనులె
[6-61

పొలివారించు
దొంతినున్న వలపులె తూరుపెత్తేవేళలకు
అంతలో పొలివారించె నది మెచ్చవలఁ
[14-113

పొలివారు
వెలిధాన్యంబులు విషయపురానులు
పొలివారేటివూరుపుగములు (?)
[11-3-113

పొంగుచుఁ దూరుపెత్తంగఁ బొలివారె
వివ్వెరగు
[17-442

పొలివోవు
పాపపు వసురము బిందెలమేయఁగ
పోపుల పుణ్యము పొలివోయ
[8-19

పొలిసిపోవు
అంది విన్న నొకమాటు హరి యని
నుడిగితే
పొందిన పాతకమెల్లాఁ బొలిసిపోయ
[6-51

పొల్ల
పువ్వులలోవలి పొల్ల వూఁచి చెప్పగలవా
[14-290

తెల్లనాయఁ గన్నులు తేనెగారెఁ గెమ్మోవి
వల్లెవాటుతో నున్నాఁడు వాఁడె చూడరే
పొల్లవద్దనుంటిరి పూనుకవచ్చితిరి
కల్లలు విజమువంద కానవచ్చెనె
[15-243

బల్లిదుఁడవైతివి బతుకవయ్యా
పొల్లలేకుండా విన్నుఁ బొగడేమయ్యా
[14-284

పొలకట్టు
బల్లిదుఁ డాతని మాని వరులనేఁదేదెల్లా
పొల్లకట్టు దంచి దంచి పొగు నేనుకొనుటా
[5-223

మొల్లమి గాలియొక నెమునించి తూరుపెత్తు
చోటి
పొల్లకట్టు కడఁబడె పోగువడెగట్టివెల్లా
[10-267

పొల్లకట్టుదంచు
వులములో నెంచ నెంచ నుద్యోగముతే
వెక్కు
పొల్లకట్టు దంచ దంచఁ బోగులైనట్టు
[10–80

పొల్లువోవు
పొల్లావోకే మేను నేఁడు భోగించకుండ
లేదు
తల్లికడుపులోనుండి తానేమి భోగించెనో
[9–139

పొల్లసేయు
పురసతుల మానములు పొల్లసేసినచేయి
తురగంబుఁ బరపేడి దొడ్డచేయి
[11–3–122

పొల్లికట్టుదంచు
యెల్లధాన్యములు మా యింటిలో
నుండఁగాను
పొల్లికట్టుదంచేమని బుద్ధి మాకేలా
[8–190

పొల్లువోవు
పూఁవలనవ్వులతోడి పొలఁతులఁ జూచి
చూచి
పూపలఁ బిందెలైనై పొల్లువోయఁ
దపము
[5–226

కెల్లరేఁగె దేహమంచే కిమ్ముల
చుట్టరికాలు
పొల్లువోదెన్నఁడు భూమి పుట్టఁగాఁ
బుట్టినది
[7–256

తాఁటతూఁటలూ నెలతవచ్చినప్పట్టె వత్తము
పాటించిన నాపలపు పండి పొల్ల
వోయ్యానా
[13–120

పొల్లైపోవు
నాఁటకమింతా నవ్వులకే
పూఁటకుఁ బూఁటకుఁ బొల్లైపోవు
[11–44

పో

పోకమెట్టు
యేరా వొదన్నమాన విల్లరికి నాతోను
మీరినవ్వేవు కోమటి మేసరికమా
వారము వజ్జమనక వాకిట నన్ను నాఁగేవు
పోరచి మావారు నీకుఁ బోకమెట్టిరా
[16–2–38

పోక అందుకొను
మేటియైన విభునితో మేకులు చూపకువే
తేటవయసుల పూవుఁ దీగెవు నీవు
మాటువేసిమందులనూరీ మగఁడు
నవ్వులనే
చాటుకుఁ బోకందుకొని సమ్మతించవే
[13–103

పోకుమని యాఁవరాదు పొమ్మని
చెప్పఁగరాదు
పోకుమని యాఁవరాదు పొమ్మని
చెప్పఁగరాదు
మీకు మీకే చూచుకొండు మీరే కనుండు
[5–102

పోఁగు పోగు పొందినట్టు
పాఁగిన శ్రీవెంకటాద్రిపతి నన్నుగూడితివి
పోఁగు వోఁగుఁ బొందినట్టు పురిగొంటగాక
[17–369

పోఁగెత్తు
చేవలఁదిత్తిముదుగు చేనిముదుగూలేదు
వావిరిఁ బోఁగెత్తేటి వారివారి నేరుపు
[6–90

పోగులైన బ్రహ్మలు

పోగులైన బ్రహ్మలను బొడ్డునఁ గన్న
దైవము
శ్రీగలిగి భూపతైన శ్రీవెంకటదైవము
[7-137

పోగువోయు

పొద్దువోదా వలపులు పోగువోసివున్నావా
పెద్దరికేలకు నేల పిలిపించినే
[14-69

పోచిళ్లు

ఆరయ నీమనసుకు ననుమానమైతేను
పోరచి నీపొరుగునఁ బోచిళ్లు చల్లరా
[17-212

పోటిగుఱుపుఁబన

బూటకపు బుద్ధిగల పురుషోత్తమా
పోటిగుఱుపుఁబసల పురుషోత్తమా
[7-49

పోటిఁగోల

కూటమిదియంతగల్లాగుట్టుననుండుఁగాని
పోటిఁ గోలనాటితేనెపోకురా నీవు
[15-141

పోటిదొర

తీపు నీకామాఁటలైతె తిట్టించుకొందుగాని
పోపోనే నందుకోప పోటిదొరవౌదువు
[17-287

పోటుగంటులు

పొరిఁ గర్మముఁ బొడిచి పోటుగంటులఁ
దూరి
యెరగొని తిరిగేరు యేకాంగవీరులు
[6-25

పోటుపాటు

నెలవై వుబ్బి నగ్గులే నిచ్చలుఁ బోటునుఁ
బాటు
బలమైన యాసే బడబాగ్ని
[6-56

పోడునఱుకు

పొత్తులపాపమనేటి పోడునఱుకివేసి
చిత్తమనియెడు చేను చేనుగాదున్ని
[9-70

పోతఁ జిల్లాఱు

నలువదియేండ్లపై నటసిన వనితలు
పోఁతఁజిల్లాటిన భోజనంబు
[నీ. శ. 54

పోతరించి కాతరించి పొరలు

యేతులనందుఁ గొన్నాళ్లు యిందుఁ
గొన్నాళ్లు దేహికి
పోతరించి కాతరించి పొరలనే పట్టెను
[8-106

పోది

యీ దెసఁ గూడితివి నీవింతలో
శ్రీవెంకటేశ
పోదిగా నాపెఁగూడె పొసఁగె నీపొందులు
[14-223

పోదిసేయి

తిమ్మిరెడ్డి మాకునిచ్చె దిష్టమైన పొలము
బొమ్మిరెడ్డి కప్పగించి పోదిసేనేఁ
బొలము
[10-52

పోదెక్కు-

ఆహారము వెట్టితేను అట్టే విడుచు
భూతము
ఆహారానకుఁ బోదెక్కునట్టే ప్రాయము
[7-4

పోదొబ్బు

కనకముపై యాసకాదని పోదొబ్బితేనే
తనకు వేవేలు ఘోరతపముల ఫలము
[5-255

తొట్టిన పాపపుణ్యాలు తొల్లె నీ వంపులే
పుట్టిన మీ మాయలెల్లాఁ బోదొబ్బేమా
[8-246

పోవుల పుణ్యము
పాపపు వసురము బిండెలుమేయఁగ
పోవుల పుణ్యము పొలివోయ
[8–19

పోయినదెల్లా పొల్లు
పోయినదెల్లా పొల్లుపూఁచినదొక్కఁటేకాక
కాయజకేళికి నింకఁ గదియరమ్మననే
[15–22

పోయినదే పోక
దాయలగాఁ జూడఁదలఁతురు తాము
పోయినదే పోక పొసఁగనే ననరు
[ప. యో. వి. 3–239

పోరచి
ధారుణి శ్రీవెంకటేశు దాసుల సంగతి
నుంటే
పోరచి నే జీవులైనఁ బుణ్యాలు గాకుందురా
[10–66

పోరచి నా మనసిది పుణ్యపాపాలకుఁ జర
మారుకొని విడిపించ మరియెవ్వరో
[10–202

కోరి నీమోహపుసతిగుబ్బలవలె నున్నవి
పోరచి నీ పెండ్లిలోని బూజకుండలు
[13–164

పొదుగఁగ నూరకున్న పోరచి కాఁకలు
రేఁగు
అదన నీ పతిమతి అస యీడేరించవే
[13–225

పారెపారె నేనెంత సంపదలు గోరినాను
పోరచి నీ దేహమెకా భోగించేది
[16–1–35

వూరకే మా యింటిదాఁక నొంటి
వచ్చినవాఁడవు
పోరచివైయచ్చె మళ్ళిపోదురా నీవు
[17–224

పోరచిగా మాఁటలాడి పులకలఁ జిగిరించి
ఆరితేరి జాముపోయ నంపుమన్నా నంపదే
[17–240

పోరచు
పోరచి వనిత మారుపొదిగేవు నన్ను నిట్టే
చేరి యావె నిన్నుఁగూడి చెలఁగుదాఁకా
[7–57

నీరు బుగ్గవంటిది నిచ్చకొత్తలైనది
పోరచి పంచభూతాల పొరుగైనది
[9–60

పోరుకాడింపు
జగములఁ బొడమించు జలజసంభవుల
నగణితంబుగ బోరుకాడింపుచున్నా
[ప. యో. వి. 5–538

పోరులుపెట్టు
పుట్టించేవాఁడవు నీవే పోరులుపెట్టేవు నీవే
యెట్టు నేరుచుకొంటివిని నీ వినోదమా
[8–43

పోలించు
యేలినవాఁడవు నీవు యిటు నేఁ
గొలిచినవాఁడ
పోలింపఁగఁ నీవే దేవుఁడవు భువి
నే నొక జీవుఁడను
[7–280

పోలింప వివేకులకు పుణ్యమునుఁ
బాపమును
వేలవేలనే వున్నవి వెసకరో జనులా
[8–104

మూలమని నుడిగితే ముంచి యెవ్వఁడు
గాంచెను
పోలించ నెవ్వని నాఖిఁ బుట్టె లోకాలా
[8–241

నాలిక వొక్కటే నీనామము లనంతము
పోలించి నే నిన్నెటు పొగడేదయ్యా
[9–166

మేలురాయి వీ గుణము మెచ్చవచ్చును
పోలించ నీచేత పూఁట పూఁట కొత్తే
కాదా
[16-2-5

చాలు చాలునంత మాలో సత్యాలేల
పోలించి వించేఁ గల్లలు పుట్టెఁదేసి
రాలవా
[17-407

పోసపోవు
పోసపోనివారయితె మయికి మయినేతురు
వాసి మానాపతులనె వంచుకొంచేఁ జెల్లునా
[14-270

పోసరించు
పోసరించి యిందరు నీ పొందుల
భ్రమలఁబడి
పోసివున్నారదే తమ పతియైన హరిని
[8-160

ఆసపడి నే నిందులో అన్నియు నావనుచు
పోసరించి మాయలలోఁ బొరలెదనయ్యా
[8-260

పోసరించి వూరివారి పొందులు నేయించి
నీచే
బాపలు నేయించనేల వరచనేల
[13-128

పోసరించి నీ మోవి తీపులేకావా గొల్లెతల
వాసుల నోరూరించి వలలఁ బెట్టినవి
[13-173

యీనురేఁచుక దొడ్డహితవరివలెనే
పోసరించి నాకేల బుద్ధిచెప్పేవే
[14-87

వేసకును వేసచల్లఁ జేయికిఁ జేయిగలరు
పోసరించి నీ కాఁగిటఁ బొందెదే మేలా
[14-97

పోసరించివుంచే నన్ను పొందుగా
యింతనేనె
పానితే విరహవేదనపాలనేనెను
[17-191

పోళమి
పోళమిఁ దండ్రిగల పుత్రుని కంగదలేదు
మేలుగాఁ బండిన భూమికిఁ గరవులేదు
[7-20

పోళిమి
నాలి నాయెదుట నీవు నవ్వు నవ్వే వేమే
నిన్నుఁ
బోళిమితోఁ బొంది నన్నుఁ బొందెనంటాను
[15-99

మూలనున్నవారి మమ్ము ముంగిటవేసితివి
పోళిమినాఁడు వారు నీపొరుగవుఁ దే
దోసమా
[17-175

పొ

పొఁజు
పొడవు మీనుఁబెక్కుము పూవుల
యమ్ములపొది
వెడలె మరుఁడు దండు విరహాలపై
యెడయని వెన్నెలలు వెగయుఁ
బొఁజులధూళి
యిడుమఁ జింతతో లోన నేమి నేనేవే
[17-349

బలిమి నీకుఁ గలిగితే పొఁజులమీఁద
నురికి
వలనినట్టు మెరయవద్దనేనా నేను
[17-461

ఫ

ఫలాధరుఁడు
వరుఁడు సీతకు ఫలాధరుఁడు మహోగ్రపు
శరుఁడు రాక్షస సంహరుఁడు వాఁడే
[6-219

ప్ర

ప్రతిపెట్టుకొను
నీవే కావఁగ గర్తవు నేనే శరణాగతుఁడను
కైవసమగు ననుఁ బ్రతివెట్టుక నా కధలం
యెంచనేలా అయ్యా
[7-280

ప్రత్యక్షమే ప్రమాణము
ప్రత్యక్షమే మాకుఁ బ్రమాణము
సత్యరూపజోలివవ్వి జాలిఁబడనోపము
[10-122

ప్రయాసాలు
ఎందు వెదకనేల యే ప్రయాసాలు నేల
యిందే వున్నది బ్రదుకు కీహపరములకు
[9-161

ప్రహరి దిరుగు
పట్నమ్ములో వారు ప్రహరి దిరిగెదరు
[ను. క. 1098

ప్రా

ప్రాణాచారులు
గరుడగంభముకాడ కడుఁ బ్రాణాచారులకు
వరములొసఁగీని శ్రీవల్లభుఁడు
[9-222

ప్రాణాచారులుపడు
వరులఁ గొలిచివచ్చి ప్రాణాచారులువడితే
సిరుల వరాలిచ్చేవు శ్రీవెంకటేశా
[8-128

ప్రాణుఁడు
తనువుఁ బ్రాణుఁడు రెండు తగిలి
గర్భమునండ
ఒనర నేకమై యుదయించి
[11-3-93

ప్రామినుకు తొక్కలతేజి
కలికి ప్రామినుకు తొక్కలి తేజినెక్కి
సలలిత శశిబింబ సహిత హైమాద్రి
[వ. యో. వి. 3-387

ప్రీ

ప్రీతిఁచు
ఆలరి శ్రీవెంకటేశుఁ డంతలో విచ్చేసి
కూడె
తలఁపు ప్రీతిఁచినట్టి దైవము నేమందమే
[15-136

ప్రొ

ప్రొద్దువంగడము
ప్రొద్దువంగడమునఁ బొడమినయట్టి
ముద్దుల రాచూలి మురువు దీపింప
[ప. యో. వి. 3-2008

ప్రి

ప్రియపడు
క్రియఁగూడె శ్రీవెంకటగిరిపతిమెచ్చితి
ప్రియపడేవిదెవీవు భేదమేమిగంటివే
[15-241

ప్రు

ప్రుంగుడు
మెలఁతదిగాదీ మేనిటు కాఁతల
కలవఱచిన నీయదేకాక
పులకజొంపములఁ బ్రుంగుడగుచు వీ
యలుకల చెమటలు కమ్ముడువోయె
[4-11

బంగారము కరఁగక వన్నెలేదు
కచ్చుపెట్టి బంగారము కరఁగక
వన్నెలేదు
అచ్చముగ వోరి నీవు అటువంటివాఁడవు
[13–8

బంగారువంటి
బంగారువంటిదాన వచ్చివిటుఁడవు నీవు
యెంగిలి నీమాటవింటి నేమినేతురా
[14–163

బంగించు
నంగడిఁ గూచుండి నీవు పణఁగులేల
రాల్చేవు
బంగించి యీతనిఁ దప్పుపట్టవే నీవు
[13–252

బంటివారు
యీవల వానగురిసి యేరెంత బంటివారినా
కావరపు జీవునకు గతు గతుకే
[6–33

బంటు
నా మర్మ మిట్టిది యిఁక నీ మర్మమాన
తీరా
యీ మేరఁ జూచినవారి కెంత బంటో
యిఁకను
[14–190

బంటుజీవుఁడు
యిచ్చె యలమేలుమంగ నేలె
శ్రీవెంకటేశుఁడు
నెట్టిన నీ బంటు జీవునికి మితిలేదయ్యా
[7–115

బంటుపంతము
బంటు బంటు పంతమేడ బాసలెచ్చరించ
నేల
వొంటిఁ జేకటి మొఁగువుండునా
యెండైనను
[15–38

బంటుబంటుగు
పాయని యర్థములకు బంటు బంటై
తిరుగక
అయతమై మోసపోనిదది యెఱుక
[11–3–164

బండగు
కొండదవ్వుట యెలుకగోరిపట్టుట దీన
బండాయ సంసారబంధము
[11–3–109

బండయి తిరుగు
పండిన పంటలు పరమాత్మ విడిచి
బండయి తిరిగిన బడలికలు
[5–24

బండవెవసాయము
వలుకంతల చేను బండవెవసాయము
బలిమిఁ దొక్కిఁ గుంటి పసురము
[9–175

బండారమునంబడు
బండారమునంబడిన లెక్కకు
పరుల చాటి చెప్పం జోటులేదు
[వై. వ. 5

బండారుముద్ర
మతించిన కౌస్తుభమణి నిలువుటద్దము
మితిలేని శ్రీవత్సముమించు బండారు
ముద్ర [15–299

బండికండ్లు
సరిపిఱుఁదే రెండు బంట బండికండ్లు
సరవితోఁ బాదాలు చాఁపునొగలు
[6–152

వన్నిద్దరు సూరియుల బండికండ్లతేరు
సన్నుతి శేషాద్రిదేవాసనపుఁదేరు
[7–5

బలు కులవర్వతాలె బండికండ్లైనతేరు
నలుదిక్కులించుల పున్నతపుఁదేరు
[7–132

బండికండ్ల రవమదే బంగారుమెఱుఁగులవే
కొండవంటి రథమదే గొడుగులవే
[8–164

గరుడధ్వజముతోడ కనకపుగుఱ్ఱాలతోడ
వరపై యష్టదిక్కు-ల బండికండ్లతో
[9–221

బండికన్ను
బుద్ధిలేని బుద్ధితోడ పొందునేసుకొని వట్టి
యెద్దుబండికంటి నీఁగేము
[11–3–7

బండికళ్లు
దొంతిబెట్టవలపులు తోరపుబూజకుండలా
వంతాలు సంగాడిఁ బారబండికండ్లా
[13–121

బండిబంటు
యిందరి పాలిటికి యీశ్వరుఁడ వేలికవు
వందలై యర్జును బండి బంటవైతివి
[5–298

బండుబండగు
దండి శ్రీవెంకటపతి దాడిముట్టె నదెయిదె
బండుబండై జజ్జరించి పారరో దైతేయులు
[6–79

మెండుగ దేవుఁడు వీది మెరసి యేతెంచి
వాఁడే
బండుబండై యనురలు పారరో
దిక్కు-లకు
[8–164

ఎందచేత నీడచేత నెల్లనాఁడు నిట్లానే
బండుబండై యెందుఁ గడపల గానక
[11–3–24

బండు బండుసేయు
ఉండలేక నీవద్దనే వుసురంటిఁగాక యింత
బండుబండుసేసిన యీ ప్రాణమేలరా
[12–29

బండు బండై
బండుబండై వూరఁగల పనులెల్లాఁ
జేసేము
యోడ(డౌ)తా నీదౌతా నెఱుఁగము
[10–126

బండి బాటఆగు
చెల్లెఁ జెల్లె నీవునేనె చేఁతలెల్లాను నీ
వల్లదాలిన్నియు బండిబాటాయఁదగవు
[15–73

బండి బాటచేయు
దండిగా శ్రీవెంకటేశుదాసులై పరముతోవ
బండిబాటచేసినారు ప్రపన్నులు
[5–287

బండి బోయిఁడు
బండి విఱిచినట్టి పాతకమునఁ బెద్ద
బండి బోయిఁడవై పనిసేయవలవె
[5–180

పసులఁగాచుటి యెట్టు బండిబోయిఁడవౌ
టెట్టు
వెసనిన్నుదలఁచితే వెరగయ్యీ నాకు
[7–98

పని బండిబోయిఁడేడ బాణుని నరకుటేడ
వినఁ గత నీ మహిమ విష్ణుజగన్నాథా
[7–195

బండుజన్మములు
నిండిన జగములెల్లా నీ యాధీనము
బండుజన్మములవాఁడ భయమేమీ నెఱుఁగ
[9–248

బండుసేయు
బండుసేయఁగ హరికిఁ బంతమా
యటు గాదు
యెంద దాఁకక నీద హితవెఱుఁగరాదు
[5–11

నిండు నా నడపుచూచి నెమలిదగ్గరివచ్చె
బండుసేసినారు సూచి పాయదు పాము
[12–172

బంతికూటివేళ

మంతనాననుండి తమకింతు నీ రాకకు
బంతికూటివేళ నీకు వారమిత్తును
[18-281

బంతికూడు

బిట్టబయటి భోగాలు బంతికూటి భోజనాలు
పట్టితమవని యేరుపరచ నేమున్నది
[7-76

బంతికూటి సతులెల్లాఁ బలుమారు నేఁపగా
చింతతోఁ బళ్లెముమీఁద జెయి చాఁచ
దాయెను
[12-41

బంతిగట్టి నురిపెడి పసురము

అంతటను నర్వనరకాదిలోకాలుమెట్టితి
బంతిగట్టి నురిపెడి వసురమునై
[9-49

బంతిఁగట్టు

బంతిఁగట్టి నురిపేటి వసురము లెడనెడఁ
బొంత నొక్కొక్క గవుకవుచ్చుకొన్నట్టు
[10-201

యింతిని వద్దాఁ బెట్టుక యేల పిలిచీనె
నన్ను
బంతిఁగట్ట రతులేమి పసులదొడ్డే
[17-505

బంతిపెట్టు

పంతమాడి నీకు చెలి పగటులు చూపఁగాను
యెంతకైనా నీ వాపెతో నియ్యకోఁగాను
నంతలో సానివలె సమ్మతించేవారమింతే
బంతిఁబెట్టి మిమ్ము నొడఁబరచేవారమా
[14-134

యెంతలేదు నీ నణఁగు యేల వాడుకు
వచ్చేవు
బంతిఁబెట్టి వలపు వంచిపెట్టవచ్చునా
[15-193

బందము(ము:) వెట్టించుకొను

వంచల నాసలచేత బందము(ము:)
వెట్టించుకొంటి
ముంచిన గుట్టమువంటి మూఢుఁడఁ
గావవే
[10-227

బందెదీరు

అందరికి నీ నేవలు హస్తగతాలై వున్నవి
బందెదీర వీకు మొక్కఁ బ్రదుకుమవి
[8-285

బందెమాన్యము

సరున శ్రీవెంకటేశ శరణాగతులకును
పరగ మాయలదొడ్డి బందెమాన్యము
[7-217

బందెయెద్దుమోరు

బంగిలి కాంతలనెల్లా నంగతులెంచక వీవు
యెంగిలినేనేవు మోవి యేకముగాను
వంగించ నీ నోరు బందెయెద్దుమోరాయ
[13-185

బందెలుతెచ్చు

వసురమువంటివాఁడ పాపపుబందెలుదెత్తు
శిసువువంటివాఁడ సిగ్గు నెగ్గు నెరగ

బందెలుమేయు

పావము వసురము బందెలుమేయఁగ
పోపుల వుణ్యము పొలివోయ
[8-19

వసిమిఁ బాపమనేటి బందెలు మేసితిని
కసరి దేహము కట్టుగాడినుంటిని
[10-227

బందెలుపేయు

వేలె తన గురుతు లెస్సగా నెఱు గుదునా
వేళగాదన్నా బందెలు వేయవచ్చీని
[15-138

బగివాయు
నగధరు శరణము నమ్మి యాచార్యుని
బగివాయనిదే పరమ వైష్ణవము
[7-83

తెగని బంధువుఁడు దేవుఁడు
బగివాయఁ దిహాముఁ బరమునను
[7-238

తగిలేటి పురుషులా తమకపు కాంతలా
బగివాయని(దిఁ)ది బదుకెల్లా
[8-29

నిగిడి శ్రీవెంకటనిలయుఁ డీతఁడు
బగివాయని శ్రీపతి యితఁడు
[10-271

జిగిమించ నాలోన శ్రీవెంకటేశుఁడే
బగివాయఁ డెన్నఁడును బదుకవో మనసా
[10-228

వెగటుగ నేమునేనే విన్నపమెంతు
కెక్కును
బగివాయకుండేవారి భాగ్యమింతేకాక
[15-175

మగవారికేఁటి మేలా మరతురు వేగిరమే
బగివాయకుండఁగానె పరాకెచ్చితివిరా
[17-249

బగివాసివున్నవేళ పగచాటుదుము నిన్ను
మొగముచూచితేనె మొక్కుదుము
[17-595

తగిలి పీకౌఁగిట తనిసిన మాఱును
బగివాయఁగ నీకఁ బనిలేదు
[18-28

నిగిడి శ్రీవెంకటేశ నే నలమేలుమంగను
బగివాయ కేలితివి బదుకుటగాకా
[18-128

జిగి విట్టిది మా శన్నె శ్రీవెంకటేశ
బగివాయదు జోలి చూపకువయ్యా
యీపెకు
[18-257

బగ్గన నవ్వు
సిగ్గులు ముదిరితే సెలవికి నవ్వువచ్చు
బగ్గన నవ్వితేఁ గోపమువచ్చును
[17-438

బగ్గనఁ బగులు
ఇటు గరుడని నీవెక్కినను
పటపట దిక్కులు బగ్గనఁ బగిలె
[11-3-26

బగ్గు
దగ్గరనె వున్నవారు తరుణులంపరు నదే
బగ్గనఁ దాఁ బైకొంచే పకపక నగరా
[17-283

బచ్చన
యిచ్చకము నాకుఁజేసి యెంత నేనలిగి
నాను
బచ్చనల నావద్దఁ బాయఁడే వీఁడు
[17-367

బచ్చన కవితలు
పుచ్చినట్టి పండు బూఁజిలోననేవుండు
బచ్చన కవితలు బాఁతిగావు యెందు
[7-260

బచ్చన బంధాలు
పొచ్చములు నల్లనాఁటి పూఁట దీరదని
కొన్ని
బచ్చనబంధాలువచ్చేఁ బాఁపగదవయ్య
[11-65

బచ్చన రూపులు
బచ్చన రూపులు పచ్చల కొలపులు
నిచ్చల నిచ్చల నెయ్యములు
[5-24

బచ్చన మాటలు
రచ్చరావికింద రంతులె చేసేవు
బచ్చన మాటల పవకాఁడ
[4–103

బచ్చనవాసినరూపు
పచ్చిపాలలోని వెన్న పరమాత్ముఁడు
బచ్చనవాసినరూపు పరమాత్ముఁడు
[5–235

బచ్చించు
ముచ్చట నేమడిగితే మెఱుఁగు మాట
లాదేవు
బచ్చించి యాలనేరెఱుఁబండులమ్మే వే
]13–206

బచ్చుచేతి వొరగల్లు
బచ్చుచేతి వొరగల్లు వరమాత్ముఁడు
యిచ్చకొలఁది వాఁడు వోయీ
వరమాత్ముఁడు
[5–235

బచ్చుబేరాలు
ధారపు పైఁడికొండలో బచ్చుబేరా
లమరునా
[5–156

బచ్చెన
బచ్చెన మంచముదాఁకి పైఁబడితి
సీవుండేది
యచ్చట నెవ్వఁడెఱుఁగు నదే మోపె
[13–12

బచ్చెనదేహము
బచ్చెనదేహపు పైపొర సుఖమే
యిచ్చఁ బ్రపంచంబీనెడిని
[8–47

బచ్చెనరూపులు
బచ్చెనరూపులు పెక్కు వడెచ్చుల
వేసినట్లు
నిచ్చల నినుచున్నది నీ మాయ
[6–180

బటువుబిల్ల వెట్టు
మొనపాదముచాఁచితె మొక్కోఁది తగవు
కాక
పెనఁగి అట్టి బటువుబిల్ల వెట్టనేల
[13–178

బట్టగుత్తగు
బట్టగుత్తైనా పె నేఁడు పాయకపద్దనుండగా
యిట్టె శ్రీవెంకటనాథుఁ డిటు నేనెనే
[16–2–94

బట్టబయట
నెట్టన గర్ణధారుఁడులేని జలనిధి నడిమి
యోడవంటిది
బట్టబయటనే పరమేశ్వర నీపై భక్తిలేని
వాని బతుకు
[7–86

బట్టబయటి ధనము
పట్టినవారి చేబిడ్డ పరమాత్ముఁడు
బట్టబయటి ధనము వరమాత్ముఁడు
[5–235

బట్టబయటి భోగాలు
బట్టబయటి భోగాలు బంతికూటి భోజనాలు
వట్టితమవని యేరుపరచ నేమున్నది
[7–76

బట్టబయలగు
వరున నేసుగమీఁదవావి సున్నంబడుగ
వచ్చునా నీకిట్లఁ గర్మమా
వరమపురుషోత్తముని భ్రమతఁబడి నీవిట్ల
బట్టబయలైతిగా కర్మమా
[5–187

బట్టబయలీఁదు
వెట్టికి వించేఁ జాలు వేగుదాఁకఁ జెప్పేఁ
దాను
బట్టబయలీఁదనోపఁ బదవే మా యింటికి
[17–161

బట్టబయలు

పలుశ్రుతులు గర్తలై పరగితే మేరలేదు
అల బట్టబయలు గర్తైతే నాధారములేదు
[5–310

పట్టిజాలిఁ దమతమవారలంటాఁ దలఁచుక
బట్టబయలే నానాభావాలఁ బొందుదురు
[8–227

కన్నదేఁటిదో విన్నదేఁటిదో కాఁగల
దిఁక నేదో
వన్నుంగానను నిన్నుంగానను నడుము
బట్టబయలా
[9–29

బట్టబయలు తగుళ్లు

పలుచుట్టరికములా బట్టబయలు తగుళ్లు
చెలఁగు నాచార్యనేవ జీవన్ముక్తి
[6–185

బట్టబయలు పంచిలివెట్టు

బట్టబయలు పందిలివెట్టిరుగాని చే
పట్టరు శ్రీవేంకటాద్రిపైనున్న హరిని
[8–160

బట్టబయలుసేయు

మట్టు మరి తమకపుమాఁటలనె నీవఁపు
బట్టబయలె నేనేవు పందరంగివిఁతలా
[16–2–27

బట్టబాయిటు

పట్టి కాళింగునిఁ దోలి పాముకొల
దీర్చినాడు
బట్టబాయిటనే రేపల్లెవారికి
[6–57

పరగ యోనులు రోసి బట్టబాయిటవేవె
పొరిది యోనుల రోసి చొరక నేమానఁ
గాని
[7–242

ఇట్టె మమ్ము రక్షించుట యేమి దొడ్డ
నీకు నేఁడు
బట్టబాయిటనే నీవు పదిరూపులైతివి
[7–269

బట్టీబయలు

పట్టిన వ్రతము నీవే పరిపాలింతువుగాక
బట్టీబయలింతే నేను బలిమున్నదా
[11–158

బట్టువరె పొగడు

యిరవుగాదా నీ పంతము యిప్పుడు
నన్నుఁగూడి నందె
పొరసి నిన్ను బట్టువలెఁ బొగడఁగాక
[15–31

బడకరము

జతనము జతనము సర్వేశునగరిది
బతుకుఁదోవ యిదె బడకరము
[7–84

బడి

అదరి యెవ్వతో యింటికరిగేవేళ విభుని
వడిఁ జేపట్టి తీసితే వచ్చేనఁటే
బడి నే యరిగి యాకెఁ బచారించి
యానవెట్టి
కడు బలిమిఁ గూడినఁగాక వీఁడబ్బునఁటే
[13–165

బడిగండ్లు

బంతులనెదుటనున్న పడఁతుల చన్నులివి
కంతల నొడ్డిన బడిగండ్లు సుండి
[6–26

బడిఁగాచు

యెడయక శ్రీవేంకటేశ్వర నీవే
బడిఁగాచితిపిదె బ్రదికితి నేను
[5–258

బడిఁదగులు

కోరిన నా కోరికలు కొనసాగకిపోవు
బారిఁబడుచు కాలము దాబడిఁ దగులక
పోదు
[9–206

బడిదప్పితిరుగు

బడిదప్పి తిరిగేటి వడుచుల తమవారు
తడయక తెచ్చుక ఆదరించినట్టు
[6–5

బడిదప్పు

బడిదప్పెఁగదే దీని వలుకుఁ దేనియలు
తడఁబాటుతోడ చిత్తము దాఁచె నిపుడు
[4–13

బడిదప్పితే బంట్లు పరదేసులౌదురు
యడయక కూడుకుంఁటే హితులౌదురు
[7–107

బడిఁదిప్పు

యీడులేక శ్రీహరి నీ వుండెడి
యీ దేహపు నీ పరికరమూ
బాడిగఁ బంచేంద్రియములు పట్టుక
బడిఁ దిప్పెది నీకే నెలవు
[9–103

బడినాడు

మేలుకొను నాయన్న మెల్లనే నీతోడి
బాలులదె పిలిచేరు బడినాడను
[9–254

బడినుండు

కడివోని జవ్వనము కలిమిలేమెఱుఁగునా
బడినుండి మిగుల రుణపఱచుఁగాక
[6–11

బడిపెట్టు

కోలగగ్గెరఁద్రోసి గుంజిళ్ళబెట్టి
పైలావుదొరుగంగ బడిపెటుపెట్టి
[అ. చ. 116

బడిబడి

కడునంపదలును కాలముకొలఁదే
బడిబడిఁ జివులై ఫలియించు
[7–188

జడియు శ్రీవెంకటేశ్వరు దాసుఁడాయనా
బడిబడిఁ దుదఁ బరబ్రహ్మమే యతఁడు
[7–218

అడుగులు మూఁటనే యఖిలము గొలిచితి
బడిబడి నే రాచపగ నీఁగితి
[7–269

వుడిబడి కోర్కుల నొకసంసారము
బడిబడి యాసలఁ బరగీని
[7–270

విడువక సూత్మపు వీనులు యివిగో
బడిబడి నాదబ్రహ్మము మోచె
[8–47

అడుగులు మూఁటలోకాలటు గొలచిన
వాఁడు
బడిబడి రేపల్లెఁ బారాడీని
[8–113

తడవి శ్రీవెంకటేశుదాసులు మమ్ముఁ
గాచిరి
బడిబడి నిత్యకర్మఫలము లెన్నటికో
[9–54

బడిబడిఁ గర్మముల పొఁజులు దీర్చరో
వెడమాయ పట్టణపువీధులు నేఁగిని
[9–97

యెడమీక శ్రీవెంకటేశ నేఁడు నన్ను
గాచె
బడిబడి నీ నామపఠన (నేఁడి) దిగో
[9–145

బడిబడి నానాటి బతుకు చెప్పుకోలేము
పొడలేటి యితరుల బోధించఁగలమా
[9–260

బడిబడిఁ దిరుగు

ఒడలొసగిన హరినొల్లక యితరుల
బడిబడిఁ దిరిగిన బంధములు
[5–24

ఎవ్వరి దూరఁగఁ జోటులేదు
మరి యేమనఁగల దిదివో తగవు
యివ్వల నందరి బడిబడిఁ దిరిగే
యీ కర్మముదే నేరమి
[9–107

బడిబడి దిరుగు
బడిబడి దిరిగా డీ బాలకృష్ణుఁడూ
యెడయని జాణగదె యీ బాలకృష్ణుఁడూ
[17–141

బడిబడిఁ బట్టు
వడినడవుల చింకవంటిది నా మనసు
బడిబడిఁ బట్టఁ బట్టఁ బారిఁగాన
[7–161

బడిబడి మొక్కు
బడిబడి మొక్కినాను పరాకై వున్నాఁడవు
[17–509

బడిబడివచ్చు
వక్కన మాయమైపోవు బడిబడినేవచ్చు
నెక్కొని కల్లందమో నిజమందమో
[9–270

బడిపనివాఁడు
పాయని సంసారానకు బడివ(పఃని
వాఁడను
కాయపు భోగాల వూడిగపువాఁడను
[7–246

బడివాయఁడు
విభువకిది వో శ్రీవెంకటేశ్వరుఁడు
బడివాయఁడు మా పాలిట నిలిచి
[8–10

బడివాయు
అడరి బాఁతిపడి యవని దేవతలు
బడివాయరు యజ్ఞభాగాలకు
[6–10

యెడయక శ్రీవెంకటేశ నీకు బంటనై
బడివాయ కిట్లా నే బ్రదుకుటే కలది
[6–197

శ్రీవెంకటేశుఁ డాత్మఁ జేకొనివుండినది
భావించకున్న నాతఁడు బడివాసినా
[8–263

పసిచల్లమ్మే గొల్లవడుచా నీవె
పసివడి తిరిగేవు బడివాయక
[12–196

బడివాయకుండితేను పాయమే
కామధేనువు
యెడయని పతులకు నింతులకును
[13–148

అడుగరే చెలులాల అంతేసి నే నెరఁగ
బడివాయఁ డాసలకో పంతాలకునో
[14–132

తొడపై శ్రీసతిఁబెట్టి దొడ్డకొలువున్న నీకు
తడవినా పొందులింకాఁ దలపయ్యానా
యెడయక శ్రీవెంకటేశ కూడినదాననై
బడివాయక నీయొద్ద బతికితిఁగాగ
[17–263

చిడిముడి జంకింతురు చేతికి లోనైనప్పుడు
బడివాయక పొందులు పరగేటి చోటను
[18–327

విడెమిచ్చి యింతలో శ్రీవెంకటేశ
కూడితివి
బడివాసిపుండితేను బత్తివెలితయ్యానా
[18–366

బతిమి
ప్రతినైన యతినైన వలలమాటలఁబెట్టి
బతిమి చెరుతురుగా బంధువులాల
[16–1–28

అతివచూచి కల్లలాడుమన్నా నాదేవు
బతిమిఁ బారాడుమన్నాఁ బారాదేవు
[16–2–75

బతిమివట్టు
సతమై యాపెతోఁగాని జట్టిగా నాతోఁగాని
బతిమివట్టినట్లాఁ బాయకుంటేఁ జాలును
[16–2–61

కతకారి శ్రీవెంకటనాథ నన్నుఁగూడి
బతిమివట్టుకుండఁగా బాసఁగఁజెల్లునా
[16–2–69

బత్తిచేయు
మగనిపై బత్తినేసి మంచిలోకాలెక్కిరట
తగుదండకొలపట్టి తత్వగతిగనేరట
[7–30

చిత్తజ గురుఁడవో శ్రీ నరసింహా
బత్తినేనేరు మునులు పరికించవయ్యా
[10–292

బత్తినేసినవారికి భవరోగవైద్యుఁడవు
హత్తి నుతించినవారి యానందమీవు
[9–219

బత్తేలు
వుంగిటిగాఁ గోపగింతు మొకమారు నవ్వుదుము
యెంగిలిమోవి బత్తేల నేలుకొన్నవాఁడము
[12–182

బద్దితాడు
మనసే పీ బద్దితాడు మరి గుణాలె జీవాళి
మొనసిన పుట్టుగే మూలమైన కరడి
[9–178

బద్దు
యిద్దరి మొక్కటిగాఁగ నిన్నియు నమరెఁగాక
పొద్దువోనిచోట చవివుట్టీనా నీకు
గద్దరి శ్రీవెంకటేశ కౌఁగిట నన్నుఁ గూడితి
బద్దుగాదు మెచ్చితి నా భాగ్యమింతేగాక
[17–337

బద్దులమాటలు
బద్దులమాటలాడి భ్రమయించి రేపల్లెలో
ముద్దులుచూపి వెన్నలు ముచ్చిలినట్లు
[9–25

బమ్మచారి
బగ్గన నంటివి నీవు బమ్మచారినంటాను
వెగ్గళించి పదారువేలు సతులుండగా
[14–229

బమ్మర
కమ్మి యక్రూరుఁడు దేఁగా కంసునిపై నెక్కెఁ దేరు
బమ్మర పోదంతవక్త్రుపైఁ దోలెఁ దేరు
[10–35

బయ
యిమ్ముల శ్రీవెంకటేశ యింతలోనె కూడితిమి
వొమ్మొగా జాణతనాలోవోయి
[13–250

బయకాఁడు
చల్లచాడెలంటుకొని జాణతనాలాడీని
పల్లదపు గద్దరీఁడు బయకాఁడు
[13–134

బయకారాలు
నయముననేఁ గొంత నవ్వులు నవ్వగఁ బోతే
బయకారాలని వారే పచ్చినేతురు
[17–534

బయకారించు
నయమున నా పతిని నా యింటికిరాకుండా
బయకారించితివిగా పదవమ్మా
[16–2–9

నయముచాలనిచోట నవ్వులు నవ్వఁగఁ బోతే
బయకారించెననవా పక్కన నీవె
[17–553

బయలగు
కతగానట్టి మహిమ గానలేక వుండఁగాను
బతిమాలఁగానె యింత బయలాయఁగాని
[10–211

బయలీఁత
ప్రియముతో వావులేల పెనచీనే చెలులతో
బయలీఁత నగవుల బచ్చెనకాఁడు
[13–149

బయలీఁదు
నీ చెయ్యే మీఁదాయె నీకుఁ జెల్లరా నిన్ను
యేచి వలపుల బయలీదించనైతిరా
[17–331

బయలీఁదించు
బయలీఁదించకురే పలుమారు యీ
ప్రియునిపేర నిందరినిఁ బిలిచీఁ జెలియా
[4–177

బయలీఁదించనదివో ప్రాణులను
హరిమాయ
క్రియ తెలుసుకొనేటి కీలింతేకాని
[9-4

బయలుచిమ్ము
పాదమున నేనెట్టి బయలుచిమ్మిన నీవు
వాదుకువచ్చేవేమే వనితా
[15-43

బయలుతత్వము
పాదగు విష్ణుఁడుండఁగ బయలుతత్వ
మనేరు
లేదు జీవత్వమంతటా లేమలఁ
బొందుదురు
[8-33

బయలుపందిలిపెట్టు
నయమున నాయెదుట నన్నుఁ బేరుకొని
పాడి
బయలు వందిలివెట్టీ బావఁగారు
[17-355

బయలుపన్నిన వురులు
జిగి నిందుకుఁగాఁ బుట్టే చిత్తవికారములు
నిగుడుచు బయలువన్నినయట్టి వురులు
[6-203

బయలు ముడివేయు
యెగసక్కేనకు బయలేల ముడివేసేవే
[13-182

బయలు మొరంగు
బయలు మొరంగగు వరమమాయ యిది
నయమున లోనై నడతురుగాని
[7-2-67

బయలు వందిరిపెట్టు
బయలువందిరిపెట్టు పంకజోదరుని
నయమున నట్లు మన్ననలెమినమ్మి
[అ. మ. క. 4013

బయలువందిలి
వట్టరానిది మనసు బయలువందిలిచేఁత
చుట్టుకొన్నది కర్మము వట్టిదిగుట్టు
[7-115

బయలువందిలి కర్మబంధములు నీమాయ
నియమపుఁ బెనుగాలి నీ మాయ
[9-58

బయలు వందిలిపెట్టు
బయలు వందిలిపెట్టి వరగఁ జిత్తము
గలిగె
దయమాలి తిరుగ నాత్మజుఁ డొకఁడుఁ
గలిగె
[5-71

బయలు వందిలివెట్టు (ట్టె?)
బయలు వందిలివెట్టు (ట్టె?)
పనిలేని లంపటము
దయవిడువఁదొడఁగె
చిత్తములోని కాంక్ష
[11-3-103

బయలువాఁకు
భావించలే రెవ్వరును బయలువాఁకేరుగాని
పీవే గుఱుతు మాకు నీరజనాభా
[6-200

అన్నిటికి మూలమని హరినెంచరు
వన్నిన మాయలో వారు బయలువాఁకేరు
[7-27

బయలే వెలుఁగై తోఁచు
పలుమరు చీఁకటి చూఁడగ
బయలే వెలుఁగై తోచినయట్లు
అలయక తనలో చూపు చూచినను
అంతరంగమున హరిఁగనును
[6-137

బయలైపోవు
తేటల నాఁకలి దీరిన పిమ్మట
పాటుకుఁ బాఁటే బయలైపోవు
[11-44

బయిరూపము
కగ్గుదేర నీవు మున్ను కట్టుకొన్న
బయిరూపము
వొగ్గి ఆడకపోవునా వోరుచుకో యిఁకను
[14-128

బరుబోఁకు
పుట్టుమాలిన బరుబోఁకివి నన్నుఁ
దిట్టినదే మోసి దిమ్మరిమాయ
[11-3-41

ఐలుదూరు
ముచ్చట కెవ్వరులేరు మోహమిది
బలుదూరు
యెచ్చట నెవ్వరులేరు యేఁటికే నాపేరు
[12-266

ఐలుము
పైకొని కాఁగిలించితే బలుములై తోఁచీని
[17-284

బలువుఁడు
పీవే బలవంతుఁడవో నీకంటేఁ గర్మము
బలువో
కైవసముగ నే నెంచి చూచితే
కర్మముకంటే బలువుఁడవు
[6-179

తక్కక మానితివట్టి దానుని యాధీనమై
నిక్కి నీకింకరుఁడే నీకంటే బలువుఁడు
[7-215

ఎవ్వరి నేమనఁగల నెంత బలువుఁడ నేను
నవ్వుచు నీవే యిఁక నన్ను మన్నించ
వయ్యా
[7-246

బలువుఁడవందు మీఁద పనిగొననోపుదువు
చలివాసి మమ్మేల సాకిరివెట్టేవు
[15-223

వట్టి శ్రీవేంకటేశుఁడు బలువుఁడు
నన్నుఁగూడె
[15-256

బలుసుకొను
పదరక పురమున బలుసుకుండిఁగా
ముదముల పైపై ముంచేఁగాకా
[14-255

బహుదైవికము మించు
బాల లీలలు నటించి బహుదైవికము
మించె
పాల వెన్నలు దొంగిలెఁ బరమమూర్తి
[8-112

బొ

బాజు
సాజపు శ్రీవేంకటేశు శరణమొక్కటేగతి
బాజుఁ గర్మమందొకటి బంధమోక్షములు
[6-78

బాడిగె మోయు
పంచేంద్రియములనే బాడిగె మోఁచితిని
లంచపు సంసారమనే లాడిఁబడితి
[10-227

బాఁతి
ఏమి బాఁతి నే నీకు యిటు నాకె దక్కితివి
దోమటి నిందుకె పోనీ కొత్తనైతి నేను
[17-2

బాఁతిపడు
ఇంత బాఁతిపడేవానినేల మాకుఁ
దక్కరించ
చెంత నిదే వెన్న చిట్టిఁ జిట్టాఁడేడి వలపు
[13-180

బాయట
కాయము కొట్టఁగొననే ఘనవైకుంఠ
మున్నది
బాయట శ్రీవేంకటపతి వున్నాఁడు
[9-19

బాయట నూరక పారెటి గాలే
కాయములోపలఁ గలిగేది
[10-184

పట్టవగలైవున్నాఁడు బాయట నెందు
చూచిన
గట్టిగాఁ గాననివారికల్ల యింతే సుండి
[10–244

బాయటి
పాయదే జంతువులైనాఁ బశుపక్షులకు
నైనా
బాయిటి గీముల గట్టుఁ బాటుబంధము
యేయెడ శ్రీవెంకటేశ యింక నీదాసుల
కైతే
[9–72

బాయిటు
హేయ మిందే దుపాధేయ మిందేది
బాయిటనే హరి సర్వపరిపూర్ణుఁడు
[6–136

దాయ గాండ్లెవ్వరినైనా దప్పించుకొనే
వారే
బాయిటనున్నా నీ వావన్నశరణ్యుఁడవు
[7–72

చేయివట్టితియ్యనే చేసన్న నీవు నేయ
బాయిట మమ్మేపుడూనుఁ బట్టవద్దు
[15–183

బాయిటనాడుతా నెంత పరువులు వెట్టితివో
యీయెడ బుసకొట్టేవు యిటువలెఁ గలదా
[17–332

బారలుచాఁచు
కోరికలూరక కొనటి సాగఁగా
బారటాచాఁచీఁ బ్రపంచము
[8–118

బారిఁబడు
కోరిన నా కోరికలు కొనసాగక పోవు
బారిఁబడుచు కాలము దాటిఁ
దగులకపోదు
[9–206

బారివిద్య
చెల్లుబడి నొక్కకొండ చేతఁబట్టి
యెత్తినాఁడు
బల్లిదుఁడు వాఁడెవో బారిపిద్యవాఁడు
[61–1–22

బారివిద్యలు
పాపపుణ్యములు రెండు బారివిద్య
లుండఁగాను
కోపుల నాటలవారిఁగోరి చూచేము
[10–190

బాలకి
యీ లీల శ్రీ వెంకటేశ యిటునన్నుఁ
గూడితివి
బాలకి నన్నిట్టి చేపట్టుదువుగాక
[14–17

బాలనాగాలు
శీలముతో పీరల చెట్టలు వట్టుటెల్లా
బాలనాగాలఁ దొడికిపట్టుట సుండి
[6–26

బావఁగారు
బాపుబాపు జాణగదే బావఁగారు
కోపగించే నోపనంచెగోల బావఁగారు
[

బాసికము ఇచ్చు
నేసలువెట్టితేనేమె చేతులముట్టితేనేమె
వాసల నామోము చూడవలెఁగా తానూ
వేసాలు నెరపనీవె వీడెపు మదమో
యేమో
బాసికము నీకిచ్చిన పని నాకేకాదా
[14–252

బాహిరపుబయట
దేహపుటాకాశపు నిట్టూర్పులు
బాహిరపు బయట నడఁగినయట్లు
ఆహా జీవుని జనన మరణములు అందే
పొడముచు నందడఁగు
[6–137

బి

బిందిచుట్టు

తీవిమై బింది చుట్టినయట్టి మరుని
మావుచాయల చక్క మావుకుళ్లాయి
[అ. మ. క. 4945

బిందెలనించు

పెక్కు నీ వినయములు బిందెలానించే
నా పెకు
యిక్కడనే వుండవయ్య యేలనవ్వే
వీకను
[17-389

బిగువుకూడు

తెగుదెంపులేమికి దీనగతే దిక్కు
బిగువుగూటికి వట్టి బీరమే తగవు
[6-63

బిగ్గె

బిగ్గె నే గాగిలించితే బెగడవేమిటా నీవు
యెగ్గులెంతెంచనివాడ వేమిటిచెప్పేది
[14-175

బిడారించు

కులుకుతావుల తమ్మికొలని భావమున
పొలుచు హంసక నాదములు బిడారించ
[అ. చ. 16

బిత్తరపుటాసలు

దాచిన నీచిత్తపు బిత్తరపుటాసలు నాపై
చాచి చాచి పలుమారు
చంపంజూచే వేలరా
[4-8

బిత్తరికాడు

వేగుదాకా జాగరాల వేసారితిమి
వాగపు బిత్తరికాడ వచ్చేనో రావో
[15-84

బిత్తలు

పొలతులనెడి మహా భూతాలు సోకిన
తలమొలలు విడి బిత్తలై యున్నారు
[9-67

బిమ్మటిపొద్దు

సమ్మతించు జీవుడా సంసార మొక
జాడగాదు
బిమ్మటి పొద్దొకజాడ పెనచునింతే
[5-325

బిరుదుకెక్కు

ప్రియములింపులు బిరుదుకెక్కిన
నయము మీలో నాటిసను
[12-30

బిరుదుకెక్కెము

బిరుదు కెక్కెములుగా బెక్కు
సంకీర్తనములు
హరిమీద విన్నవించె నన్నమయ్యా
[16-1-23

బిరుదుబంటు

ముట్టిన ప్రతాపపు రాముని నేనలలోన
అట్టి బిరుదుబంటు శ్రీహనుమంతుడు
[8-138

బిల్లగోట్లు

గల్లుగల్లు మనగాను గజ్జెలు నందెలతోడ
బిల్లగోట్లాడిని పిన్న కృష్ణుడు
[10-172

బీ

బీగంబుచేయి

బీగంబు చేయిచే బీగముల్ దెఱచి
లాగుగా గుంచె కోలనులోన నిడిన
[ప. యో. వి. 4-1165

బీరకాయచిక్కు

ఎక్కడదీరని యీ బీరకాయ
చిక్కుదా నితనిచే దీరుటయెట్లు
[ప. యో. వి. 5-255

బీరగాడు

తనను వలచినట్టి తరుణి సూర్పనకను
పెనుముక్కుగోసిన బీరగాడే
[15-134

బుగ్గ

విగ్గుగల ముత్యాలు నెలఁతలు చల్లఁగాను
యిగ్గలతో వారాశిఁ బోలితివి
[13–169

బుజ

చెలి చెమటలనాని చిత్తములో వలపులు
పులకలై మొలచెను బుజకలిగే
[17–442

బుజమెక్కించు

నీ వలమేలుమంగవు నిన్నుర
మెక్కించుకొంచే
భూవనితఁదెచ్చి బుజమెక్కించేవే
[13–193

బుడిబుడి

పొడవుకుఁ బొడవగు పురుషోత్తముఁడిదె
బుడిబుడి మాచేతఁ బూజగొనె
[8–10

బుడిబుడిమాయలు

బుడిబుడిమాయలఁ బొరలేటి దేహికి
కడవరాని బంధము కాంతలు
[9–72

బుడిబుడియేడ్పులు

ఇప్పుడు బుడిబుడియేడ్పు లేడ్చినను
దవ్వునే యిది పెద్ద దయ్యంబుపట్టు
[వ. యో. వి. 3–234

బుడిబుడి సంగాతాలు

తడవేరు తగిలేరు తామే శ్రీవెంకటేశ
బుడిబుడి సంగాతాలఁ బొరల నే నోపను
[8–220

బుట్టికొమ్ములు

చెక్కు చెమటగోరులఁ జిందుకుండా
మీటుచు
చక్కబుట్టిట కొమ్ములు సాదించీని
[14–149

బులిసిలోఁగు

పొలసులాడకు నీవు పురుషోత్తమా
బులిసిలోఁగఁగ నేల పురుషోత్తమా
[7–49

బులుపు

తనివిమాలిన తలఁపు తడవోరుపనిబులుపు
అనువెఱుంగని కెలపు అడియాసమెలపు
[4–20

యెదుటనె వలపు యింటికాడ బులుపు
[15–215

బులుపుఁగోపము

నలువొందఁ జంద్రకిరణములు
మయివడిఁబొక్కె
బులుపుఁగోపము తోడఁబుట్టుఁ బగచేసె
[12–160

బువ్వానపెట్టు

అవ్వలిమోమైన మిమ్ము నాఁకలి
గొంటిరంటా
బువ్వానఁ బెట్టగనేల పొదుగనేల
[13–128

బువ్వాలబంతి

పలుకుల బువ్వాలబంతికి వచ్చేఁగాక
అలుకలుమీద మాటలాడేదాననా
[14–167

బువ్వాలు

కరజపు వినయాలు కాఁగిటిరతిబువ్వాలు
[14–166

బుసకొట్టులు

తొట్టిన పెంజెమటలుతోడనె బుసకొట్టులు
వుట్టిపడఁ జూడరమ్మ వుగ్ర
హనుమంతుఁడు
[10–85

బూ

బూతాలపొంగలి

బూతాల పొంగటికే పొడమిన పంటలెల్లా
కోతవేఁత చూచుకొని కోరుకొంటారు
[9–175

బూతుజన్మము

భూతమై యడవిలోఁ బొక్కుచుఁ దా
నుండక యీ
బూతుజన్మమేల మోఁచె బుచ్చినప్రాణి
[5–202

బూతుమాట

కొంకితిట్టేరే కాని గురియైన రతిదాకా
పొంకపు బూతుమాటలఁ బాచుకొన్నది
[14–210

బూతులసంసారము

పొరలే గర్వమింతె బూతుల సంసారము
మరలి నే మూరకుంటె మానఁబొయ్యీనా
[10–197

బూతో బండో

పుట్టినదే నగ్నత్వము బూతో బండో
యెరఁగము
చిట్టింట్ల వాచవులగు జీవుల మ్రింగెదము
[9–51

బూములదొక్కు

బుద్దులు చెప్పఁగనోప బూములు
దొక్కఁగనోఁవ
వొద్దనె పాయక నీతో నుండుటేగాని
[17–370

బూవపు సరసాలు

నీ వోజగాదిది నిన్నెఅగనా
బూవపు సరసాలేల పూఁచవచ్చేవూ
[17–3

బూవము

ఆవటించి పెండ్లాడి నలమేల్మంగను నేను
బూవాన నిద్దరి నెంత పొగడేరే మీరు
[18–145

బె

బెండుపడు

పెక్కుమతములుచూచి బెండుపడ్డవారు
లేరా
వక్కన నన్నివిద్యలఁ బఠగినవారు లేరా
[7–261

బెండువంటివారు

కొండలరాయఁడ మమ్ముఁగోరి
పుట్టించఁగా నీవు
బెండువంటివారము మా బిగువేటి బిగువు
[10–126

బెందడివేయు

నందడి బొక్కలో నందు సందులను
దందడిగొనఁగ బెందడివేయువారు
[ప. యో. వి. 7–454

బెంబడి

తావులఁ జూడఁగ తగిలిన కోర్కుల
బావరతుల బెంబడి మనసందు (ఁ)
[11–19

పేయ చొరఁగానె యిల్లు బెంబడిఁ
జొచ్చితిఁగాక
ఆయెడ నన్నేల తిట్టేవదేమో పె
[13–12

చలము సీతో నేల సారె సారె నాపెకు
వలుకు బెంబడినే వచ్చినేసీని
[14–165

కోవగించ సీతో నేల కొసరుచు నావెను
తీపుల బెంబడి నే దిమ్మురేఁచిని
[14–165

బెంబాడిచేతలు

పేరు నారాయణుఁడవు బెంబాడిచేతలు నీవి
నోరు మూసుకొన్నఁ బోదు నున్నని
నీ సుద్దులు
[6–162

పెక్కులనేర్చి నతఁడు బెంబాడిచేత
లతఁడు
దిక్కులఁ దన నేరాలు దిద్దుకోలేఁడా
[14–13

బెట్టిమాటలు

బెట్టిమాటలాఁడఁగాను ప్రియమేనో కాదో
యంటా
గుట్టున నూరకున్నదానఁ గోపమా ఇది
[18–9

పెనఁగినా నీతోను బెట్టిమాటలాడేనా
తనిసితి మాటలనే తమి యింకా రేఁచేవు
[18–19

బెడయు

బెడసి కూడు వేఁడైతే పెదవు లోరుచునా
జడిసీ దగుపాఁపైతేఁ జవివుట్టుగాక
[13–81

బెరయు

పెనఁగులాడినవేళ బెరసిన చెమటల
వనుపడి నీ తమికిఁ బదనాయను
[13–132

బెల్లపుమాఁటలు

బెల్లపుమాఁటల చెల్లపిళ్ళరాయఁడా నీకు
జెల్లనయ్య యేమైన చెల్లపిళ్ళరాయఁడా
[16–2–80

బెల్లించు

కల్లలు పచరించి కడపట మనల
బెల్లించి యిది దక్కఁ బెనఁగఁజూచెదరు
[ప. యో. వి. 4–1190

యెల్లకాంతలుండినాను యేల నీవు
మెచ్చేవు
బెల్లించకవయ్య రేని ప్రియాలేల చెప్పేవు
[14–228

బెళకు

యిరవయిన శ్రీవెంకటేశ నినుఁ
గొలువఁగా
పెరిగి నానందంబు బెళకులిఁకలేవు
[9–33

పలుకనేరదుగాని భావములోనిచేత
బెళకకుండా నబ్బిపెట్టుకొన్నది
[14–210

బెళకు నాలుక

బెళకు నాలుకకు నీపేరువచ్చితేఁజాలు
వలికినవన్నియు పరమవేదములే
[10–128

బే

బేటాడు

వాటమై మిగుల విద్వత్కదంబముల
బేటాడు నారాజు పేరోలగంబు
[ప. యో. వి. 5–220

బేడలుగాఁజేయు

వోడక విడికిలించి వుగ్రదైత్యుల తలలు
బేడలుగాఁ జేసినాఁడు పెద్దహానుమంతుఁడు
[7–116

బేరి జోకొట్టు

తలఁచుక తలఁచుక తా నేఁ దెవ్వారితోను
బెళకుప్రియాలుచెప్పి బేరిజోకొట్టీనే
[17–244

బేలుచేయు

యేలితివి శ్రీవెంకటేశ యిన్నిటా నీకెను
బేలుఁజేయవద్దుగాని ప్రేమనించవచ్చును
[13–142

బేలుఁడు
నాలికె కారు రుచులు నలినలిఁ దెలుపు
నీ మాయ
బేలుఁడై విరక్తుఁడై బిక్షమెత్తించు
నీ మాయ
[8-237

బేలుదనము
యీ లీల శ్రీవెంకటాద్రిమీఁదనే
యిందరికిని బొడచూపితివి
బేలుదనంబులనెంచిచూడ పసిబిడ్డలు
నేనేటి పనులివియా
[8-277

బేసబెల్లి
ఆసలేల మానుఁ దన ఆఁకలిలో నుండఁ
గాను
బేసబెల్లి దేహముతోఁ బెరుగుఁగాక
[10-61

బేసబెల్లి యెంగిలైన పెదవినంజుడునోరఁ
దీసితీసి సారెసారెఁ దిన్నవారము
[11-2-19

ననుపున సీ వింతేసి నవ్వులు నవ్వినదాఁక
అనవుగా మాడలాడె నాపె సాదించి
పెనఁగేటి యిటువంటి బేసబెల్లివారికేకా
వెనకముందరికెల్లా వెలవెట్టువలపు
[14-52

యీసురేఁచనేటికి యిందరిలోపలనిన్ను
వాసిదెచ్చుకొని యెంత వంచఁజూతురో
రాసికెక్కితివి తొల్లె రచ్చకూ నెక్కితివి
బేసబెల్లి నాకోపము పెంచ నిఁక వొద్దురా
[17-58

బేసబెల్లికాఁగిటి బిగువుకు నే నోప
రేసులతో నవ్వు నవ్వే వాసులే మెచ్చు
[17-333

నేసలు వెట్టేవేళ చేతనెంత పెనఁగినా
బేసబెల్లి పంతాల బీరమాడఁజెల్లదూ
[18-222

ఆసలుగలిగితేనే అంటుకొను వేడుకలు
బేసబెల్లి (ఁ) వేడుకలఁ బ్రియములేదు
[18-445

బేసబెల్లితనము
బేసబెల్లితనమున ప్రియాన నిచ్చకమాటి
మూసి చైన్యపుఁజేతుల మొక్కలింతే
కాక
[7-250

ఆసలుచూపి మాటాడి ఆనవెట్టి సన్నసేసి
బేసబెల్లితనమునఁ బెనఁగేవపునే
[13-4

బేసబెల్లితనమున పెనగులాడగ మిమ్ము
తోసుకవచ్చి యడ్డము తూర నాకేలా
[13-128

బొ

బొట్టులమెకము
బొట్టులమెకమునేనే బోయనాయఁడు
పట్టపునెమలిచుఁగు బలుబోయనాయఁడు
[5-285

బొడుకలు
లెక్కించ నితనికైన లెంకలకు బొడుకల
కొక్కట విధినిషేధా లూహింపలేవు
[7-277

బొద్దుతామెర
దనుజాంతకు బొద్దుతామెరకాదా
జననకారణము సర్వమునకు
[10-133

బొద్దు
ముద్దులవ్రేళ్ళతోడ మొరవంకయుంగరాల
నిద్దపుం జేతుల పైఁడి బొద్దులతోడ
[4-1

బొమముడివెట్టుకొను
జగఱాఁగయ్యెకూడ సందిటనితీకి
మొగము జొ త్తిల బొమముడి
వెట్టుకొనుచు
[వ. యో. వి. 4–1250

బొమముళ్లు
నగవుల సుడివడె నభోంతరంబుల
పొగలెగసెను పెనుబొమముళ్ళ
[8–239

బొమ్మంచుమోవి
పులకజొంపాలతోడ బొమ్మంచు
మోవితోడ
కొలచి నందె కొలచి కొంకనేటికే
[15–117

బొమ్మచారి
పొలఁతికి బాసయిచ్చి బొమ్మచారివై
వుండఁగ
చెలి పేరొకతెవచ్చి చేయివట్టిని
[14–66

బాల బొమ్మచారైయుండె పగలెల్లా
సాధించె
నీ లీలలు దలఁచి నీకుగానే
[15–300

బొమ్మజంకెనలు
యిమ్ముల శ్రీవెంకటేశుఁ డిరవుగా
నిన్ను నేలే
బొమ్మ జంకెనల నెంత పొందుచూపేవే
[18–522

బొమ్మఁబెట్టు
మహి వా పుట్టుగులకే మరి బొమ్మఁ
బెట్టినాఁడ
విహితమిందుకు నేది విధి చెప్పవయ్యా
[9–22

బొమ్మముడిజంకెన
పూఁచిన యొఱపుల బొమ్మముడిజంకెనల
లోఁచకువే మనసు చిల్లులావోయాని
[4–8

బొమ్మముడిఁబెట్టు
పువ్వువంటియాస ముడుపుగఁ
గట్టుకొంటిగాకఁ
వివ్వటిల్లు బొమ్మముడినిపైఁ బెట్టితినా
[18–386

బొమ్మరపోవు
బొమ్మరపోవఁడు పూతఁకిఁ బొరిగొన
అమ్మరో గయ్యాళి శిఖువు
[4–151

బొమ్మరవోవు
బొమ్మరవోయి వేల్పుల మూఁకవేల్పుఁ
గమ్మరిఁబిలిచి యక్కజము చూచితివె
[వ. యో. వి. 519

బొమ్మరిండ్లాట
తనయాడు చెలులను దాను బ్రేమమున
నెనసి యొక్కెడ బొమ్మరిండ్లాటలనుచు
[వ. యో. వి. 5–598

బొమ్మల జంకించు
పొట్టఁ బొరుగుననుండి
బొమ్మల జంకింతురు
గుట్టుతోడ నూరకైనాఁ గొసరుదురు
[18–405

పచ్చి నీగుణములకు పరిణామించుటగాక
కెచ్చురేఁగి బొమ్మల జంకించవచ్చునా
[15–15

దేవులనైయుండిన మందెమేళాన నూరకే
పూవుల పీవువేసితే బొమ్మల జంకింతునా
[18–276

బొమ్మల జంకించనోవ పొరిఁజెక్కఁ
నొక్కఁనోవ
యెమ్మె సిరతులఁజొక్కఁ యిట్టుండేనేను
[17–396

బొమ్మలపెండెము
మగువపాదమున బొమ్మల పెండెమున్నది
నిగనిగ మనీనదే నీ విచ్చినదా
[18–436

బొమ్మలు ముడివెట్టు

మొక్కలాన బొమ్మలు ముడివెట్టుకోకువే
చక్కని సీమోమునకు సాజమేమేలు
[18-493

బొమ్మవెట్టు

అగణితాయుష్మంతుఁడై యఱుకలిమి
నగుచుండ మృత్యువునకు బొమ్మవెట్టు
[ప. యో. వి. 2-748

భ

భంగపెట్టు

కుంగకలమేలుమంగఁగూడి
శ్రీవెంకటేశుఁడు
భంగపెట్టీ దైతేయులు పారరో
దిక్కులకు
[8-164

వరకామినులను భంగపెట్టినదె
హిరణ్యకశిపుఁడిదివో దేవా
[10-36

భవనాసి పొంతవాఁడు

భవనాసి పొంతవాఁడు భావించఁ
దెల్లనివాఁడు
యివల శ్రీవెంకటాద్రి నిరవైనాఁడు
[7-274

భవనాశియేరు

నడుమఁజెమట భవనాశియేరు మీకునచ్చె
ఆడియాలముగ లోలోనందెఁగా మీవలపు
[14-141

భా

భారకుఁడు

దైవమే భారకుఁడు ధరణి రక్షించుటకు
భావింప నటులచేత వనిలేదు
[9-164

భారపెట్టు

భారపెట్టి దేహమెల్లా బడిలించినయాస
పారిమమ్మేఁచితి వింతబదుకవోయాసా
[11-161

భావరతి

శ్రీవెంకటేశుఁడ నన్నుచేకొని కూడితివిట్టి
భావరతి నాపెనుఁ జెప్పకు మంటిఁగాకా
[17-473

భు

భుజవేయు

కోపులఁ బుణ్యములెల్ల గోవిందుని
కిచ్చితిమి
పూపల స్వర్గముత్రోవ భుజవేయరో
[6-145

భుజములు మూఁడగు

పూఁచి భుజములు మూఁడై
పొరలి వుండుటగాని
చాఁచిన కరము మీకే నన్నసీసీని
[17-575

భే

భేళాన

బలువైన గడియలివాపి భేళాన
తలపులు దెఱచి యత్తటిలోనికరిగి
[ప. యో. వి. 4-1167

భో

భోఁనేయు

యింటనె భోఁనేనేవేళ యెంగిలి
ముట్టవచ్చేవు *[17-268*

బ్ర

బ్రహ్మాండకోట్లు

పెక్కు బ్రహ్మాండకోట్లు పెక్కు బ్రహ్మకోట్లు
పెక్కు రుద్రకోట్లును పెక్కు యింద్రులా
[7-265

భ్ర

భ్రమఁబడు

పచ్చవి శనకముపై భ్రమఁబడెమనసు
చిచ్చువంటి విషయాల శివమె త్తెనునసు
[11-40

భ్రమణము

ప్రళయకాలమునాఁడు బ్రహ్మాండకోట్లు
సొలవక నీ పుక్షి చొచ్చినట్లు
[11-83

మ

మంక

చెల్లఁబోనాహారముల చిక్కువడితేనేమి
మల్లాడి దిద్దవచ్చేవు మంకవానివు
[17-158

మంకుఁ గామక్రోధాలు

మనసునఁబుట్టిన మంకుఁ గామక్రోధాలు
వనిలేవు తనకంఁటఁ బాపమంటదు
[7-54

మంకులు తీరు

ఇంకనేలగుట్లు యిన్నియు బయటఁబడె
మంకులెల్లఁదీరెనిఁక మానరాదు పొందులు
[14-53

మంకు విడిపించు

చనవులిచ్చినను సమతునేసియిటు
పెనగి మంకు విడిపించితివి
[15-180

మంగలాన జాజులువేచు

సంగతెఱగవు నీ జాణనందువు
మంగలాన జాజులు వేమారువేఁచేవు
[12-4

మంచముకింద నూయి

మటివిచారించఁబోతే మంచము కిందే నూయి
మెఱయఁగ హరిఁగొల్చి మించరో జనులు
[10-135

వుండివుండి కిందుమీఁదు వుపమఁ జింతించుకొంటి
వుండుఁబో మంచముకింద నొక నూయి
[5-242

మంచముపై జాగరాలు

ముంచుకొంచే వలపులు మొగచాటవుగ
మంచముపై జాగరాలు మరి మేలయ్య
[17-64

మంచము వంచు

ముంగిటనేపాలుఁగాలి మూలఁదోడంటు వెట్టఁగా
సంగతిగానప్పుడే మంచము వంచేవు
[14-198

మంచమెక్కు-

సుద్దులెల్లఁ జెప్పిచెప్పి చొక్కుఁగఁ బెట్టుచునాతో
పొద్దున మంచమెక్కితే పొందుకాయనా
[15-229

నేఁదన్నుగైకొని నేరమిందేదే
యీదెసఁ దనమంచ మెక్కునైతినా
[15–32

మంచముకింద నుయ్యి
మరల విచారించితే మంచము
కిందే నుయ్యా
శిరుల హరివారైరి శివాదులా
[9–280

మంచముకిందె నూయి
మఱి నా సుద్దులా యెంచఁగ నెంచఁగ
మంచముకిందె నూయి
గుఱి నీ కథలివి వినఁబోతే పిసే
కొండలుఁ గోటానఁగోట్లు
[9–84

మంచానకువచ్చు
మనసు పట్టఁగలేక మరియేల పారలేవు
చనవునేనుక నా మంచమునకు రారాదా
[14–206

మంచిమణఁగు
[ఈ సంకీర్తన సంఖ్య తప్పుగా అచ్చు వేశారు—ఇది —*14-187*]

వినుకులకొన
విని యాలకించినాను వినకచ్చె మానినాను
వినుకుల కొననెల్లా విష్ణుఁ దొక్కఁడే
[9-91

వినుకలిమర్మము

చూచేటి చూపులకును సూటియైన
మొదలేదో
యేచి వినుకలి మర్మమెందు దాఁకినో
[7-184

వినుకులు

కొఱమాలెను నిజమంతయు
కొండలకేగెను సత్యము
మఱుగయిపోయెను వినుకులు
మతిమాలెను తెలివి
[5-63

కన్నుల నేఁ జూచేదెల్లా కమలాక్ష
నీ పాదాలే
విన్న వినుకులెల్లా విష్ణుఁడ నీ కథలే
[6-201

వినోదకాఁడు

వినోదకాఁడవౌదువు విఠలేశ్వరా
వినుతించ నెట్టువచ్చు విఠలేశ్వరా
[10-171

విన్నవినుకు

మన్నన సతులా మీరు మాటలిచ్చి
యాడఁగాను
విన్న వినుకులమెచ్చి విఱ్ఱవీఁగినదివో
[17-575

వియ్యపువిందు

యింతలో శ్రీవెంకటేశుఁ డితఁ డిదె
నన్నుఁగూడె
వింతగా విందుచెప్పరే వియ్యపు విందు
[15-213

విరజవోడ

తిరముగ నల్లదివిందెచ్చిన యర్థమిదివో
విరజవోడదేవున వెళ్లినర్థము
[6-3

విరవిరవీఁగు

ఎరవుల తపముల నెంతైనా
విరవిరవీఁగుట వృథావృథా
[11-3-18

విరవిర వెంటఁబడు

దరిదాపు యితఁడేకాతగా వెనుకవేసుకో
విరవిరఁ బాపాలు నావెంటఁ బడినాను
[9-128

విరసపుజాలి

పరమాత్మ నిన్నుగొల్చి బ్రదికేము
విరసపు జాలిఁజిక్కి వెతఁబడనోపము
[8-220

విరికాడు

వగల శ్రీవెంకటేశ్వరు మాయలీవలపు
తగులు విరికాని (?) వలెఁ దగిలించు
వలపు *[9-111*

విరివికాఁడు

విరులు నాపైఁజల్లి విడలేఁడు కడు
విరివికాఁడు గదవే విడలేఁడు
[17-70

విరివిగొను

పరిపూర్ణమగు తుంగభద్రా తటమునందు
విరివిగొన్నాఁడు శ్రీవెంకటేశ్వరుఁడు
[10-165

విరివోటు

ఇద్దరిమనసులా నేకమైనఁగా
కొద్దిక విరివోటొనరినా
[17-156

విరుద్వానుపర్ణ

నింతిన యీ జీవులు నీవేయన వెఱతును
దండనే బడ్డులా విరుద్వానుపర్ణ వున్నటిగాన
[6-121

విరులైనా కోయకరావు

చెల్లుమీఁది విరులైనా చేతులఁ
గోయకరావు
అల్లె వోరి నీవు అటువంటివాఁడవు
[13-8

విఱవీఁగు

నిండెను నా కోరికలా వినుపు వారిదులై
వెండి బంగారాలతోడ విఱవీఁగవయ్యా
[10-241

విట్టువీఁగు
వంతపు శ్రీవెంకటేశ భావములనేచొక్కి-
వింత వంతసాల విట్టువీఁగు కొంటగాకా
[17-554

విశ్వకుటుంబి
యెసఁగ శ్రీవెంకటేశుఁడితఁడే
విశ్వకుటుంబి
పసగా వరములిచ్చి భావించినట్లు
[7-109

విసుగు
గరగరక లన్నియును కలసినందాఁకా
విరసంబు లన్నియును విసుగునందాకా
[5-152

యివ్వియు ననుభవించి యిఁక
నొల్లనంచేఁబోదు
విన్నపాలనేని నాతో విసుగఁ జోచేది
[7-285

వినువు (క్రి)
రసములు చిందీనదె రమణుఁడు మాటలనే
విసువక ఆదరించి వినఁగదవే
[13-103

విసుపు
మలసి తనతోను మాటలాడకుందునా
వెలసిన విరహపు విసుపింతెకాక
[15-76

వీ

వీఁకకువచ్చు
కాఁకలఁ బొందిననేఁ గాఁగిలింతుఁగాక మా
వీఁకకు రాఁదనకేలే వేడుకకాఁడు
[17-508

వీటిబుచ్చు
పోటుమీరిన యసురపురము
లన్నియుఁజొచ్చి
వీటిబుచ్చి దుమ్ములఁగా వేసినవాఁడు
[4-43

వీటిఁబోపు
తిన్ననై యెవ్వరిచేతి తిట్టుదాకినా విధమో
విన్ననై విజ్ఞానమెల్లా వీటిఁబోయఁ దుదిని
[6-105

ఏఁటినేను యేఁటిబుద్ధి యెక్కఁడిమాయ
వీటిబొయ్యే వెట్టిఁగాను వివేకిఁగాను
[8-98

కాలమును వీటిఁబోయె
కర్మమును దెగదాయ
మూలనుండి యెవ్వరికి మొరవెట్టేను
[9-34

వీడనిగంటు
యెగ్గుపట్టేటిదానవు యేలరమ్మంటివే
ముందు
వొగ్గి వీడనిగంటలై యుండఁగరాదా
[13-239

వీడుకూళ్లు
వియ్యాలది వీడుకూళ్లు వేమారుఁ
గుడువ నీవే
వొయ్యనె తనకులోనై వుండేఁగాని
[17-147

వీడుజోడాడు
తెలివొందు నొంటిముత్తియపు వెన్నెలలు
వెలఁది నవ్వులతోడ వీడుజోడాడ
[ప. యో. వి. 3-971

వెఱఁగును గోపంబు వీడుజోడాడ
మఱియు వారలఁజూచి మనుజేశుఁడనియె
[ప. యో. వి. 3-1296

వీడుదోడాడు
వెడవెడని తమ్ములము వీడు దోడాడ మన
సడరిని తలఁప వెఱపయ్యాను
[4-98

పీడుదోడులాడుకొను

వేమరుఁ దొడలెక్కఁక పీడుదోడు
లాడుకొంటా
ప్రేమమునఁ గౌఁగిళ్ళఁ బెనగుకొంటా
[11-216

పీడుదోళ్లాడు

వెల్లివిరి నవ్వఁగాను పీడుదోళ్ళాడకున్న
చల్లేటి వలపులేవి సదలింతేకాక
[13-11

పీడుపడు

ఆడినదెలా నీవట అందులోఁ
దప్పులున్నవా
పీడుపట్టతలఁపుతో వెరచేఁగాక
[8-6

పీడుఁబట్టు

చూడఁజూడఁ గొత్తలాయ
చుట్టమొకఁడు లేఁడాయ
పీడుఁబట్టి అలుచాయ వేడుక
బడివోయను
[5-128

వేనక మునుపులకు పీడుఁబట్టు జననము
కొన మొదలునుఁ దానే గురియాయనాత్మ
[7-152

నెట్టన నైదుగురికి నేము డాగు వెట్టేము
చుట్టిచుట్టి పీడుఁబట్టు చూసివున్నది
[9-198

పీడువడు

కూడిమాడి పొందునేని
కొసరఁగ వచ్చుఁగాని
పీడువడ్డ విరహావ వేఁగరాదు
[18-440

పీడువెట్టు

కాయకపు గాడిదెకు కవణమువెట్టి మరి
వీయపు చుట్టాలెల్ల పీడువెట్టరో
[9-172

పీడెపుటాలి

మచ్చిక నాపె నీతోను మారుమాఁట
లాడఁగాను
తచ్చన నీడెపుటాలి దాఁకెనసీగాక
[16-2-60

పీదిపీది మెఱయు

నేదదేర నిపుడును శ్రీవెంకటాద్రిమీఁద
పీదిపీది మెరసేటి విష్ణుని నెఱఁగరా
[9-246

పీధులేగించు

పాడరె సోబనాలు పైపైనె పేరఁటాండ్లు
యీడాడనక పీధులేఁగించారే
[15-55

పీనులపండుగ

వింటిమి నీ నామములను పీనుల
పండుగగాను
అంటిన మోక్షముత్రోవ అడుగనేమిటికి
[10-243

వేమరు నాలకించఁగా పీనుల
వంకుగలాయ
[15-87

పీనులవిందు

అంటున నయ్యోగి నాథు గానంబు
వింటివె పీనుల విందులయ్యెడివి
[ప. యో. వి. 3-2195

పీనులు చల్లఁగా విను

పూని నీ భావము పొందుగాఁ జెప్పఁగా
పీనులు చల్లఁగా వినుచేకాకా
[7-71

పీనులుమెట్టు

కన్నులు మిన్నులుదాఁకి కాయమీఁద
వునఁ (ండఁ) గానే
తిన్నని పీనులుమెట్టి దిక్కులన్నెల్ల
[10-118

వీనులొగ్గివిను
వీనులొగ్గి వినఁబోతే విశ్వమెల్లాఁ దగులు
అనుక సహవాసాన నంటుకొనుఁ దగుఱా
[6-204

వీపుపట్టుగట్టు
ఇట్టునట్టు మిట్టిపడ్డ నించుకంతాలేదు వీపు
పట్టగట్ట మోఁపుమోఁచి పాటువడ్డలేదు
[11-2-29

వీపుబట్టుగట్టు
ఇట్టునట్టు మిట్టిపడ్డ యించుకంతాలేదు వీఁపు
బట్టగట్ట మోపుమోఁచి పాటుపడ్డాలేదు
[5-55

వీయపుచుట్టాలు
కాయకపు గాడిదెకు కవణములేట్టి మరి
వీయపుచుట్టాలెల్ల వీడులెట్టరో
[9-172

వీరిడి
నెప్పున శ్రీవెంకటేశ నేనూ నీవూ
నొక్కటే
యిప్పుడే వీరిడి మరుఁడింత నేనేఁగావి
[13-2

నీవే మంచివాఁడవయ్య నేనే వీరిడిఁగాని

వీరిడిఁజేయు
అవునయ్యా దొరకాదు వన్నిటాపీవు
వివరముతోడి నన్ను వీరిడిఁజేనేవు
[14-81

వీతిడితనము
మీతివచ్చినపనికి మీరెసాక్షి
వీతిడితనము నాకు వీసమంతానున్నదా
[13-74

వీసమంతమఱచు
గాసిలకచూచితేఁ జీఁకటైనా వెలుగొఁగాని
వీసమంత మఱచినా వెలుఁగైనాఁ జీఁకటే
[8-201

వీసమంతాఁజోటు
అనలకుఁ జోటుగద్దు అంతరంగాన
నెంతైనా
వీసమంతాఁ జోటులేదు విరతికిని
[5-292

వీసరపోవు
ఆసలనాసల హరినెఱిగక చెడి
వీసరపోయిన వెఱ్ఱులను
[5-144

వె

వెంగము
పొదిగి నీచేఁతలెల్ల పొగడుతా మండఁగాను
వెదకివెదకి యాడే వెంగమనేవు
[14-108

వెంగెమాడు
ఇంతి నీ సొమ్ముగాదా యెరవున్నదా
వింతవారివలె నేము వెంగమాడేమా
[14-300

వెంగెమాడఁ బనిలేదు వేవేలైనా నాతని
నంగడిఁ గూచుండితేనే సాధించుటా
[17-89

వెంచు
పాయమెంత వెంచినాను ప్రాణము
వీ కొవ్వగించి
కాయముతో బదికేది ఘనత వీదేకదా
[17-198

వెకలి
వెకలి శ్రీవెంకటాద్రి విభుఁడిచ్చి
కూడఁగాను
యెకసక్కెలేలాడేవె యేమే వీవు
[17-5

వెకలిసంసారము
సకల పుణ్యాపాప సంధిజన్ములవారు
వెకలి సంసారాలకే వేడుకపడేరు
[7-27

వెక్కసి
మొక్కలాన గాఁగిలించి మోవి
ముద్రలు వెట్టేవు
వెక్కసా శ్రీవెంకటగోవిందుఁడు నీకు
[14-97

వెక్కసీఁడు
చెక్కిలి వారగోళ్ళఁ జించి చెండాడిన
యట్టి
వెక్కసీఁడు వీఁడివో వీర నారసింహుఁడు
[10-162

వెగట్లాడు
మగవారి చేఁతలకు మానినులైనవారు
వెగట్లాడకుందరు వేయైనాను
[13-19

వెగ్గంబులాడు
ఒకతోఁటలో నితఁడున్న మాయక్క
వెకలియై తనుఁజూచి వెగ్గంబులాడి
[ప. యో. వి. 4-1496

వెగ్గళించు
దగ్గరనున్నానతఁడు తానె యెరుఁగును
వెగ్గుళించకురెమీరు విచారించెనన్నియు
[17-145

నిగ్గుల రాజసమో నీవొళ్ళిగుణమో
వెగ్గళించి పిలువఁగ వినియును వినవు
[17-169

వెచ్చఁజేయు
ఒఱపువో పెడిఁబానివుండనియ్యనిది తమ
వెఱపువో దేహంబు వెచ్చఁజేసినది
[4-159

వెచ్చనిండ్లు
పచ్చడా లెక్కఁడఁదెత్తు పట్టుచీర
లేడఁదెత్తు
వెచ్చనిండ్లేడఁదెత్తు వెంటవెంటను
[11-30

వెచ్చనూర్పు
వెచ్చనూర్పు నీకేలే వెరపులింకానేలే
కుచ్చినేనూఁ గొఁగిలించుకొనేఁగాని రావే
[13-249

వెచ్చపువలపు
వలదువోరి వెచ్చపువలపు నీదెల్లాను
పలుమారునిట్ల నాపైఁ బూయవల(లె)నా
[12-277

వెచ్చవెట్టు
ఇప్పుడేలే బ్రహ్మదేవుఁడిట్టే వుండఁగ
మీఁదటి
వొప్పగు బ్రహ్మపట్టము వొకరికి
వెచ్చవెట్టి
అప్పటి మూఁడుమూర్తులయందులో
నీతని పరి
చెప్పఁబొయ్యేరిమాట చెల్లునా లోకులకు
[6-18

కలపుట్టుగు బదుకు కాంతలకు వెచ్చవెట్టి
వలసి నేఁడెట్టు నీ వారమయ్యేము
[10-2

వెచ్చములు
అన్నియు నొకమాఁటే యనుభవింపఁగఁ
జేసి
కొన్ని వెచ్చము లొనఁగూడించి
[5-110

వెచ్చసచ్చములు
వెచ్చసచ్చములకు వెడవెడయైన
నచ్చపలాక్షిలో యనుఁగువోవిడిచి
[ప. యో. వి. 4-73

వెచ్చిచేఁతలు
బిద్దులో నిజమోకాని పచ్చి వెచ్చిచేఁత
వొద్దికతో బండుబండై వున్నాఁడట
[17-183

వెచ్చివేవు
ఐలిమినే వలపులవదను చల్లఁగానే
వలుమారు నీమేను పచ్చియాయను
యెలమి నీతో నావె యిచ్చకము లాడఁగాను
వెలయ నీమాట వెచ్చివేవదాయను
[13-801

వెచ్చివేవని
వద్దు నాతో వెచ్చివేవని మాయలు
[16-2-23

వెట్ట
వట్టరావి తమకాన పానుపునుండి చెలి
వెట్టనుండఁగా జల్లేవు వెడనవ్వులు
[14-50

వట్టిసిగ్గు లీకనేల వనితల యెదుటను
వెట్టిదీర నేము తెరవేకు మా యిద్దరికి
[14-58

కలికిచూపులు నీకుఁ గలవరేకులకాక
వెలినుండి యింతలోనే వెట్టలియ్యానా
[14-158

యీ కడ చంద్రుఁడు వెట్టా యేలితివి
నన్నిట్టే
[14-280

నామోవి యదుగకుర నానలేదు కడునెండె
వేమరు నీవల్లనైన వెట్టలివి
[15-152

ఏరులపైఁ జల్లరె వెట్టఁబోరలాన్నవాఁడు
[15-266

వెట్టకాయము
దట్టపుటాసల నేఁ దాల్చితినటనా
వెట్టకాయము మోవ వెఱచేనా
[5-111

వెట్టఁగాఁగు
వట్టకురా నీవు మమ్ము బలిమారు
సి చేతుల
వెట్టఁగాఁగినది మేను విరహానను
[17-593

వెట్టితావి
వెట్టతావులులేవు విరిదరిపెంబొ
దిట్టగుబ్బెతనాన తెరగే తెరంగు
[ఉ. క. 850

వెట్టుదీరు
వెట్టుకీరఁగ నురటి విసరితి నాతనికి
చిట్టికాన కింకానేమి నేయుమనేరే
[17-314

వెట్టుసంసారము
వెట్టసంసారమిది వెంకటేశుఁ గొలువని
వట్టి మనుజుల పెడవాదఁబెట్టుగాక
[5-119

వెట్టి
కట్టుకవున్నాఁడదె కానెగా యెవ్వతో చీర
వెట్టికి నాపైఁగొంగు వేయవచ్చీవి
[13-48

వొట్టువెట్టుకొనఁగాన వూరకున్నది చెలియ
వెట్టికి మాటలాడక వేఁడుకోవయ్య
[17-391

వెట్టికిఁజేయు
వాదమేల సారెసారె వటి ముక్తిలేదంటా
వేదాంత శ్రవణము వెట్టికిఁజేవేరా
[6-120

ఏదెన మోక్షములేదు యెవ్వరికిననేరు మీ
వేదాంత శ్రవణము వెట్టికిఁజేవేరా
[8-65

వెట్టికూటమి
వెట్టికూటములచాలు వేంకటేశ
యిదె విన్ను
బెట్టుగాఁగా నలుకలఁ బెట్టుఁగదా యిఁకను
[12-50

వెట్టికొలుచు
యిట్టై యీతని యిందరితోపరి
వెట్టికొలుచుచే పెనువెట్టి
[9-269

వెట్టిగొను
కానిలేనిబంట్లఁ దేరకాంక్షలు వెట్టిగొనఁగ
దానికి నీ కూరకుండ ధర్మమా సర్వేశ్వరా
[6-36

సన్నల వెట్టిగొనేటి సంసారబంధము నీకు
మున్నె కిందుపడితిమి ముంచి
దయఁజూడవో
[6-40

వెట్టిచేయించు
ఏల వెట్టిసేయించే విందున పీకేమినచ్చె
కాలముఁ గర్మముచేతఁ గప్పేవు లోకులను
[9-25

వెట్టిచేయి
వేయివేల్లై వేగుదాఁక వెట్టిసేసి యలసితి
వోయయ్య కొంతైన వూరడించవలదా
[10-207

వెట్టిఁజేయు
వెదకి యాసలకెల్లా వెట్టియుఁ
జేతుమయ్యా
మదిమది నే వీ చూయకులోనయ్యా
[9-16

వెట్టిదినము
చేరువ వీ నేవ నాచేతులపై నుండఁగాను
తీరవి కర్మపు వెట్టిదినమూలేదు
[9-242

వెట్టిదేహాలు
పుట్టేటివెన్నిలేవు పోయేటివెన్నిలేవు
వెట్టి దేహాలు మోచిన వెడజీవులు
[8-9

వెట్టిబంట్లు
పుట్టుగందరికొకఁడే భూమిలో యేలికలను
వెట్టిబంట్లుఁ గొందరై వీఁగుదురింతే
[8-14

వెట్టిమాన్యము
శ్రీరమణుని నిత్యసేవకులకుఁ దొల్లె
వేరులేవి కర్మముల వెట్టిమాన్యము
[7-277

వెట్టివానిచేతికాయి
వీలిన యీ యాసా వెట్టివాని చేతికాయి
చాలునింక హరినిట్టే శరణను జీవుఁడా
[6-157

వెట్టివేములు
వట్టి జాలింకేల దేవతలాల మునులాల
వెట్టివేములు మానెను వెరవకుఁ డికను
[16-1-32

వెట్టిసంసారబంధాలు
వెట్టి సంసారబంధాలు వెంటవెంట
వేలవచ్చి
యిట్టి యెవ్వరివాఁడ నిందులోన నేను
[9-209

వెడకర్మములు
వెఱవఁగ నేటికి వెడకర్మములకు
కఱకుల హరి నీ కల్పితమివియే
[10-265

వెడకర్మాలు
వెడకర్మాలు దోసితే విష్ణుని
సాన్నిధ్యమబ్బు
కడునాస లొల్లకుంటే కలఁడాతఁడు
[8-152

వెడచింత
జిగి నీ ధ్యానము చింతలా మాన్పఁగ
వెగటున్నామాకిఁక వెడచింతేటికి
[9-152

వెడచీఁకటి
వెలుపలివెలుఁగే చూడఁగ లోవలి
వెడచీఁకటి గాననియట్లు
అలరి ప్రపంచజ్ఞానికిఁ దనలో నాత్మ
జ్ఞానము గనరాదు
[6-137

వెడచేత
వేగిలేచి నేఁజేసే వెడచేత నీచేత
ఆగడపు మాటాడిన నది వీఁగాదే
[9-282

వెడఁజారు
విరుల పానుపుమీఁద వెడఁజారుఁ బయ్యదతో
వసుసఁ బండిన పతి చందము దెలియదు [15-149

వెడజీవులు
పుట్టేటి వెన్నిలేవు పోయేటి వెన్నిలేవు
వెట్టి దేహాలఁ మోచిన వెడజీవులు [8-9

వెడదేహము
వెడదేహము మోఁచి విరతిఁ బొందేనంటే
అడియాసలేకాని యుగవడదు [10-120

వెడబుద్ధి
వెడబుద్ధిఁ దిరిగేను వెట్టిని శ్రీవెంకటేశ
విడువక అజ్ఞాని వన్ను విడిపించుకొనవే [6-5

విరసాన వెడవను విష్ణుమాయను పీ
గొరబైన వెడబుద్ధి గొలుపదు వోరా [10-110

చీఁకటి వానినమీఁద చీఁదర గొనగనేల
మాఁకువంటి వెడబుద్ధి మాన దిదేమయ్యా [11-27

వెడమతి
ముడుపు కొంగునఁగట్టి మూలమూలల వెడకే
వెడమతినై వే వెడ్డుందనై [5-19

వెడమనసు
మరలంచి యాశామయ మీ చిత్తము
విరతి యెన్నఁడీక వెడమనసా [11-26

వెడమాయ
వెఱపును విడువదు వెడమాయలఁబడి
కొఱతయుఁ దీరదు కొంతైనా [5-179

వెడని వైకుంఠమిచ్చుఁ జేటులేని వరమిచ్చు
వెడమాయఁ బెడఁబాపు విష్ణుదితఁడే [6-9

బడిబడిఁ గర్మముల పొజ్జలఁ దీర్చురో
వెడమాయ వట్టణపు వీధులనేఁగిని [9-97

అంతరంగమే యాత్మజ్ఞానము
వింతగు వెలుపల వెడమాయ [9-273

వెడమాయప్రసరకు
కడుఁ జంచలములనే గాలిచాప లెత్తినాఁడ
వెడమాయపు సరకు వెలకియ్యరో [9-35

వెడమోముకూటమి
కడునొవ్వనాడి వెంకట విభునికి నీవే
వెడమోము కూటముల వెఱపించుకొనేవు [4-139

వెడయలుక
ఈ చూపులు పీ తీపులు పీ నగవులు పీ తగవులు
పీ చొక్కులు పీ పొక్కులు పీ వెడ యలుకలును [5-65

అడియాసలనె వక్వమైన పోయగపు
వెడయలుకం మంచి వేఁడిఁవేఁడి రుచులు [12-25

వెడయానలు
ఈ కాంతలు పీ ద్రవ్యము లీకన్నులు వెడయానలు
యీ కోరికె లీ తలఁపులు యిట్టే వుండెనా [11-3-13

వెడయెంత
వెన్నెల చంద్రునందు వెడయెంత మార్యునందు
కన్నుల లోకమువారు గన్నదేలొల్లి [10-5

వెడలంపటము
వెనవెనకఁ దిరుగు వెడలంపటమై
కనకపు టాపల కర్మములా
[9-207

వెడవెంట్రుక
వెడవెంట్రుక దూరేటి పీనులవాఁడ నింతే
కడలేనిశ్శబ్దము లొక్కట వినేను
[7-193

వెడ్డువెట్టు
యిఁకలై వనిసేసేటి యింటి వసురమునకు
వెఁతదీరఁ బాలార్చి వెడ్డువెట్టఁ దగదా
[5-237

వొత్తిన కైలాసమేలే వుమాపతిఁ గడుపులో
వెడ్డువెట్టి పెంచేవాఁడు పీరిలోవాఁడా
[9-56

యికవై వనిసేసేటి యింటి వసురమునకు
వెఁతదీరఁ బాలార్చి వెడ్డువెట్టఁ దగదా
[10-207

చీమగుట్టినని తనచెక్కుటఁ గన్నీరుజార
వేమరు వాపోయేవాని వెడ్డువెట్టరే
[11-2-20

అడ్డపుఁ దెరువుల నటునిటు చుట్టాలు
వెడ్డువెట్టుచు నిన్ను వేఁచేరు
[11-3-23

వెడ్డువెట్టి కూడెనిదె వేంకటేశుఁ డింతలను
గొడ్డువోవి వరముల గోవిందరాజా
[12-141

వెడ్డువెట్టి నాటలకు ఏచ్చేనేనని నన్ను
వడ్డములాడకురే యమ్మలాల
[12-344

వెడ్డువెట్టి వే నిన్ను వేడుకతోఁ
గొనరఁగా
అడ్డాలవచ్చి వాకంటి వంతచుట్టమా
[16-2-52

గడ్డము పట్టకురా కాఁగిట నించకురా
యెడ్డనై నీ మాటకు నే నెదురాడేనా
వెడ్డువెట్టి యిట శ్రీవేంకటేశ కూడితివి
దొడ్డదొరవైన నిన్ను దూరుకెక్కించినా
[17-241

వెడ్డువెట్టి మమ్ము నేఁడు వేఁడుకొన
నిటువచ్చి
అడ్డము లాపెకు వచ్చేవప్పటి నీవు
[17-287

వెడ్డువెట్టి చెక్కొనొక్కి వేఁడుకోఁగా
పీతో
వొడ్డించుకోరాదుగా వువిదకును
[18-18

వెతఁబడు
పరమాత్మ నిన్నుఁగొల్చి బ్రదికేము
విరసపుఁ జాటఁడిక్కి వెతఁబడనోవము
[8-220

వెద
వెదపీడని తురుము విడువ ముడువఁబట్టి
హృదయమేమౌనో పతికెంతకపుడె
[15-34

వెదవడు
వెదవడి పుత్రులా పౌత్రులే విత్తులా
లోలో మొలచియు
పొదిఁగర్మపు పూమారదు పూపిందయిన
దిదే
[5-307

వెదవెట్టు
వెదవెట్టి లోకములో వేదములన్నియు
మంచి
పదములా నేసి పాడి పావనము నేసెను
[8-183

వెనక ముందు తలపోయు
మగుపలు వద్దనుంచె మఱితువన్నివనులా
తగిలి వెనకముందు తలపోవేవా
[15-175

వెనకముందెఱుఁగు
మోహంబుచే వెనక ముందెఱుఁగలేక
తమ
దేహసుఖములు మరిగి తిరిగేఱుగాక
[5-151

వెనకవేసుకొను
గారవాన నన్ను వెనకవేసుకొన్న ఫలము
చేరి నన్ను బుణ్యునిఁగాఁ జేయవలనె
[8-59

దరిదాపు యితఁడే కాతగ వెనుకవేసుకో
విరవిరఁ బాపాలు నా వెంటఁబడినాను
[9-128

వెనవెనక
మునుకొని వెదకితే ముక్కు-నూర్పు
గాలికొన
వెనవెనకఁ దిరిగీ వీఁడివో హరి
[8-57

వెనవెనకఁదిరుగు
వెనవెనకఁ దిరుగు వెడలంపటమై
కనకపుటాసల కర్మములు
[9-207

వెనుకొను
వెనుకొని యద్దమునావే శ్రీవెంకటేశ్వర
అనుభవించే కర్మముల వేమున్నవో
[7-78

పనకర్మంబులు గడచినపుడువో
వెనుకొను భవములు విడిచేది
[7-177

తను భోగంబులఁ దనిపిన పిమ్మట
వెనుకొని హరిఁ దడవేనంటే
[11-26

వెనుబలము
వెనుబలమైననుఁ గావఁగవేరే విష్ణుఁ
డొకఁడెకాక
అనుమానములన్నియు నుడిగితివి
అలపితి నీకనేను
[8-254

దోమటి నింద్రియాలేకా తోడునీడయై
నన్ను
వేపురు భోగించఁజేసి వెనుబలమైనది
[8-288

అనయము శ్రీవెంకటాద్రి దేవునిబంటు
వెనుబలమై యున్నాఁడు విట్టలములోనను
[9-12

వెన్నగరికట్టు
గడలిమీఁగడల నల్గడలను బాల
కడలితాకులవెన్న గరికట్టుదాని
[అ. మ. క. 267

వెన్నడించు
వెన్నడించి సూడువచ్చే విష్ణుమాయపీకు
నేము
యిన్నిటాఁ బంతమిచ్చేము యింకఁ
గావరో [6-40
గానిబంధమేల మానుఁ గాముఁడు
లోనుండఁగాను
వేపట సంసారమై వెన్నడించుఁగాక
[10-61

వెన్నతిన్నె
ముస్సిరు తరుమగ మొగిలైనవెన్న
తిన్నెయోయననొప్పు తెలివీనడుమ
[అ. మ. క. 276

వెన్నతోకలుగు
అన్నిమంత్రములు నిందే యావహించెను
వెన్నతో నాకుఁగలిగె వేంకటేశు
మంత్రము [11-143

వెన్నతోడఁబెట్టు
తోయఁదోయఁ దల్లి వెన్నతోడఁబెట్టి
ముచ్చిములు [15-73

వెన్నతోనిదు
మున్నుగా జనని యీ మ్రుచ్చిలి విద్య
వెన్నతో విడినదే వివరించిచూడ
[వ. యో. ఎ. 5-1386

వెన్నతోపెంచు
వెన్నతోఁపెంచే దేవుఁడు వివేకమిచ్చే దేవుఁడు
యెన్నెని పొగడవచ్చు యీతఁడే మా దేవుఁడు
[11–201

వెన్నతోబెట్టు
వెన్నతోఁబెట్టినో వివరింపననుచు
[అ. మ. క. 5233

వెన్నదీసినచల్ల
విన్నవంటి చేఁతలా నేఁడు మాకునున్నవా
వెన్నదీసినట్టిచల్ల పేఁడ నెట్టివారము
[14–131

వెన్ననూరు
మిన్ననూయి చేఁతఁజేఁది మెచ్చు మింగునొకయోగి
వెన్న సన్నముగనూరి వీఁగునొకయోగి
[6–125

వెన్నజువ్వలు
మంచి వెన్నదివ్వ లిపుడు మలసి యూరగించనేర్చె
వంచితముగ శ్రీవెంకటాద్రిమీఁదను
[7–153

వెన్నముచ్చిమి
జనవేషమేఁడ పారిజాతము దెచ్చినదేఁడ
తవి వెన్నముచ్చిమేఁడ దైవికమేఁడ
[7–195

వెన్నుతరటు
ఒఱపైన జడవిరహాల వెన్నుతరటు
కొఱనవ్వు వరభుజంగుల గుండెదిగులు
[వ. యో ఎ. 4–195

వెన్నెలనవ్వులు
వేయి చేతులతోడ వెన్నెల నవ్వులతోడ
చాయలదేరేటి శంఖచక్రాలతోడ
[10–157

వెన్నెలమాయలు
యిన్నిట శ్రీవెంకటేశు దానునికి
వెన్నెల మాయలు విదివడిపోవు
[11–44

వెన్నెలమొలక
అలరి కప్పురకాపు అవధరించేవేళ
మొలచిన వెన్నెల మొలకలై యుండెను
[8–165

వెన్నెలరసము
బలసిన చిలుపాలు పంచదార గుప్పఁగాను
అలరు వెన్నెల రసమందించి నట్లుండెను
[9–10

వెన్నెలరేకు
కన్నుల నొకతెనిన్ను కాఁతాఁచి తిట్టితేను
వెన్నెలరేకు నవ్వులు వెచచల్లేవు
[14–131

వెన్నెలరేఁవు
కన్నులు దెఱవక కమల బాంధవుఁడు
వెన్నెలరేఁవు వెలయదిరే
[5–81

వెన్నెలలో అల్లు నేరేళ్లు
అవల వెన్నెలలో అల్లా నేరేళ్ళుంతే
నివిరి నిన్నటి వునికి నేఁటికిఁగలదా
[5–274

వెన్నెల వేసంగిమొగ్గ
కన్నె కలువలజాతి కనుమోడ్చినదిమీఁద
వెన్నెల వేసంగిమొగ్గ వికసించెఁగదవె
[4–149

వెరఁజాడు
రోలఁ గట్టువడ్డవాఁడు రోఁకలి వట్టినవాఁడు
వేఁ లేదు వెన్నలెల్ల వెరఁజాడేడు
[8–178

వెరఁజా
వలపించి వెరఁజాకోవలయునుగాలి
గలనాడె తూర్పె త్తఁగాఁ దగుఁగాక
[వ. యో. ఎ. 4–783

వెరబొమ్మలు
వనుధలోఁ బురుషుల వనితల రూపులు
వెపమాయ యంత్రపు వెరబొమ్మలు
[6-203

వెరవ్రఁఱఁబడు
తీగె సంసారమత్తులు తెలియక పీరివలె
వేగినంతా నయ్యేమంచే వెఱవులఁ
బడవు (?)
[8-119

వెర్రుండు
ముడుపు కొంగునఁగటి మూలమూలల
వెదకే
వెడమతిసైనే వెర్రుండనైతి
[5-19

వెఱచీని
విడువ మనవో రోఁది విడువమనవో వేగ
విడువమనవోతల్లి వెఱచీని బాలఁడు
[5-57

వెఱఁజండు
ఎన్నఁడు గొల్లెతలయిండు వేమారఁ
జొచ్చి
వెన్నలఁ బాలను వెఱఁజండు
[5-57

వెఱఁజు
మెఱసి యట్టుగమీఁది చక్కఁలాలు
వెఱఁజి కైకొనె వీఁడెకదె
[10-288

వెఱవెఱాటాడు
వెంగలి యభినిదించే
వెఱవెఱాటాడుఁగాని
అంగవించునా వివేకమప్పుడే లోకులకు
[11-94

వెల్తితనము
నీ వెల్తితనమెంతునో నిన్నుఁ
బుత్తెంచినట్టి
ఆ వెల్తితనమెంతునో అమ్మరోనేఁడు
[13-4

వెల్తిదవ్వించు
ఇంకానోదైవమా యేల వెల్తిదవ్వించేవు
కొంకితెంచి ముడిగొంచే కుఱవేకాదా
[8-175

వెల్తిదవ్వు
దేహమేమినేయును దేహము
లోపలనున్న
దాహపుటాసలా వెల్తివవ్వఁగాను
[10-53

వెల్తిదవ్వుట
ఈహ శ్రీహరిఁగంచే యింతలేదుగా వట్టి
దాహపుటాసల వెల్తివవ్వు టింతేకాక
[6-69

వెలిపరచు
యెలమి శ్రీవెంకటేశుఁ డేడనుండె
నన్నుఁగూడె
వెలిపరచఁగరాదు వేదుకలే నిండెను
[14-296

వెలపెట్టు
తోడునీడ సతులెల్లా తోలుబొమ్మలెకాక
వేడుక కూటములకు వెలపెట్టేరా
[14-212

వెలవెట్టు
వెనుకొన్న చవులెల్లా వెలవెట్టేవునికి
గునిసి మేల్కనుటకు గురియైనవునికి
[10-25

వెలసేయు
చెలఁగి యేలబొంకేవు సిగ్గులేలపెంచేవు
వెలినుండే రతులెల్లా వెలసేసేవా
[14-30

వెలితెర
కన్నుల చూపులు గాలపు చిలుకులు
వెన్నెలనవ్వులే వెలితెరలు
[9-6

వెలిఁబడు

వెలిఁబడ్డ యింద్రియాల వెలియ
లోనికిఁబిల్చి
కొఁదవులు పేయించుకొనరాదా
[8-217

వెలుఁగువెట్టు

కామక్రోధదులనే కలుపు దవ్వివేసి
వేమరు వైరాగ్యమనే వెలుఁగువెట్టి
[9-70

వెలుచు

జంటలఁ జెల్లించుకొన్న నరసపుచనవులే
వెంటవెంట వచ్చివచ్చి వెలుచుకొనేరు
[14-14

మాటలు వెలుచుక ఆమర్మాలె త్తేవానా
తాటించి కప్పుక వచ్చేదానఁగాకా
[15-264

వెలుపుల

ఏల వేగిరించేవు యింటిపనిగద్దు నాకు
గోలవై వెలుపుల అరఁగుపై నుండవయ్య
[17-273

వెలుఁమ

వేగునంతానేల జాలి వెలుమజోలి
సోగకన్నుల నాతవిఁ జూడఁగరాదా
[13-101

వెలువకువచ్చు

కనకము కనకమే కడునిను మినుమే
వెనక వసిఁచూగితే వెలువకురాదు
[8-119

వెల్లవిరి

వెల్లవిరినది యెంతవిచారించ నిదియెంత
యిల్లా ముంగిలొక్కరిది యెరవు
వొక్కరిది
[6-92

వెల్లగా నారదాదుల పేరుకొని నుతించఁగా
వెల్లవిరిఁ గొలువై వేసుకనున్నాఁడు
[7-121

వెల్లపిరై హరినీవు విషయాల జిక్కించితే
యిల్లిదే నిన్నుదలఁచి యిటు దూరేనేను
[7-221

అల్లకొనే గర్మములు అక్కడికి
నిక్కడికి
వెల్లవిరాయను మాయ వెనకాముందు
[7-256

వెల్లివిరై తిరిగేరు వేరులేఁదిద్దరికిని
వెల్లగ యశోదవద్దఁ బెట్టరే యీ బాలతా
[8-4

తల్లియునితఁడే తండ్రియు నితఁడే
వెల్లవిరై యీక విడువకురో
[8-28

వెల్లవిరై యెదుట శ్రీవేంకటేశుఁ
డుండఁగాను
బల్లిదుఁ డితనిఁబాసే భ్రమ మాకేలా
[8-190

యెల్లగా నీకు మోహించు చెక్కుడు
తగవునేవి
వెల్లవిరి నావె నీవు వీధులనేఁగితివి
[8-198

యిల్లిదె నేఁటి వెడ్డలు యెవ్వరో
దైవములంటా
వెల్లవిరిఁగానింకా వెదకేరు
[9-94

యెల్లగాఁ గైలాస యాత్రకేఁగి కమ్మర
మరలి
వెల్లవిరి ద్వారకకు విచ్చేసినట్లు
[9-144

తల్లియై పెంచేవాఁడు తండ్రియై
పుట్టించేవాఁడు
వెల్లవిరిఁ దాఁ గొలిచే విష్ణుమూర్తి
[10-11

వల్లకీలా నంచలాలు పదివాగెతేజీలా
వెల్లివిరి మహాలక్ష్మి విలాసములు
[10-94

వెల్లివిరి అగు
యెగ్గులెల్లా నేఁడెజారె యెదుటఁ
బ్రియములూరె
వెగ్గళించె నాసలెల్ల విరులుగారాదా
[13-101

వెల్లివిరిచేయు
మును 'నేమినాతప్తముద్రాం ధారయే' త్తని
వెనువెంట శ్రుతియెదె వెల్లివిరిసేసీ
[7-251

వెల్లివిరియగు
ఆదరమ్మ పాదరమ్మ అందరు మీరు
వేడుక సంతసములా వెల్లివిరియాయను
[8-112

గొల్లెతలా చల్లలా గొనకొని చిలుకఁగ
వెల్లివిరియాయ విష్ణుకథ
[9-66

వెల్లివిరిసేయు
ఆన్నిట లోకమువారు ఆడుకొందురింతే
కాక
విన్న వీనుద్దులా నేను వెల్లివిరిసేనేనా
[17-241

వెల్లివోవు
నల్లలై చక్కనై నవనై వెరిఁగి
వెల్లివోవనిపండు వెదురులాచూచి
[వ. యో. ఎ. 2-340

వెల్లిగొలుపు
యిల్లిదె శ్రీవేంకటేశ్వరు నామము
వెల్లిగొలిపె వీ విష్ణుకథ
[9-66

వెల్లిచింతపండు
వుల్లములోపలి హరికొసగని పూజలెల్లా
వెల్లిఁ జింతవంటివలె వృథావృథా
[10-59

వెల్లిబోవు
లోకమెల్ల వెల్లిబోఁగా లోనవే
మురలఁగాచి
ఆకుమీఁదఁ దేలినయతని కృప
[5-104

దట్టమై మేనసొమ్ములా తగులుకొంచేం
గనక
తొట్టి వెల్లిఁబోయినాన తొలఁగనీదు
[7-4

ఆల్లనాడు నిరాకారమనెడి మాటలచేత
వెల్లిఁబోయ లోకములో విజ్ఞానమెల్లా
[8-68

వెల్లివిరియు
వేడుకలా వీకెపుడు వెల్లివిరినివున్నవి
[17-597

వెసగు
పసిబాల వయసున బండిదన్ని విరిచితి
వెసగె వీ మాయలెల్లా యివె విభలేశ్వరా
[10-171

వెసరు
చెలువపు నీమోము చెక్కటనేం మోపేవే
వలపు వెసరుదాఁకి వాఁడబారిని
[13-44

వెళ్ళఁదీయు
వట్టి దుష్టులతో సహవాసమైతే దానులను
దిట్టయై వెళ్ళఁదీసి తా దిక్కైకాచుఁగాక
[8-195

వెళ్ళఁదోయు
కావరములేమాను కంతల
మేనుండఁగాను
తోవచేసుకొని వెళ్ళఁదోయుచుండుగాక
[10-61

వెళ్ళఁబడు
పొరిని నిర్మోహమనుఁడోడు దొడిగినఁగాని
వెరవుడిగి మమతచే వెళ్ళఁబడరాదు
[5-206

వెళ్ళవిడచు
ఆవుల వెళ్ళవిడిచెనని నేఁ దోలి శేఁదోతే
పీవల దూతలఁదెచ్చి యింటిలోఁగట్టె
[6-166

వెళ్ళవేయు
వెఱఁది నీ చెమటలె వెళ్ళవేయగా
తలఁగి నేఁ జెవ్వకుంటే దాఁగఁబొయ్యానా
[16-2-45

వెళ్లు
పడఁతి లోలోసిగ్గు పచ్చినవ్వే వెళ్లుగాక
[14-173

వే

వేండ్లు
వెలికిని లోనికి విడిసెటి ప్రాణము
చదువది వేండ్లు చల్లెడిది
[10-294

వేఁకపునీరులు
తేఁటులైన హరిభక్తి తెరువగాననివాని
వేఁకపునీరులు కొంప వెళ్లుఁబో లోలోన
[5-143

వేఁకము
వేఁకపు శ్రీవెంకటాద్రి విభుఁడిట్టి
నన్నుఁగూడె
మాఁకువలె నన్ను మేను మరపించనేలే
[17-308

వేగినంతా
విన్నపాలపుటి సీతో వేగినంతాఁ జేసినాను
సన్నల పీ చిత్తమే సమ్మతించేది
[14-23

వేగి మిగిలిన చీఁకటి
వేగి మిగిలిన చీకటి వీఁదేల తదిపీమమ్మ
ఆగడము రాతిరెల్లా పతుల ఆడఁ
జేయుటచాలదా
[17-449

వేగుసేయు
రాఁగతనముదాన నారాసి కెక్కిన్నాళ్లాయ
వేఁగుసేసి మోచిదించ వింతసేసేఁగాక
[14-225

వేగెములాడు
వెఱఁది వెన్నెలసోఁగ వేగెంబులాడ
దుళకించు బొమ్మించు దుప్పటిఁగప్పి
[ప. యో. వి. 4-1079

వేచినవీనులు
వేచిన వీనుల నేమీ వినకుండవచ్చునా
కాచియవే హరికథగా వింటిగాక
[6-123

వేఁటము
నీఁటుకత్తె యెవ్వతైనా సీతోను
మాటాడితే
వేఁటమేకమౌఁగాక వేరె పానేనా
[14-178

వేఁటవుచ్చు
వోపినవారికి వయసోడ బేరమువంటిది
వోపనివారికి వేఁట వుచ్చు వంటిది
[13-204

వేఁడియెండ
యిటమకట్టున వేఁడియెండలో మిగుల
జడియ వీఁపులమీఁదఁ జావరాలెత్తి
[ప. యో. వి. 4-1263

వేడివేఁడ్లు
కలయికలే చల్లన కలలో కలలోవం
వెలలేని రతులెల్లా వేఁడివేఁడ్లు
[14-133

వేఁడే

కన్నవారినెల్లావేఁడే కష్టమే దక్కఁటగాక
వన్ని చైవమియ్యవిది పరువిచ్చేఁటా
[5-214

వేఁదురు

మతిలో నీ వుండఁగాను మాయలఁ
బొరలనేలా
వెతకి తెలియని నా వేఁదురుగాక
[11-27

వేటులాడుకొను

విరుల చెండులఁగొని వేటులాడుకొంటాను
సిరితోడ విహరించీ శ్రీనరసింహుఁడు
[11-216

వేడుకకు వెలలేదు

వోడక శ్రీవెంకటేశు డురమునబెట్టెనిన్ను
వేడుకకు వెలలేదు వెర పేఁనమ్మా
[17-10

వేద

వీ దాసులున్నచోట నిత్యవైకుంఠమిదె
వేదతో వేఁకొక్కచోట వెదకనేలా
[8-180

వేదదీరు

వేదదీర నిను శ్రీవెంకటేశ కూడితిని
ఆదరించి ఏంతది వీ వాడినట్లాడీనా
[17-215

ఆదరించి శ్రీవెంకటాధిప నన్నుఁగూడితివి
వేదదీర నే మొక్కితే నీడఁగ నాదేవా
[17-243

వేదపట్టు

వేదవట్టి యిఁకనేమి వెదకేరు చదివేరు
వేదాంతవేద్యుఁడైన విష్ణుని నెఱఁగరా
[9-246

వేదలు

నిరత రతిసుఖము నిమిషములోనిదె
విరహపువేదలా వేవేలా
[9-40

వేదువిడువనికూడు

గాదెఁబోసిన కొలుచు కర్మసంసారంబు
వేదువిడువనికూడు వెడమాయబదుకు
[11-3-116

వేనామాల వేన్నుఁడు

వేనామాల వెన్నుఁడా వినుతించ
నెంతవాఁడు
కానిమ్మని నాకాపుణ్యము గట్టితి
వింతేయయ్యా
[7-104

వేనీళ్లు

నిత్తెము వేనీళ్ళఁ గడిగినాను
మత్తిలి వుబ్బు మానదేలయ్యా
[5-160

వేనూఁయులు జెప్పు

మీఁయి నఘంబులెల్ల నిఁటదీర్థము
వచ్చినయంత సంపదల్
మీఁయి సుఖంబు గూరు మతి మిక్కుటమై
భ్రుతి పీఠిఁదూఁయవే
నూఁయుఁఁ జెప్పనేల సుమనోవిభుచేఁ
దిరువేంకటేశుచేఁ
జూఁయలుగా వరంబు లిఁజొప్పఁగఁ
గొందము రండు మానవుల్
[7

వేయినోళ్లభోగి

వేయినోళ్ళ భోగి నీవు విన్నపము
నేయరాదా
వేయేసి మా విన్నపాలు విష్ణుఁకిని
[8-267

వేఁయివేలగు

వేయివేలై వేగుదాఁకా వెట్టినేసి యలసితి
వోయయ్య కొంతైనా వూఁదించవలదా
[5-237

వేయివేలై వేగుదాఁక వెట్టినేసి యలసితి
వోయయ్య కొంతైన వూఁదించవలదా
[10-207

వేరటాలు

పీ మగఁడు భావంటానే వద్దఁ
గూరుచుండితేను
కామించి కౌఁగలించెను కానీవే తాను
నేమము వట్టినఁటా నేనే వేరటాలనంటా
ప్రేమమునమోవి తేనెపెట్టెఁగదే వీఁడు
[13-96

వేరిచు

దొంతులు వేరిచేనంచే తోదోపులు
వలపులు
కాంకుఁడు మన్నించిన కనుఁగొనేఁగాక
[14-71

వేరుపురువగు

వెలయఁ జిత్తంబునకు వేరుపురువై బుద్ధిఁ
గఁఁగించె మోహవికారము
[11-3-109

వేరువిత్తులు

చిఱు జోడులు తపశ్శిల వృత్తులకు
వివరింపఁగా వేరువిత్తులుగారె;
[ప. యో. వి. 2-242

వేరువెల్లంకి

వేదమంత్ర మింకనేల వేరువెల్లంకులనేల
వుడమిధరుఁడుమాకు భుజనౌషధము
[5-286

వేఱువిత్తు

పీటుల మిత్తివన్నెల వేఱువిత్తు
పాటించిచూడ రూపము పాలమాలి
[వ. యో. వి. 2-1039

వేఱుజూపు

పొంచి యేమినేసినాను పుచ్చకాయ
లోర్చుఁగాక
యెంచి వేఱుజూపితేను యితరము
లోర్చునా
[14-131

వేలవేలు

పోరింప వివేకులకు పుణ్యమును
భావమున
వేలవేలనే వున్నవి వెదకరో జనులు
[8-104

వేలుకాఁడు

కుచ్చిన కర్మములతో గుడియై వేలుకాఁడము
హెచ్చి మా బ్రదుఁకుదోవ యీశ్వరుఁడే
యెఱుఁగు
[10-34

వేలుకాఁడే సూదిరాయి

అరసి నే నంటుకొంటి అంగనల
పొందులను
చొరఁబారి వేలుకాఁడే సూదిరాతివలెను
[9-49

వేలెఁడుదీపము

వేలెఁడు దీపమునమ్మి వెడఁగుఁ
టీకటిదాని
పోలిమి నొక్క నరుఁడు పొడలఁగాను
[5-254

వేల్పుగమ్మరి

హరపార్వతీ వివాహము జూడగగోరి
సురలు మునీంద్రు లచ్చోటి కేతేర
నాధారమున నుత్తరాశావకాశ
భూభాగమెడల నొప్పున గ్రుంగనవ్వుర
బొమ్మరవోయి వేల్పుల మూకవేల్పుఁ
గమ్మరిబిల్చి యక్కజము చూచితివే
[వ. - భు. 27

వేల్పు పెన్‌బోనపు ముద్ద

మానిసి దిండ్లమొత్తు నెఱమంటల
పిల్లల కత్తివేల్పుపెన్
బోనపు ముద్ద నిద్దములపొల్పు
దొలంకెడు సంకుఁగర్ణా
[భా 16

వేవేలకు

పావనముగావో జిహ్వా ద్రదుకవో జీవుఁడా
వేవేల కీర్తనివింక వేమారునుఁ బాడి
[7–125

విన్నవ మొక్కఁటే నీకు వేవేలకు
[17–566

వేవేలగు

భావింప వారదునికి బ్రహ్మపట్టమరుదా
వేవేలైనాఁ గొంచెమని విడిచెఁగాక
[8–241

వేవేలు

విభువని యాసలు వేవేలు చింతలు
ఆడులకు నందును సహజములు
[6–205

వేవేలు గలవు నీ విహారభూములు
యేవిధమున నెందెందని తిరుగుట
[7–71

వేవేలునళ్ళులు

భావింప నెట్టనెదుట ప్రహ్లాదుఁ డుండఁగాను
వేవేలు నవ్వులానవ్వి విజయసింహము
[10–146

వేవేలునామములు

గోవిందనామమొకటే కూడబోనేఁ
బుణ్యములు
వేవేలు నామములకు వెలలున్నవా
[9–8

వేవేలువేదములు

దేవుఁడితఁడు సర్వదేవతల కొడయఁడు
వేవేలు వేదములచే వేద్యుఁడితఁడు
[7–275

వేవేలునంపదలు

భావించఁ దనప్రకృతి వట్టపు సింహాసనము
వేవేలు వంవదలతో వెలసి నేఁదిదివో
[8–146

వేవేలుసిరులు

వేవేలుసిరులు వేరెయొనఁగిరవి
భావించువారికిఁ బట్టదువెట్టి
[9–269

వేసరించు

వేగిరించి పెరఁకేఁచి వేసరించీఁదనుఁటా
సాగి ముందరఁబొలని చలపట్టి సిరులా
[9–168

వేసరు

ఆసల నర్థపు టార్జన యలపుల
వేసరుఁడుగాని విరతి నిలుపను
[10–92

వేసరుకొను

మొగిఁజావుకు వెరతు ముందరగా నేమ
వెగటు లంపటమైతే వేసరుకొందు
[8–171

వెంగెమాడ నాకేల వెనఁకొనఁగనేల
సంగతిగా నీవే నాతో సారెనవ్వఁగా
[17–445

వేసులు

వేసులు మాకుఁజెప్పె నిన భారతముగాఁగ
మోసని పాలముచ్చిమి మొదలుగాను
[6–162

వేళకానివేళ

వేళకానివేళ వచ్చి వెదకేవు
[17–581

వేళగాచు

మూలనున్నాఁ బోపీదు మున్నిటనే వేవేది
వేళగాచిన బంధము విద్యాగర్వము
[9–72

వేళము

నాలి నెరవకుండితే నవ్వులా వేళమేవచ్చు
యీలీలనే వుండరాదా యిదివో నీ విభుఁడు
[14–86

వేడుక యీరీతి నీవె వేళమె ముందుఁ
గరఁగి
తోడనె సిగ్గులఁబొంది దూరుకొనేవు
[14-206

వేళావేళ
నాలుకనున్నవి నానాడుచులాను
వేళావేళకు వెరవేమి
[10-131
వేళావేశెరఁగక వేసరించితిని నిన్ను
యీలీల నీ చిత్తామెల్లో యెరఁగుఁజుమ్మీ
అయ్య
[17-103

వేళవేళ ధ్యానించు
తాలిమితో మహిమలు దలపోసుకొనవలె
వేళవేళ ధ్యానించి వెడకఁగవలెను
[8-228

వేళావేళలు
వేళావేళలలేవా వినోదములకైనాను
యేలా తమకించివస్తే యిది నీవెఱఁగవా
[16-2-114

వేళ్లనీఁదు
పీరులేనియేఁటి దాఁటనేరదెంతే లోఁతాయ
మేర వేళ్ళనీఁడదాయ మేఁటీ జేరదాయను
[5-128

వై

వైకుంఠసంజీవము
విందుల కుడుపులు విష్ణుకీర్తనము
చందపు వైకుంత సంబరము [9-275

వైతాళం
నీదియు విడనికొప్పు వేగనముడుచుచు
ఆడెకి చిత్తలి మాటలమరగా
చూడనొప్పు నీమంచి సుద్దులు చెప్పుంగా
నెంత
వాడక వాడుదులే వైతాళమేలే
[3-76

వైతాళపునీడ
ఆతుమలో వేసరి అలసి వూరకుండితే
వైతాళపు నీడవలెవచ్చు వెంటవెంటను
[7-6

వైపగు
చలమా నిన్ను సాధించాను నీవు
చెలిమిఁ గూడఁగా జేకొంటగాకా
అలరు శ్రీవెంకటాధీశుడా నీ
వలపు గాఁగిలె వైపాయఁగాక
[15-128

వైపరి
యెంతవడియు నీ వెరఁగక తిట్టిన
వంతుకు మొక్కవె వైపరియట్లు
[17-456

వైపు
వాసి విడిచినఁగాని వైపగు విరతిలేదు
వాసుదేవ భక్తిఁగాని పరము క్తిలేదు
[11-113

వైపు అగు
పోపో నీపొందు చాలు పొనగదీక
వైపు కాదనుచు నీతో వడిపోరాదేనా
[17-579

వైపులి
వలసినవారికి వైపు లివి
చలమున మానుపె జయమర్మం
[11-156

వైపులుగా నమ్మించు
చేకొని నీశంకరణము చేఁజిక్కి
వ్రందఁగాను
యీక డాకడిమాటకు నిగ్గులేవి
వాకున నిందుకుఁగానె వైపులుగా
నమ్మించేవు
నీకుగల సంతోషమే నేఁడు నాకుఁగాదా
[17-529

వైపులు చేసుకొను
వైపై నిన్నుఁగొసరితే పసురేకాదా
వైపులు నేసుక నేనే వద్దనుండేఁగాక
[15-190

వైవెరుఁగు
చేవట్టుఁ గుంచము శ్రీవిభుఁడు
వైవెరిఁగి పొగడవలెఁగాక
[10–174

వైష్ణవ సంభాషలు
కొంగుపైఁడియగు గురుమంత్రంబులు
సంగతి వైష్ణవ సంభాషలు
[8–247

శ

శంకనినాదము
శంకనినాద మృదంగుని చక్రాయుధ
వేటిపుని
వేంకటగిరి విజవాసుని విభవ సదాయినిని
[5–83

శఖునస్థితి
నన్నానుఁగూఁతి తాను శఖునస్థితి
మంచిది నీవు వచ్చుచో
[శృం. శ. 89

శలవు
కొండలరాయుఁడు నన్నుగోరి
వలపించితివి
నిండు వా తలపోతలు నీకే శలవు
[14–217

శా

శాకపాకాలు
వాలిస జీవహింస వద్దని చైతన్యములే
తేలించి శాకపాకాల దిగమింగేము
[8–177

శాలు
మిక్కిలి నీవు మెచ్చుఁగా మేనికి
వెంగమైతోఁటి
దిక్కులవారు నవ్వేరంతే శాలయ్యా
[13–108

శాశ్వతహరి
విశ్వమెల్ల నీ విరాడ్రూపము
శాశ్వతహరి నీ శరణాలము
[9–241

శి

శిగ్గెగ్గెఱుఁగు
పొంచి శిగ్గెగ్గెఱుఁగని బోయనాయఁడు
మించి రాలమీఁద దాఁపే మెండు
బోయనాయఁడు
[5–285

శిన్నెక
చెలువపు వేతలం శిన్నెక్కా పెద్ద
వలపుల మేదవల వాదినయ్యె
[12–260

శిన్నెకలేవే చెలువునితా
వెన్నలా వవిగొను వెన్నునితో
[12–167
(ఏడుదరేకు 10 లో 'నిన్నెక్కా' అనే పాఠాంతరంవల్ల)

శిరనుముడుచు
శిరను ముడువఁబట్టే శిక్కు
దియ్యఁగఁబట్టె
గరిమలఁ గవటాలఁ గలకాలము
[5–14

శిరోమాణికం
కవ్వురపుఁ బళ్ళంబిన కాంతలకెల్లాను
కవ్వున శిరోమాణికమయెకవ
[15–201

శిలుగుఁకోరిక
ములిగే వారిఁజూచి ముఱగవోడుదుగావ
శిలుగుఁ గోరికం గోపితిఁగావి
[16–1–45

శివమాడు
బొమ్మలాట విజమంటాఁ బూచి చూచి
మెచ్చినట్టు
తెమ్మగా శివమాడి తా దేవరైనట్టు
[6–37

శివమెత్తు
వచ్చని కనకముపై భ్రమఁదడె మనసు
చిచ్చువంటి విషయాల శివమెత్తెమనసు
[11–40

శు

శుంఠకాయ
ఆరాజు చేసిన యదికొంతకాక
యీరీతి నేమిటి కీశుంఠకాయ
[వ. యో. ఎ. 5–246

శే

శేషముఁజేయు
హరిసమర్పణమున కమరించుపప్పు
పరముల నీకు శేషముఁ జేయఁదగునె
[వ. యో. ఎ. 5–676

స

సంకీర్తనవంతులు
వింతగా శ్రీవెంకటవిభుని సంకీర్తన
వంతులకు మోక్షము వదనములోనిది
[9–106

సంకు
మతిలోని ముదమును మాటలసోన గురిపె
చతురత నీ పాలాయె సంకేల నీకను
[17–113

సంకెతేరు
వంకించనెవ్వతె నిన్ను బమ్మచారిఁజేసెనో
వంకచేరిచేఁగాని ఆనతిఁ జూవరచా
[13–104

సంకెదీరు
సంకెదీర నితనికి శరణుచొచ్చి వరాటి
పొంకముగాఁ జేకొనేరు భూజనులు
నేఁడును
[8–130

సంకెదీరఁగాచు
అంకించు నేవారివాఁడనని దుష్టుడనైన నా
సంకెదీరఁ గావవయ్య వర్వేశ్వరా
[8–127

సంకెదీరఁబులియు
ఇంక నా దైన్యముచూచి యెట్టు
రక్షించేవోకాని
సంకెదీరఁ బులినితి సర్వేశ్వరా
[8–265

సంకెదీరు
ఇంక నేఁటివెరపు యిన్నియు
మంచివేకాక
సంకెదీర బొమ్మల సాధించేనా
[14–105

సంకెదేరు
ఇంకానేల తడవేపు యేరా నీవు
సంకెదేరె నాకు నీ చలమూఁ జెల్లెను
[17–377

సంకెదేర్చు
సంకుఁజక్షములతోడ చాయల మేనితోడ
సంకెదేర్చే యభయహస్తముతోడ
[10–163

సంకెలు
అంకెల శ్రీవేంకటేశ అచ్చివన్ను
గూడితివి
సంకెలఁ దీరెనిక బాగులేవోయి
[17–112

పంకెలుదీరు
ఇంకనేమిపేపేము యిన్నిటాఁ
దనిసితిమి
పంకెలెల్లాఁదీరె చాలుఁజాలుఁ గర్మము
[10–252

పంకెళ
పంకెళబెట్టినవేళ చంపఁబిలిచినవేళ
అంకిలిగా నప్పులవా రాగినవేళ
[5–100

పంకెవాయు
వెంకటపతి దీని వెదకి కానలేము
పంకెవాయఁ దేర్పువుగా పీవు
[11–2–22

పంగడాలు
చలవట్టి యాపె చనుసంగడాలెత్తఁగరాదా
చెలగి యిద్దరి సరిపేనేముగాని
[18–314

పంగడాలెత్తినచేయి
పంగడాలెత్తిన చేయి చాచేవు మా
వురముపై
పంగవలము మాచన్ను లంతకోపునా
[17–600

పంగడి
పంగీత తాళవాద్య చతురతలు మెరయ
పంగడిఁ దేలేటి మీకు సానముఖా
[7–237

పంగడిబూవము
ముంగిటనే కొంకనేలే ముసిముసి
నవ్వులేలే
పంగడిబూవా పీకు చలివాసిరాలే
[13–249

పంగతగు
పనిచి బ్రహ్మాదుల నాఁగన్న దేవుఁడు
ఇనించెఁ బాదాలగంగ పంగతైన దేవుఁడు
[11–1

చెంగటికి తానేవచ్చి శ్రీవేంకటేశుఁడు
గూడె
పంగతాయనని పెచ్చి పరపకురావే
[13–215

నంగాతము
ఎప్పుడును దొరంతో యేలాటములైనా
మేలు
చప్పనైన పీచులతో సంగాతాల కంచెను
[13–130

సంచము
అక్కుఁపైనిలిచి కూడె నలమేలుమంగ
నిన్ను
చక్కఁదనమెల్ల నీకు సంచమాయనో
[14–92

మంచముపై నిద్దరూ నెమ్మది
నుండగాఁజూచి
వంచమై నా మేనెల్ల చల్లనాయను
[14–103

సంతకూటములు
అంతరాత్ముండు వెంకటాద్రీశుఁ
గొలువకిటి
సంతకూటముల యలజడికి లోనైతి
[5–121

సంతకూటాలు
వంతాన శ్రీవేంకటేశపట్టి నీకే శరణంటి
సంతకూటాల ధర్మపుసంగతి నాకేలా
[5–29

సంతముద్రకోలు
చండమైన నీపాదము వంతముద్ర
కోలాయ
యిందుకు నేనూ లోవయి యిరవుకోవలెనా
[13–185

సంతలోని జాణ
సంతలోని జాణవు జాణరలోవాఁడవు
వింతలేదు నాకు నీకు విన్నపమిదయ్యా
[13–209

వంతకూటపుబ్రతుకు
దొంతులగుఁ గర్మములు తోడనే తిరిగిని
వంతకూటపుబ్రతుకు పటలఁబెట్టిని
[9-194

నంతకూటములు
యింతలోని పనియని యెరఁగని చేతులెల్ల
వంతకూటములి యీ సంసారానకా
[11-49

దొంతవగుదుచుక పొరలఁగఁ బొరలఁగ
వంతకూటములె సరసములాయ
[11-2-59

వంతకూటములే చవ్వలయిన బ్రతుకు
దొంతిభయములతోడి బ్రదుకు
[11-3-136

వింతవేయ బుద్ధిగాదు వేశ్కలో
సతిఁగనక
నంతకూటములను వేసాలవేసేనా
[18-322

నంతకెక్కు
దొంతులై యిల్లెల్లనిండె దొమ్మి
పీయానలు నాకు
వంతకెక్కు విలిసాలు సరసాలు చాలురా
[18-8

దంతనసేయు
ఆదుకులేకుండ వేకాందంబుగాఁగ
వాదవ వంతనవేసియున్న యా గుడికి
[ప. యో. వి. 7-554

శంతపరచు
వినయపు దైన్యము విడువని కర్మము
చవరది పీవిటు వంతవరచకే
[7-241

వంతపాకలంజ
ఎంతనేనెఁటో దైవ మింతలోన నయ్యో
వంతపాక లంజవలె చల్లఁజూపులేఁటికి
[4-30

ఇంతనేనెఁటో దైవమింతలోననే అయ్యో
వంతపాకలంజదెచ్చి సన్యాసిఁజేసె
[5-185

సంతబసివి
పరగృహవాసిని పరనిందకోడదు
బడి సంతబసివి యెవ్వరిదిగాదు
[సీ. శ. 20

సంతము
చింతయావెతనకు నేఁ జెక్కిటఁ
జేయిడుకొంటి
సంతముగానిచోట సరసములా
[15-139

వంతువాసికెక్కిగా నావగపొకచోటనైన
సంతమైన నాయకుఁడ చాలదా నాజన్మము
[17-255

సంతలోనిపని
పంతమాడి నీకు చెలి పగటులాచూవగాను
యెంతకైనా నివాపెతో నియ్యకోఁగాను
సంతలోని పనివలె సమ్మతించేవారమింతే
బంతిపెట్టి మిమ్ము నొడబరచేవారమా
[14-134

నంతవలపుబేరాలు
ఇంతఁగాఁజేసితి నన్ను నింతలోననె వోరి
వంతవలపుబేరాల జట్టికాఁడరారా
[12-145

నందడి
యెందరెందరుండినాను యాతఁడు గలఁడు
మాత
వందరి వాతఁడే అన్ని చక్కఁబెట్టేఁ
బమణి
[9-2

సందడిబంటు
కందువ శ్రీవేంకటేశ కడు వీబంటు
బంటుకు
వందరిబంటనవు నె చాలదా వీకు
[8-23

సందడిలో కొలుపు
అంది పియానాజ్ఞలోన నణఁగిపుండేఁగాని
సందడిలో కొలువులు చాలురా నాకు
[17-214

సందికంతలత్రోవ
సందిగట్టినతాడు సంసారముచూడ
సందికంతలత్రోవ సంసారము
[11-3-70

సందిగట్టినతాడు
వందిగట్టినతాడు వంసారముచూడ
సందికంతలత్రోవ వంసారము
[11-3-70

సందివిడెము
వతికి నీకుఁ జోపులవరిపొంతనాలుగూడె
చతురతమాటలనె వందివిడేలా
[15-199

సందు
కాంత పీ వందిమోహము గానవచ్చెను
చింతదీర బిజ్జగించి చిత్తగించరాదా
[14-20

సంచుకోను
జంకెన వేపీవప్పటి వంచుకొనేవాఁడవేత
పొంకాన వొచ్చేదా కాదా పొద్దుపొద్దుకు
[14-157

సంచుకొను
వంటున పీతో వగఁగానె వంచుకొని
అంటుముట్టి సరపములాడేవుగాక
[15-221

సందుగొందులు
అనుఁడు కట్టిక వారల వయంబు బెగడి
చని పీఁటమీఁద నా సందుగొందులను
[వ. యో. ఎ. 3-1305

సందునుడికత్తెలు
ముందు వెనక దెలిసి మోహము
చేకొనవద్దా
సందు నుడికత్తెలకు చవవులీఁదగునా
[18-135

సందునుడికోరిక
కందువైన శ్రీవేంకటనాథుఁడు గావఁగా
సందుమడికోరికల సటఁబడజెల్లునా
[16-6-55

సందునుడిదొంతులుదొబ్బు
వంతపు జీవుఁడు భ్రమసి వందునుడి
దొంతులు దొబ్బుచుఁ దూరీఁగాకా
[5-320

సందునుడివలపులు
వందునుడివలపుల జారకాఁడి
యిందరిపై వడియానలేల చూపేవయ్యా
[13-161

సందునుడినన్నులు
వందునుడినన్నులలో జంకెనలే వేడుక
పొందువై వందులో పిలుపులే వేడుక
[18-205

సంబళము
వరమవదవికి సంబళమైన ధనము
యిరవై శక్తులంకెల్లా నింటిధనము
[8-27

నగటు
మొగమువఁ గళదేరె మోవిపైకి వవ్వు
వచ్చె
మగువ పీతో నేమది మాటచెప్పేనో
నగటువ వటు విటు వరాకులేంచేనేవు
తగువిన్నవముల వవధరించరావా
[14-20

నగము చూపులు
వగముచూవులఁ జూచి జాణకనాలాడేవు
తగు నా చేఁతకు నీ చేఁతలకో విభుఁడా
[16-2-62

నగినము

నగివములుచూచుచు నేఱరపుదు నేనొక
గడియ
వగల దముదూరి కేశలు వ్రాతు గొంతదవు
[15-78

వగ్గుడుముగ్గుడు

చంచలపువిషయాల పగ్గుడుముగ్గుడుగాక
యెంచి హరిఁ దలపోయుటిదియే యెఱుక
[11-3-164

నటు

చలివేడి సిగ్గులోడ వటలకు విగియఁగా
బలిమిసేసి పైకొన్న వతియపో జాణ
[17-220

నటకాఁడు

ఇచ్ఛకము వేయవచ్చే వేమందును
బచ్చెన నటకాఁడవు శరా మెచ్చితిని
[17-41

యెక్కఁవైన నటకాఁడ వెవ్వరిచ్చిరీ
బిగువు
మొక్కఁలపు వలపులు మొనలాయె నాకు
[17-237

వన్నలపేపేవేవాడె పటకాఁడు నాతో
మొన్నటికెన్నటిపొందు యిపుడే లేఁచిని
[17-162

నటలుడు

అటు శ్రీవేంకటేశ దావ్యములేక విగిసితే
వటలాడుగొనెటి రాటివమతమవును
[6-120

నటబిడు

కందువైన శ్రీవెంకటనాథుఁడు గావఁగా
వందుమడికోరికల నటఁబడజెల్లునా
[16-1-55

నటరోలు

పటుగతి బలీంద్రువి బంధించినట్టి నీవు
నటరోలఁ గట్టువడ్డ చందాన కేమందును
[6-31

నటలఁబోరలు

చాలఁ జాలఁ పీవటలఁ బోరలితిమి
వాలి కొంత వెరవకు మనలేమ
[10-215

నటలఁబెట్టు

దొంతులగుఁ గర్మములు తోడనే తిరిగివి
సంతకూటపుఁబ్రతుకు నటలఁబెట్టీని
[9-194

నటలు

తప్పులు దాఁటఁ వావ తగవాతఁడే
యెఱుఁగు
చవ్పనాయ మానవే పి నటలెల్ల విశను
[17-148

నటలుదొంతివెట్టుట

మంతనాలాడితిపట మరికొన్నిగలవట
యింతి నాకు మొక్కినది యీ సుద్దికె
అంత విన్ను బచ్చినేయ సమకట్టె
అణఁచుకొంచె
దొంతవెట్టేవు నటలె దొరవు నీవొదువు
[17-130

నటవట

నటన దినదినము నాటకమైయుండగాను
పటపటి నాటకాలు సారేఁ జూకము
[10-190

అందియు నందని చోటియావలు
పందడిఁ బెనఁగఁదోతే వటవటలు
[14-265

నటవటలు

కటకటా జీవుఁడా కాలము దోలుకరాఁగ
నటవటలనే పొద్దుబరిపేవుగా
[11-3-138

ఎటువంటి చుట్టరిక మెటువంటి పొందులు
నటవటలకు నేల సాధించేనే
[15-212

సడిదీరు

చలివాపె భవములుపడిదీరెఁ గర్మములు
యెలమి వీమహిమలు యేమి చెప్పే
మింకను
[7-23

సడిఁబడు

సడిఁబడ్డ నా తలఁపు చక్కఁగాక
వుండినాను
వొడయఁడవు నీకృప వొగిఁ జక్కనే
[7-273

సడిఁబెట్టు

ఆపదలఁబ్రాఁకె అందరికినిఁ దమ
చావలపు సంపదలు సడిఁబెట్టఁగా
[5-41

పవతి తమ్ముఁడు గోవుఁ జంపఁబట్టిక
పోయి
పవతి తమ్మునియింట సడిఁబెట్టఁగా
[11-28

పడిబెట్టి వేంకటస్వామికృపచే నిన్ను
విడిపించవలసెఁగా విషయబుద్ధి
[11-3-10

అదరి వుత్తరమురాలి నగిబానగొన్న
వాఁడు
పడిఁబెట్ట మేనమామఁ జంపినవాఁడు
[17-235

పడిబెట్టి సారెసారె వరసమాడుటకంపె
వుడివోని ఐత్తితోడ నుమ్మగిలుచే మేలు
[18-109

సడివేయు

ఎవ్వరినేల తడవేపీడ వారేమినేతురు
జవ్వన పాయముమీఁద సడివేయవే
[13-252

యెంచిచూడ నేరువరి యిదె మా చెలి
అంచెలవట్టి సడివేయకువయ్యా యీపెకు
[18-257

సడివైచు

తొడిఁబడనిదియ సందుగవారిమీద
సడివైవఁజూతురు చపలమానసులు
[వ. యో. వి. 3-1427

సడ్డగావించు

స్వారాజ్య గిరిరాజ్య సడ్డగావింప
నీరసాస్థితిమర్త్యుడే నాకు నెమర
[అ. మ. క. 3075

సడ్డఁగొను

వసుదేవునకు వైష్ణవభ్రాంతివట్టి
వసుధరాజ్యంబు నెవ్వరి సడ్డఁగొనఁడు
[వ. యో. వి. 3-1243

తమ చతురాననత్వముఁబోలదనుచుఁ
దమిఁ జతురాననత్వము సడ్డఁగొనరు
[వ. యో. వి. 4-26

సడ్డలాడు

వొడ్డిన గర్వాన నాతో వారగోసుకొన్నవి
సడ్డలాడి వీవింత చనవు విచ్చితివా
[16-2-52

సడ్డు

కైవసమాయను కైవల్యపదమునుఁ
జావు ముదిమితో సడ్డేలేదు
[5-233

సణఁగరాలు

చెలరేగి యందరితోఁ జెప్పుకొనే సుద్దులు
చలివాపి చల్లేటి సణఁగరాలు
[18-328

సణఁగుజల్లు

సన్నలసారెకు మెచ్చ వణఁగు పీపైఁ జల్లి
కన్నులేదుట పీకానె గలిగెఁగా
[17-530

సణఁగులు చల్లు

చాయలు చూచి చూచి సణఁగులు చల్లి చల్లి
ఆ యెడనే విలుచున్నదప్పటినుండి
[17-487

వత్తా

వకలము శాతఁడు పత్తామాత్రము దాను
మాకటిఁగోరక వూరకుండుచే సుఖము
[8–132

వత్తెము

మట్టుమీరిన చేతల మగవాడవు
వట్టి వత్తేల నెరవవలెనా నీకు
[17–511

సత్యమునెరపు

పారెకు దేవుళ్లవొద్ద సత్యము నెరపుఁగాక
వూరకైనా వన్ను ముట్టీనుండఁబట్టరా ?
[17–239

సత్యచూచు

పాదాలంటి మొక్కుదును వరిభద్ది
దలఁచను
సాధించి కొలువవత్తు సత్యచూడను
[7–89

సదచేయు

మొదలి నా ముంగిలిది మెట్టిన తప్పనకుమ
సదచేసి జగడాలు చల్లెడిఁటో యిఁకను
[12–50

వదమదము

తుదలనైన చెమటగముల
తొప్పఁదోఁగి మోహరతుల
వదమదముగఁ దనుపలేవి చవపు లేఁటికే
[4–180

పిగ్గరి పెండ్లికొడుకుఁ జేరిమాతము
వొగ్గి పదమదములై వున్నాఁడటా
[17–103

బొదిగొన్నయావలోఁ బుంగుదై సతతంబు
వదమదంబై పడయు చవులు దనకేలా
[5–205

సదరపు నరులు

పదరపు నరులకు జనన మరణములా
యెదురనే కలిగుటకేమరుదు
[5–204

సదరమగు

అదన శ్రీవెంకటాద్రి నందరికి వరాలిచ్చి
వదరమైననాఁడు వీఁడె కాంత
నరసింహుఁడు
[10–162

పెదవులపైమాట బిగువులలోతేట
పదరమై నీకెపుడు సాజమేకదరా
[15–215

సదరము

నదుల్లోవు నా స్నానము కడు
పదరము నా కీ స్నానము
[5–51

ఇదివో శ్రుతిమూల మెదుటనే వున్నది
పదరముగా హరి చాటీనది వో
[10–71

యెదలో శ్రీవెంకటేశ్వరుఁ డుండఁగ
పదరపు దివిజులు చవులయిరి (?)
[10–96

కదలెటిదంతయు కమలా రమణుకి
పదరపు సత్యపు చైతన్యమే
[10–116

పదరావనే లంక సాధించి వచ్చినాఁడు
అదివో కలశాపుర హనుమంతుఁడు
[11–204

పాయపు కదికాపుల పంటలెల్లఁబండగాను
చాయల రతిభోగాలు పదరమాయను
[14–276

అయ్యో యేమే తనకు వేనంచే
నెంత పదరమే
కొయ్యెగదే ముక్కనే కోపమున్నది
[17–248

ఎంతటిలలె తనకెంతనేము సదరమా
అంతేపో తన సుద్దులవి నేమెఱఁగమా ।
[17-468

సదాగతిపట్టి
పొడమినప్పుడె లోకములు కొనియాడఁ
కడఁక నొప్పెడు సదాగతిపట్టివోలె
[వ. యో. వి. 3-1515

సన్ననొరయు
ఉన్నతితోఁబాడి రొకఁ డెవ్వఁడో తాను
సన్ననొరసునట సమ్మతి హరికి
[7-260

సన్నపు లెక్కలువ్రాయు
చక్కని శ్రీసతి చనుఁగవ సన్నపు
లెక్కలు వ్రాయక లేవయ్యా
[4-153

సన్నలా చాయలా
సన్నలా చాయలా నేల సాధించేవు వో
వెన్నుడా నే మింతేసి వెరవెఱుఁగుదుమా
[16-2-79

వప్పుసారైపోవు
కవకవ నవ్వినవ్వి కన్నులు దేఁగిలిఁగ
సవరన్ని యూటదెల్ల సప్పుసారైపోయను
[12-15

సప్త పదులు
పనుపడనిదె సప్తపదులు మెట్టింపు
మనిన గంగాధరుం డమరనాయకుఁడు
[వ. యో. వి. 5-1637

సభ
సతి విన్నఁ గొంగువచ్చె సభలోన
నుండగాను [17-280

సమకట్లు
వీవు గుట్టముఁ దోలగ నెలత చిక్కఁ
దీయుచు
తవుల మేడపైనుండి తవ్వకచూచె
కావించి వీసమకట్లలో నల్లజిల్లి
దూవిన వేరుపుల కెదురువలచెనయ్య
[16-2-102

సమకొను
ఏల సమకొను సుకృతమెల్లవారికి మహా
మాలిన్యమున నాత్మ మాసినది గాన
[5-87

సమతారుకాణ
అవ్వల పీపాటైతే నాతనిఁ దేరుచరాదు
దవ్వుల నిద్దరి సమతారుకాణనేతము
[17-301

సమతారుకాణలు
సమతారుకాణలైతే చలమెంత యెక్కఁనో
అమరదింతేక తొల్లె యలిగి యెరఁగను
[17-278

సమతు సేయు
చనవులిచ్చినను సమతు సేని యిటు
వెనఁగి మంకు విడిపించితివి
[15-180

సమయంబుచెప్పు
తిరముగా నొకయేఁడు తీర్థాలందు
చరియించవలెనవి సమయంబుచెప్పు
[సు. శ. 26

సముకము
పసురతి రుకుమిణి సాకిరి శ్రీవెంకటేశ
సముకమైతిమి బొంకు చాలానయ్య
యింకను
[14-227

చతురత వన్నిటను సముకాననున్నదాన
[14-235

అమర శ్రీవెంకటేశ అచ్చె నన్నుగూడితివి
పముకాన నీమాట నమ్మతించేనోరి
[17-203

సముద్రబిల్లలు
తమితోడ గోపాలుఁడు తానుఁగూడి
ముంగిటను
పముద్రబిల్లలాడ పాదుక్కష్టుఁడు
[10-172

సముద్రమువంటి....
యింకి సముద్రమువంటి తమకాన
యెదురెదురె చూడఁగా
[16-2-106

సమేళము
చక్కఁగా నీవు నడిసె సమేళమున సలిగె
చెక్కిల నీవు వొత్తిన చిన్నలివిగో
[14-285

సమ్మంధము
అట్టి దేహసమ్మంధమాసపడే జీవులాల
పట్టి హరిసమ్మంధాన బ్రదుకరాదా
[16-1-42

పొలఁతి నీవొక వీధిఁ బొలసి నవఁగాను
అలరిన నీ సమ్మంధమని వుంటిమి
[17-511

సమ్మతింపించు
చలము మానినఁగాక సమ్మతింపించ
వచ్చునా
[15-241

సమ్మటూరు
సరవి శ్రీవేంకటేశ సమ్మటూరిలో
మనము
యెరవులేవి యీ మేలా కేమిసేతురా
[17-455

సమ్మాళిగె తొండలు
తుదిని సమ్మాళిగె తొండలైయుండి
బ్రతుకంగఁగోరు నీ పరిచారజనులె
[వ. యో. వి. 3-1368

సరిసార శీతలబంధము
చెదరదు సరిసార శీతలబంధము
మదిఁ జెదరేది నా మరులేకాని
[7-179

సరపణి
వుమ్మడిమెడనూళ్ల వుయ్యాల సరపణులు
సమ్మ శ్రీవెంకటేశ నీభవమే భోగము
[15-297

సరవి
అంగనలేమిటివారు ఆయము నీచే నున్నవి
సంగతెరిఁగి నడనే సరవి నీది
[14-182

దరిచేరి దండలు తనవద్దనె వుండు
సరవికి దిద్దేమంచే చాయకు రావు
[14-267

సరవు
మరుడు నేసిన మాయ మరి తెలియదుగాక
సరవు లిద్దరి వినె సరికిచేపాయనా:
[17-125

సరివి శ్రీవెంకటేశ చనవిచ్చి తూదితివి
సరవులన్నియుఁగలిగె చాలుఁరా చలము
[17-295

సరమపురుషుఁడట పసులం గాచెనట
సరవులెంచిన వీన సంగతా యిది
[17-415

సరిఓరించు
చనవిచ్చి యాపె నాతో సరివోరించఁగనేల
తనువు నీకిమ్మన్న దక్కనియ్యునా
[17-227

సరిచేసుకొను
పాలించేవాఁడవు నీవు బ్రదికేవాఁడను నేను
తాలిమి నన్నొక సరిచేసుక ననుఁ
దప్పులెంచనేల అయ్యా
[7-280

సరికి బేసగు
ఇంక నేలరావయ్య యిద్దరము విద్దరమే
సంకదేరెఁ బనులెల్ల సరికి బేసాయను
[15-285

సరికి బేసికి
కానిడు తమకొక్క కానిడు సరికి
బేసికి గొల్లాడి పెనఁగి చూచితిమి
[వ. యో. వి. 7-927

వాయల శ్రీవెంకటేశ వరికి బేసికి నీకు
మాయలా నే జేసితేను మారుకొనఁగలవా
[15–221

కరుణనిధివి గాన కాచితేనేమో కాని
నరికి బేసికి నిన్ను జరయఁ జోటున్నదా
[7–176

యిరవై శ్రీవెంకటేశుఁ డింతలో
దా నన్నుఁగూడే
నరికి బేసికిఁ దన్ను సాధించఁ దగునా
[18–238

పో నిగ్గువడి తట్టు పుణ్ఁగులా విసరె
నరికి బేసికి వేడ్క–నలిసి చేరువన
[చ. మం. 62

నరికిబేసికివచ్చు

యింతి పెంకాయ కానుకయిచ్చె నీవు
గైకొంటివి
యింతలేసి యాపెకు దాలివి యంటాను
సంతమై యిద్దరి నన్న నరికి బేసికివచ్చె
[15–177

నరికిసరి

రతిఁ బగటివెలుఁగు రాత్రి చీఁకటికే
సతముగాదు అది వరికి నరి
[9–268

దినదిన సుఖాల పీదపు దుఃఖములకు
యెనసి నరికి వరి యిందు కిందుకు
[9—74

నరిపెట్టు

పనుఁడైన హరితోఁ గడుహీనదేవతల
ననిచి నరిపెట్టితే నయమవునా భువికి
[6–17

నరిబేసి

గరిమ శ్రీవెంకటేశ కరుణించితివి నన్ను
నరిబేసి జంటమాట జరుపకుమిఁకను
[10–203

వరనపువాఁడ కఁడు చాయకువత్తువు నీవు
నరిబేసివంటివే మీ చనువులెల్లా
[14–143

నరిబేసికి

యెలమి నరిబేసికి యిది నుద్ది నిన్ననేల
[14–157

నరిబేసివంటి

ఇవిగో మీ మహిమలు యేమని పొగడ
వచ్చు
జవినెంచి చూచితే నరిబేసివంటివి
[7–58

నరిబేసులాడు

చలపట్టి నాతోడ నరిబేసులాడమని
బలిమి నా కొంగేలవట్టితివే
[16–2–88

నరిత

కందము నీ నరితలు కడదాఁకాను
యిందరిలో వన్నమాఁటులేల బొంకే
వీఁకను
[17–135

నరితె

కానుకఁబెట్టేమయ్య కాంతకు నీ నరితెలు
యీని జారె చెల్లించుకో యేల నవ్వే
వీఁకను
[17–389

నరిదాపు

శరణాగతులకు నరిదాపెవ్వఁడు
యిరవుగ శ్రీపతి యెవ్వఁడు
[11–108

సరిదూఁగు

కనకము కనకమే కడు వినుమినుమే
వెనక సరిదూఁగితే వెలవకురాదు
[8–119

నరిచేసి ఆడినట్టు

చలివయనిచ్చువే నరిచేసి ఆడినట్టు
వలవులు తనమీఁద వడిఁజల్లేను
[17–476

నరిచేపికిఁ బొంచియుండు
రోలఁ బెక్కినొకఁడు రోఁకలివచ్చె నొకఁడు
పోలిక నరిచేపికిఁ బొంచి వున్నారు [8-4

నరియాఁకలు
వుట్టినవ్వుడే శనువు భోగ్యమే విలిచెను
బట్టిఁ గామినులపొందు నరియాఁకలా [5-294

నరివి
అరిదిన్ బొత్తున పీ వారగించె వుండెదవు
పరినాపె విందెవ్వుడో చవిచూతువు
వరవులె అట్టున్నవి చాటిచెప్ప గురిలేదు
నిరతవు పీ నుద్దులా పీవె యెరుఁగుదువు [14-236

నరివిపాలు
సంగతిగాఁ దామరల నరవి పాలామోఁచి
అంగజ గురుఁడ జలజాతోఁడ వైతివి [14-203

నరివారలు
పీ నరివారలై పీవే తామనుకొని
యీమల బొందేము క్తి యీదేరినా తమకు [8-53

నరివోరు
కృపఁజూచినవింక గెలిపించే దెట్లొకాని
వుపమల నరివోరి వోడితివే వానికి [8-265

నరుగ
గరిమ మాటాడితేనే కంకణము గట్టుకొంది
వరిగా రాలే యేల జాగులా పేసేవు [14-168

నరున
చనవు మొరని పీ వరపనుండే వంటినా
మినికిగా పీవు తొల్లి వినవిడి గాదు [17-85

విరుల పానుపుమీఁద వెడఁబారుఁ బయ్యదతో
నరునఁ బండిన వతిచందము దెలియదు

ఇరుగడ బ్రహ్మయు పీశ్వరుడును నిన్ను
నరున నుతింప జతరమున
అరుదుగనుండి ప్రియంబైన వెడలి
వరమమూ ర్తివా బాలుఁడా [5-58

ఇంత నెంతఁ గాగలదో యింతివల్ల పీకు
నంకుఁ జక్రాల చేతుల నరునకు వచ్చెను [14-203

నరున వ్వులాదీర నతియానమెల్లఁ బెట్టి
చెరపి విభుఁడు దన్నుఁ బిలువగను [17-326

నరుసబెట్టుకొను
వరుసకు వంతుకును వచ్చినవారె యందరు
నరునఁ బెట్టుకోపీవు చల్లఁగా నేఁడు [14-262

నలిగ
నలిగెంత గలిగినా నరసమూడుఁ బెకాక
మెలగి పీకంపె మితిమీరవచ్చునే [14-266

నలిగె
చనవులకు గురిమిగుల నలిగెలా
మొరయుటలా
మొనయ బొందులకు గుతి మొగమోటలే [13-35

వన్నచేసి రమణుఁడు నలిగె నీకిచ్చెవంటా
యెన్నిమాట లాడేవే యేమే పీవు [13-136

నలిగె మాటాడితేను సాదించేవారు గలరా
వొలుగులా వారఁగ వవ్వుదురుగాక [14-98

ఇంకా నేమిగావలె నిట్టి ఆనతీవయ్యా
ఇంకించఁగాని పీ నలిగె చూపేను
[14–251

చనవిచ్చె నాతఁడు నలిగెగలదు పీకు
వెనక ముందరికిఁక వెరపేలమ్మా
[17–10

చేయివట్టి తీసితేను నేవలు గొన్నట్టయ్యాని
చాయల పీ దానననే నలిగెమేలు
[17–84

వెంనై శ్రీవేంకటేశ నీమికా
జెక్కు-నొక్కే-వు
నలిగెలిన్నియు పీవె సమ్మతించితివా
[17–125

నలిగెలో నేనెంత సటలాసేసిన నీవు
చలము దప్పెనంటూ పరినగవు
[17–351

కానివయ్య అందుకేమి కాలమిచ్చేవుండీనా
మానకెవ్వత నలిగె మతినమ్మినాదవో
[17–386

నలిగె చెల్లించు
పలిగె చెల్లించఁగానె సరసమాదేఁగాని
మలసి నేనంతకంటె నుంకను నేను
[15–3

నలిగెలు చెప్పు
చెప్పేవు నలిగెలా చేసేవు చేతలా
[17–36

నల్పుని
పురుషునిఁ జేసల్పుని ననిపించుట
నరజన్మమునకు నా వ్రాఁత
[5–136

నల్లావనలు
యిల్లిదె శ్రీవెంకటేశ యెక్కు-డు
నేసిరి మమ్ము
నల్లావనల తమ వహావానములను
[10–199

నవతితనము
ఇప్పుడే నవతితన మేరువడె నాకు నేఁడు.
తప్పలేదు యిఁక వన్నిఁ దడవకపోవే
[17–353

నవతిపోరు
చలముల సాదించ నవతిపోరా యేమి
తలంపులో కొడదీర్చె దగ్గరి రమ్మనవే
[14–57

యీడ పీతోఁజెప్పే వినా యెంత
దోసకారినో
యీడుజోడై నవతిపోరింత వేసెనయ్యా
[17–519

నవర
నవరఁగాఁ గొండలచే జలధిగట్టినరామ
జవసత్త్వ సంపన్న జానకీరామ
[11–62

నవరని
భవరోగ వైద్యుఁడైన బలువెఱ్ఱి
నవరనిపైది పక్షిసకినగాఁడు
[16–1–22

నవరనివాఁడు
నవరనివాఁడవంటా జాణతనమాడితేవి
రవఁగె జెయిముట్టి సరసమాదేవు
[16–2–11

నవరు
నివ్వటిల్ల నాకై తే నిన్ను జూచినప్పుడెల్లా
నవ్వులె గనమాయ నానాటికి
జివ్వనపువాఁడవ నవరనివాఁడవు
రవ్వలకు వెరవవు రచ్చలం నెల్లాను
[14–250

నవరేతిరి
చందురు నుదయవేళ నవరేతిరికాడ
కందువ దేవకి బిడ్డఁగనెవమ్మా
[8–193

వవనవయగు

అవగడంబైన యీ యాలయంబిట్లు
వవరించెనని పవసవగాఁగ వింటి
[వ. యో. ఎ. 7-578

వమలొత్తు

ఇవ్వాలగంటికి నివ్వాలమేవ
ఇవ్వనం బొయ్యన వసులొత్తఁ దొడఁగె
[వ. యో. ఎ. 6-109

నళువు

పొలసి తాఁ జూచినట్టి చూపులు వీకుఁదెలివి
వళువు మరునమ్ములు సాఖి వెట్టినట్లు
[13-62

ఐలపు నత్తువరాను పాలనేయఁ దెచ్చితిని
సళుపక లేవయ్యా జాగులెందాకాను
[14-196

ఆయములు వళుపఁగ నాసవడి వీరాక
కియెడ నేఁ గాచుకొన్న దిందుకొరకా
[17-366

నళుపుఁజూపు

నిలుచున్నాఁ డాతఁడు నివ్వెరగంది వీవు
నళుపుఁజూపుల నేల సాధించేనే
[15-163

సా

సాకము

ఇంకెనల చవుల సాకములు
లంకెలవాదులు వెచ్చె లలన నీకు
[14-166

సాకారముగను

యెన్నిజన్మ లెత్తవలె నెందెందు వెదకవలె
కన్నుల నీ సాకారముగనే కొరకు
[7-77

సాకిరివయను

సాకిరివయను నంసారము గోరు
చకురువాయులు జీవిమాను గోరు
[10-107

సాకిరి

నాకేల విచారము నాకేల యాచారము
సాకిరైనవాఁడ నింతే వర్వేఱుఁడే దిక్కు-
[9-95

సాకిరివెట్టు

బలివుఁడ వందుమీద వనిగొన వోపుదువు
చలివాని మమ్మేల సాకిరివెట్టేవు
[15-223

వైకొని చెలియ నీకుఁ గానుక వట్టుకుండఁగ
యేకడో పరాకై వుంటి విందాఁకను
సాకిరివెట్టెను నన్నిసరితలు చూడుమంటా
యికడ నిన్ననేను యేమనగలనయ్యా
[17-144

చెనకరాఁగా నిన్నుఁ జేయివట్టి నిలిపితే
కినిసి యిందరినీ సాకిరివెట్టేవూ
[18-26

సాకిరులు చెప్పు

పంగతి మీ యిద్దరికి సాకిరులు చెప్పఁగాను
చెంగటనున్న యాపవై వేసవెట్టేవూ
[18-531

సాగిన సబ

లాగులెల్లఁ జొపితిని లంకెలతోఁ చెనఁగితి
చేగదేరఁ గూడితిని శ్రీవెంకటేశ
బాగుగా మన్నించితివి పంతమెల్లా నిచ్చితివి
సాగిక సబలలోన సరిక బేసాయను
[15-285

సాగిలిమొక్కు-

చన్నులా నేలమోవ సాగిలి మొక్కు-వావే
[13-215

సాగుడఁ గొండ

చల్లని వానలసీడ సాగుడుఁ గొండలోన
వల్లెగా వేనుకొన్న వాలముతోడ
[8-144

సాజపు జయంతి

జోజోయని మీరు జోలపాడరో
సాజపుజయంతి నేడే నఫలమిందరకు
[9-172

సాజము

దందనుంచేఁ గైకోడు దవ్వులనుంచేఁ
బైకొను
చండివేవేది అతని సాజమేకాదా
[17-6

పాజాన

తేజపు శ్రీవెంకటేశ దేవ నీవేగతిగాన
సాజాన నే మఱచినా శరణన్నవాఁడనే
[7-103

సాటికిఁ బేటికి

సాటికిఁ బేటికిం బగలు
చాటఁగ నేటికి వెంకటేశ్వరా
[కీ)o. శ. 99

మాటలాడేనంచేఁ గాక మంకు
దెలివవచ్చునా
సాటికి బేటికి నిన్ను సాధించెఁగాక
[15-241

మాటాడనివారి మాటాడించఁబోతే
తాటించియెగ్గులుఁ దవ్వులనే
పోటి దొరలలోఁ బొందులవేనితే
సాటికిఁ బేటికి జంపులెకావా
[15-258

సాటివెట్టు

పొర పొచ్చెములుగాక పొలఁతియురులకు
నరసరంభలనెల్ల సాటివెట్టుటలా
[అ. మ. శ. 2530

సాద

సాదనైన నేఁ జలమతినైనా నీ
పాదమొక్కఁటే నేఁ బట్టునది
[11-97

సాదుగొల్లెతలు

వేదవల్లవములందు విహరించే దేవుఁడు
సాదుగొల్లెతల రతినంగడిఁజిక్కె
[8-113

సానఁదేరు

నానాటఁదెలిసి నను మన్నించెను
సానఁదేరి తన శరణము వాఁడ
[10-212

సానఁబట్టు

తానెతానే యిందరి (గు) గురుడు
సానఁబట్టిన భోగి జ్ఞానయోగి
[11-60

నే నేరుపవలెనా నెఁతకు వివియల్లా
సానఁబట్టుకొ నేరదా పకియ నీ మనసు
[14-147

సానఁబట్టే సరసాలు

కానిమ్మని నీవద్దనేఁ గాచుకుందేనేపొద్దు
సానఁబట్టిన సరసాలు చలిగాదు నాకును
[17-556

సానలఁబట్టు

కంటిమి వింటిమి నీ కతలు నేఁడు
నంటుననే ఆసలు సానలఁబట్టేవా
[14-30

సావివోవు

కాలము నెందుఁబోదు శర్మము
నెందూఁబోదు
జాలిఁబడ్డమనవే సావివోయము
[8-104

దైవికము మా స్వతంత్రముతోఁ గూడె
పావిలోదెవ్వఁడు వంసారము
[8-105

పాపించు
మేమల పీ లాంఛనాది మించి
నన్ను దూషించె
పాపించి శత్రువును నంహరింపవే
[11-159

పాళగించు
కొదలుదేరు కొలిదెలుఁగు
కుత్తికందు పాళగించి
కదలుమోవి రమణి చల్లకడవతోడను
[12-161

చిఱునవ్వు వెన్నెల జిగి నెఱయించు
నెఱయించి మోవి వెన్నెల పాళగించు
[వ. యో. వి. 2-180

సి

సింగారదేవుఁడు
దేవదుందుభులతోడ తేటతెల్లమైనాఁడు
వేవించరో యిదే వీఁడే సింగారదేవుడు
[8-125

సిక్కఁ-నరగ్గు
సిన్నవాఁడవని నమ్మి నెల్లదునిన్ను
సిన్నైన యాటదెల సిక్కఁ పరై పోయను
[12-15

సిగ్గరితనము
సిగ్గరితనమో నేఁడు శ్రీవెంకటేశ సీనవ్వు
నెగ్గులే కలితివి నా కన్నవారమో యిది
[14-175

సిగ్గరిఁడు
వానుఁడు మాకు నెక్కఁంచి వద్దఁ
బాయకుండఁజేసి
నేవఁడు వెట్టితివిగా సిగ్గరిఁడా
[17-589

సిగ్గువిడిపించు
అన్నిటా నేఁడుపరిగా అలమేలుమంగ పీకు
చిన్నచిన్న ముద్దులనే సిగ్గు విడిపించెను
[14-89

సిడిదలలు
